ఐరోపాసంగ్రామ సమయమునందు సామ్రాజ్యాంతర్భాగములకు గలిగిన సంయోగము కాలక్రమమున శిథిల మగుచున్నది. సామ్రాజ్యసంరక్షణకును సామ్రాజ్యవ్యాపారమునకును సాధనము లైన సంయోగ సాహచర్యములు ప్రపంచావృతము లైన ఆర్థిక దురవస్థలందు దూరస్థము లగుచున్నవి. బ్రిటీషురాజ్యాధికారులు నిర్ణయించెడి ఆర్థికవిధానములును వ్యాపార సంరక్షణవిధానమును బ్రిటిషుయోగక్షేమములకు సాధనభూతములుగ గనుపడినను, ప్రతికూలపరిణామము నొందుచున్నవిధమును సామ్రాజ్య వ్యవహారములు బోధించుచున్నవి. ఒకకాలమునందు బ్రిటిషుద్వీపముల యోగక్షేమములకు వినియోగపడిన స్వేచ్ఛావ్యాపారము రక్షణవ్యాపారముగ మారుట దురదృష్టము. బ్రిటీషు వ్యాపార పరిశ్రమలనిరోధమె రక్షణవ్యాపారనిర్ణయమునకు మహావ్యాఖ్యానము. బ్రిటీషుప్రభుత్వాదాయము ౧౯౨౨-౨౩ నందు ౧,౧౨,౪౮,౮౦,౦౦౦ సవరలనుండి ౧౯౩౩-౩౪ నందు ౬౯,౮౭,౭౭,౦౦౦ సవరనులకును, వ్యయము ౧,౦౭,౯౧,౮౭,౨౦౦నుండి ౬౯,౭౪,౮౬,౦౦౦ సవరనులకును తగ్గినది; అప్పు ౭,౨౬,౮౯,౭౦,౦౦౦ సవరనులకు పెరిగినది. ఇతరరాజ్యములును సామ్రాజ్యాంతర్భాగములును, ౧,౦౬,౦౪,౩౫,౦౦౨ సవరనులు బాకీయున్నవి. బ్రిటీషుసామాన్యవ్యాపారము ౧౯౨౭ నందు ౨,౦౫,౦౩,౭౫,౭౫౨నుండి ౧౯౩౨ నందు ౧,౧౧,౯౧,౧౪,౧౦౩ సవరనులకును, ప్రత్యేకవ్యాపారము పై సం॥లందే ౧,౮౦,౪౪,౬౯,౫౭౪ నుండి ౧,౦౨,౭౩,౫౬,౯౧౮ సవరనులకును తగ్గినది. గ్రేటుబ్రిటనునందు ప్రధానములగు బొగ్గు, ఇనుము, దూదిపరిశ్రమలు క్షీణించినవి. ౧౯౩౨ నందు గ్రేటుబ్రిటనుకు ౨౮,౭౦,౦౦,౦౦౦ సవరనులవ్యాపారము ప్రతికూలముగ నేర్పడినవి. గత సం॥మునందు సైన్యమునకు౩,౭౯,౫౦,౦౦౦,విమానములకు ౧,౭౪,౭౬,౦౦౦ నౌకాదళమునకు ౫,౩౫,౭౦,౦౦౦, మొత్తము ౧౦,౮౯,౪౬,౦౦౦, సవరనులు సంగ్రామసన్నాహములకు వ్యయముచేయబడినది. ప్రపంచవ్యాప్తమైన సామ్రాజ్యముగల గ్రేటుబ్రిటను నౌకా

దళమునందు వెనుకబడి ఓ3ఓవిమానములను మాత్రమె కలిగియున్నది. గ్రేటుబ్రిటనునందు పన్ను ౧౯౧3 నందు తల ౧-కి 3-౧౧-౦ నుండి ౧౯33 నందు స. ౧౬-౮-౦ నకు హెచ్చినది. ఒటావా యొడంబడిక యును బంగారుప్రమాణ విసర్జనమును వ్యాపారాభి వృద్ధిని కొంత గలుగజేసినను నది సంతృప్తికరముగాదు. గత సంవత్సరమునందు మద్యపానమునకు ౧౧,౨౮,౧౮, ౦౦౦ సవరనులు వ్యయమైనవి. ప్రజలు తల ౧ కి మద్యమునకు స. ౫-3-౦ ను పన్నులకు ౧౬-౮-౦ సవరనులును చెల్లించుట బ్రిటీషుభాగ్యస్థితికి నిదర్శన మైనను శుభస్థితికి నిదర్శనము కాదు. క్షీణించుచున్న బ్రిటీషువ్యాపార పరిశ్రమాదుల నుద్ధరించుట కాత్మ విశ్వాసమును స్వయంసహాయమును సాధనములు కాని వ్యాపారరక్షణమును పరాక్రమణమును సాధనములు కావు. కన్సర్వేటివుకవచమును ధరించిన జాతీయప్రభు త్వము పూర్వవాసనలను విడిచి అమెరికా సంయుక్త రాష్ట్రములందు రూజవెల్టుగా రవలంబించుచున్న పున ర్నిర్మాణ విధానమును స్వస్థలమునందును సామ్రా జ్యాంతర్భాగములందును నిర్వహించుట కుపక్రమించుట వివేకమును, ధర్మమును.

జాతీయప్రభుత్వ నామముస ౧౯3౧ సంవత్సర మునం దేర్పడిన బ్రిటిషు పార్లమెంటునందు ౪౭౨ కన్స ర్వేటివులు, ౧3 జాతీయ కార్మికులు, 3౫ జాతీయ లిబరులు, 33 లిబర లులు, 3 జాతీయస్వతంత్రులును విజ యమునొందిరి లేబరుసభ్యులు ౫౨, స్వతంత్రలిబరలులు ౮, స్వతంత్రులు 3 మొత్తము ౫౯ సభ్యులు ప్రతిపక్షు లును, ౫౫౦ ప్రభుత్వపక్షమువారును నేర్పడిరి. ౪౭౨ కన్సర్వేటివులుగలజాతీయపక్షము నామమునకుమాత్రమే జాతీయపక్షము. కన్సర్వేటివులు జాతీయ ప్రభుత్వ మును నడపుచు సామ్రాజ్యమునం దంతటను కన్సర్వే టివు పరిపాలనను వ్యాపింపజేయుచున్నారు. లే బరు నాయకుడైన రామ్సే మాగ్డొనాల్డుగారు కన్సర్వేటివు పక్షదేశములను శిరసావహించుచు కార్మికాదర్శము లను కార్మికపక్షమును ధ్వంసము చేయుచున్న విధము కార్మికుల ఆగ్రహమునకు గురియగుచున్నను గత్యంత రము గనపడకున్నది. జాతీయప్రభుత్వము, ప్రభుత్వము నుండి కొలదిమంది చీలిపోవుచున్నను,౧౯3౯-వ సంవత్స రమువరకును ప్రభుత్వమును నిర్వహించుటకు నిశ్చయిం చినది. ప్రభుత్వము. గత సంవత్సరమునందు నిర్ణయిం చిన, ఆయుధవిసర్జన సభానిర్ణయములు, ఆర్థికసభా నిర్ణ యములు విఫలములైనవి. కన్సర్వేటివు నా య కు లు బాల్డ్వినుగారును, ఇర్విన్ప్రభువు, శాంకీ,సైమన్, మొద లగువారలును నిస్సహాయులై కన్సర్వేటివు పక్షదేశము లను జాతీయప్రభుత్వ నామమున నిర్వహించుచున్నారు. చర్చిలు,పేజిక్రాఫ్టు, బీవర్బ్రూకు, రోథరుమియరుమొద లగు కఠిన కన్సర్వేటివు పక్షవాదులు సామ్రాజ్యము నందు కలుగజేయుచున్న సంక్షోభమును ప్రతిఘటించు టకు నాయకులకు శక్తి చాలకున్నది. జాతీయపక్షము చుక్కానిలేని నావలె సామ్రాజ్యాభిమానార్ణవము నందు కొట్టుకొనిపోవుచున్నది. కన్సర్వేటివు పక్ష ము న కు నిరంకుశాధికార నిర్వహణమునందును, స్వప్రయోజన పరాయణత్వమునందును, పూర్వాభ్యా సములందును గల విశ్వాసము ప్రజాస్వాతంత్ర్యము నందును, పరహితార్థమునందును, నూతనాదర్శము లందును గలుగకున్నది. నూరేండ్లక్రిందట ప్రపంచము నిద్రావస్థయందు మునిగియున్న సమయమందు వలెనే నేడును సకల వ్యవహారములందును కన్సర్వేటివులు తామే లాభములను పొందగోరుట అవివేకము. సామ్రా జ్యాంతర్భాగములు వికసించి స్వయంపోషణమును, స్వాతంత్ర్యమును నభిలషించుచున్నపుడు, పారతంత్ర్య మును, పరావలంబనమును శాసించుట బ్రిటిషు ప్రయో జనములకును, సామ్రాజ్య ప్రయోజనములకును నిరుప యోగము. వ్యాపారపరిశ్రమలందు ప్రపంచమునందు గలిగిన యభివృద్ధిని వెనుకకు నెట్టుట యెవ్వరికిని సాధ్యముగాదు. క్షీణించుచున్న వ్యాపారాదాయములు,

జాతీయ ప్రభుత్వము

పెరుగుచున్న పన్నులు, వ్యాప్తమైన నిరుద్యోగము, దిన దిన ప్రవర్ధమాన మగుచున్న విశ్వాసరాహిత్యము, ప్రచండమైన స్పర్ధ, బ్రిటిషు రాజ్య నిర్వాహకులకు వారి కర్తవ్యమును వ్యక్తము చేయుచున్నను జ్ఞానోదయము గలుగకుండుట దురదృష్టము.

హిందూస్థానము, సింహళము మొదలగు సామ్రాజ్యాంతర్భాగములందు రాజ్యాంగ సంస్కరణముల రూపమునను జాతీయ ప్రభుత్వము కల్పించుచున్న నిర్బంధ పాశములు జాతీయనామమునే పరిహాసపాత్రము చేయుచున్నవి. బలవంతులకు భయముకలిగినపుడు కలిగెడి బీభత్సము, బలహీనులవలనను కలుగజాలదు. చర్చిలు సోమరువెల్లువర్గము నావహించిన సామ్రాజ్య భయాభిమానములకు శ్వేతపత్రము పట్టను కఠినాత్ములు పూనిన ప్రతిఘటనము ప్రమాణముగ నున్నది. బ్రిటీషు ప్రజలయందు జాతీయప్రభుత్వముపట్టను విశ్వాసము క్షీణించుచున్న విధమును లండను కౌంటి కౌన్సిలు ఎన్నికలందు లేబరుపక్షము విజయము వ్యక్తము చేయుచున్నది. ఎన్నికలందు మ్యూనిసిపలు రిఫారముపక్షము 3 నుండి ౫౫ తగ్గినది. లేబరుపక్షము 3౫ నుండి ౬౯కి హెచ్చినది. నామరూపములులేని లిబరలుపక్షము ఒనుండి నామరూపములు లేకను అంతరించినది. జాతీయోద్ధరణ నిర్మాణములందు దారితెన్ను తెలియకను గంతులువేయుచున్న కన్సర్వేటివుపక్షమునకు సర్ ఆస్వాల్డుమోస్లిగారి ఫాసిటు విధానమాశాజనకముగనున్నది. బాల్డ్వినుగారి రాస్వాల్డు మోస్లిగారి ఫాసిటు నిరంకుశవిధానమును నిరసించినను బీవరు బ్రూకురోధరుమియరు ప్రభువుగారులును వారి యనుచరులును నాశీర్వదించుచున్నారు. ప్రపంచవ్యాప్తమైన మానవస్వాతంత్ర్య ధర్మపరివర్తనము నాపుట దుస్తరమై ప్రళయాగ్నివలెను వ్యాపించి సకలమును పరివర్తనమయము చేయుట సహజము.

ప్రపంచము నెదుర్కొనిన యపూర్వ పరిస్థితులను ప్రతిఘటించుటయం దెప్పటి నాటకములె మారురూపనామములను ప్రత్యక్షమగుచున్నవి. గ్రేటుబ్రిటను నందు స్త్రీపురుషుల కెన్నికహక్కులున్నను శ్రీమంతులు, ప్రభువులు, మతగురువులు, పరిశ్రమాధిపతులును ప్రభుత్వము చేయుచున్నారు. రాజరక్షణా చ్ఛాదనమునను పూర్వాచారవ్యవహార సంప్రదాయములు విజయమును పొందుచు నవీనాదర్శ వ్యవహారములు నిరాదరణమును బడయుచున్నవి. రాజత్వము, కులీనత్వము, కుబేరత్వము, సామ్రాజ్యత్వము గ్రేటుబ్రిటనునందు లేబరు పక్షమును నిర్మూలము చేసినవి. బ్రిటిషుప్రజలకు క్షీణించుచున్నను సామ్రాజ్యభాగ్యభోగములను, గౌరవాభిమానములను, పరాక్రమణమును రక్షించుటయందుగల యభిమానావేశములు సాంఘిక పరివర్తనమున్దందును, కమ్యూనిస్టుపరివర్తనమునందును గలుగుట దుర్లభము. గ్రేటుబ్రిటనునందును, బ్రిటీషు సామ్రాజ్యాంతర్భాగములందును, లేబరుకూటనియమనులును, కార్మికపక్షమును సాంఘికపరివర్తనము నపేక్షించినను సంకల్పసిద్ధికి కర్మయోగము దుర్లభము. మోస్లిగారు స్థాపించి విరమించిన "Action" "కర్మ" పత్రికోదంత మిందులకు నిదర్శనము. భాగ్యవంతమైన గ్రేటుబ్రిటనునందు కన్సర్వేటివులకును, కార్మికులకును ప్రవర్ధమానంబగుచున్న సాంఘిక సంరంభమునందు పురాతన నూతనసంస్కారములును, పక్షములును సామ్రాజ్యలాభాభిమానములును లంతర్ధానములై స్వప్రయోజనపరాయణములైన యుభయపక్షములకును ధర్మనిర్వహణము దుర్లభమైనను సాధ్యముగ నున్నది. సాంఘిక పరివర్తనరంగములైన యూరపు రాజ్యములకు సాహచర్య మసాధ్యమైనను గత్యంతరము గనుపడకున్నది. సైమను ఈడెనుగారల శాంతియాత్రలు నిరర్థకములైనవి. సోవియటు రష్యాతో వ్యాపార మనివార్యమైనది. ప్రపంచవ్యాప్తమైన రాజకీయార్థిక సాంఘికపరివర్తనమునందు బ్రిటిషుప్రజానాయకులకును అమెరికా ఫ్రాన్సు, ఇటలి, జర్మని, ఆస్ట్రియారాజ్యములందువలెను కార్యపరత్వముగలప్రభుత్వస్థాపనమురణ్యముగనున్నది

ఫ్రాన్సుదేశము ఆదికాలమునుండియును యూరపు రాజ్యములందు రాజ్యాంగపరివర్తనమునకును, భాష

పరివర్తనమునకును నిలయము.

ఫ్రాన్సు మానవ స్వాతంత్ర్య చిహ్నములైన "సమత్వము, స్వాతంత్ర్యము, సోదరత్వము" ఫ్రాన్సు దేశమునందు వికసించి ప్రసవించినవి. గ్రేటుబ్రిటను, జర్మను రాజ్యముల నడుమను చిరకాలమునుండియును పరాసుభూమి రణరంగముగను పరిణమించినది. రెండు రాజ్యముల నడుమను చిక్కినను స్వాతంత్ర్య ధ్వజమును రక్షించి వ్యాపింప జేసినది. జోఆఫ్ఆర్క్- ఫ్రాన్సు విమోచనముచేసిన యితిహాసము దివ్యఘట్టము. గతించిన అయిరోపా మహాసంగ్రామ సమయమునందువలెను వర్తమానకాలమును నీ పరిస్థితులనే వెల్లడి చేయుచున్నది. ఆదికాలమునుండియును జర్మనీ ఫ్రాన్సురాజ్యములకు గల వైర ముపశమించుటకు సాధనములు దుర్లభములు. జర్మనీయందు గతవత్సరమునందు నాజీ పక్ష విజృంభణము తిరిగి ౧౯౧౪-వ సంవత్సర పరిస్థితులను సమకూర్చుచున్నది. ఫ్రాన్సుదేశము పూర్వము వలెనే సంగ్రామసన్నాహములను చేయుచున్నది. గత సంవత్సరమునందు సైన్యములకు ౫,౯౦,౦౦,౦౦౦ సవరనులు వ్యయమైనవి. 3000 విమానదళమును గలిగి విమానబలమునందు మొదటిదిగనున్నది.

ఫ్రాన్సుదేశమునందు గత సంవత్సరాదాయము 30,00,00,000 సవరనులు; అప్పు 3,౮౦,౪౦,00,000 సవరనులు. ఇతరరాజ్యములందువలెనె ఫ్రాన్సు దేశమునందును గతసంవత్సరమునందు గలిగిన ఆర్థిక దుస్థితి కలవరమును గలుగజేసినను ఫ్రాన్సుప్రభుత్వము బంగారు పరిమాణమును విడువకను వ్యాపారపరిశ్రమలను రక్షించినది. పశ్చిమోత్తరదిశలందు అర్బుదముల ద్రవ్యమును వ్యయముచేసి దుర్భేద్యములైన దుర్గావళులను నిర్మించినది. గత సంవత్సరమునందు ౫ ప్రభుత్వములు మారిపోయినవి. డలాడియరు ప్రభుత్వ పతనానంతరము పారిసు నగరమునందు జరిగిన కొట్లాటలు పరదేశీయులకు సంశయములను గలుగజేసినను ఫ్రెంచి ప్రజల నిశ్చలదేశ భక్తిని స్వాతంత్ర్యప్రభుత్వమును చలింపజేయలేదు. పారిసు నగరమునందు సాంఘిక పక్షమునకును ప్రభుత్వపక్షమునకును గలిగిన సమరము, మంత్రాంగములను వెల్లడిపరచినను, ఫ్రెంచిప్రజల దేశాభిమానము ఆపత్సమయమునందు పూర్వమువలెనే స్థిరపడినది.

డొమర్గీగారు నిర్ణయించిన మంత్రివర్గము ఫ్రెంచి ప్రజలదేశభక్తికిని సంయోగశక్తికిని నిదర్శనము. మంత్రివర్గమునందు సాంఘికాభిమానులు, ప్రజాస్వామికాభిమానులు, వివిధపక్షములవారును కలరు. ఎనుబదియేండ్లు నిండిన డొమర్గీగారు ప్రధానమంత్రిగను, ౭౮ ఏండ్లుగల మార్షలు పేటన్‌గారు యుద్ధాంగమంత్రిగను, బార్థోగారు విదేశాంగమంత్రిగను, హెరియట్ టార్డూ మొదలగు ప్రసిద్ధనాయకులితర మంత్రులుగ నేర్పడుటయును ఫ్రెంచి ప్రభుత్వమునకు స్వదేశమునందును విదేశములందును మహాబలమును సమకూర్చినది. ఫ్రెంచిప్రభుత్వ నిర్మాణము గ్రేటుబ్రిటను, జర్మనీ, ఇటలీ, రష్యా దేశములందును, చిన్న రాజ్యములందును కర్తవ్యాకర్తవ్య నిర్ణయములకు అవకాశములను గలుగజేసినది. ఫ్రాన్సురాజ్యము ౧౯౧౪-వసంవత్సరమునకు పూర్వమువలెనే ఇప్పుడును రష్యా రాజ్యముతో సంధిని జేసికొనుట ఫ్రెంచిప్రజల స్వభావమును యూరపురాజ్య తంత్రముల పరమార్థమును తెలుపుచున్నది. ఫ్రాన్సు స్వాతంత్ర్య రక్షణమునకు నిరంకుశాధికార నిలయమైన జారుప్రభుత్వమును, కమ్యూనిస్టులకు ఆకరమైన సోవియటు ప్రభుత్వమును సమానములు. రుష్యా ఫ్రాన్సు ప్రభుత్వముల మిత్రత్వము మధ్య యూరపురాజ్యములకును ఆత్మవిశ్వాసము గలుగజేసినది. కమ్యూనిస్టు విధానమును నిర్మూలించుటకు సమకట్టిన నాజీ ఫాసిస్టుపక్షములకు జిజ్ఞాసకు కారణమైనది. ఐరోపాసంగ్రామమునకు పూర్వమువలెనే వర్తమానకాలమునందును యూరపురాజ్యము లన్నియును పక్షములుగజేరి రాజ్యబలసంరక్షణమును ప్రబలరాజ్యభంజనమును జేయుటకు చేయుచున్నప్రయత్నములు సం

గ్రామ స్వరూపమును దాల్చుట సహజమైనను సంగ్రామఫలము మానవ స్వాతంత్ర్య ధర్మాభ్యుదయమునందు గోచరమగుచున్నది. పూర్వమువలెనే వర్తమానకాలమునందును వివిధ రాజ్యములును పక్షములుగ నేర్పడినను వివిధరాజ్యములందును నిరంకుశాధికార నిర్వాహకులు సర్వాధికారములను నిర్వహించుచున్న సమయమందు ప్రాన్సుదేశము వివిధపక్షముల సంయోగబల సాధనమునను ప్రభుత్వనిర్వహణము నేయబూనుట స్వాతంత్ర్య ధర్మాభ్యుదయమునకు శుభసూచకముగనున్నది. దేశస్వాతంత్ర్యము, సామ్రాజ్య రక్షణము, మానవస్వాతంత్ర్య వికాసము, మానవ స్వాతంత్ర్య ధర్మపరిణామమునందు సమాన ప్రతిపత్తిని గలిగియుండుటకు చిరకాలమునుండియును ప్రాన్సుదేశమునందు సంప్రాప్తములైన రాజ్యాంగపరివర్తనములు సాధనములుగాగలవు.

ప్రపంచపరిణామమునందు ఆదికాలమునుండియు వ్యక్తులకును, సంఘములకును అధికారనిర్వహణమునందు సంరంభము సహజము. వ్యక్తులు గురువులైనను, ప్రభువులైనను, పండితులైనను, వీరులైనను, తత్త్వజ్ఞులైనను ప్రజాసంస్కారమున కనుకూపముగ పరివర్తనమునకు అధికారదాసులగుదురు. ప్రజల నిస్సహాయస్థితియును భయమును వ్యక్తుల నాయకత్వమునకు వినియోగపడుచున్నవి. వర్తమానకాలమునందు ఇటలీయందు ముస్సోలినియు, జర్మనీయందు హిట్లరు, ఆస్ట్రియాయందు డోల్ఫస్, టర్కీయందు కెమల్ పాషా, రష్యాయందు స్టాలిన్, అమెరికాయందు రూజువెల్టు, హిందూస్థానమునందు గాంధీ మొదలగు ప్రముఖులు నిర్వహించుచున్న నాయకత్వము ప్రజాసంస్కారమున కనుకూపముగ నున్నది. ఇటలీయందు నల్లషర్టుల నాయకుడు ముస్సోలినీ నిరంకుశధ్వజమును స్థాపించి నిర్వహించుచున్న వ్యవహారములు నిందాస్తోత్రములకు పాత్రములగుచున్నవి. పదేండ్లలో ముస్సోలినీనామము యూరపునందు మారుమ్రోగినది. యౌవనమందు సాంఘికవాదియైన ముస్సోలినీ మధ్యమదశయందు ఫాసిస్టుగ మారుటయును, ఇతరరాజ్యములకు మార్గదర్శకుడగుటయును విచిత్రము. ఐరోపామహాసంగ్రామానంతరము ప్రపంచమునందు కలిగిన ఉత్సాహనిరుత్సాహములు ఇటలీయందును వ్యాపించినవి. మతాధిపతి పోపు రాజ్యాధిపతి విక్టర్ ఇమాన్యుయల్ నడుమను ప్రజలు కాలయాపన జేయుచుండిరి. ఐరోపా మహాసంగ్రామమునందు ఇటలీరాజ్యమునకు ౧,౯౭,౦౦,౦౦,౦౦౦ సవరనులు వ్యయమైనవి. ప్రజలు మతాచారవ్యవహారములకును, దురాచారములకును దాసులై కాలయాపన చేయుచుండిరి. యువజన హృదయాంతర్గతమైన కార్యపరత్వమును సాధించుటకు ముస్సోలినీగారి కార్యశీలి వినియోగపడినది. ఇటలీయందువలెనే ఇతరరాజ్యములందును వ్యాపించియున్న నిస్సహాయస్థితి ఫాసిస్టువిధానము నాకర్షించినది. గతసంవత్సరము ఇటలీ దిగుమతులు ౮,౯౦,౦౦,౦౦౦, ఎగుమతులు ౭,౮౦,౦౦,౦౦౦. ఆదాయము ౧౮,౮3,౮౮,౦౦౦ సవరనులు. ఫాసిస్టు ప్రభుత్వము తలపెట్టిన అభ్యుదయము దేశమునకు సాధ్యముకాకపోయినను దేశమునందు ఔత్రభావము విజృంభించినది.

గతసంవత్సరమునందు నౌకాదళమునకు సైన్యాదులకు ౨ కోట్ల30 లక్షలు, సవరనులు వ్యయము చేయబడినవి. ఫాసిస్టువిధానము సాధ్యముచేయని ఆర్థిక పారిశ్రామికాభివృద్ధిని విదేశవ్యాపారాక్రమణమూలమునను, రక్షణవ్యాపారమూలమునను, సాధ్యము జేయుటకు ముస్సోలినీప్రభుత్వము యత్నించుచున్నది. ఇతరరాజ్యములందువలెనే ఇటలీయందును నీ ప్రయత్నము సఫలమగుటలేదు. ముస్సోలినీలక్ష్యము ఆస్ట్రియా, హంగరీ, జకోస్లోవోకా, రుమేనియా రాజ్యములను ఇటలీపక్షమునకు నాకర్షించుటకు వినియోగపడుచున్నది. కార్య శూరుడును ధీరుడును నైన ముస్సోలినీ నిరూపించిన ఫాసిస్టుకార్యవిధానము ప్రపంచలక్ష్యమును ఆకర్షించుచున్నది.

జర్మనీయందు నాజీపక్షమునకు గతసంవత్సరము నందు గలిగిన అపూర్వవిజయము యూరపునందు మహా సంచలనమును గలుగజేసినది. నాజీపక్షము యూదులు, కమ్యూనిస్టులు, క్రేడుయూనియనులు మొదలగువారిపట్ల చూపిన దురాగ హము ప్రపంచమునందు అసహ్యమును కలుగజేసినది. నాజీపక్షనాయకుడైన హిట్లరుగారు పార్లమెంటుసమ్మ తిని జర్మనీయందు నిరంకుశాధికారమును వహిం చిరి. పార్లమెంటునందు నాజీపక్షము సంపూర్ణాధి కారమును గలిగియున్నది. హిట్లరుగారు నిరంకుశాధి కారనిర్వహణమున కుపక్రమించిన ప్రస్థానము నాజీ లకు పరమోత్సాహమును గలుగజేసినను యూరపు రాజ్యములందు కలవరమును గలుగజేసినది. సంగ్రామా నంతరము జర్మనీ యవలంబించిన ఆర్థికవిధానము బ్రిటిషు రాజ్యతంత్రజ్ఞుల యామోదమును బడసినను నిగుపయోగము. సంగ్రామానంతరము జర్మని గ్రేటుబ్రి టను నితరరాజ్యములనుండి ౧,౦౦,౦౦,౦౦,౦౦౦ సవ రనుల నప్పచేసినది. అప్పనకు వడ్డి ౬,౫౦,౦౦,౦౦౦ సవరనులనిచ్చుటకు జర్మని నిరాకరించినది. ఆయుధవిసర్జ నము సకలరాజ్యములకును సమానముగ నుండవలయు ననియును, వర్సెలుసంధి జర్మను సంహారమున కేర్పడినదని యును హిట్లరుగారు ప్రకటించిరి. అక్టోబరు మాసము నందు ఆయుధ విసర్జనసభను, నానాజాతి సమితిని జర్మని రాజ్యము విడిచినది. సంగ్రామానంతరము విషాదస్థితి యందు మునిగియున్న జర్మనులకు హిట్లరు నాయకత్వము క్రిందను నాజీమంత్రోచ్చారణము మహాశక్తినిసమకూర్చి నది. నాజీశూర సైనికులు స్వదేశమునందు వివిధపక్షము లను నిర్మూలముచేసినతరువాతను వారి లక్ష్యమును, ఆస్ట్రియా, పోలాండు, ఫ్రాన్సు మొదలగు రాజ్యములకు మరల్చిరి. జర్మనికి సహజసంస్కారమైన క్షాత్ర శీలము నాజీపరిణామమును పొందినను యూరపురాజ్య ములకు దుస్సహముగనున్నది. హిట్లరుగారు శాంతి మార్గమునను ఆస్ట్రియామొదలగు దేశములందు గల జర్మనుల సంయోగమును జేయుటకు పన్నినతంత్ర మును ఇటలీ, ఫ్రాన్సు, గ్రేటుబ్రిటను, ఆస్ట్రియా మొద లగు రాజ్యములు ప్రతిఘటించినవి. జర్మనియందు నాజీ పక్షము (Nationalist Socialist) నామమునను జేయు చున్న క్షాత్రవిజృంభణము గ్రేటుబ్రిటనునందు జాతీయ ప్రభుత్వము సంకల్పించిన క్షాత్రవిజృంభణమువలెను సాంఘికపక్షప్రయోజనవ్యాపనమును నిర్మూలము చేయు టకు వినియోగపడగలదు.

జర్మని హిట్లరు

వర్తమానకాలమునందు ప్రపంచలక్ష్యము సం యుక్త సోవియటు రష్యారాష్ట్రములమీదను ప్రసరించు చున్నది. సంయుక్తరష్యారాష్ట్రములు ౮౨,౪౧,౬౭,౬౭3 చదరపుమైళ్ళ విస్తీర్ణమును ౧౬,౭౧, ౪3,౦౦౦ ప్రజలనుకలిగి యూరపు ఆసియాఖండములందు వ్యాపకమును గలిగియున్నది. రష్యారాష్ట్రములందు హిందూస్థానము నందువలెనే నూటికి ౮౦ మంది గ్రామసీమలందే నివ సించుచున్నారు. సంయుక్తరష్యారాజ్యములందు స్వపరి పాలనముగల ౫౦ ప్రభుత్వములు గలవు. గ్రామము నుండి రాష్ట్రమువరకును వ్యాప్తమైన స్వపరిపాలనభాగ ములందు సోవియటుప్రాతినిధ్య పరిపాలనము వ్యాపించి యున్నది. సోవియటుపరిపాలనావిధానము మొదట సందే హములకు మూలమైనను కాలక్రమమున నితర రాజ్య ములకును విచారణయోగ్యమగుచున్నది. విద్యావిధాన మునందును దేవాగారములందును సోవియటుప్రభుత్వము దేవతారాధనమును నిషేధించి మతగురువుల యాగ్రహా మునకు గురియైనది. సోవియటుప్రభుత్వ మవలంబించిన పంచవర్ష నిర్మాణకార్యవిధానము రష్యారాజ్యవికాసము నకు వినియోగపడినట్లు విమర్శకు లభిప్రాయపడు చున్నారు. సోవియటు రష్యా జారు ప్రభుత్వము చేసిన అప్పులను నిరాకరించుటవలన యూరపురాజ్యముల యాగ్రహబహిష్కారములకు గురియైనది. కాని కాల క్రమమున యూరపురాజ్యములన్నియును రష్యా వ్యాపా రమును తిరిగి ప్రారంభించినవి. ౧౯3౧ నందు బ్రిటిషు

సోవియటు రష్యా

ద్వీపములనుండి ౯౦,౪౪,౦౦౦సవరనుల దిగుమతులును బ్రిటిషుద్వీపములకు3,౨౧,౭౯,౦౦౦సవరనుల యెగుమతులును చేయబడినవి. రష్యానుండి యూరపు రాజ్యములకు ఖనిజములు, ధాన్యములు, కలప, పెట్రోలియమ్ మొదలగు పదార్థములు ఎగుమతి చేయబడుచున్నవి. ౧౯౩౨-33 సంవత్సరమునందు దేశాదాయము 3౫,౦౧,౦౯,౦౦,౦౦౦ వ్యయము 33,౨3,౦౯,౦౦,౦౦౦ రూబులులు సోవియటురష్యాప్రభుత్వము స్థాపించిన తరువాత ౮,౫౦,౪౫,౦౦,౦౦౦ రూబులులు అప్పులు చేయబడినవి. సైన్యశిక్షణ వ్యాపనమునకు సోవియటురష్యా యావచ్ఛక్తిని వినియోగించుచున్నది. సైన్యనిర్మాణముతోపాటు విమాననిర్మాణమును, నౌకానిర్మాణమును చేయుచున్నట్లు వ్యవహారములు తెలుపుచున్నవి. ౧౯౩౨ నందు మొదటి ౫ ఏండ్లవిధానము ముగిసినది. తిరిగి ౫ ఏండ్లవిధానము ప్రారంభింపబడినది.

రష్యాదేశమును స్టాలినుగారి ప్రభుత్వము రాజకీయార్థిక పారిశ్రామిక విషయములందు ప్రముఖదేశమును చేయుటకు యావచ్ఛక్తిని వినియోగించి బలవంతముగ ప్రజలచేత పనిచేయించుచున్నది. ఈ సంవత్సరమునందు రష్యాయందు ౯,౦౦,౦౦,౦౦౦ టన్నుల ధాన్యము పండినట్లు తెలియుచున్నది. పరిశ్రమలందువలెనే వ్యవసాయమునందును ప్రజలను బలవంతముగ పనిచేయించుచు లాభము నష్టము ప్రభుత్వము పొందుచున్నది. దేశమునందు గల అయిదింట నాల్గవవంతు భూమిని ప్రభుత్వము వ్యవసాయము చేయించుచున్నది. వ్యవసాయవిధానమునందు నవీనయంత్రసాధనములు వాడబడుచున్నవి. అనుభవమును, శాస్త్రపరిజ్ఞానమును గల పనివాండ్రు నాయకులుగ నేర్పడి వ్యవసాయపరిశ్రమలందు పనులను చేయించుచున్నారు. పరిణామ మెటులున్నను ప్రపంచమందు మానవస్వాతంత్ర్య పరివర్తనమునందు నూతనాధ్యాయమును నిర్మించుటకు సోవియటు ప్రభుత్వవిధానములు వినియోగపడగలవు. సోవియటు ప్రభుత్వము కమ్యూనిస్టుప్రచారము కొంతవరకు విరమించి కారీ రూపమున సోవియటువిధానమును ప్రపంచమునకు పరిపాటి చేయుటకు ప్రయత్నించుచున్నది. సోవియటు ప్రభుత్వము మతశిక్షణమునందు, దైవారాధనయందు, వివాహసంబంధమందు, విద్యాశిక్షణమునందు, వ్యవసాయ పరిశ్రమనిర్వహణమునందు, సంగ్రామసన్నాహములందు, యంత్రాద్యుపకరణోపయోగములందు, వైద్యసహాయమునందు చూపుచున్న సాహస ధైర్యములు, నిరర్థకములైన ప్రాచీనాచార సంస్కారములను విడిచి, ప్రయోజనకరములైన నవీనసంస్కారసాధనముల నవలంబించుటకు ప్రపంచమునకు వినియోగపడగలవు. సోవియటుపరివర్తనము భావికాలమునం దెటులు పరిణమించినను మానవస్వాతంత్ర్యసంరంభమునందు నూతన శకనిర్మాణమునకు వినియోగపడగలదు.

ఆసియాఖండము భూభాగములందు విశాలమైన ప్రాచీనఖండము. ఆసియా భూతలమునందు మూడవ వంతు విస్తీర్ణమును ౧,౦౧,3౦,౦౦,౦౦౦ ప్రజలను కలిగి యున్నది. భూగోళమునందు ఆసియా గల ౧౯౫ కోట్ల ప్రజలందును ౧౦౧ కోట్లు ఆసియాయందు కలరు. చీనాయందు ౮౨, హిందూస్థానమునందు 3౫, ఆసియా రుష్యాయందు ౫, నెదర్లాండునందు ౬, జపానురాజ్యమునందు ౯ కోట్ల ప్రజలు కలరు. ఆసియాఖండము ప్రకృతిసంపదల కాకరమై ఆదికాలమునుండియును మానవాభ్యుదయమునకు వినియోగపడినవిధమును ప్రపంచేతిహాసములు వ్యక్తముచేయుచున్నవి. యూరపురాజ్యముల వ్యాపనాధిపత్యము లాసియాఖండవాసులను నిరర్థకులను నిర్వీర్యులను నిర్ధనులనుజేసినది. ఆసియా ఆఫ్రికా ఖండములయాధిపత్యము యూరపురాజ్యముల భాగ్యభోగములకువలెను విజ్ఞానమునకును మూలాధారము. ఆసియాయందు ౨౦ లక్షల విస్తీర్ణమును 3౬ కోట్ల ప్రజలును గల బ్రిటీషుసామ్రాజ్యాంతర్భాగములు గలవు. బ్రిటీషు ద్వీపము లాసియాఖండమునందలి బ్రిటీషు సామ్రా

జ్యాంతర్భాగములకు 3౨ కోట్ల సవరనుల ఎగుమతు లను, సామ్రాజ్యాంతర్భాగములనుండి 30 కోట్ల సవ రనుల దిగుమతులను జేయుచు ౯౨ కోట్ల సవరనుల నప్పు నిచ్చినది. ఆసియాసామ్రాజ్యాంతర్భాగములందు హిందూస్థానము బ్రిటీషుసామ్రాజ్యశుభస్థితికి మకుట ముగ నున్నది. యూరపురాజ్యము లాసియాఖండభాగ ములను తాత్కాలికమైనబాహుబలముచేతను జయించి నను ఆసియాఖండము యూరపు రాజ్యములను నిత్యమైన ధర్మబలముచేతను జయించినది. యూరపు రాజ్యముల విజ్ఞానమునకు మూలాధారము లైన యవన రోమక సంస్కారములును ఆసియా విజ్ఞాన ఫలములు. యవనతత్త్వశాస్త్రమును రోమక ధర్మ శాస్త్రమును ఆసియావిజ్ఞానసంస్కారఫలములు ఆసియా యందలి అలెగ్జాండరువిజయములును, రోమకసామ్రా జ్యవిజయములును నామరూపములు లేకను జీర్ణించినను ఆసియావైజ్ఞానికవిజయము లవిచ్ఛిన్నముగను పల్లవించి ప్రసవించుచున్నవి.

యూరపు మతధర్మ సంస్కారము నకు మూల బీజమైన క్రైస్తవమతమున కాసియాఖండము జన్మ స్థానము. క్రైస్తవమతము పశుప్రాయులైన యూరపు ప్రజలను మానవధర్మ పరాయణు లను చేసిన విధమును యూరపు దేశచరిత్రములు వెల్లడి చేయుచున్నవి. యూరపు రాజ్యములు క్రైస్తవమతమును స్వీకరించినను క్రైస్తవ ధర్మవికాసము ప్రాచ్యదేశములందువలెను పాశ్చాత్య దేశములందు సాధ్యము గాని విధమును క్రైస్తవమత వ్యాపనము బోధించుచున్నది. ప్రపంచవ్యాప్తము లైన క్రైస్తవమహమ్మదీయమతములకును తత్త్వశాస్త్రము లకును నాసియాఖండము జన్మస్థానము. ఆరంభమునందు యూరపురాజ్యముల పశుబల మాసియాఖండవాసులకు సంభ్రమసమ్మోహములను గలుగజేసినను సహజమైన ధర్మసంస్మరణము సమ్మోహనాస్త్రములను శిథిలము చేయుటకుప్రక్రమించినది.

విజ్ఞానవిజయము

జపానీయుల బాహుబల విజయములు ప్రాచ్యుల కాత్మ సంస్మరణమునకును, ఆత్మ విశ్వాసమునకును, వినియోగపడినవి. సంగ్రామరంగములందువలెను ఆర్థిక వ్యాపార పారిశ్రామిక రంగములం దును జపానీయుల విజయములును

జపాను

పాశ్చాత్యుల పరాజయములును శ్వేత జాతుల యూన్నత్య భ్రమను శ్వేతేతర జాతుల నీచత్వ భ్రమను తొలగించి ఆసియా వాసులకు ప్రత్యభి జ్ఞానము గలిగించినవి. ఆసియాఖండవాసులకు ముఖ్యము గను జపాను ప్రజలకు గలిగిన ప్రత్యభిజ్ఞానము భయం కరమైన సంగ్రామపరిణామమును బొందుట సంభవము. కాలాంతరమునందైనను యూరపు పరాజయమును, ఆసియావిజయమును ధ్రువములైనను సన్నిహితభావిపరి ణామము దారుణముగ నున్నది. మంచూరియారంగము నందు రుష్యా-జపానురాజ్యములు చేయుచున్న సంగ్రామ సన్నాహములు పాశ్చాత్యరాజ్యముల యాదరణమునకు పాత్రములై భయంకర పరిణామమునకు బీజము లగు చున్నవి. మంచూకో స్వతంత్రరాజ్య స్థాపనమునకు, నానాజాతిసమితిరూపమునను యూరపురాజ్యములును, అమెరికా - సంయుక్త రాష్ట్రములును ప్రతిఘటించినను తన దృఢసంకల్పమును సార్థకము చేయుటకు జపానున కాయుధవిసర్జననభను విసర్జింపవలసిన యవసరముగలిగి నది. కెయిజరు 30 ఏండ్లకుపూర్వము నిర్ణయించి నటులు శ్వేతజాతు లన్నియును జేరి పింగళజాతు లను నల్లజాతులను నిర్జింపబూనుట సహజము. శ్వేతజాతుల సంస్కారమె ప్రపంచేతిహాసములందు సుందోపసుందో పాఖ్యానముగను పరిణమింప గలదు. ఆసియా ఖండవాసులకు ప్రాణ మాన ధన ధర్మ రక్ష ణముల కాసియాఖండవాసుల సంయోగ మత్యంతావ సరము. ఆసియాఖండసంయోగమునకు చీనా హిందూ స్థానముల సానుభూతిని బడసి జపాను నాయకత్వమును వహించుట సంకల్పసిద్ధికి సాధనముగ నుండగలదు. ప్రపంచమునందు శాంతిని ధర్మమును స్థాపించుట

కాసియాధర్మవిజయమునకు బలవిజయమును నవసరముగ నున్నది.

దూదిపరిశ్రమవ్యాపార నిర్వహణ విషయములందు జపాను హిందూస్థానములకును జపాను లాంకాషైరులకును జరుగుచున్న రాయబారపు వార్తలు భావిపరిణామమునకు ప్రస్తావనలు. బ్రిటీషు రాజ్యాధికారులు హిందూస్థానమునందు వలెను ప్రపంచమునం దంతటను వ్యాపార పరిశ్రమల పంపకమును జపానుకును స్వదేశములకును ప్రతికూలముగను గోరుచున్నారు. ఆసియాఖండసంయోగావసరమును జపాను ప్రకటించినవిధము మానవస్వాతంత్ర్యధర్మాభిలాషుల కభివందనపాత్రము. శ్వేతప్రజల స్వప్రయోజనపరాయణత్వమునకు ౧౦౧౦ కోట్ల ప్రజలను నిరంతరదరిద్రదాస్యావరణములందు నిలిపియుంచుట మానవధర్మాభ్యుదయమునకును, విశ్వకల్యాణమునకును శ్వేతముఖులస్వప్రయోజనములకును నిరుపయోగము. నిస్సహాయస్థితియందున్న ఆసియారాజ్యములకు దైవమె శరణ్యముగ నున్నది.

చీనారాజ్యము

ప్రపంచరాజ్యములం దత్యంత ప్రాచీన సంస్కారము గల చీనారాజ్యోదంతము గజేంద్రమోక్షోదంతముగ నున్నది. పరమసాధువులైన చీనా ప్రజలు పాశ్చాత్యులకు పరిహాసపాత్రులైనవిధమునకు పాశ్చాత్య నవల లంపటి వర్ణనలు ప్రమాణములు. ౪౧ కోట్లసాధుజనులప్రబోధము ప్రపంచపరిణామమునందు మహోదయమునకు వినియోగపడగలదు. స్వదేశమునం దన్యోన్యకలహాములు, జపాను విజృంభణము, రుష్యాప్రతిఘటనము చీనాభావిపరిణామమును దురూహము చేయుచున్నను చీనాప్రబోధవికాసములు విజయమును బొందుచున్నవి.

హిందూస్తానము

ప్రపంచవ్యవహారములందు దుర్భరమైన ఆసియాఖండ స్థితిగతులు హిందూస్థాన స్థితిగతులను దుర్భరతరము చేసినవి. బంకించంద్రుని "వందే మాతరం" గీతమును స్మరించిన భారతీయులకు హిందూస్థానము నావరించిన నిస్సహాయస్థితి పరమవిషాదమును గలుగజేయుచున్నది. సుజల పూరితములైన నదీనదములను, విశాలమైన సముద్రతీరమును, అపారమైన సహజసంపదలను, విశేషమైన పాడిపంటలను, ప్రాచీన సంస్కారమును, ౩౫ కోట్ల ప్రజలను గల్గియున్న హిందూస్తానము వర్తమానకాలమం దనుభవించుచున్న సందిగ్ధావస్థ వర్ణనాతీతము. వివిధమతములకును, భాషలకును, సంప్రదాయాచారములకును నిలయమైన హిందూస్తానమందు పారతంత్ర్య స్థితియందు సంయోగ సాహచర్యములు దుర్లభములుగ నున్నవి. హిందూస్తానము ౯ పెద్దరాష్ట్రములుగను, ౪ చిన్నరాష్ట్రములుగను, ౬౦౦ స్వదేశ సంస్థానములుగను విభజింపబడినది.

హిందూదేశ ప్రధాన రాష్ట్రములు

	విస్తీర్ణము (చదరపుమైళ్లు)	జనసంఖ్య	జనసంఖ్యాధిక్యము చదరపుమైలున
బర్మా	౩,౩౩,౫౦౦	౧,౪౬,౫౦,౦౦౦	౬౩
మదరాసు	౧,౪౭,౩౦౦	౪,౬౫,౪౦,౦౦౦	౩౯
బొంబాయి	౧,౨౩,౬౦౦	౨,౧౪,౦౦,౦౦౦	౧౭౬
సంయుక్తరాష్ట్రములు	౧,౦౬,౩౦౦	౪,౪౪,౧౦,౦౦౦	౪౫౫
మధ్యరాష్ట్రములు, బీరారు	౯౯,౯౦౦	౧,౫౫,౧౦,౦౦౦	౧౫౫
పంజాబు	౯౯,౦౦౦	౨,౩౫,౪౦,౦౦౦	౨౩౪
బీహారు, ఒరిస్సాలు	౮౩,౦౫౦	౩,౭౬,౪౦,౦౦౦	౪౫౪
బెంగాలు	౭౭,౫౦౦	౫,౦౯,౧౦,౦౦౦	౬౪౬
ఆసాము	౫౫,౦౦౦	౭౬,౭౦,౦౦౦	౧౫౭

రాష్ట్రములందు హిందువు లధికముగాగల రాష్ట్రములు ౭. మహమ్మదీయు లధికముగా గల రాష్ట్రములు ౪. ఉత్కళ సింధురాష్ట్ర నిర్మాణమువలన నొక మహమ్మదీయ రాష్ట్రమును నొక హిందూరాష్ట్రమును నేర్పడగలవు. హిందూ మహమ్మదీయ సమ్మేళనమునందు రాష్ట్రముల ఆధిక్యము సాంఘిక సంరంభములకు

కారణమైనది. హిందూదేశమునందు 3౫ కోట్ల ప్రజలు ౨,౫౭౫ పట్టణములందును, ౬,౯౬,౮3౧ గ్రామము లందును ౭,౧౦,౬౨,౨౮౮ గృహములందును నివసించు చున్నారు. 3౧ కోట్లమంది గ్రామములందును, ౮ కోట్ల మంది పట్టణములందును నివసించుచున్నారు. ప్రజలందు హిందువులు ౨,3౯౧, మహమ్మదీయులు ౭౭౬, బౌద్ధులు ౧౨౭, క్రైస్తవులు ౬౨, సిక్కులు ౬3, జైనులు ౧౨, పార్శీలు ౧, ఆరణ్యకులు ౮౨లక్షలుగలరు. ప్రజలందు ౧౦౦ కి ౬౮ హిందువులు, ౨౨ మహమ్మ దీయులు, క్రైస్తవులు ౧.౮, సిక్కులు ౧.౮, ఇతరులు ౬.౮ వంతున గలరు. హిందూదేశమునందు ౫,౦౧,౯౫, ౭౭౦ నిమ్న జాతిప్రజలు కలరు. వీరు క్రమముగ క్రైస్తవ, మహమ్మదీయమతములను స్వీకరించుచు మహమ్మదీయ క్రైస్తవజనమతాభివృద్ధికి తోడ్పడుచున్నారు. ప్రజలలో ౧౦౦ కి ౬౬ మందికి వ్యవసాయపరిశ్రమజీవనాధారముగ నున్నది. మగ్గములపరిశ్రమ ౧౦౦ కి ౧౦ మందికి జీవనాధారముగ నున్నను క్షీణించుచున్నది. దేశము నందు ౨౬౫ భాషలు వాడుకలోనున్నను ఈక్రిందివి ప్రధానభాషలు :

పశ్చిమహిందీ	౭,౧౫,౮౭,౩౦౦
బీహారీహిందీ	౩,౭౯,౨౭,౩౦౦
బెంగాలీ	౫, 3౮,౬౯,౩౦౦
ఆంధ్రము	౩,౬3,౭౮,౩౦౦
మరాటి	౩,౦౮,౯౦,౩౦౦
తమిళము	౩,౦౮,౧౩,౩౦౦
పంజాబీ	౧,౬3,౯3,౩౦౦
రాజస్థానము	౧,3౮,౯౮,౩౦౦
కన్నడము	౧,౧౩,౦౬,3౮౦
గుజరాతీ	౧,౦౮,౮౯,౯౮౮
ఓడ్రము	౧,౧౧,౯౮,3౬౫
బర్మీసు	౯౯,౬౦,3౯౮
మళయాళము	౯౧,32,౬౧౫
ఇంగ్లీషు	౩,౧౯,౦౦౦

హిందీహిందుస్థానీభాషలు క్రమముగ వ్యాపించుచున్న విధము దేశపరిస్థితులు విశదము చేయుచున్నవి. హిందీ భాష వ్యాపించుచున్నను హిందువులసంఖ్య యన్ని రాష్ట్ర ముల యందును క్రమముగ తగ్గుచు మహమ్మదీయ, క్రైస్తవుల సంఖ్య వృద్ధిని పొందుచున్నది.

హిందూదేశమునకు ప్రధానపరిశ్రమయైన వ్యవ సాయపరిశ్రమ గత సంవత్సరమునందు దుర్గతిపాలైనది. హిందూస్థానమునందు వ్యవసాయమునకుతగిన ౮ 3,౩౭, ౫౦,౦౦౦ యెకరములభూమియందును ౩౬,౧౧, ౧౫,౦౦౦ యెకరములు వ్యవసాయము చేయబడినవి. వ్యవసాయమునందు ౨౧ కోట్లయెకరములు ఆహారపదార్థ ములకును, ౫ కోట్ల యెకరము లితరపదార్థములకును వినియోగపడినవి. ఆహారపదార్థములందు బియ్యము 33౦, గోధుమలు ౯౦, చెరుకు 3౮, అవిశెలు ౫౫, ఆవాలు ౧౦, వేరుశనగ ౨౬, నువ్వులు ౮ లక్షల టన్నులుపండి నవి. గత సంవత్సరమునందు ౮౦,౬౦,౦౦౦ దూది బస్తాలు ఉత్పన్నమైనవి. నాలుగేండ్లలో దూదిపంట ౧౧ లక్షలబస్తాలు తగ్గిపోయినది. విదేశవ్యాపారము తగ్గిపోవుటవలన వ్యవసాయదారుల ఆర్థికస్థితి దుర్దశనంది నది. హిందూదేశమునందుగల వ్యవసాయ క్షేత్రములందు ౮,౯౬,౯౭,౦౦౦ యెకరములకు మాత్రమే నీటిపారు దల కలదు. వ్యవసాయాభివృద్ధికి నాల్గుకోట్ల యెకరముల భూమియున్నను తగిన సదుపాయములు లేకున్నవి. దేశమునందు గల జలాశయములను, ప్రవాహములను నీటిసదుపాయములను గల్పించుటకు వినియోగించుట వలన వ్యవసాయ వ్యాపనమున కవకాశములు గలవు. తోటపంటలను వ్యాపింపజేయుటకును దేశమునం దంత టను నీటివసతులను కల్పించుట ప్రభుత్వధర్మము. రాజ్యా దాయమునందు 3౮,౫౭,౮౫,౦౦౦ రూపాయలు భూమిసిస్తునుండి వచ్చుచున్నను వ్యవసాయాభివృద్ధి కిని, రైతులక్షేమమునకును ప్రభుత్వము చేయుచున్న సహాయము స్వల్పము.

వ్యవసాయమువలె వ్యాపార పరిశ్రమలును ప్రపంచావృతమైన ఆర్థికదురవస్థవలన వెనుకబడు చున్నవి. గత సంవత్సరమునందు హిందూదేశపు ఎగుమతులు ౧౩౬ కోట్లు. దిగుమతులు ౧౩౩ కోట్లు. దిగుమతులందు ౭ కోట్లు అభివృద్ధియున్నను యెగుమతులందు ౨౫ కోట్లు తగ్గినది. గతసంవత్సరమునందు ౨,౧౭౬ లక్షలు విలువగల బట్టలును ౧౫౯ లక్షల పట్టును ౭౨ లక్షల మాయపట్టును ౧౩౮ లక్షల వున్ని సరకులు హెచ్చినవి. దిగుమతులందు అభివృద్ధికి జపాను పోటీయును లంకాషైరు బలవంతమును కారణములు. జ్యూటు, వేరుసెనగ, నూనెగింజలు, దూది, తేయాకు, నూలు, బట్టలు, తోళ్లు, లోహములు తగ్గుటవలనను పండిన పంటలకైనను తగిన ధరలు లేకను రయితుల యార్థికస్థితియును, దేశార్థికస్థితియును దుర్భరము లైనవి. ఎగుమతులందు ౧౦౦-కి ౧౫ వంతునను ౭౫ కోట్లు తగ్గినవి. ఎగుమతులు తగ్గినను హిందూస్థానమున కనుకూల వ్యాపారము ౬౮ కోట్లు గలిగినదని సర్. సామ్యూయలుహోరుగారును, షూస్టరుగారును నానందించుట పండిత లక్షణము. హిందూస్థానమునకు సహాజమైన అనుకూల వ్యాపారము ౧౯౨౫-౨౬ నందు ౧౦౯ కోట్లరూప్యములది కలిగినది. అనుకూల వ్యాపారము క్రమముగను ౬౮ తగ్గినను మామూలు ఎగుమతులును దిగుమతులును ఉన్నపుడు విచారించవలసిన యవసరము గలుగదు. హిందూస్థానమునకు ౧౯౨౯-౩౩ నుండి ౧౯౩౦-౩౧ వరకును ౨౬౫ కోట్ల బంగారము దిగుమతియగుచుండినను గతించిన రెండేండ్లయందును హిందూస్థానమునుండి ౧౨౭ కోట్ల బంగార మెగుమతి చేయబడినది. గతసంవత్సరమునందు ఎగుమతియైన ౬౫౫ కోట్ల బంగారమును అనుకూల వ్యాపారమునకు మూలము. బంగారము ఎగుమతికి మారకము రేటు ౧౯౫౯ యునువిని యోగపడినది. మారకపురేటు౧౯౫౯ యుండుటబ్రిటీషు దిగుమతులకు ప్రయోజనకరములైనను హిందూస్థానపు దిగుమతుల కనర్థకముగ నున్నది. వ్యవసాయ పదార్థముల నెగుమతిచేసి అనుకూల వ్యాపారము గలుగుటకు ౧౬ మారకము రేటును, బంగారు ప్రమాణమును నుపయోగములుగ నుండగలవు. గ్రేటు బ్రిటను నిర్ణయించిన ౧౯౫౯ మారకపు రేటును స్టర్లింగు విధానమును, బంగారపు నెగుమతులును దేశార్థికస్థితిని తారుమారు చేసినవి.

జపాను వ్యాపారము

హిందూస్థానవ్యాపారమునందు చీనాజపానుదూది బట్టలవ్యాపారముచిరకాలమునుండియునులాభప్రదముగ నున్నది. జపానుపోటీవలనను క్రమముగను చీనాదూది బట్టలవ్యాపారము క్షీణించినది. జపానుకు దూదిఎగుమతులు ౧౯౨౯-౩౦ నందు ౭౦ కోట్లనుండి ౧౯౩౧-౩౭ నందు ౧౧ కోట్లకు తగ్గినది. జపానునుండి బట్టల దిగుమతులును ౧౭ కోట్లనుండి ౫ కోట్లకు తగ్గినది. జపానుబట్టలమీదను వేసిన సుంకములు వ్యాపారము తగ్గుటకు కారణము. ఇండియాజపానుదేశములకు జరిగిన దూదిపరిశ్రమనిర్ణయములు ౧౯౨౯-౩౦ నందు గల స్థితిగతులను దూదిపరిశ్రమకు గలుగజేయునని విశ్వాసము గలుగుచున్నది. లాంకాషైరు బట్టలవ్యాపారము క్రమముగ క్షీణించినది. స్వదేశమిల్లులపోటీకిని జపాను మిల్లులపోటీకిని నిలువజాలని లాంకాషైరెన్నిమాయోపాయములనుపన్నినను ఎన్నిలీసుమోడి యొడంబడికలను జేసినను నిరుపయోగములు. లాంకాషైరుమిల్లుల నిర్వాహకులు దూదికొనుట విషయమై మాటలతో కాలయాపనముచేయకను క్రియారూపమునను సార్థకము చేయుట ప్రయోజనకరము.

పరిశ్రమలు

పరిశ్రమలందు దూది, జ్యూటు,బొగ్గు, పెట్రోలియము, శర్కర, ఇనుము, పెండి,మాంగనీసు మొదలగునవి ప్రధానములు. దూదిపరిశ్రమ, లాంకాషైరు జపానుపోటీ లున్నను క్రమముగను స్థిరపడుచున్నది. దేశమునకవసరమైన ౪,౦౦౦ కోట్లగజములబట్టలందును రెండువంతులు

దేశమునందు తయారగుచున్నది. శేషించిన బట్టయును దేశమునందు తయారై గిట్టింపగుటకు సుంకములను వేయుట న్యాయసమ్మతము. స్వదేశమునం దవకాశము లున్నపుడు విదేశములనుండి ఒకగజమునుగూడ కొనుటయు న్యాయ్యముకాదు. కాని స్వాతంత్ర్య రహితమైన దేశమున కిది సాధ్యముకాదు. శర్కరపరిశ్రమ అయిదేండ్లలో ౧౭,౭౮,౦౦౦ టన్నుల నుండి 3౨,౪౫,౦౦ టన్నులకు పెరుగుట శుభకరమైనను సంతృప్తికరము కాదు. ఒక టన్ను శర్కరనుకూడ పరదేశమునుండి దిగుమతి చేయవలసిన యవసరము కనుపడదు. బాలయునందున్న శర్కరపరిశ్రమమీదనుఎత్తివేసినపన్నును వేయుటయన్యాయము. శర్కరపంటనుతగ్గించుటకై యీరాష్ట్రమందుజరుగుచున్నప్రయత్నములను భారతప్రభుత్వము ప్రజలును ప్రతిఘటించుట సకలవిధములను శ్రేయస్కరము. ఉక్కుపరిశ్రమయును రక్షణసాధనమునను వికసింపచున్నది. టారిఫుబోర్డు నిర్ణయించిన రక్షణవిధాన మంతయును బ్రిటిషు ప్రయోజనములకువలెను భారతప్రయోజనములకు వినియోగపడజాలదు. స్వాతంత్ర్యములేని రాజ్యములందు వర్తమానార్థిక దుస్థితియందు దీర్ఘకాలిక వికాసము దుర్లభము. దేశమునందు ౧౯౩౯ యందు ౮,౧౯౮ పరిశ్రమాలయములందు ౧౫,౨౮,౩౬ ప్రజలు పనిచేయుచున్నారు.

ఆర్థికస్థితి

హిందూస్థానముయొక్క ఆర్థికస్థితి శతాబ్దమునకైనను కుదుటబడుట దుర్లభము. బ్యాంకులు బ్యాంకింగు విచారణసంఘము పల్లెటూళ్ళకు గ్రస్తత ౯౦౦ కోట్లుండునటులు యించినది. ఋణగ్రస్తత బీహారున౧౫౫, మద్రాసునకు ౧౫౦ కోట్లును కలదు. బీహారాష్ట్ర స్థితిని భూకంపము దుస్సహముచేసినది. పల్లెల్లవడ్డి రేటు ౧౦౦ కి ౧౨ నుండి 3౬ వరకును అప్పులను తీర్చుట దుష్కరమైనది. భూమిధరలును లధరలును పడిపోయినవర్తమాననంవత్సరమునందస్తులె చెల్లినపు డప్పులమాటను తలపెట్టవలసినపనిలేదు. దేశమునందు విదేశ బ్యాంకులు ౧౮, ఇండియను బ్యాంకులు ౮౪, కోఆపరేటివు బ్యాంకులు ౩౦౪, ఇంపీరియలు బ్యాంకుకలిసి ౫౦౦ కోట్లధనమునుకలిగియున్నను రాయితుల కుపకృతి కొంచెమైనను కలుగకున్నది. షాహూకారులు౩,౦౦,౦౦౦ మందివారిఇష్టానుసారముగనప్పులనిచ్చుచు ప్రజలను పీడించుచున్నారు. వడ్డీని అప్పులను నియమించుటకుపంజాబుమద్రాసురాష్ట్రములందేకాకను హిందూస్థానమునం దంతటను శాసనమును నిర్మించుట యత్యంతావసరము. ౧౯౩౦-౩౧ లందు ౯౦,౦౬౪ పరపతిసంఘములు 3౮,౯౦,౭౬౮ సభ్యులను ౧౦౬౦లక్షల మూలధనమును ౬౯3 లక్షుల డిపాజిటులను గలిగి 3౭ కోట్ల నప్పుల నిచ్చినవి. గతసంవత్సరమునం దీ ప్రయోజనమును తగ్గినది. దేశావృతమైన ఆర్థికదుర వస్థయందు పూర్వపు ఋణదాత లంతరించుటయును బ్యాంకులకు విశ్వాసములేకుండుటయును రయితులస్థితిని పూర్తిగను మించివేసినవి. నూతనముగ నిర్మితమైన రిజర్వుబ్యాంకునియమములందును రయితుల కుపకృతిని గల్పించుటకు చేసిన ప్రయత్నములు విఫలము లైనవి. క్రొన్నినోటులవ్యాపన మొత్తము ౧౭౭ కోట్లనుండి ౧౬౦ కోట్లకు తగ్గినది.

విద్యా వ్యాపనము

హిందూస్థానమునందుగల 3౫ కోట్ల యందును ౫ ఏండ్లు దాటినవారియందు చదువనేర్చినవారు ౨,౮౧, 3౮,౮౫౬ మాత్రము కలరు. ౧౯3౧ యందు ౧౮ విశ్వవిద్యాలయములందు ౮౫,౦౦౦ విద్యాభ్యాసము చేసిన విద్యార్థులందు ౧౧,౧౧౮ మాత్రము కృతార్థులయిరి. విద్యార్థులందు౧౦౦-కి ౧3మంది కృతార్థులగుట విద్యావిధానమునందలిలోపమునువిశదముచేయుచున్నది.విద్యార్థులందు ౧౦౦-కి ౮౭ మంది కృతార్థులుగాకను ననుభవించెడి వ్యయప్రయాసలు పరమానర్థములకు మూలములగుచున్నను విద్యాప్రవృత్తియందు మార్పు గలుగకున్నది. స్వభాషాపాండిత్యము గలుగకను పరభాషాముముఖను విద్యాభ్యాసము చేయుట విద్యార్థి

లకును విజ్ఞానవ్యాపనమునకును హానికరము. డిల్లీయందు గూడిన అంతర్విశ్వవిద్యాలయోప సంఘము స్వదేశ భాషలందు విద్యాభ్యాసమును జేయుట కేర్పడిన తీర్మా నమును నిరాకరించుట పరసంస్కార ప్రభావమును వేనోళ్లను చాటుచున్నది. మదనమోహానమాలవ్య, అక్బరుహైదరిగారలవాదము లరణ్యరోదనము లైనవి. రికగ్నిషనుపొందినవి ౨,౭౭,౧౮౯ పొందనివి3౪,౮౭౯, విద్యాలయములందును పురుషులు ౧,౦౫,౯౮,౪౧౫ స్త్రీలు ౧౪,౫౮,౪౨౨, మొత్తము ౧,౨౬,౮౯,౦౪౬ విద్యాభ్యాసమును జేయుచున్నారు. విద్యాశిక్షణమునకు ౧౯3౧ యందు ౨౮ కోట్లు వ్యయము చేయబడినది. వ్యయమునందు ౧౦౦-కి ౪౮.౧ ప్రభుత్వము, ౧౫.౫ స్థానికనిధి, ౨౧.౭ జీతములు ౧౪.౭ వంతులితరవ్యవస్థలు భరించుచున్నవి. సకుటున ఉన్నతవిద్యాలయములందలి బాలురకు సంవత్సరమునకు రూ. ౫౨, బాలికలకు ౯౧, మధ్యమ పాఠశాలలందలి బాలురకు రూ. ౨౦, బాలికలకు 3౬ వ్యయ మగుచున్నది. మనిషికి రూ. ౧౦౦ ఆదాయము గల దేశమునందు విద్యా ర్థికి రూ. ౫౨ వంతున వ్యయము చేయుటయును, విద్యా భ్యాసానంతరము నిర్వ్యాపారత్వమును, నిస్సహాయత్వ మును, విజ్ఞానరాహిత్యమును విద్యాప్రవృత్తియందు సంపూర్ణపరివర్తనావసరమును చెప్పక చెప్పుచున్నవి. రుష్యాయందు పదేండ్లయందు ౧౦౦-కి ౫3 నుతునను విద్యావ్యాపనము గలిగినను హిందూస్థానమునందు ౧౦౦-కి ౧౮ మంది మాత్రమె విద్య నభ్యసించుచు నన్ని దేశములకును వెనుకబడియున్నది. అంతర్విశ్వ విద్యాలయోపసంఘము ప్రాథమిక మాధ్యమిక విద్యా భ్యాసము స్వదేశభాషలందు జరుగవలయునని నిర్ణ యించుట గ్రుడ్డిలో మెల్లగ నున్నది. కాని తీర్మానము నాచరణమునందు బెట్టుట కెంతకాలము పట్టునో దేవున కెరుక.

మహాఖండమువలె నున్న హిందూస్థానమునందు గమనాగమనసాధనము లయోమయముగ నున్న విధ మనుభవైకవేద్యము. ప్రజలు విశేషభాగము గ్రామ సీమలందు నివసించుచున్నను గమనా గమనసాధనములు దుర్లభములు.

గమనాగమన సాధనములు

౧౯3౧-3౨ సంవత్సరాంతమునందు ౪౨,౮౧3 మైళ్ల రైలుమార్గములు ౮2౬ కోట్ల రూప్య ములు వ్యయముచేసి నిర్మింపబడినను గ్రామవాసులకు విశేషమైన ప్రయోజనము గలుగలేదు. రైలుమార్గా దాయము ౧౯౨౬-౨౭ లందు ౧౧౨ కోట్ల నుండి ౧౯3౨-3 లందు ౯2 కోట్లకు తగ్గి ౯ కోట్లు నష్టముగలినది. దేశావృతమైన ఆర్థికదుస్థితి వలనను ప్రయాణికు సంఖ్యయును ౭౦ కోట్లు తగ్గినది. ప్రయా ణికులందు.౦౦ కి ౯౫ వంతున నున్న మూడన తర గతి ప్రయణికులకు తగినసౌకర్యములను గలుగజేయ లేదు. రైల్వేశాఖయందు గల యుద్యోగస్థులందు చిన్న పనులు భృతీయులవశమునందున్నను పెద్దయుద్యోగము లన్నియు యూరపియనులు యధీనమునం దున్నవి. మోటారు, బస్సులు వెలసిన తరువాతను గ్రామస్థు లకు కొవరకును గమనాగమనసౌకర్యము లేర్పడినను రోడ్డులకును మోటారుబస్సుల వ్యాపనము సాధ్యము గాకున్న ౧౯33-న సంవత్సరమునందు ౧,౯౪,౦౭౧ మోటారుబస్సులు మాత్రమె వాడుకయం దున్నవి. అమెరికాయుక్తరాష్ట్రములందు ౨౫౮ లక్షలు, గ్రేటు బ్రిటనను ౭౦ లక్షలు మోటారుబండ్లు వాడుకయం దున్నను హిందూస్థానపుసంఖ్య స్థిరత్వమునకు నిదర్శ నముభూత్వ యూజమాన్యమునందు గల రైళ్లకును వ్యక్తూజమాన్యమునందు గల మోటారుబండ్లకును పోటీనపుడు గ్రామముల కీస్వల్ప సౌకర్యములును సమూగ నంతరించగలవు. ప్రభుత్వ ప్రజాలక్ష్యము రైళ్లకి రోడ్లకును మోటారులకును మరలవలసిన యవసరము గలిగినది. రైళ్లనష్టము రోడ్లను నిర్మించుట నకు పూడునుగాని బస్సులను నిర్బంధించుటవలనను పూలదు. వర్తమాన నార్థిక దుస్థితియందు అమె రి సంయుక్తరాష్ట్రముల వలెను హిందూస్థాన

ప్రభుత్వమును రోడ్ల నిర్మాణమునకు పూనుకొనుట వల్ల ఆదాయవ్యాభివృద్ధికిని, విదేశాదాయాభివృద్ధికిని, వ్యవసాయాదాయాభివృద్ధికిని, ప్రజాసౌకర్యాభివృద్ధికిని సాధకము గాగలదు. వర్తమానవిషాదస్థితియందు సకలరాజ్యములకును వలెను హిందూస్తానమునకును ఆదాయమును పెంచుటయును వ్యయమును తగ్గించుటయును అవసరములు.

హిందూస్తానమునందు ౧౯౩౨-౩౩ లందు కేంద్ర ప్రభుత్వాదాయము ౧౨,౪౫౯ వ్యయము ౧౩,౬౧౮ రాష్ట్రాదాయములు ౧౦,౦౪౦ వ్యయము ౯,౮౯౦ లక్షలు. వ్యయమునందు పరిపాలనము ౧౯౮, సైన్యము ౫౫౮౮ లక్షలు మింగుచున్నవి. రాబడి తగ్గినందున శర్కర నిష్పత్తెట్లమీదను ఎక్సైసుసుంకము నిర్ణయింపబడినవి. పన్నులనిర్ణయమునందు గ్రేటుబ్రిటనునకు గల ప్రతిపత్తి హిందూస్తానన్యవహారములపట్లను గనుపడదు. ఆదాయమునందు ౧౦౦ కి ౪౨ వంతున సైన్యవ్యయమగుచున్నది. సైన్యవ్యయము ౧౯౨౧-౨౨ లందు ౬౮ కోట్లనుండి ౧౯౩౩-౩౪ లందు ౪౬౨౦ లక్షలకు తగ్గినను భాగ్యవంతములయిన యితర దేశముల వ్యయముతోను పోల్చినపుడు మిక్కుటముగ నున్నది. గ్రేటుబ్రిటను ౧౦౦ కి ౧౪, ఫ్రాన్సు ౧౦, ఇటలీ ౧౦, జపాను ౧౦౫, జర్మనీ ౫ వంతునను సైన్యవ్యయము చేయుచున్నపుడు హిందూస్తానము ౪౨ వంతునను జేయుట న్యాయముకాదు. వ్యయమునందు విశేషభాగము బ్రిటీషుసైనికులకు వినియోగపడుచున్నది. హిందూస్తానమునందుగల ౬౦,౦౦౦ బ్రిటీషుసైనికులకును సోల్జరునకు రూ. ౧౨౩౨ ల చొప్పునను ౧,౫౦,౦౦౦ హిందూస్తాన సోల్జరులకు రూ. ౪౩౩ చొప్పునను వ్యయముచేయబడుచున్నది. ౩౫ కోట్ల ప్రజలు గల దేశమునందు తక్కువ తేజముగల జాతులెన్నియొయున్నవి. దేశరక్షణమునకు స్వదేశీయులను సిద్ధము చేయుట పుణ్యము, పురుషార్థమును, బ్రిటీషుసైన్య వ్యయవిషయమునచేసిననిర్ణయము మితరనిర్ణయములవలెనే హిందూస్తానమునకు ప్రతికూలముగ నున్నది.

మద్రాసురాష్ట్రము హిందూస్థానమునందలి ౧౪ రాష్ట్రములం దొక మహారాష్ట్రముగ నున్నది. రాష్ట్ర విస్తీర్ణము ౧,౪౩,౪౭౦ చదరపుమైళ్లు. రాష్ట్రమునందు

మద్రాసు రాష్ట్రము

గల ౪,౭౧,౯౩,౬౦౨ ప్రజలు ౩౫౦ పట్టణములందును ౫౧,౯౯౦ గ్రామములందును గల ౯౩,౪౧,౭౯౩ గృహములందు నివసించుచున్నారు, ప్రజలందు ౬౪ లక్షలు పట్టణములందు ౧౧,౫౭,౪౪౩ గృహములందును, ౪౦౭ లక్షలు గ్రామములందు ౪౧,౯౯,౩౪౬ గృహములందును నివసించుచున్నారు. జనసంఖ్య ౧౪౯౧ యందు ౩౬౦ లక్షలనుండి ౧౯౩౧ యందు ౪౭౧ లక్షలకు వృద్ధినందినది. పురుషులు ౨,౩౩,౦౧,౧౪౫ స్త్రీలు ౨,౩౪,౯౨,౪౫౭. పురుషులసంఖ్యకన్న స్త్రీల సంఖ్య ౫,౯౧,౩౧౨ హెచ్చినది. గతించిన ౧౦ ఏండ్లయందును పట్టణములసంఖ్య 33 హెచ్చినది. పట్టణస్థానమునుండి ౭ తగ్గినవి. క్రొత్తవి ౪౦ పట్టణములందు చేరినవి. పట్టణములందు జనసంఖ్య ౪,౬౦,౫౯౫ హెచ్చినది. మద్రాసురాష్ట్ర ప్రజలందు

బ్రాహ్మణమతహిందువులు	౪,౧౬,౪౫,౧౪౪
మహమ్మదీయులు	33,3౨,౧౫౪
క్రైస్తవులు	౧౭,౭౪,౨౭౬
అడవిజాతులు	3,౪౪,౭౬3
జైనులు	3౧,౨32
బౌద్ధులు	౧,3౫౯
పార్శీలు	౫౦౭
యూదులు	౨3
సిక్కులు	౫32
ఆర్యసామాజికులు	౧౨౨
బ్రహ్మమతస్థులు	౬3౧
రాధాస్వామిమతస్థులు	౭
ఇతరులు	౬౫

మద్రాసురాష్ట్రిప్రభుత్వమొదుదుకులు లేకను చక్కగ సాగుచున్నవిధమును ౧౯౩౭-౩౩ పరిపాలన నివేదిక తెలుపుచున్నది. ప్రభుత్వశాఖలు రెండును, మంత్రివర్గమును, కార్య నిర్వాహక వర్గమును కలిసి రాజ్యాంగరథమును నడుపుచున్నవిధమును పరిపాలనోదంతము వెల్లడిచేయుచున్నది. ప్రధానమంత్రి శ్రీ బొబ్బిలి రాజాగారును, రివిన్యూమెంబరు సర్ ఆర్చిబల్డు క్యాంబెలుగారును కలిసి ల్యాండు యెస్టేటుశాసనమును, స్థానికస్వపరిపాలన శాసనమును నిర్మించిన విధము ద్వంద్వ ప్రభుత్వ నందలి రెండు శాఖలును కలసి పని చేయగల విధమును వెల్లడిచేయుచున్నవి. ల్యాండు-ఎస్టేటు శాసనమునందు అగ్రహారములకును ఎస్టేటు నిర్వచనము చేయుటవలన అగ్రహారీకుల కన్యాయము గలిగినది. ప్రభుత్వశాసనములు౧౭ నిర్మింపబడినవి.అనధికారసభ్యుల మరుమక్కటయ్యంశాసనము,నంబూద్రిశాసనము ఆమోదింపబడినవి. హోమ్‌మెంబరు సర్ మహమ్మదు ఉస్మాన్ సాహెబుగారును, లామెంబరు సర్ కృష్ణ నాయరు గారును కలిసి (లాను-ఆర్డను) న్యాయశాంతి పరిపాలనమును కాపాడినవిధమును రాష్ట్రమునందలి ప్రశాంత స్థితి తెలుపుచున్నది. కాంగ్రెసు ప్రచారము నాపుటకు ప్రభుత్వ నిర్బంధవిధానము సఫల మగుటయందు వింత్రము గనుపడదు. వ్యక్తిశాసనోల్లంఘనము, శాసనోల్లంఘన ప్రస్థానధర్మమును సమర్థించుటకును, పరిపాలన విధానమును ఖండించుటకును శాంతిసాధనము. ప్రజాహితము ధర్మనిర్వహణము కాని పటాటోపము కాదు. మద్రాసునందును నితరస్థలములందువలెను విప్లవోద్యమాంకురములు బయలుదేరుట దురదృష్టము. శాసనసభ యందు ౫౨౪ తీర్మానములు ప్రతిపాదింపబడినను ౫ మాత్రమె చర్చింపబడినవి. శాసనసభయందు సభ్యులు సూచించిన ౧౦౯౪ కోతమోషను లందును ౭౦ చర్చింపబడి ఒకటిమాత్రమె సభామోదమును పొందినది. సభ్యులు వేసిన ౧౧౪౦ ప్రశ్నలందు ౮౦౫ ప్రశ్నలకు జవాబు లొసంగబడినవి. శాసనసభాకాలము ౧౯౩౩ నవంబరు ౫-వ తేది నంతము నొందినను మరొక సంవత్సరకాలము పెంచబడినది. సభ్యుల యభిప్రాయములను ప్రభుత్వము నిరాదరించెడి విధమును భూమిశిస్తు రిమిషను విషయమై సభ యామోదించిన తీర్మానమును ప్రభుత్వముచూపిన నిరాదరణము విశదము చేయుచున్నది. శాసనసభ వాగ్వివాదములకును, ప్రభుత్వావలంబనమునకును వినియోగపడినట్లు ప్రజోపయుక్త కార్యములకు వినియోగపడుటలేదని సభ్యుల యనుభవమును ప్రజానుభవమును విశదము చేసినవి. సర్ మహమ్మదు ఉస్మాన్ సాహెబుగారు ౭ ఏండ్లు హోం మెంబరుగ నుండి మేమాసమునందు గవర్నరగుట యదృష్టము.

శాసన సభ

చెన్నరాష్ట్రమునందు ప్రజలకు వ్యవసాయము జీవనాధారముగనున్నది. గతసంవత్సరమునం దతివృష్టి అనావృష్టిదోషములవలనను పంటలు చెడిపోయినవి. పంటలందు ప్రధానమైన వడ్లకు ధర తగ్గినది. ప్రభుత్వము రిసెటిల్మెంటు చేసి యనేకజిల్లాలందు భూమిసిస్తును పెంచినది. జమీందారీ ప్రదేశములందును సిస్తు విశేషము వృద్ధిచేయబడినది. గతించిన రెండేండ్లయందును మద్రాసురాష్ట్రమునందు భూమిసిస్తును తగ్గించుటకై యాందోళన మేర్పడినను ప్రభుత్వము నిరాదరణమును జూపుచున్నది. వ్యవసాయదారులకు జీవనమును గడపుటకై కాకను సిస్తులను చెల్లించుటయును సాధ్యముగాకపోయినది. రయితులు నగలనమ్మియును తాకట్టుపెట్టియును, భూమిని తాకట్టుపెట్టియును సిస్తులను చెల్లించిరి. వడ్ల ధర ౧౦౦-కి ౬౦ వంతునను తగ్గినపుడు నిత్యదారిద్ర్యమును ననుభవించెడి రయితున కప్పచేయుట తప్ప గత్యంతరము లేకున్నది. ధరలు తగ్గుటవలనను దేశమునందంతటను ధనము తగ్గి రయితున కప్పుపుట్టుటయును నసాధ్యమైనది.చెన్నరాష్ట్రాదాయము౧౯౩౭-౩౩లందు రూ, ౧౬,౪౦,౭౫,౭౦౦లు.ఆదాయమునందు భూమ్యా

వ్యవసాయము

దాయము సిస్సులు సహా రూ. ౮,౭౧,౩౮,౬౨౭ లు. రివిన్యూ మొత్తమునందు ౧౦౦-కి ౯౮.౦౪ వంతున వసూలు చేయబడినను వసూలు చేయుటయందు నేలు, అట్టాచిమెంటు నోటీసులు హెచ్చినవి. రూ. ౯3,౪౧౪ సిస్తుబాకీకి రూ. ౬,౮౭,౯౬౭ విలువ గల స్థిరాస్తి రూ ౧,౧3,౦౫౮ లకు విక్రయింపబడినది. ఏలంపాటలందు పాటపాడినవారు లేనందునను ప్రభుత్వము ౧౦,౬౭౫ ఎకరములనుకొన్నది. ధరలు తగ్గుట వలనను వ్యవసాయప్రదేశమును 3౯,౦౦౦ ఎకరములు తగ్గినవి. రిసెట్టిల్మెంటు రేటులందు తగ్గించినరిమిషనువలనను 3౨ లక్షలు రిమిషనీయబడినది.

భూమిసిస్తు నిర్ణయము, వసూలు, రిమిషను మొదలగువ్యవహారమంతయును మారవలసినయవసరమును పైలెక్కలు తెలుపుచున్నవి. వ్యవసాయము ౧౦౦కి ౭౦ మందికి జీవనాధారమైన రాష్ట్రమునందుప్రభుత్వక్షేమ మంతయును రయితులక్షేమముమీదనేయాధారపడియున్నది. ప్రజల యార్థికదుస్థితి మద్యముబాపుకను తగ్గించినను మద్యాదాయము తగ్గలేదు. కల్లుఆదాయము రూ. ౧,౯౭,౬౬,౦౩౦ల నుండి రూ. ౨,౦౬,౮౬,౧3౧ లకుపెరిగినది. సారాయము ఆదాయము రూ. ౧,౫౬,౬౬,౦౦౦ లనుండి రూ. ౧,౮3,౦౦,౦౦౦ లకును విదేశమద్యాదాయము రూ. ౧౫,౧౯,౮౭3 నుండి రూ. ౧౮,౭౧,౯౦౬ లకును తగ్గినవి. గంజాయినుండి రూ. ౭౦,౧౭,౦౦౦ ను నల్లమందునుండి రూ. 3౭,౫౭,౦౦౦ ను ఆదాయమువచ్చినది. కల్లుత్రాగుట పెరుగుటకు పికెటింగు లేకపోవుటయును, సారాయాదాయము తగ్గుట కార్థికదుస్థితియునుకారణములగుటయుననిచిత్రవాదము. పిక్కెటింగులేనందున మద్యాదాయము పెరుగుటకు విచారము గలుగవలయును కాని సంతసము గలుగజాలదు. స్టాంపుల ఆదాయము ౭3౬ లక్షలు. గత సంవత్సరాదాయముకంటెను ౬ లక్షలు హెచ్చినది.

వ్యవసాయపరిశోధనలందుచెఱుకు, వరి, కొబ్బరి విత్తనములను పంటలను నభివృద్ధిచేయుటకు చేయుచున్న ప్రయత్నములు ఫలవంతము లగుచున్నను ప్రజలందు వ్యాపనము చేయుట యవసరము.

పరిశ్రమ వ్యవసాయశాఖలు

చెఱుకురసమును పాలబెల్లముగచేయుటకును, శర్కరచేయుటకును చేయు ప్రయత్నములు ప్రజలయందు వ్యాపకమును పొందవలసియున్నవి. చేపలపరిశ్రమను తూర్పు పశ్చిమతీరములందు గల పట్టలందును, చెరువులందునువృద్ధిచేసి పల్లెకారులకు జీవనోపాధిని వృద్ధిచేయుట యవసరము. బోరింగు శాఖ చేయుచున్న పని కేవలము పురాతనమై సామాన్యరయితున కందుబాటునందు లేకున్నది. క్రొత్త పద్ధతుల నేర్పాటుచేసి వ్యయమును తగ్గించుటవలనను రయితునకును ప్రభుత్వమునకును లాభము గలుగగలదు. పడమటితీరమునందుగల కేరళసబ్బుఫాక్టరివలెను తూర్పుతీరమునందును సబ్బుఫాక్టరిని పెట్టుటవలనను లాభము గలుగగలదు. వ్యవసాయాభివృద్ధికిని రయితుల జ్ఞానమునకును ప్రతిజిల్లాయందును వ్యవసాయక్షేత్రములను, పశుశాలలను నిర్మించుట పశువృద్ధికినిపాడిపంటల యభివృద్ధికిని మూలము. పశుపాలనశాలను చింతలదీవి, గుంటూరులనుండి యెత్తివేసి హోసూరునందుమాత్రమె యుంచుటవలన నుపయోగము తగ్గిపోయినది. తూర్పు తీరముసం దొకశాలను స్థాపించుట పశుపోషణాభివృద్ధి కత్యంతావసరము. ప్రజలయోగక్షేమములకు మూలాధారములైన యీరెండు శాఖలందును అభివృద్ధిశాఖ చేయుచున్నపని స్వల్పమును, చేయవలసినపని యపారమును కలదు. అభివృద్ధిశాఖ గ్రామసీమలందు నివసించుచున్న రయితులకు మార్గములను, వైద్యసహాయమును, నీటిసదుపాయములను, విద్యాసౌకర్యములను, గృహపరిశ్రమల సౌకర్యములను గలుగజేయుట ప్రయోజనకరము కాని శాసనములను గల్పించుట ప్రయోజనకరముగాదు.

గతసంవత్సరమునందు విద్యాలయముల సంఖ్య ౫3,౫౭౫ నుండి ౫౧,౦౭3 లకును, విద్యార్థుల సంఖ్య ౨౮,౭౭,౫౦౭ నుండి ౨౮,౬౭,౫౯౭ లకును తగ్గినది.

విద్యా - వైద్య సౌకర్యములు

విద్యావ్యాపనమును ౧౦౦ కి ౬.3 నుండి ౬.౨ లకు తగ్గినది. విద్యా వ్యయము రూ ౫,౬౭,౬౨,౦౦౦ ల నుండి రూ ౫,3౧,౫౯,౦౦౦ లకు తగ్గినది. ప్రభుత్వ వ్యయము ౧౦౦ కి ౬౧ నుండి ౬౦ కి తగ్గుటయును ప్రజా వ్యయము 3౯ నుండి ౪౦ కి హెచ్చుటయును సంభవించినది. ఆదిఆంధ్ర, ఆదిద్రావిడ పాఠశాలల సంఖ్య ౧౧,౨౧౫ నుండి ౯,౫౭౭లకు విద్యార్థులసంఖ్య 3,3౯, ౭౮౯ నుండి 3,౨౬,౬౫3 లకును తగ్గినది. అభివృద్ధి శాఖపట్లను హరిజనులపట్లను దండ్వప్రభుత్వమునకు గల నిక్కమైనప్రేమకు ప్రభుత్వ నివేదికయందలి లెక్కలే ప్రమాణములు.

వైద్య సహాయము

గత సంవత్సరమునందు ౧౬,౨౭,3౮౧ జనన ములు, ౯,౯౨,౦౨౪ మరణములు సంభవించినవి. జ్వర ములు ౨,౯౧,౧౪౬, రక్తభేదులు ౮౦,౪౧౦, కలరా ౫,౨౭౮, మశూచి ౫,3౬3, శ్వాస కాసల్చుర,3౧౨,ఇతరములుర,౯౦, ౦౦౦ మరణ కారణములు. ప్రసూతి వలన ౧౦౦౦ కి ౧౫ తల్లులు, ౧౮౨ పిల్లలు మరణముల పాలైరి. జ్వరములచావులను, బాలింత చావులను తగ్గించుటకు వైద్యశాఖ చేయుచున్న ప్రయత్నములు స్వల్పములు. మన్యజ్వరిములకోర్పాటుచేసిన వైద్యసంస్థయును తీసివేయబడినది. ప్రతిజిల్లాయందొక బాలింతశాలనైనను నేర్పాటు చేయుటయును, మంత్రసానులను తయారు చేయుటయు జిల్లాబోర్డులకును ప్రభుత్వమునకును విధి కృత్యము. వైద్యసహాయార్థము గ్రామములందు ౧3౩౭, పట్టణములందు౨౧౮ వైద్యాలయములు పనిచేయు చున్నవి. వైద్యాలయములసంఖ్య ౯౨ పెరుగుట సంతృప్తికరముకాదు. వైద్యసహాయ వ్యయమును ౮౧,౨౦ వేలనుండి ౮౦౭౭ వేలకు తగ్గినది. ఆరోగ్యప్రదర్శన ములును శిశుప్రదర్శనములును ౯౮౫3 నుండి ౮3౬3 లకు తగ్గినవి. గ్రామసీమలందు ఆరోగ్యాభివృద్ధికి ప్రభుత్వము చేయుచున్నప్రయత్నములు స్వల్పములు. అభివృద్ధిశాఖ విద్యాభివృద్ధికివలెను వైద్యసహాయమునకును చేయుచున్న ప్రయత్నములు స్వల్పములు.

వృత్తుల పరిశ్రమలు

మద్రాసురాష్ట్రమునందు ౧౯౨౧ యందువలెను ౧౯3౨ నందును ౧౦౦ కి ౭౧ మందికి వ్యవసాయ మును వ్యవసాయోపవృత్తులును జీవనమున కాధార ములు. వ్యవసాయభూములందు నడ్లు, ౧,౧౬,౭౭,౫౯౯, వేరుసెనగ 3౫, ౭౧,౯౭౮, ఆముదములు ౨,౮3, ౨3౮, కొబ్బరి ౫,౬౫,౯౭౧, చెఱకు ౧,౧౪,౮౭౭, ప్రత్తి ౨౦,౪౧,౨౮౪, పొగాకు ౨,౪౨,౬౪౪, నువ్వులు ౭,౪౫,౮౭౨ మొదలగువైపులు 3,౯౧,౯3,౨౦౧ యకరములందు పండింపబడుచున్నవి. వ్యవసాయానంత రము నేతపరిశ్రమ ముఖ్యపరిశ్రమగ నున్నది. మద్రాసు రాష్ట్రమునందలి దూదియంత్రాలయములందు ౭౪౫ లక్షల రతులనూలు, ౬౪౦ లక్షలగజములబట్ట, ౨౭౦ వేల డజనుల మేజోళ్లు తయారుచేయబడినవి. స్వదేశ మిల్లులనూలు విదేశములమిల్లునూలును ౨౦ నుండి ౨౦౦ నంబరువరకును చేతిమగ్గములమీదనువాడబడు చున్నది. మద్రాసురాష్ట్రమునందు ౨,౦౦,౦౦౦ మగ్గములువాడుక యందున్నవి. లుంగీలను నేయుటకు ౪౦,౦౦౦ పట్టును నేయుటకు ౧౮,౦౦౦ వాడుకయందున్నవి. ఇతరపరి శ్రమలవలెనే చేతిమగ్గపుపరిశ్రమయును క్షీణించుచున్నది. మద్రాసునుండి ప్రతియేటను షుమారు మూడుకోట్ల చర్మములు నాలుగుకోట్లవిలువగలవి ఎగుమతిచేయ బడుచున్నవి. తోళ్లపరిశ్రమలను అభివృద్ధి చేయుటవలన దేశమునందు నిమ్నజాతులపనివాండ్రకు జీవనోపాధి కలుగగలదు. పెద్దపరిశ్రమలవలెను చిన్న గృహపరి శ్రమలును అంతరించుచున్నవి. గాజులు, కాగితములు, కలంకారీఅద్దకము, జీలుగదండలు, సంగీతోపకరణ ములు, కొండపల్లి, నక్కపల్లిబొమ్మలు, లక్కసామా నులు, జలతారు, కుండలు మొదలగుపరిశ్రమ లన్ని యును క్రమముగ క్షీణించి దేశమునందంతట నిరుద్యోగ సమస్య వ్యాపించినది. చెన్నరాష్ట్రమునందు ౨౭

దూదియంత్రాలయములును, 3 జూటుయంత్రాలయములును పనిచేయుచున్నవి. ఇవిగాక ౧,౦౦౬ పరిశ్రమాలయములందు ౬౮,౪౯౮ మంది పనిచేయుచుండిరి. పరిశ్రమాలయములందు ౧,3౨,౪౬౦ మంది పనిచేయుచుండిరి. భూదీపరిశ్రమయును ౧౦,౦౦౦ పనివాండ్రకు పని కల్పించినది. చెన్న రాష్ట్రమునందు గల ప్రజలకు యంత్రాలయములయందు ౨,౦౦,౦౦౦ మందికి మాత్రమే పనిగలదు. వ్యవసాయపరిశ్రమతోపాటు గృహపరిశ్రమలను, చేతిమగ్గములపరిశ్రమలను, ఇతరచేతిపరిశ్రమలను అభివృద్ధిచేయవలసినయవసరమును ప్రజలును ప్రభుత్వమును గ్రహింపవలసియుందురు. రూజువెల్టుగారు అమెరికాయందును, హిట్లరుగారు జర్మనీయందును నూతన యంత్రాలయనిర్మాణము నాపివేసిరి. ద్రవ్యములేని మద్రాసురాష్ట్రమునందు యంత్రాలయస్థాపనము దుర్లభము. పారిశ్రామికశాఖయును, వ్యవసాయశాఖయును గృహపరిశ్రమల యుద్ధరణాభ్యుదయము కు పాటుపడవలసినయవసరమును దేశావృతమైన ఆర్థికదుస్థితి విశదము చేయుచున్నది. భగవంతుడు ప్రజాపోషణ కవసరమైన అన్నవస్త్రముల కవసరమైన వస్తుసముదాయమును దయ చేసినను వానిని సద్వినియోగము చేయజాలక పోవుట ప్రజాప్రభుత్వములు నావరించిన క్లీబత్వమునకు నిదర్శనము.

హిందూస్తానపరిస్థితులును మద్రాసురాష్ట్రవ్యవహారములును ఆంధ్రరాష్ట్రవ్యవహారముల యవలోకనమునకును వినియోగపడుచున్నవి. హిందూస్తానచరిత్రమునం దాదికాలము నుండియును ఆంధ్రదేశము వ్యక్తిత్వముగలిగి వికసించినది. ప్రాచీనపు ౫౬ రాజ్యములందు నాంధ్రరాజ్య మొకరాజ్యము. ఆంధ్రరాజు లొకకాలమునందు దక్షిణపీఠభూమినుండి మగధవరకునుగల భూభాగము నప్రతిమానముగను పాలించినవిధము చరిత్రాంశము. ఆంధ్రభాష ద్రవిడభాషాకుటుంబమునందు మధ్యస్థకుటుంబమునకు చెందియున్నది. ఆంధ్రులు దక్షిణమునందున్న ద్రవిడులకును ఉత్తరమునందున్న ఆర్యులకును భిన్నములైన గుణశీలములను వేషభాషలను రూపవిలాసములను వ్యక్తిత్వమును గలిగి చిరకాలమునుండియును వర్ధిల్లుచున్నారు. చిరకాలమునుండియును వ్యక్తిత్వముకలిగివర్ధిల్లుచున్న జాతిని వర్తమానకాలమునందును కాపాడుటపురోభివృద్ధికిసాధనము. సంయుక్తహిందూస్తాన రాజ్యములందు ప్రత్యేకవ్యక్తిత్వముగల రాష్ట్రములను కాపాడుట ప్రజాక్షేమమునకు సాధనము. పాశ్చాత్య రాజ్యాంగవేత్తలు లయొనలు కర్టిసు, సర్ థానస్ హోబ్డర్నెసు సర్. బి. పుల్లయ్యగారులు మొదలగువారును హిందూస్తాననాయకులు గాంధి మహాత్ముడు, బాలగంగాధర తిలకు, సర్ తేజబహద్దరు సప్రూ, మోతీలాలు నెహ్రూగారులు మొదలగువారును భాషాప్రయుక్తరాష్ట్ర విభజనావసరమును నంగీకరించుచున్నారు. కాంగ్రెసువ్యవహారములం దాంధ్రరాష్ట్రము ప్రత్యేకముగను వ్యవహరింపబడినది. మద్రాసు శాసనసభ ఆంధ్రరాష్ట్రనిర్మాణ ప్రతిపాదనము నామోదించినది. భావిరాజ్యాంగమునకు కీలకమైన ఫెడరేషను విధానమునకు భాషాప్రయుక్తరాష్ట్రములు బీజములు.

ఆంధ్ర రాష్ట్రము

ఆంధ్రరాష్ట్రము విస్తీర్ణమునందును, ఆదాయమునందును, కళావిజ్ఞానములందును, సంస్కారమునందును ప్రత్యేకరాష్ట్ర నిర్మాణమునకు సకలవిధములను తగియున్నది. ఫెడరేషను రాజ్యాంగమును స్థాపించుటకు పూర్వమె దేశమునవసరములబట్టి భాషాప్రయుక్తరాష్ట్రములుగను విభజించుట రాజ్యాంగనిర్వహణమువకుసాధనము. ౭౫,౦౦౦ చదరపుమైళ్లవిస్తీర్ణమును ౧౮౦ లక్షల ప్రజలను ౪౦౦ లక్షల ఆదాయమును గల ఆంధ్రావని ప్రత్యేకరాష్ట్రనిర్మాణమునకు సకల విధములను తగియున్నది. సరిహద్దు ప్రాంతములందు సరిహద్దులను, జాతిని, భాషను, ప్రజాభిప్రాయసౌకర్యములను, పరిపాలనా సౌకర్యములనుబట్టి నిర్ణయించుటయును వెంటనే భాషాప్రయుక్తరాష్ట్రములను నిర్మించుటయును ప్రయోజనకరము. ఉత్కళరాష్ట్ర సరిహద్దులను నిర్ణయించుట

విద్యా - వైద్య సౌకర్యములు

విద్యావ్యాపనమును ౧౦౦ కి ౬.3 నుండి ౬.౭ లకు తగ్గినది. విద్యా వ్యయము రూ ౫,౬౭,౬౭,౦౦౦ ల నుండి రూ ౫,3౧,౫౯,౦౦౦ లకు తగ్గినది. ప్రభుత్వ వ్యయము ౧౦౦ కి ౬౧ నుండి ౬౦ కి తగ్గుటయును ప్రజా వ్యయము 3౯ నుండి ౪౦ కి హెచ్చుటయును సంభవించినది. ఆదిఆంధ్ర, ఆదిద్రావిడ పాఠశాలల సంఖ్య ౧౧,౭౧౫ నుండి ౯,౫౭౭లకు విద్యార్థులసంఖ్య 3,3౯,౭౯౯ నుండి 3,౨౬,౬౫3 లకును తగ్గినది. అభివృద్ధి శాఖపట్లను హరిజనులపట్లను దండ్వప్రభుత్వమునకు గల నిక్కమైనప్రేమకు ప్రభుత్వ నివేదికయందలి లెక్కలె ప్రమాణములు.

వైద్య సహాయము

గత సంవత్సరమునందు ౧౬,౨౭,3౮౧ జనములు, ౯,౯౨,౦౭౪ మరణములు సంభవించినవి. జ్వరములు ౨,౯౧,౧౪౬, రక్తభేదులు ౮౦,౪౧౦, కలరా ౫,౨౭౮, మశూచి ౫,3౬3, శ్వాస కాసలు౯౪, 3౧౨,ఇతరములు౪,౯౦, ౦౦౦ మరణ కారణములు. ప్రసూతి వలన ౧౦౦౦ కి ౧౫ తల్లులు, ౧౮౨ పిల్లలు మరణముల పా లైరి. జ్వరములచావులను, బాలింత చావులను తగ్గించుటకు వైద్యశాఖ చేయుచున్న ప్రయత్నములు స్వల్పములు. మన్యజ్వరము కేర్పాటుచేసిన వైద్యసంస్థయును తీసివేయబడినది. ప్రతిజిల్లాయందొక బాలింతశాలనైనను నేర్పాటు చేయుటయును, మంత్రసానులను తయారు చేయుటయు జిల్లాబోర్డులకును ప్రభుత్వమునకును విధి కృత్యము. వైద్యసహాయార్థము గ్రామములందు ౧3౩౭, పట్టణములందు౨౧౪ వైద్యాలయములు పనిచేయుచున్నవి. వైద్యాలయములసంఖ్య ౯౨ పెరుగుట సంతృప్తికరముకాదు. వైద్యసహాయ వ్యయమును ౪౧౨౦ వేలనుండి ౪౦౭౭ వేలకు తగ్గినది. ఆరోగ్యప్రదర్శనములను శిశుప్రదర్శనములును ౯౪౫3 నుండి ౪౩౬3 లకు తగ్గినవి. గ్రామసీమలందు ఆరోగ్యాభివృద్ధికి ప్రభుత్వము చేయుచున్నప్రయత్నములు స్వల్పములు. అభివృద్ధిశాఖ విద్యాభివృద్ధికివలెను వైద్యసహాయమునకును చేయుచున్న ప్రయత్నములు స్వల్పములు.

వృత్తుల పరిశ్రమలు

మద్రాసురాష్ట్రమునందు ౧౯౨౧ యందువలెను ౧౯3౨ నందును ౧౦౦ కి ౭౧ మందికి వ్యవసాయమును వ్యవసాయోపవృత్తులును జీవనమున కాధారములు. వ్యవసాయభూములందు నడ్లు, ౧,౧౬,౭౭,౫౯౯, వేరుసెనగ 3౫, ౭౧,౯౭౮, ఆముదములు ౨,౮3, ౨3౮, కొబ్బరి ౫,౬౫,౯౭౧, చెఱకు ౧,౧౪,౮౭౭, ప్రత్తి ౨౦,౪౧,౨౮౪, పొగాకు ౨,౪౨,౬౪౪, నువ్వులు ౭,౪౫,౮౭౨ మొదలగుపైరులు 3,౯౧,౯3,౨౦౧ యకరములందు పండింపబడుచున్నవి. వ్యవసాయానంతరము నేతపరిశ్రమ ముఖ్యపరిశ్రమగ నున్నది. మద్రాసురాష్ట్రమునందలి దూదియంత్రాలయములందు ౭౪౫ లక్షల రతులనూలు, ౬౪౦ లక్షలగజములబట్ట, ౨౭౦ వేల డజనుల మేజోళ్లు తయారుచేయబడినవి. స్వదేశ మిల్లులనూలు విదేశములమిల్లునూలును ౨౦ నుండి ౨౦౦ నంబరువరకును చేతిమగ్గములమీదనువాడబడుచున్నది. మద్రాసురాష్ట్రమునందు ౨,౦౦,౦౦౦ మగ్గములువాడుకయందున్నవి. లుంగీలను నేయుటకు ౪౦,౦౦౦ పట్టును నేయుటకు ౧౮,౦౦౦ వాడుకయందున్నవి. ఇతరపరిశ్రమలవలెనే చేతిమగ్గపుపరిశ్రమయును క్షీణించుచున్నది. మద్రాసునుండి ప్రతియేటను షుమారు మూడుకోట్ల చర్మములు నాలుగుకోట్లనిలువగలవి ఎగుమతిచేయబడుచున్నవి. తోళ్లపరిశ్రమలను అభివృద్ధి చేయుటవలన దేశమునందు నిమ్నజాతులపనివాండ్రకు జీవనోపాధి కలుగగలదు. పెద్దపరిశ్రమలవలెను చిన్న గృహపరిశ్రమలును అంతరించుచున్నవి. గాజులు, కాగితములు, కలంకారీఅద్దకము, జీలుగదండలు, సంగీతోపకరణములు, కొండపల్లి, నక్కపల్లిబొమ్మలు, లక్కసామానులు, జలతారు, కుండలు మొదలగుపరిశ్రమ లన్నియును క్రమముగ క్షీణించి దేశమునందంతట నిరుద్యోగ సమస్య వ్యాపించినది. చెన్నరాష్ట్రమునందు ౨౭

దూదియంత్రాలయములును, 3 జూటుయంత్రాలయములును పనిచేయుచున్నవి. ఇవిగాక ౧,౦౦౬ పరిశ్రమాలయములందు ౬౮,౪౯౮ మంది పనిచేయుచుండిరి. పరిశ్రమాలయములందు ౧,3౭,౪౬౦ మంది పనిచేయుచుండిరి. ఖాదీపరిశ్రమయును ౧౦,౦౦౦ పనివాండ్రకు పని కల్పించినది. చెప్పినట్లు రాష్ట్రమునందు గల ప్రజలకు యంత్రాలయములయందు ౭,౦౦,౦౦౦ మందికి మాత్రమే పనిగలదు. వ్యవసాయపరిశ్రమతోపాటు గృహపరిశ్రమలను, చేతిమగ్గములపరిశ్రమలను, ఇతరచేతిపరిశ్రమలను అభివృద్ధిచేయవలసినయవసరమును ప్రజలును ప్రభుత్వమును గ్రహింపవలసియుందురు. రూజువెల్టుగారు అమెరికాయందును, హిట్లరుగారు జర్మనీయందును నూతన యంత్రాలయనిర్మాణము నాపివేసిరి. ద్రవ్యములేని మద్రాసురాష్ట్రమునందు యంత్రాలయస్థాపనము దుర్లభము. పారిశ్రామికశాఖయును, వ్యవసాయశాఖయును గృహపరిశ్రమలయుద్ధరణాభ్యుదయములకు పాటుపడవలసినయవసరమును దేశావృత్తమైన ఆర్థికదుస్థితి విశదము చేయుచున్నది. భగవంతుడు ప్రజాపోషణకవసరమైన అన్నవస్త్రముల కవసరమైన వస్తుసముదాయమును దయచేసినను వానిని సద్వినియోగము చేయజాలక పోవుట ప్రజాప్రభుత్వములు నావరించిన క్లీబత్వమునకు నిదర్శనము.

హిందూస్తానపరిస్థితులును మద్రాసురాష్ట్రవ్యవహారములును ఆంధ్రరాష్ట్రవ్యవహారముల యవలోకనమునకును వినియోగపడుచున్నవి. హిందూస్తానచరిత్రమునం దాదికాలము నుండియును ఆంధ్రదేశము వ్యక్తిత్వముగలిగి వికసించినది. ప్రాచీనపు ౫౬ రాజ్యములందు నాంధ్రరాజ్య మొకరాజ్యము. ఆంధ్రరాజు లొకకాలమునందు దక్షిణపీఠభూమినుండి మగధవరకునుగల భూభాగము నప్రతిమానముగను పాలించినవిధము చరిత్రాంశము. ఆంధ్రభాష ద్రవిడభాషాకుటుంబమునందు మధ్యస్థకుటుంబమునకు చెందియున్నది. ఆంధ్రులు దక్షిణమునందున్న ద్రవిడులకును ఉత్తరమునందున్న ఆర్యులకును భిన్నములైన గుణశీలములను వేషభాషలను రూపవిలాసములను వ్యక్తిత్వమును గలిగి చిరకాలమునుండియును వర్ధిల్లుచున్నారు. చిరకాలమునుండియును వ్యక్తిత్వముకలిగివర్ధిల్లుచున్న జాతిని వర్తమానకాలమునందును కాపాడుటపురోభివృద్ధికిసాధనము. సంయుక్తహిందూస్తాన రాజ్యములందు ప్రత్యేకవ్యక్తిత్వముగల రాష్ట్రములను కాపాడుట ప్రజాక్షేమమునకు సాధనము. పాశ్చాత్య రాజ్యాంగవేత్తలు లయోనలు కర్టిసు, సర్ థామస్ హోల్డ్రెన్సు సర్. బి. పుల్లయ్యగారులు మొదలగువారును హిందూస్తాననాయకులు గాంధి మహాత్ముడు, బాలగంగాధర తిలకు, సర్ తేజబహద్దరు సప్రూ, మోతీలాలు నెహ్రూగారులు మొదలగువారును భాషాప్రయుక్తరాష్ట్ర విభజనావసరమును నంగీకరించుచున్నారు. కాంగ్రెసువ్యవహారములం దాంధ్రరాష్ట్రము ప్రత్యేకముగను వ్యవహరింపబడినది. మద్రాసు శాసనసభ ఆంధ్రరాష్ట్రనిర్మాణ ప్రతిపాదనము నామోదించినది. భావిరాజ్యాంగమునకు కీలకమైన ఫెడరేషను విధానమునకు భాషాప్రయుక్తరాష్ట్రములు బీజములు.

ఆంధ్ర రాష్ట్రము

ఆంధ్రరాష్ట్రము విస్తీర్ణమునందును, ఆదాయమునందును, కళావిజ్ఞానములందును, సంస్కారమునందును ప్రత్యేకరాష్ట్ర నిర్మాణమునకు సకలవిధములను తగియున్నది. ఫెడరేషను రాజ్యాంగమును స్థాపించుటకు పూర్వమె దేశమునవసరములబట్టి భాషాప్రయుక్తరాష్ట్రములుగను విభజించుట రాజ్యాంగనిర్వహణమువకుసాధనము. ౭౫,౦౦౦ చదరపుమైళ్లవిస్తీర్ణమును ౧౮౦ లక్షల ప్రజలను ౮౦౦ లక్షల ఆదాయమును గల ఆంధ్రావని ప్రత్యేకరాష్ట్రనిర్మాణమునకు సకల విధములను తగియున్నది. సరిహద్దు ప్రాంతములందు సరిహద్దులను, జాతిని, భాషను, ప్రజాభిప్రాయసౌకర్యములను, పరిపాలనా సౌకర్యములనుబట్టి నిర్ణయించుటయును వెంటనే భాషాప్రయుక్తరాష్ట్రములను నిర్మించుటయును ప్రయోజనకరము. ఉత్కళరాష్ట్ర సరిహద్దులను నిర్ణయించుట

యందును ప్రజాభిప్రాయ ప్రయోజనములను రక్షించుట ధర్మము. కాని జమీందారులయభీష్టములనుగమనించుట ధర్మముకాదు. పర్లాకిమిడిని రెండుభాగములుగను విభజించుటకు పర్లాకిమిడిరాజాగారి పక్షమునను సత్యమంగళంజమీందారు, డాక్టరు సుబ్బరాయనుగారును నిశ్చరులును గవర్నరుగారిని ప్రార్థించుట వారిపలుకుబడిని దుర్వినియోగముచేయుటయై యున్నది. గవర్నరుగారీ యన్యాయమున కొడిగట్టుకొనకుందురు గాత.

గంజాం విశాఖపట్టణ మండలము లందు ప్రజాభిప్రాయమునకు . ప్రతికూలముగ నాంధ్రులను, నిస్సహాయులైన ఆరణ్యకుల నుత్కల రాష్ట్రమునందు జేర్చుటవలన నుభయులకును ప్రయోజనము గలుగదు. ఒకప్పు డాంధ్రరాష్ట్రనిర్మాణావసరమును రెండుటేబిలు సమావేశమునందు వ్యక్తము చేసిన శ్రీ బొబ్బిలి రాజాగారిపుడు ప్రతికూలురగుట దురదృష్టము. ఇది అధికారసింహాసన మాహాత్మ్యము. ఆంధ్రరాష్ట్ర మెపుడు సమకూడినను ౨౯ లక్షల యాంధ్రు లాంధ్రాభ్యుదయమునకై నిరంతరము పాటు పడుట ఆత్మసంరక్షణమునకును, దేశాభ్యుదయమునకును సాధనము. రాయలసీమవాసులం దుదయించిన యపోహలను తొలగించుటకు శాంతిమార్గమున నాంధ్రప్రజానాయకులు పనిజేయుట యవసరము. ప్రపంచవ్యాప్తమైన వర్తమాన సందిగ్ధావస్థయందు సంయోగసాహచర్యము లభ్యుదయమునకును, వియోగవిభేదములు విలయమునకును మూలములగుచున్న విధమును ప్రపంచేతిహాసములు బోధించుచున్నవి. ఆంధ్రులసంయోగ బలమును సాహిత్యకళావికాసమునకును సాంఘికార్థిక ప్రయోజనములకునై నను వినియోగించుట వివేకము, శ్రేయస్కరము.

ఆంధ్రాభ్యుదయము వర్తమానపరిమిత సందర్భములందును పర్యాప్తమగుచున్న విధమును విషయావలోకనము విశదముచేయుచున్నది. ప్రజావికాసమునకు

ఆంధ్రాభ్యుదయము

మూలాధారమైన సాహిత్యాభ్యుదయమును, భాషాభ్యుదయమును సంఘాభ్యుదయమును ఉచితరీతిని పర్యాప్తములగుచున్నవి. గతసంవత్సరమునందు రఁ వార్తాపత్రికలు, ౬౦౧ గ్రంథములును ప్రచురింపబడినవి. గ్రంథములందు విశేషభాగము మతమునకు సంబంధించినవి. నవలలు నాటకములును ప్రజాదరణమునకు పాత్రములగుచున్నవి. సాహిత్యారాధకులైన శ్రీ చెల్లపిల్ల వేంకటశాస్త్రిగారికిని, గిడుగు రామమూర్తిపంతులుగారికినిజరిపిన షష్టిపూర్తిసప్తతిపూర్త్యుత్సవములు ప్రజలసాహిత్యాభిమానమునువిశదచేయుచున్నవి. రాజమహేంద్రవరమునందు శ్రీ రాయప్రోలు సుబ్బారావుగారి యాధిపత్యమునను జరిగిన అభినవకవితామండలి ప్రజలయందు ప్రవర్ధమానంబగుచున్న సాహిత్యోపాసనాభిలాషను సువ్యక్తముచేసినది. యువజనుల నూతనకావ్యకల్పన లాంధ్రహృదయమునందు గలిగిన సంచలనమునకు నిదర్శనములు. బెజవాడ కాకినాడలందు జరిగినచిత్రకళాప్రదర్శనములు, గ్రంథాలయప్రదర్శనములు, చిత్రకళారచనలం దాంధ్రుల వ్యక్తిత్వమును కళోపాసనానురక్తిని సువ్యక్తము చేసినవి. శ్రీ కొత్తా ఆనందమోహనుగారి "ఛాయలు", "సానపెట్టువాడు" లండను చిత్రకళాప్రదర్శనమునందును, శ్రీ కేశవరావు, రామారావుగారల చిత్రములు మద్రాసు చిత్రకళాప్రదర్శనమునందును ప్రశంసలను బడసినవి. ఆంధ్రచిత్రకళోపాసకుల సంఖ్య దినదినప్రవర్ధమానం బగుచు కళాప్రపంచమునం దాదరమును బడయుచున్నది. డిసంబరు మాసాంతమునందు మద్రాసునందు శ్రీయుత రాఘవాచార్యుల వారి యధ్యక్షతక్రింద సమావేశమైన నాట్యకళాపరిషత్తు ఆంధ్రులకు నాట్యకళయందుగల యభినివేశాభిమానమును పరిస్ఫుటము చేసినది. నాటకకర్తలకు బహుమానము నేర్పాటు చేయుటయును, నాటకకళాభ్యుదయమునకు శుభచిహ్నము. స్త్రీలు నాటకరంగమునందుజేరి పాత్రధారణము చేయుటయును నభ్యుదయచిహ్నము.

సాహిత్యమునందు వలెను సంగీతము నందును ఆంధ్రులందు ప్రవర్ధమానం బగుచున్న అభినివేశాభిమానములను గాయకులు, గాన సభలు పరిస్ఫుటము చేయుచున్నవి. విజయనగరము, కాకినాడ, రాజమహేంద్రవరములందు స్థాపితములైన గానకళాశాలలు గానకళాభిరుచిని ప్రజ్వలింపజేయుచున్నవి. శ్రీ హరి నాగభూషణము, ద్వారం వెంకటస్వామి నాయుడు, పారేపల్లి రామకృష్ణయ్యగారులు మొదలగువారల గానాభినివేశము దాక్షిణాత్య పండితుల యాదరణగౌరవములకు పాత్రమైనది. ఆంధ్రరసహృదయము సంగీతసాహిత్య కళాంగములందు వికాసమును పొందుచు నాత్మోపలబ్ధికి ధర్మయాత్రను చేయుచు ప్రపంచ పరిణామమునకు వినియోగపడుచున్నది. స్త్రీలును పురుషులవలెను సాహిత్యసంగీత చిత్రకళాదులందు జాపుచున్న స్వాతంత్ర్యాభినివేశాభిమానములు పురోవృద్ధికి శుభలక్షణములు.

సాంఘిక వికాసము, హరిజనులు

ఆంధ్రాభ్యుదయము సాహిత్యకళారంగములందు వలెను సాంఘికరాజకీయరంగములందును స్వయంసహాయమునను సాంఘికవ్యవస్థలందును పర్యాప్తం బగుచున్నవిధమును స్త్రీ పునర్వివాహములు, హరిజనోద్ధరణము మొదలగు విషయములు విశదముచేయుచున్నవి. డిసంబరు మాసాంతమునందు గాంధిమహాత్ముడుపక్రమించిన హరిజనయాత్రాసందర్భములం దాంధ్రావని చూపిన యుత్సాహప్రోత్సాహము లాంధ్రుల సంస్కరణప్రియత్వమును వెల్లడిచేయుచున్నవి. హిందువులు వర్ణభేదములను పాటింపకను హరిజనులలో కలిసి గాంధిమహాత్ముని కఖండమైన స్వాగతంబు నొసంగిరి. గాంధిమహాత్మునకు వివిధకులములవారును సమర్పించిన సన్మానపత్రములును, దక్షిణలును, ప్రజలకు మహాత్ముని పట్లగల గాఢభక్తిని వెల్లడిచేసినవి. వర్ణాశ్రమధర్మాభిమానులకు మహాత్ముని హరిజనయాత్ర జ్ఞానోదయమును గలుగజేయకపోయినను జిజ్ఞాసకైనను సాధనమగుట ధర్మము. కోట్లజనుల నంటరానివారినిగ నుంచుట మానవప్రయోజనములకె నిరర్థకము. మహాత్ముని శాంతము, సహనము, మందహాసము, కార్యపరత్వము నిరుపమానములు. నియతకర్మానుష్ఠానమునకు మహాత్ముని జీవయాత్ర పరమార్థప్రమాణము. మహాత్ముని హరిజనయాత్ర ఆంధ్రదేశమును పవిత్రముచేసి సవర్ణావర్ణులకు ధర్మనిర్వహణావసరమును ధర్మారాధన విధానమును వ్యక్తము చేసినది. అంటరానితనము పోవుటకు గాంధిమహాత్ముడు పడేటింపుచునది పరిశుద్ధహృదయము. గాంధిమహాత్ముడు హరిజనయాత్రయందు జేసిన ధర్మప్రచారమును ఆంధ్రులు సార్థకము చేయుదురుగాత!

ఆంధ్రవిశ్వవిద్యాలయము

ఆంధ్రవిశ్వవిద్యాలయము వైసుచాన్సెలరు శ్రీ రాధాకృష్ణయ్యగారి నాయకత్వముక్రిందను, త్వరితగతి నభివృద్ధిని పొందుచున్నది. శ్రీ విక్రమదేవవర్మ మహారాజాగారి యనుగ్రహమునను శాస్త్ర కళాభవనముల నిర్మాణము పూర్తి యైనది. విశ్వకళాపరిషత్తు నందు ఆనర్సు తరగతు లారంభములైనవి. సామాన్యమైన భౌతికరసాయన గణితశాస్త్రములెకాకను సాంకేతిక విద్యలను, వాణిజ్యవిద్యను నేర్పుట కేర్పాటులు చేయబడినవి. కళాపరిషత్తునందు ప్యాసుతరగతులను నేర్పాటు చేయుట ఖండనమునకు మూలమైనను సముచితముగనున్నది. సుప్రసిద్ధపండితులున్న స్థలములకు విద్యార్థుల నాకర్షించుట విజ్ఞానవ్యాపనోపలబ్ధికి సాధనము. ఆరోగ్యమునందును, శాస్త్రపరిజ్ఞానమునందును ఆంధ్ర సాహిత్యమునందును ప్రజల కభిరుచిని గలుగజేయుటకు బహుమానముల నేర్పాటుచేయుటయును శుభసూచకముగ నున్నది. రాయలసీమయందలి కళాశాలల నాంధ్రవిశ్వవిద్యాలయమునందు జేర్చుటకును, విద్యార్థుల కుపవేతనముల నొసంగుటకును జేసిన నిర్ణయము శ్లాఘ్యముగ నున్నది. ఆంధ్రవిశ్వవిద్యాలయమును సాహిత్యాభ్యుదయమునకును, ఆంధ్రుల సంయోగసాహచర్యములకును వినియోగపడుటకు ప్రజలును విశ్వవిద్యాలయ నిర్వాహకులును పని బూనుట పరమావసరము.

రాయల సీమ విద్యార్థులును, ఉపాధ్యాయులును నా ఫలసిద్ధికి పాటుపడి విశ్వవిద్యాలయ ప్రయోజనమును సార్థకము చేయుదురు గాత! శ్రీ రాధాకృష్ణ పండితుని తిరిగి యుపాధ్యక్షులుగ నెన్నుకొని విశ్వకళాపరిషత్తు స్వధర్మనిర్వహణమును జేసి నందుల కభినందనపాత్రము. ప్రజాదేశ క్షేమములకు సాహిత్యముతోపాటు వ్యవసాయపారిశ్రామిక విద్యాభ్యాసము తత్త్వజ్ఞానమువలెను శాస్త్రకళాపరిజ్ఞానమును నవసరములు. ప్రజ్ఞావంతులైన రాధాకృష్ణయ్య గారును, విశ్వవిద్యాలయ నిర్వాహకులును, పండితులును విద్యావిధానమును నవయుగావసరముల కనుగుణముగను నిర్ణయించి నిర్వహించుట సమంజసము. విద్యా ప్రవృత్తిని దేశభాషాముఖముగను వ్యాపింపజేయవలసిన యవసరమును ఢిల్లీయందుగూడిన అంతర్విశ్వవిద్యాలయసభ వ్యక్తముచేసినది. ఆంధ్రవిశ్వవిద్యాలయనిర్వాహకు లీసమస్యను సఫలముచేయుట యవసరము.

ప్రపంచ పంచాంగశ్రవణానంతరము స్వీయపంచాంగశ్రవణము రుచింపకున్నను నియతకార్యము. బొంబయియందు కీలకసంవత్సరమునందు ప్రారంభమైన

ఆంధ్రపత్రిక

ఆంధ్రపత్రికకు శ్రీముఖసంవత్సరమునందు ౨౫ ఏండ్లు నిండి శ్రీయుత చల్లాశేషగిరిరావుగారి యాధిపత్యముక్రిందను రజతోత్సవము జరుపబడినది. శేషగిరిరావుగా రాంధ్రపత్రికకు చేసినసేవ యద్వితీయము. శేషగిరిరావుగారి శాంతస్వభావము, సౌజన్యము, సౌహార్దము, కార్యపరత్వము, సాహిత్యప్రియత్వము, స్వరాజ్యాభిలాష, సహాయనిరాకరణపరత్వము ప్రతికానిర్వహణమునకు సకలవిధముల వినియోగపడినవి. ఆంధ్రపత్రికానిర్వహణమే పరమార్థముగను నమ్మి ౧౭ ఏండ్లు పత్రికయందాత్మార్పణము చేసిరి. వర్తమాన క్లిష్టపరిస్థితియందు వారి యకాలమరణము పత్రికానిర్వహణభారమును దురారాధ్యముచేయుచున్నది. శేషగిరిరావుగారి నిరాడంబరసేవకు పత్రికానిర్వాహకులు పరమకృతజ్ఞులు. భావసంవత్సరాదినంచిక

భావసంచిక

౨౫ సంవత్సరాది సంచిక. ఇరువదియైదేండ్లయందు ప్రపంచ వ్యవహారములందు ప్రవర్ధమానంబైన భావరూపపరివర్తనములు భావ సంవత్సరాదిసంచికయందు వ్యక్తము లగుచున్నవి. కీలకప్రాంతములం దారంభమైన స్వదేశస్వభాషోద్యమాంకురములు పల్లవించి ప్రసవించి ఫలించుచున్నవిధమును భావసంచిక యందలి విషయములు మనోగతము చేయుచున్నవి. శ్రీగురజాడ అప్పారావుగారు ప్రారంభించిన ముత్యాలసరములు దేశమునందంతటను పూలసరములుగ పరిణమించినవి. భావాబ్దసంబోధకములైన భావగీతములును, పద్యములును సాహిత్యరంగమునందు గలిగిన భావపరివర్తనమును భాషాపరివర్తనమును వెల్లడిచేయుచున్నవి. భావసంచిక నలంకరించెడి వ్యాసములు, విమర్శనలు, కథలు ప్రజాసామాన్యమునందు ప్రవర్ధమానంబగుచున్న స్వభాషాభిమానమును వ్యక్తము చేయుచున్నని. సంచికయందలి ఛాయాచిత్రములు, త్రివర్ణచిత్రములు చిత్రకళారచనలందు ప్రవర్ధమానంబగుచున్న వికాసమును తెలుపుచున్నవి. ముఖపటము గాంధిమహాత్ముని హరిజనోద్ధరణయాత్రకు చిహ్నముగనున్నది. వేలమంది దర్శనమును జేయుచు హరిజనోద్ధరణమునకు కానుకలను సమర్పించుచున్నారు. హరిజనులు యథార్థముగను హరిజనులుగా గల విధమును శ్రీశంకరస్వాముల కాశీనగర చండాలోదంతమును, నందనారుని చిదంబర క్షేత్ర నటరాజోదంతమును చిత్రమునందు మనోహరముగను చిత్రింపబడినవి. మానవులందు నీచోచ్చదశలు స్వయంకృతాపరాధఫలములు. జన్మవలనను నీచులయినను, కర్మసంస్కారమువలనను తరించుటకు సకల జనులును నధికారులు.ముఖపట మీపరమార్థమును గంభీరముగను ద్యోతకము చేయుచున్నది. మానవారాధన పరమైన భగవదారాధనమునందు సర్వ మతములును, ధర్మములును, సమన్వయమును పొందగలవిధమున మహాత్ముల ధర్మజీవయాత్రలు సార్థకము చేయుచున్నవి.

బీహారునందు సంప్రాప్తమైన, భయంకరమైన భూకంపార్తులు ధర్మపరాయణులైన ఆంధ్రులసహాయమునకు పాత్రులు. సకలదేశములవారును జాతిమత కులభేదములను పాటింపకను సహాయముచేయుట ప్రశంసనీయము. పెరు నుండి పెకింగువరకు గల దేశముల వారందరును దుఃఖార్తులకు సహాయమును జేయుచున్నారు. గాంధిమహాత్ము డాపన్నులకు సహాయమును జేయుటకును జేయించుకొనుటకును బీహారునందు సంచారమును జేయుట కుపక్రమించెను. ఆంధ్రమహాజనులందరును యథాశక్తిని నాపన్నులకు సహాయమును జేయప్రార్థితులు.

భూకంప సహాయము

భగవదనుగ్రహమునను ఆంధ్రమహాజనులయాదరణసహాయమునను భావసంవత్సరాదిసంచికను ఉగాదిని ప్రచురింపగలిగినందులకు, ప్రచురణమునకు సహాయభూతులైన సకలజనులకు కృతజ్ఞులము. వ్యాసలేఖకులకును, చిత్రకారులకును, ఇతరవిధములను సహాయమును చేసిన మహాజనులకును ప్రత్యేకవందనములు.

గతసంవత్సరమునందు ప్రపంచావృతమైన ఆర్థిక దుస్థితిని తొలగించుటకు చేసినప్రయత్నములందు ఆర్థిక మహాసభ గణనీయము. ౧౯33 జూను ౧౨ తేదీని లండనునందు ప్రధానమంత్రి అధ్యక్షతక్రింద ఆర్థికమహాసభ కూడినది. సభకు ౬౬ రాజ్యముల ప్రతినిధులు హాజరైరి. హాజరైన సభ్యులందు ౨౦౦౦ విషయపరిజ్ఞాతలు చేరియుండిరి. జూలై ౨౭ తేదీని ప్రయోజనము కలుగకుండ ఈసభ ముగిసినది. సభకు 30,00,000 వ్యయమై యుండును. సభయందు సమావేశమైన ౬౬ రాజ్యముల ప్రతినిధులును వారివారి లాభములనే కోరునపుడు యెవ్వరిలాభములును సాధ్యములు కాకపోవుటయేగాక ప్రపంచ ఆర్థికలాభములును దుర్లభములు. మాక్డొనాల్డు రున్సిమన్ చేంబర్లేన్ గార్ల సద్భావములు వారికి సంతృప్తిని కలుగచేసినను ప్రపంచార్థికప్రయోజనమునకు నిరర్థకములైనవి.

ఆర్థికమహాసభ వలె ఆయుధవిసర్జనమహాసభయును గతసంవత్సర వ్యవహారములందు గణనీయము. రెండేండ్లప్రయత్నముల తరువాత ఆయుధవిసర్జనమహాసభ ఈసంవత్సరారంభమునందు నిర్గమించినది. మొదట జపానురాజ్యమును, తదనంతరము జర్మనురాజ్యమును, ఈసభను విడచినపుడు సభాప్రయోజనమే యంతరించినది. జపాను శ్వేతరాజ్యముల నిర్బంధమును నిరాకరించినది. జర్మనీ విజయమును పొందినరాజ్యముల నిర్బంధముల నిరాకరించి స్వయంసహాయమున సంకల్పమును సాధించుటకు నిశ్చయించినది. స్వార్థపరత్వము ధర్మసంస్థాపనకు ఎప్పుడును ప్రయోజనకారి కాజాలదు.

ఆర్థికసభానిర్గమనమును ఆయుధవిసర్జనసభానిర్గమనమును నానాజాతిసమితిని నిరుపయోగముచేసినవి. ౧౯౨౦ సంవత్సరమునందు సంగ్రామానంతరము మహాశయములతో నారంభమైన నానాజాతిసమితి నిర్గమనము శాంతికాములకు విచారము కలుగజేయుచున్నది. నానాజాతిసమితి శ్వేతరాజ్యములప్రయోజనములకును,విజయమును పొందిన రాజ్యముల ప్రయోజనములకును యేర్పడినను సంగ్రామసంతప్తమైన ప్రపంచమునకు శాంతిసంస్థాపనమునందు ఆశకలిగినది. ప్రారంభమునుండియును అమెరికాసంయుక్తరాష్ట్రములు సమితియందు చేరలేదు. బలీయమైన సంయుక్త సోవియటు రష్యా రాష్ట్రములును చేరలేదు. గ్రేటుబ్రిటను బ్రిటిషు సామ్రాజ్యాంతర్భాగములను బలవంతముగచేర్చి పోట్ల బలమును సంపాదించినది. సైన్యనమరమునకు టాకిపు సమరము తోడ్పడినపుడు నానాజాతిసమితి సభ్యులకు అంతర్జాతీయ సంరంభమువలె సంయోగసాహచర్యములు సాధ్యములు కావు. యూరపురాజ్యాంగచదరంగమునందు జాతీయాభిమానప్రియులైన స్టాలిన్, ముస్సోలిని, హిట్లర్, డాల్ఫస్, బాల్డ్విన్ గారలు మొదలగు నాయకులు ధర్మబలమునకు బదులు బుద్ధిబలమును వినియోగించినపుడు వివిధసభల ప్రయోజనములు నిరర్థకము లగుచున్నవి.

రుస్థానమునందు స్వరాజ్య సంస్థాపనకై ...ము గాంధిమహాత్ముని నాయకత్వముక్రింద కాంగ్రెస్ ప్రారంభించిన శాంతినమరము నిర్బంధములకు పాలైనను యథాప్రకారము సాగుచునేయున్నది. ప్రభుత్వము కాంగ్రెసుసమావేశమును ప్రతిషేధించినను ౮౭ వ కాంగ్రెసు మహాసభ కలకత్తానగరమునందు శ్రీమతి నెల్లీసేను గుప్తాగారి యధ్యక్షత్రక్రింద ఏప్రియల్ ౧ తేదీ సమావేశమైనది. నానాప్రాంతములనుండి ౨౫౦౦ ప్రతినిధులు సమావేశమైరి. రక్షకభటులు సభను నిలిపివేసిరి. కాంగ్రెసు అక్రమసంఘము కాకపోయినను అక్రమోద్యమములకును, అక్రమప్రచారములకును పూనుకొనుటవలన కాంగ్రెసుసమావేశము నిషేధింపబడినని సర్ హారిహైగ్‌గారు తెలిపిరి. పూనాయందు ఆనేగారి అధ్యక్షత్రక్రింద కూడిన నాయకుల సభయందు సమిష్టిశాసనోల్లంఘనము నిలుపుదల చేయబడినట్లు ఆనేగారు ప్రకటించిరి. కాంగ్రెసుసంఘము లన్నియును ఉపసంహరింపబడినవి. వ్యక్తిశాసనోల్లంఘనము, నియంతల నిర్ణయములను, ఆనేగారు ప్రతిషేధింపలేదు. ఆనేగారి నిర్బంధానంతరము వచ్చిన అధ్యక్షులు సర్దారు శార్దూల్ సింగుగారు నియంతల నిర్ణయమును సైతము ప్రతిషేధించెను. శాసనోల్లంఘన ప్రస్థానము తీవ్రరూపమునను పర్యాప్తము గాకపోయినను అవసరమయినపుడెల్లసాగుచున్నది. పశుబల సమరమునకు ఆద్యంతములు గోచరమయినను శాంతి సమరమునకు ఆద్యంతములు లేక ప్రవర్ధమాన మగుట ప్రకృతిధర్మము.

జాయంటు పార్లమెంటుకమిటి విచారణను ముగించి విషయవిమర్శనమున కుపక్రమించినది. శ్వేత పత్రముపట్ల నిరుడుగలిగిన సంశయములె నేడును బాధించుటయేకాకను ద్విగుణీకృతములైనవి. కన్సర్వేటివుపక్షము చర్చిలుగారి నాయకత్వముక్రిందను సంస్కరణములను ప్రతిఘటించుటకు నిర్ణయించినది. ౧. రక్షణములు. ౨. కేంద్రప్రభుత్వబాధ్యత. 3. ఫెడరేషను. ౪. రాష్ట్రీయ స్వపరిపాలనము పర్వతముల నడుమను శ్వేతపత్రవిధానమైనను సాధ్యముకాదని రాజ్యాంగ పరిస్థితులు విశదము చేయుచున్నవి. ఆగాఖానుగారి రాయబారము సఫలమయినది. మహమ్మదీయపక్షము లన్నియును కలిసి సంస్కరణముల నుపయోగించుటకు నిశ్చయించినవి. సర్వీసులు, గవర్నరులు, గవర్నరు జనరలు, స్టేటు సెక్రెటరి, పార్లమెంటు మెట్టుకుపైమెట్టు గను నిర్బంధములను నిర్మించుట సంభవమైనపుడు సంస్కరణము లేచోటను స్వాతంత్ర్యమును గలుగజేయవు. అయినను శాసనసభల యూహాపోహము లిప్పటినుండియును సమ్మోహమును గల్పించుట బ్రిటీషు ప్రభుత్వ రాజ్యనీతికి పరమార్థము. నియంతల మమకారాహంకారములు సత్త్వమును నిరర్థకము చేయుచుండును. వ్యక్తులు, సంఘములు, జాతులు మమకారాహంకారములకు దాసులై మానవస్వాతంత్ర్య ధర్మాభ్యుదయమును దుస్తరము చేయుదురు. అశోకచక్రవర్తివలెను నియంతలు దండయాత్రలను విడిచి ధర్మయాత్రలను జేయవలసిన యవసరము గలిగినది. దండయాత్రలకు ప్రయత్నములను జేయుచు ధర్మయాత్రఫలము నపేక్షించుట నిరర్థకము.

ప్రపంచపరిస్థితులు సకలరాజ్యములంచును సందిగ్ధముగనున్నవి. ఆర్థిక సాంఘికమత రాజకీయరంగములందు సంప్రాప్తమగుచున్న సంరంభమునకు పరమార్థము పరివర్తనము. సకలదేశములందును సంప్రాప్తమైన ఆర్థికదుస్థితియందు ప్రథమమున నార్థికసంరక్షణమునకు ప్రయత్నములు జరుగుచున్నవి. వ్యాపార రక్షణము వ్యాపారవికాసమునకు బదులు వ్యాపారక్షయమునకు వినియోగపడుచున్నది. వ్యాపారక్షయము భయభ్రాంతులను గలుగజేయుచు నూతనాధికారము నభిలషించుచున్నది. నూతనాధికారము నిరంకుశాధికార నియంతరూపమును దాల్చుచు నూతనవిధానములను నిర్ణయించుచున్నది. భయంకరమైన పరధర్మము ప్రయోజనకరముగను గనుపడినను నిరర్థక మగుచున్నది. యూరపురాజ్యములందు ప్రజాస్వామిక మంతరించి

నియంత లేర్పడుటకు భయభ్రాంతులు కారణములు కాని విశ్వాసప్రయోజనములు కారణములు కావు. ప్రజలనిరాశయును నిస్సహాయస్థితియును వృద్ధినిజెందిన కొలదియును నియంతల బలాధికారములును వృద్ధిని పొందుచున్నవి. రుష్యాయం దారంభమైన కమ్యూనిస్టు విధాన మితరరాజ్యముల ప్రతిఘటనమునకు గురియైనది. ప్రతిఘటనము వివిధరాజ్యములందును వివిధ భావ రూపములను పరిణమించినది.

పాశ్చాత్య సంస్కారమునకు జాతీయాహంకార ప్రయోజనములు పరమార్థములు. జాతీయాహంకారము సైన్యబలమునుండి ధనబలమునకును, ధనబలమునుండి సంఘబలమునకును సంక్రమించినవి. సైన్యధనబల ప్రయోగములు దుర్లభములైన క్లిష్టపరిస్థితులందు నాయకుల లక్ష్యము సంఘబలమునందు లగ్నమగుచున్నది. సంఘబలనిర్మాణ నిర్వహణమునందు కార్య సిద్ధికి నియంతల నిర్ణయములు వెంటనే ఫలప్రదము లగుచుండును. అమెరికా-సంయుక్తరాష్ట్రములును, బ్రిటీషు ప్రభుత్వమును ధనబలమునను సంఘబలమును నిర్జించుట కుపక్రమించినవి. ముస్సులోని, హిట్లరుగారులు సంఘబలమునను ధన, సైన్యబలముల నరికట్టుటకు ప్రయత్నించిరి. ధనములేని దేశములందు సంఘబలమును నియంతయె యుపయోగించుచు సంక్షోభమును గలుగ జేయుచుండును. ఈ విషమవృత్తమునం దాద్యంతములు గనుపడకను సంఘమునకును నియంతకును సంరంభము సహజముగను గలుగుచున్నది. సంరంభము బహిర్గతము కాకపోయినను నవసరమైనపుడు ప్రళయాగ్నివలెను ప్రజ్వలించును యూరపుసామ్యములందు నియంతల లక్ష్య మంతయును చిరకాలాభ్యస్త మైన స్వజాతీయ బాహ్యప్రయోజనారాధనములందు లగ్నమై నిరంతర సంరంభములకు సాధనంబుగ నున్నది. నియంత కమ్యూనిస్టయినను, నాజీయైనను, ఫాసిస్టైనను, కన్సర్వేటివైనను లేబరుపక్షావలంబనుడైనను ప్రయోజనము సమానము. నియంతలశ్రద్ధ వారి సత్త్వానురూపముగను పరిణమించుచు స్వప్రయోజనములకు వినియోగపడుచున్న విధమును నాజి, ఫాసిటు సంఘనిర్మాణములు విశదము చేయుచున్నవి.

గాంధిమహాత్ముని హరిజనధర్మయాత్ర నియంతలకు నియత ధర్మానుష్ఠానము నుపదేశించుటకు వినియోగపడుచున్నది. ధర్మారాధనమునకు ప్రయోజనము ఆర్థికమైనను, రాజకీయమైనను, సాంఘికమైనను లక్ష్యమాత్మగతమైనపుడు సుఖమును బాహ్యగతమైనపుడు దుఃఖమును గలుగజేయుచున్నది. సకలార్థములందును ధర్మారాధన మాత్మగతమగుటకు సత్యారాధనము సాధనముగనున్నది. ధర్మారాధనము స్వరాజ్యమునకైనను, హరిజనోద్ధరణమునకైనను, భూకంప సహాయనిధికైనను సత్యాధారమైనపు డాత్మగతమై సర్వజనామోదమును బడయగలదు. నియంతలు గాంధిమహాత్ముని వలె ననాసక్తయోగాగ్రహులై కర్మయాత్రను, ధర్మయాత్రను జేయునపుడు ప్రపంచయాత్రయందు సకలార్థములును సార్థకములు గాగలవు.

శ్లో. సత్త్వానురూపా సర్వస్య శ్రద్ధా భవతి భారత, శ్రద్ధామయోఽయం పురుషో యో యచ్ఛ్రద్ధ స్స ఏవ సః.

అత్యద్భుత ఉపాసనా మహిమ

నవగ్రహ శాంతి

నవగ్రహముల సంపత్తి స్థానచలన ఉచ్చ నీచ శుభ పాప గ్రహ మధ్యస్థ మిత్ర శత్రు గ్రహయుక్త దశాంతర్దశలు మొదలగునవివలనచే, ఆధిన్యానులు సుఖదుఃఖములు కలిమిలేములు లాభనష్టములు జయాపజయములు గౌరవాగౌరవములు ఉద్యోగనిరుద్యోగములు శత్రుత్వమిత్రత్వములు సుగుణమధుర్గుణములు శుభాశుభములు మున్నగు నానేక చిత్రవిచిత్రములు మానవులకు గల్గుచుండుట లోకవిదితము.

గ్రహగతులు వ్యతిరేకములై బాధించునపుడు, శాంత్యాదుల వలన మేలు గల్గుననుట అనుభవైకవేద్యము. గతపుర్ణిమహుట మునను గ్రహణకాలమునను నవగ్రహములకు మహామంత్ర శాస్త్రీయ జపహోమ పూజార్చన శాంత్యాదులు గావించి మహామంత్ర బీజాక్షరయంత్రములను ప్రత్యేకముగా సిద్ధము చేసి వెండితాయెత్తులలో నుంచబడియున్నవి.

ఇట్టిగ్రహహుట గ్రహణకాలములందు చేయబడిన ఈతాయెత్తును ధరించినవారికి దీనిమహిమ తెలియగలదు. మనియార్డర్ ద్వారా సొమ్మునుపంపి తాయెత్తును తెప్పించుకొనుడు. పోస్టుఖర్చులు వగైరాలతోసహా తాయెత్తు 1-కి రూ. 5-0-0.

భవిష్యత్ఫలములు

మీ మీ భవిష్యత్ జాతకములందలి జీవితరహస్యములను అత్యద్భుతమోగప్రభావమున తెలిపి సంతోషింపజేయుదురు. 5 ప్రశ్నలకు రూ. 1-4-0. 12 ప్రశ్నలకు రూ. 2-4-0.

భూత ప్రేత పిశాచ బ్రహ్మరాక్షసాదిబాధలకు మహామంత్ర శాస్త్రీయ అత్యంతనైపుణ్యముతో తగుచికిత్సజేసి మహా మంత్ర యంత్ర తాయెత్తుల నొసగుదురు.

గృహములలోని వాస్తుభూగర్భశల్యాదిదోషములకును, పశుశాలలు మొదలగువానియందలి దోషములకును, నివారణోపాయములను తెల్పి అష్టదిగ్బంధన యంత్రముల నొసగుదురు.

మఱియు కోరినవారికి కోరినవిధమున మహామంత్రతాయెత్తులను, యంత్రములను, శాస్త్రీయ తయారుచేసి పంపుదురు.

లోకమునకు చిరపరిచితులై వేలకొలదిప్రముఖుల యభినందనముల బడసియున్నారు. ఆలసింపక నేడే వ్రాసి కనుగొనుడు. విషయము ననుసరించి కట్నములు నిర్ణయింపబడును. అడ్రసు వగైరాలను విపులముగ వ్రాయుము.

అడ్రస్ :— "మాంత్రికచక్రవర్తి" మెస్మరిస్టు, అండ్ అక్కల్టిస్టు,

ప్రొఫెసర్ అంజక ఎం. ఇ. హనుమదుపాసి, బెజవాడ.

జండు గార్ చ్యవనప్రాన (లేహ్యము)

శరీరమునకున్ను మెదడునకున్ను,పుష్టినిచ్చును.

ధర 1 పౌ 2\8 ½ పౌ 1\5 ¼ పౌ-\13

సోల్ఏజెంట్లు:-దామోదర అంటు కంపెని

78,చైనాబజారురోడ్డు, మద్రాసు.

రాజమండ్రి-ఈశ్వరదాస్ & కో.
కాకినాడ-లక్ష్మినారాయణ & కో.
ఒంగోలు-తాతాజాలయ్య శెట్టి.
అనంతపురం-ది డెల్టా మెడికల్ స్టోర్సు.
విశాఖపట్టణము-నీలం & కో.
నరసాపూరు-వై. సత్యనారాయణ.
కడప-సాహేబు అండు కో.
బెజవాడ-శ్రీచంద్రమౌళీశ్వర్ & కో.
మచిలీపట్టణము-కే. వి మాణిక్యరావు.
హిందూపూరు-కె. ఆర్. భాస్కరయ్య & బ్రదర్సు.
బళ్లారి-ప్రేమచికిత్సాలయము.
గుంటూరు-ఆంధ్ర ఆయుర్వేదిక్ స్టోర్సు
మారుతేరు-ది గోదావరి మెడికల్ స్టోర్సు
కొల్లూరు-ది. ఆర్యన్ ఫార్మసీ,ట్రంకురోడు.
తెనాలి-ది. కృష్ణాఫాన్సీ స్టోర్సు.
నరసరావుపేట-ధనలక్ష్మి మెడికల్ స్టోర్సు
మదనపల్లి-ఓ.పట్టాభిరామయ్యఅండుసన్సు
చిత్తూరు-శ్రీ వేంకటేశ్వర బుక్ డిపో-
గుత్తి-డి. యస్. కర్మ అండు సన్సు
తాడేపల్లిగూడెం-గోల్ బ్రదర్సు

ప్రాణసుధ

బలవర్ధకములగు ఔషధములకంటెను
శ్రేష్ఠమయినది!

నరములకు నూతన బలమునిచ్చును. క్షీణించిన వీర్యశక్తిని స్థిరముగా పూర్తి చేయును. మెదడు చే పని చేయువారికి ఉత్తమమయిన మిత్రము.

ధర 6 ఔన్సుల బుడ్డి 2-8-0.

Consulting Physician:
ఆయుర్వేదాచార్య N. మాధవమేనన్, A.M.A.C.,

మలబార్ ఆయుర్వేదిక్ స్టోరును.

Catalogue free. 107, బ్రాడ్వే, మదరాసు.

మాయేజెంట్లు:—

1. D. సుబ్రహ్మణ్యంగారు
జానకీరాం బైండింగ్ వర్క్స్, తెనాలి.

2. Dr. Ch. రాజారావుగారు
బ్రాడిపేట, గుంటూరు.

3. D. V. కృష్ణమూర్తి అండు కో.,
బెజవాడ.

4. C. V. శాస్త్రి అండు కో.,
అవన్యూ రోడ్, బెంగుళూరు.

శ్రీరస్తు.

రసాయన చాయ శాల,

గట్టిచాయ రంగునూలు వ్యాపారం, తూర్పువాకిలి, మధుర (S. I. Ry.)

పలువిధ నూతన గట్టిచాయ రంగునూలు రకములు తయారుచేయుటలో "ఇండియా"లో నెల్లను మొదటివారని ప్రఖ్యాతిజెందినవారు.

నెం 20రు లగాయతు నెం 150రు (2/64 & 2/84 డైమ్) వరకు నూలుపైన, ఇండంత్రీన్, సల్ఫర్, నఫ్తాల్ అలిజరీన్, మొదలగు చాయలో మేలైన పెక్కువిధ రంగులు అద్దకింపబడుచున్నవి. మన రంగు నూలు రకములు పడుగుకున్ను చాయకున్ను గ్యారంటియయినవి.

జవుళీలు తయారుచేయు గొప్ప వ్యాపార్లును, మగ్గంపనివార్లును మన రంగునూలు రకాలను ఉపయోగించి, ప్రఖ్యాతియును తగులాభమును పొందుచున్నారు గాన మా రంగునూలు దినుసులను నొక పర్యాయముపయోగించినవారు యితర రకములను కొనరనుటకు సందియములేదు.

మాచే తయారుకాబడు రంగునూలు పెట్టెలమీద మన కంపెని పేరుతో గూడిన, బడి, యశోదా కృష్ణుడు, నటరాజ, అనాస్ బిళ్ళలు గలవు. సదరు బిళ్ళగల నూలు పెట్టెలు చూచికొనుడు.

కాంపిల్ ఆర్డర్ వ్రాయించేది.

బ్రాంచి: 76, ఏటంకశాలవీధి, పార్కుటవున్, మద్రాసు.

RASAYANA SAYA SALAI.,
EAST GATE, MADURA, (S. I. Ry.)

"భావా! స్వాగతమేవా?"

వాణుల్ జగఁ బామరాల్ విసరుచుఁ సేవింపఁ జింతామణీ
శ్రీవిభ్రాజిత సింహపీఠమున సుశ్రీ విభాతఁ గూర్చుండి సన్
భావం బొప్పఁగ సెల్లవిజ్ఞపములఁ బాలించు శ్రీదేవి యీ
భావాబ్దంబున సెల్లవారలకు సౌభాగ్యంబుఁ జేకూర్చుతన్.

శ్రీముఖాబ్దమునకుఁ జిన్నితమ్ముండంచు సహృదయుండంచుం బ్రశస్తిగన్న
భావసంవత్సరప్రభు వధీకారియై లీలఁ గాలమును పాలించుకొఱకు
వ చ్చె; నీవర్షాధిపతికి స్వాగతపూర్వకముగఁ జేయుచుము సత్కారములను
సంతోషముగ నొక్కసంవత్సరము నింపుదాఁక నీతనిఁజేరు పిలఁచుకొనుచు

వ ర్తనంబుఁ జేయువార లెన్నే మహో
త్సవములకు సదా నిధాన మగుదు
ర వలఁ బదనుజుండు యువ రాజుగా వచ్చి
ముదముఁ గూర్చు దేశమునకు శివము.

స్వాగతము నీకు భావా!
స్వాగతము త్వదధికృతులకు నంజలికిని నీ
స్వాగతము సకలజనులకు
స్వాగత మగు వర్ష దేవ! స్వాగతమే వా.

పురాణం – సూర్యనారాయణతీర్థులు.

వనితాభావము నిజ
భావముతోఁ గలియ, స్వప్రభావముచేతఁ
భావథవుఁ గన్న కరుణా
భావుఁడు భావసమఁ దనస్వభావము నెఱపున్.

భావకవీశ్వరప్రతతి భాతిని మెండుగ నొండొకర్ల సం
భావన చేసికొంచు, నవపద్ధతులం బికపాళి రమ్యతో
భావన వృక్షశాఖలను బాడఁదొడంగె నిగూఢభంగి : నీ
భావసమఁ సమంచితశుభంబులు మాధవుఁ డిచ్చుఁ గావుతన్.

శ్రీవనలక్ష్మీసతీవివాహమున ద్విజావళి పఱపె సంభావనలను ;
భానుండు పూర్వదిగ్భామావదనమగ్ర్యమునఁ దోఁచెఁ గుంకుమబొట్టుపోల్కి ;
వలపు లూనెను బువ్వతులైన లతకూన లీతఱిఁ జేతనాచేతనములు ;
సంరంభమున భక్తజనులు శ్రీరామలీలామహోత్సవసమారంభు లైరి ;
"వచ్చె ! వచ్చెఁ గ్రొత్తవత్సరం ! బిది మహో
త్సవదినం," బటుంచు జనములు నగ
రముల గ్రామములను, బ్రమదంబు నొందిరి :
ముదముల పెనుగాది యిది యుగాది.

కవిభూషణ, సెట్టి - లక్ష్మీనరసింహము,
కవితా సమితి.

ఆంధ్రోన్నత్యము

పండిత సత్యనారాయణరాజు

ఆపస్తంబుని భట్టబాణకవివిశ్వామిత్రసంతానమున్
భూపశ్రేష్ఠుఁ బ్రతాపరుద్రనృపతిం బుట్టించె నేయాంధ్రి యా
చూపుంగోపులు గల్గు కాంత యెపుడున్ శుద్ధాత్మయై యాంధ్రులన్
రేపున్ మాపును గాచుఁగాత సుతులం బ్రీతిం బిసాళించుచున్.

వెల్లఁబోయెద వేల విశ్వేశ్వరునిఁ గాంచి హంపీవిరూపాక్షు నరయరాదె
డంబువీడెద వేల టాజుమహల్ గాంచి యమరావతీస్తూప మరయరాదె
భ్రాంతిచెందెద వేల వారణాసినిఁగాంచి దక్షవాటికఁ గాంచి తనియరాదె
కళలు వీడెద వేల కాళిఘట్టము గాంచి వైశాఖపురిఁ గాంచి పరఁగరాదె
గాంగజలములఁ గనుగొని కలఁగెదేల - గౌతమీగంగ కనులారఁ గాంచరాదె
యఖిలసౌభాగ్యములు నీకు నమరియుండఁ - దెలివిమాలెద వేమోయి తెలుఁగుబిడ్డ!

శాతవాహనహేతి సప్తార్చికీలలు దండిగా నేటికి మండుచుండఁ
గాకతీయుల భుజాగర్వనర్తకి నేఁడు ఘాడవాడలయందు నాడుచుండ
వేఁగిదేశాధీశ విస్తారతేజంబు నలుగడ లందింక వెలుఁగుచుండ
తుళువరాజ్ఞారుష జలరాశి యిప్పుడు మేరను మీఱుచుఁ బొఱుచుండ
నౌత్తరాహుల దోశ్శక్తి కబ్బురంబు - నందనేటికి నీవింక ముందు కరిగి
నడుము బిగియించి తొల్లిటి కడిఁదిశక్తి-నడరిపెంపొందు మాంధ్రుఁడా,దుడుకువిడిచి.

ఆతిపోవఁగలేదు యాంధ్రరాజన్యుల పరికింపఁగారాని పౌరుషంబు
మాసిపోవఁగలేదు మనరెడ్డిరాజుల విజయాంకచిహ్నముల్ వేఁగినాటఁ
దొలఁగిపోవఁగలేదు వెలమరాజుల ధాటి యంతఃపురాంగనాస్వాంతములను
గరఁగిపోవఁగలేదు కమ్మరాజుల చేతి కత్తివ్రేటులఁ గాఱు గడ్డనల్ల
సమసిపోలేదు తెలగాల సాహసమ్ము - బ్రాహ్మణప్రతిభ యొకింత పాసిచనదు
ఇన్నిశక్తులు నీలోన నున్నవన్న - నిలిచి పరికించుకోవన్న తెలుఁగుజోద!

అగపర్చు మెందేని నఖిలసంతర్పియా విశ్వదాతను బోలు విమలయశునిఁ
గనుపర్చు మెందేనిఁగాని రాధాకృష్ణునంతటి నిఖలవేదాంతవిదునిఁ
గాన్పించు మెందేని గాలించి పట్టాభి సీతయా రాజ్యాంగచతురు నితరుఁ
జూపింపు మెందేని శోధించి రామలింగారెడ్డివంటి విజ్ఞానఖనిని
ఔత్తరాహులె ఘనులనియాంధ్రులుత్త - రిత్తమానిసు లని యేల తత్తరింతు
వీరలందఱు నీవాఱు కారెయోయి - యాంధ్రపుత్రుఁడ, తెలిసికోవయ్య నిజము.

'దక్షిణాఫ్రిక' నేలి దక్షతఁజూపిన రెడ్డినాయఁడు తెల్గుబిడ్డ గాఁడె
యలప్రయాగక్షేత్రమందుఁ బెంపొందెడు చింతామణి తెలుఁగు జెట్టి గాఁడె
యఖిలప్రపంచవిఖ్యాతుండు శ్రీకోడి రామమూర్తి తెలుంగురడ్డి గాఁడె
మధ్యహిందూదేశ మాణిక్యమై వెల్గు రాఘవేంద్రుఁడు తెల్గు ప్రభువు గాఁడె
రామకృష్ణచౌదరి సొంటిరామమూర్తి - దిట్ట వేంకటపతిరాజుఁ దెలుఁగువారు
కారె? యిట్టిమోధులు తెలుంగాణమందుఁ-గలుగనీ కేమి లోటొయి తెలుఁగుబిడ్డ!

ఆలించినావెందుఁ ద్యాగరాట్కీర్తన లాంధ్రభూమినిఁగాక యన్యభూమి
నాలకించితి వెందు నధ్యాత్మ కీర్తన లాంధ్రభూమినిఁగాక యన్యభూమి
రహివింటి వెచ్చోట రామదాస్కీర్తన లాంధ్రభూమినిఁగాక యన్యభూమి
మొగి వింటి వెయ్యెడ బొబ్బిలిపాటల నాంధ్రభూమినిఁగాక యన్యభూమి
వింటి వెచ్చటఁ బల్నాటివీరచరిత - మాంధ్రభూమినిఁ గాకున్న నన్యభూమి
నాంధ్రపద మెంతమధురమో యాంధ్రతనయ!-తెలిసికొని, నేఁటి కేనియుఁగులుకవోయి!

భోజరా జిచ్చోటఁ బుట్టలే దందువా? యాంధ్రభోజునిమాట యరయుమోయి!
రాణాప్రతాపుండు కానరాఁడందువా? శ్రీరామరాజు విశేష మరయు
ఋష్యాన్నిలక్ష్మీభాయి జనియింప దందువా? మాంచాలచరితమ్ము నెంచవయ్య
తులసిదా సిచ్చటఁ గలుగలే దందువా? పోతన్న కత తలపోయవన్న
యెందునుంగూడ లో టింతయేని లేదు - ముందునకు వచ్చి నిలబడి సందడిగను
సీదుశక్తిని నీవెంచి నెగడుమోయి! - యమలగుణగణవార, యో యాంధ్రవీర!

మాడర్న రివ్యూలు మనకు లే వందువా? వెలుగొందుఁగాదె త్రివేణివాణి
మాధురీపత్రిక మనకు లేదందువా భారతిపత్రిక ప్రబలుఁగాదె
కవిసార్వభౌములు గానరా రందువా? నాఁడును నేఁడునుంగూడఁ గలరు
వైనికపత్రికల్ దనరార వందువా? యాంధ్రస్వరాజ్యల నరయరాదె
వారపత్రిక లుండె నవ్వారిగాఁగ - దేనఁగూడను గొఱత యేమేని లేదు
నడుము బిగియించి ముంగలి కడుగువెట్టి-యాంధ్రరాజ్యమ్ము నార్జింపు మాంధ్రమోధ!

సంఘసంస్కర్తలు జనియింప రందువా? వీరేశలింగముతీరు గనుమ
నరపతి నిలిపెడువారు లేరందువా? నరసింహదేవర వరుస గనుమ!
జాతీయ నాయకుల్ జన్మింప రందువా? సర్దారు ప్రభృతుల సరణిఁగనుమ!
జాతీయకవు లిందు జనియింప రందువా? వేంకటశర్మ వివేకిఁగనుమ!
రైతునాయకులకుఁగూడ బ్రాతిలేదు-రంగనాయకుఁ గనుమ యభంగమతిని!
ఇన్నినదుపాయములుసీకునున్నయపుడె-యాంధ్రరాష్ట్రంబుసాధింపు మాంధ్రమోధ!

చిట్టివడాలను జేర్చినపోపుతోఁ గమ్మనైన పనసకాయకూర
అల్లముకరివేపయాకుతోఁ దాలింపుగా నొప్ప లంకవంకాయకూర

ఘ్రాణేంద్రియంబుతో రసనేంద్రియముఁ దన్పు పసమీఱు విఱిచిన పాలకూర
గరమసాలాలతో గమగమవలచెడు వసలేని లే జీడిపప్పుకూర
బుట్టగుం జూఁచబియ్యము పూఁతచుట్ట - లాదిగాఁగల దివ్యపదార్థవితతి
యాంధ్రులకెకాని మఱియేరికైనఁ గలదె - నేతుశీతాద్రిమధ్య విశేషభూమి.

కాలుసేతులును వంకరలుపోవఁగఁజేసి వణఁకించు పెనుచలిబాధ లేక
బండఱాళులఁగూడ మెండుగా బీటలు వాఱించు నాతపబాధ లేక
ఏఱు లూళ్ళులుఁగూడ నేకమై ప్రవహించు వఱ్ఱోడుతతవర్ష బాధ లేక
బండుగనాఁడైనఁ బట్టఁ డన్నము లేక రొట్టెలే తినియుండు రోత లేక
చూచితూచినయట్లుగాఁ దోఁచుచుండు - సీతు నెండయు వానయుఁ బూతమైన
యమలరాజాన్నమునుగల్గునాంధ్రభూమిఁ-దలచికొనిపొంగుమెటనున్నఁదెలుఁగుబిడ్డ!

కాశ్మీరదేశంబుఁ గాలఁ దన్నఁగఁజాలు కోనసీమను మదిలోనఁ దలఁచి
ప్రాలేయగిరిమించు వాలాయమును మించు భద్రప్రదము మహేంద్రాద్రి నెంచి
మేనుధరాధరామేయసంపదఁగేరు జయపురాచలముదా హోయలు నెన్ని
రామని మాతులు రాజధానీపురి దక్షిణకోసల మక్షులఁ గని
గంగఁ గాళింది శారద భంగపఱచి - పాఱు గోదఁ, గృష్ణను,దుంగభద్ర మ్రొక్కి-
నిక్కి- పెంపెక్కి- యెల్లెడ నెగడుమోయి-యాంధ్రుఁడనుపేరు విజయాంక మూఁచుఁదనర!

ఆంధ్ర ప్రబోధము

తిరుపతి వేంకటకవులు

వందేమాతర మార్యచుంబితపదా మాసేతుశీతాచల
ప్రఖ్యాతాం కమనీయశైలవిపిన స్వాదూదక ప్రోదినీమ్,
నైకస్వాదిమపూరపూరితఫల త్స్మోరుట్నమేతోర్వరాం
నానాభాషితభూమితాం చ విదుషీం వీరప్రసూశేఖరామ్.

అభ్రచుంబితశిరోదభ్రంబులగు పూర్వ పశ్చిమోత్తరగిరి ప్రతతిచేత
మధురనిర్మలపయఃప్రథితంబు లౌచు సంతతముగఁ బ్రవహించు నదులచేత
తరులతాగుల్మకందవనౌషధీనిధానములచేఁ దగు కాననములచేత
సంపూర్ణ సర్వ సస్యప్రశస్యము లైన కమనీయభూమిభాగములచేత
నుష్ణతోఁ దొమ్మిదింటి కింకొకప్రదేశ - మునకుఁ బోకుండ సంసారమును భరించి
శూరులును పండితులు నగు సుతులఁ గన్న-తల్లులకుఁ దల్లి భరతమాతకు జయంబు.

చాళుక్యభూపాల సర్వతోముఖరాజ్య పరిపాలనంబున గరిమవడసి
కాకతీయనరేంద్రకలితసింహాసన శాసనంబున సుప్రశస్తి గాంచి
ఆర్వీటిశంజాతోర్వీశ్వర ప్రాభవమున నిస్తులిత వైభవముఁ జెంది
విజయనగరరాజ్య విక్రమసాహాచర్యంబుచే విఖ్యాతి నధిగమించి

రెడ్డిరాజులచేతఁగీర్తిని వహించి - వెలమనంస్థానములచేత వినుతికెక్కి-
నేటి కాంగ్లేయసామ్రాజ్య పాటవమునఁ-బ్రబలు మన యాంధ్రమాతకు వందనములు.

గోదావరీనదీపాదోదకము ద్రావి ఫలియించు కేదారవసతివలన
కృష్ణానదీ మహోత్కృష్ట నీరప్రయోగముచే ఫలించుభూగరిమ వలన
తుంగభద్రానదీతోయంబు సస్యసంపూర్ణంబు గావించు పుడమివలన
పెన్నాతరంగిణీ సన్నుతామల నీర నీరంధ్ర మగు పంటనేలవలన
మఱియు బుధికుల్య మొదలైన ఋరులవలన-తనుజులనుకష్టపడిపెంచుకొనుచు నాత్మ
గౌరవముతోడఁ దనసరివారిలోనఁ - దనరు మాయాంధ్రమాతకుఁ బ్రణతిశతము.

రాజరాజనరేంద్రు తేజోవిభూతితో నెయ్యంబుఁ గన్న నన్నయ్యవలన
మనుమసిద్ధినృపాలు మహనీయకీర్తిచే మన్ననం గన్న తిక్కన్నవలన
అనవేమభూపాలు ఘనయశోలక్ష్మికిం బట్టిన శ్రీనాథభట్టువలన

కృష్ణరాయనికీర్తి కిరవులై పేరుచెందిన ఘనుల్ పెద్దనాదికులవలన
మఱియు సోమన పోతన మారనాది - కవులవలనఁ గవిప్రసూఖ్యాతిఁ గాంచి
ఆంధ్రభాషాప్రపంచ మేమఱక నేటి - దనుక నిలిపిన యాంధ్రమాతకు జోహారు.

మన భాషతోడనే మనతల్లికి సపర్య విసువులేకుండఁ గావింపవలయు
మన యింటిపెత్తనం బూనరించుచును మన యమ్మయే మనలఁ గాపాడవలయు
మనమండలంబున మనతల్లి వేఱవసింపఁగా గృహముఁ గట్టింపవలయు
మనసహోదరులు సామంజస్యమున నేర్పు చదువులే మనమెల్లఁ జదువవలయు
మనము గావింపఁ దగు ప్రయతనములెల్ల - సులభమగురీతిగా మనసోదరులకు
మాతృభాషనె వార్తఁ బంపంగవలయు - నాంధ్రదేశీయు లైన మాయన్నలార!

ఆంగ్లేయ సామ్రాజ్య మధిపతిస్వాతంత్ర్యము నొసంగ మన కిది మొదటిమెట్టు
మనమెల్ల సస్యసంపదమీఱఁ గావించు మనపురోవృద్ధికి మనికిపట్టు
మనభాష కభివృద్ధి ఘనతయు సర్వశాస్త్రపరిపూర్తి వహింప రచ్చపట్టు
మాతృసేవ త్యజించి మనమన్యసేవకై దాఁటిపోనీయని ప్రాళ్లకట్టు
మొనయు సంఘదురాచారములను నెట్టు - రాజభక్తిని గూల్పని రాతిగట్టు
స్వీయగౌరవ మరికట్టు చెంపపెట్టు - మానకుం డాంధ్రజనులార మనలపట్టు.

విభజించియును ప్రజాభిప్రాయమునుబట్టి వంగదేశముగలుపంగలేదె?
కోరినమాత్ర బేహారురాష్ట్రం బది ప్రత్యేకముగఁ జేయఁబడఁగలేదె?
శాసనసభకుఁ బ్రజాప్రతినిధులను నెన్నుకో నధికార మీయలేదె?
అనుమతింపఁగలేదె హైందవం బగు విశ్వవిద్యాలయంబు స్థాపించుటకును
కోరికలు కోరినంతఁ జేకూరలేదు - మాకటంచుఁ బ్రయత్నముల్ మానరాదు
పట్టుదల మానకుం డాంధ్రధట్టులార! - తెగువఁ జూపింపుఁడీ! తెల్లుదిట్టలార!

కాకినాడ] [8-5-16

నరములకు శాశ్వతబలము కావలెనన్న సదాసర్వకాలము

గుజరాత్ ఫార్మసీవారి

సువర్ణమిశ్రితజీవన్‌ను

ఉపయోగించుడు.

యుక్తి, మోచనను బుద్ధిని అధికపరచి దేహసౌఖ్యమును ప్రసాదించును.

అందరు వైద్యులున్ను దీనినే శిఫార్సుచేయుచున్నారు.

ఒకతేప నుపయోగించిన దీనియొక్క మేలిమిని తెలియుననును.

ధర 1 పౌను రు. 5/-; ½ పౌను రు. 2/8/-; ¼ పౌను రు. 1/5/-

For Catalogue of Medicines write to

సోల్ ఏజెంట్లు:—సీతారాం మెడికల్ స్టోర్సు

2/177 చైనాబజారురోడ్డు, పాత ఆనందభవనం హోటలువద్ద, మద్రాసు.

Sub Agents.

1. Bellary: C. S. Shastry Esq. Prop. Aryavaidyalaya Brucepet.
2. Nellore: K. V. Naidu & Co., Chinna Bazaar.
3. Narsapur: Kakiletty Chinna Tammaya.
4. Tirupati: Y. V. Sabbaiah & Co., General Merchants.

N. B.—Wanted Agents and Stockists in every big Towns. For terms write to Sole Agents.

ROY & CO.,

Homeopathic Chemists, Druggists and Publishers.

PRINCESS STREET, BOMBAY No. 2.

The premier and the leading house for Homeopathic and Biochemic Remedies. Founded in 1889. From an humble beginning it has now grown to be an institution of the first rank of its kind in India.

REVIEWED IN 10TH ALL INDIA MEDICAL CONFERENCE EXHIBITION GUIDE

Sole Agents for :- **Boericke & Tafel.**

(The world renowned Homeopathic Pharmacists & Publishers) PHILADALPHIA. U. S. A.

Their medicines are the best. (Literature supplied on request.)

పి. కోదండరామపిళ్ళై (లేట్ పి. యస్. పొన్నుస్వామి పిళ్ళగారి పుత్రుడు)

1854-వ సం. లో స్థాపింపబడినది.

పి. పొన్నుస్వామిపిళ్ళై బిల్డింగ్సు, మేలైన గృహోపకరణ నిర్మాతలు, సప్లయిదారులు

39, వెస్టు ఎస్ప్లనేడ్, పార్కు-టౌను, మదరాస్.

ఎంట్రన్సు హాలు, డైనింగు రూము, లైబ్రరీ, పాపులు, ఇంక ఆఫీసులకావలసిన అన్నివిధ ముల ఫర్నిచరులు, టేకుసామానులు, నల్లమ్రానుతో, తెల్లమ్రానులతో అనేక రకములతో ఇత్తడి చట్రములు పొన్నుతో సహా, చక్కగచేర్చి, గట్టిగాను భద్రము గాను చేయబడును.

కోరినవారి కవిధమను సామానున కైననుసరే కొయ్యపనులకైననుసరే ఎస్టిమేటు యివ్వ బడును. ఒకసారి మావస్తుప్రదర్శనశాలలు చూచినచో మీకు తృప్తి కలుగును. దూరపు స్థలములనుండి వచ్చు ఆర్డరులు సామానుల కగుకై వ్వే చార్జీకిగాను వాని కిమ్మతులలో మూడవవంతు సామ్ముపంపిన తోడనే శ్రద్ధగా పి. పి. చేయబడును.

P. KOTHANDARAMA PILLAI,

Cabinet Maker, 39 Esplanade, MADRAS.

ఫోను : 2190.

సి. పి. రాం అండ్ కో.,

ఔషధములు, మూలికలు విక్రయించువారు.
శుద్ధమైన మూలికలు, ఔషధములు, పేటెంటు మందులు, శస్త్రచికిత్సాపరికరములు మున్నగునవి స్వయముగా దిగుమతి చేయువారు.

260, చైనాబజారు రోడు,

= (రాజుగారి ప్రతిమకు ఎదురుగా) =

మద్రాసు.

మా గ్యారంటీ :—

శుభ్రమైన వస్తువులు
ఔషధ మిశ్రమములు జాగ్రత్తగా కలుపుట.
వైద్యుల సలహా.
శ్రద్ధగా అనుసరింపబడుచున్నవి.

బాలురకు
సంజీవిమాత్రలు

50 మాత్రలు బుడ్డి అణాలు 8 ; 1 డజన్ రూ. 5.

బిడ్డలకు యేవిధమయిన వ్యాధులు రాకుండా కాపాడును. జ్వరము, మలబద్ధకము, దగ్గు, పడిశెము, క్రిములు, జ్వర బల్లలు, మాండ్యము, వాతయీడ్పులు మొదలగు సర్వవ్యాధులకు రామబాణమువంటిది. తెలిసితెలియని యేవ్యాధి నయినను నివర్తించుటకై బహుసంప్రదతిని వైద్యసామర్థ్యమును ఉపయోగించి పరోపకారచింతతో తయారించినది. బాలుర ఆసుపత్రులలలో కాపాడి ఆరోగ్యమును ప్రసాదించుటలో దీనికి సాటివేరు లేదు. వివరములకు కేటలాను చూడుము.

డా॥ కోటాస్ ఎమ్. ఎస్.
మెడికల్ హాలు,
146, బ్రాడ్వే, మద్రాసు.

Catalogue and Consultation free. Healing by post is a speciality. Wanted Agents to sell Dr. Kotah's specialities.

Retail Branch :—
285, China Bazar Road, MADRAS.



"ధనజన్యంబగు నా తుపానుజడి యుగ్రంబౌటచేఁ బద్మినీ
మణి యాత్మేశకరోపగూహన విరామప్రాప్తి గర్వించి యిం
దనుకన్ నేఁడు ప్రశాంతి వాటిల నితాంతామోద భద్రాత్మమై
యినసౌవర్ణకరగ్రహోత్సవము హాయి న్నొందు నబ్జాననా!

కూటికి నోటికి న్నుపాయం గోటివిభూతము లన్నరీతి నా
నాఁటనె పెండ్లియాడిన యసంతమహోత్సవ మొందునంతఁ బో
రాటము వచ్చె నడ్డ ప్రచురంబగు నైధనతారవోలె, నీ
నాఁటికిఁ గాదె యీశుకృప నాపయి నీపయిఁగల్గెఁ బ్రేయసీ!

కదనము సల్పి వచ్చితి నఖండపరాక్రమలీల నాజిలో
గదీరినగాయము ల్లుదిరెఁగాని రణోర్వికి నన్నఁ బంపున
య్యదనున నస్మదీయహృదయంబునఁ గల్గిన తావకోగ్రవా
క్పదరవిదారణవ్రణనికాయము మానుటలేదు మానినీ!

అలనాఁ డీ వటులాడుటే మనకు శ్రేయంబయ్యెఁ గాకున్న నేఁ
గలన న్నోరుట కేఁగియుండ నిఁక జోకం బోయినన్ సంగర
స్థలమం దప్రతిమానశౌర్యమున యుద్ధంబు న్నొనర్పం జుమా
లలనా, నీదుప్రబోధనంబె యనిఁ బోరంగల్గెనా నబ్రమే?

రణరంగంబున కేఁగ కిండ్లఁ దగు వీరవ్రాతమున్ సంగరాం
గణము న్నీటినిఁ బాసి పాఱుజనమున్ ఖడ్గాహతిం జంపె భీ
షణరోషంబున రాయ, లాపగిది నన్ జానీక రక్షించె నీ
గణనాతీతసుబోధనంబు హరిచక్రప్రక్రియన్ గామినీ!

భీరుఁడు వీఁ డటన్న చెడుపేరును నేఁగొనకుండఁగాచి నా,
వారణసీమ సాహసబలాభినివేశము లూని పోరు స
ద్వీరునిఁ జేసినా, విపుడు పెండిలియాడి త్వదీయభ ర్తగా
మారిచినావు—దేశికుఁ, డమాత్యుఁడుఁ బ్రేయసి నీవ నాకిఁకన్."

పతి యీరీతినిఁ బల్కఁ బ్రేమలత మేల్వాల్చూపుతేం ట్లమ్మహీ
పతివంశోద్భవు పాదపంకజసుధాపానంబుఁ జాలించి య
ద్భుతమూమాడ్కిఁ జకోరపక్షులయి సమ్మోదంబుమైఁ దత్ప్రియ
స్మితచంద్రాతపమున్ గ్రహించెఁ బ్రణయశ్రీమంత్రమూలంబునన్.

"వలపున్, రాగము, సోయగంబు, సుమనోభావంబు, లేఁబ్రాయమున్
బాలుపారన్ లతకూన పూనికను తత్పున్నాగము న్గూడి ని
స్తులమూ నాశ్రయ మొంది తద్ఘనతరుస్ఫూర్జన్మహోగౌరవం
బెలమి న్గోరుచు ద్వంద్వధర్మమును నెంతేఁ జాటు నీక్షించుమా!

అలనాఁ డీవు తురుష్కవేషమున డాయన్వచ్చి న న్గూచి ని
స్తులభీతావహవాక్యము ల్వలికి సంక్షోభంబుఁ జేకూర్చినా,
నలవాచాహతి నిష్పడు న్వడఁకు మే నాపాదమస్తంబు నో
చెలికాఁడా, బిగిఁ బట్టుకో" మ్మనుచుఁ దాఁజేర్చెన్ బతిన్ గౌఁగిటన్.

"ప్రియుఁడా, నీమదిఁ గల్గుగాయముల వేవేగన్ దగన్ మాన్ప నెం
తయు దక్షుఁబగు తత్పున్ధారసము మద్వశ్యౌషధంబౌట నీ
వయయో! భీతిలనేల? జాల మిఁకనేలా?" యంచుఁ దా నిచ్చెఁ ద
త్ప్రియహా సయ్యధరామృతంబుఁ బ్రణయోద్రేకంబు దీపింపఁగన్.

చిత్తరువందు బొమ్మలటు చేష్టల నేది వధూవరుల్ సుధా
మత్తతచేత నొండొరుల మాటికిమాటికిఁ గౌఁగిలించికొం
చత్తుక కొంతసేపు తగి, యాపయి వీడ్వడి, హ్రీ నటించి త
ళ్కొత్తఁగఁ గూరుచుండి రొగి నొక్కరిపక్క నికొక్క రంతటన్.

సలలితమంత్రముగ్ధగిరిసర్పముల ట్లలదంపతుల్ నిజ
స్థలములనుండి వల్కఁక సుధామధురేక్షణరూపభాషణం
బులఁ బ్రణయైకవాదము లమోఘగతి న్బెనరించికొంచు వ
ర్తిలుసమయాన దాసరులు రింగునఁ బాడెడుపాట విన్పడెన్.

నైజగృహాంగణంబున వినంబడు దాసరిపాట విన్న యా
రాజనిభాస్య భర్తఁ గని రాజితవైఖరి రాయచూరుపో
రాజినిఁ గూర్చి పాడఁగ రయంబున వారలఁ దెమ్ము లోని కే
నోజ వినఁ గుతూహలము, న్గొందుదు నన్న నతండు నౌననెన్.

జలయంత్రపుత్రికలతో - ఫలపుష్పభరాతినమ్రపాదపములతోఁ
గొలఁకులతోఁ గిలకిలమను - పులుఁగులతోఁ జంద్రకాంతపుం దిన్నెలతోఁ.
చెలువొ నుద్యానవన - స్థలి నంతట విడిచి నూత్నదంపతులు కళా
విలసద్భవనముఁ జొచ్చిరి - లలిఁగొని విన రాయచూరుణగీతంబున్.
మోములఁ బంగనామములు పూని, గులాబిరుమాళ్లు నెత్తిపై
గోముగఁ జుట్టి, ఖంజరులు గోలలు దట్టి, చితార్లు మీటి యా
ప్రేమలతాగృహాన నొకవేదిక నెక్కొని పాటగాండ్రు సం
గ్రామము గూర్చి యి ట్లుచితరాగముమీఱఁగఁ బాడి రంతటన్:

(రణగీతము)

జయజయాంధ్రజన జననీ! దేవీ!-సకలరాష్ట్రిరాజ్ఞీ!
జయజయభారత మాతృకుమారీ!-సద్యశోవిహారీ!

* * * *

శ్రీరమ్యంబై, సింగారంబై, శ్రీకారాకృతియై
సారాహారపదార్థసమృద్ధిస్వర్ధేనూపమమై
విజయనగరసామ్రాజ్యహృదయమై, విపులజలావృతమై
ప్రజాపాలిటఁ బారిజాతమై, వైరిభీకరంబై
వివిధాయుధముల కాగారవరమై, వీరనివాసంబై
యవనీతలాన నమరావతియై, యత్యంతోన్నతమై
హరులకుఁ గరులకు నాయతనంబై, యమరరక్షితంబై
తురకకోదులకు నురికంబంబై, దుర్గమదుర్గంబై
విజయాంధ్రపతాకాలంకృతమై, భేరీధ్వనితంబై
విజయనగరరాజులవశమయి మను వెలయుచుండె బలమై
రాయలసీమకు రత్నమకుటమై, రమ్యశిల్పయుతమై
రాయచూరుదుర్గంబు చూపరుల కాయతాద్భుతంబై. జయ.

భీరుఁడు వీఁ డటన్న చెడుపేరును నేఁగొనకుండఁగాచి నా,
వారణసీమ సాహసబలాభినివేశము లూని పోరు స
ద్వీరునిఁ జేసినా, విపుడు పెండిలియాడి త్వదీయభ ర్తగా
మారిచినావు—దేశికుఁ, డమాత్యుఁడుఁ బ్రేయసి నీవ నాకిఁకన్."

పతి యీరీతినిఁ బల్కఁ బ్రేమలత మేల్వాల్చూపుతేం ట్లమ్మహీ
పతివంశోద్భవు పాదపంకజసుధాపానంబుఁ జాలించి య
ద్భుతమామాడ్కిఁ జకోరపక్షులయి సమ్మోదంబుమైఁ దత్ప్రియ
స్మితచంద్రాతపమున్ గ్రహించెఁ బ్రణయశ్రీమంత్రమూలంబునన్.

"వలపున్, రాగము, సోయగంబు, సుమనోభావంబు, లేఁబ్రాయమున్
బూలుపారన్ లతకూన పూనికను తత్పున్నాగము న్గూడి ని
స్తులమౌ నాశ్రయ మొంది తద్ఘనతరుస్ఫూర్జన్మహాగౌరవం
బెలమి న్గోరుచు ద్వంద్వధర్మమును నెంతేఁ జాటు నీక్షించుమా!

అలనాఁ డీవు తురుష్కవేషమున డాయన్వచ్చి న న్జూచి ని
స్తులభీతావహవాక్యము ల్వలికి సంక్షోభంబుఁ జేకూర్చినా,
వలవాచాహతి నిప్పుడు న్వడఁకు మే నాపాదమస్తంబు నో
చెలికాఁడా, బిగిఁ బట్టుకో" మ్మనుచుఁ దాఁజేర్చెన్ బతిన్ గౌఁగిటన్.

"ప్రియుఁడా, నీమదిఁ గల్గుగాయముల వేవేగన్ దగన్ మాన్ప నెం
తయు దఱుంబగు తత్సుధారసము మద్వక్షోజ్యౌషధంబాట నీ
వయయో! భీతిలనేల? జాల మిఁకనేలా?" యంచుఁ దా నిచ్చెఁ ద
త్ప్రియమౌ సయ్యధరామృతంబుఁ బ్రణయోద్రేకంబు దీపింపఁగన్.

చిత్తరువందు బొమ్మలటు చేష్టల నేది వధూవరుల్ సుధా
మత్తతచేత నొండొరుల మాటికిమాటికిఁ గౌఁగిలించికొం
చత్తుక కొంతసేపు తగి, యాపయి వీడ్వడి, హ్రీ నటించి త
ళ్కొత్తఁగఁ గూరుచుండి రొగి నొక్కరిపక్క నికొక్క రంతటన్.

సలలితమంత్రముగ్ధగిరిసర్పముల ట్లలదంపతుల్ నిజ
స్థలములనుండి వల్కఁక సుధామధురేఫణరూపభాషణం
బులఁ బ్రణయైకవాదము లమోఘగతి న్బొనరించికొంచు వ
ర్తిలుసమయాన దాసరులు రింగునఁ బాడెడుపాట విన్పడెన్.

నైజగృహాంగణంబున విసంబడు దాసరిపాట విన్న యా
రాజనిభాస్య భర్తఁ గని రాజితవైఖరి రాయచూరుపో
రాజినిఁ గూర్చి పాడఁగ రయంబున వారలఁ దెమ్ము లోని కే
నోజ వినం గుతూహలము నొందుదు నన్న నతండు నౌననెన్.

జలయంత్రపుత్రికలతో - ఫలపుష్పభరాతినమ్రపాదపములతోఁ
గొలఁకులతోఁ గిలకిలమను - పులుఁగులతోఁ జంద్రకాంతపుం దిన్నెలతో.

చెలువౌ నుద్యానవన - స్థలి నంతట విడిచి నూత్నదంపతులు కళా
విలసద్భవనముఁ జొచ్చిరి - లలిఁగొని విన రాయచూరురణగీతంబున్.

మోములఁ బంగనామములు పూని, గులాబిరుమాల్లు నెత్తిపై
గోముగఁ జుట్టి, ఖంజరులు గోలలు దట్టి, చితార్లు మీటి యా
ప్రేమలతాగృహాన నొకవేదిక నెక్కొని పాటగాండ్రు సం
గ్రామము గూర్చి యిట్లుచితరాగముమీఱఁగఁ బాడి రంతటన్:

(రణగీతము)

జయజయాంధ్రజన జననీ! దేవీ!-సకలరాష్ట్రీరాజ్ఞీ!
జయజయభారత మాతృకుమారీ!-సద్యశోవిహారీ!

* * * *

శ్రీరమ్యంబై, సింగారంబై, శ్రీకారాకృతిమై
సారాహారపదార్థసమృద్ధిస్వర్ధేనూపమమై
విజయనగరసామ్రాజ్యహృదయమై, విపులజలావృతమై
ప్రజాపాలిటఁ బారిజాతమై, పైరిభీకరంబై

వివిధాయుధముల కాగారవరమై, వీరనివాసంబై
యవనీతలాన నమరావతియై, యత్యంతోన్నతమై
హరులకుఁ గరులకు నాయతనంబై, యమరరక్షితంబై
తురకజోదులకు నురికంబంబై, దుర్గమదుర్గంబై
విజయాగ్రహారకాలంకృతమై, భేరీధ్వనితంబై
విజయనగరరాజులవశమయి మను వెలయుచుండె బలమై
రాయలసీమకు రత్నమకుటమై, రమ్యశిల్పయుతమై
రాయచూరుదుర్గంబు చూపరుల కాయతాద్భుతంబై. జయ.

కటకట! కొండొకకాలంబునఁ దురకలబళమయ్యెఁ దదీ
యాద్భుతదుర్గం బాంధ్రుల దురదృష్టాతిశయంబునాన్.
రాయమారుఁ గోల్పడినవిజయనగరాధీశ్వరులౌరా!
తమబలంబు, సామ్రాజ్యము, సర్వస్వముఁ గోల్పడినట్లే
సంతతచింతాక్రాంతహృదయులై సరగున నాకోటన్
జయించి క్రమ్మఱి నాంధ్రుల సామ్రాజ్యంబునఁ గలుపంగాఁ
బరిపరివిశ్వప్రయత్నములు సల్పంగఁజొచ్చి రాపైఁ
గాని యాంధ్రులకు స్వాధీనం బది కాకపోయెనకటా!
రాయమారు గలిచెమునాళినిగొని రాజువెన్క రాజై
యెంచి రీర్ణినను దుర్గమమాత్రం బంచె నిలిచె నాహా! జయ.

* * *

అంతట సాళ్వనృసింహరాజు పట్టాభిషిక్తుఁడై తా
నాంధ్రులసామ్రాజ్యంబున కంతకు నందఱఁ దనిపె నహో!
సాళ్వనృసింహుని బలసాహసదేశాభిమానముల నా
నలువకైన మతిచిలువఁ దీనికైనను దెలుపఁగఁ దిలమా!
గురుతుగ సాళ్వనృసింహరాయ లాంఛోటమరల నెట్లో
తాను జయింపఁగఁ బ్రతినఁబట్టి యుద్ధంబును సల్పె నహా!
కాని యాతనికి స్వాధీనం బది కాకపోయె నాపైఁ
బ్రాణ ముండుచో నాదుర్గంబును బట్టకపోవుదు నా?
యనుచుఁ బ్రయత్నము లహరహంబుఁ దానొనరించుచు మన నా
శ్వేతలనాథుని నకాలమరణము కబళించెను కట్టా! జయ.

* * *

ఆతనిమృతిచే సమరమహానల మారలేదు వినుఁడీ!
బ్రతికియుండి తా సంతఁజేసెనో పరమపదంబియు నా
క్షితీశుఁ డొనరించె నంత కొక్క డాప్రతిన సాగుటకునై;
మరణశయ్యఁ బడి యున్నపుడును దా మరువకుండెనోహో!
రాయమారుసంపాదనవిషయం బాయవనీశుఁ డహా!
మరణశాసనము నాతఁడు వ్రాసెను మరణమునకు మున్నే
యన్నిమరణశాసనముల కయ్యది మిన్నగుశాసనమగా,
మరణశాసనం బేమని వ్రాసెనో మనవిఁ జేతు వినుఁడీ!
"ప్రస్తుతాంధ్రసామ్రాజ్యరమాధీశ్వరవరుండ నగుశ్రీ
సాళ్వనృసింహనృపాలమౌళినాఁ జను నే రుగ్ణుఁడనై
యస్మజ్జీవితపరమాశయమై, యాంధ్రస్వప్నంబై
ప్రజ్వరిల్లు తద్రాయమారు దుర్గావాప్తికి మున్నే
మిత్తివాతఁ బడనుంట నేనెఱిఁగి మేను విడకమున్నే
స్వస్థచిత్తమున, స్వాంతస్ఫూర్తిగ వ్రాయనదేమనఁగా—
"శ్రీయుతులారా! యాంధ్రవిజయలక్ష్మీకుమారులారా!
విజయనగరసింహాసనాసీనవీరవర్యులారా!
రాయమారుదుర్గం బిల మనసామ్రాజ్యాంతర్గతమై
మనకు వళంబై మలయువరకు మీరనుపమబలధైర్య
స్థైర్యాభినివేశప్రతాపసాహసశౌర్యంబులతోఁ
బోరుసల్పుఁడీ! యాంధ్రమాతృసేవారతి మీ కసుఁగో
విజయనగరసామ్రాజ్యక్షేమాభీష్టాన్వితము లసుఁగో
గతసోదరశీవితసంస్మృత్యంచితమతు లీరసుఁగో
నాంధ్రరక్తమే మీ నాడులలోఁ నంతఁబర్వికుఁగో
నాయాత్మ శాంతనాకావాసానందముఁ గొనఁ గనుఁగో"
నని యాజనపతి మరణశాసనంబంపు వ్రాసె నాహా! జయ.

* * *

నాఁటఁగోలె నాకోటకొండపుఁ బోరాటం బసుమండెన్
రాయలు సింహాసన మెక్కుటకునుఁ మాయురే! పదేపదే!
వాఁడుచున్న వరిచేనిపైని బడు వానసోనవలెనే
కడలిఁ బడిన జనకాండము గను రక్షకపోతమువలెనే
పేదవారలకు లభించు జాల్వాపెన్నిధినిధమునలే
తిమిరములోఁ దిరుగాడువారు గను దీపముతీరునలే
రాయలు రాజ్యము నేయవచ్చెఁ దత్ప్రజలు పొంగిపోవన్.

విజయనగరసామ్రాజ్యము నవనవఖ్యాతిని గొనఁగాఁ
గృష్ణుండేయన నేలుచుండె శ్రీకృష్ణదేవుఁ డారా! జయ.

* * *

ఆంధ్రరాజ్యగతు నాగతి శ్రీరాయలు పాలింపంగాఁ
దురకలఁ బోఁడిమ నడిల్ షాహా యూసుర్గ మేలుచుండెన్.
తెనుఁగు తేని కాతురకనవాబున కొనరఁ మైత్రి యెట్లో
యాకతమున రాయలు నవాబుతో ననిఁ దలపడ్డాహో!
సంధిగావస్థను బడె శ్రీకృష్ణదేవరాయలహా!
వెనుకగోయి ముందుననూయి మహీశున కపుడయ్యె నయో!
సాళ్వనృసింహనృపాలమరణశాసనమును గాపునా?
తనమిత్రుండగు నవాబుతోడుత నని సల్పంజనునా?
పితరులయాజ్ఞకు వ్యతిరేకముగా హితునిఁగూర్చుకొనునా?
హితు ననిలో నోడించి పితరులకు హితవుగూర్పఁ గనునా?
యేమిచేయుటకుఁ దోఁచకయుండె మహీశున కెటులైనన్
గారణంబులే కడిల్ షాహాతోఁ బోరొనరించుటకై
మనసులేక రాయలు సమయంబును గనిపెట్టుచు నుండెన్. జయ.

* * *

అట్లుండఁగ సయ్యదుమర్కా రను నామ్లేచ్ఛుఁడు చెలుఁగై
గుజ్జంబులు గొనుమిషచే ధనమును గొంతఁ దీసికొని శ్రీ
కృష్ణరాయలను మోసగించి తా నేఁగి సరభసముగా
నడిల్ షాహారాజ్యంబున కతిభీతాంచితచిత్తుండై
రాయలకోపమునుండి తన్నెటులో రక్షింపవేఁడఁగా
"అల్లా" సాక్షిగ నడిల్ షాహా సయ్యదు గాచెద ననియెన్.
సయ్యదుమర్కా రడిల్ షాహారాజ్యమున నుంట వినఁగాఁ

గోరె రాయ లాగు షిల్ షాహ నపు డారాటము మిాఱిన్
మర్కొరును దిన కప్పగించుమని మాసముదినములలో
నడిల్ షాహ యట్లొనర్పకుండె మతాభిమానయుక్తుడై.

కాగలకార్యము నాగంధర్వులు గానించినయట్లే
యుద్ధకారణము గల్గెగదా యని యుబ్బె రాయ లాపై
శత్రుతతిని నిశ్శేషంబుగ దా జయించునూహను శ్రీ
రాయ లనంతప్రయత్నంబు లీరణమునకై చేసెన్. జయ.

* * *

మించియుండెఁ బదిలక్షల కలసూమీఖునిసైన్యమహో!
వయసుఁగొన్న ప్రతిపారుడుఁ బదీయవాహినిలోఁ జేరెన్.

రథగజతురగపదాతిసైన్యములు రాయలు విడివిడిగా
విభాగించి సైన్యాధిపులుగ రణనిశారదుల నుంచెన్.
నమూడెము కొండపిండులునా నాగము లుండె నహో!
సాంద్రారణ్యసమానముగా రథసమూహ మొప్పెనహో!
కంధితుంగభంగంబులవలెఁ దురగంబు లెసంగ బలే!
నేల యీనిన ట్లుండెను వీరభటాళి చాలభళిరా!
హరులకుఁ గరులకు నరసైన్యంబున కాహారార్థంబై
మార్గమధ్యమున సౌకర్యము లమ్మహీశుఁ డొనరించెన్.
చలువపందిరులు, సత్రంబులు, కస్తూరిగారాదు లహో!
తినుబండారము లుడుపులతో నించినబజారు లెన్నో
నించి మార్గమధ్యంబునఁ గన్నులపండువొనఁగఁ జనఁగాఁ
బద్మావాహిని విడిసిన ప్రతిసీమయు ద్వారావతి యయ్యెన్. జయ.

* * *

అతిసంరంభముతో వచ్చెడు రాయలనుచుఁ దా నెంతో
జాగరూకుఁడై యడిల్ షాహ తనసైన్యము బలపఱచెన్
రాయమారుదుర్గమునకుఁ బగెనమరామస్తులుచేసెన్
రణపోదుకులను సైనికులను దుర్గంబున విడియించెన్
బో రొకసంవత్సరమైనను సరిపోవునూహ నెన్నో
యాహారపదార్థంబులు నుర్గమునందుఁ గూర్చి యాపై
దిగ్గుద్దోపరిశేతఘ్నతతి నిడి తద్వారము మూసెన్.
తనదుర్గంబును రాయలసైన్యము దరియారాకమునుపే
త్రోవ నెమరొక్కొన నడిల్ షాహ యుద్యుక్తుండై వడిగాఁ
దా నొకసైన్యంబును దీసుక కృష్ణానదిదరి దరియున్
రాయలసైన్యం బంతట నటకు బిరాన వచ్చి చేరెన్.

ఒకవాహిని నింకొకవాహిని చలమూని యెమరొక్కనఁగా
సాగరసంగమసీమ నెసంగెడు సంరంభంబొరా!
ప్రళయకాలభీమనినర్ఘోషలు ప్రబలఁజెచ్చె వినుఁడీ!
యాసంరంభము వర్ణింపఁగ నజుఁ డశక్తుఁ డనఁగా
భూలోకకవీశ్వరుల కద్దానిఁ బొగడ శక్యమగునా?

కరులను గరులును, హరులనుహరులును, నరులునరుల నాహా!
ధీకొని, చేకొని, మేకొని, పైకొని, పీకను బోరంగా
గడగడగడమని పుడమి వడంకెఁ బదికడలు వలికె నోహో!
ధైర్యసాహసాభినివేశబలస్థైర్యశౌర్యములతో
నిరువాసులవా రహీనవిగ్రమున దురము సల్పి రంతన్. జయ.

* * *

అటులు కొంతవఱ కాహవాగ్నికీలాతతిపుల్లుగాఁ
దురగకలధాటికి నిలువలేక యాంధ్రులసైనికు లలరేరే!
వెన్నుఁజూపి పరువెత్తుట కారంభించి సనసనగాఁ
బిల్లిహనలే వెబ్బులులై తనవేళ్లను దనవారా
వీరసింహు లాపిల్లిహనలటు వెదరిచనుఁగని శ్రీ
కృష్ణదేవరాయలు సమయస్ఫూర్తిజ్ఞత మెరయంగా
నానాఁ డాహవరంగమువిడువా రాంధ్రులు గారనుచున్
సమరతలము విడిచిను ప్రతిసైనికుఁ జంపవలయు ననిస్వీ
యాజ్ఞను జాటించెను సైనికు లాహోకారము లూనన్.
భళిభళి! రాయలసమయస్ఫూర్తినిఁ బ్రస్తుతింపఁ దరమే?
ప్రగ్గనము నేసినఁ బారిపోయిననుఁ బ్రాణము లేసుఁగదా!
పిరికిపంది యనిపించుకొన్నపయి మరణించుటకన్నన్
దురమునఁ బోరుచు నరిఖడ్గంబుల కెరయగుటే మేలౌ
జయమొందుటయో, సంగ్రామంబునఁ జచ్చుటయో కాదే
యాంధ్రక్షత్రియధర్మశేయ మీయఖిలాంధ్రావనిలోఁ
బ్రాణంబులపైఁ దీపిచేత నిజరాజద్రోహముపై
దేశద్రోహముఁ దా మొనరించుట నాశహేతు వనుచున్
ఘనగర్జారావము లొనరుచు మేఘవ్రాతంబట్లే
విసాగ్నితీవ్రార్చులు గ్రక్కెడు నహివితాన మనునట్లే
యాఁటలిచే గుహ లెడలి వీఁకఁ బను నలసింగములట్లే
యొఁదీసినపెనుతరవారులవలె నోరపుమెఱపులట్లే
ద్విగుణీకృతపౌరుషసాహసబలతేజంబులు మెఱయఁగ్
బరుగెడుసైన్యంబంతియుఁ గ్రమ్మరెభండిన మొనరింపన్. జయ.

* * *

బ్రహ్మాండంబులు పిలుక జండితరభండన మంతట నా
తురకబోదులకు నాంధ్రయోధులకు జరిగెఁ దిరుగ భళిరా!
వారిని వీరును వీరిని వారును మారిమసఁగునట్లే
చేరిపోరి వరవీరులఁ బెండుట కారంభింపంగా
తృణకాలములో రక్తాంభోధిగ సమరతలము మాఱెన్.

హరులహేషలును, గరులఘీంకృతులు, వరవీరస్వరముల్
ఖణేల్ఖణేల్మని ఖడ్గనివహసంఘర్షణశబ్దంబుల్
పతితయోధజనవర్గ వినిర్గత ప్రబలార్తారవముల్
ప్రళయకాలభీమనినర్ఘోమప్రకార మెసగంగా
మృత్యుదేవి యారణరంగంబున నృత్యమాడె నోహో!

బుసకొట్టెడుపాములవలె జోదులయసులు కసిమసగంగా
లెక్కకుమిక్కిలి యుక్కచినంబునఁ బెక్కురు స్రుక్కిరహో!
జయ.

* * *

ఆంధ్రులబల మిది యప్రతిహతమై యభివృద్ధినిఁ గానఁగానఁ
దురకసిపాయిలదోర్బల మంతటఁ బెరుగఁజొచ్చె వినుఁడీ!
తమసైన్యం బంతకునంతకు నొగిఁదిగ్గుటఁ గనఁగానే
వ్యాఘ్రరాజములముంటు భీయఁపడి పాఱులేళ్లవలెనే
చండిభానుతేజంబున కోడుచుఁ జనుచీఁకటుల్లోలే
జంఝామారుతజవమును సైపక జనునబ్బులవలెనే
యాంధ్రుల యప్రతిహతశౌర్యమున కాఁగలేక భళిరా!
తురుష్కసైన్యము పటాపంచలయి దురము మాని పాఱెన్
దళపతిశేఖరం డాంధ్రుల జయవిజయధ్వానంబులు నిండెన్. జయ.

* * *

సంపూర్ణజయోత్సాహంబునఁగొని చనియె రాయ లాపై
రాయచూరుదుర్గంబును బట్టఁగ రౌద్రమూర్తియగుచున్.

"కృష్ణానదిపరి మనవాఁబు తా నెప్పు డోటువడెనో
యపుడే యీదుర్గంబును రాయల వశ్యో ననంజనదే?
యంతటిసైన్యము నతఁ డవలీలగ నంతంబొనర్పఁగా
మనమనఁగా నేపాటివార మమ్మనుజేఁతన కారా!
రాయలతోఁ బోరాటము నేయుట మాయురె మనవశమా!
సాళువంబుతోఁ గోడిపిల్లలకు నాలము మేలగునా?
యంపినిమ్రాకులపండ్లకు నట్టుల నాశఁ జూచనేలా?
యేటికి నూటిగ నెదురై యెపరే నీదుటసాధ్యంబా?
యంబుధి పొంగిపారలివచ్చెనతితీ వరికట్టంబెరమా?"
యని యాదుర్గమసుర్గరక్షకులు ననినేయక రేరే!
గుర్గద్వారములు దటోచి చని చేతులు మోడిబిగిసి శ్రీ
కృష్ణరాయలకు వసులై పోయిరి కృష్ణాజినములు నాన్.

కృష్ణానదిపరి నోడినందులకె కింకరిఁ దాఁబడఁగా
రాయచూరు దుర్గస్థసైనికులు రాయవశంవదులై
పోవుట వినఁగా వివర్ణముఖుఁడై పోయె సర్వమను తా
పనప్రాణంబుల నడిల్ పాహ రక్షణము నేసికొనఁగా
బ్రభునసీమ విడి పిఱికిపందియై పాటిపోయె నెటకో. జయ.

* * *

కాంచిశీకుఁ డాయడిల్ పాహ యను కబురును వినఁగానే
పయామయుండను కృష్ణరాయభూధవుఁడు శాంతియుతుఁడై
శస్త్రవిసర్జన మొనరిచి హతశేమసైన్యతతి కావో!
యభయదాన మిడి శత్రుసైన్యమున కాప్తుఁడు తానయ్యెన్.

పౌరులయిండ్లను దోచుకొన్నతనపాజు దండించి తా
నెవరిసొత్తు వారల కిప్పించిన యవనిపుఁ డితఁడొకఁడే!
యిట్టిసద్గుణగరిష్ఠుం డిల జనహితుఁ డాటబ్రంబే?
కృష్ణదేవరాయల యౌదార్యముఁ గీర్తిఁ జెప్పఁ దరమే?
యతఁడు ధర్మరాజావతారమే యను టాశ్చర్యంబే?
యాంధ్రులయదృష్ట మతనిరూపమున నవతరించెఁ గాదే?
శత్రుశిబిరమున లభించె శ్రీకృష్ణరాయలకు వహ్వా!
యనంతధనధాన్యరాసులను గజహయశస్త్రము లెన్నో
హతశేమసైన్యచితతియుఁ బ్రజలును నతనివశులు కాఁగా
సార్వభౌముఁ డవ్వారలఁ గని విస్తారగౌరవముతో. జయ.

* * *

సౌమ్యుండను నాసార్వభౌమఘనచర్యలు వినఁగానే
రాయల నభినందించుచు నవాబు రాజీకబు రంపెన్
రాజీమరతు లవేవో వినుఁడీ! రాజితమతులారా!
తనకు రాయమారు నొసంగెడుచో ననయం బడఁకువతో
కృష్ణరాయలకు సామంతుఁడుగా నెసఁగుదు ననఁగానే
యడిల్ పాహ తన పాదాక్రాంతుం డైన నట్లకానీ
యనుచు రాయ లాయడిల్ పాహకడ కాచారునిఁ బంచెన్.

రాయలపాదాక్రాంతుం డొటకుఁ బ్రయత్నించే గానీ
యడిల్ పాహ శ్రీకృష్ణుని దరియం జడిసిపోయె నారా!
యెంతచెప్పిననుఁ బులిచెంతకు నొకయిట్టిపిల్ల చనునే?
యల్పుఁ డధికుసెమ స్వాభావికభీత మందకుంట కలదే?
తానుగోరినటు లానవాబు పరితప్తమానసుండై
బతిమాలినఁగా రాయ లతనియెడఁ బ్రసన్నుఁ డగునేమో?
కాని నవాబున కతనిచిరయ ధృతి కలుగకుండె వాహా!
ఆకారణమును బురస్కరించుక యాంధ్రవిజయలక్ష్మీ
నాధుండౌ శ్రీకృష్ణరాయభూనాథుఁడు కుపితుండై
నవాబురాజ్యధ్వంసంబును దా నవారిగాఁ జేసెన్
రాయమాగుదుర్గోపరివిజయాంధ్రధ్వజంబు నాటెన్
సాళ్వనృసింహుని యాత్మశాంతికై జలాంజలుల నిడియెన్
తల్లీ! రాజ్యరమా! నీబుణముఁదీర చెల్లించితి ననియెన్.

ఆనాటిజయధ్వానంబును విని యంతపుఁబూర్వమహో!
రాయమారుదుర్గావాప్తికిఁ దమప్రాణంబుల నేయే
వీరు లాసంగిరొ వారల సూత్యోత్కారంబులు గోదోం
తరమున నశాంతితోఁ దిరుగాడుట విరమించుచు నపుడే
యాంధ్రరాయలను దీవించి ప్రసన్నాంతరంగులై తా
మూర్ధ్వలోకమున కేగిరి బిరబిర నొడవె కామ్యమనుచున్. జయ.

* * *

ఆంధ్రరాజ్యలక్ష్మిసేవను చాటులొనర్చి భళిరా!
తనవారును శత్రువు లొక్కపగిదిఁ బన్ని నుతింపంగా
జయవిజయధ్వనిసైన్యము సేయఁగ జయదుందుభు లులియన్
మంగళగానము చెంగలింపఁ గవిమండలి భజింపఁగా
నడుగడుగున కాయశోనితంబిని హారతు లొసఁగంగా
విజయలక్ష్మి నుద్వాహమాడి తా వేవెలుంగువలెనే
శ్రీవీరవగ్రప్రతాపబిరుదుఁడు కృష్ణరాయ లోహో!
నిజయముచే సార్థకనామకమను విజయనగరిఁ జేరెన్. జయ.

* * *

శత్రువులకు సింహస్వప్నంబై, సచ్చరితాన్వితమై
సకలతురుష్కుల హృదయశల్యమై, శ్లాఘాపాత్రంబై
వేదలపాలిటఁ బెన్నిధానమై, వీర్యపాఠకమై
యాంధ్రకృతజ్ఞత కాలవాలమై, యఖిల కంటినులుమై
యాంధ్రచరిత్రాలంకారంబై, యమలయశోన్వితమై
రాయలనామము వెలయుఁగాక శ్రీరామరక్షితంబై
జయ, జయ, జయ, దిగ్విజయీభవ! కృష్ణరాయభూపాలా!
జయజయజయజయ, జయవిజయీభవ! జయాంధ్రజనపాలా!

జయ, జయాంధ్రజనజనీ! దేవీ! సకలరాష్ట్రరాజ్ఞీ!
జయ, జయ, భారతమాతృకుమారీ! సద్యశోవిహారీ!

త.రా.

ఔరా! శ్రీహరి! బాపురే! కటకటా! యూహోహా! యిస్సీ! బలే!
ఛీఛీ! యం చొగి దేవగల్ పగిది నార్తిన్ రక్షిఁ దా మొందుచు, సో
బోరన్ నిల్చుచుఁ జప్పటుల్ జఱచుచున్ భూమించుచున్ దూరుచున్
బౌరావారము లట్ల పొంగి విని రాపాటన్ దగన్ దంపతుల్.

పాట ముగించునంతనె సెబాసని దాసరులన్ నుతించి, యీ
పాటను విన్న యాంధ్రజనవర్గము శౌర్యము నొందకుండ దే
నాటికి నంచుఁ గానికలు నచ్చుఁగ నిచ్చి సగౌరవంబుగాఁ
బాటకులన్ దగం బనిచి ప్రస్తుతి కెక్కిరి నూత్నదంపతుల్.

ఆసదనంబులో నపుడు హాటకపంజరమందు నిల్చి యో
హో సఖి! యోసఖా! యనుచు నొండొరుఁ బిల్చుక కీరదంపతుల్!
భాసిలుచుండ వాని దయవారఁగఁ జేరి వధూవరుల్ సుధా
హాసమెలర్వ నున్నలుకు లాడి యొసంగిరి తేనెతేటలన్.

తిక్కన ద్రౌపదీసౌందర్యవర్ణనము

నండూరి బంగారయ్య

ద్రౌపదీసౌందర్యమును కవిబ్రహ్మ విరాటపర్వములో పోతపోసియున్నాడు. ఇట్టిచిత్రరచనము మన వాఙ్మయమున కేకాదు, ప్రపంచవాఙ్మయమున కెల్ల నపురూపమే. వ్యక్తివర్ణనమందు కవులుచూపు శిల్పనైపుణి ద్వివిధము. రవివర్మచిత్రపటములవలె ఆపాదమస్తకస్థాల రూపవర్ణన మొకవిధము. దీని కీక్రిందిపద్యము మనోహరమగు నుదాహరణము:

కర్ణానతాంసిత కర్ణికారప్రభ
గండభాగద్యుతి గడలుకొలుప
భువనమోహనమైన భ్రూవిలాసంబుతో
వామభాగాననవదన మొప్ప
సవ్యకరమృదులాంగుళీచాతురి
షడ్జధ్వనికి సుసూత్రసరణి జూప
వాకాలిమి వ్రేయుడుమునాచనపసవ్య
పదనఖద్యుతి భూమి బ్రబ్బికొనగ
వహళించము గంధదామమును మెఱయ
విలసితగ్రీవముగ నొక్క వేణువందు
బ్రహ్మగాంధర్వగీతంబు బరగజేసె
చతురనటమూర్తి గోపాలచక్రవర్తి.

ఇది వేణుగాన మొనర్చునప్పటి కృష్ణునిఫోటో! కృష్ణునిముఖము కుడివైపున కెన్నడిగ్రీలు వంగినదో కూడ చూపినాడా యనునంత 'తుచ'లు తప్పకుండ నాతనిస్థూలవిగ్రహము చిత్రింపబడినది. కాని కొందరు కవు లీపద్ధతి నవలంబింపరు. వారికి ఆత్మతేజమే ప్రధానము. అందుచే నాత్మతేజమును, వ్యక్తిత్వమును పోషింప జాలిన లక్షణములనుమాత్రము వారు చిత్రించి స్థూల విగ్రహవర్ణనమును వెనుకకు ద్రోసివేయుదురు. మహాకవి యగు రవీంద్రనాథ ఠాగూరు గ్రంథములనుండి భావ ప్రధానమగు నిట్టి చిత్రముల కుదాహరణములు పెక్కులు లభించును.

"In the hushed shade of mango grove beyond the city-walls Sudas stood before Lord Budha on whose lips sat the silence of love and whose eyes beamed peace like the morning star of the dew washed autumn."

(Fruit Gathering, XIX.)

ఇందు కవి రెండు మూడు పంక్తులలో బుద్ధుని విగ్రహమును చిత్రించినాడు. బుద్ధునివిగ్రహము నాపాదమస్తకము నీతడు వర్ణింపలేదు. కాని బుద్ధుని తేజోమూర్తి యిందు ప్రత్యక్ష మగుచున్నది. బుద్ధభగవాను డెదుట నిలునబడినపుడు మన కాతనియెడల నెట్టి గౌరవ ముదయించునో అట్టిగౌరవము నీవర్ణనమూల మున నుదయించుచున్నది. చిత్రించిన back ground ను బట్టికూడ బుద్ధునిప్రభావము వెల్లడియగుచున్నది. hushed mango grove అనుటవలన బుద్ధునితేజమునకు మామిడితోపుకూడ వెఱగంది నిశ్శబ్దత వహించిన దని ధ్వనించుచున్నది. ఆవెదవులు మౌన ముద్రను ధరించినవట. కాని యీ మౌనముద్ర మాధ్యమువలన జనించినదా? కాదు. అంతరంగము ప్రేమపూర్ణమగుటచే నిండుకుండవలె బుద్ధుడు తొణకకుండ నున్నాడు. ఆకన్నులు శుక్రజ్యోతివలె శాంత తేజమును గుఱియుచున్నవట! మహాకవి ఈతీరున బుద్ధుని ప్రత్యక్షపఱచుచున్నాడు. భాగవతమునందలి కృష్ణవిగ్రహము గ్రాహ్యమయినంత సులభముగ నిది

కీ॥ శే॥ చల్లా శేషగిరిరావుగారు



(ఆంధ్రపత్రికా సంపాదకులు)

కీ॥ శే॥ ఎ. రంగస్వామయ్యంగారు



(హిందూపత్రికా సంపాదకులు)

స్వరాజ్యము

అనుభవమైన రాజనీతిశాస్త్రముయొక్క యుద్దేశ్యము స్వదేశీపరిశ్రమలను నిర్మించి వృద్ధిపరచుటయే. అట్టిపరిశ్రమలే యున్నప్పుడు, "స్వదేశీయుత్పత్తుల"ను మాత్రమే కొనుట ప్రతియొక దేశీయుని విధియైయున్నది. మన విద్యావంతులయందు అట్టినిశ్చయము లోపము కాలేదు. "దేశభక్తి" యనుపదము ప్రతిభారతీయుని పెదవుల చివరను గలదు. కాని అన్ని విషయములందువలెనే, యిందును కూడ నోటి వాడిమాటలవలని ప్రయోజనము లేదు. ఆచరణలో పెట్టవలెను. ఇంత యెందులకు? ఒక్క యుదాహరణమును చూడుడు. సబ్బులు దిగుమతులలోనుండి విదేశములకు ప్రతిసంవత్సరము రు. 1 66,68,406 లు పోవుచున్నవి. భారతదేశమునందే యీపరిశ్రమనభివృద్ధిపరచినయెడల, మనసొమ్మంతయుమన దేశమునందే యుండునుగదా.

బెంగుళూరులో యుండు గవర్నమెంటు సోప్ ఫ్యాక్టరీ

ప్రపంచమునకెల్ల గొప్పవగుసబ్బుల కొన్నింటిని తయారుచేయుచున్నది. ఒక బిళ్ళ మైసూరుచందనసబ్బును వాడి పరీక్షింపుడు. మైసూరు శ్రేష్ఠమైన చందనపుప్రమానులకు సుప్రసిద్ధమైనది. మైసూరు చందనసబ్బునందు బ్రిటిష్‌ఫార్మకోపియా రకపు చందననూనె గ్యారంటీగా కలిసియున్నది. ఇట్టి గ్యారంటీ ప్రపంచములో నెవ్వరును యివ్వరు. మైసూరుచందనసబ్బుయొక్క పరిమళము యింపై, అనమానమై, అద్భుతమై యుండును.

మైసూరుచందనసబ్బునుపయోగింపుడు.

ప్రతిచోటను దొరకును

మైసూరు గవర్నమెంటు సోప్ ఫ్యాక్టరీ,

బెంగుళూరు.

మీ మనస్సునకు ఒకవిధమైన

ఆనందమేగాక

మీకుంతలములకు చక్కనికాంతి, నిగనిగ

కేశరంజను

తలనూనె వాడినచో గలుగును

మనోహర పరిమళసమేతమైన

చక్కని తలనూనె

అమృతవల్లి కషాయ

శ్రేష్ఠమైన హైందవసంస్కారిల్లా. రక్తశుద్ధిని గావించి, ఆరోగ్యమునుతిరిగి సమకూర్చును.

సీసా 1-కి రు. 1-8-0 పోస్టేజి వగైరా 0-12-0

KAVIRAJ

N. N. SEN & CO. Ltd.,

18-1 & 19, Lower Chitpore Road,
CALCUTTA.

మంచిఅచ్చు! చక్కనిబైండు!!

సద్గ్రంథరత్నములు

ఆంధ్ర శ్రీమద్రామాయణము, సకల వ్యాఖ్యానసారము, నిర్వచనము, ఏడుకాండములు, 3 సంపుటములు	12-0-0
7 ,,	14-0-0
ఆంధ్ర బ్రహ్మాండపురాణము	5-0-0
తెలుగు బ్రహ్మపురాణము	4-0-0
ఆంధ్ర లలితోపాఖ్యానము	1 8-0
శ్రీ కృష్ణావతారతత్త్వము, 12 సంపుటములు, ఒక్కొక్కటి (నచనము)	1-8-0
అన్నియు నొకసారి కొనువారికి	15-0-0
శ్రీ రామావతారతత్త్వము-6 సంపుటములు సిద్ధములు. ఒక్కొక్కటి	1-4-0
ఉత్తమమార్గము, భక్తిస్వరూపము	0-10-0
భగవద్గీత, విస్తృతాంధ్రటీక	1 0-0

జనమంచి కేసాద్రిశర్మ,
లలితావిలాసము, కడప.

In honour of the NEW YEAR
Accurate Wrist Watch Rs. 2/10/0



Each approved by big Govt. Officers & Zamindars. Strong Roscope Lever Machinery Bright Nickel Case, round Military size Rs. 2/10/- Superior small size Rs. 3/6/- Golden Case Rs. 3/15/-. Attractive Rectangular shape as illustration with silver nickel case Rs. 6/12/- Gold plated case Rs. 7/8/- and 10 years guaranteed Rolled Gold Rs. 11/8/- only. If purchased any three watches postage free. Each guaranteed 4 years. New year Calendar and catalogue free with each order.

***Apply to:-*UNITED WATCH Co.,**
161, Upper Chitpore Road, CALCUTTA.

గ్రామ్యము కాదు. కాని ఈవర్ణనమువలన నెక్కుడు భావోన్నత్యప్రకటనము, రసప్రచారము సిద్ధించుచున్నవి. ఇది నిశితతరమును, ప్రౌఢతరమును, ధ్వనిప్రధానమును అగు శిల్పము. తిక్కన ద్రౌపదీవర్ణనమున నీ రెండు శిల్పములును సమన్వయమొందినవి. మొదటివర్ణనము లోని విస్పష్టతయు, రెండవ వర్ణనములోని గాంభీర్యమును గూడ నాతడు తన చేతలో నేకీభవింపజేసినాడు. ద్రౌపదిని ఫోటోతీసినట్లుగ ఆమెస్థూలవిగ్రహమును మనయెదుట బెట్టినాడు. కాని అంతటితో నాగక జగన్మోహనమూర్తి యగు నామె యాత్మతేజమునుకూడ మనము కనులార సందర్శించి "ధన్యోస్మి" యను కొనగలుగునట్లు ప్రత్యక్షపఱచియున్నాడు. ఈ సందర్భమున ననుకూలమగు నవకాశమునుసహితము కవి యెట్లు తన కనుకూలముగ మార్చుకొనియున్నాడో గమనింపవలసియున్నది. ద్రౌపదీవివాహమును తిక్కన ప్రాసియుండినయెడల అచ్చట ద్రౌపదీసౌందర్యవర్ణన మును తనయిష్టమువచ్చినంత ప్రౌఢిమముతో కొన సాగించుట కవకాశ మేర్పడియుండును. కాని ప్రచ్ఛన్నవేషమును ధరించి తన "మూర్తియుజ్జ్వలత్వము" ను ప్రకాశింపకుండ జేయవలెనని యామె ప్రయత్నపడుసన్నివేశములో నామెను వర్ణింప సంకల్పించినాడు. కీచకు డామెను జూచి మోహావివశుడగుట కొంత కవికి తోడ్పడినది. కాని కీచకుడు కేవలము నీచుడే! అట్టికష్టాత్ముడు తలపెట్టినపరదారాపహరణమునందు ద్రౌపదీసౌందర్యవర్ణనము నుదాత్తరసోదంచితము గావించుట యెట్లు? ఈ క్లిష్టసమస్యను బూరించుటలో కవిబ్రహ్మ చూపిననేర్పు కొనియాడదగినది. ఆతడు కీచకునకు వైదగ్ధ్యమును ప్రసాదించినాడు. సామాన్యసౌందర్యవతు లాతని కొకపట్టున నచ్చరు. ఆతడుచూచిన చేతులు వందలకు మిగిలియున్నవి. స్త్రీసంభోగ మొకలలితకళగ నభ్యసించిన మహాపురుషు డాతడు. అందుచే వివిధస్త్రీలసౌందర్యము నందలి తారతమ్యమును, విశేషములను గ్రహింపగల నిపుణుడు. ఇంతయేల? కీచకుడు కవివలె సౌందర్యోపాసకుడు. ఈతీరుగ కీచకునిపాత్రమునకు వ్యక్తిత్వమును గల్పించి విరాటపర్వమున రత్నము లనదగిన పద్యరాజములను కవి కీచకునినోట నుంచినాడు. ద్రౌపదీసౌందర్యవర్ణనమునందు ప్రౌఢిమము నెలకొల్పుటకును, కీచకునకు వ్యక్తిత్వమును స్థాపించుటకును "ఏక క్రియా ద్వ్యర్థకరీ" అనుసట్లుగ కవి యొక్కటే సూత్రము నవలంబించినాడు. సృష్టిరహస్యములవలె మహాకవుల కళారహస్యములుగూడ అద్భుతములు! మొత్తముమీద పరికించినచో కవి ద్రౌపదిని బ్రత్యక్షపఱచుటకై ఆయాసందర్భముల ననుసరించి మూడు సూత్రముల నవలంబించినట్లు కానవచ్చుచున్నది. అందు మొదటిది పూర్ణవిగ్రహవర్ణనము;

ఎలదీగ గప్పిన లలితపరాగంబు
క్రియ మేన మేదిసీరేణు వొప్ప
జంపకంబున నవసౌరభం బెనగెడి
కరణి నాసిక వేడిగాడ్పు నిగుడ
డోయజదళముల తుది మించుదోరగెడు
గతి కిన్నగవ నశ్రుకణము లురుల
నిందుబింబముమీది కందుచందంబున
గురులు నెమ్మోమున నెరసియుండ
సర్వజనవంద్యమైన పాంచాలి సింహా
బలునిచే నిర్విధంబున భంగపాటు
దనకు వచ్చిన నెంతయు దైన్యమొంది

* * * *

సాధారణముగా నెనుగుకవులందరు నీపద్ధతినే యవలంబించిరి కాని తిక్కనపనివానితనములోనున్న సన్నదనము, నాజూకుదనము వారిలో గానరావు. ఇదిగాక, ఒక్కొక్కరేఖచేతనే విగ్రహమునంతను స్ఫురింపజేయు చిత్రకారునివలె పూర్ణవిగ్రహవర్ణన మునకు గడంగక తిక్కన ఒక్కొక్కలక్షణముచేతనే విగ్రహమునంతను ధ్వనింపజేయుచు వచ్చినాడు. ఈ యంశము నొకటి రెండుదాహరణములు విస్పష్టపఱచును. వేషభోజన సందర్భమున ధర్మరాజు,

మనవంశంబున వృత్తం
బును బెంపును గావజాలు పుణ్యసతివి దు
ర్జనులగు తులువల తలపులు
గనుగొని యేమరక మెలగగావలయుజుమీ.

అని ద్రౌపదిని హెచ్చరించినపు డామె "అనాదరమండ స్మితసుందరవదనారవింద యయి" న దట. ఇక్కడ 'ననాదర' యను నొక్కపదముచేతనే యాత్మవిశ్వాస మాకారము గైకొనినట్లున్న ద్రౌపది మూర్తియంతయు మనకు ప్రత్యక్షమగుచున్నది. ఇట్లే,

తనతలచీర యరసికొని య
వ్వనితారత్నంబు వినయ వైభవము సతీ
తనువొందినచందంబున
జనియెం గేకయసుతానుచారికలబడిన్.

అనుపద్యములో "తలచీరయరసికొని" యనుటవలననే యామెవినయవైభవమెల్ల మనకు గరతలామలక మగుచున్నది. ఇదిగాక ఆమెను ప్రత్యేకముగ వర్ణింపకుండ ఆమె చొచ్చినప్రదేశములందును, ఆమెను సందర్శించిన జనులయందును ఎట్టిసంచలనము కలిగినదో దానినిబట్టి యామెను, స్వరూపమును ప్రత్యక్షపఱచుట మూడవ పద్ధతి.

పదతలంబునకెంపు పరగినతలము కుం
కుమలిప్తమైనచందము వహింప
సంగంబు నునుగాంతి యడరినగోడలు
వేదులు మణిమయవిధము నొంద
గనుగవమెఱుగులు గదిరినముందర
బుష్పోపహారంబు పొలుపుదాల్ప
వేనలికప్పుర్విన మీదు గలదు
కూలంబు మేల్కట్టు కొమరునడయ
తానుజొచ్చినకతన మత్స్యకేతు
నింట నిమ్మెయి క్రొత్తయొప్పెసకమెసగ
* * * * *

ఆమెస్వరూపము సన్నిహితమగుటవలన నచేతన పదార్థములం దిట్టిమార్పు కలిగినది. ఇక చేతనపదార్థములందో? సుదేష్ణ యామెను జూడగనే ఆమె యెవ్వరో, ఏకులముస్త్రీయో తెలిసికొనకుండనే యవశముగ నాసనమునుండి లేచి చేతులు ముందుకు సాచి యామెపట్ల నమ్రతను, గౌరవమును ప్రకటించుటను కవి యీతీరున వర్ణించుచున్నాడు:

కనుగొని గారవంబును మొ
గంబున గేలు బురఃప్రసాదముం
దనుపున నమ్రభావమును
దంతమరీచులు సామినిర్గమం
బును దనలో గడలొక్కనగ
భూరితరాదరరేఖ నిందుర
మ్మనవుడు నంతనంత ద్రుప
దాత్మజ చేరి వినీతి నిచ్చినన్.

సుదేష్ణ ద్రౌపదియెడల నిట్టి గౌరవము జూపిన దనుట కంకె ద్రౌపదీసౌందర్య మామెచే తనకు జోహారు చేయించుకొన్న దనుటయే యుక్తముగా నుండునేమో. ఇక పౌరజను లేమనుకొనుచున్నారు?

ఇయ్యింతిప్రాపున నయ్యనంగుడు పార్వ
తీశునైనను దక్క నేలకున్నె
యిన్నాతిచెలువంబు గన్న శచీప్రియుం
డైనను గనుకలి నవయకున్నె
యిత్తన్వికెనలేమి కెదిరి పన్నిదము భా
షావిభతోనైన జఱవరాదె
యిత్తలోదరి జీవితేశున కిందిరా
పతినైన మెచ్చక పలుకవలదె
కుసుమబాణుని బాణముల్ గూడ నైదు
గరగి నేరిమి వాటించి కరువుగట్టి
పోసి చేసి చైతన్యసంపుటము దగ ఘ
టించిరోకాక యిట్టి చేడియలు గలరె!

దీనిజన్మంబున తేజంబునందిన
యింతియు బతియును నెవ్వరొక్కొ!
దీనినామాకృతిగా నోచి పడసిన
యింపగువర్ణంబు లెవ్వియొక్కొ!

(ఎదుటిపుటలో 'ఇయ్యింతి ప్రాపున' పద్యమునకు ప్రత్యేము ఈసంపుటములను చదువుకొనవలసినది.)

కోహినీయెండి నొండెను న
రుంధతి కాక మనుష్యజాతినో
యీహరిణాక్షి చెల్వమున
నేడ్డఱుచూడ్కులు నాచికోలగా
దాహితగౌరవం బగు శు
భాంగము దేజము చూడబుద్ధి సం
దేహము బొందుచున్నది స
తీజన మిట్టిదె యెజ్జగంబులన్.

స్త్రీవర్ణనములేని తెనుగుప్రబంధమే లేదు. అందు ప్రతివారికన్నులు కలువరేకులో, తూగుటుయ్యలలూగు స్తంభములే, వేణి నల్లత్రాచే, శరీరము కుందనమే. ఇట్లు పుంఖానుపుంఖముగ గానవచ్చు ప్రబంధములయందలి స్త్రీవర్ణనకును, తిక్కనస్త్రీవర్ణనకును ఏమైన తారతమ్యమున్నదా? అనుప్రశ్నమునకు మనము సమాధానమీయనలసియున్నది. ఆతనినివానితనములో నున్న నైశిత్యమితరులకు లేదని యిదివరకే సూచించియున్నాము. ఇదిగాక ద్రౌపదిసౌందర్యమునం దాతడు మూడు ప్రత్యేకలక్షణములు ప్రతిష్ఠించియున్నాడు. ఇవి తెనుగువారు వర్ణించిన తిక్కనస్త్రీలయందు మృగ్యములు.

అందు మొదటిది కాంతిసమృద్ధి. ఇప్పటిచిత్రకారుల చిత్రములలోని పరివేషములు దేవకాంతలను మనుజకాంతలనుండి వేఱుచేయుచున్నట్లు అతిలోకలావణ్యవతియగుద్రౌపది తేజస్సు ఆమెను తిక్కనతెనుగు ప్రబంధనాయికలనుండి వేఱుపఱచుచున్నది. జనులకను లను మిఱుమిట్లుగొనజేయు సూర్యబింబమువలె వెలుగుచున్న యామె దేహకాంతిని "చూడ్కులనాచికోల" కాక పౌరులు 'వెక్కస' మంది చూచుచున్నారట! పరమనీచమగు శీచకులుసాయమునహిత మీకాంతి ప్రవాహమున నెట్లు స్నానమాడినది, కవి యీతీరున వర్ణించుచున్నాడు:

పాలతుకకాంతి యింతపాలి
యోవగ నీ కెసలార తార ని
శ్శ్వాంత గడంగి క్రోలికొనఁ
జాలుట నీచకముఖ్యులోచనం
బులు 'నయనంప్రధాన' మను
పూర్వవచస్థితి దప్పకుండగా
నెలమి వహించె దక్కుగల
యింద్రియవర్గము ధిక్కరించుచున్.

తన్వంగి మన్వంపు తనులత నెనగెడు
నునుగాంతివెల్లున మునుగభీతి
గిసలయహస్త కెంగేల నేపగు క్రొ
మ్మించను లేయెండ మిగులుబర్వ
గమలాస్య ముద్దుమొగంబు లేమఱుగులు
మొత్తంబు పరిచుట్లు ముట్టకొనగ
ధనభాస్కరుతొంగలి తఱచు తెప్పలుచెన్న
కప్పను చీకటి గలియుడేర
బెగ్గలం బంతికంతకు నగ్గలిగ
నదవుచెమటతో జిత్తంబు సెదరి యెదుట
మెలగ దలపేది యాసింహబలుడసంగ
పట్టియాడెడు జంత్రంబుపగిది నుండె.

ఈ సౌందర్యమునందలి రెండవలక్షణము పవిత్రత. ఇన్ని తెనుగుకావ్యములను జదువుచున్నాము కాని ఎంతటి పవిత్రతను వర్ణించినను సరే, సౌందర్యవర్ణనము వచ్చుసరికి మొగము మొత్తునట్లు దేహసౌష్ఠవమును వర్ణించుటయే కాని, యీదేహకాంతియందు ప్రతిఫలించు నాత్మను ధ్వనిప్రధానముగ జిత్రించి మనస్సును పవిత్రభూములకు గొనిపోజాలినవా రెందరున్నారు? పరమనీచుడగు కీచకునినోట నుంచబడినను ద్రౌపదీసౌందర్యవర్ణనమును కవి యెంతయందముగ, నెంతపవిత్రభావోద్దీపకముగ జిత్రించుకొనివచ్చినాడు! సాధ్వీమణుల శీలము నందేకాక వారి సౌందర్యమునందుగూడ నొకవిధమగు పవిత్రత వెలుగొందుచు. నపరిచితులకయిన వారియెడల గౌరవప్రపత్తుల నుదయింపజేయును. విరాటనగరమున

నున్న ప్రజలు సైరంధ్రీవేషమున నున్న ద్రౌపదిని జూడగనే

రోహిణియొండె నొండెను న
రుంధతిగాక మనుష్యజాతియే
ఈహరిణాక్షి చెల్వమున
నేడ్తెరచూడ్కులా నాచికోలగా
దాహితగౌరవం బగు శు
భాంగము తేజముజూచి బుద్ధిసం
దేహము బొందుచున్నది న
తిజన మిట్టిదె యెజ్జగంబులన్.

అనుకొనిరట! ఈపద్యమునందలి మొదటిపాదమున నరుంధతీప్రస్తినిబట్టియు,మూడవపాదమునుబట్టియు ద్రౌపది పవిత్రత లెస్సగ ద్యోతమాన మగుచున్నది. అత్యంత కలుషాత్మయగు సుదేష్ణకుసయిత మీమెయెడ నెట్టి గౌరవప్రపత్తు లుండెనో వెనుక నుదాహృతమగు "కను గొనిగారవంబును మొగంబును" అనుపద్యమువలన దెలి యవచ్చుచున్నది. ఇంతయేల? పరమనీచుడగు కీచకుడు కూడ ఆపవిత్రమూర్తినివర్ణించుపట్ల నశ్లీలోక్తికిగాని, య సభ్యవర్ణనమునకుగాని గడంగక ఆసౌందర్యమును మైలప డనీయకుండ నెంతో జాగరూకతతో గాపాడుచున్నాడు.

ప్రతీక్షణము

—యస్. వి. యస్. రామారావు.

దీనివల్లభుడనగా నిల సాబగుసాం
పెనగ వర్తిల్లువా డెవ్వడొక్కొ!
దీనివసించుట దా నోప్పి పెంపున
నేపారు మందిరం బెద్దియొక్కొ!

* * * * *

ఇందు మొదటిపద్యములోని తేటగీతిలో నొకవిశేషము గానవచ్చుచున్నది. కుసుమబాణుని బాణములను గరగించిపోసి చేసిరేమో యనుటతో సామాన్యకవి యాగును. కాని యట్లాగినచో నా చిత్రరచనమున నాత్మతేజము లోపించును. అందుచే తిక్కన అంతటితో నాగక 'చైతన్యసంపుటము' దగ ఘటించిరోకాక యనికూడ పలుకుచున్నాడు.

ఇందు రెండవపద్యములో దీని నామమెద్ది, దీని మందిరమెద్ది అనుటకు మారుగా వక్రోక్తులకు గడం గుటవలన సమకూరిన కళానైపుణ్యమును గమనించు నది. మొదటిపద్యములో త్రిమూర్తులను, దేవేంద్రుని మాత్రమే తలపెట్టుచుండుటచే నామెదర్శనమువలన సంభోగవ్యసనపరాయణు డగు నాతని యాత్మయందు కూడ నెట్టి పవిత్రభావములు సంచరించినవో మనకు స్పష్ట మగుచున్నది. రెండవపద్యమున ప్రభారాశి యగు నామెను జూచుటవలన నామెయం దుదయించిన గౌరవముచే 'నీకు నామ మెద్ది?' యని కుఱచగ ప్రశ్నింపలేకుండ నున్నాడు.

అనేకవిశేషములం దీ సన్నివేశమునకు సరి పోల్పదగిన సీతారావణుల సంవాదమునుండి రావణుడు సీతాసౌందర్యమును వర్ణించినవిధమును బరికించితిమేని సీతయందుగూడ నీకాంతిసమృద్ధిని, పవిత్రతను వాల్మీకి చిత్రించినట్లు మనము జూడగల్గుదుము.

తా ముత్తమాం శ్రియంలోకేపద్మహీనామివశ్రియమ్,
విభాజమానాం వపుషా రావణః ప్రశశంసహ.

కా త్వం కాంచనవర్ణాభే, పీతకౌశేయవాసిని,
కమలానాం శుభాం మాలాం పద్మినీవహి బిభ్రతీ.

హ్రీః శ్రీః కీర్తిః శుభా లక్ష్మీ రప్సరా వా శుభాననే,
భూతి ర్వా త్వం వరారోహే, రతిర్వా స్వైరచారిణీ.

సమా శ్శిఖరిణః స్నిగ్ధాః పాండురా దశనా స్తవ,
విశాలే విమలే నేత్రే రక్తాన్తే కృష్ణతారకే.

విశాలే జఘనం పీన మూరూ కరికరోపమౌ,
ఏతా వుపచితౌ వృత్తౌ సంహతౌ సంప్రవల్గితౌ.

పీనోన్నతముఖౌ కాన్తౌ స్నిగ్ధా తామ్రఫలోపమౌ,
మణిప్రవేకాభరణౌ రుచిరా తే పయోధరా.

చారుస్మితే, చారుదతి, చారునేత్రే, విలాసిని,
మనో హరసి మే కాన్తే, నదీ కూల మివామ్భసా.

(౧౪-౨౦ సర్గ. ౪౬. అరణ్యకాండ)

ఇందు రావణుని రాక్షసస్వభావమునకు, కామాతురతకు అనుగుణముగ పయోధరవర్ణన మెక్కుడుగ జేయింప బడినను రావణుడుసైతము సీతను పవిత్రస్త్రీలతో బోల్చుటనుబట్టి యామెసౌందర్యమున పవిత్రత వ్యక్తీ కరింపబడినది. "విభాజమానాం వపుషా" అని యిందు సూచింపబడిన యామెశరీరకాంతిని కవి యిట్లు విశ దీకరించుచున్నాడు.

పూర్ణచంద్రాననాం సుభ్రూం చారువృత్తపయోధరామ్,
కుర్వంతీం ప్రభయా దేవీం సర్వా వితిమిరా దిశః.

(సుందరకాండ, సర్గ ౧౫, శ్లో. ౨౮)

ఆమెశరీరప్రభదిక్కులనుండిచీకట్లను తరిమివేయు చున్నదట! సుందరకాండలో వర్ణింపబడిన సమావేశ మును బట్టికూడ పైరెండంశములే ప్రకటమగుచున్నవి.

ఏకవేణీధరా శయ్యా ధ్యానం మలిన మంబరమ్,
అస్థానే పుష్పపాతశ్చ నైతా న్యోపయికాని తే.

(సుం. కాం. సర్గ ౨౦, శ్లో. ౮.)

దీనినిబట్టి సీతాదేవిపవిత్రతయు,

త్వాం కృతోపరతో మన్యే రూపకర్తా స విశ్వసృట్,
నహి రూపోపమా త్వన్యా తవాస్తి శుభదర్శనే.

య ద్య త్పశ్యామి తే గాత్రం శీతాంశు సదృశాననే,
తస్మిం స్తస్మిన్ పృథుశ్రోణి చక్షు ర్మమ నిబధ్యతే.

(సుం. కాం. సర్గ. ౨౦. శ్లో. ౧౩,౧౫.

అనుశ్లోకములనుబట్టి యామెయపాతిశయమును గోచరించుచున్నవి.

కాని సీతాసౌందర్యమునకును ద్రౌపదీసౌందర్యమునకును ఒకగొప్పభేదము గానవచ్చుచున్నది. స్వభావమునందుగాని, సౌందర్యమునందుగాని సీత ద్రౌపదియంతటి గంభీరురాలు కాదు. ఆమెమనస్సులో నున్న భావి మేదోముఖముగ గోచరింపలసినదే. అట్లే ఆమెసౌందర్యముకూడ ప్రౌఢకవులకావ్యమువలె ధ్వని ప్రధానము కాదు. కాని తరచినకొలది ద్రౌపది సౌందర్యమునకు నూత్నసైదగ్ధ్య మేర్పడుచుండును. ఆమెసౌందర్యమునందు కవిబ్రహ్మ ప్రతిష్ఠించిన ఛాయాభేదములు, భావగాంభీర్యము నిరుపమానములు. దానిని బట్టి తిక్కనచేసిన సౌందర్యతత్త్వమథనము లోకోత్తర మని మనకు స్పష్టపడుచున్నది.

గండుమీలకు బుట్టి కాముబాణములలో
గలసియాడెడునట్టి కన్నగవయు
బిసకాండములశిక్ష బెఱిగి లేమగల
మెచ్చకయున్నట్టి మృదుకరములు
చివురులతో సంఘి నేసి యంబుజముల
పై నెత్తి చనునట్టి పదతలములు
గలకంఠములయొద్ద గఱచిన విద్య వీ
ణల కిచ్చునట్టి తిన్ననిమెలుంగు
నత్తెఱంగున రేఖయు సవ్విధంబు
గఱుసుచందంబు నమ్మెయి కలికితనము
నట్టిచెన్నును సైరంధ్రియందకాక
కలవె యొరులకు నెఱుగక పలికితబల!

వామాక్షి రుచిరలావణ్యంబు భావించు
దన్వంగిరూపు చిత్తమున నిలుపు
గంబుకంధర చెన్నుకైవడి దలపోయు
నంగనసౌకుమార్యము దలంచు
భామిని సహజవిభ్రమ మెద గీలించు
బడతిచెయ్యులు మది బట్టికొలుపు
మానిని గరువంపుమాటపొం దూహించు
దళితాబ్జముఖిఁగన్నదనము మెచ్చు.

* * * * *

ఈ పద్యములను బట్టి ద్రౌపదీసౌందర్య చిత్రలేఖన మెంత భావప్రధానమైనదియు విస్పష్ట మగుచున్నది. క్రింద గీటుగీచిన మాటలనుబట్టి ద్రౌపదీసౌందర్యమున నెన్ని విశేషములు ప్రదర్శింపబడినదియు తెల్లమగుచున్నది. విషయమునుబట్టి మాత్రమేకాక విధానమునుబట్టికూడ తిక్కనకు వాల్మీకికి తారతమ్య మేర్పడుచున్నది. "నీ కన్నులు విశాలములు. నీదంతములు శుభ్రములు, శితాగ్రములు" అని సూటిగ వాల్మీకి సీతను వర్ణింపజేసినాడు. కాని కీచకుడో, వక్రోక్తులకు గడంగినాడు. "ఏనిపేరెద్ది?" అనుటకును, "దీనినామాకృతిగా నోచి పడసిన యింపగు వర్ణంబు లెవ్వియొక్కా" అనుటకును గలతారతమ్యము రసజ్ఞులూహించుకొందురుగాక! కీచకుడు చేసిన వర్ణనమందు నాజూకుదనము, నగిమీపని యెక్కుడుగ నున్నది. ద్రౌపదీసందర్శనమువలన కీచకుడు కాముకు డగుటయే కాక తాత్కాలికముగ కవికూడ నైనాడు. అందుచే నాతనివాక్యములలో రసప్రచార మెక్కువగ నున్నది. వక్రోక్తి పేరు చెప్పి ప్రబంధకవులవలె నస్వాభావికవర్ణనలకు గడంగకుండ, అట్లని సూటితనమపేరుచెప్పి నీరసముగ వ్రాయకుండ గావ్యరసమనిన నేమో సరిగా గ్రహించిన కవిత్వతత్త్వవేత్త తెనుగులో నొక తిక్కనయే కానవచ్చుచున్నాడు. అజంతాశిల్పములకైనను శైథిల్యమున్నది కాని వాజ్మయమైన తిక్కనద్రౌపదీచిత్రమునకు శైథిల్యము లేదు. అజరామరంబైన యాదివ్యసుందరమూర్తి ననుగ్రహించి యాత డాంధ్రులను శాశ్వతముగా ఋణగ్రస్తులను జేసివైచినాడు.

కవి : కవికొండల వేంకటరావు

పురాణములనుండి :—

నన్నయ

జగంబులు పుట్టింపను మనుపను సమయింపను గర్తలైన దేవతలకు నెట్లు నడచిన నెగ్గులేదు. నేను గర్మ భూమిని జనియించి కర్మమండ నైతి.

తిక్కన

ఈ రెండు దెఱంగులవారును బంచి కుడిచి సుఖం బున్న నఖిలభూప్రజకును బ్రమోదం బగుంగావున నట్లు సేసి యందఱిచేత దీవనలు వడయవయ్య.

ఎఱ్ఱాప్రగడ

నీ గౌరవంబంతయు నెఱింగికాదె వహ్నిసమా నుండైన యీమహాముని నారాధించుటకు నీయందు భారం బెక్కించెద.

ప్రబంధములనుండి :—

మనుచరిత్ర

అనిన నత్తెఱవ యక్కఱకరిపలుకుల కులికి గతిగతిం గఱవ గరకరిం జెఱకువిలుకాడు పరగించు విరిదమ్మిగొంకతలు.

పారిజాతాపహరణము

ఇవ్విధంబున నభీష్టఫలసిద్ధిసంతోషితస్వాంతు లును, నిఖలలోకైకసంస్తూయమానమహామహిమోదా త్తులు నై నిరంతరసౌఖ్యవర్ధిష్ణులగు నాసత్యాకృష్ణులను జూచువేడుకం గ్రమ్మఱనొక్కనాఁడు.

శృంగారనైషధము

ఇట్లంతర్హితుండై రాజమార్గంబున నిరర్గళవేగం బునం జని యారాజకుంజరుండు మదకుంజరఘటాసుంద రంబగు రాజమందిరంబు డాసి.

విజయవిలాసము

ముముక్షుజనహృదయంగమంబగు త్రివేణీసంగ మంబున దానంబులుం దానంబులు గావించి, యచ్చట మాధవు నారాధించి, భవరసానుభవభీరుసానుక్రోశం బగు పంచక్రోశంబు ప్రవేశించి.

ప్రభావతీప్రద్యుమ్నము

దానవేంద్రా, నీపలికినట్ల మన మిరుదెగలవార ముం గశ్యపుసంతానం బగుటంజేసి మనయెల్లవివాదం బులు నతండ తీర్ప నర్హుండు.

పదములు, కీర్తనములు, కథలునుండి :—

రామదాసుచరిత్ర

ఓభద్రాద్రీశ్వరా! నేను పూర్వజన్మంబున జేసిన కర్మశేషమో, లేక మీకరుణకు పాత్రుండను గాననియో, యీదుర్మదులచే గొట్టించుటకు మనస్సుగలిగియో యివ్విధంబుగా నన్నుఁ జేయించుట తగునా యని స్తుతి చేయుచున్నాను.

మైరావణచరిత్ర

ఓతల్లి, అనేకకోట్లరాక్షసులు యుద్ధముగోరివచ్చు చున్నారు. వారల నందరిని నీకు బలియివ్వబోవుచు న్నాను. యీరామసామిత్రులను.....

భారతసావిత్రి

విష్ణుభక్తిలేనివాడు శూద్రుండనబరగు. నా యెడ భక్తిగలిగిన చండాలునైన నవమానించుట బుద్ధి మంతులకు నుచితంబు గాదు.

సర్వాయిపాపడుకథ

పన్నెండుమంది నేస్తులాతో శకునమెల్లి వస్తు వుంటె చాకల లొక్కయెల్లయైన చిక్కుతీసి కొప్ప బెట్టి శ్రీగంధపుచుక్కబెట్టి హంసలామొగ్గాలరవికొకు

మీద తొడిగినాది. కండ్లకు కాటీకవేసీ పండ్లకు దాసీనా వేసి బోర్ మొట్ల వేసుకోని బొమ్మంచు చీరె గట్టి పిల్లవాణ్ణి చంకపెట్టి కూటిబుట్ట యెత్తుకోని యెదురుగుండ తాను వొచ్చి పెళ్లుపెళ్లున తుమ్మితు న్నాదీ ఆ యెల్లమ్మ.

నేటియొకనాటకము

తరువాత నోప్రభూ, మున్నుమూర్ఛిల్లిన ముని బాలుండు నిద్దురనుండి లేచినట్లు లేవ నాసోదరులిద్దఱు నితాంతసంతోషక్రాంతస్వాంతులై.

నేటియొకనవల

ఆనలువురు నానూతనపురుషునితో లోన ప్రవే శించి మందిరద్వారంబులను మూసివైచిరి. లోన నేమి జరుగునో వినుట కామెకు కుతూహల ముదయించెను.

నేటి మతికొన్ని విషముల రచనలనుండి :—

లండనుపన్యాసములు

వేశ్వేరుసంఘముల ప్రతినిధులతో సంప్రతించి అందరికిని సమ్మత మగునట్లుగా సాంఘికసమస్యను పరిష్కరించు ఏర్పా టేదియు చేయలేకపోతినని ప్రక టించుట కెంతోవిచారమును చిన్నదనమును కలుగు చున్నది.

పల్లెటూరికథలు

కరణం సంకురాత్రిపండుగకు అల్లుణ్ణి తీసుకు రావడానికి వెళ్లాడు. పడవదగ్గిరకు రాలేదనేకోపంతో అల్లుడు పండగకు రానన్నాడు.

చిత్రాంగి

కాని మీరు పొడుంకాయతోటే సహజంగా పుట్టార్టగా?

ఏమమ్మా, మీ మామగారు వొచ్చారు. అందర్నీ యింట్లోకి రమ్మంటున్నారు. మాకు రాణీవి కాబోతున్నావు. ఇదేం వేషం, ఆయనముందే?

నలభీమపాకశాస్త్రము

అయిదుశేర్లునీళ్లు పట్టే కళాయిపాత్రలో నాలుగు శేర్ల మంచినీళ్లు పోసి పొయ్యిమీద కాచవలెను.

నేటిపత్రికలనుండి.—

ఆంధ్రభూమి

బైబిలునందు ఒకకథ కలదు. ఇసుకమీద నొక టియు, రాతిమీద నొకటియు రెండుఇండ్లు కట్టబడినవి.

గృహలక్ష్మి

దేశారాధకుల 'మనుకొనుచున్నవారు' లెన్నగ యోచించి యీమహోత్తరుణమందు దేశాభ్యుదయము అట్టి యమాయికుల యోగక్షేమములపై నాధారపడి యుండు ననుసత్యము.

ఆంధ్రపత్రిక

వాయువిమానములనుండి బొంబులను విసరు పద్ధతి హిందూదేశమునందే గాక ఇంగ్లండులోగూడ ఏహ్యత గలిగించె ననుటకు సందియము లేదు.

కృష్ణాపత్రిక

బర్మానిభజనమున కన్నియు అమారగుచున్నవి. బర్మాప్రజలు విభజనమున కంగీకరింతురో లేదో తెలి యకపూర్వమే.

వాముకనుండి :—

హైతుమాటలు

ఎందుకండి ఈవానలు. బుడంక్రలు కోసుకునే వాళ్లకి నష్టం. కొన్నికక్షేత్రమీదుంటాయి. కొన్ని కోతకు సిద్ధంగా వుంటాయి. ఉడుపుచేలకు కొంచెం నయమనుకోండి. తాటాకుతెగులుపట్టి దంటారు. దాని క్కాస్తమెఱుగు. కందిచేలు ఊకొక్కిచస్తాయి.

ఒక ఇల్లాలుమాటలు

చంటిపిల్లల పోట్లాటలు. ఎందుకంటారా మనం - అవసరంమాలినపుల్లలకు అగ్గిపెట్టగుల్లలకు. అవియెంతో పనిముట్లు అవివాళ్లకు.

ఒకకూలిపానిమాటలు

పొద్దున్నే అబద్ధమాడుకుంటే నా కేం వస్తుంది? పనిచేసేవోణ్ణి నే నబద్ధమాడుకుంటానా?

ఈప్రకారముగ యథాలాపముగ జదివినపుస్త కమునుండి, చూచినపత్రికనుండి, విన్నమనిషినుండి

మనము భాషను సేకరించి గమనించి చూచితిమా, ఎంత మంది తెనుఁగుభాషను వ్రాయుచున్నారో, ఎంతమంది వాడుచున్నారో అన్నివిధములతెనుఁ గున్న ట్లగపించు.- తెనుఁగుజాతికిఁ జెందినవా రెవరోయి యన్న 'నేను నేను' అని కొన్ని కోట్లమంది మాఱువలుకునట్లు.

కాని తెనుఁగుజాతినిగుఱించి తెలిసికొనవలయు నన్న మూఁడుకోట్లమంది తెనుఁగువారిని వరుసగ నిలువఁ బెట్టి వారిముఖవర్చస్సు గమనించుచున్నామా? గమనింపఁగలమా? తెనుఁగుజాతియని యనుకొనుటలో నేవో కొన్నిలక్షణములు హృదయావలంబనము గొనుచున్నవి. ఆలక్షణము లున్నజనుల నందఱిని తెనుఁగువారినిగ గుర్తించుచున్నాము. ఆలాగుననే తెనుఁగు శైలినిగుఱించి తెలిసికొనుటలన్నను. మనకు తెనుఁగువా రందఱును మాటలాడు, వ్రాయు సమస్తమును సేకరించి విమర్శించుటలు సాధ్యమూ! ఒక్కనాఁటికిఁ గాదు. కాని తెనుఁగుశైలి యని యనుకొనుటలో మన కేదో యొకవిధమగు మాటలపొందిక, ఏస, నడక, నాలుకపైఁ దాండవించుచుండును. నిజముగ నాయుద్దేశ్యమం దది నిర్వచింపఁబడనేరనిది; అనుభవించవలసినది. 'పంచదార తీపి' యనియన్న, పంచదార తినుటలో మనకుఁ దట్టు తీయందనమనికదా యర్థము. అట్లే తెనుఁగుశైలి యన్నఁ దెనుఁగును వాడుటలోఁ దట్టు నొకానొక యొయ్యారపు టుచ్చారణ. కావున నాయీవ్యాసము యొక్క యభిప్రాయమును బూర్తిగ నెఱుంగవలతు లేని తెనుఁగున మాటలాడుచు నందలియుచ్చరించు పొందిక యిట్టిదని స్మరణకుఁ దెచ్చుకొన్నఁగాని బోధపడదు.

తెనుఁగునకును సంస్కృతమునకును నవినాభావమున్నది. తెనుఁగునకుఁ దురకమునకుఁ, దెనుఁగునకు నాంగ్లేయమునకు సంపర్క మున్నది. తెనుఁగునకు నరవమునకుఁ గన్నడమునకు మైత్రి యున్నది. తెనుఁగు బంగాళీ, తెనుఁగుహిందీ, తెనుఁగుమరాటీ,—యివి యన్యోన్యపరిచయము లేనివి కావు. కాఁబట్టి కేవలము తెనుఁగుదృష్టి యలవరచుకొనవలెనన్నఁ, దెనుఁగుశైలి కనిపెట్టవలెనన్న మనము ఎట్టిదృక్పథమున నిలువవలెను? సంస్కృతసంబంధములేని, తురకము, ఆంగ్లేయము, కన్నడము, అరవము, మరాటీ, హిందీ, బంగాళము— వీనిసంపర్కము లేని యొకానొకనైజపుఁ బోకడఁ బోవుదానిని గ్రహించుకొనవలసియుండును. అదెట్లని చెక్కుమందికి సంశయము వొడమవచ్చును.

ఒకయావుపాలును మఱియొక యావుపాలును గలసిపోయినట్లు కలసిపోయినవే తెనుఁగుసంస్కృతములు, వానిని విడఁదీయుఁబెట్లు? పంచదార కాఫీ కషాయము పాలు కలసిపోయినట్లు కలసిపోయినవే తెనుఁగు తురకము ఆంగ్లేయము. వీని నొకదానినుండి యొకదానిని విడఁదీయుఁబెట్లు? అని యీవిధముగ నందఱు కన్నిసర్గపుఁ దెనుఁగుదెలిసికొనుట యసాధ్యముగఁ బొడగట్టవచ్చును.

అయినప్పటికిని నిదానించి చూడవలతును. మనము హూణభాషను మాటలాడుచు నడుమనిట్టె తెనుఁగునకు దిగుచుందుము. చటక్కున వలవైచిపట్టు కొన్న ట్లా తెనుఁగుముక్కలను నాల్గింటినిం గొనుఁడు. బజారులందు గుద్దులాటల, సరాగాల, ఇండ్లకబుర్ల, పొలాలమీఁదఁబడాల, తెనుఁగునుడికారము సమయోచితముగ బయల్వెడలునప్పుడు హృదయ మాంధ్రోద్దీపితమై "ఇదితెనుఁ" గనిపించును. అది మీమనంబుల కెక్కించుకొనుఁడు. దాని నాధారభూతముగఁ జేసికొని తెనుఁగుశైలి యేమొకో యని యోజించుఁడు. అది నామనవి.

అట్లు విమర్శించునప్పుడు ముఖ్యముగ నాకు గోచరించున దిది—"మన కింకను తెనుఁగుభాష యున్నది. అది పోలేదు. అది యప్పటప్పట బయల్వెడలి భావమును, ప్రకటించుచున్నది." అని. "ఎల్లప్పుడట్లనే మాటలాడి యట్లనే భావమును ప్రకటింపఁగల వార మైతిమా!" అనికూడ నూహాపోవుటయును గద్దు. భూమి నేప్రకారముగ నిరంతర మాంధ్రభూమిగ నుండఁ దలపోసికొనుచున్నారమో మన నాలుకకూడ నిరంతరము తెనుఁగునాలుకగ నుండవాంఛింతు.

కాని యొకప్పు డాంధ్రరాష్ట్రి మనుకొనుభాగము ఉత్కళరాష్ట్రమునఁ గలసిపోయినచో నది యాంధ్ర రాష్ట్రి మెట్లు కాదో, యొకప్పు డంతయును దెనుఁగై యున్న మనయీనాలుక యాంగ్లేయమును బఠించి, సంస్కృతమును నేర్చి, హిందీగఅచి, తెనుఁగుచవికి వెలి యగుచున్నా మంతోయింతో. అయినప్పటి కుత్కల రాష్ట్రి మన్నంత, తెనుఁగుమనిషిని గుర్తించుట మాని నామా? అట్లే ఎన్నెన్ని భాషలఁ గలగలపైనను 'నిట తెనుఁగుశైలి కలదు' అని స్ఫురింపక మానదు. అది నిర్వ్యాకులముగఁ జూఅగొనవలెనన్న నొకటే సాధనము. తెనుఁగువారిని జూచుచు, తెనుఁగుదేశమం దభిమానము వహించుచు, తెనుఁగువచ్చినవారితోఁ బడేపడే తెనుఁగున మాటలాడుచు, తెనుఁగుపుస్తకములను విరివిగఁ బఠించుచు, వల్లించుచు, 'తెనుఁగు తెనుఁగు తెనుఁగు' అని దానిని శ్రద్ధాభక్తులతోఁ బ్రత్యక్షు మొనరించుకొందు మేని తెనుఁగుశైలి యూరక కర్ణపుటంబుల నినదించు.

అప్పుడు మీరు మఱచిపోదురు నారికేళపాకము, ద్రాక్షాపాకము, కదళీపాకము అనుమాటలు, గ్రామ్య గ్రాంథికవిభజనములు. అప్పుడు మీకుఁ దట్టఁగలవు తెనుఁగువారి పురాణశైలి, తెనుఁగువారి ప్రబంధశైలి, తెనుఁగువారి గేయశైలి యనునవి.

నారికేళపాకమన్న నదియొక తెనుఁగునుడికార ము యొక్క పొందికను సూచించుమాట కాదు. అది తెనుఁగుపదములు తక్కువపెట్టి, సంస్కృతసమాసముల నెక్కువ జొనిపి తెనుఁగువారి కర్థముగాకుండ వ్రాసిన పుస్తకములయొక్క గుణసంకీర్తనసందర్భమున వెలు వడినపదము. అట్లనే ద్రాక్షాపాక కదళీపాకశబ్దములును. ఆపదములు తెనుఁగువారు పుస్తకములు వ్రాయుటలోఁ గాని, తెనుఁగునిజగమనము సూచించుటలోఁగాని యుపకరించవు. సంస్కృతము బాగుగవచ్చినతెనుఁగు వానికి నారికేళపాకగ్రంథము లేతగుంజునే యిచ్చి దిగ మ్రింగుట కనువుపడును. సంస్కృతముగాక యాంగ్లేయ మెక్కుడువచ్చినవానికిఁ 'గురిడీ' కానచ్చును. భాషాజ్ఞా మునుబట్టి యొకానొకగ్రంథము సులభముగ నర్థమగుట, కాకపోవుట యనునది తెనుఁగుశైలిని నిర్వచింపనేరదు.

శైలియన మాటలపొందిక, వాక్యములకూర్పు. ఒకమానవుఁ డొకమానవునికి తనభావమును ఊతముగ వెల్లడించుట. తెనుఁగుశైలియన్న తెనుఁగుమాటల పొందిక, తెనుఁగుకూర్పు, తెనుఁగునూతము. పురాణ పఠనమందుఁ దెనుఁగువారి మాటపొందిక, ఏస, నడక వేఱు; ప్రబంధపఠ్ఱి వేఱు; పదములు పాటలు విన్న ప్పుడు వేఱు.

ఎంతటిమార్పు చెందినను నాయామాటలు తెనుఁగువారిచే నిరంతర మాయాసందర్భములందు వాడఁబడుచు "ఇది తెనుఁగునుడికారము" అని తట్టఁ జేయుచుండును. కావున ప్రతితెనుఁగువానిని నేను నేఁడు హెచ్చరించునది, "ఇందు సంస్కృతము హెచ్చా, తెనుఁగు హెచ్చా? ఇందు సంస్కృతము దెనుఁగుకలగలపు లెట్లున్నవి? వీ రితరభాషల నేర్చి వ్రాయుచున్నారా, నేర్వక వ్రాయుచున్నారా?" అను స్తనశల్యపరీక్షకుఁ దిగక, మాటమాట, నడుమమడుము విడదీసి చదువక నేకముగ గుర్తించి 'ఇది తెనుఁగు పురాణశైలియా? ఇది తెనుఁగుప్రబంధశైలియా? ఇది తెనుఁగుగేయశైలియా?' అని ప్రబోధించుకొనుట శ్రేయస్కరము" అని.

అందుల కర్హత యెవరికిఁగలదన్న నెవ రెన్ని తెనుఁగుపురాణములను బఠించి యెవ రెన్ని తెనుఁగు ప్రబంధములను జదివి, ఎవ రెన్ని తెనుఁగుగేయములను బాడి యానందించుచు ఎం దాయానంద మున్నదో గ్రహింపదొరకొందుఁగో వారికే యాయర్హతకలదు.



హిజ్ ఎక్సలెన్సీ లార్డ్
విల్లింగ్డన్
(రాజప్రతినిధి)

హిజ్ ఎక్సలెన్సీ లెఫ్. కాల్. ది రైట్ ఆనరబిల్
సర్ జార్జి ఫ్రెడరిక్ స్టాన్లీ, పి. సి., జి. సి. ఐ. ఇ., సి. యం. జి.
(మద్రాసు గవర్నరు)



ఆనరబుల్ ఖాన్ బహదూర్
సర్ మహమ్మద్ ఉస్మాన్ సాహెబ్ బహద్దూరు, కె. సి. ఐ. ఇ.
(అక్టింగ గవర్నరు)

బొబ్బిలి మహారాజుగారు

(ప్రధానామాత్యులు)

ఆర్షరసాయనశాల, ముక్త్యాల



ప్రత్యేకప్రయోజనము — శు. 1-కి రు. 5/.

ఉపయుక్తమగుమోతాదు — రు. 1-కి రు. 10.

ఎటువంటిసవామేహములనైనను సుగుర్చును. గుణము ప్రత్యక్షము అనుభవసిద్ధము. అనేకులు వాడి మెచ్చియున్నారు. 60 ఏండ్ల వైద్యానుభవము గల శ్రీ శ్రీ సుందర శాస్త్రిగారు దీనిని కనుగొనిరి. వాడువిధము మందుతో పంపబడును. వివరములు కోరిన పంపగలము. 50 మాత్రలు సీసా 1-కి రు. 5/. Consulting Physician.

భిషగ్వర, వేటూరి, శంకరశాస్త్రి, ఎ. యం. ఏ. సి.

స్వయముగానైనా ఉత్తరములద్వారానైనా, రోగులు సలహాపొందవచ్చును. సమస్తనివరములుగల 160 పేజీల 'ఆయుర్వేద చికిత్సాపర్వణము' అను గ్రంథము ఉచితము. వెంటనే వ్రాయుడు.

ఇదివరకెవరును కని విని యుండలేదు.



మా ఆర్డరుతోపాటు లేక మొదటి మంచి సువాసన గలిగి మెదడునకు చల్లదనము కలిగించుటయే గాక మీన స్నానకు ఆహ్లాదము మీన గూర్చును. దానిని వ్యాపకమునర్చుటకుగాను. 12 బుడ్లు రు. 1-15-0 లకు విక్రయింపబడుచున్నవి. ఈ కొద్ది ధరలోగూడ ఉచితముగా పట్టాతో ఒక బొమ్మల చేతిగడియారము, నొలుసుతో ఒక పిల్లల తమాషా జేబుగడియారము, కాలము సరిగా చూపు ఒక 'బి' టైంపీసు (10 సంలు గ్యారంటీ) ఒక యిమిటేషన్ ముత్యాలహారమువంటి వస్తువులు నొసంగబడును.

ప్యాకింగు పోస్టేజి వేరు.

(తృప్తిగా లేనిచో సొమ్ము వాపసు చేయబడును.)

చిరునామా :—

International Trading Co.,
P. O. Box No. 6714, Calcutta,
(Sec. S. A. 20.)

సౌఖ్యప్రదమైననిద్ర ఆరోగ్యమునకు మూలము.



మీరు మా చక్కని దోమ తెరను కొనినచో సౌఖ్యప్రదమైన నిద్ర లభించును. అది మిమ్ములను దోమలు మున్నగు కీటకముల బాధ నుండి కాపాడి హాయిగా నిద్ర పట్టించును. ధరలు అన్ని రంగుల కును సమానమే. ప్యాకింగు పోస్టేజి వేరు. 6 దోమ తెరలు ఒకసారి కొనువారికి ఆదేరకము ఒక తెర ఉచితముగా నొసగబడును. కాని రూ. 3/-లు ముందుగా అడ్వాన్సు పంపుడు.

పొడవు	వెడల్పు	ఎత్తు	సామాన్యము	మేలురకము	శ్రేష్ఠము
6 అ॥	3½ అ॥	3½ అ॥	రు. 1-14-0	2-14-0	3-14-0
6 అ॥	4 అ॥	4 అ॥	రు. 2-14-0	3-14-0	4/-, 5/-,
7 అ॥	5 అ॥	5 అ॥	రు. 3-14-0	4-14-0	7/-, 10/-,

మేము తయారుచేసిన అన్ని రకముల సూటులు, డ్రెస్సులు, బాడీలు, సమీజులు విక్రయమునకు దొరకును. ధరలు సరసము.

వివరములకొరకు 0-2-0 తపాలబిళ్లలను పంపి వ్రాయుడు.

చిరునామా :—

B. D. PANDE,
Post Box, No. 6714. No. 62, Clive Street,
CALCUTTA.

ముసలితనముగా కనపడు టెందులకు?

నమోనా ఉచితము.

మా "రాజవైద్య తలరంగు" తెల్ల వెండ్రుకలను తక్షణమే తుమ్మెద రెక్కలవలె నల్లగానుండునట్లుచేయును. ఈ "రాజవైద్యతలరంగు" శ్రేష్ఠమైనది. చౌక. వాడుట మిక్కిలి సులభము. ఒకబుడ్డి వెల రు 1-2-0 లు. చిన్నబుడ్డి 0-10-0 లు. 1 మువలు 8 బుడ్లవరకు పోస్టేజి 0-6-0 లు. 0-4-0 లు పంపినచో, పోస్టేజిలేకుండ నమోనాబుడ్డి పంపబడును.

ఒక్క-రోజులో జ్వరము నిమ్మళించును.

చలిజ్వరము, మలేరియా, ఇన్‌ప్లూయంజ.

ప్రాణసంజీవిని:—ప్రాణమునకు సంజీవివంటిది. ఒక్క-రోజులో అన్నివిధములైన జ్వరములను పోగొట్టును. (ద్వేషుల కుట్రపరచుము.) ఆకలిగల్గును. ప్రతి సంవత్సరము 1,00,000 మంది రోగవిముక్తులగుచున్నారు. పెద్దబుడ్డి వెల రు. 1-0-0. చిన్నబుడ్డి 0-8-0 లు. పోస్టేజి 0-10-0 లు. టోకుధరకు కమీషన్ ఇవ్వబడును. కోరినవారికి 1934 సంవత్సర క్యాలెండరు ఉచితముగ పంపబడును.

Rajvaid Sri Bamandasji Kaviraj,

Telegrams: "Rajvaid" Calcutta. 152, Harrison Road, Calcutta.

మీకు సౌఖ్యప్రదమగు రాత్రులు కావలెనా?

వెంటనే త్వరపడి, చౌక దోమతెరలకు ఆర్డరు చేయుడు.

తెల్లని అల్లకములో దృఢముగా తయారుచేయబడినవి. చిక్కగానుండి చిరకాలము మనును. అదేధరలో రంగులతెరలుగూడ దొరకును. ప్రత్యేకపుసైజులు 24 గంటలలో తయారుచేయబడును.

పొడవు.	వెడల్పు.	ఎత్తు.	ధర.
6 అడుగులు	4 అడుగులు	4 అడుగులు	రు. 2-0-0, 2-8-0, 3-8-0
7 అడుగులు	5 అడుగులు	5 అడుగులు	రు. 3-0-0, 4-0-0, 5-8-0

కోరినచో సచిత్రమైన శ్లోకాలను, అల్లికనమోనా పంపబడును. సిద్ధముగానున్న మా నూటులు, బాడీలు, సమిజులు, అమ్మకమునకు ఏజంట్లు కావలెను.

హార్మోనియము



సుస్వరమై మనోహరమైనస్వరము. మంచిరకము రీడ్లు. మాచే ప్రత్యేకముగా తయారుచేయబడినవి. ఫ్రెంచుదేశమునుండి తెప్పింపబడిన సామానులు. ప్రతిరీడు పరీక్షించి వేయబడినది. ఇది డీలక్స్ హార్మోనియం. ఆకర్షణీయమై చాలకాలము పనిచేయును. చేతితో చేయబడినది. 4 సంవత్సరాలు గ్యారంటీ.

3 ఆక్టా.	సింగిల్	ఆర్గన్	రీడ్	4	స్టాపులు	మామూలుధర రు.	25-0-0	తగ్గింపువెల 12-8-0
,,	,,	జార్మన్	,,	,,	,,	,,	30-0-0	,, 15-0-0
,,	,,	ప్యారిస్	,,	,,	,,	,,	50-0-0	,, 25-0-0
,,	డబుల్	ఆర్గన్	,,	5	,,	,,	45-0-0	,, 22-8-0
,,	,,	జార్మన్	,,	,,	,,	,,	55-0-0	,, 27-8-0
,,	,,	బ్లిస్టర్ఫిన్	ఆర్గన్	,,	,,	,,	70-0-0	,, 35-0-0
,,	,,	జార్మన్	,,	,,	,,	,,	80-0-0	,, 40-0-0

G. M. SHARMA, Post Box No. 6706, Calcutta.

కృతికర్త
కొడాలి వెంకట సుబ్బారావు

'హంపీక్షేత్రము'

చిరుమామిళ్ల
శివరామకృష్ణప్రసాదు, బి, ఏ.,

వ్యాఖ్యకర్త
చిరుమామిళ్ల శివరామకృష్ణప్రసాదు

భావికాలమున చక్కగా కొనలుసాగి పుష్పించి లోకమున కమేయానందమును గూర్చవలసిన కుసుమవల్లరి, చండభానుని కిరణములు సోకకపూర్వమె, ఏమికారణముననో తలవంచి నేలవ్రాలినది. పరాత్పరుడు దానినిగుణసంపదను గాంచి మరులుగొని, దొంగిలించుకొనిపోయి తనపీట నాటుకొనినాడు. నిర్గుణుడగు విశ్వమయుని వింతచెయిదముల నెవరు ప్రశ్నింపగలరు?

అచిరకాలములోనే సరస్వతీదేవిచేత పట్టుసెల్లాలు కట్టించగల డీకవియని మిత్రులనుకొనుచున్నసమయమునసే కొడాలి సుబ్బారావుగారి లోకమును వదలి చనిరి. అతడు మృతజీవి. చిరునగవు పెదవులపై చిందులుద్రొక్కుచుండ, కల్మషరహితమగు వాత్సల్యమును విరజిమ్ము వారిపలుకు లింకను వినబడుచునేయున్నవి. వెనుకచూపులేని సాహసము, సాహసమునకు తగినసామర్థ్యము, సామర్థ్యమున కనువగు సౌజన్యము వారికి విలువనుగూర్చిన భూషణములు. నిరాడంబరమగు వేషము, సంతృప్తిని వెలువరించుకనులు మిత్రుల నాకర్షించుటకు వారికి సమకూర్చబడినవి. గృహమునందుండినను, వెలుపలకు వచ్చినను చుట్టును మిత్రులె.....అందులకే యాదుర్దినమున, ఆశ్మశానవాటికకడ వేలకొలదివిద్యార్థులు, పెద్దలు గుమికూడిరి.....అత డొకమహారాజా? కాడు; దేశనాయకుడా? కాడు; హృదయమొసగి హృదయముల వశపరచుకొనిన సద్గుణాకరుడు. ఆశచే తుదివర కంద రచ్చట నిలిచియుండిరి; రిక్తహస్తములతో గృహములకు తిరిగివచ్చిరి.

కవి:

శ్రీ కొడాలి సుబ్బారావుగారొక విచిత్రమైనవ్యక్తి. ఆయనతో కొలదిదినములు - దినములేకాదు, కొలదిమాసములు - స్నేహమొనర్చినను, ఆయననిజస్వభావ మెంతవానికిని గోచరముకాదు. ఆయనపలుకులను వినినచో పాశ్చాత్యనాగరకతాప్రపంచమున బడిపోవు నేటి యువకులవరుసలోనివారే యని ప్రథమన లోపకపోదు. కాని వారిహృదయ మట్టిదిగాదు. మాతృభూమియందలి భక్తిచేతను, ఆంధ్రోద్యమమునందలి యాసక్తిచేతను అది నిండియున్నది. జ్యోతిశ్శాస్త్ర మనిన వీరి కెంతయో నమ్మకముండెడిది. పిన్ననాటనుండియు వీరీ విషయమున కృషిసల్పిరి. అందులకే తమతల్లిగారి మృతినిగూర్చి కొలదివత్సరములక్రిందఁ 'భారతి' యం దొకగేయము వ్రాయుచు

"మాతృకారుకు చంప
మాము రాహువు మూడ
పుంభాన కేతువుతో
హర్షుండె వారింట
నని జోస్యులంటారురా
అందుకీ యనుభవం బంటారురా."

అని నుడివియున్నారు. వీరు చనిపోయిన దినమున వీరి చొక్కా జేబునందు, చనిపోవుకాల మొకకాగితముపై సరిగా వేసియుండెనట.

"కానేపు కానేపు
కాదు యీ యనుభవము
కడతేరి నీలోన
కలసిపోయేదాక
కలకవేయుచునుండురా
దైవమా—కడుపుమండుచునుండురా"

అని సుబ్బారావుగారు తమతల్లిగారి మరణమునుగూర్చి తల్లడిల్లిపోవుచున్నారు. తమబాహువులనీడలయందు కాపురముండి, సర్వకాలములందు తమ్మే నమ్మియుండి, నే డిట్టియండయు లేక లోకమున నిలచియున్నవ్యక్తు లిట్లు తలపోయవలసినవారేకదా! నేటికి తమహృదయము శాంతివహించినది... తమ్మాశ్రయించియున్నవారల హృదయములో?

గ్రంథస్వరూపము, మూలము:

ఈగ్రంథమునకు మాగసరుపర్యులసు శ్రీ విశ్వనాథసత్యనారాయణ (యం.ఏ.)గా రొకయమూల్యమైనపీఠికను వ్రాసియున్నారు. కావున

నురల నీవిమర్శనమును వ్రాయదొరకొనుట సాహసము కాకపోదు. శ్రీ సుబ్బారావుగారును మాకుసురువులగుటచే, వారి కళాప్రతిభలను పత్రికా ముఖమున ఆంధ్రాతిరాస్యుల కెఱుకపరుపదలచి, నాకొలదికి వెఱపక నే నీప్రయత్నమునకు గడంగితిని. మాగురువర్యులు రచియించినపీఠిక నా కీవ్యాసమునట్లు చాలవరకు సాయపడినది.

ఈహంపీక్షేత్రమును గ్రంథము ఆశ్వాసములుగా విభజింప బడలేదు. దీనిని ఖండకావ్యములసంపుటమని యనవచ్చును. హంపీ స్థాపింపబడినదాది హంపీవినాశమువరకు జరిగినవిషయము లీగ్రంథ మున ప్రస్తరింపబడినవి.

ప్రథమమున హంపీక్షేత్రముయొక్క నేటిస్థితి వర్ణింపబడినది. శ్రీసుబ్బారావుగా రచ్చటకేగి ప్రతివిషయమును తిలకించి, తమకు గలిగిన యావేశమునే యీపద్యములందు వెలువరించిరి. హంపీస్థాపన మును వివరించునపు డచ్చటిజను లనుశ్రుతముగ జెప్పుకొనుకథ నాధా రముగానైకొనిరి. తరువాత హంపీయందు నేటికిని నిలచియున్న విద్యారణ్యులవారి శిలావిగ్రహమును గాంచినంతనే కల్గినయావేశము నాధారపరచుకొని, కొన్నిపద్యములను వ్రాసియున్నారు. మఱియు 'రాజ్యప్రదానము', 'పశ్చాత్తాపము' మొదలగువిషయముల కను శ్రుతముగా వచ్చుచున్నకథలే యాధారము. 'కనకాభిషేకము', 'తల్లికోటియుద్ధము', 'ఆనెగొందెకాపు' అనువిషయముల కొకింత చరిత్ర నాధారముచేసికొనియుందురు. 'పాణిగ్రహణము' అను విషయమున కాధారము 'కూతు రాయలకును గూర్చునాడు' అను పెద్దన్నగారిచాటువు. మఱీయు, ఆముక్తమాల్యద చదువగా కలిగిన యావేశమే 'కృష్ణరాయలు' అనుశీర్షికక్రింద నున్నపద్యముల కాధారమని వివరించియున్నారు.

కథావస్తువు-కూర్పునేర్పు :

హంపీక్షేత్రముయొక్క నేటిస్థితి ప్రథమమున వర్ణింపబడినది. గ్రంథములందు హంపీవిభవమును పఠించి కవి యది యతిశయోక్తి యనుకొనినాడు. కాని 'కల్ల నిజమయ్యె నీవు సాక్షాత్కరింప' అని తాను హంపీ కేగివచ్చినతరువాత నాశ్చర్యమును వెల్లడించు చున్నాడు. హంపీక్షేత్రమునం చాత డెన్నియోక్రొత్తవిషయము లను గాంచి యానందించినట్లు విశదమగుచున్నది. అచ్చటికొండలు సహితము 'మానవులచేష్టలం దోనమాలు దిద్దు' చున్నవట! ఈగ్రంథము నందు గల కొండలవర్ణనను చదువుచున్నప్పుడు శ్రీవిశ్వనాధసత్య నారాయణగారు 'కొండపీటి పొగమబ్బులు' అను శీర్షికక్రింద 'భారతి'లో వ్రాసినపద్యములు జ్ఞప్తికివచ్చును. హంపీక్షేత్రము చుట్టునుగల యున్నతమైన పర్వతపంక్తులను గాంచి కవి, శత్రురాజుల కవి యభేద్యములైనవని తొలిసారి సంతసించెను గాని వెంటనే నేటిస్థితిని తలచుకొని "అచలము లంచెలంచెలుగ నల్లినకోటల దాట.....తెగింపలేక చకితులైనమూఢులు వికర్తన కర్తలపే తుదిన్నృపుల్" అని వాపోవుచున్నాడు. 'సాగసులో' 'పారువలలోన' 'చుట్టుపట్ల చిందుశీకరములలోన' 'జీవనముల లోన' 'పంపాప్రవంతిక, సానువులను ప్రేలుమేఘప్రవాహాల నేలు కొను'నని నుడివి, యచ్చటనున్న పంపాసరస్సుయొక్క యుత్పత్తి తను వెల్లడించి, తెలుగునుడికారమునందలి యొకయొయ్యారమును ఆభావమునందు కవి సమకూర్చెను. హంపీక్షేత్రమునందలి రమ్య మైన కట్టడములను గాంచి కవి తన్మయుడైనాడు. ఆంధ్రనైభవలక్ష్మి సర్వసౌభాగ్యములతో నలరారినదినములలో, తమ్మిమాలినైనను నిర్మాణకౌశలమున గెలువగల మేటిశిల్పు లుండెడివారని మన మెఱు గుదుము. అట్టివారి శిల్పనైపుణ్యమునకు నిదర్శనముగా మనదేశమునం దిచ్చటిచ్చట కొన్నిశిథిలములయిన దేవాలయములు గలవు. వీనిని గాంచి నేటికిని ఆంధ్రుడు కంటతడిపెట్టుచున్నాడు. హంపీక్షేత్రము నందు 'మరలలేకుండ యంత్రాలమహిమలేక', 'కొక్కిముల్ రాతి నొక్కులుగాగ ఉయ్యాల సలిపినా డొకకొండపలక తొలిచి', 'సోపానముల్ రాతిసుళ్లుగాగా నియ్యికొట్టినా డొకకొండనట్ట తొలిచి', 'మూలమున్ రాతిబాదులెగాగ హర్మ్యము కట్టినా డొక కొండనట్ట తొలిచి' 'వేదు లెల్లను రాతిరిరుపులుగా రచ్చదిద్దినా డొకకొండదిబ్బతొలిచి'.....'ఆమహాశక్తికిని హేతు వరయలే'మని సర్వజ్ఞుడగు కవియే ఆశ్చర్యమును వెల్లడించుచున్నాడు. 'ఈపెను కొండబండ లెటులెత్తిరో ఆకసమంట లాఘవప్రాపితకార్యమా యిది' అని ప్రశ్నించుచున్నాడు. తిమ్మరుసుశక్తిని వర్ణించు సంపర్భమున కవి పాఠకునియెదుట రానున్న విషాదసంఘటనమును, మంత్రిశేఖరుని కొలదియిడరాని ప్రతిభను ఎట్లు ప్రదర్శించు చున్నాడో తిలకింపుము :

> "తిండికి లేక ఎంగిలి జితించిన మేనున తెల్గురాజమా
> ర్తాండమనీతిపై ప్రణయతత్త్వము దెల్పడి బాలకృష్ణుడై
> యుండిన మంత్రితిమ్మరుసు ఊహల పావనమైన రచ్చలో
> మండినమంటతో నదియు మారె మసీదుగ మాచరిత్రలో."

రామరాజు సకలాంధ్రావనిని పరిపాలించి మ్లేచ్ఛులను దెక్కు సారు లోడించి వారిపట్టణములను కొల్లగొనినవీరుడు. పోర్చుగీసు వారితోడను, ఇతర మహమ్మదీయసుల్తానులతోడను సంధి యొన రించుకొని, హరిహరాదులకి కలహములను బెంచి తనశక్తిసామర్థ్యములను చాటిన రాజ్యతంత్రప్రవీణుడు. తుదకు తళ్లికోట యుద్ధమునం దహంకారమువలన సర్వమును గోల్పోయిన దురదృష్టవంతుడు. అట్టి ప్రతిభాశాలి, ఒక చాకలికన్నెవాలుచూపులయందు చిక్కు కొనినాడు. దాని కొక దివ్యభవనమును గట్టించినాడు. మహమ్మ దీయులు బ్రద్దలుకొట్టినను దాని పూర్వవైభవము నశింపలేదు. అందు లకే కవి యాభవనమును వర్ణించునపుడు, 'శిల్పవిద్యాకృషిలోన శిల్పికి సతం బొకభావము లూరువ్యాఖ్యయో' నని దానియం దలరు చున్న శిల్పనైపుణ్యమును ప్రశంసించుచున్నాడు. 'చాకలిమూటలో మురికిచాలుల'యందు 'శాంతి, సేవ, ఓర్పు' గలవని నమ్మి ఆ

'చాకలికన్నె లేవగవుచాలున ముత్తెపుపంట మానసవ్యాకులమైన తచ్చరణవాతరయోద్ధతధూళిధూసర స్వీకృతమస్తపుండయి వసింపగ' ఆదివ్యభవనమును నిర్మించెను. లోకప్రవృత్తిని, మానవుల స్వభావమును ఎఱిగిన కవిచంద్రు డెంతచక్కగాసమర్థించెనో యూహింపుము.

ఈప్రథమకావ్యమునందు 'సురంత స్మృతి', 'దేవాలయములు', 'మహర్నవమిశాల', 'స్నానాలచెరువు', 'నర్తనశాల' అనుశీర్షికలక్రింద మఱికొన్ని సీసపద్యములు గలవు. ఈపద్యములను వ్రాయుసందర్భమున కవి తన్ను దామరచిపోయి, భావోన్మాపమున లేఖినిని నడపియుండవచ్చును. ఒకపద్యమునందున్న కూర్పునేర్పు వేరొకదానియందు గన్పట్టక, వింతరీతులతో నలరారుచున్నవి. పాశకుని పరుగెత్తుమేఘముల గములలోనికి గొనిపోయి, వానికి వింత దృశ్యముల జూపి వానిడెందమునం దవ్యాజానందమును గూర్చుచున్నవి. తనహృదయమునందలి యాంధ్రోశనమును పాశకునిహృదయమునం దుత్పన్నమగునట్లు చేయగలుగుటయే మహాకవికి కావలసినది. తా నే కన్నులతో లోకమును జూచుచున్నాడో, ఏహృదయముతో లోకమును భావించుచున్నాడో, ఏపలుకులతో లోకమును అలరించుచున్నాడో, ఆకన్నులనే, ఆహృదయమునే, ఆపలుకులనే పాశకున కొకక్షణకాలమైనను సమకూర్చవలయును. పాశకుని వశపరచుకొని, సమయానుకూలముగ, కథావస్తువున కనుగుణముగ తన కూర్పునేర్పులన అతనిహృదయమునం దానందమును, దుఃఖమును, ఆశ్చర్యమును, భయమును ఆపని కొఱకే సమకూర్చవలయును. తనతో వెంటగొనిపోయి, పుష్పాడిదుమారములందు విహరింపజేసి, చలువసెలయేటినీట జలకమాడించి, కోకిలగానసుధారులయందు యాయ్యాలలూగించి, తనగ్రంథమును ముగించి తలమొత్తుసరికి బాహ్యప్రపంచమును గని క్షుల్లపడి, పాశకుడు భావనాప్రపంచమునందలి మాధుర్యమున కచ్చెరువుపడునట్లు చేయగలవాడే సుకవి; అతడే ధన్యుడు. వానిగ్రంథము లాంధ్రవాణికి మిసిల యలంకారమును గూర్చు భూషణములు. ఆధునికాంధ్రకవిప్రపంచమునం బట్టి కవులు లేకపోలేదు. వారిలో సుబ్బారావుగా రొకరు.

"బాకుపోటున చిమ్మబడినెత్తురుజల్లు
వెల్లవేసెనె రాజవీథి నిచట"

* * * *

"అంత్యసందేశగాఢాలింగనంబుల
కలియనొత్తెన చురకత్తి యిచట"

* * * *

"శిరము తెగి మొండెమై గోటబురుజుమీద
పడకనిలిచిన 'కాపలా' భయముచేత
శత్రువులు గోట కెగబ్రాక జంకి సమయ
మునకు వేచుక తలదాచుకొనిరి యిచట."

* * * *

ఈపలుకులు వినినంతనే పాశకునిహృదయమునం దింతవర కధివసించియున్న ప్రశాంతత కరగిపోయెను. వివరింప వీలులేని యావేశ మేదియో, ఆతనియం దుద్భవించుచున్నది. అతనికనులయెదుట గన్పట్టుచున్న దృశ్యము లాకక్షణకాల మతని నెచ్చటికో గొనిపోవుచున్నవి.....ఆ నెత్తురుజల్లు బాకుపోటున చిమ్మబడినదట! ఆచురకత్తి, ఆలింగనసమయమున, అందును 'అంత్యసందేశగాఢాలింగన' సమయమున.....కలియ నొత్తెనట!..... గోటబురుజుమీద శిరము తెగిపోయినను అట్లే నిలచియున్నాడట కాపలావాడు!.....ఎంతటిరాజభక్తి!...ఎంతటి యకుంఠితమన కార్యదీక్ష! ..... అచ్చటే,హారతిపాగల తావికి కత్తు లెగయుచున్నవట,.....ఏమి కోలాహలము!.....ఈ పలుకులకు, దాస్యశృంఖలములచే బంధింపబడియున్న ఆంధ్రునిహృదయము కట్టలెగిసెచెరుప్రవలె, నురుసులు గ్రక్కుచు కదలిపారుదున్నదే!

* * * *

విట్ఠలాలయముకడ, తెలుపుచుక్కలతో రమ్యముగానున్న శిలావేదులను గాంచి,

'ఏదేవి చిలికెనో ఈపాలమీగడ
విట్ఠలాలయశిలావేదులందు'

అని నుడిని, ఎన్నియో భావములను హృదయమునం దుత్పన్నమగునట్లు చేయుచున్నాడు. "ఏరాజుతూగెనో ఈతులాడోలలో తులసి బంగారుమొక్కలకు క్రొమ్మెరి" అని యచ్చటనున్న 'రాజుగారిత్రాసు' అను రాతిస్తంభములను గాంచి నుడివి, తనతో పాశకునకుగూడ విషాదమును గల్పించుచున్నాడు.

స్నానాలచెరువును వర్ణించుటయందు కవి ప్రదర్శించినచాకచక్యమపారము. ఆంధ్రసైభవము తీర్చుటకు ప్రారంభించినది మొదలు, తెలుగువాని యాత్మబలము, ధైర్యము ఏరీతి సన్నగిలెనో విచిత్రముగ కవి చిత్రించినవిధము నొకింత తిలకింపుడు:

"అతిథులస్నానాలకై త్రవ్వినారటో పనిబూని యీరాతిపలకచెరువు
పాడిపించినారటో మడిబట్ట తగిలింప రకరకంబుల గుబ్బరాతిమేకు
జపతపంబులకయి సమకూర్చినారటో పుణ్యాంగనలు రాతిపూలపీట
కరగించినారటో గంధాక్షతద్రవ స్ఫటికశోణిత రాతిపాలనురుగు

వానతడసినధూమియై సానవడిన
ఇనుపకమ్మియనై శోతగనినశయ్య
ముక్కయై నీటిబొట్టులమొనలు కరుగు
చందనంబయ్యె తెల్లువజ్రాలగుండె
నాడు, తురకలు భేదించునాడుగూడ."

ఈపద్యమునందలి క్రమాలంకారమువలన, కవి పాశకునిహృదయమునం దెంతటిభావములను కేపఁబ్రయత్నించుచున్నాడో కను గొనుడు. ఈపద్యమును చదువునపుడు సైజయంతీవిలాసమునందలి

"ఆవిప్రోత్తము వజ్రపంజరనిభంబై నిశ్చలంబైన స
ద్భావం (బంగనసాహచర్యగుణసంపర్కంబునన్) లోహమై
గ్రావంబై దృఢదారుణై తరుణవృక్షంబై ఫలప్రాయమై
పూవై తన్మకరందమై కరగెబో బోనీళ్ళకుంబల్చనై."

అనుపద్యము జ్ఞప్తికివచ్చును. తెలుగువజ్రాలసుండె, ఇనుపకమ్మియునై
తోతగనిన కొయ్యముక్కయై, తుదిని నీటిబొట్టులమొనలుకరగు
చందనం బయ్యెనట. ఇందు సీసపద్యమునందలి 'రాతిపలకచెరువు',
'రాతిమేకు', 'రాతిగూలపీట', 'రాతిపాలనురుగు' అనుశబ్దము
లకును, గీతమునందలి 'వానతడసినభూమి','సానవడినఇనుపకమ్మి',
'తోతగనినకొయ్యముక్క', 'నీటిబొట్టులమొనలుకరుగుచందనము',
అనుపదములకును గలసంబంధమునందలి యౌచిత్యము పాఠకుల కమే
యానందమును గూర్చుననుటలో నాశ్చర్యము లేదు. ఈగూర్పు
నందలిక్రొత్తపద్ధతి మిగులప్రశంసింపదగినది. మఱియు నర్తనశాలను
వర్ణించుచు,

"కాళ్లపారాణి చిక్కన నృత్యవేళచెమటలో కరగిపోసిన—'చార'
చక్రభ్రమణవేళ జలతారుతలకట్టు తెగినముత్యాలుదిద్దిన—'ముగ్గ'
విశ్రామకేళికావేళ వాదించి పచ్చిసులో నెంచి కచ్చిన—'పావు'
నృత్యగానపరీక్ష నెటిగి దినాభ్యాసమునకు గరించి విప్పిన—'గజ్జె'"

నేటికిని 'కిన్నరాంగనానిచయ మాంధ్రరాజకన్యానుసరణపరత్వమందు
తెలుగున ర్తనశాలలో తిరుగుతన లేగిపోలేదు, చెరగలేదు, పంట
గడితప్పలేదు. సప్తస్వరాల కనుగుణంబుగ మానినదిలే'దని కవి క్రమా
లంకారసహాయమున పాఠకున కిప్పటికిని ఆంధ్రనైభవము నశింప
లేదని ధైర్యమును గఱపుచున్నాడు.

మనస్వినీ మహామేధావుల కుండులక్షణములలో నొకటి.
వారియూహ లశ్వున్నతములై సామాన్యులకు చేరువలో నుండవు.
ఒకవస్తువును తిలకించునప్పు మనము గ్రహింపనేరనివిషయముల
నెన్నిటినో వారు గ్రహింపగల్గుదురు. వారియూహలను గుర్తించు
టయే మనకు కష్టము. ఈపద్యపాదములందలి భావమును తిలకింపుడు:

"ఈజీర్ణకుగ్రామ మేమిమాపించును తెనుగురాజుపండినయశస్సు"
"ఈపాడుగుళ్లలో నేమిశేషించెను తెలుగుభక్తుడు కత్తితెగినయెరుపు"

ఆధునికకవికుమారులయం దిట్టిలక్షణములుకలవా రుండుట ముదా
వహము.

కొంతవర కిట్లు హంపీక్షేత్రముయొక్క నేటిస్థితిని వర్ణించి,
కవి సర్వసౌభాగ్యముల కాకరమై వెలసినపట్టణ మిరీతిని నిర్మూల
మగుటకు కారణము నూహించుచున్నాడు. ఎన్నియో సంశయములు
వచ్చినవి:

"గురుపూజలో తృప్తి కుదురని సన్మాన్యసిచిరునవ్వుమొలక వంచించె
నేమొ
గిరిగర్వమున దృష్టి చెదరిన సిద్ధాంతి గుణకారలబ్ధి సంకుచితమేమొ
కవిరాజుపద్యసంకల్పహర్ష మంబున విమతాతురంబు కన్పింపదేమొ
దాసియయ్యు పతివ్రతాత్వభంగముకోడి నిట్టూర్పులోనగ్ని నిలిపెనేమొ
తెలుగురాజుకు పుట్టిన తెనుగుపురువు
లొలిచెనో యేమొ ఆంధ్రుల లొలకరిసిరి
కానిపో ఎన్న డనుకోని దీనచరిత
కాస్పదంబయిపోవునే ఆంధ్రమాత!"

అని వాపోవుచున్నాడు. శ్రీసుబ్బారావుగారి కళాప్రతిభలమ
చాటుట కీ ప్రథమకావ్య మున్నిధముల తగియున్నది. ఇం దొక
కథ వర్ణింపబడలేదు. ఒకరాజచంద్రుని చరిత్ర ప్రస్తరింపబడలేదు.
కాని ప్రకృతిసౌందర్యము శిథిలమైన రమ్యహర్మ్యములవర్ణనలుమాత్ర
మే యిందు పొందుపరుపబడినవి. ప్రకృతి నారాధించు కవివర్యుని
ప్రతిభ వెలువడుట కిట్టివే మిసుల తగినస్థలములు. హంపీనైభవమును
తాము తలచినట్లు శ్రీసుబ్బారావుగారు పాఠకుని కన్నులయెదుట
గన్పరచి ధన్యులైనారు.

హంపీ స్థాపన :

హంపీస్థాపనమును గూర్చి ఎన్నియోకథలు వాడుకలో గలవు.
ఆనెగొందెప్రభువగు జంబుక్ష్వేశ్వరరాయలు మొగలుచక్రవర్తి మహ
మ్మద్‌తుఘ్లఖ్ నేనాని యగు బహఉద్దీన్ అనువానికి అభయహస్త
మిచ్చెనట. తనపై తిరుగుబా టొనరించినవానికి సహాయమొనరించిన
జంబుక్ష్వేశ్వరరాయలపై గోపించి మొగలుచక్రవర్తి పెద్దసైన్యమును
వానిపైకి బంపెను. కంపిలానగరముకడ జరిగినయుద్ధమునందు జంబు
క్ష్వేశ్వరరాయలు మృతు డయ్యెను. ఆనెగొంది తురుష్కులవశము
కాగా, మల్లిక్‌సాహెబు అనువానిని, సుల్తాను, తత్ప్రతినిధిగ నేర్ప
అచి స్వదేశమునకు వెడలిపోయెను. వెంటనే ప్రజలు తిరుగబడిరి. ఇది
గాంచి, కారాగారమునం దుంచబడిన సోదరుల నిరువుర వదలి
యందు హరిహరునకు సుల్తాను రాజ్యమునొసగెనని యొకకథ గలదు.
"హంపీక్షేత్రము"నందలి కథకును, ఈపైకథకును చాలభేదములు
గలవు. మొత్తమ్మీద శా. శ. ౧౨౫౮ ధాత్యాబ్దసంవత్సర
వైశాఖశుద్ధసప్తమినాడు ప్రమ్యమీనకుత్రయుక్తసింహలగ్నమున కంప
స్థాపనము గావింపబడెను. నూనిజ్ అనుచరిత్రకారు డీవిషయమును
బలపరచుచున్నాడు. కాపలూరుశాసనమునందు పైవృత్తాంతమంతయు
కలదు.

ఓరుగల్లు ఢిల్లీపాదుషాలవశముకాగా, హరిహరబుక్కరాయ
లను జామీనుగానుంచుకొని యుద్ధములో తనకైనఖర్చునంతయు నొస
గినవారిని వదలివేసెదనని ఢిల్లీపాదుషా పలికెనట. కాని తెలుగువారు
డబ్బు పంపలేదు. కొన్నిదినములవరకు వేచియుండి, తుదిని లాభము
లేదని తలచి పాదుషా వారిని విడిచి వెళ్లిపోయెననియు, అన్న
దమ్ములు సిగ్గువలన అడవులలో తిరుగుచుండగా, విద్యారణ్యస్వామి
వారిరాజలక్షణములను గాంచి హంపీలో వారిని ప్రభువులుగా నిలిపి
నట్లు వేరొకకథ గలదు. అనాదరణవలన కోపించి, విద్యారణ్యస్వామి

తుదిని కవించినవిషయ మిచ్చట మార్పుచేయబడినది. ఈపైకథనే శ్రీ సుబ్బారావుగారు గైకొనిరి.

ఈ కార్యమును ప్రారంభించుటయందు కవి మిసల చతురిమ చూపియున్నాడు. సోదరులను విడచుటకు పాదుషా ధనముకోరినపుడు, తెలుగుతల్లు లోరుగల్లుపురవీథులందు నిలచి,

"ప్రారంభోదయ సైజకేజలును పారంపర్యశౌర్యాగ్నికీ
లారక్తాక్షులు దీనులై తురకసమ్రాడ్బద్ధులై, వాంచినా
రా రత్నార్పితశీర్షముల్ ? జలదధారాభిన్నమై మేరువే
నీ రైపోయెన? చూతురా తెలుగురాణీగర్భనిర్భేదముల్ ?"

అనిఘోషిల్లి పలికినారట. హృదయములను తాండవింపజేయగల పలుకులను తెలుగుతల్లులు పురవీథులందు నిలచి పలికినను 'కాసుగూడ బండికృతకొక్కుయత్న నిరతిన్' వ్యయపెట్టలేదట తెల్గువారు. అందులకే పదలివేయబడిన సోదరులు,

"సిగ్గుపడిపోయి శక్తిలో మ్రగ్గిపోయి
కారడవులందు తిరుగుచున్నారు జాలి
బ్రహ్మవిద్యాశ్రమప్రాప్తి ప్రథలజిమ్ము
మాధవస్వామి కరగి పన్మానమిచ్చి."

అపుడు, 'కుందేల్గుబోయల నమకరించు వేటకుక్కల తరుము పవిత్ర దేశ మరసి' అచ్చట తన కేర నొకపట్టణము నిర్మించి, హరిహరుని రాజుగా జేసెనట విద్యారణ్యులు :

"విష్ణువర్ధను డపుడు నన్వేనటు, హర్ష
బాష్పపులకితశరీరభవంబు నూత్న
తేజ మొక్కటి ఆంధ్రభూదేవు నొసట
తోచినది యంట దేవదుందుభులు మొరయ."

ఆశుభసమయమునం దరుదెంచిన భూసురులలో నొకరు 'తృప్తిం జెందగాలేక కోపించె' నట!

"ఆకోపమె శాపంబై
కాకోలనిపాగ్ని రేచి కాల్చినదట సు
శ్లోకము విద్యారణ్యగు
నైకము హంపీపురీమహాశ్లోఖరమున్."

విజయనగరవినాశనమును వర్ణింపవలసివచ్చినందులకు దుఃఖించి, కవి, చేయునది లేక, ఒకసారి దాని పూర్వవైభవమును నెమరువేయుచు తుద కెట్లు హృదయమున శాంతిని నెలకొల్పుకొనుచున్నాడో తిలకింపుడు:

"నిలిచినన్నాళ్లు నొకతీరు వెలిగినదియు
వెలిగినన్నాళ్లు మిరుమిట్లు గొలిపినదియు
విజయనగరమ్ము చరితలో విస్మృతమయి
కవిసువాక్చిరజీవితాంకము వహించె."

విద్యారణ్యులు :

"తెల్గుభువనప్రళయంబున కడ్డుకట్టవేసిన మహనీయమూర్తి" యగుచే విద్యారణ్యస్వామిని కవి మిసల గొనియాడెను. ఓరుగల్లు పురము మహమ్మదీయులవశము కాగా, ఆంధ్రసామ్రాజ్యలక్ష్మి నిలువ నీడలేక, అల్లాడుచున్న సమయమున చేరదీసి, విజయనగరమున నివసింపతగు పరిస్థితులనుగూర్చిన విద్యారణ్యస్వామి ప్రతి యాంధ్రుని వలనను పూజింపబడవలసినవాడేకదా! అందులకే

"చెరచినదాని బాసపడచేయుట చుర్ల భ, మట్టితెల్గురా
జ్యరమను, ఓరుగల్లునిలయంబున కోటలుపడ్డ రాళ్ల పెన్
బరువుల క్రుంగుదాని సులభంబుగ పైకి తెరల్చి దివ్య సుం
దరరుచివిమూర్తి చేసితివి తల్లిఋణంబును తీర్చినావుపో."

అని పలికి విద్యారణ్యుని యశస్సునకు మరింత వన్నెగూర్చుచున్నాడు. పైన, గీటుంచినపద్యభాగమునం దెంతటికాకువు గలదో పాఠకులు గ్రహించి యానందించెదరుగాక. ఇట్టివియే గొప్పపోకడల వరుసలోనికి వచ్చును. సామాన్యులసకవుల కిట్టివి యలవడుట కష్టము.

నేడు మహోత్మునియందు గన్పట్టుచున్న మానవాతీతమగు స్వభావ మొకటి విద్యారణ్యునియందును కలపని సర్వజ్ఞుడగు కవి కనుగొనినాడు. అందులకే,

"ఇహపరంబుల మతరాజకీయములను
ఒకటికొక్కటి పొసగని వికటవస్తు
జాలముల సైక్యపరచి నిస్సంగమందు
సంగివై, సంగమందు నిస్సంగివై తె?"

అని ప్రశంసించుచున్నాడు. మఱియు,

"అపుడు పురాణకాలమునయందు వసిష్ఠుడు, రాజ్యక్షేత్రలన్
నిపుణుడు సాధుపుంగవుడునేడు మహోత్ముడు గాంధి, తెల్గుభూ
మిపతిచరిత్రవేళను సుమీ యుగమధ్యమునందు నీవు; మా
తృపదనిశాంతపూజకు విధించినబ్రహ్మము మూడుమూర్తులా?"

యని పురాణకాలము, యుగమధ్యకాలము, వర్తమానకాలములందలి రాజనీతివేత్తల మువ్వురను పేర్కొనెను. వీరు మువ్వురును భారత దేశపూజకారకు మూడుమూర్తులుగా నవతరించిరట. పీఠికాకర్త లనినట్లు 'ఒకమాటవెంట, ఒకపోలికవెంట, ఒకభావమువెంట చేయ బడెడు పాత్రపోషణ మహాకవియే చేయగల్గును. మహారసజ్ఞుడే దానిని తెలిసికొనగల్గును. ఇందు గాంధీవిద్యారణ్యుల రాజకీయవేత్తృత్వము, తపోనిష్ఠ మనమెరిగినవే. వసిష్ఠుని తపోనిష్ఠనే మన మెరుగుదుము. ఆయన రాజనీతివేత్తృత్వము మన కేమియు తెలియదు. ఇచ్చట కవి దానినిగూడ వన మనస్సునెదుట విచిత్రముగ సాక్షాత్కరింపజేసినాడు. ఈరీతి ఒకమాటతో ఎంతోపూర్వకథావిషయము ధ్వనించుట కొద్దిమంది చేయగలరు.

"యయాతేరివ శర్మిష్ఠా భర్తుర్బహుమతా భవ"

అన్నమాటలో శర్మిష్ఠయొడల యయాతికి గల బహుమానము ఎంతో ఊహకందరానిదిగా నున్నది. దానిని కణ్వుడు పోలికతెచ్చుకొనెను, అట్లున్నది యిచ్చటి యీవసిష్ఠశబ్దప్రయోగము.

విద్యారణ్యుని శిలావిగ్రహమును గాంచి భావనాప్రపంచమునం దుద్భవించిన పిల్లగాలితరగలపై కవి యేగీతి తేలిపోవుచున్నాడో చూడుడు:

"ఆకన్నుమూతలో నంతర్వినీలపంచానిలస్తంభనాత్కార్చి వెలుగు
ఆబొన్నుమోవ్వలో నసమాత్తుసెగ కన్నుమంట లేన సుట్లుమాటు మణుపు
ఆకన్నువిప్పులో నఖిలరాజన్య శిక్షోపదీక్షమైన వర్చస్సు మెరయు
ఆచిరునవ్వులో నాంధ్రసామ్రాజ్యసుస్థిరన్యాయశీలసీల మిముడు.
ఈ శిలావిగ్రహమునందె యింతగొప్ప
కుదురుకొనియుండ జూపులు గుములుకొనిన
ఎంతవాడివో నిను స్తుతియింప గలమె?
విజయనగరాంధ్రదేవుడవే నిజంబు."

కనకాభిషేకము:

కవి కథలో తన్మయుడై కథలో నాసేశముకలసిపోట, ఆయుపేశములో తా నొకడై కథను నడుపుపట్టుల నిర్వహించగల్గియుండుట అప్రతిమసమైన మహాకవిలక్షణము. సూరన్న మొదలగు మహాకవు లిట్టిలక్షణములను తమగ్రంథములయందు వెలువరించియున్నారు. ఈగ్రంథమునందు 'కనకాభిషేక' మనుకావ్య మట్టిదానికి ప్రబల నిదర్శనము. ఈకనకాభిషేకమునుగూర్చి పీఠికకర్తలు, "శిల్పమను మాట కున్న అర్థములో కొంతభాగము బీజనిర్వహణముల ఐక్యమని చెప్పవచ్చును. ఇది చాలగొప్పకావ్యలక్షణము. కావ్యమునకీకాము నాట కమునకే గుణము. విశాఖదత్తమహాకవి ఆరవయంకములో సిద్ధార్థకు నిచే ననిపించెను:

'తా కిం కుకవికిపిణాడఅస్స విఅ అణ్ణం
ముహే, అణ్ణం ణివ్వహణే.'

('కుకవి వ్రాసిన నాటకమునందువలె ముఖమునం దొకటి, నిర్వహణమునందొకటి')

ముఖనిర్వహణముల యైక్యము సాధించలేని కవి కుకవి యన్నాడు. ఈఐక్యము మహోత్కృష్టముగా నిర్వహించెనా అతడే మహాశిల్పి; అతడే మహాకవి. ఈకావ్యమునందు ప్రతిపాదించిన కావ్యమును ఇట్టి శిల్పమునకు ఉదాహరణముగా నున్నది. కనకాభిషేకము చూడుడు. భాషావాడవిషయమైన డిండిమని ధక్కాప్రశంసతో కావ్య మారంభింపబడినది. తెల్గుభాషాసరస్వతి 'సైడిపుంకాలకట్టుల తోడినగలు' విలుచుకొనుటతో నవసానమైనది. కథావస్తువునకు చెందని అనవసరమైన ఒక్కయక్షరము లేదు కావ్యమునెవరికి మాచినను. ప్రత్యక్షరము, ప్రతిశబ్దము, ప్రతివాక్యము, ప్రతిఅలంకారము, కావ్యరసోన్ముఖముగానే పరుగెత్తును. ఇది మహాశిల్పము. మిక్కిలిగా మాట్లాడినచో ఇంతకన్న శిల్పము లేదని నుడివియున్నారు.

ఉన్నయూరివా డన్న ప్రతివానికిని అభిమానమే. పొరుగూరివా డెంతప్రజ్ఞావంతుడైనను, వానియెడ ప్రజలు గౌరవమును జూపరు. వానిప్రేమమును గాంచి పెక్కుగీతుల బల్కెదరు. లోకప్రవృత్తి నెరిగిన కవిశేఖరు డందులకే, శ్రీనాథుఁడలపై 'జుట్టు గోప్పదిమంత'యు లేదనియు, 'శైవమతాచారసారాన్వయుండట, కనరాదు పోలింగకాయ మెడను' అని ప్రజ లెన్నెనో నిందలపలికి నట్లు వివరించియున్నాడు. ఈ పలుకులను విని, కవిరాజు తనవెంట వచ్చు శిష్యులను గాంచి నవ్వెనట. ఇంతలో 'తెలుగుకవిరాజు రాయల కొలువునందు చరణమును మోపె సభయు నిశ్చబ్దమపుడు.' గీటుంచిన వింతపదములపొందికతో శ్రీ సుబ్బారావుగారు పాఠకునియెదుట జరుగుచున్నవిషయమునంతయు కన్నులకు గన్పడునట్లు చేయుచున్నారు. రాబోవుకావ్యములందును, ఇట్టిబానివలన పాఠకహృదయమునం దాసక్తిని గల్పించుచున్నారు. ముం దేమిజరుగనున్నదో యని పాఠకుడు తన్ను దామరచిపోయి కథయందు నిమగ్నుడగును, ఎంతపెద్దవిషయము నైనను విసుగులేక చదువుటకును ఇట్టి వింతపదముల పొందిక సాయపడును. ఇట్టిస్థలములనే ఆంగ్లమునందు dramatic గా నున్న వనెదరు.

శ్రీనాథుడు దక్షిణకరము పైకెత్తి అవనిపతిని 'ఆపదుద్ధారి నాశీస్సు లాడినాడు.' తనప్రతిభావిశేషములను రాజుగారికి విన్న వించినాడు. తరువాత 'కవివంశకు తెలుగులేసు మూచె డిండిమభట్టును చూచెతిరిగి, రణముపాక్కలలో విజృంభణము పెరిగె ప్రక్కతిప్పుకో వీలులేకుండె సభకు.'

శ్రీనాథకవిసార్వభౌముని ప్రతిభ సభ్యులందరకు విదిత మయ్యెను. ప్రథమమునందు

"డిండిమభట్టుకీర్తిని గడించుటలో ముదితేరినాడు త
త్ఖండితదక్షిణాపథవిభాపరి వెన్నెల లారబోసె మా
ర్తాండునితేజ మట్టిపదు తన్ముఖమండల నూమహోష్ణ్మపై
పండకువచ్చినాడు ఫలితం బనుధూతమకాదె వీనికిన్."

అని సభ్యులందరు సంశయించిరి. కాని శ్రీనాథుని పాండిత్య ప్రకర్ష మున కచ్చెరువుపడి, తన్మయులై, వికసంస్యమున "బాగోయీ కవిరాజ, యింతటిప్రభావం బున్నచం చెంచలదే గర్వం బనుకొన్న నీపలుకులన్నీ సత్యమున్ జేసితె."

"అనిరి పండితసభ్యు లందంద లేచి
జయజయార్భటులందు వర్చస్సు డింది
పాలిపోయిన డిండిమభట్టుబిరుద
కంకణములెల్ల తెగగొట్టగానృపుడు"

ని యనుమతిని బడసి తదుపరి డిండిమని ధక్కాను పసులగొట్టిరి. ఆ ధక్కాను పగిలించునపుడు 'వలయంబులునై విరళీకృతంబులై కదలెను శబ్దముల్.' ఈపద్యపాదమునందలి రచన కాళిదాసునకు సన్నిహితమైన శక్తికలది.

ఓడింపబడిన డిండిమభట్టుసహితము తనయోటమికి చింతపడ లేదు. తనకు గౌరవమే జరిగినదని తలచెను. అందులకే,

"నన్నుమించినవానిగా నెన్నుకొందు
బిరుదములు తీసివేతును భేరి నిచట
పనులగొట్టింతు"

నని పల్కెను, తదుపరి

"నృపు డెవరి నెట్లుగా సత్కరించునో యని
గ్రక్కునుం ప్రింపకొనుచును గూరుచుండి,
నవ్యకవితాసనాథ శ్రీనాథసుకవి
యూహా లంఘోధినిలై యుండ"

చుండిన సమయమున

".....సభ్యులోన పైపైగ
డ్డై నిలిపి హేమపుంకమల దెచ్చిరి రాసులుపోసినారు రా
జును తనగద్దె డిగ్గి పిలుచున్ కవిరాజును క్షేలుపట్టి లే
చెను పరిపూర్ణహృన్నివశీకృతుడై కవిరాజు రాజకై."

కొంతతడవునకు పూజ సమాప్తికాగా, తెలుపుప్రజలను దీవించుచు, తెలుపురాజును దీవించుచు సింహాసనమునుండి కవిసార్వభౌముడు 'సువర్ణాభిషేకుడై లేచెను.'

పూజించినది పండితప్రభువు. పూజింపబడినది కవిరాజు. ఓజింపబడినది కవి. ఈ వైశ్యమును వర్ణించునది కవి. రసముచిప్పిలు నదియై పాఠకునిహృదయ మిగ్ధుట్టము చూరగొనుననుటలో నతిశయోక్తి లేదు. ఆంధ్రసామ్రాజ్యలక్ష్మి పసుపుకుంకుమలతో నలరారుచున్న దినములలో నొకమహారా స్థానకమహాకవిని పండితులమ్రోల పేరోలగంబున కనకాభిషేక మొనరించె నని వినినంతనే అవ్యాహతసంపమునం దోలలాడుచున్న మనమే యాకాలమునందు బ్రతికియున్నచో నెట్లుండెడిదో యని పాఠకు డూహాప్రపంచమున కొంతవరకు విహరింపకపోడు.

"విజయనగరాంధ్రలోక మావేళకవిత
కన్నకానుపు ముత్యాలకాంతులందు
తెలుపుభాషాసరస్వతి విలుచుకొనియె
పైడిపుంకాల కట్టులతోడి నగలు."

సుబ్బారావుగారు శ్రీనాథుని సీసపద్ధతిని చక్కగా నమర్చుకొనగల్గిరి. కవిసార్వభౌముని సీసపాదములు తెచ్చి తమవానియందు కలిపి తెలిసినవారినే భ్రమింపజేయుచున్నారు. ఇది వీరి ఘనమగు కవితారీతి కొకనిదర్శనము.

రాజ్యప్రదానము :

శ్రీకృష్ణదేవరాయలు దక్షిణదేశ దిగ్విజయసన్నాహములలో నుండిరి. చోళరాజులు, పాండ్యులు, ఇదివరకే పెక్కుసారులు రాయలపైకి దండెత్తివచ్చిరి. చోళులది తంజావూరు. పాండ్యులైదుగురు అన్నదమ్ములు, వీరోదరులుకారు; తల్లులు మువ్వురు; ఒకకులమునకు చెందనివారు. పాండ్యజ్యేష్ఠునిది మధుర. అది రాజధాని. కొంతకాలమువరకన్నదమ్ములలాగటిగానే యుద్ధముచేసిరి. కాని చోళరాజువల్ల కులమున కెక్కువతక్కువ అనే ద్వేషము లేర్పడినవి. ఇది సందుచేసుకొని చోళరాజు పాండ్యసోదరులను నల్గురిని స్నేహపట్టుకొన్నాడు. మొపటిపాండ్యుడుమాత్రము కృష్ణరాయని శరణుజొచ్చెను.

దేశమునందల్లెడల నశాంతి ప్రబలియుండెను. "దక్షిణదేశమల్ల కల్లోలములలో స్పృశించుటకు రోసిన దన్నము నీట్లు వేళకున్." ఇట్టియల్ల కల్లోలము నణచివేయుటకును, తనసాయము గోరినవానిని రక్షించుటకును సేనానిని బిలచి,

"నాగమనాయడా! సమగనాట్యము సల్పుము.....మాకు నభ్యాగతుడైన యీతనినృపత్వము నిల్పుము, గొల్పు మాశీలన్"

అని కృష్ణరాయ డానతిచ్చెను.

"క్షేత్రోత్థిత్రి దేవర కృతకృత్యుడైతి
కాచెనువాడనే? కంపింపచేసు
చోళధూపతి మీకు జోహారునేయ
సెలవీయు డనిపోయె సేనాధిపుండు".

కొలసిదినములు గడచెను. చోళులు, పాండ్యులు, నాగమనీనిచే నోడింపబడిరి. కాని నాగనీడు స్వార్థపరుడు. తాను సంపాదించిన రాజ్యమును తానే యనుభవింపవలచెను. ఈయుద్దేశ్యమును ఆంధ్రసమ్రాట్టునకు బాబుసూలమున తెలియజేసెను. ఈబాబు కృష్ణరాయనికొలువునకు వచ్చినపుడు, ఆచ్చటిదృశ్యమును కవిచంద్రుడతిరమ్యముగ నీక్రిందివిధమున వర్ణించెను. ఇచ్చట వృత్తము మార్చబడెను. అందులకే యంతచక్కదిన మహాట్టమునం దిలారారుచున్నది. ఆసమయమునం దున్నశోభ, గంభీరత (Grandeur and seriousness) క్రొత్తవృత్తిమును ప్రవేశపెట్టుటచే కలిగినవి. రసపుష్టికి సమయానుకూలముగ తగినవృత్తము నుపయోగింపవలసినవిధ మెల్లరకు తెలిసినవిషయము కాదు.

బాబుచేరినంతనే,

"కృష్ణరాయలమోము కెంబాయ మొలిచి
అతిరోషవృత్తతామ్రాక్షు డైనాడు
కోప మెన్నడురాని సుగంభీరత్నజలధి
నడిరేయివలె శబ్దనష్టమై కొలువు;
మనుజులే లేనట్లు మాటుమణంగ
సభ్యులు జీవచ్ఛవంబుల ట్లొకట
కొయ్యబారినవారు, కొసక న్నులందు
ప్రాణాలతో నల్లబడిపోయినారు;
మంత్రితిమ్మరుసయ్యమాత్ర మాకేని
ప్రక్కను క్షేల నొకపత్రికన్ పూని
నిఃశ్వాస మూదుచు నిల్చియున్నాడు
దీర్ఘచింతామగ్నధీశక్తియుతుడు."

పైన, గీటుంచినపలుకు లెంతటియానందమును సాళకునకు గల్గించునో యూహింపుము. తన కన్నతండ్రి యేని నీరీతి వంచించెనో సర్వము గ్రహించినాడు, నాగమనీనిపుత్రుడగు వీరమనీడు.

తిమ్మరుసుమంత్రి నాగమనీనిజాబును 'నిలువునీరైన వీరమనీని' కందించినాడు. అతడు

"నేత్రములు లేఖమీదనే నిలిపినాడు
కాని చూ పాత్మలోనె విలీనమయ్యె
తండ్రి—రాజు—సేవాధర్మతత్పరతయు
హృదయమును ముట్టి నుంటల నెగయుచుండె."

'అంతలో రాజు సభికులయంగజూచి',

'ఆ నృపద్రోహిశిరమైన, అతనినైన
బహుమతిగ మాకు నీగలవా డొకండు
కొలువులో నున్న యీ కత్తిగొనతండు'

అని పలికెను.

ఏమి యీ ఆవేశము! ఏవీరు డీ కత్తిని గోరుకొనుమని పాళకుని హృదయము తత్తరపడుచున్నది. తండ్రిచేసినద్రోహమువలన కుమారుడగు వీరమసేనికి నిండుకొలువునగలిగిన యవమానమునకు పాళకుడు చింతపడుచున్నాడు. కాని నల్లనిమేఘముల గములమాటునుండి చెలువడిన సౌదామినివలె, దుఃఖతిమిరముతో నిండియున్న పాళకుని హృదయమునం దెంతటిహర్ష జ్యోత్స్నను, చతురుడగుకని చెలియించుచున్నాడో తిలకింపుము: రా జాకత్తిని చూపినంతనే,

"వీరమనీడు జాబునటు వీచి మహోద్భటశాంతలోచనా
భోరుహముల్ జ్వలింప నృపమూర్తికి నంజలిబద్ధుడై అనిన్
తోరెను కృష్ణభూవిభునకున్ రిపుడై వనలెల్లనాటికిన్
దూరగుడైన నాదుపిత దూరనుడేసుమి శాపు నంచునున్."

ఈపలుకులను విని రాజు, 'దేశోద్ధర్తలలోటు లెల్లదేశంబున చూపట్ట'వని పంతనించెను. 'నిజమైనభృత్యుడు నృపమూళి' కని తన్ జ్ఞులు మెచ్చుకొనిరట. అప్పాజి 'ఇత డీపనికి చాలు'నని తలయూపె నట. శత్రువులైన పాండ్యులుమాత్రము సంశయమును బెల్లడించిరట. ఎంతయౌచిత్యము! సభ్యులం దెవ్వరును వీరమనీని రాజభక్తిని అనుమానింపలేదు. అట్లనుమానించుట రాయలకుగాని, అప్పాజీకి గాని, పండితులకుగాని తగనివిషయము. రాజ్యతంత్రప్రవీణుడగు తిమ్మరుసు (అప్పాజి) అట్లు కలసైన తలంచడు. తనపాలనాసైశిత్యమునందు నమ్మకముగల రాజు అట్లనుకొనసేరడు. తజ్ఞులగు పండితులుసైత మట్లు తలంపరు. ఎటువచ్చి శత్రువులును శరణు జొచ్చిన పాండ్యసోదరులే అట్లు తలంచుట కర్హులు. వా రట్లనుకొనుటలో నెంతయో యౌచిత్య మున్నది. శ్రీ సుబ్బారావుగారి యౌచిత్యమున కిది పరమోత్కృష్టమైన యుదాహరణము. వీరమనీనిప్రవిమలమగు రాజభక్తి కిది ప్రబలనిదర్శనమై చెలయగలదు. ఈతనిపాత్ర నిర్మాణ మత్యంతమనోహరముగ నున్నది.

రాజుకడ నిలిచియున్న వీరమనీని 'చేత కత్తి నిడె సభ్యులకును రక్తములు పొంగె.'

తుదకు వీరమనీడు యుద్ధమున జనకు నోడించి రాజసభకు గొనివచ్చెను. రాజు నాగమనీని తుమించి 'నీకొనుకుతో సుఖియింపుము పుత్త్రివైభవాభోగములోనే మరచిపొమ్మిక పూర్వపుసీదు వర్తనన్' అని నుడివెను.

ఇంతలో అప్పాజి "గొంతెత్తి సభకు
'తంజాపురీ రాజ్య దానోత్సవంబు
జరుగు నాయత్తమై చనుడేరు' డనుచు
ఆహ్వాన మిచ్చినా డానందమొకటె,
నాటి సభాస్థలి నాట్యంబొనర్చె."

తంజనగరపుపీఠులవెంట కృష్ణవిభుడు సకలపరివారసమేతుడై చనుచున్నకాలమున సౌధగవాక్షాంతరాంతరముల నిలిచి, ద్రావిడీ నిచయము పలికిన పలుకులు, కళ్యాణమంటపమునకు నలు డేసుసమయమున స్త్రీలు వానిని గాంచి పలికినవాక్యములను, మనచరిత్రలో నిట్టిదే మరియొకఘట్టమును జ్ఞప్తికిదెచ్చును.

వీరమనీనికి తంజనగరమహారాజ్య మొసగబడెను. "పెద్దన గళి మెత్తి ఆశుకవితామధువాగ్ఝరి నించి, నవ్యరాజ్యనియతుడైన వీరుని ప్రశంస యొనర్చెను, నాటిమాట నేడును కనవచ్చు తంజపురిలోని సరస్వతిమంటపప్రభన్."

తల్లికోటయుద్ధము:

ఆంధ్రసామ్రాజ్యలక్ష్మి కవి తుదిదినములు. నిజాంపా కల్యాణదుర్గమును గోల్పోయినతరువాత దానిని తిరిగి సంపాదింపవలచి, ఇబ్రహింకుతుబ్‌పాతో సంధిచేసికొని వానిసహాయమున ఆలీఆదిల్‌పామీదికి దండువెడలి, కళ్యాణదుర్గమును ముట్టడించెను. ఆదిల్‌పా రామరాజుయొక్కసాయమును గోరెను. ఏబదివేల యశ్వములతో నేగి శత్రురాజుల నోడించి కళ్యాణదుర్గమును విడిపించెను. ఈకడ పటియుద్ధమునందు హైందవసైనికులు పెక్కుదండగము లొనరించిరి. మహమ్మదీయస్త్రీలను పరిభవించి, మసీదులను నేలమట్ట మొనరించి, అమాయకులగువారిని సంహరించిరి. రామరాజున కీవిషయము తెలిసియు మిన్నకుండెను. మహమ్మదీయరాయబారులు తనకడకు వచ్చినపుడు వారిని తూలనాడెను. ఈకారణములవలనవే మహమ్మదీయ రాజులయం దైకమత్యము కుదిరెను. ఆంధ్రభూనాయకుని వారు నాశన మొనరింపదలచిరి. తల్లికోటయుద్ధమునందు రామరాజు తా నొనరించిన యక్రమములకు తగుశిక్ష ననుభవించెను. కవిచంద్రు డందులకే రామరాయలపట్ల నొకింత కటువుగ నున్నాడు. ఇట్లుండకనుతప్పదు. రామరాయలు రాజనీతివేత్త, మహాసమర్థుడే కావచ్చు. పరాత్పరు డొకింత తనకనుహూలండుగా నున్నదినములలో, నొరుల నీరీతి హింసించుటపాడియా? 'రామరాయల పాత్రపోషణమును



1. శ్రీరాజా మాణిక్యారావు వెంకటగోపాలరావు బహద్దరువారు (రేపల్లె సంస్థానాధిపతులు)

 దివాన్ బహదూరు యం. బాలసుందరం నాయుడుగారు, ముదరాసు నూతన సంస్కృతి.

1. కొమ్మూరి సంగమేశ్వర కవిగారు. 2. డా. జి. తిమ్మారెడ్డిగారు. 3. డా. పి. గోవిందరాజులుగారు. 4. సెల్లూరు కృష్ణయ్యగారు.
5. డా. యస్. వి. రాఘవకి గారు. 6. వల్లూరి సూర్యనారాయణరావుగారు. 7. విన్నకోట దుర్గారావుశ్రేష్ఠిగారు.

చిరకాలమునుండి బాధించుచున్న మూత్ర వ్యాధులకును రోగ
(గనేరియా) వ్యాధికిని క్రొత్తగా కనిపెట్టబడిన దివ్యౌషధము

గనోకిల్లర్ (రిజిస్టర్డు)

కృత్రిమములు మాచి మోసపోకుడు. "కోడి" మార్కు గమనింపుడు.

ఈ యౌషధము ఇంగ్లీషుమందులను దేశీయ ఔషధములను పుచ్చుకొనినను గుణము కలుగని రోడలను, యింజక్షనులనను వాక్సీనులనను గూడ లాభము లేక పోయిన రోడలను కడపటి ప్రయత్నముగా మా గనోకిల్లరును గూడ పుచ్చుకొని చూడుడు. పెక్కు రోండ్ల నుండి యున్నను లేక క్రొత్తగా కలిగినను పీరకము రోగసంకటమైనను మరెట్టి మూత్రవ్యాధులనైను స్త్రీలకైనను పురుషులకైనను గనోకిల్లరు తప్పక కుదుర్చును. మూత్రము రుూకీగా రోడలును మూత్రము పోవుచున్నపుడు కలుగు మంట తగ్గిపోవును. మూత్రనాళమునందలి వాపు తీసిపోవును. రోగవ్యాధి (గనోరోకసు) వలన మూత్రము బొట్టుగాబోవుట, మేహ రోగమువలన మూత్రద్వారమునుండి పోవు తెలుపు, మూత్రద్వారము రొక్కి వాపు, మూత్రద్వారము రొక్కి చుట్టు వుండు పోకరొక్కి వాపు, మూత్రాశయము రొక్కి వాపు లేక మూత్రతిత్తిరొక్కి వాపు, నరముల జబ్బు మున్నగు వ్యాధులన్నియును స్త్రీలకుమ పురుషులకును గూడ గనోకిల్లరువలన కుదురును. పీర్యము (సెమను) పోవుట మూత్రవ్యాధులు మున్నగునవి గూడ దీనివలన కుదురును. 60 మాత్రలగల సీసా ఖరీదు రు. 3-0-0. పో. పి. చార్జీ ప్రత్యేకము.

కృత్రిమములు మాచి భ్రమకొంద వలదు. మా "పుంజు" మార్కు గమనింపుడు.

అడ్రసు:- డాక్టరు. డి. యన్. జస్సాని, గిర్‌గామ్ చెనుక రోడ్డు, బొంబాయి. 4.

Madras Agents:-**Messrs. DADHA & CO., 52, Nainiappa Naick St., P. T. MADRAS.**

REGD. 1444. కారనేషన్ నియూ డైమన్డు, జాతి పుష్యరాగం, ఆర్టిపిషియల్, యిమిటేషన్ & కాస్ట్రీన్ పుష్యరాగం, రంగూన్ డైమన్డు, యిమిటేషను చక్కరసానలో తయారుచేయబడిన రొర్పుపట్టిన కెంపు, కుచ్చు, వైక్రాంతం, ఇంగ్లీషురాళ్లు మరియు అనేకవిధములైన రాళ్లు దొరకును. వెల సరసము. కోటలాను ధరలపట్టి ఉచితము.

R. ముత్తుస్వామి శ్రేష్ఠి,

మణిరత్నవ్యాపారం. పెద్దబజారుపీధి, తిరుచినాపల్లి.

హిందూస్తాన్ కో-ఆపరేటివ్ యిన్సూరెన్సు సొసైటీ లిమిటెడ్.

(స్థాపితము - 1907)

ఆములులో నున్న పాలిసీలు	రు.	7,07,69,000
జీవిత నిధి	,,	1,33,39,000
మొత్తము ఆస్తి	,,	1,57,32,000
గత అంచనాయందు ఎక్కువ మిగిలినది	,,	18,97,000
నూతన వ్యాపారము	,,	2,00,00,000

బోనసు

1932 సంll 30 ఏప్రియల్‌తో అంత్యమైన ఆయిదు సంలకు

ఎండోమెంటుభీమాపట్టాలకు	యావజ్జీవితభీమాపట్టాలకు
రు. 115/-లు.	రు. 100/-లు.

వివరములకు :—

యస్. యం. చౌదరి,

బ్రాంచిమేనేజరు, హిందూస్తాన్ కో-ఆపరేటివ్ యిన్సూరెన్సు సొసైటీ లిమిటెడ్.

"హిందూస్తాన్"-బిల్డింగ్సు,

ఆక్సినియం వీధి, మద్రాసు.

సరియైనపనకు శ్రేష్ఠతరమైన యింజను...

క్రాస్లీ

హారిజంటల్ డీసెల్ యింజను.



Type HD. of 10, 12, 14, & 16 B- H. P.

క్రాస్లీకంపెనీవారి గొప్ప ఆయిల్ యింజనులలో ముఖ్యమయిన యీ క్రొత్తచేరిక తయారు చేయబడెను. చాల తక్కువధరలలో, బాగుగా పనిచేయు తక్కువహార్సు పవరుయింజనులను ఉపయోగించుకొనజాలువారికై ప్రత్యేకముగా యీ క్రొత్తక్రాస్లీ హారిజంటల్ డీసెల్ యింజను తయారుచేయబడినది.

ఇంజనుకోల్డు స్టార్టింగ్ గలది. కొద్దిపవరుతో పనిచేయుకార్యముల కన్నిటికిని బాగుగా నక్కరకువచ్చును. ఎట్టిచౌకరకము నూనెలను వాడినను యీ యంత్రము బాగుగా పనిచేయును.

పూర్తి వివరములకు వ్రాయుడు:

CROSSLEY

High Grade

OIL ENGINES

బిన్నీ కంపెనీ (మద్రాసు) లిమిటెడ్.

సోల్ ఏజంట్లు:—

క్రాస్లీ బ్రదర్సు లిమిటెడ్,
ఆర్మీనియన్ వీధి, మద్రాసు.

ఉత్తరసర్కారులకు సబ్ ఏజంట్లు:—

పైడా చిన్న వెంకట్రామన్న బ్రదర్సు,
మిల్ స్టోర్సు, కాకినాడ.

విన్నవారికి కొంతకష్టముతోచినది హుడను' అని పీఠికకర్తలు నుడివి యున్నారు. అ ట్లెవరికి తోచునో వారికి రామరాయలయొక్క చరిత్ర సమగ్రముగా తెలియడనుట సాహసము కానేరదేమో! అయినను, కవి రామరాయల కట్టియగౌరవమును చూపియుండలేదు.

తల్లికోటయుద్ధప్రారంభమునసే కవి పాఠకునియందు భయమును, అనుమానమును, దుఃఖమును రేపుచున్నాడు.

"ఆనాడే ద్విగుణీకృతంబులట, ఆంధ్రాంతఃపురస్త్రీజన
ధ్యానంబుల్, పరిపంథి వీరవరధింకారావముల్, బహ్మనీ
భూనాథైక మతాగ్నిదీప్తులును శంభుస్వామియై రాజ్యదీ
క్షానాట్యంబులు తెల్గుభూములును జ్యేష్ఠాదేవిసంచారముల్."

మతీయు నిష్పక్షపాతియగు కవి యేమనుచున్నాడో వినుడు: వినితల్లికోటయుద్ధమ్ములు ముగియుటకు కారణము నూహింపుడు. ఊహించి —మన యాంధ్రరాజులసే వెనుకవైచుకొని మాటలాడగలరా?

"అది వికమత్యసాధ్యంబైనదే గాల్పు ఒప్పుకోరా నిజమున్నమాట
అది రామరాడ్దుర్గయాభివర్ధితమగ్ని అనినచో అభిమానమన్నమాట,
అది మతావేశమం నంకురించిన వాంఛ లేకున్న చరితమే లేనిమాట
అది పురాతనముగా నవతరించిన యీర్ష్యకాదందురా చేతకానిమాట

ఇవి భ్రమలెయైన, పాదుసా లేవు రొకట
హుడు టదియేల? తెల్గుశక్తులకు జాలి
తూలుశేల? కుట్ర లొనర్చుజోలి యేల?
పూత మదియేల తురకలు పొందుజయము."

పైన, గీటుంచిన భాగమునందలి కవియొక్క నిర్మలమైన హృదయ ప్రకటన మెంతయానందజనకమై యలరారుచున్నదో తిలకింపుడు.

యుద్ధము జరుగుచున్నకాలమున రామరాజు మధ్య బంగారు గద్దెపై ఆసీనుడై యుండెనట. ఇది యెంతటివిరుద్ధచర్య! అందులకే యావేశమున హృదయమునందలి యాంధ్రాభిమానము నణచివైచుకొనలేక, సత్యసంధుడగు కవి

"ఆపదాత్యశ్వపైనికాభ్యంతరమున
నిజకిరీటద్యుతులు తీవి సెరప, రామ
రాజు బంగారుగద్దెపై రణమునందె
కొలువు కుదిరె మాయాంధ్రుల కొంపకాల్వ"

అని మొఱపెట్టుచున్నాడు. యుద్ధమునకు పూర్వమే పెక్కుశకునములు తోచెనట. 'గజరాజు వెంటరాక వెనుకాడెనట, 'పంచకల్యాణిగుఱ్ఱము కళింది మొరనెత్తెనట, 'కృష్ణవేణీతరంగిణి స్తబ్ధమై పోయి కదలమానినదట'. కాని 'సైజపరాక్రమంబు ముసలిమేధస్సులోపల ముప్పుతలుపడు' టచే రామరాజు తెలిసికొనలేదు...పోరు ఘోరముగ సాగెను. సైందవసైనికులు తురుష్కులహీరంగులవలన క్రమముగ నశింప దొడగిరి. తనసైనికులకు తగినయుత్సాహమును పురి కొల్పదలచి, రామరాయలు యుద్ధభూమియందు బంగారునాణెములను పంచిపెట్టెను. ఇది ప్రశంసార్హమగు విషయమా? అందులకే,

"...నిధుల్ విరజిమ్ముట, తెల్గుసైనికో
త్కర మతిలుబ్ధమై ధనరతంబయియుండుటగాంచి, శత్రువుల్
తురగబలంబు నొక్కపరి దూకగజేసిరి కాలమూర్తికిం
కరులటు చెక్కుచుండ్రి తురకల్ చలదాంధ్రపదాతివర్గమున్."

అని కవి వాపోవుచున్నాడు. తుదకు రామరాయలు,

"ఆరిపోవుదీపము గప్పుమనెడిరీతి
గద్దెపైనుండి దగ్గరగా నిలచిన
అశ్వమునకయి లంఘించునంతలోన
శిరముత్రెంచిరి తెగియించి తురకబంట్లు."

కవిచంద్రుడు తనకు చేతనైనంతవరకు తగినగౌరవమునే రామరాజునకు నొసంగెను. అందులకే,

"ఎనుబదియేండ్లవృద్ధుడు, డసినేనియు చాల్పనిగర్వి, ఆహవం
బున కొలువున్న సాహసుడు, ప్రాజ్ఞుడు పూర్వము, అంత్యవర్తనం
బున మతిలేనివాడయి, విమూఢుడునై, సతతంబు గెల్పె న
మ్మిననిష్ఠురచిత్తు డిప్పుడు సుమీ గ్రహియించె స్వకీయదోషమున్."

అనినుడివి, పైన, గీటుంచినస్థలములం దాతనియెడ తనకుగల యభిమానమును విశదపరచెను. రామరాజుమృతితో "మహదాంధ్రరాజ్యసన్మానము మానముల్ కథలుమాత్రము నిల్చిన వల్లిబిల్లిగన్."

రామరాజు పల్లకీపై నధిరోహించి యుద్ధమధ్యమున నున్నకాలమున, బీజపూరునవాబగు ఆదిల్‌షాకు చెందినగజ మొకటి బెదరి, పల్లకీపై వచ్చి పడుటచే రామరాజు క్రింద బడెననియు, అంతట శత్రురాజులు వానిశిరము నఱికి, యొకబల్లెమునకు గ్రుచ్చి సైనికులందరకు జూపించిరనియు చరిత్రయందు గలదు. ఇట్లు వర్ణించుట యసంభవముగా నుండునని తలచి, కవి యొనరించినమార్పు మిగులచక్కగా నున్నది. డాక్టరు కృష్ణస్వామిఅయ్యంగా రీవిషయమునుగూర్చి కొన్నిపరిశోధనలు జరిపి, కొలదిమాసములక్రింద నొక వ్యాసమును హిందూపత్రికయందు ప్రకటించిరి. అందు రామరాయల శిరము నఱుకబడలేదనియు, అతడు ఖైదీగా పట్టుకొనిపోబడెననియు, మొదలగుమార్పులను సూచించియున్నారు. మొత్తముమీద తల్లికోటయుద్ధముతో 'ఆంధ్రసామ్రాజ్యనాటకాభ్యంతరమున చివరతెర జారిపోయిన' దనియే చెప్పకతప్పదు.

ఆనెగొందెకాపు:

రామరాజు తల్లికోటయుద్ధమున కేగకపూర్వము తిరుమలరాయని ఆనెగొందెసంరక్షణకు నిలిపిపోయెను. కాని [illegible] కోటలో రాజుమృతినిని, తిరుమలరాయడు పారిపోయెను. ఇక్కడ నిలచినట్లయిన, ఆంధ్రసామ్రాజ్యమున కిట్టి దురదృష్ట కావల [illegible] చేడిదట. ఈకార్యమును వ్రాయనప్రభు కవి [illegible] ర్థివునకై

పూరితుడైయున్నాడు. ప్రతిపద్యమునందును నిరాశ నిండియున్నది. "తెల్లుఁబువి రక్తంబందు వ్రాయింతె ప్లేచ్ఛుని దౌర్జన్యము నీదు పంద తనమున్ శుద్ధాంధ్రచారిత్రమున్" అని రోమము వెల్లివిరియ ప్రశ్నించుచున్నాడు. మఱియు,

'రాజ్యరక్షణ కాదు, సంగ్రామమందు
కలబడుట కాదు, గొందెను కాచుకొనుట
యింతమాత్రము చేయలేవేని మొదట
లేనితో నేల చెప్పగాలే వశక్తి.'

అని తిమ్మరాయని పందతనము పాఠకునకు విదిత మగునట్లు ప్రశ్నించుచున్నాడు. కొలదినేవ చేయనేరక, తిమ్మరాయడు బహుళాంధ్రావని క్షీరీతి తీరని యప్రతిష్ఠను దెచ్చిపెట్టెనో తనపాఠకునియెదుట బెట్టి కవి తనశిల్పనైపుణ్యము నేరీతి ప్రదర్శించెనో చూడుడు:

'రెండువందలగజముల కొండగొండె
విపులసామ్రాజ్యచక్రము విరిగిపడును
ఒకపిరికిపందచేతలో నొరగిపోవు
బహుశిమహదాంధ్రజనసైభవముల రథము.'

ఈపైపద్యమునందలి ప్రతియక్షరము, ప్రతిశబ్దము, ప్రతిపాదము భావోద్రేకమున నుచ్ఛ్వాసలూయుచున్నవి. ఎన్నియో పుటలలో వ్రాయ వలసినవిషయ మొకతేటగీతియం దిమిడ్చినకవియొక్క నైశారద్యము మిగుల గొనియాడదగినది. ఆశాభంగమువలన కవి యీరీతి, తిరుమల రాయని చిత్రించుటయందలి యౌచిత్యము ప్రశంసింపదగినది.

పాణిగ్రహణము:

ఈగ్రంథమునకు తుదిని వ్రాయబడిన 'పాణిగ్రహణము', 'పశ్చాత్తాపము' అనురెండుకావ్యములందును శ్రీసుబ్బారావుగారి లేఖిని భావోన్మాదమున తాండవించినది. వీనియం దూటలూరుచున్న భావములు, పాఠకుని హృదయకమలమునందు ఆనందమకరందము నుచ్ఛ్వసింపజేయుచున్నవి.

ఈపాణిగ్రహణ మనుకావ్యమునందు నాటుకభావశబ్దములు విరివిగ ప్రయోగింపబడి, వృత్త మచ్చటచ్చట మూర్ఛబడెను. తిమ్మరుసు నోట నిండను సూచించుటకొరకును, రాయలనోట వినయము సూచించుటకును వాడుకభాష ప్రయోగింపబడెను.

కళింగరాజు కృష్ణరాయని వంచింపవలయునని కంకణము ధరించినవారిలో నొకడు; కాని కృష్ణరాయలచే యుద్ధమున నోడింపబడెను. ఇందులకు ప్రతీకార మొనరింపఁదఁచి, కూఁతు రాయల కొసగి, ఆమెచే నాతని జంపింప యత్నించెను. కృష్ణరాయల కీవివాహవిషయమునాఁగ్రము జాబుమూలమున తెలియజేసెను. ఆలోచింపకయే ఆత [illegible]ను. ఈవిషయము తిమ్మరుసునకు తెలియవచ్చెను. [illegible]

[illegible]

సమదగజేంద్రకేసరియు చాటుకురంగ విలోకనప్రభా
భ్రమితముగా నృపా బిడియపడ్డది మందరిచూపు లేకయే."

అని చమత్కారముగ మందలించుచున్నాడు. తెల్లబోయిన రాజునకు, 'సన్నాహం బొకయింత లేకరిగి వస్తా మంతయున్ చూచియే' అని సలహానిచ్చుచున్నాడు. తనపౌరపాటును గ్రహించుకొని 'తప్పో, ఒప్పు, తలంపలే దది ప్రమాదంబేమొ చింతింపలే డప్పాజీ కల డన్ని యున్ సరిగనేయన్ తోడ సెల్లప్పుఘన్' అని కృష్ణరాయ డప్పాజీయెడ తనకుగల గాఢాభిమానమును వెలువరించెను. తగిన కట్టుదిట్టములతో రాయలు "గజపతిపురి, జొచ్చినాడు పెండ్లికి సర్వశోభనముగ."

గజపతి తనమంత్రునకు ముందే జాగ్రత్తచేయవలచెను. కాని తన భర్తను చంపుట కామె యంగీకరింప లేదు. ఆశాభంగమున గజపతి తన మంత్రు నొకప్రశాంతస్థలమునకు గొనిపోయి,

"గజపతియింటిలో పులిముఖంబున గోవుజనించె నేటి క
క్కజముగ, నిన్నసే మగడుకట్టినతాళికి తండ్రిమాట క
ట్టుజబలోవు నీరకపుహంతరు పుట్టుటకంటె రాయొ, ర
ప్పా జనకము లేరయినపుట్టిన సంతస మందియుందునే!"

అని తనమాధుర్యమును వెలువరించినాడు. ఆతనిహృదయమునం దల జడి కలిగినది. 'నేపడిన యుద్ధపరాభవ రోమహేతిమచ్చండతరార్చు లార్తునని సంబర మందితిగాని యింటిలో నుండినశత్రువుఁ దెలియ నోపని యంధుఁడనైతి నేటికిక' అని యున్మాదమున కలువరించెను. కృష్ణరాయ డెనిన, ఆతనికి, ప్రక్కలో బల్లెమైనాడు. మీదుమిక్కిలి హంతురిపలుకు లాతనిహృదయమునం దంకురింపలేని యాంతర్మథనమునుచ్ఛ్వసింపజేసెను. తనపుత్రిక తనకడ కీరీతి రాఁబలయునట:

"నాయన తీర్చుకొంటిని బుణం బిడి శత్రుని మస్తకం బివే
తీయనివెచ్చనెత్తురులతెట్టెలుగట్టినచేతిప్రేమ్మిదే
కాయపుసందుసందున వికావికచేసినబాకు దీనితో
పోయినప్రాణముల్ తమకమూల్యపుకానుక లంచు పల్కగన్."

తనకడ కారీతి పుత్రిక వచ్చి తన కానందమును గూర్చవలయునట! ఎంతటి ఘోరకృత్యమున కాయబలను ప్రోత్సహించెనో తిలకింపుము! ఆట్టిబెట్టితపులుకులు తనచెవిని బడినంతనే, చేయునది లేక,

"మొగము త్రిప్పెను రాయలమోముకత్తె
క్రొత్తపెండ్లిహంతురు, శాంతిగుణము రూపు
వోలె నిల్చి, తండ్రికరము ముడిచి పట్టి
నట్టి చురకత్తి తనచేత నట్టెలాగి."

"మగడనుప్రేమభావ మభిమానము నీకయి పీటిబుచ్చి నీ
పగ యడగింతు ఆపయినపట్టినిచూడవు నేడె బంధముల్
తెగియెను నీకు నాకనుచు దివ్యఖండ తటిల్లతాధగ
ద్ధగల వెలింగిపోయె ప్రమదామణి తండ్రియె అద్భుతంపడన్."

సైన, గీటుంచిన పద్యపాదము లెంతరమణీయముగ పాందుపరుప బడినవో పాఠకులే యూహింపవలయును. గజపతిపుత్రిక యప్రతిష్టకు గురికాకుండునట్లు కవి ప్రయత్నించెను. ఆమెయందలి సౌజన్యమును నిరూపించి, మరల కొంతవరకు పితృభక్తియుతురాలని నిరూపించుటకే తండ్రియాజ్ఞ సెంతమో కష్టముమీద సెరవేర్చుట కొప్పుకొనినట్లు ప్రదర్శించెను. ఆశ్చర్యకామందిరమున, 'ప్రేమస్థానకాలింగసూతదయాపాంగనిలోకన ప్రసరమాత్రత్యక్తకాశిన్యి' మను రాజు, పాన్పుపయి పరుండియుండినపుడు, జనకుని యభిమతమును సెరవేర్చ ఎట్టులో లేచి, శాటిబిగించి, 'అంతరవ్యగ్రన్ మొద్దయినట్టి లోప్రణయమోహములన్ దిగజార్చు' కొనినది, గజపతిరాజుపుత్రిక. 'నిద్దుగమంపులోన భయనించెను రా' జనుకొనినది; 'తలకడమున్నె గుస్తముగ దాచినకత్తిని తీసికొన్న'ది; 'దోసిలియొగ్గి ప్రియాంఘ్రి పద్మముల్ తలపయి హస్త' కొనినది; బకనిమిషము ధ్యానమున రించినది.....'మరునిమిషంబులోన పిడిమాత్రము నిల్చినకత్తి రాజుపేరురమున నాటుకోవలసియుండెను'—కొని

"కత్తిపోటులతో చంపగా నలేల
కుపితతావకాలోకనకుంతములనె
గ్రుచ్చి హింసింపలే కయ్యకొరకు పడిన
శ్రమము వృథయయ్యె అప్పాజిశక్తి యిద్ది"

అని పలుకుచు రాజు లేచి కూర్చుండెను.....అనుకొనినట్లే యైనది—చేసినది మహాపరాధము—భారతనారీలోకమునం దిట్టిపనికి సమకట్టినవారు మందునకేని లేరు. ఆమె ప్రియుని వదనారవింద మెట్లు తిలకింపగలదు? అందులకే "పార్థివుకరద్వంద్వంబునన్ మూర్ఛ లోయెను కాంతామణి పాపపంకిలకళంకీభూత సౌహార్దితన్."

ఈఘట్టమునందు, కవి, పాఠకుని ప్రతిక్షణము తన్మయునిగా నొనరించెను. పైన, గీటుంచినవాక్యములు హృదయము నుట్టిపాత లాపుచున్నవి. శ్రీ సుబ్బారావుగారు తమమనస్సునెంట తమపాఠకునిగూడ పరుగెత్తింతురు. ఈరీతి వారుచేయగల్గుటకు వారివిచిత్రపద సామగ్రియే వారికి సాయపడుచున్నది.

కొన్నిదినములకు రాయలును, గజపతిపుత్రికయు సాయం వాహ్యాళి కేగినపుడు తిమ్మరుసు నోటినుండి 'గజపతియింటిలో పులి ముఖంబున గోవుజనించె నేటి కక్కజముగ అంగుక తెలుగుకాంతుని నవ్వులతేత తెల్పుటంబుజములు మోముపై విరియ్రూచిన' దంచు వినబడెను. ఆపలుకులు దంపతులచెవులబడెను. ఆత్మకథను మరువ దిక జనమంచు ఆంధ్రరాయలు, రాణియు మురిసికొనుచు పోయిరి. వారి యప్పటితన్మయత్వ మెట్టిదో, పాఠకుని తన్మయత్వ మెట్టిదో!

పశ్చాత్తాపము:

కృష్ణరాయనికుమారుని తిమ్మరుసు చంపినందున, రాయలు తిమ్మరుసుకండ్లు తీయించి, తిండి నీ రీయక చంపినట్లు, తరువాత రాజునకు నిజముతెలిసి, పశ్చాత్తాపపడి మనోవ్యాధితో మరణించినట్లు అనుశ్రుతముగా వచ్చుకథయే దీని కాధారమని నుడివియున్నారు. 'ఆంధ్రచారిత్రచతురానన' బిరుదాంచితులగు శ్రీచిలుకూరివీరభద్రరావుగారి 'తిమ్మరుసు' అనుగ్రంథమునందును ఈవిషయమునకు తగినయాధారములున్నట్లు గన్పడచలేదు. 'తీర్థవిజయనగరచరిత్ర'కారులగు కుందూరి ఈశ్వరదత్తు (బి. ఏ.) గారీవిషయమును కేవలము పుక్కిటిపురాణ మనుమన్నారు. కొందరు చిన్నాదేవిసోదరుడే కృష్ణరాయనిసుతుని పరిమార్చి తిమ్మరుసుపై నేరము మోపెనని తలచుచున్నారు. ఈచర్చతో ప్రస్తుతము మనకుపని లేదు. కవిచంద్రు డిచ్చట ప్రస్తరించినవిషయమే మనపరిశీలనమునకు వేచియున్నది. ఇందు తిమ్మరుసుమంత్రియొక్క సుశీలము, కృష్ణరాయని యమాయకత్వము కరతలామలకమువలె గన్పట్టుచున్నవి. ఇరువుర కట్టియప్రతిష్ఠయు లేకుండి, కవి తనరచనాచాతుర్యమును విశేషపరచెను.

ఈకావ్యారంభము మిగుల రమ్యముగ నుండి, పాఠకుని చకితునిగా జేయుచున్నది. ఆంధ్రసామ్రాజ్యనియంతయగు తిమ్మరుసు రాయల పేరోలగమున, న్యాయమూర్తులమ్రోల బందీగా తీసికొని రాబడి విచారింపబడుచున్నాడు. అతడు సామాన్యమానవుడు గాడు.

"తనమోచనామగ్నతను చూపుసూనము పరరాజుహృది నాటు [బాకుపోటు,
తనహర్షవివశత్వమును చూపు చిరునవ్వు తెనుగురాజుకిరీటమునకు [వన్నె,
తనసంశయమ్మురీతిని చూపు తలయూపు తర్కాలజయవిరుద్ధమ్ము [ఫలము
తన నిరుత్తరభావమును జూపుమాంద్యము అవసరానవసరి మరయు [చర్య

తనమహామూర్తి తెల్గుమేధావిశేష
పరిణతిశ్రీని పండిన పంటగాగ
తెలుగు సచివుడు"

నేడు తనకొలువుముందు 'రాజశిశుహత్యకై అపరాధిగా' కొనితేబడినాడు. ఇట్టిమహామహుని నేరీతి శిక్షించునో యని వేల కొలదిప్రజలు సభాభవనమున కరుదెంచిరి.

విచారణ ముగిసినది. న్యాయమూర్తులు,
'తిమ్మరుసు హత్యచేసినదే నిజమ్మ
టంచు సాక్షులు మమ్ము నమ్మించినారు
రాజశిశుహత్య తుమియించరాని నేర
మందు కను శిక్ష బలవంతమైన చావు.'

అని తీర్పుచెప్పిరి. 'తెలుగురా జదె శిక్షవిధించినాడు.' కారాగారమునకు గొనిపోబడుచున్న మంత్రిని గాంచినపుడు జనులు 'కావలయు నన్న రాజ్యముకై నిసుంగుప్రాణముల తీయగాసేల? పార్థివునకా

నీళ్లుతోడడా?' అని వెక్కి-విధముల తలపోసినట్లు లోకప్రవృత్తి వెరిగినకవి వర్ణించుచున్నాడు.

కారాగారమున తిమ్మరుసుపడిన పశ్చాత్తాప మపారము. ఇచ్చట పాఠకుడు కంటతడిపెట్టకపోడు. కవివర్యుడు తిమ్మరుసు ఆంధ్రసామ్రాజ్యమున కొనరించిన మహోపకారమును చిత్రమనోరీతిని అతనిచేతనే పలికించుచున్నాడు. "పెంచితి, పెద్దజేసితి, అభీప్సితసిద్ధికి జీవనాయ లర్పించితి మున్న దాక" అను తిమ్మరుసుపలుకులు వెనిని బడినంతనే, కృష్ణరాయనిపై పాఠకుని కంతియొకనిక కలుగకపోదు:

"ఇటవికి నీటికిన్ వడలుకొంటి బుణంబు, కనుల్ కృపాణదు
స్పాటిమల్, మనస్సు వివశం బొకచేయనిసేరుపున్ విధిన్
మాటలు తొట్రిలున్ తలపుమాత్రము నీపయి లగ్నమైన దీ
పాటికినైన ప్రాణములు బాపుము గోపకులాంగనా స్మరా!"

అనుపలుకులు హృదయమును క్రుంగదీయుచున్నవి. తనకు గలిగిన యాప్రతిష్ఠకు వగచి కుడువ కూడులేక, త్రాగ నీరులేక, చూడ కనులులేక, కారాగారమున,

".....తిమ్మరుసయ్యగారు
కటకటాలకు చేతులు కలియ బట్టి
మొండివారిన దేహమునుండి వెలికి
ప్రాణములుపోనిదురవస్థ పరితపించి
నాల్గురోజులు చెరలో నానాథవోలె
చితికి కృశియించి మూర్ఛిల్లి త్యజించె తనువు."

కన్నుల నీరుగ్రమ్మ పాఠకుడు తలయెత్తుచున్నాడు. 'తనహర్షవివశత్వమును చూపు చిరునవ్వు తెనుగురాజుకిరీటమునకు వన్నె' యని ప్రశంసింపబడిన రాజనీతివేత్తయు, సర్వజ్ఞుడును అగు మంత్రిశేఖరునకా యిట్టిదురవస్థ తుదినికలుగుట!

తిమ్మరుసుమరణానంతరము, ఏదియో వ్యక్తి రాయలకసుల ముందు తిరుగుచు "క్షేమమ నీకు నీప్రజల్ తిన్నగ నుందురా? సరిగ దిద్దుదువా నృపనీతిధర్మముల్?" అని ప్రశ్నింపదొడగెను. తూలిపోవుచు, మనోవ్యాధిచే కృశించిపోవుచున్న రాజును,

"ఈరక్తపుంజొట్టు నెవరు పెంచి రటన్న 'అప్పాజి' యనురోజు
లరసికొనుము,
చనిపోవు తండ్రి యెవ్వని కప్పగించె నా 'అప్పాజి' కనుమాట
లరసికొనుము,
ఆమహాసామ్రాజ్య మంతనీగెల్పనాన్ 'అప్పాజి' భక్తియం
టరసి కొనుము,
ఆమహారాణిపెండ్లాడినప్పట్టన 'అప్పాజి'యుక్తియం టరసికొనుము"

అని యాయుక్తి ప్రశ్నింపమొదలిడెను. రాజు మంచముపట్టెను. ఇంతలో నిజము బయటపడెను; తిమ్మరుసు నిరపరాధి యని తెలియవచ్చెను. రా జీవృత్తాంతమును వినెను; పాన్పుపైనుండి లేచి, కనుల ముందు నటించుచున్న మూర్తివైభవునకు తలత్రిప్పి, "తండ్రి మొక్కకొనెద, నన్నుమింపు మిక కోపము మానుము, దోమకున్న వారికి తగుశిక్ష నీవె పానరించితి వాత్మను చీల్చినావు పో" అని వినయము వెల్లివిరియ వాపోయెను.

మనోవ్యాధిచే రాజు గతించెను. చనిపోవుటకు కొలదినిముసములకు పూర్వము,

"బాకీచెల్లిన దీమహోకథను చెప్పంజాలువా రెవ్వరున్
నాకేతప్పను కట్టిపెట్టరు, సమానంబైనశిక్షగతిన్
నీకుకా నాకును చావు సంఘటిలె"

నని అతడు తృప్తిపడినాడు.

ఎవరికిని అప్రతిష్ఠ లేదు. పరులపలుకులే ఇట్టిసంఘటనమును గూర్చెను. ఇట్టివిషయము నీరీతి ముగించిన కవివర్యుని సామర్థ్యము మపారము.

"మాంపీజ్ క్షేత్రము" లో సుబ్బారావుగారు:

ఒకగ్రంథమును వ్రాయునపు డందలికథావస్తువున కనుగుణముగ తనహృదయము నుద్దీపింపజేయుచు అందు కలిగిన యావేశములో తానొకడై కథను నడుపుపట్టుల నిర్వహించగల్గినవాడే మహాకవి. ఒకే కథావస్తువును, ఇరువురు కవులు వేరువేరుగ్రంథములుగా వ్రాసినచో, రెండు గ్రంథములును, కొంతవరకు కూర్పునేర్పునందును, పదసామగ్రియందును తప్ప తక్కిన విషయములయం దొకేరీతిగ నుండిన నేమి లాభము? అట్లుండెనేని కవులు తమ వ్యక్తిత్వమును తమగ్రంథము లందు జొప్పించుటకు లోకమునకు వెరచిరని యనవలసివచ్చును. తమ వ్యక్తిత్వమును వెల్లడించుటకు కథావస్తు వెప్పుడును అడ్డు రానేరదు. తమ నిజోద్దేశ్యములను వెలువరించుటకు, కవి కందవకాశము లభింపక పోదు. మొత్తమ్మీద మన తెలుగునాటియందు, ఆధునికకాలము నందు వెలువడుచున్న గ్రంథములలో రచయితయొక్క వ్యక్తిత్వప్రదర్శన మంతగా కనబడుటలేదు. అట్లు వ్యక్తిత్వమును తమకవనము నందు పాదుకొల్పినవారు ముగ్గురు నల్గురుకన్న వెక్కువగా లేరు.

ఆంగ్లవాఙ్మయముయొక్క ప్రాబల్యమువలన నెన్నియో క్రొత్త విషయములు మనభాషలోనికి వచ్చియున్నవి. ఏకారణమునకో, ఆంగ్లవాఙ్మయమున పీనుమిగిలిన పండితప్రకాండుల గ్రంథములందు తొణికిసలాడుచున్న Individualism, అనగా వ్యక్తిత్వమును (లేక మూర్తిమత్త్వము, లేక పృథక్త్వమును) మనవార లెందులకో యల వరచుకొనలేదు. ఈ Individualism ప్రథమమున ఫ్రెంచిదేశమునకు చెందిన టిల్లేయనువానిచే ప్రతిపాదింపబడెను. క్రీ. శ. ౧౬-వ శతాబ్దమునుండి వ్రాయబడిన గ్రంథములం దిది కానవచ్చుచున్నది. ఆంగ్లకవిపుంగవులను మిల్టను, స్పెన్సరు, షేక్స్పియరు మొదలగు వారి రచనములయందు కరతలామలకమువలె నిది గన్పట్టుచున్నది. ఫ్రెంచిదేశమునకు చెందిన మాన్టజిన్ (Montaigne) వ్యక్తిత్వము యొక్క యుత్కృష్టతను వెక్కివిధముల ప్రశంసించియున్నాడు.

"నన్ను నేనే వర్ణించుకొనెదను. శాస్త్రజ్ఞానచక్షువును నాలోనికే త్రిప్పుకొని నన్ను నేనే పరిశీలించుకొనెదను. నాగ్రంథములు వాతో నేనీభూతమైయున్నవి. నేనును, నాగ్రంథములును ఒక్కటేబాటవెంట నొక్కరీతిని నడయూడెదము. లోకము నన్ను తెలిసికొనవలచిన నా గ్రంథములను తెలిసికొనిన చాలును. తన్ను దానే తెలిసికొని, తన్ను దా చిత్రించుకొనుట మానవుకు ప్రపంచమునందు చేయు ఘనమగు పనులలో నొకటి. నేను లోకమున జీవించియుండునది కొలదికాలము మాత్రమే. ఈకాలమునందు నాజీవితానుభవమును గ్రంథములందు వెలయించి, దానియమూల్యతను లోకమునకు వెల్లడించుచున్నాను" అని యతడు నుడివియున్నాడు. అందులకే Individualism న కంతగౌరవము చేకూరినది. మనపూర్వకవులను తిక్కనమొదలగువారియం దిది గన్పట్టుచున్నది. ఇప్పటికవులకున్నయవకాశములు వారి కప్పుడు లేవు. వారు, అనువాదములత్రోవలో పడిపోయినను సమయమువొరకినచో తమ నిజాభిప్రాయములను వెలువరింపకపోలేదు.

ఆధునికాంధ్రకవుల కెన్నియోవిధములనునవకాశములు గలవు. తమవ్యక్తిత్వము (Individualism) ను తమరచనములందు వెలువరించుటకు వెనుకంజ వేయకుండుటయే సమంజసము.

'హంపీక్షేత్రము'ను చదువువారు, కర్త నెపుడెఱుంగకున్నను' అది యొకయువకునిచే వ్రాయబడినదని తప్పక గ్రహింతురు. గ్రంథము నంతయు పరిశీలించిన ప్రతిపద్యమునందును, ప్రతివాక్యమునందును ఏదియోయుత్సాహము వెలువరింపబడినట్లే తోచును. గ్రంథకర్త తన వ్యక్తిత్వము నీగ్రంథమున చక్కగా వెలువరించెను. అతడు లోకమేమనుకొనునో యని వెనుకాడలేదు. అతడు కవి; నిరంకుశుడు. అతని కలమున కేదియు నడ్డురానేరదు. సుబ్బారావుగారిని వెలిసికొనవలయునని 'హంపీక్షేత్రము' నొకింత విమర్శకదృష్టితో చదివిన చాలును.

సుబ్బారావుగారు ఆంధ్రోద్యమముపట్ల మిసుల నభిమానమును జూపెడివారు. ఆంధ్రదేశమనినను, ఆంధ్రభాషయనినను వారి కారవ ప్రాణము.

"పొంగిపోయినయెడదలో పుటముపెట్టి
రసులజొచ్చెను మాదుసామ్రాజ్యనాళ
నంపు తలపులు"

అనిప్రథమమునసే వాపోవుచున్నారు. పూర్వకాలమునందలి యాంధ్ర శిల్పులు నిర్మించిన 'సుడిగోపురంబులు సభాస్థలులైనవి కొండమీచ్చు గుంపుల' కని వ్యాకులతను విశదపరచుచున్నారు. ఆంధ్రవైభవము పూర్తిగ నశించినట్లు వారికి నమ్మకము లేదు. ఏనాటికైనను మరల నాంధ్రాభ్యుదయమునకు తగినవసతులు గలవనియే వారినమ్మకము. ఈయుద్దేశ్యమును సూచించుటకే తెలుగునర్తనశాలలో నేదియో రేగిపోక, చెరగిపోక నేటికిని నిలచియున్నవని వచించియున్నారు. విద్యారణ్యస్వామివారిని వీరు ప్రశంసించుట కాదికారణము 'తెల్గు భువనప్రళయంబున కడ్డుకట్టవేసిన మహనీయమూర్తి' యనియేకదా! ఇట్టిది వీరి యాంధ్రాభిమానము.

వీరు, ఆంధ్రుల కపకీర్తి వచ్చిన సహింపజాలరు. రామరాయలు తళ్ళికోటకడ ప్రవర్తించినవిధము వీరికి నచ్చలేదు. అందులకే హృదయమునందలి యావేశము నణచికొనజాలక, ఆంధ్రాభిమానమును చంపుకొన నేరక, తళ్ళికోటయుద్ధమువలన విపులాంధ్రావనికి గలిగిన యపారనష్టమును మరచిపోనేరక "రామరాజు బంగారుగద్దెపై రణమునందె, కొలఁదుకుదిరె మాయాంధ్రుల కొంపకాల్వ" అని భావోన్మాదమున పలికిరి.

శ్రీ సుబ్బారావుగారు యువకులు. వారిదేహమునందు వెచ్చని శక్తము ప్రవహించుచున్న దినములందే వారీగ్రంథమును వ్రాసిరి. తిరుమలరాయడు రెండువందలగజముల వెడల్పుగల కొండగొందెను కాపాడనేరక పారిపోయి, ఆంధ్రరాజ్యరామ కంతులేనివైభవ్యమునుగూర్చినాడని వినినంతనే, వారిహృదయము పొంగిపారలినది. తామే యాదినములలో బ్రతికియున్నచో తా మాసెగొందెను కాపాడియుందుమని సుబ్బారావుగారు తలచిరి. నిజముగా నాత డట్టిశౌర్యవంతుడే! ఒకసారి బందరుహోస్టలులో, హోస్టలుగోటుమూసి, మడత మంచపు ఇనుపచువ్వ చేగొని నాలుగువందలరౌడీల నడ్డగించిన శూరుడు. ఒకవైపు పాంధ్రరాజ్యమునకు కలుగుచున్నస్థితి, వేరొకవైపు తెనుగువీరుడు పారిపోయినాడే యనెడి నిరుత్సాహము, వేరొకదిక్కు ఆసెగొందెను రక్షించుటలో నున్నచులుకదనము సుబ్బారావుగారి హృదయము నొక్కసారి కలచివైచినవి. అందులకే,

"రెండువందల గజముల కొండగొంది
విపులసామ్రాజ్యచక్రము విరిగిపడును."

అని యుద్రేకముతో పలుకుచున్నారు. 'మొదట లేనితో నేల చెప్పగాలే వళ్ళికి?' 'చావకయే కృతమైనలేకయే' 'నీల పారిపోవలసివచ్చెనని తిరుమలరాయని ప్రశ్నించుచున్నారు. 'చేయికి చాలుపో తెలుగువీరు డొకం' డని వారిధైర్యము.

ఒకింతప్రాయమునిగిలినకవినోటివెంట నిట్టిపల్కులురచ్చునా? తరుణప్రాయమునందలి హృదయావేగమున్నకిది చక్కని నిదర్శనము.

సుబ్బారావుగారికి భారతీయకర్మలయందు నమ్మకము, అభిమానము కలవు. 'నైదికకర్మలౌకికక్రేరణమయ్యె మంత్రవిధులే గద నిత్యము వృద్ధిమూలముల్' అని 'రాజ్యప్రదానము' నడివియున్నారు. శ్రీనాథుడు, 'హింమామతోద్ధరణోదాయవికాస చాలితాధ్యాత్మప్రచారములకు' మనసుపడియే ప్రౌఢరాయల మంది రమున నడుగుపెట్టెనట. మఱియు తిరుమలరాయడు ఆసెగొందెకడ పారిపోయినందులకు, కవి, 'శాపంబుచేత నాశనమైన దనరోయి అటువంటిశక్తి నేడరుదుగాన', 'గ్రహచారవశము సంగతి నమ్మ జాలరు, కలికాలమందు రిక్తమది గాన' అని పలికి వానియందు తమకుగల యభిమానమును, నేటికాలమున నవి పరిగణింపబడనందులకు దుఃఖమును వెలువరించిరి.

పురాణములకు, చరిత్రలకు విశేషభేదము లేదనియే వీరిమతము. వీరికి పురాణములు కల్పితములు గావు.

"రామయ్య మర్కటరాజుతో భాషించుచుట్ట రాయలవారి కోటకొమ్మ"

.....

"ఈశీర్ణకుగ్రామ మేమిమాపించునుతెనుగురాజు పంపిన యశస్సు"

అనుపద్యములు వీరు పురాణములకును చరిత్రకును వింతగా సమన్వయమును గూర్చుపద్ధతిని విశదముచేయుచున్నవి.

"ద్రోణులు లేరు భీష్ములను లోచరు..."
"బభ్రువాహనుడయ్యపై నెత్తిగెల్చుట
యాగాశ్వమునకు పోరాడుకొనుట
....."

మొదలగుపద్యములు వారికి పురాణములందలి యభిమానమును వ్యక్తపరచుచున్నవి.

శకునములనిన వీరికొకింత సమ్మకము లేకపోలేదు.

"కృష్ణవేణీతరంగిణి స్తబ్ధమై పోయి
కదల మానిన జాడ గాంచలేదు"

అనుపద్య మిందులకు నిదర్శనము.

కొలదివయస్సునందే భూదేవికి భారమైపోయినను, సుబ్బారావు గారు లోకప్రవృత్తిని అప్పుడే చక్కగా గ్రహించిరి. అందులకే 'ఈ మనుజకోటి స్వభావమునార్చుకోదు; దుర్భరముగదెప్పపోయును ప్రపంచక నైఖరులెల్ల చిత్రములే' అని నుడివియున్నారు. వేరొకచోట, తిమ్మరుసుచే పరాత్పరుని ధ్యానింపజేయునపుడు, "విధినీతలక్రిందొనరించలేవు నీవైనను, మంచిచెడ్డలు స్వయంకృతములే అనుభూతిముక్తములే" అని పలికించి తనువిజ్ఞానమును వెలువరించియున్నారు.

ఇన్నివిధముల సుబ్బారావుగారు తమపాత్రలకు తమయుద్దేశ్యములను వెలువరించిరి.

'హంపీక్షేత్రము' నందు పాత్రలచే మేలుమేలనిపించుకొనగలవారిలో వీరమనీ డొకడు. తిమ్మరుసు, కృష్ణరాయలు మొదలగు వారి పాత్రపోషణలు మిగులచిత్రముగ నున్నవి. గ్రంథవిస్తరభీతిచే వానిని ప్రస్తుతము విమర్శవలసివచ్చినది.

ముగింపు :

శ్రీసుబ్బారావుగారు మరికొన్నివత్సరములు జీవించియున్నచో నెట్టి యుద్గ్రంథములను వెలువరించియుండెడివారో యని పాఠకుడు గ్రంథమంతయు చదివినతరువాత వేడినిట్టూర్పును విడువకపోడు.

సుబ్బారావుగారికవితకు రీతియున్నది. అది వైదర్భియని వీరికవికర్తలు నిర్ణయించిరి. అందులకే వీరికావ్యము తిక్కనవరకములోనిదికాకేరదు.

ఈగ్రంథమునందు శబ్దాలంకారము లచ్చటచ్చట గలవు. అర్థాలంకారములును గలవు. అవి శ్రమపడితెచ్చినవి కానందున కావ్యమున కలంకారమును గూర్చుచున్నవి; అవి యాకేళమువెంట కవి కొరుకలేకయే వచ్చుటచేత మిగుల రమ్యముగ నున్నవి.

"వైరికుంతములు నైరి, కాంతలకుంతలములు
కృత్తములుగా గణించి పొంగిరట ప్రజలు."
"ప్రపంచకనైఖరులెల్ల చిత్రములే."

మొదలగువానిని ఉదాహరణములుగా తీసికొనవచ్చును. వీరికవనమునందు క్రమాలంకారములు చాల గలవు. మరియు

"దుర్గపట్టణం బెండినయేటిదిబ్బవలె
సెట్లిటు బీటలు విచ్చిపోయెనో!"
"నీలిమబ్బుల నిగనిగలాడు సోయగము"
"తెలిమబ్బుల గబగబనడచులాఘవము"
"మబ్బుదివ్వెలకు తళతళలాడెడి తళుకు"
"వర్షాభ్రములకు జిలుజిల్లు మనిపించు చలువ"
"పంపాసరస్సులోపలతెతరగలోవిరుపుకన్పింప వీనేళగూడ"

మొదలగు పద్యపాదములు ధ్వనిసహితములై, కవివర్యుని ప్రకృతిపరిశీలనాసైపుణ్యమును తెలియజేయుచున్నవి.

ఈ కావ్యమునందు,

"తెలుగుకవిరాజు రాయలకొలువుముందు
చరణమును మోపె సభయు నిశ్శబ్దమపుడు."
* * * *
"తెల్లనిభువి రక్తమందు వ్రాయింతె వ్లేచ్ఛుని దౌర్జన్యము?"
* * * *
"గౌతమీగర్భపంకం బెండబెట్టినచాతుర్యశౌర్యవర్చస్సుమెలుగు"
* * * *
"తెలుగురా జొడె శిక్షవిధించినాడు
తిమ్మరుసు మోము రాజుకై త్రిప్పలేదు."
* * * *
"మొగము త్రిప్పెను రాయల మోజుకత్తె"
* * * *

మొదలగు వాక్యములు హృదయము నుద్దీపింపజేయగల్గునవి చాలగలవు.

'అనేకగుణము లీచిన్నపాత్రములో నున్నవి. ఇందందు శబ్దగుణదోషములును కలవు. అవి చాలాస్వల్పములు: మహారాజు, కలబడే, నాస్తికుడు మొదలైనవి. పరజాయనుశబ్దమొకటి మాయనప్రయోగించెను. ఇది అన్యదేశీయము. దీనికే శిష్టకృష్ణమూర్తికవి పరజాయని ప్రయోగించెను. ఇది పుర్దాశబ్దభవము. ఈదోషములు బహుసుగంధమైన ఈకావ్యములో పట్టింపుకు రావు. 'ఏకోహిదోషోగుణసన్నిపాతే నిమజ్జతి'. అనుపీఠికకర్తలవాక్యములు చేర్కొనవగియున్నవి.

ఏమనుకొనిననేమిలాభము? రిక్కరాలిపోయినది. దానికై పరితపించుచు మిగిలినను మరల దొరకుననునాశలేదుకదా!

గురులఘు స్వరూపము

జాస్తి వేంకటనరసయ్య



గురులఘునిర్ణయము ఛందశ్శాస్త్రమునకెల్ల మూలమనువిషయ మందఱికిఁ దెలిసినదే. గణములకూడి కచేఁ బద్యము లుత్పన్నమగునని యు, గణములుకూడ గురులఘుసంయోగముచేతనే యేర్పడునని యుఁ దెలిసియేయుండును. ఇట్లు ఛందశ్శాస్త్రంబునకు మూలభూతంబు లగు గురులఘువుల స్వరూపమును గూర్చి విమర్శించునపుడు శీఘ్రముగా విషయములు గొన్ని బుద్ధిగోచరములు కామించేసి చిక్కులు సంభవించుచుండుట సహజము. కొంచెము లోతుగా నాలోచించినచో యథార్థస్వరూపము తెలియకపోదు. గురులఘుస్వరూపంబును గూర్చి నాకుఁ దెలిసినవిషయములఁ గవిజనాశ్రయలక్షణప్రకారము గొన్నింటి వివరించెద.

"ఒక్కమాత్ర లఘువై ద్విమాత్రకము గురువయ్యెన్" అని కవిజనాశ్రయంబున భీమకవిగారు గురులఘువులకు లక్షణముఁ జెప్పిరి. అనఁగా నొక్కమాత్ర గల వర్ణము లఘువనియు, రెండుమాత్రలుగల వర్ణము గురువనియు నర్థము. కడవ, తలుపు, వనిత- ఇత్యాది పదంబులందలి వర్ణములెల్ల నేకమాత్రకంబులై పైలక్షణముచొప్పున లఘువు లగుచున్నవి. ఇట్లే బాలుఁడు, కాయ- ఇత్యాదిపదంబులందలి దీర్ఘాక్షరంబులు ద్విమాత్రకంబులై గురువు లగుచున్నవి. కాని చెలఁగున్, వనితన్ ఇత్యాదులందలి గున్, తన్ అను నక్షరంబులు సంయుక్తాక్షరపూర్వవర్ణతుల్యంబులే కావున గురువు లైనను ద్విమాత్రకములుమాత్రము కాకున్నవి; వ్యంజన మర్ధమాత్ర యను న్యాయంబున సార్ధమాత్రకంబు లగుచున్నవి. మఱియు 'అనఁగాన్' అనుచో 'గాన్' అను గురువు సార్ధద్విమాత్రక మగుచున్నది. ఇట్లే ప్లుతముగూడ త్రిమాత్రక మైనను గురువే యగుచున్నది. కావునఁ గవిజనాశ్రయలక్షణముప్రకార మేకమాత్రకము లఘువనుటలో దోషంబులు గనుపింపకున్నను ద్విమాత్రకము గురువనుటలో నవ్యాప్త్యతివ్యాప్తులు పెక్కులు గనఁబడుటంజేసి పైలక్షణము సర్వత్ర వర్తింపనేరదనియు, ఒక్కమాత్ర గల యక్షరము లఘువనియు, నంతకంటె నధికముగల యక్షరము గురువనియుఁ జెప్పనొప్పనని జయంతి రామయ్య పంతులుగారు కవిజనాశ్రయపీఠికలో వివరించియుండిరి.

కాని యీనిర్ణయముకూడ సరిపడుచున్నట్లు తోఁచదు. పంతులుగారి నిర్ణయముప్రకారము చెలఁగున్, వనితన్-ఇత్యాదులందలి గున్ - తన్ అనునవి సార్ధమాత్రకంబు లెట్లగునో తెలియకున్నది. వ్యంజన మర్ధమాత్ర యను న్యాయమున గున్ (గ్, ఉ, న్.) అనుదానిలోని వ్యంజనద్వయ మేకమాత్రకమయినను ఉకారముకూడ నేకమాత్రకమై, యయ్యది మొత్తము మీఁద ద్విమాత్రక మగుచున్నది. ఇట్లే తన (త్, అ, న్.) అనునప్పుడుకూడ ద్విమాత్రకమనియే గ్రహింపవలయు. మఱియు 'అనఁగాన్' అనుదానిలో 'గాన్' అనునదియు, దీర్ఘమునకు రెండుమాత్రలు, వ్యంజనద్వయమున కొకమాత్రయుఁ గలిసి త్రిమాత్రక మగుచున్నది. కాని పంతులుగారు చెప్పినట్లు సార్ధద్విమాత్రక మగుట లేదు. ఇట్లే యేకమాత్రకములగుటచే లఘువులని నిర్ణయించిన వనిత, కడవ-ఇత్యాదులందలి వర్ణములుగూడ వ్యంజనమర్ధమాత్ర యను న్యాయమున సార్ధమాత్రకము లగునుగాని యేకమాత్రకములు గానేరవు.

వీనినిబట్టిచూడఁగా నజ్వోశిష్టములుకాని వ్యంజనము (పొల్లుహల్లులు) లర్ధమాత్రకము లనియు, నజ్వోశిష్టములయినచో నావ్యంజనములకు మాత్రాగణన

యుండదనియుఁ బంతులుగా రభిప్రాయపడినట్లు తోఁచుచున్నది. లేకున్న 'వనితన్' అనుదానిలో వకార మేక మాత్రకమనియు, 'తన్' అనునది సార్ధమాత్రకమనియు గ్రహించుటకు వీలుండదుగదా?

"ఒక్కమాత్రలఘువై ద్విమాత్రకము గురువయ్యెన్" అనులక్షణముచొప్పనను, వ్యంజన మర్ధమాత్రయను న్యాయమునను గురులఘుస్వరూపము నిర్ణయింపఁదలఁచినచో నవ్యాప్త్యతివ్యాప్తిదోషంబులు రాకమానవు. ఏకమాత్రకము లఘువని చెప్పినచో వచ్చు నవ్యాప్త్యతివ్యాప్తు లేవన,

అతఁడు, ఇతఁడు-ఇత్యాదులం దేకమాత్రకంబులయిన అకార, ఇకారములు లఘువులే యగుచున్నవి. కాని 'అప్పుడు' అనుపదమున నేకమాత్రకమైనను అకారము గురువగుచున్నది. ఒక్కమాత్ర లఘువను లక్షణమిచ్చటఁ (లక్ష్యమునందుఁగూడ) బ్రవర్తించుట లేదు. కావున నవ్యాప్తిదోషము గలదు.

ఆపదమునందే వ్యంజనద్వయమునకు నొక మాత్రయు, నచ్చున కొకమాత్రయుఁ గలిసి రెండు మాత్రలుగల 'ప్ప' అనునక్షరము లఘుసగుచున్నది. ఒక్కమాత్ర లఘువనులక్షణము లక్ష్యేతరమునందుఁ గూడఁ (రెండుమాత్రలుగల 'ప్ప' అనుదానియందు) బ్రవర్తించుచుండుటచే నతివ్యాప్తిదోషము గలదని యెఱుంగవలయు. ఇట్లే 'కార్ష్ణ్యము' అనుపదములో నున్న 'ర్ష్ణ్య' అనునది సార్ధత్రిమాత్రకమైనను లఘువే యగుచున్నది. ఈవిధముగా నెన్నిహల్లులున్నను మాత్రాసంఖ్య పెరుగునేకాని సంయుక్తాక్షరము గురువు మాత్ర మగుటలేదు. కావున నిట్టిపదములందెల్లయెడల నతివ్యాప్తిదోషము గలదని తెలిసికొనవలయును. ఇట్లేకమాత్రకమగు నక్షరమే కొన్నిచోట్ల లఘువనఁబడుటయు, మఱికొన్నితావుల గురువనఁబడుటయు, నెన్నిమాత్రలుగలిగియున్నను సంయుక్తాక్షరము లఘువే యనఁబడుటయుఁ జూడ నేకమాత్రకము లఘువనుట పొసఁగనేరదు. ఇఁక ద్విమాత్రకము గురువనిచెప్పినచోఁ గలుగు నవ్యాప్త్యతివ్యాప్తుల విచారింతము.

అతఁడు, ఈతఁడు - ఇత్యాదులందలి ద్విమాత్రకంబులయిన ఆకార, ఈకారంబులు గురువులే యగుచున్నవికాని, 'అప్పుడు' అనుచో 'ప్ప' అనునది ద్విమాత్రకమైనను లఘువగుచున్నది. ద్విమాత్రకము గురువను లక్షణమిటఁ (క్వచిల్లక్ష్యేఽపి) బ్రవర్తించుటలేదు గావున నవ్యాప్తిదోషము గలుగకమానదు.

అదేపదమునందు నేకమాత్రకమైనను అకారము గురువగుచున్నది. రాముఁడిత్యాదులలో సార్ధద్విమాత్రకమగు 'రా' అనునదియు, 'అనఁగాన్' ఇత్యాదులలోఁ ద్రిమాత్రకమగు 'గాన్' అనునదియు గురువులే యగుచున్నవి. ఇట్లు లక్ష్యేతరమునందుఁ గూడ నీలక్షణము ప్రవర్తించుచుండుటంజేసి యతివ్యాప్తిదోష మిట ననివారిత మగుచున్నది. పైరీతిని రెండుమాత్రలకంటెఁ దక్కువగానున్నను, నధికముగానున్నను గూడ గురువే యగుచుండుటంజేసి ద్విమాత్రకము గురువనుట సరిగాదు.

ఇట్లీగడబిడయంతయు మాత్రలఁబట్టి గురులఘు నిర్ణయము చేయఁబూనుటవలన సంభవించుచున్నది. హ్రస్వ, దీర్ఘ, ప్లుతత్వములనునవి యజ్ఞధర్మములేగదా! ఈవిషయమునే పాణిన్యాచార్యులవా రజ్ఞభేదములు నిరూపించునవసరమున "ఊకాలోఽజ్ఝ్రస్వదీర్ఘప్లుతః" యని (అష్టాధ్యాయి... ౧ అ. ౨ పా. ౨౭ సూ.) హ్రస్వదీర్ఘప్లుతభేదములచే నచ్చుల త్రైవిధ్యమును జెప్పుచు సూచించిరి. కాని హల్లులకుమాత్ర మీహ్రస్వదీర్ఘప్లుతభేదముల నిరూపింపలేదు. హ్రస్వదీర్ఘప్లుతభేదముల సులభముగాఁ దెలిసికొనుటకుఁగాను సంస్కృతవైయాకరణులే మార్గాంతరములఁ జూపిరి. "ఏకమాత్రో భవేద్ధ్రస్వో ద్విమాత్రో దీర్ఘ ఉచ్యతే, త్రిమాత్రస్తు ప్లుతో జ్ఞేయో" అనఁగా హ్రస్వ మొక్కమాత్రగలదనియు, దీర్ఘము రెండుమాత్రలుగలదనియు, సక్కటి ప్లుతముగూడ మూఁడుమాత్రలుగలదనియు నర్థము. హ్రస్వ మొక్క-

కేరళ సబ్బులు

సబ్బులన్నిటిలోను శ్రేష్ఠతరమైనవి

నాముఖమునలెనే మృదువైన ముఖము!

ప్రియసఖీ! ఔను. కారణమేమన, క్షౌరపుసబ్బే క్షౌరమునకు ఉల్లాసము కలిగించి, చర్మమునకు మృదుత్వము నిచ్చును. స్టిక్‌గాను లేక గిన్నెరూపమునందును దొరకును.

కోల్తారే సబ్బు

ఇది వ్యసనముతో నుండుబిడ్డలకు ఆనందమును చేకూర్చును. క్రిములను నాశన మొనర్చి సొగసును గలిగించును. గజ్జి, గడ్డలు, వాపు, గీరలు, చమటపొక్కులు మొదలగు చర్మవ్యాధులను హత మొనర్చును. చాల్మగ్రనూనె యిందులో చేరియున్నది. మిక్కిలిసున్నితమగు శరీరమున కిది వాడతగినది.

కేరళ చందనసబ్బులు

చల్లదనము నిచ్చును. మంచి సువాసనను వెదజల్లును. ఉల్లాసమును గలిగించును.

శరీరముయొక్క అందము వృద్ధియగుటకు కేరళ వేపసబ్బుల నుపయోగింపుడు

ఔషధసంబంధమైన టాయిలెట్. వేపనూనె సత్తువ యిందులో పూర్తిగా చేరియున్నది. దీనితో స్నానము చేసిన మిక్కిలి ఆనందముగా నుండును.

ఇతర మేలైన టాయిలెట్ రకములు

గోల్డ్‌క్రీమ్, మల్లె, వట్టివేరు, రోజా, లవెండర్ వగైరా

కేరళ సోప్ ఇన్‌స్టిట్యూట్,

కళ్లికోట.

ఇండియా రాజప్రతినిధియు, గవర్నరుజనరలు నగు శ్రీశ్రీశ్రీ అరల్ ఆఫ్ వెల్లింగ్‌టన్‌గారిని, శ్రీశ్రీశ్రీ మద్రాసు గవర్నరుగారికిని సబ్బులను తయారుచేసి, సరఫరా చేయువారు.

ర్యా స్పీడ్ వాగెన్సు అండ్ ట్రక్కులు

1, 1½ టన్ను లక్రొత్తమాడల్సులో సరుకులు రవాణా చేయుము.
తక్కువధరలతో ఎక్కువ లాభము గూర్చుట్రక్కులు.



ఈ రెండు రకముల ట్రక్కులును ర్యా కంపెనీవారి **30** సంవత్సరముల యింజనీరింగు పరిశ్రమ ఫలితము. మిక్కిలి నిర్దుష్టమయిన యంత్రనిర్మాణము. ప్రజామోదము బడసినవి. అధికవేగముగలవి. కొలది ఖర్చుల తగులుబాటు మున్నగునవి యీ ర్యాక్రొత్తమాడల్సుయొక్క అపూర్వ లక్షణములు.

డిస్ట్రిబ్యూటర్లు:—

రాణే (మద్రాసు) లిమిటెడ్,

కంటురోడు, మద్రాసు.



1. ఆంధ్రనాటకకళాపరిషత్తు తృతీయసమావేశము, చెన్నపురి-అధ్యక్షులు : టి.
2. కోయంబత్తూరు ఆంధ్రవిద్యార్థి నాటకసమాజమువారి 'రాణాప్రతాప'



1. కవిసార్వభౌము రవీంద్రునకు విశాఖపట్టణ కవితాసమితి సమ్మానపత్ర సమర్పణము. 2. గుంటూరు సాహిత్యమండలి.

కొనుగోలుదారా! బంగారముపై ధనము వృథాపరచవేల? ఇటు చూడుడు!!

మా 18 క్యారటు రోల్డుగోల్డు నగలను కొని వడ్డీదండుగ మిగుల్చుకొనుడు

ప్రదర్శనములలో అనేకములైన బంగారుపతకములను బహుమతిగాంచిన మాయొక్క–

"పనితనము గల రోల్డుగోల్డు భూషణములు"

గాజుల జత	రు. 8-0-0	మీరు మా నగలను బంగారు దానివలె
మెడగొలుసు 1 పేట	,, 6-0-0	నుపయోగించుకొన వచ్చును చాయకు రసా
పెద్దవంకి వడ్యాణము	,, 21-0-0	యనకముగా పరీక్షింపబడినది 10 సంవత్స
చిన్నది ,,	,, 15-0-0	రములకు మాత్రమే గ్యారంటీ యొసంగ
ఉంగరములు 1-కి ,,	4-0-0	బడును.

త్వరపడుడు: కే. నాదమని అండ్ సన్సు, 168, చైనాబజారు రోడు, మద్రాసు. బ్రాంచి ఆఫీసు: 116 బంగళాల పిధి.



ఫోటోక్యామర

ఈ ఫోటోక్యామరాలు సీమలో తయారుచేయబడినవి

ఈ క్యామరాతో ఒకరి సహాయములేక ఎంతమందికైనను ఫోటోలు తీయవచ్చును. ఈ క్యామరా ఒకటిఉంటే కావలసిన వారికి ఫోటోతీసి ద్రవ్యం సంపాదింపవచ్చును. ఫోస్టుకార్డుసైజులో ఫోటోలను ఎత్త వచ్చును. ఫోటోలు ఎత్తేదానికి వేర్చుకోవలసిన అక్కరలేదు. క్యామరాతోనే ఫోటో ఎత్తవలసిన క్రమము పంపబడును. ఈ క్యామరాను తీయువారికి మూడు సం. గ్యారంటిగల ఒక క్రైంపిస్ ఇనాముగా ఇవ్వబడును.

క్రయము 1-కి రూ. 4—8—0

కే. యన్. బెన్‌సన్ అండ్ కంపెనీ, P. B. 1246, మద్రాసు.

ఆస్తి మొదలైనవి

అమ్మకమునకుగాని, అద్దెకుగాని. ఋణములు - తనఖాలు

సరసమైన షరతులు. ఉత్తరప్రత్యుత్తరములు రహస్యముగా నుంచబడును

డిన్‌రోజ్ యెస్టేట్

గృహములు, భూములయొక్క–, వేలముదారులు

1/17, మౌంటురోడు, మద్రాసు.

DINROZE ESTATE

House & Land Auctioneers

1/17, MOUNT ROAD, MADRAS

ప్రొప్రయిటర్లు:—యఫ్. బైరాంషా అండ్ డి. డి. యిటాలియా.

మేనేజరు:—యస్. వి. కన్నాబిరన్ బి.ఎల్.

వైట్ గ్రియిన్

చక్కెరచేయు యంత్రములు

సైజులు రోజుకు 50 మొదలు 1000 టన్నుల చెరకును

చేయును

జాన్ మెక్‌నీల్ అండుకో లిమిటెడ్,

గ్లాస్‌గో

వారివల్ల తయారు చేయబడినది.

అంచనాలకు, వివరములకు వ్రాయుడు:

మార్షల్ సన్స్ అండుకో (యిండియా)

లిమిటెడ్

9 సెకండులైన్‌బీచి, మద్రాసు.

బ్రాంచీలు:

బెజవాడ, తంజావూరు, కోయంబత్తూరు.

(3) - 1. చెన్నపురి విద్యార్థిపరిషత్తు మూడవవార్షికోత్సవములు; 2. అఖిలభారత మహిళా విద్యాధికుల సభలో పాల్గొన్న [illegible]

1. నరసారావుపేట మహిళాసారస్వతసమాజపు వార్షికసమావేశము, అధ్యక్షురాలు: రాయసము రత్నమ్మగారు.

2. రాజమండ్రి [illegible]

మాత్రగలదియనఁగా నొక్క-మాత్రకాలములో నుచ్చరింపఁబడుననియు, నట్లే దీర్ఘము రెండుమాత్రలకాలములో నుచ్చరింపఁబడుననియు, ప్లుతము మూఁడుమాత్రల కాలములో నుచ్చరింపఁబడుననియు, నిట్లు కాల నిర్ణయముఁ జేసి తద్ద్వారా పాఠకు లాభేదముల సులభముగ గ్రహించునట్లు చెప్పఁబడినదని గ్రహింపవలయు. అచ్చులు నుచ్చరించుటకుఁ గావలసినకాలమును నిర్ణయించిచెప్పటచే బ్రసంగవశమున హల్లులకుఁగూడఁ జెప్పవలసియున్నందున "వ్యంజనం త్వర్ధమాత్రకమ్" అనఁగా వ్యంజన మర్ధమాత్రకలదని (అర్ధమాత్రకాలములో నుచ్చరింపఁబడునని) చెప్పఁబడెను. ఇట్లాయావర్ణములయొక్క పరస్పరభేదములఁ దెలిసికొనుటకుఁగాను మాత్రాభేదము కల్పింపఁబడినదే కాని వేఱుగా దానివలన సాధింపఁదగిన ప్రయోజనము లఁతగాఁ గానరావు. కావున హ్రస్వాదిసంజ్ఞ లచ్చుల కనియే తెలియనగును. ఈ హ్రస్వాదిసంజ్ఞలఁబట్టియే గురులఘునిర్ణయము చేయఁబడినది.

"హ్రస్వంలఘు" (అష్టా. ౧ అ. ౪ పా. ౧౦ సూ.) అనఁగా హ్రస్వమైనయచ్చు లఘువని యర్థము. దీనికిఁ గాలనిర్ణయము చేయవలసినచ్చినచో "ఏకమాత్రో భవేద్ధ్రస్వ" యనుటచే నొక్క-మాత్రకాలములో హ్రస్వ ముచ్చరింపఁబడునని నిర్ణయింపఁబడుట చేతను, హ్రస్వమే లఘుసంజ్ఞగలదియని చెప్పఁబడుట చేతను, లఘు వొక్క-మాత్ర కాలములో నుచ్చరింపఁబడునని తెలియుచున్నది. అనఁగా లఘువు నుచ్చరించుటకు నొక్క-మాత్రకాలము పట్టునని యర్థము.

"సంయోగే గురు" (అష్టా. ౧ అ. ౪ పా. ౧౧ సూ.) సంయుక్తాక్షరమునకుఁ బూర్వమందుండు వర్ణము (అచ్చు) గురువని యర్థము. "దీర్ఘంచ" (అష్టా ౧ అ. ౪ పా. ౧౩ సూ) దీర్ఘవర్ణము (అచ్చు) గూడ గురువని యర్థము. ఈగురువునకుఁ గాలనిర్ణయము చేయవలసివచ్చినచో "ద్విమాత్రో దీర్ఘఉచ్యతే" అనుటచే రెండుమాత్రలకాలములో దీర్ఘ ముచ్చరింపఁబడునని చెప్పట చేతను, దీర్ఘమునకు గురుసంజ్ఞగలదనుటచేతను గురువు రెండుమాత్రలకాలములో నుచ్చరింపఁబడునని తెలియుచున్నది. గురువు నుచ్చరించుటకు రెండుమాత్రలకాలము పట్టునని నిర్ణయింపఁబడినదికదా? సంయుక్తాక్షరపరకమగు పూర్వవర్ణము (హ్రస్వాచ్చు) గురువేకావున నదికూడ రెండుమాత్రలకాలములో నుచ్చరింపఁబడునని గ్రహింపవలయు. ఇంతకుఁదేలినదేమనఁగా ఛందశ్శాస్త్రప్రకారముగా నచ్చులు గురులఘుభేదముచే ద్వివిధములుగా నుండుననియు, గురువు రెండుమాత్రల కాలములో నుచ్చరింపఁబడుననియు, లఘు వొక్క-మాత్రకాలములో నుచ్చరింపఁబడుననియుఁ దెలియుచున్నది. ప్లుతమగునచ్చు మూఁడుమాత్రలకాలములో నుచ్చరింపఁబడునని యెఱుంగవలయును. గణములఁ గూర్చునప్పుడు ప్లుతమునకుఁగూడ గురుత్వవ్యవహారమే కనుక గురులఘుభేదముచే నచ్చులు ద్వివిధములని పైనిజెప్పఁబడినది. (సంస్కృతవైయాకరణమతానుసారముగ నాంధ్రవైయాకరణులచే దూరాహ్వానాదులయందుఁ ద్రిమాత్రకమగు ప్లుత మంగీకరింపఁబడినదేకాని దీర్ఘము నంగీకరించుటయే లఘుమార్గమని తోఁచుచున్నది) ఇట్లే వ్యంజన మర్ధమాత్రకాలములో నుచ్చరింపఁబడునని తెలియుచున్నది. వ్యంజనములలో హ్రస్వాదిభేదములు లేవు గావున వానికి విధించిన గురుత్వాదిభేదములుకూడ హల్లులకు లేవని యెఱుంగవలయు. కాఁగా వ్యంజనములఁబట్టి గణభేదములు గలుగుటలేదనియు, గురులఘుభేదములుగల యచ్చులను బట్టి గణభేదము లేర్పడుచుండుననియు విశదమగుచున్నది. గణభేదము లేర్పడుటలో వ్యంజనములతో బొత్తుగాఁ బనిలేదని తలఁపఁగూడదు. గురులఘుభేదములఁబట్టి గణభేదములు గలుగుటచేతను, గురుత్వ లఘుత్వము లజ్ఞధర్మములగుటచేతను నట్లు చెప్పఁబడినదే కాని హ్రస్వాచ్చులకు గురుత్వము నాపాదించుటలో వ్యంజనములేకదా హేతువు లగుచుండును. పైవిషయములవలనగురులఘుభేదమునుబట్టి మాత్రానిర్ణయము

చేయునట్లెగాని మాత్రాభేదమునుబట్టిమాత్రము గురు లఘునిర్ణయము చేయరాదని వ్యక్తమగుచున్నది గదా? ఈనిశమగు దృష్టితో బరికించిన బూర్వోక్తలక్ష్యము లన్నియు సరిపడఁగలవు.

గురులఘువు లేవో నిశ్చయించుకొని పిమ్మట నుదాహరణంబులఁ బరికింతము. ఆంధ్రభాషయం దచ్చు లతో దీర్ఘాక్షరములు, జడ్డక్క-రముల బొట్టుల పిఱుందకడ నూఁదిన యక్క-ఱములును గురువులనియుఁ, దక్కి-నవి లఘువు లనియుఁ దెలియనలయును. ఇట 'నూఁదిన' యను విశేషణసామర్థ్యముచే నుత్తరపదాదియందు సంయుక్తా క్షరముండి పూర్వపదాంతమున హ్రస్వాక్షర ముండి నచో నా హ్రస్వాక్షరము లఘువేయని గ్రహింప నలయును. నెఱసున్నకుఁ బూర్వమందున్న యక్షరము లన్నియు నూఁదింపలుకఁబడునని తెలిసికొనవలయును. పీఠల్, అనిన్ - ఇత్యాదిపదములందుఁ బొల్లులతోఁ గూడిన హ్రస్వాక్షరములుగూడ సంయుక్తాక్షర పూర్వ నర్ణతుల్యములుగానే గ్రహింపవలయు నని తెలిసియే యుండును. ఇఁక నుదాహరణములఁ బరికింతము.

అతఁడు, ఇతఁడు-ఇత్యాదులందలి అకార, ఇకార ములు లఘువులు కనుకను, లఘువు నుచ్చరించుటకు నొక్క-మాత్రకాలము పట్టునని నిర్ణయింపఁబడుటచేతను నావర్ణము లేకమాత్రకములని గ్రహింపవలయును. అప్పుడు, ఇప్పుడు ఇత్యాదులందలి అకార, ఇకారములు సంయుక్తాక్షరపరకము లగుటచే గురువు లయినవి కావు నను, గురువు నుచ్చరించుటకు రెండుమాత్రలకాలము పట్టునని నిశ్చయింపఁబడుటచేతను నావర్ణములు ద్విమా త్రకము లని చెప్పవలయును. ఆపదములందే యున్న 'ప్ప' అను నక్షరముసందలి ఉకారము దీర్ఘాక్షరముల లోను, జడ్డక్క-రముల బొట్టుల పిఱుందకడ నూఁదిన యక్క-రములలోను జేరకుండుటంజేసి గురువుకాదు గావున లఘువే యని గ్రహింపవలయు. దీనికిఁ గాలనిర్ణ యము చేయవలయునన్న నొక్క-మాత్రకాలములో నుచ్చరింపఁబడునని యెఱుంగునది. ఇట్లే మంచము, వనితన్ ఇత్యాదులందలి మకారతకారములయం దున్న యచ్చులు పైలక్షణముప్రకారము గురువులనియు, వాని నుచ్చరించుటకు రెండేసిమాత్రలకాలము పట్టుననియుఁ దెలిసికొనవలయు. మఱియు నాపదములందలి చే, ము, వ, ని అనునక్షరములందున్న యచ్చులు లఘువులే యగును గావున వాని నుచ్చరించుటకు నొక్కొక్క-మాత్ర కాలము పట్టునని యెఱుంగునది.

ఇదియంతయుఁ జూడ లఘు వేకమాత్రకమనియు, గురువు ద్విమాత్రకమనియుఁ జెప్పట సమంజసమని తోఁచెడిని. అట్లుకాక యేకమాత్రకము లఘువు, ద్విమా త్రకము గురువు అనిచెప్పినచో మాత్రలఁబట్టి గురులఘు నిర్ణయము చేయవలయునని యపార్థస్ఫూర్తి గలుగు చుండును. దీనికే (ఈభీమనగారి లక్షణమునకే) యన్వ యక్రమమునఁ బదవిపర్యాసముచేసి చెప్పినచో సరి యైనయర్థము లభింపఁగలదు. అనఁగా నర్థముచెప్ప కొనునప్పుడు లఘువొక్క-మాత్ర,గురువుద్విమాత్రకమని పదక్రమము మార్చుకొనవలెనని గ్రహించునది. భీమన గారు పద్యములోఁ జెప్పినప్పు డీపదములనే క్రమము మార్చి చెప్పిరి. పాణినీయసూత్రపరిచయ మేమాత్ర మున్నను బ్రతివారికి నయ్యది స్పష్టముగా నర్థము కాకపోదని తోఁచెడిని.

భీమా గురించి బాగుగా యోచింపుము.

1. ప్రపంచమునం దంతటను భీమావ్యాపారము గాంచిన గణనీయమగు అభివృద్ధి కేనుబము యుద్ధానంతరము యిటీవలినాటికే నైయున్నది.

2. ముఖ్యముగా హిందూదేశమున, గత 10 సంవత్సరములనుండియే యీ వ్యాపారము సక్రమపథకాసము వొందుచున్నది.

3. ఈయభివృద్ధి రంగములో నైందవ సంస్థలు తమపాత్రలను బాగుగా నిర్వహించినవి.

4. జూపిటర్ జనరల్ యిన్సూరెన్సు కంపెనీ స్థాపింపబడిననాటినుండియును, క్రమ క్రమముగా నభివృద్ధి గాంచుచు, అన్నిరకముల భీమాశాఖలను నెలకొల్పుజాలినది.

5. అగ్ని భీమా కావలెనన్నయెడల, జూపిటర్ జనరల్ రక్షణ యొసంగుటకు సంసిద్ధముగ నున్నది.

6. అగ్నిప్రమాద హితముగ, అధిక దామగ, లాభనష్టము రాబట్టుకొన దలచినచో, సంపూర్ణరక్షణమైన పాలసీ యొసంగబడును.

7. విదేశ, స్వదేశ సంబంధములగు నే నౌకా స్థానహారములందు గూడ జూపిటర్ జనరల్ సరకుల యోజను జాగ్రత్తపెట్టుకొనును.

8. చిన్నదిగాని, పెద్దదిగాని మోటారుకారు చెడిపోయినందువలన కలుగు నష్టమును రాబట్టుకొనుటకు, జూపిటర్ జనరల్ పాలసీ యొసంగును.

9. కూలీల సంరక్షణకై యజమానులకు పాలసీ గలదు.

10. జీవిత భీమా కావలెనన్నచో, తండ్రికి బిడ్డకు పాలసీ గలదు. తండ్రికి వృద్ధాప్యమున రక్షణ గల్గుటకును, బిడ్డకు విద్యాభ్యాసము మున్నగు సౌకర్యములకును పాలసీ జారీ చేయబడును.

11. ప్రజాసేన మా సాంకేతికపదము. మర్యాద మా మతము. నైందవ భీమా ప్రజాసముదాయమునుండి ఆదరణ పొందుట మా జన్మహక్కు.

జూపిటర్ జనరల్ యిన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్.

లోకల్ మేనేజర్లు:—నారాయణదాస్, గిర్ధర్‌దాస్,

10, మాక్లీవీధి, మద్రాసు.

స్థాపితము
1913

కోరినవారికి
క్యాటలాగు ఉచితము

ఆసలు నవరం బంగారు, మేలైన మణుల నగలు, అప్పటమగు పెండిసగల సామానులు వగైరాలకు పూచీ యివ్వబడును. కరంచందు చబిల్‌దాస్ అండు సన్, నగలవర్తకులు,

175, చైనాబజారురోడ్డు, మద్రాసు.

ది యిండియా ప్రావిడెంటుకంపెనీ లిమిటెడ్

[స్థాపితము 1910]

ఆస్తి రు 10 లక్షలు — చెల్లించిన క్లెయిములు రు 3 లక్షలు

హిందూదేశమున పురాతనమైన గొప్పప్రావిడెంటుకంపెనీ. వార్తాపత్రికలచేతను, ప్రజాసమూహము చేతను మిక్కిలి ప్రశంసింపబడినది. వైద్యపరీక్ష లేకుండ, మధ్య నీదరకములవారికి నమ్మకమైన తక్కువ వ్యయముగల జీవితభీమాసంస్థ. చక్కనిపద్ధతులు. ప్రీమియము రుసుము నెలకు 6 అణాలు మొదలు ఒక రూపాయవరకుమాత్రమే. ఏజన్సీలు ఇండియా, బర్మా, సిలోన్ ఫెడరేటెడు మలయాస్టేటులు, అరేబియా, బి. యి. ఆఫ్రికా మున్న గుస్థలములం దంతటను గలవు. ఏజంట్లకు విశేషలాభ సౌకర్యములు గలవు.

వివరములకు దయచేసి వెంటనే వ్రాయుము.

కార్యదర్శి:—

The India Provident Co., Ltd,
10, Clive Row, Calcutta.

10. క్లయివు రో, కలకత్తా.

అమృతాంజనము అన్ని నొప్పులకు దివ్యామృతము

అమృతాం
మదరాసు,
బొంబాయి,

జినం డిపో,
కలకత్తా,
రంగూను.



శివపంచమున



మృతజీవన్

మృతజీవన్ రోగచిహ్నములను గాక రోగములకు కారణమును నిర్మూలించును. రోగులపై యుపయోగించి ఆ యా రోగములు కుదిరిన తరువాతనే, మృతజీవన్ కుసుర్పగల రోగముల గట్టిగా వక్కాణించ గలిగితిమి. సామాన్యాహారమును మేము పంపు పథ్య అను పానగ్రంథమునందు చేర్చిన రోగచిహ్నముల ననుసరించి వైద్యుని అవసరములేకనే మృతజీవన్ సేవించి ఆరోగ్యమును పొందవచ్చును. మృతజీవన్ యింటి యందున్న డాక్టరు యింటియందున్నట్లే!

వెల రూ. 2–6–0.

పథ్యాపథ్యవిచారములచేమృతజీవన్ కుదుర్చువ్యాధులు:

ఋతుశూల, రక్తగ్రహణి, ఊబ్బసము, శ్వాసాశయవ్యాధులు, మలబద్ధము; నంజు, మగుమేహము, పరిణామశూల, చర్మవ్యాధులు, జ్వరములు, అజీర్ణవ్యాధులు, శోణితవాతము, వాతనొప్పులు, ఆర్శస్సులు, తలనొప్పులు, అపస్మారములు, నిద్రలేమి, కామిలా, మూత్రకృచ్ఛ్రము (అశ్మరి), కార్జ - ప్లీహవ్యాధులు, ఋతుబద్ధము, నాడివ్యాధులు స్థౌల్యము, పక్షవాతము, శుక్లనష్టము, బంతువాతము మూత్ర వ్యాధులు, వాంతులు, కుసుమవ్యాధులు వగైరా.

ఏజంట్లు అన్ని చోట్లను కావలెను.

రవిక్షార్ డిపో., నెం. 100, బ్రాడీపేట, **గుంటూరు.**

నేత పరిశ్రమ యందు

కాలికో మార్గదర్శమై యున్నది

—అనేకములైన అనుకరణములు గలవు.

అయినను కాలికో

అనగా, వివేచనాశక్తి గల కొనుగోలుదారులు
పరిశీలించి తేల్చిన నాణ్యమైన రకము.

డ్రెస్సులు, హృదయాకర్షణీయమగు అనేకములైన రంగులలో
డ్రెసింగు పరికరములు నిరంతరము మావద్ద
విక్రయమునకు సిద్ధముగానుండును.

కాలికో దుకాణము :— **యన్. సి. పటావి అండ్ కో.,**

టోకుదుకాణము :— 7, గిడ్డంగివీధి (మదరాసు)

చిల్లర ప్రదర్శనశాల :— 49–51, రత్తన్ బజారు.

ది యిండో - యూనియన్
అస్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్.

"ఖలీల్ మాన్షన్స్"

మౌంటురోడు; మద్రాసు.

THE

INDO-UNION ASSURANCE Co., Ltd.,

"Khaleel Mansions"

Mount Road, MADRAS

మే మొసంగునవి

తక్కువ ప్రారంభవ్యయముతో ఆకర్షణీయము లగు భీమా పద్ధతులు.
మా పాలిసీ షరతులు సరళముగా నుండును.

"ఇండో - యూనియన్" యేజన్సీ ఆర్గనైజేషన్ యందు
చేరినచో, దానివలన విశేషముగా ధనము లభించును.

దా ని వ ల న

న్యాయము, సహానుభవము కలుగును.

షరతులు సరళము. మిక్కిలి లాభకరమైనవి.



బొన్నలగడ్డ సత్యనారాయణమూర్తి, యం. ఏ., బి. యల్.,

శైలీవాదమున అధునాతనయుగమున పృథ్వీజాతులందు ఆంధ్రులగ్రగణ్యులని నొక్కిచెప్పవచ్చును. శైలికలహ మొక్క ఆంధ్రావనిలోతక్క నిఁకెక్కడను లేకుండుటే యిందులకు హేతువు. శైలీరణముగాక, శైలి ఆంధ్రులదృష్టి నాకర్షించియుండినయెడల, ఆంధ్రభాష యీవఱలోనే ముకుటముదాల్చి, అవనియందలి సారస్వతాచార్యుల ముత్తెపుసేసల నందియేయుండెడిది.

దృష్టి ఆంతరంగికమైనది, మనసునందు ధగధగజ్వలించు జిజ్ఞాసానలమునుండి వెడలు సెరసులే దృక్కులై వెడలును. లోఁగల శక్తి పురికొలిపినపుడే మనుజుఁ డేవస్తువునైనను పరీక్షించును. లోఁగల శక్తి జిజ్ఞాస. జిజ్ఞాసలేని చూడ్కి వెట్టిచూపు—చూపుగాని చూపు. అసంతృప్తినుండి కెడలి, మనసునందు గలగలఱ్ఱాఁగి, మనుజునిఁ గూర్చుండనీక, మానవసులభమైన రాళ్యమును, అలసదనమును తన యావిరిచే బాహ్యవాతావరణమున చెదరఁగొట్టి, కర్మపథమున జిజ్ఞాస నరుని వడివడిగ నడపుచుండును. సంతృప్తిజీవనము కాంక్షించు ఆంధ్రులం దిట్టి జిజ్ఞాస, ఇంధనములేక చల్లవడియుండుటచే భాషా హృదయమును వీరంతగా నెఱుఁగలేకున్నారు.

ఆత్మజిజ్ఞాస లేకున్నను, అంగవ్యాయామము ఆంధ్రులలో నెక్కుడుగ నున్నది. శైలీవాదమున తెలుఁగులను ముందు చేర్చిన వలెనని తెలుపుటకు కారణము భాషావ్యాయామమున వా రాఁకతేఁకల మల్లులగుటయే. ఆరోగ్యమునకు ముఖ్యమైన వ్యాయామ మందఱికిని ఆవశ్యకమే. ఆత్మనుగాని, అంతరంగమునుగాని తలఁపసేతలఁపక, కండలను పెంచి, కెబ్బగొట్టువాఁడు జెట్టికావచ్చునుకాని ఆత్మోన్నతి నందిన ఆదర్శపురుషుఁడు కానేరఁడు. దండెములందును, బస్కీలందును, మాటలను క్రిందుమీఁదులుచేసి, ముచ్చెమటలందు ముంచివేసితిమేని, వానియందు స్థూలమైన మాలుపు కానంబడవచ్చును. కాని పెటిగిభకండ, లోనిదివ్వెకు గాజుకుప్పెగాక దానివెలుఁగు నణఁచు కావరపు ఆవరణము కావచ్చును. సేవాదర్శముగాని, కళామరీచిగాని ఆత్మజ్యోతినుండి ప్రసరించునుగాని మాటలప్రోవునుండికాదు. మాటలందు పైల్మానుగంతులు ప్రదర్శించుటగాక, మాటలందలి భావమందు మనసునిలిపి, దృష్టినింపి, బుద్ధిని ముంచి, ఆత్మనిడి, సాత స్వతాకేయములు పూర్ణమగుటకును, ప్రజాభ్యుదయము చేకుఱుట కును భూసభుడు పేయు పరిక్రమమే భాషాసేవ యనిపించుకొనును.

గ్రామ్యవాదులును, గ్రాంథికవాదులును చాలకాలమునుండి ఆంధ్రసీమయందు కురుక్షేత్రకదనమును సాగించుచున్నారు. గ్రామ్యవాదులు వాడుమాటలు గ్రాంథికవాదులకు కానిమాట లగుచుండెను. గ్రాంథికవాదుల భాషాప్రయోగములు గ్రామ్యవాదులకు క్రూరాస్త్ర ప్రయోగము లగుచుండెను. తెలుఁగున నిపుణు లోఁచు వ్యాకరణ నిబంధనములును, లక్షణసూత్రములును ఇటీవలఁ బుట్టినవేయనియు, జాతిమతనిరంకుశత్వములవలె భాషానిరంకుశత్వము విజృంభించె ననియు, రాజులను మెప్పించి పొట్టలను పూరించుకొనుటకు ప్రబంధకవు లేమేమో వ్రాసిరికాని ప్రజల కుపయోగించు వ్రాఁతలకై తమ కలములను పురికొలుపలేదనియు నేఁటి గ్రామ్యవాదు లందురు. "సభ్యతకును, సౌందర్యమునకును, నాగరికతకును, నాజూకునకును విరుద్ధములైన 'ఆడు', 'ఈడు' మొదలగు పదములను ప్రయోగించి, నియమబాహ్యక్రియకుఁ గడంగి భాషకు వికృతరూపుఁదెచ్చువారు మీ" రని గ్రాంథికవాదు లెదుటివారిని జూచి హుంకరించుచున్నారు. వీరు వజ్రాయుధమును చేఁబూనిరి; వారు బ్రహ్మాస్త్రమును ప్రయోగించిరి! వీరు కాఱుమాటలు విడిచిరి; వారు బండమాటలు వదలిరి. వీరు మాటలను వెలివెట్టినకొలఁది వారు వానిని మెలివెట్టి మల్లిద్రిప్పుచుండిరి. "'ఆడు', 'ఈడు' అనుపదములు 'చేయగలాడు', 'మొక్కలీడు' అనుపదములం దుండ వానిని గ్రాంథికవాదులు ప్రయోగిందుచునేయున్నారు. ఉన్నవానినిగుఱించి కానిపెనగులాటకు మన ప్రముఖులు డీకొనుచున్నా"రని ప్రసంగవశమున గతవత్సరము విశాఖపట్టనమున శ్రీసాంఖ్యాయనశర్మగారు పలికి, యీవాక్కులహము వ్యర్థమైనదని తేల్చిరి. ఇది వ్యర్థమైనదని నేటి భాషాకారు లింకను గుర్తింపలేదు. కస్సెబుస్సులును, కానిమాటలును పెఱుగుచునేయున్నవి. నన్నయకుముందునుండియు తోఁచిన తెలుఁగును తఱచితఱచి "వాడుకమాటలు పుస్తకముల కెక్కలేదనువా రెవ" రని పర్లాకిమిడిపంతులుగారు సవాలుచేయుచున్నారు; త్యాగయ్యకీర్తనలందు గ్రామ్యభావ లేదాయని గొంతెత్తి పలుకుచున్నారు. దేవమందిరమైన ఆంధ్రభాష యందు అస్పృశ్యమైన శబ్దములకు ప్రవేశము లేదని స్వంతస్మృతుల నుదాహరించుచు, సనాతనవాదులు మఱింత బిరుసెక్కుచున్నారు. ఈవిగ్రహమున సంధిగోచరించు చిన్నెలు కానవచ్చుటలేదు.

భాష సంఘమువంటిది. సంఘసృష్టజాతులపై నేడు భూరి క్రమ్ముకొన్నట్లు, ప్రకృతులును, ప్రవృత్తులును, అక్కఱలును, వాంఛ

లును వేఱొయున్నంతకాలము వేఱువేఱువృత్తు లవసరము. అన్నిటికిని దానే తగుదునని సర్వవృత్తుల నొకఁడే తలకుఁ గట్టుకొనుచో, అభివృద్ధి అంచరానిపం డగును. సంఘచలనమునకు వృత్తిపరిచాలన మెట్లవసరమో, భాషాచలనమునకు విభిన్నభావసంచలన మవసరము. ప్రకృతినిబట్టి వృత్తి గోచరించులాగున భావము ననుసరించి భాష పుట్టును.

సృష్టినుండియు, జీవనమునుండియు భావ ముద్భవించును. సృష్టిచిత్రములందును, మానవజీవనమందును భేదమున్నంతకాలము భావమందుఁగూడ భేదము తోఁచుచునే యుండును. అవ్వలచిగిరించు జీవనము తన లేనవ్వును, తన చక్కందనమును అంతరంగమునుండియే అందును. కనులపండువొనరించు పూలతీగలు తమ లావణ్యమును లోఁగల భావపూరమునుండియే తొడుకొని, బాహ్యావనియందు విరజిమ్మును. మృదులమైన తీవలు మధురములైన పద్యపంక్తులు. చక్కని పూగుత్తులు రూపుదాలిచిన లలితభావపుంజములు. గురుగంభీరభావము మహోన్నతమైన వటవృక్షమై పెక్కుజీవుల చేమోడుపుల నందును. ఉన్నతోర్వీరుహమందలి భావము బర్కుమహాశయునివంటిది. లలిత లతికలందలి భావము కెన్నిసనుచామహూరకవుల మనసువంటిది. ద్విజేంద్రుని మనసునంటిన తాళవృక్షము అలంకారరహితమై, సహజ రూపున గోచరించు తొయ్యలివంటిది. ఆడంబరములేని తిన్ననిజీవన మున సహజసౌందర్యము సుధాభాండమగునని తాటిమ్రాకు తెలుపు చున్నది. ఏదృశ్యమైనను తేటయైన కనులందు ప్రతిఫలించునుకాని బండబారిన తోలునందుఁగాదు. ప్రభాతనభమును, గానబంధురవాతూలమును కమలకాసారమునఁ దేలునుగాని నల్లతాళ్లగుట్టయందుఁగాదు. చల్లనై చక్కనైన చంద్రికలు చకోరములందును, కైరవములందును ప్రస్ఫుటించునుగాని బోడిమాటలందును, బొమ్మరాళ్లయందును గాదు. మధ్యందినమార్తాండుని ప్రతాపము, సైనికులను సమరమునకు పురికొలుపు శూరుని వాక్కులందు మంటలుజిమ్మునుగాని, కామదీస్నాతళర్వరిపగిది సీమంతినిసుధామధురోక్తులందుఁగాదు. టక్కుటక్కున నుఱుకులెత్తు వాక్కులు, రణోర్వినుండి వెడలు ఘంటాకపద శబ్దములను తెలుపుటకు పనికివచ్చునుగాని పతివియోగమున పొగులు పడుతియీరెలుంగును వినిపించుటకుఁగాదు. కలస్వనశైలి మధురకంఠ రయగు వరూధినికే చెల్లినదిగాని వట్టిగొడ్డువలె వార్చు మోటుగయ్యాళికి కాదు. తాళ్లును, అప్పలును, అంకెలును, ఆర్భులును సౌందర్య సౌమ్యవసంపన్నమైన సారస్వతమునకుఁగాక మందరవంటి కాఠిన్యమున కును, పూతనవంటి దౌష్ట్యమునకును నని ఎవ్వరెఱుఁగరు? తాడకిక్రౌర్య మును వర్ణించు కవి లలితలతికాసంకాశములైన పదములను ప్రయోగించినయెడల, అగ్నికోటనుండి సుగంధమును వెడలింపఁదలచినవాఁడగును. తాటకికథఁ దెలుపు కలమున తాటకి లేకున్న, అది కలమని పించుకొనుటకు తగదు. రామబాణముఁ జూపు కలము రామబాణము గాకున్న, తాటకిగొంతుకయందే యది అదృశ్యమైపోయెడిది. తాడకి శైలి తాడకియంతరంగము. రక్తమును క్రావునది రక్తధారలవంటి భయదపదములనే ప్రయోగించునుగాని, ఉడుకాకివంటిగాని, నవ ప్రోవుపగిదిగాని జిలిబిలిపలుకులను గాదు. గులాబీయధరమునుండి స్వర్గసామ్రాజ్యము స్రవించునుగాని విషవాయువుగాని, బొగ్గపులుసుగాని కాదు. సుగంధమయమైన సూనభావము సుకోమలమైన దళము లందే వ్యక్తమగును. పుష్పభావమును తెలుపు చక్కని అక్కరములు పుష్పదళములు. గులాబిరేకలు దొలిచివైచి, కాకియొకలను గులాబి హృదయమున పాతిపెట్టఁగలవాఁడు మధురమైన భావమును వికృతమైనమాటలందు వ్యక్తీకరింపఁగలఁడు. కోకిలకంఠమున తోడేలును గ్రువ్వఁగలవాఁడు గీతవంటి తియ్యనితలఁపును పెడబొబ్బవంటి శైలియందుఁ దెలుపఁగలఁడు. మందానిలమున అల్లనల్లన స్రవించు సుఘసులు మహానిలమును కురిపించు పిడుగులకు సహజమైననాఁడే మృదుల భావము నిర్ఘోషశైలియందు తొలుకాడును. శీతవర్షధారలట్లు కురియు శైలిపంక్తులు ఆశీస్సువలెనుండుఁగాని కాపాయాగ్నుని క్రోధ కంపితస్వరమట్లుండునా? సెలయేరుపోలు శైలి చల్లనైన రాధాకృష్ణుని హృదయమునుండియే అవిరళానందమున పలుమాఱు ప్రవహించెనుగాని, న్యాయస్థానములందు వ్యాఘ్రమట్లఱచిన రసనిహారియెడఁదనుండి వెడలెనా?

ప్రకృతియందలి భేదము, భావమందలి భేదము శైలియందలి భేదమగును. ఒకేగమ్యస్థానముగల ప్రకృతియందుఁగూడ ప్రకృతి వ్యక్తిత్వమును వ్యక్తీకరింప శైలియే గోచరించును. కోయిలకంఠమును తుమ్మెదగొంతుకందును, పుష్పంధయకంధరమును కోకిలగళమందును చూపించుట ఈవికిరమును, ఆకేటకమును పుట్టించిన సృష్టికర్తకే సాధ్యముకాదు. ఉన్నతకుజములందు తీవలను పుట్టింపఁగలిగినవాఁడును, కుంజవాటియందు దీర్ఘశాఖలను వెడలించినవాఁడును మానవుఁడు ప్రసూనశైలిని కోకిలకును, కోకిలహృదయమును భృంగికిని, కుజశైలిని వట్వదమునకును, వట్వదశైలిని కుజమునకును, పుష్పహృదయమును కోయిలకును, కోయిలయెద నిందిందిరమునకును నొసఁగఁజాలును.

శైలిభేదము ప్రకృతిభేదముల ననుసరించియు, ఒకేయుద్దేశసిద్ధికై వేఱువ్యక్తులనుండి వేఱుతెరువుల నడచు నొకేప్రకృతి ననుసరించియుమాత్రమే కాక విషయప్రకృతి ననుసరించియు, స్థలకాల పరిస్థితుల ననుసరించియు మాఱుచుండును. విషయప్రకృతి అనుకూలమైన మనుష్యప్రకృతియందే యిముడుము. సహజగుణమునకు వేఱైన బాహ్యగుణము నలవఱచికొనుట సుసాధ్యముకాదు. అట్లలవఱచికొన నొరులయుద్బోధనమువలన నొకఁడు ముందంజవేసినయెడల, తప్పక బోరలపడును. రాధాకృష్ణుఁడు భౌతికశాస్త్రమును, రామకృత్త్వశాస్త్రమును పరిశీలించుటకుఁ గడంగియుండిరేని నేఁడిరువురును మహామేరువులుగాక అణువులై ఎందో యణఁగియుండువారు. ఇరువుర వృత్తులను, ఇరువుర మానసికప్రవృత్తులను వీరిశైలియందు తూలి

నుండియు గోచరించుచునేయున్నవి. ఎట్లో శ్రమించి బారిష్టరు పరీక్షయం దుత్తీర్ణుడైన స్కాట్‌మహాశయుడు న్యాయస్థాన మెఱుఁగక నవలారచనయందే తనతనువును గడపెను; వర్తకమునకుఁ గడఁగి, వెలికిలపడి దురంతకష్టములందుఁ గూలెను. గ్రంథరచన యందైన నాతని ప్రకృతి ప్రత్యేకమైనది. కవిత్వసంపదయందు బైరనుతో సాగ్గలేక Lady of the Lake, Lay of the last Minstrel మున్నగు కొలఁదిమాత్రపు రచనలతో పద్యములకు తిలోదకములు వదలి గద్యరచనకుఁ గడంగి అందే యాతఁడనర్హుమను ప్రతిభనందెను. నవలారచనయందైన నీతనిప్రకృతికిని జేఁ ఆస్టిన్ ప్రకృతికిని, యీమె శైలికిని స్కాట్ శైలికిని భేద మున్నది. కొండొకవిషయవర్ణన యందుఁ దన కామెశక్తి లేదని వాల్టర్‌స్కాట్, ఆస్టినునకు స్పష్టముగ వ్రాసెను. ఒకేమార్గము ననుసరించి చనినను, వీరిరుచులు వేఱని వీరివ్రాతలే తెలుపుచున్నవి.

ఆంగ్లసారస్వతచరిత్రయం (Romantic Period) దొకే సమయమున వర్ధిల్లిన వర్డ్స్‌వర్తు, షెల్లీ, కీట్సు, బైరన్, కోలెరిడ్జి, సౌదేల శైలులం దెంతేని భేద మున్నది. డ్రైడెనుపోపుల కాల మందలి ఎంతవరుసటి శైలి కడచినపిదప, వీరిశైలి కుసుమించినది. ప్రాతయూహలు రూఢినంతన, వీరిశైలి ఆంగ్లసారస్వతమున వసంతోదయప్రభలు చిమ్మినది. ఉత్సాహపూరితమును, రాగరంజితమును, సౌందర్యవంతమును, ఆనందపూరితమును సైన రచనయందే యీకవులు వర్ధిల్లిరి. అయినను వీరిశైలియం దెంతేని వ్యత్యాస మున్నది. వర్డ్స్‌వర్తులోఁగల తత్త్వసంపద బైరనులో సున్న. చిత్ర రచనమందును, అలంకారశోభయందును బైరనునకు బైరనే సాటి. గ్రీకుకవులను దిగ్రమింగి, సౌందర్యకామియై, 'శబ్దములయెడల నెంతేని మక్కువఁ జూపి', షేక్స్‌పియర్తుప్రజ్ఞ కొంత నూపఁగలిగి (Vide: Matthew Arnold's Criticism on the genius of Keats) న కీట్సు, తెవులుగొంటైన కీట్సు, యిరువదాఁతొండ్లకుపూర్వమే తన యద్భుతశక్తిని జూపఁగలిగిన కీట్సు, కీట్సునకే యెనయై యుండెను. ఇక షెల్లీ చూడుఁడు. మిత్రుఁడు కీట్సునకంటె నాఁటం డ్లధికము గను, బైరనుకంటె నాలుగేండ్లు తక్కువగను మనఁగలిగిన యీతఁడు, నుప్పదిరెండవయేటి దివంగతుఁడు కాకమున్నే, పెక్కుమాఱులు దివిడిస పరుగులెత్తెను. షెల్లీయందలి భావోద్రేకము, ఉత్సాహము, చక్కనైన గమనిక మఱొకనికి లేదు. పాండిత్యమందు కోలెరిడ్జి సమకాలికులను మించెను. ఈతఁడు వేదము వేంకటరాయశాస్త్రి వంటివాఁడు. పండితప్రకాండుఁడైన కోలెరిడ్జియందు కవితాసంపద అంతగా గోచరింపదు. షేక్స్‌పియరునుగుఱించిన యీతని విమర్శనలు భావబంధురమైనవి. మహనీయుల సఖ్యమందు (Lake Poets) మసలి సౌదే సాంగత్యవాతూలమును కొంత తనరచనయందుఁ జూపఁ గలిగెను. సెల్డన్‌గుఱించి యీతఁడు వ్రాసిన గద్యగ్రంథమాత్రము గణనీయమైనది. విభిన్నప్రకృతులుగల వీరిశైలి, విభిన్నమై యున్నది. వర్డ్స్‌వర్త్, షెల్లీ, కీట్సులు మువ్వురునుగూడ శకుంతములపై పద్యములు వ్రాసిరి. (Vide: "The Sky Lark", "A Sky Lark", "The Nightingale") వర్డ్స్‌వర్తుకవి వృద్ధుఁడు, యోచనాపరుఁడు. ప్రకృతిసౌందర్యమున మునిఁగియుండువాఁడయ్యు, కష్టైకాపునందును, తాళ్లగుట్టయందునుగూడ నీతఁడు లోతుతలఁపులను గనుగొనును. ఈతని మానసమే శకుంతమై, అవనిపై గభీరయోచనాగర్భితదృష్టిని పఱపుచు, దివియం దొప్పెను. ఈపక్కిచూడ్కు ఐహిక, ఆముష్మిక, భౌతిక, ఆధ్యాత్మిక ప్రపంచములను గలుపు అద్భుతమైనతీవ ("True to the kindred points of Heaven and Earth"). చెన్నినవలెనే మిల్టనుపై నీతని కెంతేని మక్కువ కలదు. మిల్టనుతత్త్వమును గొంత నీతఁడు తనదిగావించుకొనెను—ఈతనిపక్షి భావమయ మైనది. ఇక షెల్లీపక్షిని చూడుఁడు. గానకళయట్లు చరచర నిది వాతూలపథమున వినువీథి కెగసెను. షెల్లీహృదియందలి ఉద్వేగమును, ఉత్సాహమును, ఉద్వేలమును శకుంతమై ముక్తినందిన పరమహంసవలె, గగనసీమ యందు నృత్యమొనరించెను. సత్యము సౌందర్యమనియు, సౌందర్యము సత్యమనియు ("Truth is Beauty, Beauty is Truth") వచించు కీట్సుకవివిహంగము, పక్కియై యొగసిన ఆతని మానసమే కాని ("The Viewless wings of Poesy") వేఱుగాదు. ఈ కవిపుంగవులశైలి, వీరి ప్రకృతులుదార్చిన దువ్వలువ.

షెల్లీ వాతూలకాంక్షి—ఈతని మనసు చిఱుతప్రాయము నుండియు వాతూలమై వీచుచుండెడిది. తుద కది వాతూల సంక్షుభిత వార్ధియందే యీతని ముంచివేసినది. హిల్లోలమున నెగసిన ఈతని పక్షికిని, ఆకుమూఁకకును, (Vide: "Shelly's Ode to the Western wind") మేఘమునకును (Vide: Shelley's "Cloud") ఒక ప్రకృతి కలదు. భారతషేక్సిపియరు మేఘమునకును, షెల్లీ మేఘమునకును నెంతేనిభేదము కలదు.

భిన్నదేశములవారలయ్యు కాళిదాసుషెల్లీలు ఒకేవిధమైన సారస్వతమునఁ గ్రుంకులిడిరి. మరుభూమిమాడ్కి భావమునుగాని, వట్టి గడ్డిపరకలఁబోలు మాటలనుగాని కాళిదాసు అభిలషింపలేదు. రాగరంజితములైన చూపులను, మధురమైన మాధవీలతలను, తియ్యనితీవల కానయగు గీతకళలను, పట్టుదారములను, పొందామరలను, కుసుమశేషరములను, జాబిలికేకలను, కన్నీటిదొంతరలను, చిక్కుగములను, రవికిరణములను, మధురోక్తులను, ముత్తెపుఁజేరులను, పైఁడితమ్మలను, వినీలశకములను కైతసెలంతకు జడగా నల్లి, ఆమెసోయగమునకు మురియుచు, తనహృదయసీమ నామెను జేరిచి, కాళిదాసు స్వర్ణసామ్రాజ్యము సేలెను. షెల్లీ కూడ శృంగారము నభిలషించిన కవిశేఖరుఁడు. స్వర్థమైన మెకాలే (Lays of Ancient Rome తక్క తక్కిన యీతనిపద్యములు రసరహితము లైనవి) కవిత్వమువలెఁగాని, పాడి మాటలందు పారళు తన పూర్వశతాబ్దపు సారస్వతమువలెఁగాని

యీతని కవిత వెల్లసైయుండదు. ఈతని వీణాయంత్రము (Vide: Shelley's "Guitar") ఈతని హృదయము. ఈతని వచనములు సురపురవారాంగనలట్లు నృత్యముసలుపును. అయినను కాళిదాసు నందలి సింగారముగాని, మధురకవితాసలిలముగాని షెల్లీ మొగులులో లేదు. ప్రకృతిసౌందర్యమున కొందును దీసిపోని కాళిదాసుహృదయము పాఠకుల హృదయములందు ప్రకృతివిభూతిని గుమ్మరించును. ఈయద్భుతప్రజ్ఞయందు భారతకవిసమ్రాట్టు కేవలము షెల్లీనేకాక, షేక్సిపియరుమహాకవినిగూడ మించెను. కాళిదాసు కేవలము శృంగార పూరుషుఁడే కాఁడు. ఒక్కొక్కసందర్భమునందు సభ్యతకు విరుద్ధముగా నున్నట్లు తోఁచు ఆతని రచనలందు గభీరతత్త్వముకూడ ఇమిడియున్నది. ఇది కాళిదాసుప్రజ్ఞయో, కాళిదాసును గనిన సంస్కృతసారస్వతముయొక్క ప్రజ్ఞయో పాఠకులే యూహింపవలెను. సంస్కృతమున కెనయైనభాష పృథ్వియందు లేదు. దీని యందలి ప్రత్యేకురము—ప్రత్యేకురమే యనవేల, ప్రత్యేకురప్రత్యేంగము-బహుళ భావబంధుర మైనది. లేటిన్, గ్రీక్, ఏంగ్లోశాక్సన్, ఐస్‌లాండిక్ ధాతువులను ఆంగ్లపదములనుండి వెల్లగించిచూచినను, సంస్కృతమందుఁ జిక్కినట్లు అద్భుతభావమూలము లందు చూపట్టవు. పండినచేనువలె సంస్కృతమున నుత్పత్తియను భావక్షేత్రము ఆంగ్లమున కానంబడదు. శ్లేషకవిత్వము నవలీలగ చేఁజిక్కించు సంస్కృతమున కాళిదాసు తనకైతను వ్రాయుట కాళిదాసు భాగ్యము. కాళిదాసు భారతీయుఁడు. లోతుయోచనయు, గభీరతత్త్వమును భారతీయుని సహజలక్షణములు. వర్డ్సువర్తు, బ్రౌనింసలందు వేఱువేఱుతీఱుల నీగుణ మించుక తోఁచినను తక్కినఆంగ్లకవులందు చూపట్టలేదు. గోల్డుస్మిత్‌మన హైడాస్‌పిస్‌నదిని (Vide: "Traveller"), మిల్టన్ లక్ష్మీయుతమై ఒకప్పుడు వరలిన లావోరునగరమును (Vide: Paradise Lost) ప్రాచీనవిభవమును కొలఁది మాటలలో పొగడినట్లు, షెల్లీ మనచంపకము నొక్కమా ఉల్లేఖించినను, మన గభీరతత్త్వము నీతఁ డెఱుఁగఁడు. అందుచే నీతఁడు మన కాళిదాసునకుఁ దీసిపోయెను. ఈశక్తిభేదము వీరిశైలియందలి గుణభేదమును తెల్ల మొనరించుచున్నది.

కాళిదాసు నటుంచి అధునాతనభారతమహాకవియగు రవీంద్రుని షెల్లీతో పోల్చిచూడుఁడు. తన కవితాజీవనమున తొలుత రవికవి, షెల్లీని ఆదర్శపురుషునిగాఁ జేకొనెను. చెప్పనేల, రవీంద్రుని వంగపద్యములను కొన్ని యేఁటి వెలుపలఁబెట్టితిమేని, వీని నీతఁడు షెల్లీనుండి దొంగిలింపలేదా యని తోఁచును. నకలుపని కవిపనికాక మఱిపని యనిపించుకొనును. కాని యీనకలు రవీంద్రుని నకలుకాక; రవీంద్రుని ప్రకృతియందలి షెల్లీనకలని విమర్శకులు గుర్తింపవలెను. షెల్లీహృదయము వీణాయంత్రము—రవీంద్రుని హృదయమును వీణాయంత్రమే. సంగమేశ్వరుఁ డీవీణెను మీటినపుడు రవికవిమనసు షెల్లీమనసువలె అద్భుతముగ నృత్యముసలిపెడిది. ఒకేప్రకృతిగల వ్యక్తుల భావములును, శైలివిధములును ఒకేరీతి నుండును. దొంగయొరవడికిని ఎమటిదానియం దాత్మజ్యోతిని గాంచిన ఒరవడికిని ఎంతేనిభేద మున్నది. స్కాట్‌కవి "ఐవేన్హో"ను చూచి యెఱుఁగని బంకించంద్రుని "దుర్గేశనందని" యుం "దైవేన్హో" భావములు నిండియున్నవి. ప్రకృతియైక్యత రవికవిని షెల్లీకవియందు ముంచిపఱచి.

రవీంద్రుఁడు వంగీయుఁడు. వంగీయుఁడు ఉత్సాహము. వంగవాసిసహజ గుణమునకు, వంగసారస్వతమును తూగుటయ్యాలలం దూపిన వంగవైష్ణవమతము తోడై రవీంద్రుని మనసునఁ బొదివెను. చైతన్యుని వైష్ణవము తన్మయమై, ఆనందమయమై యుండును. తాండవనృత్యమునకు గౌరాంగుఁడు వేఱుకేరు. వంగవైష్ణవతత్త్వమును రవీంద్రుఁడు తనివారఁ గ్రోలెను. ఆనందకామియగు షెల్లీ నీతఁడు ప్రేమించుట కిదియే కారణము.

చైతన్యుని వైష్ణవమతమునకును, రామానుజమతమునకును వ్యత్యాసము కలదు. తురక యొకఁడు చైతన్యదాసుఁడై, హరిదాసు కాలేదా? అక్బరు ఊహించివిడిచిన మతమును తనది గావించుకొని, మూఢాచారములను తెగనఱికిన రామమోహనుని బోధనలను దిగమ్రింగి, స్వాతంత్ర్యకాంక్షీయైన రవీంద్రునకును, స్వాతంత్ర్యాభిలాషియైన షెల్లీకిని పోలిక కుదిరెను. చెప్పనేల, ఇరువురును కవలలై వర్ధిల్లిరి.

కాని రవీంద్రుఁడు భారతీయుఁడు-మహర్షినందనుఁడు- గభీరతత్త్వసింధువు. యువకుఁడైన రవికవి, ఉత్సాహమందే తేలి భారత షెల్లీ యాయెను. వయసుపెఱిగినకొలఁది భారతమహత్త్వ మాతని హృదయమందు సమధికమై పెంపొందినది. నిజవ్యక్తిత్వమున శోభిలు రవీంద్రుఁడు తన తరువాతికవనమున బాహ్యప్రకృతిచిత్రములనేకాక, అంతరంగప్రకృతిచిత్రములనుగూడ ప్రదర్శించెను. గభీరములైన సత్యములను వ్యక్తీకరించెను. లేతవిందెయై యున్నపుడు షెల్లీయై, పరిపక్వమైనపుడు తానెయై రవీంద్రుఁడు నేఁడు పృథుకవీంద్రుఁడాయెను. నేఁటి రవికవిశైలి షెల్లీశైలికి ప్రతిబింబమనరాదు.

కాలపరిస్థితులకును, శైలికిని సంబంధ ముండు నంటిమికదా. దేశచరిత్ర సారస్వతమున మార్పులుపుట్టించుట ప్రసిద్ధవిషయము. జిజ్ఞాసయు, విమర్శయు విశేషముగా పెంపొందుకొలఁది, ప్రాత తలఁపులు నేలరాలి, నూతనభావములు తలయెత్తును. తలఁపులనుబట్టియే సారస్వతమును, శైలియు మాఱుచుండును. ప్రపంచచరిత్రలను పరికించితిమేని, ఎన్నేని దృష్టాంతములు కనులఁబడును. గ్రీకురాజకీయములందు ప్రజల నుత్సహించుటకు చల్లని ఫోసియక్‌స్వరముగాక డెమస్తనీస్-జలదగంభీరస్వర మవసరమాయెను. రోముపరిస్థితులు సిసేరోను పుట్టించెను. డెమస్తెనీసు, సిసేరోల యుద్దేశములును, ప్రకృతులును వేఱుకావున వారిశైలియందు భేదముండెను. గ్రీకుప్రకృతికి సహజమైన కళాసౌందర్యము డెమస్తెనీస్‌శైలియందు ప్రసుమించెను. సిసేరోశైలియందు రోమనుప్రకృతికి సహజమై, నిబంధనశాస్త్రమున కనుకూలమైన స్పష్టోచ్చారణ మున్నది. బాయ్రా

నిరంకుశత్వమును చీల్చు కత్తిపోటువలె వాల్టేరురూసోల శైలి వాడియై, ఫ్రాన్సుసీమయందు విప్లవమును కేకత్తించెను. అమెరికనులపై వ్రాలిన సుంకముల (Tax on Tea, Glass and Paper) నెదిరించుపట్ల బర్కు మహాశయుఁడు తన కేసును స్పష్టముగ బోధింపఁ దలఁచిన న్యాయవాదివలె సాధారణశైలినే ప్రయోగించెను (Vide: Burke's speech on American Taxation). అమెరికనులయెడ నిర్బంధవిధానముఁ జూపినయెడల, దలపడు ముప్పును దెలుపుచు తదుపరి యాతఁడు కావించిన మహోపన్యాసమును, వారకు హేస్టింగ్సు నిరంకుశత్వమును బయటపెట్టుచు నీతఁ డొనరించిన ఉపన్యాసమును (Vide: Burke's speeches on Conciliation with America and Impeachment of Warren Hastings) ఉద్వేగసంభరితమై, గంభీరభావబంధురమై యున్నవి. ఫ్రాన్సువాసుల చిక్కుల నంతగా గుర్తింపక, వారి నాతఁడు దూషించుచు వెల్వరించినగ్రంథము ఆంగ్ల సారస్వతమునొక్క పటుత్వమును ప్రదర్శించు మహోద్భటగ్రంథమయ్యె క్రోధోజ్జ్వలమై, అనుచితవాక్కులతో నిండియున్నది. (Vide: Burke's "Reflections on the French Revolution") అన్నిటియందును నొకే వ్యక్తికిక్తి గోచరించినను, విషయభేదమును బట్టియు, విషయము ననుసరించిన వ్యక్తీయభిప్రాయము ననుసరించియు శైలి మాఱినది. ఆటుపోటిన పిల్లరుశైలి గాల్డ్‌శైలికి పోలక పోవుటకు కారణము, గాల్డ్‌యందలి తత్త్వచింతగాని, గభీరతగాని పిల్లరులో లేకపోవుటే. గాల్డ్‌హృదయము అలంకారముల ఊట! లోఁతునకును అందమునకును గాల్డ్ గాల్డ్‌కే సాటి. ఈతనిశైలి జర్మనీ దేశమునకు నూతనజన్మమును, నూతనరూపును ఒసఁగెను.

ఎలిజబెత్ రాజ్ఞికాలమున ఆంగ్లసారస్వతము అద్భుతతేజమును దశదిశలఁ జిమ్మినది. ప్రాతపిలుగులు కడతేఱి యుద్ధాంగణములందును, వాణిజ్యసీమలందును, నేలయందును, నీటిమీఁదను ఆంగ్లేయులు అద్భుతక్రియలను నెఱపుటచే—ఆంగ్లచరిత్రమున అపూర్వసంఘటనలు తోఁచుటచే ఆంగ్లసారస్వత మపూర్వరూప మందినది. తొంటిపద్ధతులు ఈగిపోఁ దొడఁగినవి. గ్రీకులకవులును, రోమనులకవులను ఆంగ్లేయుల కాచార్యులై యుండువారు. తనకాలమందు ప్రవించు భావధునియందు మునిఁగి షేక్సిపియ రీయాచార్యుల కంజలెత్తఁ దలఁచుకొనలేదు. ఒరులవ్రాతల (Holinshed's Chronicle and (Menaechmi of Plautus) నాధారముగాఁగొనినను, ఈతఁడు తన పుంతను తాను త్రొక్కును. ఎరువుయాకలను గొని మురియువాఁడని యాతని గేలిచేసిన గ్రీనున కీతని పద్ధతి నచ్చలేదు. బెన్‌జాన్‌సన్, బ్యూమంట్, ఫ్లెచర్ మున్నగువారి శైలికిని షేక్సిపియరుశైలికిని భేద ముండుటకు కారణము స్థలకాలనిబంధనలను, (Unities of Time and Place) ఇతరప్రాచీననియమములను (Classical Rules) ఈతఁడు పాటింపకపోవుటని ఆంగ్లసారస్వతవిద్యార్థు లెఱుఁగుదురు. ఆంగ్లచరిత్రయందు నానాటఁ దోఁచు మాఱుపులు ఆంగ్లశైలియందు తోడ్తోడనే తోఁచుచున్నవి. వివిధసమయములందలి (The Early period, the Chaucorian age, The Spencerian and Shakesperian period, The Miltonic age, The Restoration period The Augustine age, The Romantic Period, The Nineteenth century and Twentieth century literary periods) కాలపరిస్థితుల ననుసరించి ఆంగ్లసారస్వతమున గోచరించిన మార్పులను, శైలిభేదములను చర్చించుట కీవ్యాసమున చోటుచాలదు. అధునాతనయుగమున రాజైనది భౌతికశాస్త్రమగుటచే నేటిసారస్వతము భౌతికనియమముల ననుసరించి యుండవలెనని మానవప్రపంచమంతయు ఘోషించుచున్నది. భౌతికశాస్త్ర వృద్ధివలన, మానవదృష్టి—బాహ్యదృష్టియే యనుఁడు—అధికమాయెను. భేదరాహిత్యభావమును, స్వాతంత్ర్యకాంక్షయు, ప్రజాపాలనమును, ప్రత్యేకవ్యక్తిస్వత్వమును దలయెత్తి ఏమినుడివిననను అది స్పష్టమై, ప్రజలకు గ్రాహ్యముకావలెననియు, ఏకొలఁదిమంది ప్రత్యేకవిభూతియో కాపుండవలెననియు వాకొనుచున్నవి. శైలి సులభమై యుండవలెనని నేటి ప్రజాసేవకులును, ప్రజాసేవకుల అడుగుజాడలందు తమకలములను నడపు సాహిత్యసేవకులును పలుకుచున్నారు.

ఎడ్డరువాలెస్, హెచ్. జి. వెల్సు, గాల్సువర్దీ, బెర్నార్డ్ షాలు అధునాతనయుగ ఆంగ్లసారస్వతాచార్యులలో ముఖ్యులు. ప్రౌనింగుయుగమునుండి వీరు వేఱైరి. ఇబ్‌సెన్‌మార్గమునుబట్టి చనిన గాల్సువర్దీ మున్నగువారు సాంఘికసేవకై కలముఁ బెత్తి, సంఘదురాచారములను కనులెదుటఁ బెట్టి సంఘజీవనమందే మనసు నిలిపిరి. (Vide: Galsworthy's Social Drama "Justice") ఎడిసన్ మున్నగువారి క్లబ్‌యుగమందలి సారస్వతమునకును, రమారమి రెండు శతాబ్దముల సైన్సుసామ్రాజ్యమును, సైన్సుచెడుసలను జూచిన నేటి సారస్వతమునకును ఎంతేనిభేద మున్నది. తనముందరివారి గోడుగాని, గొప్పగాని కన్నెత్తిచూడని బెర్నార్డ్‌షా తన తెన్ను తాను త్రొక్కును. స్పష్టమై, తీవ్రమైన ఉచ్చారణమును కాంక్షించు ప్రజ లీతని Apple Cart ను నమలిమ్రింగిరి. నేటి Adventures of a Black Girl ను దోసెయట్లు దవుడలందు మెలివెట్టుచుండిరి.

నేటి భావవాతావరణము పృథ్వియం దన్ని సీమలందును నొకతీఱున పీచుచున్నది. నేఁడు భారతసీమయందు గణనీయమై యున్న వంగసాహిత్యము నించుక పరిశీలింపుఁడు. స్వదేశమన్నను, స్వరాష్ట్రమనినను చెవిగోసుకొను వంగీయులు ఆంగ్లసాహిత్యము ననుసరించియే తమ సారస్వతమును నడపిరి. ఇది వంగేతరులకు విరుద్ధముగ చూపట్టవచ్చును. అభివృద్ధిగోరు వారు అవసరమగుపట్ల అనుకరించుటకు వెనుదీయరు. వీరి యనుకరణము అంధానుకరణము కాదు. ఒరుల యాదర్శము ననుసరించి కొంతదూర మరిగి, వీరు తమవ్యక్తిత్వమును తాము తేటపఱుచు

కొందరు. ఆంగ్లసారస్వతమును వెలివెట్టని వంగసాహిత్యము, నేడున్నతినందినది. బంకించంద్రుని యుగము అద్భుతములను, విద్వూరములను, ఉన్నతాశయములను, గంభీరభావములను, సౌందర్యమును, సౌఖ్యమును, ఆనందమును, ఆర్తిని, ఆశాభంగమును వ్యక్తీకరించెను. కావున నాటి వంగసారస్వతము గంభీరమై, సౌమ్యవసంపన్నమై యుండెను. దేశదారిద్ర్యమును, ప్రజాదుఃఖమును విబృంభించుచుండ కళాకాళ్యమునకును, కవితాసై పుణ్యమునకును, ప్రకృతిసౌందర్యమునకును తావేలయని నేటి వంగీయు లనిరి. అందుచే నాటి యుత్సాహమును, చిత్రవిచిత్రరచనమును నేటి వంగీయునకు రుచింపవు. ఇపుడు వంగసీమయందు బంకించంద్రునిగాని, పాంచకడీదేనుగాని ఆదరించువారు లేరు. "కపాలకుండల"ని గాని, "నీలవసనసుందరి"ని గాని, "చంద్రశేఖర"ని గాని, "ప్రతిజ్ఞాపాలనము"నుగాని నేడు తెఱచు వంగీయుడు లేడు. వంగసంఘస్థితిని ఉన్నదున్నట్లు తేటమాటలందు తెలుపుగ్రంథములే నేటి వంగసాహిత్యప్రపంచమున ప్రసిద్ధి నందుచున్నవి. శరశ్చంద్రచట్టోపాధ్యాయుడు వంగనభమున శరశ్చంద్రుడై నేడు వెలుగొందుటకు కారణ మిది. శరశ్చంద్రు నందలి కవిత శరశ్చంద్రచటర్జీయందు లేదు. చటర్జీ శరశ్చంద్రుడు సంఘసేవను ఆదర్శముగా గొనియే తనకలమును సాగించుచున్నాడు. పల్లెవాసులపై నీతనికిగల ప్రేమ ఈతని "పల్లీసమాజ్" వల్లను, నిరంకుశత్వమునెడల నీతనికిగల క్రోధము "పథేర్ దాబీ" వల్లను గుర్తింపఁబడును. ఇపు డీరెండవగ్రంథమయొక్క పీకి నొక్కఁ బడెను. ఇది జీవింపరాదని ప్రభువులు శాసించిరి. ఈతని "బిందూర్ ఛెలే", "రామేర్ సుమతీ", "దత్త", "బడౌదిది" "మేజదిది" "బిరాజ్ బౌ", "పరిణీతా", "చంద్రనాథ", "పండితమహాపాయి"లు అమూలము సంభ్రమణలతో నిండియుండును. ఈతని "చరిత్రహీన్" "శ్రీకాంత"లు ఉద్గ్రంథములుగా నెన్నఁబడుచున్నవి. ఈతని "గృహదహనము" నిఘంటువువలె నుండును. ఈగ్రంథములందు కథాచమత్కారము సున్న. అధునాతనవంగసంఘమును ప్రతిబింబించు దర్పణము లీపుస్తకములు. శరశ్చంద్రుడు వాడుకమాటలనే ఉపయోగించును. నూతియందుఁ బడిన తాలవలె నీమాటలు చివాలున చదువరిహృదయమునఁ బడిపోవును. వంగదేశమందలి పండిత పంచాస్యులు, శరశ్చంద్రుని మాటలకు ఆంక్షపెట్టక "దిగ్విజయమందితి"వని యీతని నాశీర్వదించిరి. "నాపని ముగిసినద—నీ వింకను చేయవలయు సేవ యెంతేని యున్నది. అభివృద్ధి నందుము" అని రవీంద్రుడు, గతవత్సరము, వంగసీమ, శరశ్చంద్రోత్సవము సలుపునవసరమునఁ బన యాశీస్సు నంపెను. ఏకగ్రీవముగ వెడలిన ఈయాశీస్సులు, వంగసీమయందు నేఁడు పట్టాభిషేకమందిన వాడుకమాటకే యని ఆంధ్రసోదరులు గుర్తింతురుగాక.

వంగసోదరిదెస ఆంధ్రసోదరి దృక్కులు ప్రసరింపుచునేయున్నది. సంస్కృతమును పఠించినట్లు, మన పండితపంచాస్యులు వంగభాషనుకుఁ గడంగిరి. కొంద అనువాదములకు పూనుకొనిరి. వంగసీమయందలి వాడుకమాటకుఁగాని, వాడుకమాటయందలి జాతీయమునకుఁగాని అవగతులుగాని తెలుఁగుసోదరులు కొందఱు అనువాదములకు సాహసించి 'తప్పులతడకలు' ఆంధ్రసీమయందు వదలుచున్నారు. వంగసారస్వతహృదయమును గుర్తింపని వీరి వ్రాతలవలన ఆంధ్ర సోదరులు మోసపోకుందురుగాక. వంగసాహిత్యమును రుచిమాచిన శ్రీ శివశంకరశాస్త్రిగారు వంగీయుల ననుకరించుచుండిరి. వెనుకటి పద్ధతులను, పురాతనబంధనలను వెలికిలఁద్రోయవలె ననుచుండిరి. ప్రజాసేవ చేయవలెనన్న, వాడుకమాటలనే ప్రయోగింపవలెనని వర్తమానాంధ్రసారస్వతోద్యమాచార్యులు, మహోపాధ్యాయులు శ్రీ గిడుగు వేంకటరామమూర్తిగా రనుచున్నారు. సారస్వతము సంపూర్ణముగ ప్రజాసేవయే అగుచో, వీరి యుద్దేశము మహత్తరమైనదని చెప్పకతప్పదు.

ప్రజాసేవ విపులభావసమన్వితమైనది. ప్రజలదుస్థితిని పాపుచే ప్రజాసేవ చేయుటని పల్వురు నేఁడభిప్రాయపడుచున్నారు. సారస్వత మొక్కసేవమాత్రమేకాక కళకూడయని వీరు గ్రహింపవలెను. టాల్‌స్టాయిజీవనమున సారస్వతోద్దేశములు ప్రస్ఫుటించెను. ఆతఁ డాసులను, నిరుపేదలను, హాలివాండ్రను, అభాగులను టాల్‌స్టాయ్, అస్సెసీసన్యాసి, రస్కిన్, గాంధులఁబోలు యోగుల నుండెపేగుఁజేసెను. సన్యాసికాకమున్న టాల్‌స్టాయ్‌హృదినుండి వెడలిన శైలికిని, యోగియైనపిదప ఆతనికలమునుండి స్రవించిన శైలికిని ఎంతేనిభేదమున్నది. తొలిశైలియందలి సౌందర్యలహరి మలిశైలిలో లేదు. నీతిప్రబోధమును, సాంఘికాభ్యుదయమును స్పష్టోచ్చారణమునఁగాని ప్రజలను జేరవు. నిరుపేదలైన రమ్యహర్మ్యవాసుల కష్టనిష్ఠురములను చూచి, రస్కిన్ యోగి, పేదరికమును కవుంగలించుకొనెను. న్యాయస్థానములందును, ఉన్నతసౌధములందును దోచిన అనుచితవిధానములను వెల్లడించెను. ఐశ్వర్యమందు పొరలాడు దురాచారములను బయటఁబెట్టెను. ఈతనియుద్దేశమును గ్రహింపఁజాలక సుప్రసిద్ధమైన యీతని "Resurrection" నీతిబాహ్యమైయున్నదని John Bellows టాల్‌స్టాయిని వెక్కిరించెను. వినీతభావమున ప్రత్యుత్తరమొసఁగుచు (౩-౧౩-౧౯౦౧) రస్కిన్ యోగి తనయుద్దేశమేమో ఆతనికిఁ దెలిపెను. యుద్ధమువలని అరిష్టములఁజూపిన పాశ్చాత్య మహనీయులలో రస్కిన్ మొదటివాఁడు. ఈతని వ్రాతలే ఆంగ్లేయసంఘసంస్కరణమునకు పునాదు లాయెను. గాంధిశైలి గాంధివలెనే యుండును. ఈశైలి యందు పట్టుపుట్టముకాక అంగవస్త్రము తోఁచును. భూగోళము వంతను గప్పగలిగిన యీచిన్నిగుడ్డవలె, చులకనైన ఈతనిశైలి అధునాతనపృథ్విని సత్యాగ్రహభావములచే నింపివైచెను. గాంధి చేతియందనారతము సాగుకండెకును, కదురునకును, కలమునకును భేదము లేదు. గాంధిశైలి మృదులమైన ఖద్దరువంటిది.

దరిద్రనారాయణులను కొలుచువారు వైష్ణవభక్తులు. భక్తి యోగుల శైలికిని ఈ శైలికిని భేదముండదు. తులసీకాష్ఠమాలను

ధరలు

1 రతి	రూ. 1-10-0.
½-రతి	0-13-6.
¼-రతి	0- 7-0.
1-శేరు	1- 0-0.

తపాలాఖర్చులు ప్రత్యేకము.

☞ ప్రతి గృహలక్ష్మీయు

బంగారు పతకములు పొందిన

మూర్ఖ- నల్ల

"జే"

మిస్కి- ఇంగువ

J

యుపయోగించుచున్నారు.

అన్నిచోట్లయందును సంతోషముతో అమ్మకముచేయబడుచున్నది. సువాసనలోను, కారములోను, రంగులోను నూ యొక్క- "జే" మార్కు- మిస్కి- యింగువకు సమానము లేదు.

ఒకతూరి యుపయోగించి చూడుడు.

విలాసము: గోపాల్‌జీ అండు కంపెనీ,
203, గోవిందప్పనాయని వీధి, మద్రాసు.

(ఫోను. నెం. 342న.) బ్రాంచి: కుంబకోణం. మధుర.

మీరుకూడ నెందులకు చేయగూడదు?

సిగరెట్టులు	సుద్దపుల్లలు	సబ్బులు	మైనపువత్తులు	ఉక్కు-కలములు
పెన్సిళ్లు	కొలతబద్దలు	రాజకొండలు	దువ్వెనలు	ఉత్తరములక్లిప్పలు
కలముపుల్లలు	నిప్పపుల్లలు	కవరులు	గుండీలు	మరియు

మంచుగడ్డ

వానియంసు ధనము గలదు. మీరు చెల్లింపగల ఖరీదునకే మేము వాని పూర్తి యంత్రసామగ్రి సంతయును సరఫరాచేయుదుము.

మరియును

పలువిధరంగులలో ముద్రింపబడిన అంటుగొట్టములు, వానిని నింపుటకు, మడచుటకు, మూయుటకు బిగించుటకు యంత్రములున్నూ, ప్యాకింగుమిషనులు, నరములుసరితీయు మిషనులు, బిలియర్డ్సు, 12' మొదలు 6' వరకు కలిసియున్న డైనింగ్ అండ్ బిలియర్డ్సుబల్లలు, సామాన్యబల్లలమీదబిగింపబడు బిలియర్డ్సు, ఆరామికుర్చీలు, మడతబల్లలు మున్నగునవి. వివరములకు:—

A. HICKEY & SONS,
Post Box 60
Cawnpore.

ఏ. హికీ అండ్ సన్సు,
పోస్టుబాక్సు 60, కాన్‌పూరు.

ది మ్యూచుయల్ అస్యూరన్సు కంపెనీ

లిమిటెడ్

పరిపాలకవర్గము

సాకార్ సి. అబ్దుల్ హకీం సాహెబుగారు, యెక్సుషెరీఫ్ ఆఫ్ మద్రాసు, మర్చంటు, డైరెక్టరు, ఇండియన్ బ్యాంకు లిమిటెడ్ మద్రాసు. (అధ్యక్షులు)

టి. ఆర్. వెంకటరామశాస్త్రిగళ్ గారు, బి. ఏ. బి. యల్., సి. ఐ. ఇ., యెక్సు అడ్వకేటుజనరల్, మద్రాసు (డిప్యూటీచైర్మన్).

శ్రీమతి రాధాబాయి సుబ్బరాయ్ గారు, బి. ఏ. కుమారమంగలం జమీందారిని, మద్రాసు.

రావుబహదూర్ వి. తిరువెంగడాచార్య చెట్టిగారు, సీనియర్ పార్టనర్, హోల్ అండుకో, మద్రాసు; డైరెక్టరు, ఇంపీరియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.

దివాన్‌బహదూర్ యం. బి. సుందరం నాయుడుగారు, షెరీఫ్ ఆఫ్ మద్రాసు.

సం. రం. సోమయ్యచెట్టియార్ గారు బ్యాంకరు, మద్రాసు.

కే. వి. కృష్ణస్వామిఅయ్యర్ గారు, బి ఏ. బి. యల్. అడ్వకేటు, మద్రాసు.

యస్. కుంజితపడంగారు, బి. ఏ. బి. యల్. (యక్సు-అఫిషియో డైరెక్టరు అండ్ సెక్రటరి.)

మీ యితర కొనుగోలుల్లందువలెనే
మీ భీమాయందుగూడ స్వదేశీభావము కలిగియుండుట ముఖ్యమైన
విషయము

భారతీయసంస్థయందు భీమాచేసినచో, తమను మాత్రమే గాక, స్వదేశీపరిశ్రమాభివృద్ధిని సహితము కాపాడినవారగుదురు.

కావున దీనియందు బీమాచేయుడు.

ది మ్యూచుయల్ అస్యూరన్సు కంపెనీ

లిమిటెడ్

లింగ చెట్టి వీధి, మద్రాసు.

The Mutual Assurance Co., Ltd.,

LINGA CHETTY STREET, MADRAS.



1. ఆంధ్రజనసంఘము, పంచమవార్షికోత్సవము-శల్యాణి, అధ్యక్షులు: ప్రకాశగిరి రామమూర్తిగారు; 2. ఆంధ్రజనసంఘము సభ్యురాండ్రు.



1. మైసూరు శ్రీ వేంకటరమణ ఆయుర్వేద కళాశాల విద్యార్థులు, పండితులు. 2. ఆంధ్రభక్త యువజనసంఘము, సిరియూం.

తెలిచిచూడుఁడు. అక్కఁజములు చదువఁగలిగిన ప్రతివానికిని, అద్ద మండలి నీడవలె, అందలి భక్తిభావము స్పష్టమైయుండును. భక్తుని వలెను, భగవంతునివలెను, రెండేసిపంక్తులు తియ్యనైన యమకమున నడచుచు, తిన్నఁగ బోయి హృదయాభీష్టమునఁ జేరుకొనును. ఏసు కథలు చులకనైయుండునని శైబిలువిద్యార్థు లెఱుఁగుదురు. మహా మ్మదు వాడుకమాటలందే మత్ప్రబోధముఁ గావించి, జనసామా న్యముయొక్క దృష్టి నాకర్షించెను. భక్తిపూరితములైన పోతనపద్య ములు సులభశైలియందుఁ దేలియాడును. నిర్మలనీతిగర్భితములైన వాక్కుల నుచ్చరించుటం దాఁతేఁతేని మార్క్‌స్‌యూలియస్ శైలి యును, ఇటీవల గతించిన హార్డేక్ శైలియునుగూడ సులభమైయుం డును. తత్త్వశాస్త్రవేత్తలును, జ్ఞానయోగులును క్లిష్టమైన భావముల తోను, జటిలసమస్యలతోడను పెనఁగులాడుదురు. కావున వీరిశైలి కూడ సాధారణముగ జటిలమయ్యే యుండుము. శంకరాచార్యుని శైలి సామాన్యులకు బోధపడదు. శంకరునిబోలు మేధాసంపన్నుఁడు పృథ్వియం దేకడనైనను, ఏకాలమందైనను పుట్టియుండలేదు. ఈతని వైదికధర్మప్రతిభ పామరులకు దురూహ్యమైయుండెను. పోతనశైలియందు భేదములు చూపట్టుటకు కారణము భాగవతము వ్రాయుతటి సందర్భానుసారమైన భిన్నభావములు ఆతనిమనసునఁ దోఁచుటయే. సాధారణముగా స్త్రీలకు బోధపడునది భక్తియోగము గాని జ్ఞానయోగముకాదు. ప్రౌఢకావ్యములు వీరికి బోధపడవని యెఱిఁగి భక్తిబంధురములైన ఉత్తమాశయములను గొందఱు కవులు ద్విపదలందే వెదఁజల్లిరి. రంగనాథ రామాయణము, సిద్ధేశ్వరచరి త్రము, నలచరిత్రము, రాజయోగసారము, హరిశ్చంద్రోపాఖ్యా నము, పరమయోగి విలాసము మున్నగు గ్రంథము లిట్టివి. ప్రాకృతభక్తుల మహితచరిత్రలను విశదమొనరించు బసవ పురాణమును తెలిచిచూడుఁడు. జాతిభేదములను పాటింపక, జనసామాన్యమునకు మత్ప్రతిభను దెలుపదొరఁకొనిన వీరశైవమును దొలుకాడించు ఈపురాణశైలి మిగుల సులభమై యున్నది. ఆళ్వా రుల నుడువును, శైవుల లింగమును పోలియే పాల్కురికిసోమనాధకవి కల ముండెను. రామదాసుకీర్తనలను, యక్షగానములను, భక్తిరస ముతో నిండిన పాటలును ప్రతినిరుపేదకును బోధపడును. భక్తునకు ఏమఁగడ దృఢవిశ్వాసముగాని గభీరయోచన గాదు. అంతయు రామ మయమని రామస్మరణ మొనరించు భక్తున కేవిమర్శనలను, ఏ మీమాంసలును గిట్టవు. తర్కశాస్త్రమును, తత్త్వశాస్త్రమును ఈత నికి బోధపడవు. తరంగములును, పదములును ఈతని తారకమంత్ర ములు. సులభభావమును కాంక్షించువానికి సులభశైలిగాక కఠినశైలి యెట్లు బోధపడును? కఠినభావబంధురములైన వేదాద్రిగ్రంథములు పామరుల కెట్లు బోధపడుము? పతంజలి, జైమిని, యాజ్ఞవల్క్య, పాణినులు సాధారణులను వెవరింతురుగాని ఆదరింపరు. ఇఁక పాళీ ప్రాకృతములను తెలిచిచూడుఁడు.

పాళీభాష బౌద్ధమతప్రబోధమునకు సాధనమైనది. బౌద్ధ మతము జాతిభేదములను పాటింపదు. సర్వజనులకు నుద్దేశింపఁబడిన బోధనము సులభమైయుండును. పాళీభాష పల్లెవాసుల మాటవలె నుండును. సంస్కృతమందలి కఠినవర్ణక్రమ మిందు కత్తిరింపఁ బడెను. దృష్టాంతము చూడుఁడు:

"అతీతే బారాణాసియామ్ బ్రహ్మదత్తే రజ్యంకారెంతే, బోధిసత్తో కపియోనియామ్, నిబ్బత్తిత్వా,—నాగబలో, థామపం పన్నో, హిమవంతపదేసే వాసంకప్పేసి ("సుంసుమారజాతకము"ను చూడుఁడు). "నమోతస్సభగవతో అరహతో భగవతోసమ్మాసమ్బుద్ధస్స". (Prayer)

కఠినసంస్కృతపదములు పామరులకు వాడుకమాటలగులకై మార్పులందెను. "భద్రే" "భద్దే" యాయెను. "స్తోకమ్" "తో కమ్" ఆయెను. ("తోకమ్గన్త్వా" సుంసుమారజాతకము) "మృగ" "మిగ" యాయెను ("నిగ్రోధమిగ" జాతకమును చూడుఁడు.) "వస్తు" "వత్థు" ఆయెను. "స్థవిర" "థేర" ఆయెను. "స్నాయువు" "నాహారు" ఆయెను. "అద్భుతము" "అబ్బుత" మాయెను. "దృష్టి" "దిట్ఠి" ఆయెను. (Buddha's Eight fold Path).

"నూత్తం గెయ్యం గాతు ఇదాని ఇతివుత్తకం
జాతికబ్బుతవేదల్లం నవాంగం సత్థుశాసనం."

"విద్యుల్లతవిద్యోతమానములు" "విజ్జులత విజ్జోతమానము" లాయెను. ("వానరింద" జాతకము చూడుఁడు). సంస్కృతధాతువు "కర్" నుండి పాళీయందలి "కారేసి", "కప్పేసి", "కప్పతి" పుట్టెను. "ప్రతిష్ఠతి" నుండి "పతిట్ఠతి" పుట్టెను—"సుమేధు వాసుప్పతిట్ఠతి" ("దీపవంశ" చూడుఁడు). సంస్కృతసమాసములు మార్పుచెందియే పాళీయందు ప్రవేశించెను. "ధనవస్సాపకకక్ఖ త్త యోగే లద్ధే" ("వేదబ్బ" జాతకము చూడుఁడు) "నిమ్మక్ఖికమధు పటలసదిసేమ్", "మజ్జపానసమత్తో" మొదలగునవి గమనింపదగును. "అభ్భంతరమ్ తే అట్ఠిగహనమ్" ("ధమ్మపదము"), "కప్పతీసింగి లోనకప్పో, కపిద్వంగులకప్పో", "పానాతిపాతవేరమని", "పరి నిబ్బుతంహి బుద్ధస్స", "వరమ్మయమ్ ఉదంబరమ్", "అనాధపిండి కస్స ఆరామే" ("మంగళసూత్తమ్"), "మతకభత్తమ్" మొదలగు నవి పాళీభాషయందు మార్పుతోఁ బ్రవేశించిన సంస్కృతపదసము దాయము. వాడుకమాటలను నిర్మించుపట్ల మనప్రాచ్యుల కున్న సాహసము నేఁడు మనకు లేదని నిరూపించుటకే కొలఁదిమాత్రపు పాళీమాటల నిం దుదాహరించితిని. చోద్యమేమున, పాళీలోని వాడుకమాటలకును మనతెలుఁగునందలి వాడుకమాటలకును అచ్చటచట పోలికలు కలవు. బౌద్ధయుగమున నాంధ్రులు భరతభూమి నేలి నందున, బౌద్ధప్రచారమునకు ఆంధ్రభిక్షుకులు పూనుకొనిరి. కావున, నాకాలమున తెలుఁగుపాళీలక్షైదోధులట్లు మసలియుండుము.

తెలుఁగుశాసనములందలి ప్రాచీనాంధ్రమును గుర్తించుటకు లక్ష్మణ రావుగారును, మిత్రులు సోమశేఖరశర్మగారును పాళీపండితుల సాహాయ్య మపేక్షించియుండిరి. తెలుఁగుపదములందలి తీఱునం దును, పాళీశబ్దములందలి పొఁదికయందును పోలికచూపినపుడు నాకు మిగులఁగూర్చు నాచార్యులను ఫున్నాగందపిద్ధార్థులను భిక్షుకసన్యా సులు అచ్చెరువొందువారు. జనసామాన్యమున కనుకూలించు సార స్వతములందు పోలికయుండుటకు హేతు వవి వాడుకమాటలతో నిండియుండుటే. బౌద్ధయుగమున తెలుఁగుపాళీ సమ్మేళన మున్నట్లు నిదర్శనములు తోఁచుచున్నను, ఆకాలమున ప్రత్యేకాంధ్ర మెట్లుం డెనో స్పష్టముగ తెలుఁగుటకు తగు నిదర్శనములు కానవచ్చుటలేదు. ఆంధ్రము ఋగ్వేదమునాఁటిదయ్యు, ("ఆంధ్రసాహిత్య పరిషత్ప త్రిక" ఆశ్వయుజకార్తీకమాసముల సంచికయందు ప్రచురింప బడిన మహాకవి కాశీభట్ల కృష్ణరాయశాస్త్రిగారి 'ఆంధ్రి-తద్విశిష్టత' అనువ్యాసమును చూడుఁడు) అత్యంతప్రాచీనవాఙ్మయములగు పాళీ ప్రాకృతములతోడను, వేదభాషలతోడను సంబంధముఁగలదయ్యు, శ్రుతి స్మృతిపురాణేతిహాసాదు లన్నింటియందును, ఖండాంతరసీమ లందును ప్రశంసనందినను, క్రమమగు నాంధ్రభాషాచారిత్రము కాన రాకుండుట దుఃఖకరము.

ఆంగ్లవంగసారస్వతచరిత్రలనుబోలు చరిత్రలు మనతెలుఁగున లేవు. చిలుకూరివారును, భావరాజువారును, మల్లంపల్లివారును ప్రశంస నీయమైన పరిశోధనము చేయుచునే యున్నారు. కాలక్రమమున నాంధ్రసీమయందు ఒక రిశెట్‌గాని, సునీతికుమార ఛటర్జీగాని తలయెత్తి ఆంధ్రభాషయందలి ఈలోపమును దీర్చివేయుదురు గాక.

బహువర్షములనుండి తెలుఁగును సంస్కృతము పూర్తిగ శాక్రమించివైచినది. తెలుఁగువ్రాయుతతి సంస్కృతైశ్వర్యమును చూపు పండితుఁడు గొప్పగ్రంథకర్తయని గణింపఁబడుచుండెను. ఏభాషయందును లేని వ్యాకరణనిబంధనములును, ఛందోనియమము లును మన తెలుఁగునఁ బ్రవేశించినవి. తన నిరంకుశత్వము తన్నే చెఱచి నట్లు, నిరంకుశభాషాశాసనమునకుఁ దలపడిన ప్రముఖులనే ముప్పు తిప్పలు పట్టివైచినవి. వ్యాకరణసూత్రములనుబట్టి చూచినయెడల, సాధారణుల మాటలుండ పండితుల వ్రాతలే 'తప్పులతడిక'లై యున్నవని ఋజువాయెను. తాము గుర్తింపని తప్పులున్న వ్రాతలను సాహిత్యమనియు, కొంతవఱకు ఛందోనియమములను పాటించి, ఒకఁడు వడివడి నాలుగుమాటల మచ్చరించినంతన నతఁడు కవికంఠీ రవుఁడనియు, మూలిగినను, నీలిగినను ఆతఁడాశుకవనమునే ప్రయో గించుననియు, ఛందోనియమముల నెఱుఁగనిదికావున గద్యము ఎన్నఁ దగినది కాదనియు, గద్యము వ్రాయువాఁడు పద్యము వ్రాయువానివలె పూజనీయుఁడు కాఁడనియుఁ దలఁచు మహనీయులు నేఁడుమ మన ఆంధ్రసీమయం దున్నారు. శానంజేసియేమి తెలుఁగుసారస్వతమున గద్యగ్రంథములు మిక్కిలితక్కువగా నున్నవి. ఆంగ్లవంగసీమలందు గద్యగ్రంథకారులు మూర్ధాభిషిక్తులైయున్నారు. గద్యముందు కవన ముండునా యనియు, గద్యలేఖనమున గొప్పందన మేమున్న దనియు తెలుఁగులు పెదవివిఱుచుము, భావశూన్యమయ్యు నాలుగుపంక్తులను పద్యముగలె పేర్చి, దీర్ఘముదీసి, చవుకబిరుదములు మెడదాల్చి యొకఁడు ప్రత్యక్షమైనంతన నాతనికి 'జయమంగళ' మనుచున్నారు! సారస్వతమేమో, సారస్వతహృదయమేమో యెఱిఁగినవా రాంధ్ర సీమయందు మిక్కిలితక్కువగ నున్నారని బిగ్గఱగ పలుకుటకు నేను జంకను. సారస్వతముగాని సారస్వతమును విడఁగొట్టుట, భాషా సేవకులను తప్పుగొప్పలనుండి తప్పించుట యగును.

నిరంకుశత్వము రాజ్యములను, రాజన్యులను నేలఁగూల్చునట్లే భాషాచక్రవర్తులనుగూడ కూల్చును. పాలనము ప్రజాక్షేమమును చేకూర్చునట్లు సాహిత్యపురోభివృద్ధిని పెంపొందించును. మితిమీఱిన నిబంధనములు పెచ్చిల్లినపుడు నిరంకుశత్వము తలయెత్తును. అక్కఱి గల నియమములు లేకున్నయెడల, నరాజకము విజృంభించును. ఎవరికివారే రాజులైన, విప్లవము పుట్టునట్లే, ఎవరికివారే భాషా శాసనమునకుఁ గడంగిన, భాషావిప్లవ ముద్భవించును. ఎదుటివాని స్వాతంత్ర్యమును పాటించి, నడచు స్వాతంత్ర్యమే స్వాతం త్ర్య మనుకాని విచ్చలవిడిగా శ్రాగుబోతువలె గంతులిడ్డ దలఁచు ప్రవృత్తి స్వాతంత్ర్య మనిపించుకొనదు. నిరంకుశత్వ మెట్లనర్థదాయకమో, నియమరహితాచరణమును నట్లే యనర్థదాయ కము. శైలిపెనగులాటయందు అరిష్టగర్భితములైన ఈ రెండు క్తులను మనసీమయం దొకదానితో నొకటి డీకొని ఘోరరణము సలుపుచున్నవి. కట్టుత్రాళ్లను దెచ్చి, భాషాసతికి కట్టఁబెట్టు పండితు లును, భాషాయోమశరీరగగనమునకు వలయు ధూమనిస్సాయువులను తెగువమెయి తెంపుటకు సంశయింపని ఇవ్వవిహారులునుగూడ దోషు లనియే నాయభిప్రాయము. తెలుఁగుభాషపై పూర్తిగ సంస్కృత మును దాడివెడలనిచ్చు పెంత దోసమో, సంస్కృతమునుండి తెలుఁగునకు రాఁగల సొంపును తుడిచివేయుటయు నంతదోసమే. ప్రబంధములనాఁటినుండియు నెట్టిప్రతిఘటనము నెఱుఁగని నిరం కుశత్వమునకు గొప్పదెబ్బ నేఁడు తగులుట శుభదాయకమే; కాని, యీదెబ్బ సమయించునదిగాక, ఉద్ధరించునది యైయుండవలెనని నా యుద్దేశము.

అన్యభాషాచరిత్రలందలి మార్పులను సంక్షేపముగ విమర్శించు పట్ల, తోఁచిన శైలిభేదములు మనభాషయందు అంతగా లేవు. డ్రైడను, పైరనుయుగములుగాని, బంకించంద్రశరత్చంద్రయుగములు గాని మన భాషాచరిత్రయందు లేవు. సాహితీహృది నెఱిఁగిన శంకర కవి, వేంకటకవి, తిక్కన మున్నగువారు కొందఱు గోచరించినను, బండ్లకొలఁది సంస్కృతపదములను దెచ్చి విసరివైచినవారే బహు వర్షములనుండి పూజనీయు లగుచుండుటచే ఒక బంకించంద్రుఁడు గాని, అతని కెదుర్నిలుచు నొకశరత్చంద్రుఁడుగాని ముహశీలయందుఁ

దోచలేదు. ఏభావయందును దోచని అపూర్వగ్రంథకర్తలు, కాలనేమిపై తమ స్యందనమును నడిపుచు, అపూర్వయుగమును మన భావయందుఁ బుట్టించిరి.

ఇపుడు మనకన్నులెదుటఁ దోచిన శైలిభేదములు నాలుగు అలెగ్జాండరుపోప్‌శైలి, కీట్స్‌శైలి, భట్టుమూర్తిశైలి, నేటి స్వచ్ఛందశైలి. పోప్, స్విఫ్టులప్రకృతులును, వారి కాలపరిస్థితియు వారిశైలిని నిర్దిష్టమొనరించినవి. కీట్సుషెల్లీల ప్రకృతులును, వారి కాలపరిస్థితులును వారి శైలిని వారియట్లు కావించెను. "ఆమాటలు వల దీమాటలు వ్రాయుము" మని వీరిలో నెవ్వరినైన నిర్బంధించినను, వారు వేఱు తీఱున వ్రాయఁజాలరు. డ్రైడను వర్డ్‌స్‌వర్తు కాగలుగునో, ఆతని శైలియందు వర్డ్‌స్‌వర్తు Pantheism ప్రవేశింపఁజాలును. త్రివ్విపాతర వేయుదునని హోరాస్ స్విఫ్టును నిలువంబెట్టినను అతఁడు షెల్లీవలె వ్రాయఁజాలఁడు. నిలువునఁ జీల్చివేయుదునని కీట్సును అడలించినను, అతఁడు లేంగలండ్‌వలెఁగాని, లాంగుఫెలోవలెఁగాని వ్రాయలేడు. "నీ మచ్చ మాపుదును; నీవు షేక్స్‌పియరీవంటిపాత్రను తయారుచేయు" మని మారిస్ మెటర్లింకును జడుపెట్టినను, అతఁడు డ్రైడనువెసఁ దొంగి యైనఁ జూడఁడు. "డొక్క వాలికలుచేయుమును; నీవు రాఫెలీస్‌ను మార్చి Junius Letters శైలిలోనికి దిగు"మని స్థూలకాయుఁడగు జాక్‌సన్నుమ భయపెట్టి సంజీలుతీయించినను అతఁడు తన శైలిని మార్చుకొనలేడు. కెప్పీసును నిలువంబెట్టి, "నీబ్రదు కీడ్చు—ఆసీయట్ లెటర్సును ఎందుల కనుకరింపలే"దని అతని గూబను గుఱిఁజూచిన "నమ్మా!" యని అతఁడు పాఱిపోవునుగాని చెప్పినట్లు వినఁడు. "డిసైక్లోపీడియా" గ్రంథకర్త "త్రిమస్కిన్‌ట్రీర్సు" గ్రంథకర్త కాలేడు. "షెల్మా", "వెండెట్టా"లను వ్రాసిన కలము, "లామి సర్‌బుల్స్", "కెనిల్‌వర్తు"లను బుట్టించిన కలముల కనరాదు. న్యూమేన్ జెరేమెజేలరు కాఁజాలఁడు. స్విఫ్‌బర్న్ ఏమియట్ కాఁజాలఁడు. జార్జియిలియట్, జేన్ ఆస్టిన్ కాఁజాలదు. మిసెస్ బ్రౌనింగు, మిసెస్‌కార్లైలు కాఁజాలదు. Miracles, Mysteries, Interludes నాటి పుంతను ప్రవేశింపుమని మార్లో నెవ్వరైనను నిర్బంధింపఁగలిగెనా? కెన్నిసను తన ప్రిన్సెస్‌ను చెఱపివేసి, ఇలియడ్‌ను వ్రాయఁగలఁడా? ఒకరి శైలి యింకొకరి కలవడకపోవుటకు కారణము, ఒకరు వేఱొకరు కాఁజాలకపోవుటే. ఒకరి శైలి అధికమైనదనియు, వేఱొకరి శైలి అల్పమైనదనియుఁ దలపఁ జెల్లదు. పోప్‌యొక్క "Dunciad," "Rape of the Lock"లును కీట్సుయొక్క "Hyperion," "Endymion" లును, బైరనుస్విఫ్టుల "Childe Harold", "Gulliver's Travels" ను, కెన్నిసను షెల్లీల "In Memorium," "Prometheus unbound" లును, చెస్టర్‌ఫీల్డ్ గోల్డుస్మిత్‌ల "Valpone", "The good natured man" లును విభిన్నశైలియం దున్నను, ఆంగ్లసారస్వతమునకు సరి సమముగ వన్నెఁదెచ్చిన లేఖనములు. స్విఫ్టుశైలిలో నొక్క అలంకారమైన నుండదు. ఈతని గద్యశైలి అద్భుతమైనదని పల్వురు సాహిత్యాచార్యులు వాకొనిరి. ("Swift is one of the greatest masters of English prose" Vide: History of English Literature by Saintsbury.) షెల్లీ "Defence of Poetry" యును, మిల్టన్ "Areopagatica"యును, ఎడ్మండుబర్క్ ఉపన్యాసములును, వ్యాసములును, లేఖలును అలంకారభూయిష్ఠములైన గద్యరచనలు. మరల వీరల రచనలకును కార్లైలుడీక్వెన్సీల (Vide: Carlyle's "Sartar Resartus", "Heroes and Hero worship" "Frederick the Great of Prussia", "Cromwell", "Life of Schiller", Etc. and Dequincey's Famous Essays on "The Mail Coach", "Confessions of an English Opium-Eater" Etc) అద్భుతగద్యరచనలకును ఎంతేనిభేద మున్నది. కార్లైలు ఎమర్సనువలెతత్త్వమయుఁడు. కార్లైలుతనరచనలందెన్నేనిజర్మనుమాటలను గలుపుటకు సంశయింపలేదు. నేటి సరోజినిగద్యరచనలును, రవీంద్రుని గద్యరచనలును అలంకారములతో నిండియుండును. రాధాకృష్ణ శ్రీనివాసులు సులభశైలినే కాంక్షింతురు. వీరిశైలి కవితాగర్భితమైయుండును. అరవిందుని శైలి సులభముగాక వీర్యవంతమై, తేజోవంతమై యుండును. వ్యక్తిప్రకృతి ననుసరించి వ్యక్తిహృదినుండి అల్లుకొని వచ్చు శైలిని మార్చుటకు భాషాశాసన మొనరించు మనుష్యమాత్రునకాదు, సర్వశక్తిమంతుఁడైన జగదీశునకైనను తరముకాదు.

తక్కిన రెండుతెఱఁగులశైలి విస్తారమైనది. రామరాజభూషణుని శైలి సహజమై, ప్రకృతి ననుసరించిన శైలికాదు. ఈతని వసుచరిత్రముతోఁ బోల్పఁదగు శ్లేషకావ్యము ఆంధ్రమున మఱి యొకటి లేదనుట నిక్కము. ఆదికవులు ప్రయోగింపని పదముల నెన్నేని యీతఁడు తన వసుచరిత్రయందు ప్రయోగించి, ప్రశంసనీయమైన స్వాతంత్ర్యము గొంతఁజూపెను. హరిశ్చంద్రనలోపాఖ్యానములు వ్రాసి యీతఁడు ప్రసిద్ధినందెను. ప్రజ్ఞాధురీణుఁడయ్యు నీతఁడు తన శైలిని కటికిశార్ఙ్గతో నింపివైచెను. రామకృష్ణపెద్దన్నల మీఁది పంతమును, రాజసమ్మానముసెడల ఆశయము, భావనుగుఱించిన వెఱ్ఱిఅపోహయు నొండొంటితోఁ గలిసి, మోటుజడవంటి శైలిగానల్లుకొనియెను. తన్నుఁబోషించు ఱేఁడు తనను తరుమగొట్టియుండిన యెడల, గిడుగుమెతుకులను నములుటకై, యీతఁ డేపల్లాకిమిడినో చేరి, వాడుకమాటలలోనికి దిగియుండును. తానుగానివాఁ డెట్లయినను మాఁటఁగలఁడు. తనశైలిగాని శైలి నెన్నితీఱులనైను మనుజుఁడు మార్వఁగలఁడు.

నాలవశైలి నేటి స్వచ్ఛందశైలికాదా? ఇది యొక్క ఆంధ్రసీమయందే నేఁడు ప్రబలఁదొడఁగినది. దీని గాఢ మిసుల చెడ్డది. వాడుకమాటలు వెలిగుడపనువారికి వంచనములు. వాడుకమాటలను తెలుఁగునుండి బహిష్కరింపుట దోషమని నేను ఖ్గఁబగ

నఁతును. ఇరువదియవ శతాబ్దమున మసలుచు, నెనిమిదవ శతాబ్దసాంప్రదాయమును పునశ్చరణ మొనరించుట అవివేకమని తెలుపుటకు సంశయింపను. వాడుకమాటను త్రోసిరాజనఁజెల్లదనినంతన నే సాధనైనను, నీరొడినైనను భాషలో గుప్పుటకు నే నొల్లను. వాడుక మాటలకై వాసించు గిడుగురామమూర్తిగారు రవీంద్రుని దృష్టాంతమును తఱచుగ పేరొక్కందురు. రవీంద్రుని మూలమున వంగభాష నొరవడిగ నుదాహరింతురు.

వంగీయుల వాడుకమాటకును, ఆంధ్రుల వాడుక మాటకును ఎంతేనిభేద మున్నది. ఆంధ్రులందువలెనే, తోడిహిందువులగు వంగీయులందు జాతిభేదము లున్నను, ఆంధ్రులందలి ఆచారభేదములును, వారివాడుకమాటలందలి వ్యత్యాసములును వంగీయులందు లేవు.

వంగబ్రాహ్మణులు మత్స్యమాంసములను తినువారైనను, సనాతనాచారములను పాటింతురు. వంగశూద్రులింట బ్రాహ్మణులయిండ్లయందువలెనే దేవతార్చనాదినిత్యక్రియలు జరుగుచుండును. వివాహాదిక్రియలందుఁగూడ వంగశూద్రులు బ్రాహ్మణులట్లు వర్తింతురు. రజస్వలానంతరవివాహములపట్ల సాధారణవంగబ్రాహ్మణుల కెట్టి నిరాదరణమో, బ్రాహ్మణేతరులకును నట్టినిరాదరణమే. ఆచారములం బ్రగ్రజాతులతో నైక్యముఁ జూపు వంగశూద్రులు, బ్రాహ్మణులయెడల విశేషభక్తిశ్రద్ధలు చూపుదురు. బ్రాహ్మణబ్రాహ్మణేతరులయిండ్లి పల్లెలందుఁగూడ నొక్కతీయున నుండును. ఆచారములంగు భేదములేని వంగసంఘమందు భాషాభేదము లేదు. మాటను బట్టి యితఁడు బ్రాహ్మణుఁడో, బ్రాహ్మణేతరుఁడో ఆంధ్రసీమయందు గుర్తింపఁజాలుదుముగాని, వంగసీమయందు గుర్తింపలేము. వంగనిమ్నజాతులమాటయం దించుకభేదమున్నను, వీరిమాట నిర్దుష్టమైన వాడుకమాటగా వంగసంఘీయులు తలఁపరు. వంగవాతావరణమున మసలి, బంగాళీవాడుకమాటయం దొకతయున్నదనినొక్కిచెప్పఁగలము. తెలుఁగువాడుకమాటతెన్నే వేఱని తెలుఁగు లెఱుఁగుదురు.

వేఱువేఱు జాతులందేకాక జాతులందలి వేర్వేఱుతెగలందు, వేర్వేఱుచోటులందు తెలుఁగున తేడాలున్నవి. వైదికబ్రాహ్మణులు 'ఏవంటావు?' అనక 'ఏమంఛావు?' అందురు; 'అన్నాడట' అనుటకుమాఱు 'అన్నాడమ' అందురు. జాతులందలి భాషాభేదము లందరికిని దెలిసినవే. "కూకో, లెను, రేత్తిరి, బిరిక్కి, గిని, లేదుగందా, కిందమడేసి" అను పదములను వాడువా రనేకులు మనసీమయందున్నారు. సాలిపేటలను, చాకలిపేటలను, గమళ్లగూడెములను, ఈడిగగుడిసెలను, మాలపల్లెలను తిరిగి చూచితిమేని ఎన్నేనిరీతుల నుడువులు వెలిఁబడును.

స్థానస్థానములందలి భాషాభేదములు ఆంధ్రసీమయందు మెండుగా నున్నవి. గంజామువిశాఖపట్టణజిల్లాలందు "అన్నదమ్ముడు" "అక్కచెల్లెలు" "వెళ్లి పాయివచ్చేశాడు" "పుల్ల లావు" "పాత్తు పంచి" అనుమాటలు వాడుకయం దున్నవి. భూతకాలమునకుమాఱు వర్తమానకాల మొక్కటపుడు తలయెత్తును. 'రాలేదు' అనుటకు మాఱు 'రావడంలేదు' అని యచటివా రందురు. బాగుగ నుత్తరపల్లెలందు బరియూగాలి సోకుమంఁడును. గోదావరిజిల్లావాసుల ఆంధ్రము పరిశుభ్రమైనది. అయినను వీరు దీర్ఘములుదీసి మాట్లాడుదురని ఇతర మండలములందలి తెలుఁగు లందురు. వీరిమాటకును, బందరుసుంటూరు ప్రాంతములందలివారి మాటకును కొంతతేడా యున్నది. 'ఆలా అనిరి' అని గోదావరితీరవాసు లందురు. 'అట్లా అన్నారు' అని పల్నాడు మున్నగుచోటులందలివా రందురు. "నాకు సరిపడదు" అనుటకుమాఱు "నాకు పట్టదు" అనువా రున్నారు. ఇక నెల్లూరు చిత్తూరు మండలములనుసుఁచి తెలుపనక్కఅలేదు. వీరు తెలుఁగు కూడునంగు అరవసాంబారు కలుపుదురు! వీరి తెలుఁగున ఆంధ్రరసముగాక అరవరసము పొంగుచుండును! దత్తమండలములందలి తెలుఁగు వేఱుతీఱున నడచుచున్నది. బొంబాయిరాజధానియందును, ధార్వారుమున్నగు చోటులందును, కేరళమండును దెలుఁగు లున్నారు. వీరి వాడుకమాట వేఱొకరీతియం దున్నది. రంగము తెలుఁగు రంగు దేఱియుండును. అన్యదేశములకువలసపోయిన తెలుఁగులమాట చిత్రరీతి నుండును. ఆంధ్రసాహిత్యమున వాడుకమాటలు చేరవలెనన్న, నెన్నితీఱుల మాటలో ప్రథమసంభావనకై ముందులకు పర్వెత్తుకొని వచ్చును. వంగసీమయందు వాడుకమాటల ప్రయోగమున కష్టమే లేదు. ఆంధ్రభాషయందు ఇచ్చవచ్చినరీతిని వాడుకమాటలను ప్రయోగింపవలెననిన, తలకు బొప్పితగులుట తథ్యము.

పాకీవానినినుఁచించిన వంగపద్యమును రవీంద్రుఁ డింగ్లీషులోని కనువాదమొనరించెనని ఇటీవలజరిగిన కవితాసమితిసభలో శ్రీ గిడుగురామమూర్తిగా రనిరి. పాకీపని పాకీవానికి దైనిక్రియయే యయ్యు, మహాభక్తుల కాదర్శమైన మహత్క్రియయని నేటి మహాపురుషులు గుర్తించుచుండిరి. తలవెండ్రుకలు పాకీచీపురుకావలెనని రామకృష్ణపరమహంస పలికెను. ఒకప్పుడు చాకలిపనియందు గోఖలే-మెప్పుఁబడిన గాంధిమహాత్ముఁడు పాకీపనియందు పాకీవాండ్రు తనకు సాటికారని నిన్నగాక మొన్నఁ బలికెను. గాంధిగారి జర్మనీ శిష్యురాలు (స్పిజిల్) పాకీపిఱుదులు తుడిచి, మద్రాసుపౌరులకు అబ్బురముఁగొలిపెను. పాకీచీపురునకు నేఁడు గల గౌరవము వింజామరకు లేదు. వింజామరనంటిన వెండికంటె, చీపురునుగూర్చిన కూరిమిసూత్రమగు తడపయే నేఁ డెక్కుఁ డాదరము నందుచున్నది. కావునఁ నే, తొక్కులనీను శైలికంటె తడపవంటి శైలికే నేఁ డధికాదరము చేకుఱుచున్నది.

తడపపై రవీంద్రున కాదరమున్నను, రవీంద్రుఁడు తడపను తలఁదాలపలేదు. ఈతని శిశోజములు వింజామరశేషములట్లును, వెండితీవలట్లును నుండును. గాంధిజీవలె నీతఁడు పురీష భాండమును తలపైఁ ధార్చి, కాంతినికేతనమున కవ్వలఁ బాతిపెట్టలేదు. ఈమహాతాక్కార్యమునఁ దాను గాంధిబ్రోల సేమియుఁగానని పృథుకవీంద్రుఁ డొప్పు

కొనెను. తనపాదరేణువుల నొరుల కిచ్చు రవికవి, కాంతివంతమగు శైలి సులభశైలి కాకరలినట్లు గాంధిమోల పలుమాఱు సాగిల పడెను. గాంధి క్రియాకామి, రవి భావకామి. భావము క్రియకు తొలిపుట్టువు. మలిజన్మమనఁగాని రవికవి గాంధి కాఁజాలఁడు. రవీంద్రుని శైలియందు గాంధి పూర్వములు ప్రతిబింబించిననాఁడే, యిది శుద్ధశుద్ధమవలె నుండును. రవీంద్రుఁడు శుద్ధరుధారి కాఁడని ఆచార్య రాయి మొఱపెట్టెనుకదా! భావపోషణ కనువగు శైలిని రవీంద్రుఁడుపయోగించును. పసిబాలుర కేడేండ్లు పాఠములు చెప్పుతఱి మిల్టను కవి Paradise Lost శైలిని ప్రయోగించెనా? సందర్భమునుబట్టి రవీంద్రుని హృదయ మవసరమగు శైలి నల్లుకొనును. రవీంద్రుఁడొక్కఁడే వాడుకమాటలకే అంజలి ఘటించెనని తెలుపుట పొరపాటు. తనకు మిగులఁ బ్రియమైనకథ "ఏడుకథ"లందలి హైమంతినికథయని ఈతఁడొకప్పుడు వచించెను. ఇందలి గభీరభావ మందఱికిని ఒలిచిన, అనటిపండని తెలుపరాదు. చోఖేర్ బాలీ, నౌకాడుబి, గోరామున్నగు ఈతని నవలలను—నవలారచనమున రవీంద్రుఁడు విజయుఁడుకాలేదు—తెఱచిచూచినఁడు. వాడుకమాటలును, వాడుకమాటలుకానిమాటలును వీనియం దున్నవని చదువరు లెఱుఁగకపోరు. రవీంద్రుని "Creative unity", "Personality", "The Fugitive", "King of the Dark Chamber", "Crescent Moon", "Stray Birds", "Lover's Gift", "Broken Ties", "Sadhana", "Garden", "Cycle of spring", "Fruit Gathering", "Chitra", "Mashi", "The Home and the World". "Red Oleanders", "Hungry Stones", "Post Office." "Sacrifice", "Reminiscences", "Gitanjali", "Letters addressed to C.F. Andrews", "Essay on Nationalism", "Religion" Etc. ప్రతివానికిని అర్థమగునని పలుకుట కల్ల. ఈతనిగీతాంజలిలోనేమియు లేదని, వానిగాంచినఆంధ్రకవులు—కవులని పేర్కొనఁబడు కవులుపలికిరి. పృథ్వీతలమంచలి అధునాతన మహోత్కృష్ట గ్రంథములలోనొక్కటియని ప్రసిద్ధినందిన గీతాంజలియందేమున్నదోఈయాంధ్రకవు లెటెంగిరా? రవి వాడుకలోనేయున్నాఁడు. రవిఅంటేని చేరుచు నేయుండును రవినిచేరఁగలిగినవారెందఱున్నారు? ముక్తికి రవి ద్వారమని మన తత్త్వశాస్త్రము తెలుపుచున్నది. రవియందుఁ బ్రవేశించి, రవి-తత్త్వమునుగ్రహించి, సారస్వతమందలి ముక్తియానందము నెందఱు క్రోలిరి? వట్టిమాటల పెనగులాటతోఁ గాలముఁబుచ్చు నేటి శైలివాదులు, భావగభీరతలోనికి తొంగిచూడని నేటిశైలివాదులు, వాడుకయనుట, వాడుక కాకపోవుటే భాషాతత్త్వమని యపోహపడు నేటి శైలివాదులు, భాషాపునరుద్ధరణమున భాషపునరుద్ధరణము అవసరమని గుర్తింపని నేటిశైలివాదులు భూమ్మించు రవిదెస నెగిరి మూతులు కాల్చుకొనరేల?

వాడుకమాటయనఁదు వంగసీమలో రెండువిధము లున్నవని చదువరులచెవిలో చెప్పవచ్చును. ఈ వాడుకమాటలు రెండుభాషల వాడుకమాటల ట్లుండునుగాని, తెలుఁగువాడుకమాటలవలె నొక్కభాషయందలి వేఱుతీఱునుడువులవలె నుండవు. పడమరబంగాళమందలి భాషకును, తూర్పుబంగాళమందలి భాషకును వీపోలికయు లేదు. తూరుపువంగవాసి మాటలాడుచుండ పడమటి వంగీయుఁడు, బంగాళమెఱుఁగనివానివలెనే నోరుతెఱచుకొని నిలువరింపును! తూరుపు వంగీయులు తాము వ్రాయు పాత్రములందు పడమరవంగీయులు వాడుమాటనే ఉపయోగింతురు. అందుచేతనే వాడుకమాటపెనగులాట వంగసాహిత్యమున నుండనేరదని వాగ్నియంటిని. చిత్తరంజనదాసు తూర్పువంగీయుఁడని వింటిని. చాసు, కవనమల్లువాఁడు పశ్చిమవంగమునే యీతఁడు వాడెను. తద్భవములందును, తత్సమములందును, దేశ్యములందును, గ్రామ్యములందును, వికృతులందును, పెక్కుకీర్తుల వాడుకమాటలందును ఎనుబదిశాతమునకలు నడమ తెలుఁగులు, ఒగులపలేక తమకే సుక్రమించియున్న యిబ్బందులను గుర్తించి, ఒరుల యొరవడి ననుకరించుతఱిన్, వీనిని తొలఁగించుకొనుటకు పూనుకొనరేని ప్రాతపుంతలును, ముండ్లపొదలును, కటికికొప్పలును, బురదగోతులును తెలుఁగురచనకు తప్పవు.

భావప్రకాశమునకు సముచితమైన భాష సాధనము. భాషాగమనికకు వ్యాకరణసూత్రము లవసరములు. ఇవి కట్టుత్రాళ్లుకాక, పట్టుచారములట్లు మృదులములై, అనురాగసూత్రములట్లు అదృశ్యములైయుండవలెను. తెలుఁగక్కఱములు ముత్తెములవంటివి. ముత్తెపుసరములోనిదారము వెలుపలికి తోఁపనట్లు, తెలుఁగులోని లక్షణసూత్రములు బట్టబయలుకానప్రుడే తెలుఁగుశైలి చక్కనిదైయుండును. పద్యములను, ఊర్ధ్వత్రాళ్లను తెలుఁగమ్మకంఠమునుండి పండితులు తొలఁగించుటపాడి. ఆంధ్రభాషాప్రపంచమున ద్వంద్వయుద్ధమునకు తొడరియున్న ఇరుపక్షములవారును తమతోసములు గుర్తించి, ఉత్తమసారస్వతోద్దేశములకు తోడుపడు సూత్రములను శాసించుపట్ల నిరువురు చేతులుగలుపుకొని, విశ్వవిద్యాలయముల సాహాయ్యమందవలెను. ఇట్లొనరించిరేని, ఎన్నేనిబాధలు తొలఁగిపోవును. వాడుకమాట నంగీకరింపని విశ్వవిద్యాలయములును, వాడుకమాటలనే అంగీకరించు గ్రంథాలయములును, విఱుసుమాటలను త్రుంపుమాటలను కాంక్షించు భాషాసమితులును, వాడుకమాటలని చెప్పి వంకరమాటలను దెచ్చి సింహాసనమునకై గూర్చుండఁబెట్టి చుట్టును రామధ్వజనముచేయు అపూర్వభాషాభక్తులును పెడమొగములను బెట్టుకొనక, బుఱకిమొగముల నొకరు పరికించుకొని, వెక్కిరింతలకును, పండ్లపటపటలకును, కాఱుమాటలకును, కన్నెఱ్ఱలకును స్వస్తిచెప్పి, సామ్యసిద్ధియున్న భాషాసతికి శాంతియు, వానందమును ప్రసాదించిరేనిన్, దారితెన్నులేక అల్లాడు పాఠకులును, విద్యార్థులును ధన్యులగుదురు.

ప్రముఖులందఱునుగూడి, తెలుఁగురూపును మాపుచేయు సంస్కృతపదజాలమునకు త్రోసిరా జనుట చెల్లును. తెలుఁగువ్రాయు తఱి విభక్తిప్రత్యయములనుమాత్రము తెలుఁగునుండి తెచ్చి, తక్కిన

భావనంతయు గీర్వాణమునుండి దిగుమతిచేయు నలవాటును రూపుఁ జేయు సెక్షనును ఇండియన్ పీనల్ కోడ్‌లో వీరు ప్రవేశపెట్టించినను పెట్టింపవచ్చును. ఇట్లనిన, నొంటెత్తు బ్రదుకు బ్రదుకుఁడనియుఁ తెలుఁగును చీఁకటికైదునం దుంపుఁడనియుఁ నేను పలుకను. భారవహము లైన నగలుదాల్చి, నేలఁగూలిన టార్పియనుకన్యగాఁ తెలుఁగు తనకుఁ గాని, తాను తాల్పఁజాలని సంస్కృతభారమును తలపైఁజేర్చుకొనక, అవసరమునప్పు సొంపుఁగూర్చు భూషలను ధరింపవలెననియే నా తలంపు. ఒక్క సంస్కృతమేగాక, అన్యభాషలుకూడ తెలుఁగునకు తోడ్పడినచో, మనతల్లిమాట గమనికకలదై యుండును. బంగాళీ మును పరికింపుఁడు. Chain, Table, Bracket మున్నగు మాటలకు బంగాలీ అనువాదములు లేవు. ఆంగ్లపదములే బంగమందుఁ గలిసిపోయినవి. ఒకప్పుడు కొంతస్వేచ్ఛయొజఁగిన తెలుఁగున నుర్దూమాటలు చేరినను, ఇటీవల నన్యభాషాపదములను మనపండితులు వెలివెట్టుచున్నారు. విశాలదృష్టిగల వీరేశలింగముగారుకూడ కలెక్టరుపదమునువాడుట కిష్టపడక "మండలకర్గ్రాహి" యని కటికితాతివంటి ముక్కును విసరి, సామాన్యులకు బొప్పిగట్టించిరి. ఈకలెక్టరుపదము నకుముందు టికట్ అనిగాని, మఱికొన్నివిశేషణములుగాని ఉన్న యెడల, ఇనుపదారివలె తెలుఁగుశబ్దము పాడవెక్కును. భాషాశాసనమునకుఁ గడంగుమహనీయులు ఫాందసపుప్రాంతలందలి కష్టనిష్ఠురములను గుర్తింతురుగాక.

పదప్రయోగములనుసుతించిన శాసనము సాధ్యముగాని, శైలిని గుఱించినశాసనముకాదు. పదప్రయోగమే శైలియని ఊహించువారు పెక్కండ్రనుటవలనను, శైలియనఁ బదప్రయోగముగాకున్నను, పద ప్రయోగము శైలిలోనిది కావునను, త్రుప్పుపట్టిన కొన్ని ప్రాతకట్టు భాట్లు నేఁడు ఆంధ్రవాఙ్మయప్రపంచమున నెంతేని అనర్థమును దెచ్చుచుండుటచేతను, అధునాతనపరిస్థితుల ననుసరించిన భాషాశాసన మవసరమని తెలిపితిని. ప్రజాసేవకు ఒక్కవాడుకమాటయే అక్కఱ కలదనువాఁ డుద్దేశము మహత్తరమైనదని వాకొనియేయుంటిని. ప్రజా సేవకై కావింపఁబడు నుపన్యాసములును, వ్రాయఁబడువ్రాతలును మనమపేక్షింపకయే వాడుకమాటలందు వ్యక్తమగును. ఆర్థికపునరుద్ధరణమని ఎంచఁబడు ప్రజాసేవకుమాత్రమే సాహిత్యము ఉపయోగపడదు.

ప్రజాసేవ సారస్వతమందలి ఉద్దేశములలో నొక్కటైనను, సారస్వతము ప్రజాసేవమాత్రమే కాదు. సారస్వతము ఆధ్యాత్మిక మైన కళ. సారస్వతము నిష్కారణకర్మకంటిది. ఫలితమును ముందిడి కొనియే అది తన సౌందర్యమును గుమ్మరింపదు. కళయొక్క సహజ ప్రకృతి ఆత్మవికాసము. ఇది యాత్మవికసనమునఁ బెంపారుతటి ఒరులు అనంతానంద మందుదురు. కళయన కాంతికాదా! దీని నారగించుతటి ప్రకృతి తన్మయనృత్యే మొనరింపదా! కళయు నానందమును హేతుఫలితములట్లు తోఁచుచున్నవి, ఫలితము నభిలషించి హేతువు, తనహృదయమును విప్పుకొనదు. తన ధైర్యస్థైర్యములను తనయెడఁదయందు బిగించుకొనియుండుట కళాప్రకృతికి ప్రతికూలము. సహజసుగుణప్రకాశమున కళ శోభిలునుగాని, తనగుణఫలములను తానూహించి, ఒరులప్రశంసను గాంక్షించికాదు. అడవిని వెన్నెలకాయదా! ఆత్మహృదిని వెడలించుట కాముదిసహజగుణము. మానవుఁడు కనివిని యెఱుఁగని తావులందు చక్కని పూవులు కుసుమింపటలేదా?('Full many a flower is born to blush unseen. Vide: Gray's Elegy) సుందరివదనము కవితావిభూతి నొప్పదా? తనచెన నొకరు చూచినను, చూడకున్నను ఇంద్రధనువు నభోసీమంతినికటిసీమయందు వివిధరాగరంజిత విచిత్రమేఖలయట్లు కాంతిలదా? తమ్మొకరుచూచినను, చూడకున్నను తమ కొరులు చేటు తెచ్చినను తేకున్నను, శిశిరబిందుసందోహములు ప్రభాతసమయములందు ప్రభాకరమీచులనుగూడి, పచ్చికపానుపులపై పరితోషక్రీడలఁ దేలనా? ప్రాణులన్నియు నిదురించువేళ మిణుగురుపుర్వులు కాఱు చీఁకటులపై వింతకాంతులను విరజిమ్మవా? కవితాసంపదఁ గల హృదయము తన సహజసౌందర్యమును నలుకెలంకులందును కలువ డింపదా? సారస్వతహృదయము కవిత్వము పుస్తకములు చదివినందువలనఁగాని, ఆచార్యప్రబోధమువలనఁగాని అలవడదు. బోధవలనఁగాని, కృషివలనఁగాని, పూవులను, జాబిలికేరలను, మంచుతుంపురులను, ముత్తియపుసొంతరలను పుట్టింపఁగలవా రుండునో, పాఠమువలనను, శిక్షణమువలనమ వా రొరులకు కవిత్వము నలవడఁజేతురు. ఈనుపువు కవిత్వమునకును, సారస్వతమునకుమాత్రమే కాక, సోదరకళలను సంగీతచిత్రలేఖనములకుఁగూడఁ జెల్లును.

భావ భావముయొక్క బాహ్యారూపమై యుండ, సుందర మైన భావమును వెలువరించుభాష సుందరమైయుండక వేఱుతీఱున నుండునా? కవి, తనమాటలను తానిన్నుకొనఁడు. వాడుకమాటేమో, వాడుకమాటకానిదేమో ఆతఁడు లక్ష్యింపడు. కవివాక్కు, కవిది కాక, కవియెడందదని కవిత్వ మెఱిఁగినవా రెఱుఁగుదురు. ఒకవిధమైన శైలివ్రాయవలెనని గట్టిగఁ గూర్చున్నవాఁడు కవియేకాఁడు. గణముల నుపేక్షించి, అక్కఱలను లెక్కించి, యతిస్థానమును కన్గొని, ప్రాస యతి నూహించి, వచ్చిన పదములను పంక్తులం దిరికించి, పద్దెములు వ్రాయు మహనీయునికైత సహజమై, ఆత్మవికాస మొందు నెమలి పింఛముకాక, కాకియీకలకట్ట యగును.

కవిశైలిని నిర్దిష్టమొనరించునది కవియంతరంగముకాని, కవి యెన్నఁడో వర్ణించిన అమరకోశముకాదు. వ్యాకరణమునుండి కొల బద్దలుదీసి కొలిచిచిమేని, ఈతనిశైలియందు భాషాస్థార్ఢ్యములు తోఁపవచ్చును. ఇవి దోషములని పైయాకరుణులు కనులెఱ్ఱఁజేసినను, నిరంకుశత్వము నల్లేరుమీఁదిబండియై కవిపైపడినను, కవి, కస్మైత్తి చూడక తనభావమున తాను మునిఁగియుండును. సింధువుమీఁదిఅలలను, చారలను, భీషణవాతూలమునులోఁగల గభీరశాంతిఎన్నఁడైన కస్మైత్తి

చూచునాశీకాలుచున్న కరుణోలను మీఁదికెత్తినను, కవి తనప్రకృతిని తానుమార్చుకొనఁజాలఁడు. తనప్రకృతిని మార్చుకొనకవి, తనమాటల నొరులు చేఁబూనిన కత్తిదెబ్బలందుంచి, మొగ్గుఁజూచుకొని, వాని సేఁయుకొనుట కిచ్చగింపఁడు. కవియనఁ బద్యకవియేకాక గద్యకవియని మాఁడ తెలిసికొనుట కలవాటుపడని ఆంధ్రభాషాశాపకులు సహజభావ విభూతి నొప్పు లేఖకునకు శైలిని చెప్పసాహసించుట దుడుకుదనము నకుఁ దలపడుటనియు, వ్యర్థపాండిత్యమును చలాయించుటనియు, తలదిరుగుడు నిరంకుశత్వమును విజృంభించుటనియు, సాహితీహృది సెఱుఁగక మాటలసుట్టపైఁ బొరలాడి, ఒరులను పొరలాడించుటనియు' తమమాధ్యమును తామెఱుఁగక ఒరులతలకు తప్పలుకట్టుటనియు, తమసంఖ్య అధికమై, తమశక్తి మిన్నయై, తమపలుకుబడి గొప్పదై, తమనోరు పెద్దదై, తమయచ్ఛాయంత్రములను, తమప్రయోగాస్త్ర ములును ఒరులకు బహిష్కరణాస్త్రములై తమ్ము గట్టెక్కించి ఒరులను లోఁతుగోఁతిలో ద్రోయునని విజ్ఞవీగి తెయ్యిమనుట తమ కరుణావంధ్యత్వమును, తమ యసురనిష్ఠురతను వెల్లడించుటనియు గుర్తించి, యిఁకముందు తప్పకుండ బదుకునుండియు, తాఁయుమాఁయు తెరువులనుండియు తొలఁగి, విశాలదృష్టిఁగలిగి, యుక్తాయుక్తవిచ క్షణపక్షులై మెలఁగుదురుగాక! శైలినుజించిన నేటికయ్యము ఆంధ్రసీమనుండి అచిరములో నంతర్హితమై, సాహిత్యమోమహ స్వాతంత్ర్యమును, సౌందర్యమును, సౌమ్యవమును చేహూర్చుటకు భాషా సేవకులను, ప్రజాసేవకులను, కళాసేవకులను పురికొలుపు నుత్సాహము నకు తావొసఁగునుగాక !! ఆంగ్లవంగసారస్వతములట్లు ఆంధ్రసారస్వ తము అధునాతనయుగమున అపూర్వతేజమును విరజిమ్ముగాక !!! తెలుఁగుశైలి, జ్ఞానశైలినియై ప్రవహించి,విజ్ఞులనుకనుపుఁగాక!!!!

ప్రబంధములలోని విరహము



దేవరపల్లి వెంకటకృష్ణారెడ్డి

"అనవుడు భారతరాజతనయాగ్రణి సంజయుమోము జూచి యి
ట్లను నదియేల నీపలికినట్టిది ధర్మ్మపు టట్లయండి బో
ధను లరయంగ వచ్చిన సధర్మ్ములై చెడుగొన్ని ధర్మ్మవ
ర్తనములు గాక తోచి తుదిధర్మ్ములై చనుగొన్నికర్మ్ములే"

—ఉద్యో. ౧ ఆ. ౩౩౫

ఈ భీష్మప్రతిజ్ఞ శిఖండి విషయమైనది. ఈ సందర్భమున పైపద్యార్థము సార్థకమైనది.

ఈ వ్యాసమున మూఁడు అసందర్భములు ఆంధ్రభారతము లోనివనుటచే పూజ్యులగు కవిత్రయమువారి ఔచిత్యపింపటకుగా తలంపకుందుగుగాత. ఇచ్చి సంస్కృత జయ భారత మహాభారత ముల సంపుటీకరణములోని వ్యత్యాసములుగా తోచుచున్నవి. ఆంధ్రభారతమున చూపిన పరస్పరభేదములు సంస్కృతభారతమున కలవా, లేవా? అని సంస్కృతభాషాకోవిదులు పరిశీలింతురుగాక యని ప్రార్థన. తిక్కనాదులు వారి యుచితాచారముల ననుసరించి, భావము చెడకుండ మూలకథానువాదమును చేసిరి.

"శిఖండిని నొక్కరునిఁ జంపగాని కుమారా!"

—ఉద్యో. ఆ. ౪-౭౩౫

శిఖండిపూర్వోత్తరవృత్తమును అంబోపాఖ్యానము భీష్ముడు దుర్యోధనునకు, సభాసదులకు చెప్పినపుడు చేసిన ప్రతిజ్ఞలలో ఇతర ములు విడచి శిఖండివిషయమైనదిమాత్రమే క్రోడీకరించెదను.

"అంగనాపూర్వుండను శిఖండి నాకు భండనంబునం గోదండ పాండిత్యంబు మెరసి నన్ను జంపను సొంపను గడంగినవాఁడు నేను బ్రతిగా గడంగితినేని నింతకంటెను దుర్యశంబు గలదె యే నెట్టులైన నగుదుం గాని భగ్నప్రతుండ నగుట కోర్వను"

—ఉద్యో. ౪. ఆ. ౪౦౬

ఇదియే నిజమైన భీష్మప్రతిజ్ఞ. దీనినే ముందు ధర్మాలాప ములుగా వివరించి, ఆచరించియుండెను. కాని రహస్యప్రకారమున ధర్మజాదులకు భీష్ముడు తనవధోపాయము చెప్పటలో వ్యత్యాస మును చూడుడు.

"అంగనాపూర్వ్వనిఁ.....గని యెట్టుఁ బోటుఁదక్కఁ సమరంబు చేయమానుదు.....విశేషించి ముందటిపుట్టువున నంగనయగుట వాని (శిఖండి) కెదురీయకుండుదు. నర్జునుండు వానిం బురస్కరించుకొని వచ్చి యే సేయుట మానినయెడ నొప్పించి పడవైచునది."

భీష్మ. 3. ఆ. 3౦౭

ఇది మధ్యకల్పితము గనుకనె పూర్వప్రతిజ్ఞామూలముగ యుద్ధము చేసెను.

ఇక ప్రతిమూలములు గమనింపుడు:

రాయబారిగా వెళ్లిన సంజయుని ధృతరాష్ట్రుడు 'అర్జునుడే మనియె'నని అడుగగా నతడు అర్జునునిమాటలుగా నిట్లనియె:

(భీష్ముడు శిఖండివిషయమైన తనప్రతిజ్ఞను దుర్యోధను సభలో వెల్లడించుటకు పూర్వము)

తఱిమి శిఖండి దన్నొరుల దాకఁగ నెవ్వరిపిక్కఁ జాడ కే
డ్తెఱఁవనపూనికై మనము ధీరత నిల్పి రథంబు బల్వడిం
బఱపి కురుక్షితీశుఁడను బ్రహ్మకు వేయును నిండ భీష్ముపై
కుఱికినఁగాక మాకు సగ మూరక యిత్తురె మీరు మేదినిన్."

—ఉద్యో. ౨ ఆ. ౧౪౬

మరియు,

సుయోధనుఁడు సంధివిషయమై చెప్ప సంజయు నిట్లు ప్రశ్నించెను:

"నాఁ డెవ్వఁడు వడియో సంజయ, కైవారము నేసె దీవు కాంతేయుల వా
రే వి రణసాధనమ్ములుగా వెరవక నడచువారు కారవులపయిన్."

—ఉద్యో. ౨ ఆ. ౨౨౭

సంజయుఁడు అతనితో వారు యిట్లు నిశ్చయించి రని పలికెను:

"గంగాసుతుండు శిఖండిపాలతనికిఁ బ్రాపుమ్ము నీశ్వరుబలముగుంభ
వుఁడుధృష్టద్యుమ్నపాలకనికిఁ ద్రోడుపడు ద్రౌపదీపుత్రపంచకంబు."

—ఉద్యో. ౨ ఆ. ౨౨౯

జాతీయ నాయకుల అభిప్రాయములు

—❀—

మహాత్మాగాంధిగారు వ్రాసినది:

"సమూనా పెన్సిళ్లు పంపినందుకు మీకు వందనములు. పెన్సిళ్ల విషయమై నా కంతగా తెలియకపోయినను, అవి ఉపయుక్తమైన వని చెప్పగలను."

జవహర్‌లాల్ నెహ్రూగారు

"గడచిన మూడు లేక నాల్గువత్సరములనుండి మద్రాసు పెన్సిల్ ఫ్యాక్టరీవారి పెన్సిళ్లను నుపయోగించుచుంటిని. అవి నాకు చాల తృప్తికరముగా నున్నవి. ఈ యంత్రాలయమును చూచు భాగ్యము నాకు లభించినది. అందుపనుల నిర్వహించు పద్ధతులు నాకు వివరింపబడినవి.....ఈసంస్థకు దిగ్విజయము చేకూరుగాక యని కోరెదను."

సి. వై. చింతామణిగారు

"నేను స్వయముగా కొంతకాలమునుండి ఈ ఫ్యాక్టరీలో తయారుగాబడిన పెన్సిళ్లను వాడుచున్నాను. అవి తృప్తికరముగా నున్నవి."

సర్ తేజ్ బహదూర్ సప్రూ, కే. టి., పి. సి.,

"ఈ ఫ్యాక్టరీలోని పెన్సిళ్లను వాడిచూచితిని. అవి విదేశపు పెన్సిళ్లవలె బాగుగా నున్నవి. ఈ వ్యాపారము ఇంకను అభివృద్ధియేల కాగూడదో కారణము గోచరింపదు."

ది మద్రాసు పెన్సిల్ ఫ్యాక్టరి,

మదరాసు.

"స్టాండర్డ్‌యింకు" తో సమానమైన ప్రాతసిరా మరియొకటి లేదు.

ఒకసారి వాడిచూచి తృప్తిచెందుడు.

స్టాండర్డ్

అనుకరణములు జాగ్రత.
స్టాండర్డ్ లేబులుగుర్తు
రిజిష్టరుచేయబడింది

గొప్పనమ్మకము, విజయము, ప్రజామోదము గలిగినదని ప్రపంచజాతులన్నిటి చేతను తలంప బడుచున్న లేబులు మార్కు. ఇండియా, బర్మా, సిలోన్, విదేశములందు, ప్రాతినిధ్యము లేని స్థలములకు "స్టాండర్డ్ యింకు" అమ్మకపు యేజంట్లుకావలెను. షరతులు, వివరములకు వ్రాయుడు.

పోస్టుబాక్సు నెం. 24,
18, బ్రాడ్వే.

నరసింహం అండ్ కో లిమిటెడ్,
మద్రాసు.

The Great Eastern Life Assurance Co., Ltd.

(INCORPORATED IN S. S.)

Bonus Year 1934.

Assets exceed.	Sums assured.	Claims paid.
Rs. 2,00,00,000	Rs. 5,50,00,000	Rs. 1,25,00,000

OUR POLICY CONDITIONS ARE LIBERAL AND PREMIUMS MODERATE

Wanted Chief Agents' Representatives in Andhra Desa on liberal terms carrying pension.

For particulars please apply to:—

The Great Eastern Life Assurance Co., Ltd.

2-3/18, Mount Road, MADRAS.

V. K. MENON - Branch Manager.



(4) 1. పాఠశాలబోర్డు మాధ్యమిక పాఠశాలా జీవకారుణ్యసంఘము. 2. తణుకుతాలూకా గ్రంథాలయసంఘము.

1. తణుకుతాలూకా తేతలి శ్రీరాజేశ్వరగ్రంథాలయ కార్యనిర్వాహకవర్గము.

శిఖండివృత్తాంతము రాయబారములనాటికే అర్జునాదులకు తెలిసియుండు, భీష్మయుద్ధప్రారంభమునను, తొమ్మిదవనాడు రహస్యముగము భీష్ముని మరణోపాయ మడుగవలసిన ఆవశ్యకత లేదుకదా! 'కైవారము చేసెదీవు కాంతేయుల' అని సంజయుని దుర్యోధనుడు ఆక్షేపించినాడుగనుకను, ఉపప్లావ్యమున అర్జునాదులు సంజయునితో నీవృత్తాంతము చెప్పకపోయిరి గనుకను ప్రమాణములు గావని అంగీకరింపకపోవచ్చును. కాని,

ధర్మజుడు ఇట్లు సంజయుని మందలించెను:

".....అని వారలగెలువ నరిదితని పొత్తుగఁ జె
ప్పినమాటకు సేనొడఁబడ వినుసంజయ, పక్షపాతవృత్తి విడువుమీ!"

—ఉద్యో. ౧ ఆ. ౩౧౩

ఇట్లు రెండుపక్షములవారిచేతను మాటలుపడినవాడు సంజయుడు. విశ్వాసపాత్రుడు గానివానిని రాయబారిగా బంపరుగదా! కాన ఆతడు పరస్పరముగ పాండవుల మర్మములు తెలిసికొని చెప్పినాడనుటయే సమంజసము.

మరియొక సాధనమును ఆలోచింతము. భీష్మప్రథమదివసయుద్ధానంతరమున ఆరాత్రి ధర్మతనయుండు విమన్నచిత్తుండై తమ్ములం దను వారల గూర్చుకొని గోపాలదేవుపాలికిం జని యతనితో నిట్లనియె:

"నరపతులనెల్ల భీష్మున కొరగా నొప్పింపఁజాల నే నడవులకుఁ
మరలం బోయెద నచటం దిరిగెదఁ గూరాకుఁగోసితినియెద ననఘా!"

—భీష్మ. ౨ ఆ. ౯

దానికి పద్మనాభుండు పాండవాగ్రజున కిట్లనియె:

"నెవ్వగ ఇంతయేల వినునీ కెదురెవ్వరు నీమతమ్ములం
దెవ్వరు సూచినఁ జగము లిన్నియు గెల్వఁగలారు లావునం
గొవ్విన భీష్మ నోర్చు రణకోవిదుఁడైన శిఖండి యేను నీ
కొవ్వనివారినెల్ల ఁ గ్రమయుక్తి లయంబొనరింతు నెమ్మెయిఁ."

—భీష్మ. ౨ ఆ. ౧౧.

శ్రీకృష్ణుడు భీష్మునికి శిఖండిని ప్రతియోధునిగా నిర్ణయించినాడు. దీనినిబట్టి సంజయుడు వెనుక అర్జునునిమాటలుగా చెప్పిన విషయము పాండవవీరుల నిర్ణయముగా దోచుచున్నది. పునరుక్తిదోషము లేకుండుటకు ఉపప్లావ్యమున అర్జునాదులచే కవిబ్రహ్మ చెప్పింపలేదని కాని, పాండవరహస్యరక్షణార్థము చెప్పకపోయిరని కాని తలంచవచ్చును. వీరిమతమును సంజయుడు పరస్పరము కనుగొనినా డనుటకు బాధకము లేదు. లేక ముందు తెల్పబోవునటులు కృష్ణుడు చారులవలన తెలిసికొనియుండును.

వెనుక ఉద్యోగపర్వమున భీష్ముడు పాండవవీరులం దతిరథ మహారథుల నిరూపించి చెప్పుటలో

"శిఖండిని నొక్కరునిఁ జంపఁగాని కుమారా!"

—ఉద్యో. ౪ ఆ. ౨౩౫

అనుప్రతిజ్ఞను సభలో భీష్ముడు చెప్పెను. దానిని చారుల వలన ధర్మజుడు తెలిసికొనియుండెను. చూడుడు:

"ఇవ్విధంబున నీకొడుకుకడం బుట్టినవిశేషములు ధర్మతనయుండు
చారులవలన విని తమ్ముల రాఁబనిచి వారలతో నిట్లనియె"

—ఉద్యో. ౪ ఆ. ౪౨౪

శిఖండివృత్తాంతమున నీవాక్యము గలదు:

"కొలువునం గల యందఱు సమరవిముఖులైన నల్లాపములు
చేయుచుండ"

—ఉద్యో. ౪ ఆ. ౪౦౩

ఒక్కసభలో జరిగిన మహారథుల నిర్ణయమును శిఖండిప్రస్తావము ధర్మజుడు చారులవలన తెలిసికొనియుండెనదా! కృష్ణునకు దీనిచేతనే తెలిసియుండియుండును. ధర్మజుడు కాతరుడైనాడు గాన శిఖండివృత్తాంతము మరచియుండును. దానినే కృష్ణుడు జ్ఞప్తిపరచినాడు. లేక శ్రీకృష్ణుడు సర్వజ్ఞుడుగాన ప్రభావమువలన తెలిసికొని చెప్పినా డందమునకొనిన బాధకము గలదు.

"ఆయ్యజాతశత్రుఁ డనుజులు నతఁడును
దాను (కృష్ణుఁడు) సౌమ్యవేషధరణమొప్ప
నతినిగూఢవృత్తి నాపగాసుతు మంది
రమున కరిగి సముచితముగఁ జొచ్చి"

—భీష్మ. ౩ ఆ. ౨౯

భీష్మవధోపాయము నడుగుటకు తానుకూడ వెళ్లుచెందులకు? మరియు ఏతత్పూర్వమే క్రోవిన భీష్మ నోర్చురణకోవిదుడైన శిఖండి యని తెలిసినవాడుగానవా?

".....చనుచోక తక్కిన కాపమిత్తు
వచ్చితి మేలయ్యె నైరులనిర్జింపు మిదిగాకయును వర మెద్దియైన
నడుగుమునీకుఁగానని నేయుటొక్కటి దక్కఁగ"

—భీష్మ. ౧ ఆ. ౧౫౮

భీష్మశాపమునకు వెరచికాబోలు!

ఇంతకంటెను మరియొకయుక్తి గలదు. ద్రుపదమహారాజు ద్రౌపదీధృష్టద్యుమ్న శిఖండుల తండ్రి, పాండవులమామ. పాండవపక్షమున ప్రబలుడు. భీష్మద్రోణులపై విరోధము తీర్చుకొనుటకు శిఖండి ధృష్టద్యుమ్నుల వరపుత్రులుగా బడిసియుండెనుగదా! ధర్మజుడు తనమామకు తెలిసిన రహస్యమునకుగా భీష్మద్రోణాదుల జేబరించుట ఎందులకు? భీష్మద్రోణులకు మహిమలు తగిలించి పూజ్యులనువారిని భ్రష్టులుగా జేయుటకు కాబోలు!

ఇక తొమ్మిదవనాటిరాత్రి ధర్మరాజాదులతో చెప్పిన రహస్య ప్రతిజ్ఞాపాలనమే మాత్రము భీష్ముడు వెరవకొర్చినాడో చూడుడు:

"శిఖండిని నొక్కరునిఁ జంపఁగానికుమారా!" అని భీష్ముఁడు తన్నుఁ బధించి పాండవులు జయముఁ గొందురుగాక అని దురుద్దేశ్యముతో చెప్పినా డనుకొనినను,

"పాండవులకుఁ గలుగుబలము లన్నియు నమ
యింప నీకు దినములెన్నిపట్టు—" —ఉద్యో. ౪ ఆ. ౪౦

అని ప్రశ్నింప కుతూహలీయగు సుయోధనుడు, భీష్ముని వధోపాయ మను అంబోపాఖ్యానము ఏకాంతముగ నైనమున్నా, సభలో నడి గినా డనుఁ గంటె అసందర్భ మేమికావలయును? శత్రువులు చారుల వలన తెలిసికొనెద రను భయము లేకనా? ఈసభావృత్తాంతమునే ధర్మ జుడు చారులవలన తెలిసికొనెను. భీష్ముడు చెప్పదలచినను వారించ వలసిన సుయోధనుడు ఈప్రశ్నవేయఁజాలడు. శిఖండి జన్మవృత్తాంత మను అంబోపాఖ్యానము శివవరములపై నాధారపడినదిగద! శిఖండిచే భీష్ముడు చావవలసియుండ అర్జునునిచే బడెను. అంబోపాఖ్యానము శివుని వ్యర్థవరప్రదాతనుగా చూపి కళంకము నాపాదింపఁ జేయు చున్నది. ఇది అపచారము.

ఇక శిఖండిపూర్వవృత్తమగు అంబోపాఖ్యానములో అంబను సాల్వుడు తిరస్కరించినపిమ్మట పరశురాముడు మరల విచిత్రవీర్య నకే అంబ నిచ్చి వివాహము చేయించుటకు భీష్మునిసన్నిధికి తీసికొని వచ్చి విఫలుఁడై పట్టుదలతో యుద్ధముచేసి ఓడిపోవులవరకు నిజమైన కథగా నుండవచ్చును. మిగతభాగము క్రిందిగాథపై కల్పితము.

పాండవులచే తనకు ప్రతియోధుఁడుగా నిర్ణయింపబడిన శిఖండి యుద్ధమునకు తలపడి ప్రోత్సహించినపుడు మగతనము, పూర్వగల భీష్మునకు తనశపథవృత్తాంతము చెప్పక తప్పినది కాదు. ఇదియథార్థ శపథమేగాని, ఆచెప్పుదానినైనను పరిహాసముతో గూడిన యుద్ధాలాప ములుగా చెప్పినాడు. చూడుడు:

"కనుఁగొని శిఖండి వెసమా,రొక్కని భీష్మునిసేసె మూఁడు ప్రహా
రాస్త్రములన్
గని యతఁడు మరలిమూడ కతని నుద్దేశించిపలికె దరహాసముతోఁ.

ఎవ్వతనేని ధాత సృజియించెఁ దగఁ మగవానిఁగాఁగ నా
కొవ్వమిఁజేయు నట్టినను నుగ్గలి నేయఁగనొల్ల నాపయిం
గ్రొవ్వెసలార నీవు శరకోటి వెసం బరఁగించిలేని నే
నవ్వుదుఁగాని కోపము మనంబునఁ బుట్టదు నూ శిఖండినీ!

అనినం గోపించి శిఖండియు నతని కిట్లనియె:

గెలిచితి రాజులెల్లను, బలియుండగు పరశురాము ప్రతివీరుఁడనై
యలవుకలిమి నెఱపితి నీ,చలమునబలము నాకుఁజూపఁ జాలవుకంటే.

ఏయు మొకనేర్పుమై ని,ష్ఠేయక క్రీడించియరుగు మెట్లయినను ను
ష్ణాయకతులనినుఁగూల్చెద,జూడెవ్వతనైతినేమినూఁచెదునమ్మా.

నేఁ డెమ్మెయినైననుసీ,పోడిమి సెడఁదోన తవిలి పొదువుదునిన్నున్
వాఁడి మగఁడనుట యుడుపుము, వేడిమి సాంపెసఁగ నస్త్రవిద్యా
మెఱయుదుఁ."

—భీష్మ. 3ఆ. 3౨౦-3౨౫

ఈప్రతిజ్ఞను శిఖండి నెరవేర్చలేదు. (మరియొకచో చూపె దను.) భీష్ముడు ఈప్రతిజ్ఞను పాలించినాడు. ఇక ధర్మజునకు భీష్ముడు వధోపాయము చెప్పలేదా? ఈగాథ అంతయు కల్పి తమా? అని విచారించిన యీక్రిందికళాబీజము కలదు. కాని అదియు ఒకఉపాయముగా నుద్దేశించియే భీష్ముడు చెప్పెను. తాను తురుపిశా మహుముగాన తన్ను చంపమని చెప్పినను ధర్మజుడు చంపఁజనియు, పశ్చాత్తాపపడి యుద్ధమునే మానుననియు విశ్వాసముగలవాఁడగుటచేత చెప్పినా డనుకొనుటయే సమంజసము. ఏలయన సంజయుడు చెప్పినఅభిప్రాయముకలవాఁడగుటచేతనె చెప్పెను.

"తుదిఁబోయిక్రూరకర్మ,స్పదమునఁ దెఱఁగునఁదోడంగిబంధులసురులకున్
వెదకి వధియించు సౌఖ్యం,బదియేటికి నార్యనిందయమస్థిరమరయఁగ"

—ఉద్యో. ౧ ఆ. 3-33

కాన భీష్ముడు అదియొకసాధనముగా ప్రయోగించినాడు. ఆచెప్పు టలో అసత్యముద్దేశ్యమును చెప్పినాడు. తనహితముకోరి చేయమనెను. చంపమనిన చంపరుగదా! పరిశీలింపుడు:

భీష్ముడు:

"డొల్లెడు నూతులుఁ బెలుచం,ద్రల్లెడు తురగములుఁగా నతిక్రూరగతిం
బెల్లేయుచు సత్వరముగ,నెల్లెడలం దానయగుచు నేఁ డెఱుఁగందివెఁ."

"ఇట్లు పెద్దయుంబ్రొద్దు విహరించి యపరాహ్ణంబపటయు నతం డాత్మగతంబున,"

"ఉత్తమక్షత్రియులెల్లనుగ్రవృత్తి, నేఁడుపదినాళులేనినాశితశర న
యములఁగూల్చితివేసరినట్టులయ్యెమేనితోడిపాత్తింకిటమానటొప్ప"

"అని తలంచి తొలంగి బలంబులం దెరల్చికొనుచుం గయ్యంబునేయు చుందంబునం గొంతేయాగ్రజుంగదిసి యల్లనయతనితో నిట్లనియె"

"జనియించి నంతనుండియు,జనపతుల్లోగ్రూరవృత్తిఁజంపుచునుండం
జనియెం గాలము విసివితి, నసఘా, నేనింకఁబాల నాసురవిధికిఁ"

"మీరు నాహితంబుఁ గోరుచునేని శిఖండిమున్నుగాఁగఁ గడఁగియంత
వట్టువారునొక్కఁ పెట్టకాఁ బైఁబడ్డియేయుఁడింకఁదడవుసేయఁదగదు"

"అని పలికి సమరప్రకారంబునం జేరు మరలం దోలించి పాంచా
బలంబుల పయి నడరి నప్పు డయ్యజాతశత్రుండు సమీపవర్తి
యగు ధృష్టద్యుమ్నుఁ నాలోకించి,"

"దేవవ్రతు పలుతూలువిం,జేవేగమపమృత్యుమొక్కటిగఁ దఱుముగదొ
ధావళిసెల్లనుభీముఁడు,నీవునునరుతోడఁగూడినిగుడుఁడు పెలుఁదఁ."

—భీష్మ. 3 ఆ. 3౬౧-3౬౮

అని ధర్మజునితో చెప్పటలో దొమ్మిగా తనపై బడవలయు నని చెప్పినాడేగాని శిఖండిని చూడగనే తాను శస్త్రసన్న్యాసము చేసెదనని మడువలేదు. ఈఘట్టము నీవిధముగ సమన్వయించుకొనక పోయిన భీష్ముడు నవమదివసనిశీథమున తనవధోపాయము తానురహస్యముగ చెప్పియు ప్రతిజ్ఞాపాలనము గావింపలేదు. చూడుడు:

"అట్టియెడ శిఖండి యాపగాసుతునిపైవాలుటమ్మిలేయ వానిసేయ నొల్లకతఁడుగెలనియోధవీరావళిసేయుచుండెశౌర్యమెసకమెసఁగ"

—భీష్మ. 3 ఆ. 3౭౨

దీనిచే ఉపాయాంతరముగ జెప్పి ధర్మజుని యుద్ధపుపూనికను గ్రహించి శత్రువులపైకి వెడలెనటయే యుక్తియుక్తము. మరియు దొమ్మిదవనాటిరాత్రి తన మరణరహస్యమును దెల్పి దానికి విరుద్ధముగ తానుబట్టిన ఆయుధము వీడలేదు. ఇప్పుడు యుద్ధములో ధర్మజునితో చెప్పిన మరణోపాయముగూడ నవమదివస రహస్యార్థము గలదేని ఇప్పుడును యుద్ధమును మానలేదు. ఉపాయాంతరముగ భీష్ముడు రెండవసారియు మరణోపాయము పాండవపక్షపాతిగనుక చెప్పినాడేమో ననుకొందమనినను, ఒకటికి రెండుమారులు బాసతప్పినవాడగుటయే ప్రతిఫలము కాని, ఓపిరియున్నంతవరకు యుద్ధమున పోరిన వీరుడు స్వామిద్రోహి కాదుగదా! చూడుడు:

కపథము శిఖండియొక్కనిపై బాణము ప్రయోగించుననియేకాని యుద్ధము మానుటకు గాదు కాన

"అరిబలంబుపై నొక్కదివ్యాస్త్ర మేయఁ,దలఁచి యరిఁబోసి తిరిచి యుదగ్రవృత్తిఁ, గవిసి ముందటనున్న శిఖండిచూడ్కి దొడరుటయుఁ దాల్మిమై సేయుటుడిగె నధిప."—భీష్మ. 3 ఆ. 3౮౬.

"ఇవ్విధంబున శితశీకుంజంపిన"

"మొనలెల్ల విఱుగమర్ద్యందినమున నిమునూడ్కి మెఱయుతేజోనిధిళం తనుసూనుఁడొప్పెనప్పుడుగనుఁగొనియిట్లనియెశౌరిగాండివితోడ"

"మన మోహరములు సెడికమ కనిఁబాఱెమనిప్పుడాపగాసుతునకుఁ ప్రకటుఁడ నీవు మారొక్కనక తక్కినఁ గార్యము దప్పఁ బోదివి గెలువుము కడఁకఁ."

—భీష్మ. 3 ఆ. 3౯౧-3౯3

అని శివవచమునకు ప్రతిఫలముగా శ్రీకృష్ణుడు ప్రోత్సహించినాడు. అర్జునుడు కడపట భీష్ముని పడవైచెను.

".....సురక్షితుండైన శిఖండిం బరికొల్వికొని మితండ్రిసేయించుచు నతం డెన్నిటిం డ్లైత్తిన నన్నింటిం దోడ్తొన తునుమాడుచుండె నా క్రీడిపై నతం డుగ్రశక్తి ప్రయోగింప నదియునుం ద్రుంచి నూతునిం గేతనంబునుంగూల్చిన."

—భీష్మ. 3 ఆ. 3౯౮

ధర్మజునితో ఒకటికి రెండుమారులు రహస్యము చెప్పియు శపథస్థలము త్రుంచినను అంగనాపూర్వుడగు శిఖండి ప్రక్కనుండి శేషణమండినను, ధైర్యస్థైర్యము దక్కి సమరంబు మానలేదు. యుద్ధా వేశములవల నిటుల చేసినాడేమో ననుకొందము. కాని తనశపథము జ్ఞప్తికి దెచ్చుకొనియు దేవతలుచెప్పినను యుద్ధమును వీడలేదు.

"మనమున భీష్ముఁ డిట్లని విరక్తించుఁబాండవుల నాయొక్కవింట నడంగి

గెలువనే వీరికిఁ గృష్ణుండు ప్రాపుగాకున్నే ని నియట్టిలుండనిమ్ము కృష్ణుఁ దోడుగఁగొని కీడ్పడి వీరలు వచ్చినఁ జెప్పితి వధవిధంబు సమర ముపేక్షించి శాంతిమై నుండెద నడిచిపాఁటికి ననఁగ నెఱిఁగి

చదల సురలిట్లు మేలిది సమ్మతంబు
మాకు నని ప్రీతిమైఁ జెప్పుమాట లాతఁ
డొక్కరుండును వినియొ నేనొకఁడ వింటి
మునిమహానుభావంబున మనుజనాథ"—భీష్మ. 3. ఆ. 3౯౫

ముందుయుద్ధమున "అమ్మహాత్ముం డూరకున్నం గెలని కొకభంగియై తోఁచుననితలంచి" కపటయుద్ధము చేసినవాఁడగును. ఇవి మహిమలపుట్టలోనివి. ఔచిత్యమేమో అడుగంటినది. ఇక శాంతనవుండు సముల్లాసంబున చేసినయుద్ధమును జూడుడు:

"ఒక్కవి ల్లెక్కవెట్టంగ నుఱక వెస శి
ఖండి పటుకూర్ణనంబులఁ గడఁగి యేయ
నతఁడు మిసిమింతుఁడును గాని కల్ల నవ్వి
పఱపెఁదనయమ్ములతనిపై ఫల్గునుండు."—భీష్మ.3.ఆ.3౯౩

".....వెఱఁగుపడి చూచుచుం.....కెలంకులం గలయం గనుంగొని మితండ్రి రారాజుతో నిట్లనియె:

అని దేవాసురకోటికైనను నశక్యం బిమ్మహావీరు మా
ర్కొన వీడల్గిన మర్త్యులే యెదు రుదారుండైన యీక్రీడి ద
క్కిన నిప్పాండవసైన్య మింతయును భ్రమ్గిందంగ సేజాలుదుఁ
బిను సత్యం బిది వీనివింటి కెదురఁ బి ల్లెత్తలేఁ డెవ్వఁడుఁ."

—భీష్మ. 3 ఆ. ౯౦౦-౯౦౧

ఇంతకుపూర్వము "పాండవుల నాయొక్క వింటనడంగి గెలువనే కృష్ణుండు ప్రాపుగాకున్నే ని" అని కృష్ణమహిమగా వీరాలాపములాడినవా డిపుడు "యీక్రీడిదక్కిన" అని దీనాలాపము లాడుట తిలకింపుము. ఇంతకు పాత్రౌచిత్యమైనను గమనింపుఁడు మహిమలు తగిల్చిరి.

"అనుసెడ శిఖండిచాపమువెనుకం దనవిల్లు నిల్పి వెస నాతం డే సినభంగిగ నరుఁ డేసెను జననాయక, దొడ్డనారసంబుల భీష్ముఁ"

"అప్పుడు దేవవ్రతుండు దుర్భాసను నాలోకించి,"

"అళినికల్పములివి యర్జునబాణములే గాని శిఖండివిగావు సుమ్ము"

—భీష్మ. 3 ఆ. ౯౦౭-౯౦౮

ఇపు డీవితర్క మెందులకో! దుర్యోధనుచే దెప్పించుటకు శివవరమునకు గతి కల్పించుటకు! ఇంతకుపూర్వము శిఖండి బాణములు వేయలేదనియా? వేసినాడు, చదివితిరిగదా!

"అనుచుఁ బటుళక్తి నప్పార్థునివైచిననదియతండుదునుమాడుడుఁ గాం
తనవుఁడువాలుం బలకయుఁ గొనియరదముడిగ్గఁజాచుకొలఁదిం జెలుఁచఁ.

ఏసి యూకొంటిఁ దునియలు చేసి యెలుఁగు
సూపి యేనుండ వెఱపేల నాపగాత
నూఱుఁబోదువుఁడు మీరని యోజఁ జెప్పి
శక్రతనయుండు దనమోహజనులకెల్ల.

అప్పలుకు లాకర్ణించి, ౪౦౩

ఏయుం డనువుఁడు పాడువుఁడు
వ్రేయుఁడనుచు వారు జాహ్నవీతనయుఁగడుక్
డాయుడు మనసైనికులుం
గోయని తలపడ్డఁ బోరు ఘోరంబయ్యెఁ.

అప్పుడు,
ఏచి గాండీవి కురుసేన సెగవ నతని
వారు వెఱవక భీష్మునిఁ జేరి యొడల
వ్రేలెఁ డెడలేనియట్లుగ వివిధభంగి
నిష్ఠురాస్త్ర శస్త్రంబుల నించి రధిప.

అంత నంకుమంతుండు శాంతుండనుచు వచ్చెనట్టియొడం గదిసి కవ్వడి
గాంగేయుపైఁ గ్రూరనారాచనికరంబులు నిగిడించి పడంద్రోచిన—

తూర్ణతలగాఁగ నీసుతు లేర్పడ గనుఁగొనుచునుండ నిలగంపింపక్
దర్పోజ్జ్వలుఁ డాభీష్ముఁడహర్పతి యస్తాద్రిచేరునట్లుగఁ బడియెఁ."
—భీష్మ. 3 ఆ. ౪౦౫-౧౨

పాండవులు భీష్ముని అగర్మయుద్ధములో పడవైచిరి. కావున పద్మవ్యూహములో కౌరవులు అభిమన్యునిగూడ దొమ్మిగా వధించి నారు. భీష్ముడు వ్యంగ్యోపదేశకుడు, మార్గదర్శకులు పాండవులు, దుర్యోధను తూలనాడుట పక్షపాతము.

గృష్టద్యుమ్నుడు మృతుండైన ద్రోణుని కంఠంబుఁ దునిమి తన జన్మను సార్థకము గావించుకొని తనతండ్రి ద్రుపదునిపగను సాధించె నుగదా! భీష్మ వధించుటకై తపస్సుగావించి శివప్రసాదమున జన్మిం చిన శిఖండి శివవరమును సార్థకము గావించుటకైనను భీష్మని వధిం పక ఉత్తరాయణమువరకు బ్రతుకనిచ్చుటయా?

ఇట్లు బొందిలో ప్రాణములుండువరకు బోరి వీరస్వర్గమును చూరగొన్న భీష్ముని మహిమలచే స్వామిద్రోహిగా జేసివైచినారు. ఇదుగో వేరొకటి చదువుడు:

కర్ణుడు భీష్ముపై రోమఁచే నస్త్రసన్యాసము చేసిన పిమ్మట శాంతనవుండు దుర్యోధనుతో నిట్లనియె:

"అంతకుఁ జాలఁడె కర్ణుం డింతకుమును బాసయిచ్చి యొన్నఁడుబొంకం,
డింతటిమానిసి యధికునిఁ గాంతేయుల కెట్లు బ్రతుకఁగావచ్చు ననిఁ.
ఆని వెండియు నిట్లను నాతనిమాటల కెట్లుఁ గడఁగిధర్మతనయుతో,
నని నేయక తక్కువ నీవనుమానము పాయఁజాడుమకనిని నన్నఁ."
—ఉద్యో. ౨ ఆ. ౨౯౧-౨౯౨.

అని శపథము చేసినవాడు తన వధోపాయమును శత్రువులకు చెప్పినాడనుటకంటె పాపము కలదా! కల్పితగాథలను విడచిన, భీష్ముడు ఈబాసనాటినుండియు కౌరవపక్షమున పాటుపడెను.

".....గాండీవి మున్నుగాఁ గనిసినం గౌరవసేన దెరలి మరలినం
జూచి కురురాజు సురనదీసూనుతోడ నీవు గలుగ మనసైన్యంబు
దైన్యంబునొందననుచే యనవుడు రారాజుతో నతండు
మను పదివేవురఁజంపుదు నని యిచ్చినబాసవచ్చె నవనీశ్వర నీ
మనిచిన ఋణంబుఁ దీర్చితివిను లా నిటమీఁదఁ దలుపుసిగ్గమైతోఁచెఁ."
—భీష్మ. 3 ఆ. ౩౨౮-౩౨౯

ఇవి ధర్మరాజుతో తొమ్మిదవనాటిరాత్రి రహస్యము చెప్పిన పిమ్మట చెప్పినమాటలు. ఇట్లు భీష్మ ననుమానించని రారాజుతో భీష్ముడు చెప్పుట అసత్యదోషము కదా! కాని బలము క్షీణించుట యథార్థము. భీష్ముడు తన వధోపాయము రహస్యముగ జెప్పినది తెలి యని ద్రోణుడు అశ్వత్థామను భీష్మునకు సహాయముగా బంపుచు చెప్పినసాక్ష్యము పరికింపుడు:

"తడఁబడి దివ్యబాణముల తంత్రము మంత్రముఁ దప్పెడుం గడు
న్వడఁకెడుఁజాపదండము మనంబును నాకు వళంబుఁగాదు వీ
డ్కడియెదు చెయ్యి లంగము గడంక దొఱంగెదు నేటిభంగి క
వ్వడి తనపూనిక్క దీర్పుట ధ్రువంబని బుద్ధి జనించెఁ బుత్రకా!"
—భీష్మ 3 ఆ. ౩౫౦

భీష్ముడు విశేషించి బాస నుల్లేఖించి యుండెను. నమ్మకుండు లెట్లు? లావు తరిగిన వృద్ధుడయినను శూరుడు, స్వామి భక్తి పరా యణుడుగాన

"నేటిభంగిచూడనృపవర పాండవులొండె నన్ను వారిలొండె నేను
సమయఁజేతగలుసుసమసెదరేయొకమర్త్యుచేతవారమర్త్యబలులు"
—భీష్మ. 3 ఆ. ౩౩౦

ఇచట తాను మానవుడననియే నిరూపించెను.

"ఐనను నాచేతిబలువు నూడుమీయని పలికి పేర్చి పటుతరళ
రార్చులం...బోదివి పాండవులకుం దేరిమాడరాక వారిం బడలువడ
జేయ దొడంగిన" —భీష్మ. 3 ఆ. ౩౩౧

బలహీనుడైనను బాసతప్పనిశూరుడు, చూడుడు.

"ఏనునా చాలెడిలొంది సెప్పెదఁ దక్కటివారు తమతమ
చాలుటలు చారచెప్పెద రదియొల్లను విదప విందుగాని మున్ను నీ
కొక్కబాస యిచ్చెద నాకర్ణింపుము:

"మీఁటుగల రాజరథికుల నాటికి వేపుర వధింతు నరుశరములనో
నాటి పడవైచునంతకు వేఁటాడెద బ్రతిబలంబు వీరులనెల్లఁ."

"అట్లు నాకయ్యంబు నేయు దివసంబులలోన
"పదివేలఁ జంపఁగానోపుదు నే నని సత్తికోలు వుట్టినయది నీ
పదుపొక యక్షౌహిణులను జమరుననడపింతు సెదిరిసైన్యముగలఁతుక

.....

నీవడిగినపని యేర్పడఁగా విను మేనొక్కఁ డెలఁ దెగఁజేయుదు నా
నావిధ దివ్యాస్త్రంబుల లావున నప్పాండవుల బలంబుల నెల్ల."

—ఉద్యో. ౪ ఆ. ౪౧౧-౪౧౬.

ఈశపథములలో ఒక్కఁ డెల తెగఁజేయుదునని చెప్పినది పూర్ణము కాలేదు. తాను తనశక్తిని ఉజ్జాయింపుగ చెప్పెను. మాన వుడుగాన మధ్యనే మృత్యువు సంభవించినది.

"ఏను మొదిసినవాఁడ మహీశ, యెట్టులయిన నోపినభంగి నీయనుఁగుఁ దాత
సాలిన్నిదినంబులఁ జాలవచ్చు నబ్బలంబులనని సమయంగఁజేయ."

—ఉద్యో. ౪. ఆ. ౪౧౨

ఇట్టివాఁడు స్వామిద్రోహియగు ?

ఇట్లుగాక ధర్మరాజాదులకు తన వధోపాయము చెప్పినది వాస్తవమని తలంచునెడల ఒక్కఁ డెల తీరినపిమ్మటనె చెప్పి తన శపథ మును నెరవేర్చుకొనియే యుండును.

భీష్ముఁడు కారవపక్షమున కెంతటివిశ్వాసియో అవధరింపుడు.

కర్ణుఁడు భీష్మునిపై రోషముచేత నస్త్రసన్యాసము చేసినపిదప

".....దుర్యోధనుండు గర్ణపక్షపాతియు ననీశుండును నగుటం
జేసి సహింపక పితామహుతో నిట్లనియె:

"ఎతేఁగియొతేఁగియొండె మదిసేదియెయుంగకయొండె నెప్డు నం
దటు వినఁ బాండునందనులు దర్పితులై యని నెల్లు రండ్రు ము
న్నటి నినుబాహ్లికుఁ గురునిఁ బక్కటివారిని నమ్మి యొక్కఁడో
డ్తివి ననియేయఁబూనితిఁగసిందిమగంటిమతోడఁ జాలదే!

"కర్ణుఁడు దుస్సహసేనుఁడును గల్గఁగ నాకొరులేల సద్భటా
కీర్ణబిరోధిసైన్యముల నెల్వఁగఁజాలుదు మేము మాకు నీ
యర్ణవవేష్టితక్షితి యనగ్గళవిక్రమమొప్పఁ దక్కుమా
నిర్ణయమెల్ల నిట్టి దవినీతియొ నీతియొ చూడుమీ తుదిఁ."

"అనుపలుకులకు విషాదము దనుకఁగఁగృతరాష్ట్రవిభుఁడు దననందను నే
మనియంబలుకఁగఁజాలక వెనుఁబాటునన్నిట్లనియెవిదురునితోడఁ."

—ఉద్యో. ౪ ఆ. ౪౯3-౬

తిట్టులు బడియు వారి నాక్షేపించుచుండుటయే భీష్మాదుల స్వామిభక్తిని ప్రకటించెను. నిజముగా వీరు పాండవపక్షపాతులైన ఇట్టిది యుద్ధప్రయత్నము చేయుపాండవులలో చేరిన వారు పోషిం చెదరుగదా!

గృతరాష్ట్రుఁడు భీమసేనాదుల పరాక్రమము దలంచి దుఃఖిం చుచు సంజయునితో భీష్మాదులయందు చూపి చెప్పిన స్వామిభక్తి చూడుడు :

"భీమార్జునుల కొలందులు భీష్మద్రోణు లెఱుంగునంతకంటె సైన్య లెఱుంగురు. ఎటెంగియు మానుమంబు పాటించి సేనయెగం బున నిలుతురు. కీర్తి బట్టిప్రాణంబులు విడుతురు. ఇంతియకాని చేయనదిలే దదియునుంగాక పౌత్రులగుటయు శిష్యులగుటయు గాంగేయునకు గురునకు సామాన్యంబగుటంజేసి రెండుదెఱంగులవారికిఁ బి రొక్కరూప మనకడనున్నతప్పనకు మనముందర నిలువవలయునను మనుండుదురు. ఇంతమాత్రకుంగా వీరల కింతవలసె సేను దైవాధీనతకతం బున బిడ్డల నొత్తిచెప్పను నియమింపమంజాల"—ఉద్యో. ౨ ఆ. ౧౯౨

కాని యుద్ధమునకు పూర్వము రాయబారములలో భీష్మాదులు పాండవపక్షమున మాటలాడి యుద్ధము లేకపోవునటుల చేయుటకు ప్రయత్నించి విఫలులైరి. పిమ్మట కారవపక్షమున శక్తివంచన లేక పాటుపడినయోధులు కావునసే,

కరతల్పగతుడగు భీష్ముడు (శస్త్రసన్యాసముచేసిన) కర్ణునితో "ఒక్కకరంబు మలంచి కాఁగలించుకొని యచ్చటనున్న రక్షకాదిజనం బుల నవలం బోరంబనిచి యతనితో నిట్లనియె:

"నీదెసఁ గోపింతునె కుల భేదముగాఁ బలుకుటయును బిడ్డలఁ జెఱుపం గాదని కినియుదు లేదన.....

"ఆది శిక్షగాని రోషంబుగాదట్లుంగాక"—భీష్మ. 3 ఆ. ౪౪౦-౨

".....ఏను గురుపాండవుల వైరం బుడిపి పుచ్చితి నీవును నొండు తలంపుదక్కి యక్కాంతేయులం గలసియుండు మనినం గర్ణుం డతని కిట్లనియె."

భీష్మ. 3 ఆ. ౪౪౪

"దైవాధీనము సర్వమక మనమతిం దప్పింపఁగా వచ్చునే
నీ వింకక్ నను నొండుపల్కక పరానీకంబుపైఁ బంపు మ
త్సేవాధర్మము నిర్వహించెద బలోత్సేకంబు లోకంబు సం
భావింపక్ విహరించెదక్ మురరిపుం బార్థుండలంకించెదక్."—౪౪౫

స్వామిభక్తి ఇట్లుండవలదా!

"అనుటయు భీష్ముఁడిట్టులను నంతపఁ జాలు నెఱుంగనే సుయో
ధనునకు సెప్డు నీదుభుజదర్పము కాదె సభాయ మెద్ది యా
తనికి హితంబు దానిన యుదాత్తమతిం దగ నాచరింపు నీ
మనమున సంతసింపు మనుమూనము దక్కు మనుజ్ఞ ఇచ్చితిక్"—౪౫౦

భీష్ముడు తనచావునకు వెరచి కర్ణుడు పాండవుల కలియు నేమో యని పరీక్షింపదలచి పాండవపక్షముగా బలికెను. కర్ణునిర్ణ యము వినినపిమ్మట "అనుమూనము దక్కు మనుజ్ఞ ఇచ్చితిక్" అని చెప్పటలో తన చావుపరకు శస్త్రసన్యాసము చేసిన శత్రుపక్షకర్ణుని యెడల గారవించెనో తన జీవితపరమార్థము నేమనిచెప్పెనో చిత్తగిం

పుడు. దుర్యోధనుని హితము గోరనివాడైన "గురుపాండవులవైరంబుడిపినవాడు" చావుతరువాతను పక్షపాతమహాపాతకమునకు పాల్పడునా? సామాన్యుని మరణవార్తాలము విలువగలసాధన మగుచుండ పూజ్యుని యెడ భిన్నాభిప్రాయ మెందులకు? ధర్మరాజు పాపభీరియై భీష్ముని యొద్దకు వచ్చినపుడు

"...అక్కట నీవిట్లు సనుదేక తక్కిన కాపమిత్తు,
వచ్చితి మేలయ్యెనిరుల నిర్జింపు, మిదిగాకయును వర మెద్దియైన
నడుగుము నీకుఁగానని చేయుటొక్కటి దక్కఁగ"–భీ.౧౨.౧౪౯

కాపాధికారియగు భీష్ముఁడు తన చావుఁగోరిన కర్ణుని ఇపుడైనను కసింపక "ఆతనికి హితంబు దానిన యుదాత్తమతిం దగ నాదరింపు" మనుటలో వారిస్వామిభక్తి విశదమగుటలేదా?

ధృతరాష్ట్రుడు ఆక్రమవాసమున కరుగుటకు పౌరసమ్మతికోర కంభువను విప్రుడు పౌరజనసమ్మతి నిటుల నుపన్యసించెను. ప్రజాప్రభుత్వసాత్మ్యము పరమప్రమాణముగదా!

"ధాత్రి కంతమఁడు విచిత్రవీర్యుఁడు బాండు
రాజు సెట్టు లట్లు రాజరాజు
ప్రజకు సంతసముగఁ బాలించె నీయందు
సతనియందుఁగలదె యధిపయొస్గ?" —ఆక్రమ ౧ ఆ. ౧౦౦

కావునసే వీరిని భీష్మాదులు విదువజాలక యుద్ధకారకులైరి. ఇంకను చూడుడు:

"భీష్మద్రోణకృపద్రౌణి కర్ణకృతవర్మకల్వ్య లొక్కఁడిక్కనుభీమార్జునకులసహదేవ ద్రుపదసాత్యకు లొక్కఁడెసయునై విధిప్రేరణంబునఁ బోరిరి వారివలన నఖిలక్షత్రియ సంక్షయంబావహిల్లె నది యొక్కఁ దుర్యోధను నిచేతసే యయ్యెనే....." —ఆక్రమ ౧ ఆ. ౧౦౧

భీష్మద్రోణాదులు యుద్ధమునకు పూనక బలరామునివలె తీర్థయాత్రకు వెళ్లిన భారతయుద్ధమే జరిగియుండదని పౌరులసాక్ష్యము గాదా!

ఇక వరముల ప్రాతికూల్యమును సంగ్రహముగ చర్చించెదము.

"యువరాజగు గాంగేయునకు తండ్రి శాంతనవుడు అతిమాను మంచైన యాభీష్మసత్యవ్రతంబునకు సంతసిల్లి యాతనికి స్వచ్ఛంద మరణంబుగా వరమిచ్చెను." —ఆది ౪ ఆ. ౧౯౧

ఇది యోగసాధనోపదేశముగా నుండును. దీనికి విరుద్ధముగ దక్షిణాయనమున భీష్ముడు మృతుడగునని అనిమిషులు వగబొందుచుండ వారితో తనతండ్రి ఇచ్చినవరమును చెప్పుచు భీష్ముడు "అవధ్యత్వమును" కలిపి చెప్పెను. చూడుడు:

"సత్యవతీవివాహం బొనర్పుటకు మాతండ్రిమెచ్చి,ఆవధ్యత్వంబును,
స్వచ్ఛందమరణంబును నిచ్చినవాఁడు గావున తద్వరప్రభావంబున
నావధంబున కేనొడంబడక కాసేరదయ్యో ప్రాణంబులు నావశంబ....." —భీష్మ. 3 ఆ. ౪౧౩

ఈ వరములకు ప్రతికూలము కలదు. యోచింపుడు:

అంబ శివునికోరినది:—

"భీష్ముని నాకుఁ జంపఁగా దొరకొనునట్లుగ నొసఁగుము."
—ఉద్యో. ౪ ఆ. ౩౩౧

శివుని ద్రుపదుడు ప్రార్థించినది:

"భీష్ముని వధించునట్టివాని నొక్కపుత్రుని నొసంగవలయు."
—ఉద్యో. ౪ ఆ. ౩౩౪

ప్రత్యక్షమై "హుతుడై పుట్టి పదపడి కొడుకుదనము గాంచి భీష్ముని నాజిరంగమునఁ జంపు" నని రుద్రుండు చెప్పినయో. అవధ్యత్వమునకు ప్రతికూలముగా చంపుధాతువు ప్రయోగింపబడినది. ఇది ఇటులుండ నవమదివసమున ధర్మరాజుకృష్ణాదులు రహస్యప్రకారంబున భీష్మునియొద్దకు బోయి వధోపాయము శిఖండియని వారిచే చెప్పించుకొనినపిమ్మటగూడ కృష్ణుడు అర్జునునితో నిట్లు పలికెను:

"నినువిధింపఁ జాంతనవునిం దెగటార్పఁగ వేయు నేటికిక్క."
—భీష్మ. 3 ఆ. 3౦౯.

అర్జునుడు శివవరము నిట్లు జ్ఞప్తి చేసెను.

".....ఆద్రుపదాత్మజుజన్మ మాపగా
తనయ వధార్థమం ద్రదియుఁ దప్పదు....."

"అనవుడు నవ్వి కవ్వడికిం గములనాథుం డిట్లనియె.

"నీ వొకరుండు దక్కఁగ ననింద్య పరాక్రమశాలి భీష్మునిం
జావఁగనేయ నెవ్వఁడును జాలఁడు నీతలఁ దెన్నిభంగులక్
వైరము చూపువోలెఁ దుది దాఁకుసె యవ్విధ మిట్టులుండఁగాఁ
ద్రోవఁగవచ్చునే యెటులుఁ ద్రోచినఁబోవదు చూచుమండుమీ!"
—భీష్మ. 3 ఆ. 3౧౦-3౧౨

శివుడు శిఖండిజన్మోత్పత్తికిగా నిచ్చిన వరమును కృష్ణుడు త్రోచివైచెను. శైవవైష్ణవ మతవిరోధమున కాబోలు!

మరియు దీనినే సమర్థించుట పరికింపుము.

తొడలు విరిగిపడిన దుర్యోధనుడు కృష్ణు వాక్షేపించునప్పుడు కాంతేయులు వగ బొందుచుండగా వెన్నుండు వారితో నిట్లనియె:

"గాంగేయసురుకర్ణకారవపతులజక్కటియని బరిమార్పఁగానసైతి
మని మీరువగవకుఁ డద్దొర లుగ్రాస్త్రవేదులుప్రస్ఫుటవిక్రమమున
నడరి వారలఁగెల్చు టరిదిగావునసేను బహువిధోపాయముల్ వన్ని
యిటులు, దీర్చితిఁగాక యి త్తీవ్రపరాక్రములలఁతులఁ గోదుకేయట్లు
కాక, వారివిధి యివ్విధమునఁజావఁగఁజేసెఁ దెట్టకుటనలు దప్పింప

మీవశంబె, సురలు దనుజుల గెల్చినచొప్ప లీల్ల - సంతసమునను బున వంత లేల? " —కల్య. ౨ ఆ. 33౧

ఈ యూరడించుటయె యథార్థకథనము. దీనిచే కర్ణుడుగూడ నంగీకరించెను.

"వారు మహాబుల్ హరియు వారికిఁ బ్రాపుగలండు వారలం
బోర జయింప రామియును బుద్ధిసమంసము సైనఁ గారవ
శ్మ్మారమణుండు సేయు తను మన్ననలెల్లఁ దలంచి చూచినఁ
భూరివివేక మే విడిచిపోవుట ధర్మమె వీరకర్మమే"—భీ 3ఆ.౮౮౬

భీష్మద్రోణులు గూడ నిదే అభిప్రాయముతో బొందిలో ప్రాణము లుండువరకు పోరిగతించిరి. ద్రోణుడు తన వధోపాయమును పాండవులకు చెప్పినటుల భావించుట తప్ప. ఒకవేళ వధోపాయము చెప్పుట యథార్థమని తలంచినవారును ప్రతిజ్ఞాపాలనమును గావింపలేదని మరియొకమారు విన్నవించెదను.

శరతల్పగతుడైన భీష్ముడు ఉత్తరాయణమువరకు బ్రతికెనా, లేదా యని విచారించి ముగింతము.

"అత్తెఱంగాచరింప(దృఢరథు)తాత్పర్యంబున రక్షింపను దమ తమ(కురుపాండవుల)యందుండగినవారల నియోగించి రంతఁజికిత్సకులు వచ్చి శల్యచికిత్స చేసెదమని తొడంగిన గాంగేయుండు వారించి వారి కభిమతార్థము లొసంగి పిడ్కొలిపె గీతవాద్యనృత్తప్రవీణంబులగు పాత్రంబు లామహాత్మునకు వినోదంబు సల్పుచుండె."—భీ. 3ఆ. ౮౩౫

దీనిచే జీవితాశలేక భీష్ముడు శస్త్రచికిత్సను నివారించెనని ఊహించవలెను. ఇది ప్రపంచధర్మము. "మర్త్యచేత" అని తానేచెప్పకొనెను. ఇంకను "కారవేశ్వరుండు కోపాయత్తచిత్తుండై పిఱుందు మోప లేచి చేతుల భూతలం బూఁదికొని (తొడలువిరిగి) బోమముడి తోడి చూడ్కి అతనిపయిం బఱపి...అగ్గోపాలదేవుతో నిట్లనియె:

"...శిఖండి గడంగి యేసె ననఁగ, నర్జునుఁడు శాంతనవుఁ గూల్చి నట్లుచేసి." —కల్య. ౨ ఆ. 3౩౫

అనుటచేతగూడ శిఖండి భీష్ముని వధించలేదనియు శివధనుర్విద్యా ప్రవీణుడైనదనియు దృఢమైనది.

"అక్కాంతేయులు దారు ధర్మంబు దోఁపఁగ ద్రోణ కర్ణ కల్య దుర్యోధనాదుల వధించుటకు... ... జిత్తంబుల భయము లజ్జయు మిగులఁ బోడమి మొగంబులఁ బోప విన్న"నైరి. దీనిచే భీష్మాదులు మృతి చెందినటుల వాచ్యముగా కాన్పించుచున్నది. కాని తొడలు విరిగిన దుర్యోధనునిబలె భీష్ముడు బ్రతికియుండునా అని సంశయ మొదవుచున్నది.

దుర్యోధనుడు కృష్ణునితో,

"చదివితి నెల్లవేదములుజన్నము లొప్పఁగఁ జేసితిఁ బూరమా
స్పదమగుభృత్తిఁబోల్చి నరపాలకులెల్లను గొల్వఁగంటి దు
ర్మదరిపుగాఢ గర్వపరిమర్దనశక్తి యొనర్పితిం దగన్
దుది నని మిత్రబాంధవులతోఁ ద్రికబంబున కేఁగు టొప్పదే. "

"నీకుం జాడసెట్టివాఁడనైనను నాకేమి మోరింకఁ బశ్చాత్తాప దుఃఖితు లసుమనుండుదురు గాక యనియె నప్పు డతనిపైఁ బువ్వర్ష బులుఁగురిసె దేవ దుందుభులు మొరసెన."—కల్య. ౨ఆ. 3౯౯-3౩౦

ఇవి ఆసన్నమరణవాక్యములు. భీష్ముడు దుర్యోధనునకు పూర్వమే మరణించియుండును. భీష్ముడు యోగవిధానముచే బాధకు తాళజాలక నసువులు బాసెనుగాన స్వచ్ఛందమరణమే యనవలయును. ఇది ఇంకమ పరిశోధింపదగినవిషయము. నృత్తగీత వాద్యములచే బాధోపశమనము చేసికొనుభీష్ముడు ధర్మోపదేశముల నెటులచేసెను? శస్త్రచికిత్సకు నంగీకరింపకుండుట జీవితాశ లేకయే. కాకపోయిన చికిత్సకుల నివారించినటుల నృత్యగీతాదుల పరివారించి, చికిత్సకులకు, నటకులకు, విదూషాదులకు ధర్మోపదేశములు జేయవలసినది. యుద్ధములో మునిగితేలుచున్న కృష్ణాదులకు ఉపదేశించినగాని ఫలము లేదని అట్లు చేయలేదుకాబోలు. ద్రుపదునిపగ దీర్చుటకైనను శిఖండి భీష్మునితల నరుకకపోవుట ఆజ్ఞాభంగము. తమ్ముడగు ధృష్టద్యుమ్నుడు చచ్చినద్రోణుని శిరమును ఖండించి సార్థకనామధేయుఁ డయ్యెను. అన్నవెనుకబడెను.

వారితండ్రి స్వచ్ఛందమరణముసేకాని అవధ్యత్వము ప్రసాదించలేదు. శాంతిపర్వధర్మములు భీష్మజీవితములోనివని మనము వాని నాదరించుట భీష్ముని పూజించుట. దివ్యుడగు భీష్ముడు స్వామి ద్రోహి. మానవభీష్ముడు సర్వోత్తముడు.

ధర్మజాదులు సముద్యత నానాయుధబహుళంబైన కురువ్యూహము దరిసి భీష్మునుల మరణోపాయము లడుగుట ఎట్లు? భీష్మ ద్రోణుల వధోపాయమును సిగ్గులేక అడిగిన ధర్మజునకు, కృపాచార్య నడుగుటకు మరల సిగ్గెందులకు?

"...కృపాచార్యునిఁ బరిమార్చు తెఱంగు నడుగందలంచి యేర్పడం బలుకఁ జేరకున్న నతం డెటేనిఁ తానువధ్యుండుగామి యొటేఁగించి గెలు వుమని దీవించె." —భీష్మ. ౧ ఆ. ౧౬౩

"ఇట్టిట్టన కేఁగు మిప్పరుస యింతకుఁ గాలముగాదు దానికిఁ."
—భీష్మ. ౧ ఆ. ౧౬౦

అని భీష్ముడు మందలించెను. కాని ద్రోణుడు,

"...నాచేత నాయుధం బున్నంతసేపు నన్నుం జంప సెట్టివారికి నశక్యంబేమ బ్రాయోపవేశంబున సవ్యహస్త స్తుండ నైనం జంపుటకు సోపునట్టివారికి నదిదొరకొనుఁబెద్దయు నమ్మఁగలవాఁడు సెప్పనత్యంత దుస్సహంబైన కీడుమాట వింటినేని నట్టివాడ నసుదు నప్పు డట్టిపగ ఆకు నప్పనిఁ దీర్పవనుచైయుండు." —భీష్మ. ౧ ఆ. ౧౬౩

ఇంత దండకమును చదివినచెను. కాని ప్రతిజ్ఞాపాలనము గావింపలేదు. ఇంతమాత్రము ధైర్యము లేకకాబోలు! "క్రమ్మర

నేతెంచెదుగాక" యని ఆజ్ఞాపించి భీష్ముడు ధర్మజాదులను పంపివైచెను. భీష్ముడు పదియవనాటి యుద్ధమున ధర్మరాజును సమీపించునపుడు "కయ్యముచేయుచందమున", "కదియుట", "అల్లన" మొదలగు విశేషణములతోకూడి స్వాభావికముగా నున్నది. ఇచ్చటసందర్భశూన్యముగా నున్నది. పదియవనాడు ధర్మజునితో భీష్ముడు వ్యంగ్యముగా జెప్పిన వధోపాయముపై నీకల్పితగాథ లేర్పడినవని దృఢముగా జెప్పవచ్చును. ఆచార్యుల కందరకు వర్తింపజేసిరి.

ధర్మరాజు పాదచారియై ఒంటిబోవునపుడు బ్రహ్మనాభుండు మరుత్తనయాదులతో నిట్లనియె:

"ఇతని (ధర్మజుని) తలం పేనెఱింగితి నితండు భీష్మద్రోణ కృపశల్యులకు నమస్కరించి వారలచేత ననుజ్ఞాతుండై భండనంబు సేయువాఁడుగాఁదలంచి చనియెడు వెద్దలయనుజ్ఞగొని కయ్యంబుచేసిన జయంబగుట నిశ్చయంబని యార్యులు చెప్పుదురు గావున నాసుకర్మం బాచరించుట మేలుకాక"

—భీష్మ. ౧ ఆ. ౧౫౬

ఆచార్యులవధోపాయ మడుగుటకు ధర్మజుడు పాదచారియై బోవుటయే సత్యమగునెడ సర్వజ్ఞుడగు కృష్ణుడూడ పారబడినవాడగును. నమస్కరించుటకు అయిన సర్వజ్ఞుడగును. సత్య మింతియె. యుద్ధకథాబీజమును వృక్షము చేసిరి. కాని ఫలించక గొడ్డుపారినది.

కాన భీష్ముడు స్వామిద్రోహము చేయక శరీరమునుదాచక 'వ్రేలెఁ డెడలేని' యట్లు గాయపడెను. కర్ణునకు "ఆతనికి (స్వామియగురారాజునకు) హితంబు దానిన యుదాత్తమతిం దగనాచరింపు" మని ప్రోత్సాహము గలిగించిన స్వామిహితైషి. ఒకవేళ ధర్మజునకు వధోపాయము యుద్ధములో చెప్పినాడనుకొనినను స్వామిభక్తిపరుడు గాన "నేఁబట్టినయాయుధంబు నెడబాసినఁగాని వధింపఁబోలదు." అను ప్రతిజ్ఞను తిరస్కరించివైచి బొందిలో ప్రాణము లుండువరకు యుద్ధము చేసినవీరుడు. దుర్యోధనుడు, ధృతరాష్ట్రుడు వీరిని నమ్మిరి. కాన కీర్తిబట్టి ప్రాణంబులు విడచిరి. ధర్మరాజు యుద్ధములో భీష్ముడు వ్యంగ్యార్థముగ చెప్పిన అధర్మయుద్ధమునకు అర్జునాదుల ప్రోత్సహించి భీష్ము బడివైచునటుల జేసి, "ధర్మనూతి మెత్తనిపులి" యని కవిబ్రహ్మచే సత్కరింపబడినాడేకాని, ఆడుగులో హంసపాది యనునట్లు ఆచార్యులవధోపాయము నడిగినపాపమున బోయి 'గండు పులి' కాలేదు. మరియు,

"...సాదు రేఁగనేని న్వివు తలపొలమునన కాని నిలువదు సుమ్మీ"

—ఉద్యో. ౨ ఆ. ౧౩

సామెతకు పాత్రీభూతుడైనాడు

"దేవత్వము రాగద్వేషావేశము లేమిగాదె!"



అటవీ (ఫారెస్టు) కళాశాల, కోయంబుత్తూరు

—యస్. మీనాక్షీసుందరము.

1. నాగేశ్వరరావుగారి దుర్గాబిలాసము, విజయవాడ-మహోత్సవుని నివాసమందిరము. ఆంధ్రదేశహరిజనసంస్కారమునకు దంతట మహోత్సవుడు చంకుంటగారి అరిభిగమండిరి. 2. చిన్నప్పటిలో శ్రీ నాగేశ్వరరావుగారి (శ్రీ రాజాలో బాధపడినప్పుడు మహోత్సవుడు.



1. బందరు జాతీయకళాశాలలో కృష్ణాజిల్లాబోర్డు అధ్యక్షులు చల్లపల్లి రాజా గారు మహాత్మునకు సమ్మానపత్రమును సమర్పించుట.

ది నార్తర్న్ ఇండియా ఇన్‌ష్యూరెన్సు కంపెనీ లిమిటెడ్, లాహోరు.

Our "All in one Policy"

మా "సర్వసంయుక్త"
భీమావలన

అదనపుచార్జి యేమియు లేకుండ మీకు ఇతర కంపెనీల స్టాంపిడ్డు కంట్రాక్టుకంటె ద్విగుణిత ప్రతిఫల ఫలములు గమనింపుచున్నది.

THE NORTHERN INDIA INSURANCE CO. LTD. LAHORE. GURURAJAH & CO. MADRAS. CHIEF AGENTS

సహజమైన మరణము
రు. 5,000
ఆకస్మిక మరణములు
రు. 10,000
కొన్ని ఆకస్మిక మరణములు
రు. 15,000

శాశ్వతముగా అశక్తులనుచో ప్రీమియము చెల్లింప నక్కరలేదు. స్త్రీలును భీమాచేయవచ్చును.
పోషకులు :—హిస్ హైనస్ ది రాజాబహదూర్ ఆఫ్ మాండి
కర్నల్ సి. ఆర్. బ్లక్, ఐ. యం. యస్. (రిటైర్డు) అధ్యక్షులు.
ఇన్‌ష్యూరు చేయించుకొనువారి కిది గొప్ప యవకాశము
ఏజెంట్లకు మంచికమీషన్ యివ్వబడును. వివరములకు క్రింది విలాసమునకు వ్రాయుడు.

గురురాజా అండ్ కో.,
మదరాసు రాజధానికి, భారతసంస్థానములకు చీఫ్ ఏజెంటు

తిరువల్లిక్కేణి. మదరాసు.

G. S.

ధనము తక్కువ వ్యయముచేయుము. అదియును వివేకముగా. మీరు మీ దుస్తులకు ధనవ్యయముచేయునపుడు, స్వదేశిలో శ్రేష్ఠమైన దుస్తులు విదేశములనుండి దిగుమతిచేయబడుచున్న దుస్తులకంటె చాల తక్కువ ఖరీదగును.

స్వదేశి దుస్తులు దొరకు స్థలము :

THE GENERAL SWADESHIS Ltd.,
Opposite High Court, Madras.

G. S.

సూక్ష్ములో మోక్షము! ఐహికాముష్మిక సాధనము!!

ముఖ్యముగ గమనింపవలసిన విషయము.

బ్రతికియున్నంతకాలము కాయకష్టము జేసి, ఆలుబిడ్డలను ఎటులో పోషించుచు, మరణానంతరము వారిని దిక్కుమాలిన వారినిగా నొనర్చిన మంచిభాగ్యము లెందురులేరు? కావున ముందుగనే జాగ్రతపడి, సూక్ష్ములో మోక్షమనునట్లు, అతిస్వల్ప వ్యయముతో జీవితము భీమాచేసికొని, గడువువరకు జీవించియున్నచో నిసుమున మీకే సౌఖ్యమునుభవించిగాని, లేనిచో మీదారప్రత్రాదులకు జీవనాధారము కల్పించిన చిత్తశాంతితో నిర్విచారమన స్కూలై ఆముష్మికముగ సౌభాగ్యమొందిగాని, జన్మము సార్థకమొనర్చుకొనుట ముఖ్యావసరము. దీనులపాలిటి కల్పవృక్షమై, దినదినాభివృద్ధి గాంచుచున్న స్వదేశీ భీమాసంస్థ

జయ్ భారత్ యిన్స్యూరెన్సు కంపెనీ లిమిటెడ్,

4/105 ఆర్మీనియన్ వీధి, మద్రాసు.

ఆంధ్రదేశీయులు గర్వింపదగిన భీమాసంస్థ.

గవర్నమెంటు సెక్యూరిటీలు	చెల్లించిన క్లెయిములు
రు. 1,20,000 లు.	**రు. 2,61,000 లు.**

"జయ్ భారత్" పాలిసి ప్రతివారి యందుబాటులో నున్నది.

ఆలస్యమునకు కారణము. కావున నేడే ఒక పాలిసీ తీసికొనుము.

మా ప్రత్యేకలక్షణములలో కొన్ని.

1. రు. 250/-లకుకూడ వైద్యపరీక్షతోను, లేకను, భీమా చేయబడును.
2. ప్రీమియములు మిక్కిలి స్వల్పము.
3. ప్రమాదముల బాధ్యతగైకొనబడును.
4. పాలిసీలు రద్దుకాని సౌకర్యములు.
5. శాశ్వతదార్బల్యసౌకర్యములు.
6. ధారాళమైన "సరెండర్" విలువలు.
7. స్త్రీల జీవితములు అంగీకరింపబడును.
8. పాలిసీలమీద ఋణములు మంజూరు చేయబడును.

కావలెను!

ప్రభుత్వమునకు మరతులమీద, పలుకుబడి, గౌరవముగలిగిన ప్రతినిధులు కావలెను.

వివరములకై వ్రాయుడు.

జయ్ భారత్ యిన్స్యూరెన్సు కంపెనీ లిమిటెడ్,

4/105 ఆర్మీనియన్ వీధి, మద్రాసు.

ప్రార్థన

పానుగంటి విజయరాఘవరావు

పుట్టినరోజున

గడ్డిపూవుల కనువిప్ప కళుకుమొదలు
తారకల కన్ను గీటుల తళుకువఱకు
మొదలు తుద లేక నివసించు ముసలియువతి,
అఖిలలోకేశు ప్రతిబింబమైన యువతి
ప్రకృతికన్య మహాత్ముపైఁ బరమకరుణ
పులకరించెడి చూపులఁ బిలుకుఁగాక
ఒక్క-నూఱేండ్లవఱకైన నొక్క-బిగిని.
అరుల ఈర్ష్యావాక్యాళికి సురిగిపోక
యెంతకాలమునుండియో యింకియున్న
సర్వమతసమత్వమునకు సారమిచ్చి
ఆత్మవృద్ధియే జీవుని కధికతరమ
టంచు బోధించి, చేసిచూపించి, దశది
శాంతములఁ గీర్తినించిన శాంతమూర్తి
దేశదాస్యాంధకారపు దీపకళిక
పంచముల గోడు పాడు విపంచి, గాంధి
నొక్క-నూఱేండ్లపాలివ నోము మిాశ!
ఇంక నుపవాసములను జేయింపకుండ.

మహాత్ముని ఉపవాసాంతమున

అతఁడుప్రకృతిలోనొకతున్క-యాతఁ
డాడు

పలుకు మాలలనిట్టూర్పు పడెడుపాటు
లగ్రజాతుల కుద్బోధ లతనిచేష్ట
లధికవిజ్ఞానపథమున కమరుమెట్టు
లతని స్వేదాంబువులు మాల లకట! కనుల
నింపు నిర్మలహృదయరక్తంపు బొట్లు.
ఒకని దోషము తనదని యొప్పుకొన్న
వాఁడు, మాలలే లేరన్న వాఁడు, దేహ
మాత్మభానిసయని చూపినట్టివాఁడు,
పరమపూజ్యుఁడు భరతమాత
కడుపుచలువచే మన భాగ్యగరిమచేత
సత్యపాలకుఁ డా రామచంద్రు కరుణ
దారుణోపవాసపిశాచి నోరినుండి
కీడుఁబారయక వెలిఁబడినాఁడు నేఁడు.
కామధేనువ, పాలిచ్చి కావుమమ్మ!
కల్పవృక్షమ ఫలమిచ్చి కావుమమ్మ
హిందువుల పుణ్యధనమగు నితని సతము.



బమ్మెర పోతన

బందా ఆదినారాయణ

శ్రీ నాశ్రయింపకే మన
నేనేరన? " యంచు వాణి యెంత
మ్మానిధర నవతరించెనో [యుఁ బంత
నా ననఘుఁడుపుట్టఁ బోతనమహాత్ముఁ డిలన్.

భక్తిజ్ఞానవిరక్తులం గఱపి త
త్త్వమ్మం బ్రబోధించుచున్
ముక్తిం గూర్చు మహోంధ్రభాగవతమున్
మోక్షార్థియై రాము స
ద్భక్తిం బల్కఁ సరస్వతీ వదన చిం
తాబాష్పముల్ వాపు శ్రీ
సూక్తుం గొల్తుఁ గవిత్వధీవిభవవి
ష్ణుం బోతనామాత్యునిన్.

అక్షరుఁ డైన రామునకు
నంకితముం బొనరించి భక్తి, దు
ష్టక్షితిపాలురన్ గణన
సల్పక భాగవతమ్మునఁ బల్కఁ, ప్ర
త్యక్షమునం బరోక్షమున
నాదృతి వాణివగం దొలంచు నా
దక్షత యబ్బు నెట్లు కవి
ధాతవు నిక్కము నీవు గానవో?

గోపికలు మెచ్చ మురళిని గోపబాలుఁ
డాగమమ్ములఁ బాడినయట్లు నీవు
పండితులు మెచ్చఁ దెనుఁగునఁ బాడినావె
యాగమమ్ముల సారమ్ము భాగవతము!

గ్రంథములకెల్ల రాజు భాగవత మవనిఁ
గవులకెల్లను రాజ వీ వగుదు కాన
గ్రంథమును గవి యొండొంట ఘనతఁ గనియె
గ్రంథరాజము కవిరాజరచితమాట.

మూలమునలేని మధురకథాళి నన్య
కృతుల గ్రహియించి తెనిఁగించుకతన నెట్టి
కథను, నేకృతిఁ జదివిన శ్రుత తనియదు
నీదుభాగవతంబున వినినఁగాని.

ధర రామాయణ భారతమ్ములను నాం
ధ్రమ్మందుఁ బెక్కండ్రు ప
ల్కిరి, నీవొక్కఁడె తక్క భాగవతమున్
లీలం దెనిఁగింప నో
క్కరుఁడుం బూనమి చాటఁజాలఁడె యమో
ఘంబైన నీశక్తి, ను
ర్వర నీ కెందును నీవె సాటి, కవితా
ఫాలేక్షణా, పోతనా!

వాగనుశాసనుండుఁ గవి
పద్మజకేతనరంగనాథు లెం
తేగరిమం బ్రబంధపర
మేశ్వర భాస్కర సోమ భీమనల్
భాగవతామృతమ్ము శ్రుతి
పర్వముగాఁ దనివారఁ గ్రోలి తా
రేగతి మెచ్చియుందురొక
డే భువి వారలు నేఁటి కున్నవో!

నవరసమ్ములెకాని యీయవని భక్తి
గర్భితమ్మగు నవరసకలితకవితఁ
జవులుపుట్టించి చెవులపండువుగఁ బల్కఁ
సహజపండితుఁ డిల నీకు సాటిలేఁడు.

నన్నయభుణమ్ము ననఘు తిక్కన్న ఋణము
నెఱ్ఱనఋణమ్ము నింతయు నీఁగలేని
ప్రజకు భాగవతమ్ము నాంధ్రమునఁ బల్కఁ
యింకను భరమ్ము నేసితే ఋణము నీవు!

స్వాతంత్ర్యలక్ష్మి

ఓలేటి సీతారామమూర్తి

౧

మురువులురులించు వేకువఁ బొడుపుమ
బొలభానుని దరహాసలీలవోలె [లను
హైందవస్వాంతసీమఁ బ్రేమార్ద్రివగుచుఁ
దల్లి, సాక్షాత్కరింపు స్వాతంత్ర్యలక్ష్మి!

౨

గళితభవ్యపురాణవికాసయగుచు
అవనతాననమున నిస్పృహాప్రవృత్తి
మల్లడింపఁగ భరతభూమాతల్లి
ధైన్యమున నిల్చెఁ గనుము స్వాతంత్ర్యలక్ష్మి!

౩

అమితదాస్యదారిద్ర్యక్షుధార్తితోడఁ
బ్రబలు యుష్మద్వియోగభరమ్ముతోడ
సత్త్వమును బాసి భారతజాతి క్రుంగె;
తల్లి, చేయూఁత నిమ్ము స్వాతంత్ర్యలక్ష్మి!

౪

సతతజాతీయమానితోత్సాహపటిమ
ధైన్యరహిత సాంఘికజీవితప్రశాంతి
సీమృదుపదమ్ము హత్తిన సీమయండె
తాండవించునుసుమ్ము స్వాతంత్ర్యలక్ష్మి!

౫

కలుషహేయదాస్యధ్వాంతగహ్వరమున
నమసిపోయిన జీవితచ్ఛవులతోడ
ఎంతకాలమొ ఈదేవురింపు మాకు?
తల్లి, దర్శన మీవె స్వాతంత్ర్యలక్ష్మి!

౬

కాయమునుగ్రుచ్చు దారిద్ర్యకంటకమ్ము
తావకీనహాసజ్యోతి తళుక్కనఁగఁ
ద్రెళ్లు నీఱయి; పూవుపొత్తిళ్లలోన
తల్లి, కనుమోడ్తు మవల స్వాతంత్ర్యలక్ష్మి!

౭

నీదు లేనవ్వు తొలకరినీటిజల్లు
గురియ జాతీయభావవిస్ఫురత సూన
రాజి విచ్చును; భారతప్రకృతి సొగయు;
తావకవిలాస మిద్ది స్వాతంత్ర్యలక్ష్మి!

౮

నీవలపుమేని పన్నీటితావికలిమి
ప్రిదులుకొనుచును జీరువాఱినతలమ్ము
పూతవీరరక్తస్వాంత; భోగభూమి;
ధన్యసుగుణవిఖ్యాత; స్వాతంత్ర్యలక్ష్మి!

౯

మాసుధాస్వాంతకవితాకుమారి కీవు
జిలుఁగులొడఁగూర్చునెయ్యంపుచెలివిసుమ్ము!
తద్వియోగప్రవృత్తిని దలఁచితలఁచి
నాకలమ్ము చలించు స్వేచ్ఛాకుమారి!

పుష్పబాణ విలాసము

(అనువాదము)

దివాకర్ల వేంకటావధాని

అనిశవ్రజాంగనావిహరణార్పితచేతసుడైన నందనం
దనుని విచిత్రగాథ భువనత్రితయప్రచిత ప్రశస్తమున్
ప్రణయసుధామయమ్మును; అది వస్తువుగా రసనత్ప్రబంధముక్
పనివడి గూర్చు నారసనపైని సరస్వతి తాండవించుతన్.

కాంతుడు దృష్టిగోచరుడు కాన్ వికసించెను కన్నుదోయి; యే
కాంతగృహమ్మునన్ గలసినంతనె దేహము పుల్కలెత్తె; న
త్యంతముదంబునన్ కుచములందిన కంపము వుట్టె; కంధరా
ప్రాంతము కొగిలింప దృఢమయ్యును నీవి విడెన్ లతాంగికిన్.

అతిశీఘ్రగమన పర్యాకులత్వమునందు కచభారమంతయు కలగిపోవ
ఆయాసజనిత ఘర్మాంబుసంతతియందు కస్తూరిబొట్టు కరగిపోవ
కంటకావిలవల్లి కానికుంజములందు కాయంబు వ్రణితమై కందిపోవ
పతనస్ఖలన వికంపిత బాహుముఖహైమ కంకణమ్ములు కటుక్వణన మాన
ఏల పరిపక్వబింబమనీష నీదు - కెంపువాతెర కొరకి యేగిన శుకమ్ము
నరసి శిక్షింప భ్రమియించె దబల, నీదు - ఆడుబిడ్డయ కొనిపోయె నన్నిపూలు.

తెలతెలబారె హేమలత; తెల్లని ముగ్ధము లుద్భవిల్లె ను
త్పలయుగళంబునం; దుహినభానుడు పద్మమునన్ శయించెడిన్
జలరుహకోశసంగమమునన్ పువుదండలు వాడుదెంచె; నీ
ట్లలమిన దుర్నిమిత్తముల యానముదంబు తొలంచె నెచ్చెలీ!

ఒకచిగురాకుకేల విడనున్న శిరోజభరమ్ము దాల్చి వే
ఱొకట పయోధరద్వయమునుండి తొలంగు దుకూల మూని, కా
ముకుని గృహంబు వెల్వడిడి మోహనమూర్తి యొకర్తు, పుష్పసా
యక జయలక్ష్మియో యనగ నారయు చందనచర్చితాంగియై.

సఖుడు విదేశ మేగునని స్వాంతము కొందలమందు, చందిరుం
డఖలజనప్రమోదకరుడయ్యును వైరముసేయు నాయెడన్

సఖి, కలకంఠకంఠకలనాదము దుఃఖముగూర్చు; హవ్యభు
క్సఖుడు, వచింపనేల, అసుసంతతినే పెకలించివైచెడిన్.

సరసిజసుందరస్మితలసన్ముఖ యూహరిణాక్షి, చారుపీ
వరపృథులస్తనాంతరనిపాతగళన్మృదులోత్తరీయయుం
బరిసరదారుణేష్టజనవంచనకామయు నై విలోచనో
పరి, నునుకేలు సాపినను వారక దూరమునుండి చూచెడిన్.

వనితా, చూచితె మాధవీలతలలో భ్రష్టప్రసూనావృతం
బును నీరంధ్రము నైన కుంజసదనంబున్, దాన ప్రౌఢాంగనల్
మణితంబుల్ కలిపింతురేని విను, తన్మధ్యస్థపుంస్కోకిల
క్వణవిస్తారమునందు వానిని వినంగాజాల రెవ్వారలున్.

పరితాపనయమ్ము పొంచె రచియింపంబడ్డ యీపల్లవా
స్తరణమ్ము న్నిజపాణిపంకరుహసంసర్గమ్మున న్వాడ్చు నీ
సరసీజానన; చిత్తజన్మశిఖిదత్తాంగారభావంబునన్
పరమేశా, తదసహ్యవేదన వచింప న్శక్యమే యేరికిన్?

మలయజవాయునిర్దయయు మంజులకోకిలకంఠనిస్వనం
బుల యతినిష్ఠురత్వమును పూర్ణశశాంకుని తిగ్మభావమున్
కలసి లతాంగి మృత్యుగత కావృతకై యొనరించు యత్నముల్
ఫలితముతప్ప కత్తృణలవప్రచలభ్రమితత్వదాగతిన్.

ఆరమణీలలామ హరిణాయతలోచన చక్రవాక శృం
గారవతీసమాన తుదికంటకమయ్యెడు నీవసంతమం
దోరువలేక దారుణవియోగరుజ న్మరణింప పుంజితాం
గారనిభమ్ము నీకిసలకల్పితతల్పము నాశ్రయించెడిన్.

కన్నుల నీరుపెట్టకుము కాటుక యంత కరంగిపోవు, కం
దున్నవకంఠమాలికలు తూలగనీయకు వేడియూర్పులన్
క్రొన్ననపాన్పు జేరకుము కొంచెపడున్ తనురాగ మెల్ల నో
అన్నవమిన్న, నీమగని యాగమకాలము దాట దింకనున్.

కలువలబోని నీకనులు క్లాంతము లైనవి; ఘర్మవారిబిం
దులు నవమౌక్తికప్రభలతో తులతూగెడు నీలలాటికా
స్థలి; బహుళమ్ములయ్యెడిని శ్వాసలు; వెన్నెలలోన రాకపో
కలు పొనరించి యెంతగను గాసిలితోసి వృథామదర్థమై!

చాన యొకర్తు సర్వజనసమ్మత విభ్రమమూర్తి నెయ్యపుం
జాసలమధ్య భ్రూచలనసంజ్ఞల దూతికతోడ పల్కుచున్
మానుగ నంజనంబు నయనంబుల దిద్ది పటూంచలంబునన్
వీసతరీభవత్కుచమణీ నవహారము కప్పి, వేగమై.

నీహారికిరణాస్య, నీయాననము చూపు చఱ్ఱుర్జడత్వవిశ్రాంతి రస్తు!
శుకవాణి, మధురవా క్కైన వినిపించు శ్రవణామృతస్రుతిసౌఖ్య మస్తు!
పద్మాక్షీ, శిశిరదృక్పాతమ్ము గావించు మమితాంగపరితాపశమన మస్తు!
అమృతాంగి, నాపార్శ్వమందు నిల్వు మొకింత సారలోకావాస సంపదస్తు!
పలుగుచెలికత్తియల మృషావాదములనె-కాని, నాయందు నింత ఉత్కటము దీర్ప్ల
తరము నౌ రోషమునకు కతమ్ములేదు,- కుటిలకుంతల, నాపైని కోపమేల?

వనరుహకోశచారురుచి భామకుచంబుల తాకనెంచు, చుం
బన మొనరించు బింబఫలభాసము మోవి; ముఖమ్ము జ్యోత్స్న మూ
ర్కొను; నరుణాబ్జశోభ సుమకోమలిహస్తము లూనియాడు; నే
వన మొనరించు నబ్జముఖపాదయుగంబుకు పల్లవద్యుతుల్.

అనుగుసఖి, చేసితేను చెప్పినది యెల్ల-ధరణి నీవంటి పరహితార్థప్రవణులు
కలరే! నాకయి యరిగి యింతలసిపోయి-తౌనుశ్రమలేక సఫలమ్ములగునె పనులు?

బెడగగురీతి ఫాలమున బెట్టదు కస్తురిబొట్టు; పూసరు
ల్ముడువదు కేశపాశమున ముందటివోలె లతాంగి; నెయ్యపుం
బడతులతోడ నాయెదుట మాటికిమాటికి సంచరింప; దే
నడిగినయప్పుడైన తెగనాడదు నాయపరాధలేశమున్.

శ్రుతికటువౌను కిన్నెరల మ్రోత పొలంతుక పాటపాడినన్
స్మితముమెలార్చినన్ మలినమేయని వెన్నెల తోచు; క్లాంతమౌ
సతికనుదోయిముందు వికసన్మృదులోత్పలమయ్యునున్ తటి
ల్లతిక లతాంగిమైసొబగు లఱ్ఱితమైన వివర్ణమై చనున్.

కనుదోయి రాత్రిజాగరణజన్యంబైన రాగరేఖాపాళి ప్రచురమగుట
వక్షస్థలమునందు వరకుంకుమోదిత రాగచిహ్నములు తోరంబులగుట
అలికభాగంబునం దాలక్తికములైన రాగలింగము లవిరళములగుట
వేగకమున్న న న్వీక్షించు నభిలాష మించ నాయింటి కేతెంచియుంట
'ప్రాణనాయకి, నాయనురాగరసము-గాఢతరమాను నీయాత్మకలుగుదాని
కంటె' ననని నీవు పల్కిన యనుగుపలుకు-పొచ్చెమేలేని దని కానవచ్చె నేడు.

వారిజగంధబంధురము వాయువునూర్పున, వాక్కుచే మనో
హారిశుకారవమ్మును, శశాంకుని చారుహసన్ముఖమ్ముచే
నే రమణీలలామ హసియించునో, యీమెయ త్వద్వియుక్తయై
దారుణరుక్శరవ్యముగ దా జలుపంబడె వానిచేతనే.

దెసలన్ కైరవగంధబంధురసర స్తీరానిలం బొప్పగా
నిశలన్ చాంద్రమసాచ్ఛసౌధకిరణానీకమ్ము జృంభించుటన్
కుసుమోచ్చాయలసద్వసంతమున నాకున్ తాపసంభావినా
ధ్వనమే యుండదు దూరదేశమునకున్ ప్రాణేశ, నీ వేగగ.

నతుడా వల్లభు చూడ దించుకయు మానస్లూనచేతస్కయై
పతి నిర్యాతుడుకా నపారపరితాపం బందు నీబాల; తా
నతిమానంబు వహించు చెల్వుడు బలాదానీతుడైనట్లు; జీ
వితశంకాస్థితి నందు నాతడు పునఃప్రీతప్రయాణుండు కా.

కోమలివాక్కు విన్నయెడ కోకిలకంఠము లా కఠోరముల్
సోమునియందు లోకరుచి చూడకపూర్వమె తన్ముఖాభమున్
భామను గాంచుదనక్కనె సువర్ణలత ల్లలితమ్ము లౌట; యీ
నేమము నేత్రమీలనమె చేడియకన్నులముందు లేళ్లకున్.

అలవాటు ౨



౨. నాటకము



గృహకల్లోలాలు *

(ఏకాంకనాటకం)

టేకుమళ్ల కామేశ్వరరావు

[దీంట్లో వచ్చేపాత్రలు

నారాయణరావు	స్కూల్లు డిప్టీయినస్పెక్టరు
వెంకమ్మ	నారాయణరావు తల్లి
లక్ష్మమ్మ	" భార్య
సుబ్బమ్మ	" చెల్లెలు
సీతమ్మ	లక్ష్మమ్మ తల్లి
రత్నమ్మ, రాజమ్మ	ఇరుగుపొరుగువాళ్లు
వెంకటేశ్వరులు	నారాయణరావు స్నేహితుడు
సోములు	బంట్రోతు
చామలు	సోములుతల్లి

నాటకమంతటా రంగం తణుకు.]

౧-వ రంగం

[స్కూల్లు డిప్టీయినస్పెక్టరయిన నారాయణరావుగారి యిల్లు. నారాయణరావుగారి భార్య లక్ష్మమ్మ వంటింటిముందరవున్న సావిట్లో కూచుని పిల్లాడిచొక్కా కుట్టుకుంటూవుంటుంది. ఇరుగు పొరుగువాళ్లయిన రత్నమ్మ, రాజమ్మ వస్తారు.

లక్ష్మమ్మ యిరవైయేళ్లమనిషి. పల్చగా, చామంచాయగా వుండును. మొహంలో కొంచెంవిచారం కనబడుతుంది.

రత్నమ్మ నలభైయేళ్లమనిషి. లావుగా వుండును. వితంతువు. జుత్తువుంది. సగం నెరిసిపోయినతల. చెంగావిపంచ కట్టుకు వచ్చును.

రాజమ్మ పాతిక్కళ్లమనిషి. పునస్త్రీ. ఊలుటోపీ కుడుతూవుండును. మనిషిలో నేమీ విశేషం లేదు.]

లక్ష్మ:—(లేచి) రండి రత్తమ్మపిన్నిగారూ, రాజమ్మవదినగారూ! మిట్టమధ్యాన్నవేళ వచ్చేరు, యింతయెండలో. పీటలు తెస్తావుండండి, హచుందురుగాని.

రాజ:—పీట లెందుకమ్మాయి, బాగానేవుంది!

రత్న:—పీట లక్కర్లేదమ్మా. ఇక్కడే హచుంటాంలే. సుబ్బర మైనగచ్చు. మనలో మన కేంమర్యాదలమ్మా! ఇక్కడ హచుంటాం.

రాజ:—పీటలు తేకుసుమండీ వదినగారూ!

లక్ష్మ:—మంచిమాటే అన్నారు! పోనీ చాపవేస్తాను, కూచుందురుగాని, వుండండి. (వెళ్లి చాపతెచ్చి వేయును) ఇలా చాపమీద హచ్చోండమ్మా.

రత్న:—ఇదేంచాదస్తమమ్మా!

రాజ:—మొత్తంమీద వూరుకోరు వదినగారు.

(రత్నమ్మ, రాజమ్మ చాపమీద కూచుంటారు.)

రత్న:—మీపిల్ల లేరమ్మా, కనపడరేం? ఎక్కడా సందడి లేదు.

లక్ష్మ:—నిద్దరపోతున్నారు. మంచంమీద వొకణ్ణి, వుయ్యా లలో వొకణ్ణి పడుకోబెట్టేను. ఇద్దరూ వుయ్యాలలోనే పడుకుంటామని దెబ్బలాట. ఒకళ్లకొకళ్లు తీసిపోరు. వాళ్లతగవులు తీర్చేటప్పటికి నాతాతలు దిగొచ్చేరు.

రత్న:—(రహస్యంగా) మీఆయన ఆఫీసులో లేరుకదా.

లక్ష్మ:—ఊఁ, ఊఁ, లేరు. ఎక్కడో వీథిగదిలో ఆఫీసుపని చేసుకుంటున్నారు.

రత్న:—ఏమో, పెద్దమనిషి అక్కడవుంటూవుంటే మేమిక్కడ కొడవచేస్తున్నామేమో అని.

రాజ:—ఏకోమాట వేగిరం చెప్పండి, యింటికిపోతాం, ఆయన్ని యిబ్బందిపెట్టక.

లక్ష్మ:—లేరమ్మా, ఇక్కడ లేరు. ఆయన వీథిగదిలో యొక్కడో ఆఫీసుపని చేసుకుంటున్నారు. మన మిక్కడ మాటాడుకున్నా ఫర్వాలేదు.

రత్న:—ఔనుగాని మీ అత్తగారు యింట్లో లేదా యేమిటి?

---

* ఈ యేకాంకనాటకం రాజమహేంద్రవరంలో ౧౯౩౩-వ సం. జూన్ నెలలో రచించబడింది—టే. కా.

వైద్యరత్న పండిత డి. గోపాలాచార్యులవారి

అన్నిచోట్లను దొరుకును

కండపుష్టికి, వీర్యవృద్ధికి,
— జవసత్వములకు —
ఆయుర్వేదాశ్రమము మదరాసు.

ట్రాపికల్

మీరు నిశ్చయించుకొను జీవిత భీమాకంపెనీలలో శ్రేష్ఠమైనది.

1. ఆమూలాగ్రము యిది శుద్ధదేశీయసంస్థ.
2. అది ప్రత్యేక ప్రయోజనములను సమకూర్చును.
3. పద్ధతులు చాల ఆకర్షణీయములు.
4. అది అఖండమైన విజయమును గాంచినది.
5. ఏజన్సీసరతులు మిక్కిలి సరళమైనవి.

అధ్యక్షులు: —డాక్టరు యం. ఏ. అన్నారి.

శ్రీయుత కే. లక్ష్మీనారాయణరావుగారు, గుత్తి, మాఆంధ్రసబ్ బ్రాంచీకి నియమింపబడిరి.

క్రమక్రమముగా అభివృద్ధిగావింపబడు వేతనములపద్ధతిమీద, ఆర్గనైజర్లయొక్క— స్కీములవివరములకై వ్రాయుడు:— ది బ్రాంచి శెక్రటరి:

ది ట్రాపికల్ యిన్సూరెన్సుకంపెనీ లిమిటెడ్.,

289, హెస్ప్లనేడు—మద్రాసు.

The Primus

—మిక్కిలి

ప్రకాశమానముగ వెలుంగు

లాంతరులు

ఇపుడు వ్యాపకమునందున్న అన్నిరకముల యభివృద్ధులు గావింపబడి యీ లాంతరులు, దీపములయందు ఒకవిధమైన నూతనశోధ నమకూర్చినవి.

దీనివలన గలుగు ప్రయోజనములవలన, యివి సర్వత్రా ఆదరింపబడుచున్నవి బజారులో విక్రయింపబడు యితర లాంతరును, దీనితో పోల్చిచూచిన యెడల రెంటికిగల తారతమ్యత మీకే ప్రత్యక్షముగా గోచరింపగలదు.

200, 300 సి. పి. లలో దొరకును. పూర్తి విడిభాగములు లాంతరు వర్తకులందరివద్దను దొరకును.

ఇండియా, సిలోనులకు సోల్ ఏజంట్లు:—

కే. యస్. శివ్‌జీ అండ్ కో.,

K. S. SHIVJI & Co.,

178/179 బ్రాడ్వే, మద్రాసు. 144 చక్లావీధి, బొంబాయి.

ఏజన్సీలు:—

కలకత్తా, కరాచి, సిలోన్.

హైహైనతీమనోహరుడు

—పెండ్యాల వెంకటరామారావు.



వెన్నెలరాత్రి

—జి. హనుమంతరావు.

లక్ష్మ:—ఆవిడ మరేమో మూడబొడుచుగారివూరు వెళ్లేరు.

రత్న:—ఏమీ, యెందుకూ?

లక్ష్మ:—ఆవిణ్ణి యిక్కడికి తీసుకొద్దామని.

రత్న:—(బుగ్గలుమీద వేళ్లుపేసుకుని) అదేమిటమ్మా! మొన్న మొన్నసేకదూ కాపురమాసంలో వెళ్లింది. యిక్కడికొచ్చి చాలానా ళ్లయిపోయిందని, అప్పిడే యేంతీసుకురావడమమ్మా! రెణ్ణెల్లేనా అయిందోలేదో.

రాజ:—పున్నంవెళ్లేక పున్న మింకావెళ్లండే!

లక్ష్మ:—ఆవిడ మరి కూతుర్ని విడిచిపెట్టివుండలేరు. పచ్చగా వున్నది యీవొక్కకూతురేగా.

రత్న:—అయితే కూతురిదగ్గిరే వుండిపొమ్మను. చీటికిమాటికి యీతీసుకురావడాలేమిటి, తీసుకువెళ్లడాలేమిటి?

రాజ:—కూతురింట్లోనే వుంటే సరి తీరిపోతుంది.

లక్ష్మ:—అల్లుడికి యింట్లో యెవరూపెద్దవాళ్లు లేరు. తల్లి పచ్చిపోయి రెండేళ్లయిందిపాపం!

రత్న:—అయితే యిల్లరికం చేసుకుంటుందా యేమిటి?

లక్ష్మ:—ఇల్లరికం చేసుకుంటుందని నే నేనడవడం లేదు, పిన్ని గారూ! కూతురు వచ్చేక తనూ, కూతురూ కలిసి నన్ను బతకనిస్తారాఅని పగలురాత్రి యేకయిపోతున్నా. వాళ్లు యింట్లోవుంటే తింటారు, నేను తింటం లేదూ. అదేంఖర్మమోగాని వాళ్లిద్దరూ నాతో దెబ్బ లాడనిరోజంటూ వుండదమ్మా. అందుకన్నిసే నేడుస్తున్నా. ఒహరుంటే నే చస్తున్నాకదా, యిద్దరూవుంటే యింక యేలాబతకడమని.

రత్న:—నిజమేనమ్మా, రాకుసుల్లాంటివాళ్లిద్దరూను.

రాజ:—ఇద్దరూ లంఖిణీ తాటకీన్నూ.

లక్ష్మ:—ఇంట్లోవుంటే దెబ్బలాట. ఆరట్టుసు మూడుమూడు నాళ్లకి యింట్లోంచి వెళిపోడం. వెళ్లినవాళ్లు పోనీ అట్టేవుంటారా అంటే మళ్లా అదిలేదు. ఇట్టే వెళ్లడం, యిట్టే రావడం. ఆవెళ్లడం రావడంఖర్చులు మళ్లా మావే. ఇలా చస్తున్నామమ్మా!

రత్న:—సరేగాని, వాళ్లి సంసారంకూడా మీనెత్తిని పెయ్యడ మేమిటో! వాళ్లది వేరేకుటుంబంకాదా, వేరేసంసారంకాదా. అలాంటప్పుడు మీయింటిమీది కెందుకూ తీసిపొచ్చిపెట్టడం?

రాజ:—అదేమో, నాకూ వింతగానే వుంది.

(లక్ష్మమ్మ వూరుకుండును.)

రత్న:—మీరిద్దరూ చిన్నవాళ్లుకదా. ఇద్దరూ చిలకాగోరింక ల్లాగ వుంటూవుంటే తను చూసి సంతోషించవలసిందికదా. అటు వంటప్పుడు వాళ్లి సంసారంకూడా మీనెత్తిని పెట్టడ మేమిటమ్మా. ఇప్పుడు కాకపోతే మరెప్పుడూ సుఖపడడంకా!

రాజ:—ఇంత కాల్చుకుతినే అత్తగారిని నే నెక్కడా చూడ లేదమ్మాయి! మూడెల్లెలిఅత్తగా రొకర్తె వుందిగాని ఆవిడేనా యింత కాల్చుకుతినడం నేమూడలేదు, విన లేదు.

లక్ష్మ:—నా వొక్కర్తతో దెబ్బలాడితే పోనీ అదేపోయిం దని వూరుకుందును. ఆయనతోకూడా దెబ్బలాటే. ఆయన నన్ను కొట్టడం, తనబుర్ర గోడనేసి కొట్టుగోడం, యేడవడం, చచ్చిపోతా ననడం, యీబాధలు సైధరించలేననడం, ఇహ యేమిచెప్పనుతల్లీ! ఇల్లు యుద్ధరంగ మయిపోతుంది. ఇవన్నీ తలచుకుని యేమిరాదైవమా నా కేమిదారని యేడుస్తున్నా.

రత్న:—కడుపుతోవున్నమనిషివి నువ్వు. కేపో సేడో నీళ్లా డతావు. నీచేత పనులు చేయించుగుంటుందేమిటమ్మా!

రాజ:—నిండుపొద్దులమనిషిచేత చాకిరీ చేయించుగోడ మేమిటి నామొహం.

లక్ష్మ:—అటుమొన్నపాయింత్రం తలకాయినొప్పిచ్చి లేవలేక ఆవిడికి రాత్రికి విస్యపుపిండి విసరలేనన్నాను. దానికోసం తెగతిట్టిపోసింది.

(రత్నమ్మ నోరు నొక్కుగుంటుంది.)

రాజ:—ఏమి ఆశ్చర్యం. చూడగాచూడగా యమురాజులా గుంది.

(బంట్రోతు సోములు వస్తాడు.)

సోము:—అమ్మగారండీ!

లక్ష్మ:—ఏమిటి?

సోము:—అయ్యగారు మరేమో నన్ను పడవలరేవుకాడి క్కిల్లి రమన్నారండి. అమ్మగా రొత్తారంటండి. అమ్మగారు, సెల్లాయి గారూకూడా వొత్తారంటండి. పడవలరేవుకాడి క్కిల్లి తీసుకురమ్మన్నా రండి ఆరిని. బజారెంటే యెల్తాగాదండి. ఏమేనా కూరగాయ లట్టుసు రావలసొస్తే సెప్పండి. ఒచ్చేటప్పు డట్టుగొత్తానండి. సిక్కిం తీసు కెళతా, డబ్బులిప్పించండి.

లక్ష్మ:—ఇప్పుడేమీ కూరగాయ లక్కర్లేదు. ఇంట్లో చాలా కూర లున్నాయి. పడవలరేవుకు వెళ్లి వాళ్లిద్దరినీ తీసుకురా.

సోము:—శిత్తమండమ్మా. పడవలరేవుకాడి కెల్తానండి. అమ్మ గారిని, సెల్లాయిగారిని తోడుకొత్తానండి.

లక్ష్మ:—సరే, వెళ్లు. (సోములువెళతాడు.)

రత్న:—మళ్లా ప్రళయం వచ్చి పడుతూందమ్మాయి!

రాజ:—తల్లీ కూతురూ కలిస్తే రెండుప్రళయా లయిపోతాయి.

లక్ష్మ:—కాళరాత్రికి నే నేంచెయ్యగలనమ్మా! ఇంట్లో యింతమంది కాళ్లుపెట్టుకుంటూవున్నా మళ్లా పనిపాట్లన్నీ నేనేచెయ్యాలీక

గుడ్డలుతకాలి, లాంతర్లుతుడవాలి, పిండ్లువిసరాలి, ఒహటేమిటి ? సమస్తం నేనే చెయ్యాలి. (విచారంమాని) ఒహలాగయితే ఆవిడ వూరుకుంటుందమ్మా. వారికొచ్చే జీతంకనక సెలసెలకీ ఆవిడచేతిలో పోసే స్తిమా వూరుకుంటుంది. 'అంతా మీ అల్లుడికీ మీహుతురికీ యిచ్చేసుగోండి. ఆఁకేమక్కర్లే' దంటిమా పరమానందం. ఇహ మమ్మల్ని యేమీ అనము. కాని మాకు తిండెలాగ? మేమెలాగబతకడం? అదెలా చెయ్యమండీ పిన్నిగారూ !

రత్న:—నిజమేతల్లీ ! ను వ్వెంతేనా తోభపడిపోతున్నావు. ను వ్వెంతతోభపడిపోతున్నావో ఆపరమాత్ముడికే తెలుసు.

రాజ:—హుతుర్లని కనుక్కున్నవాళ్లే యిలాగ చేస్తూవుంటే హుతుర్లు లేనివాళ్లమాట చెప్పేదేమిటే !

రత్న:—కొడుకు బతికుండాలి, కోడలు ముండమొయ్యాలనేరకంమనిషి. దేవుడేనా తగినశిక్ష చెయ్యకుండావున్నాడమ్మా !

రాజ:—పాపం పండితేగాని బద్దలవదంటారు పెద్దలు. అలా పెరగ్గాపెరగ్గా ఆఖరికి వాళ్లపాపం వాళ్లనే కొట్టేస్తుంది. చూడండి నామాట అబద్ధమయితే.

లక్ష్మ:—తనహుతురుచేత ఆవగింజంతపనిచేయించదు, ఆవిడ వొళ్లు యెక్కడ అలిసిపోతుందో అని. చాకిరీచెయ్యడానికి మళ్లా నేను. ఊరికే చెప్తున్నా, మీరు వింటున్నారుకదా అని, వాళ్ల కావిడపెట్టడాన్నిగురించి. వేపుగుతిని తనకు కట్టుగోడానికి పంచలున్నాకూడా లేవనిచెప్పి ఆయనచేత ఒకసైనుపంచ కొనితెప్పించిందమ్మా. తెప్పించుకున్నమనిషి తను కట్టుగోవాలా ? మళ్లా అదిలేదు. తిన్నగా తీసుకెళ్లి కిందటిసారి వెళ్లినప్పుడు అల్లుడిచేతి కిచ్చేసాచ్చిందమ్మా ! ఏమిటి చెప్పను పిన్నిగారూ ఆవిడచేసే పనులుగురించి. ఏమయినా, వొకళ్ల కిచ్చిందని నే నేడవడం లేదు. నన్ను చంపకండర్రో యని యేడుస్తున్నా. నేనన్నా మాపుట్టింటారెవరన్నా కూడా ఆవిడికి కిట్టవమ్మా, ఆవిడికీ హుతురికీ కూడా. ఆమధ్య మా తమ్ముడొచ్చేడు. కుర్రాడుకదా. ఆరేళ్లవాడు- వాడిని పెట్టినభాదలు యేమనిచెప్పమన్నారు. ఇన్నీఅన్నీకావు. చూడలేక చివరికి వాడిని వాళ్లింటికి పంపేసేను.

రత్న:—ఆవిడ 'ధావత్తు 'అలాగుంది !

రాజ:—చక్రం తిరుగుతుంది లెండి. కిందు మీదికీ, మీదు కిందికీ వస్తుంది.

లక్ష్మ:—ఒకరోజునుంచీ, రెణ్ణాళ్లనుంచీ పడుతూన్న భాదలా యిని. ఆరేళ్లనుంచి పడుతున్నా. పెదిమ మెదపకుండా భరిస్తున్నా.

రత్న:—నిజమేతల్లీ ! వింటూవుంటే నావాళ్లే ఝల్లు మంటూంది. పగవాళ్లకేనావద్దు నువ్వు పడేబాములు. నేను వినే భరించలేకుండావున్నాకదా ! నువ్వు పడుతున్నావు. పాపం ! చిన్న పిల్లవి. దేవుడే రక్షిస్తాడు నిన్ను. దిక్కులేనివాళ్లకి దేవుడే దిక్కుంటారు. ఓపికపట్టివుండు తల్లీ. (స్ఫురించి) అమ్మాయీ ! ఇంక మీవాళ్లు వచ్చేవేళయింది. మళ్లా కేపో యెప్పుడో వస్తాలే, వెళతాం. దేవుణ్ణే నమ్ముకో. నీ కింకేమీ ఫర్వాలేదు. ఇలాంటి వెల్లకాలం వుండిపోవు. లే, రాజమ్మా, లే పోదాం, మరి. వెళ్లొస్తామమ్మా.

రాజ:—వెళ్లొస్తానండీ వదినా.

లక్ష్మ:—మంచిదమ్మా. (రత్నమ్మ, రాజమ్మ వెళతారు.)

(లక్ష్మమ్మ చొక్కాకుకుతూవుండును. సోములు వస్తాడు.)

సోము:—అమ్మగారు, సెల్లాయిగారు వొచ్చేరండి. రెండు మూటలూ లోనడిసేనండి.

(వెంకమ్మ, సుబ్బమ్మ వస్తారు.)

(వెంకమ్మ నారాయణమూర్తిగారితల్లి. నలభైరొయిదేళ్లుంటాయి. వితంతువు. బక్కపల్చగా వుండును. చూడడానికి మనిషి కొరకొరలాడుతూవుండును.

సుబ్బమ్మ వెంకమ్మహుతురు. తల్లిలాగే పల్చగా వుండును. తల్లికి ప్రతి. వయస్సు యిరవైయేళ్లు.)

లక్ష్మ:—(నిలుచుని) ఏంవదినా ! క్షేమంగా వున్నావూ ? ఏమత్తా ! వచ్చేరూ ?

వెంక:—అబ్బాయి యెక్కడ ?

లక్ష్మ:—సావిట్లోనే వున్నారు. ఆఫీసుపని చేసుకుంటున్నారు. (సుబ్బమ్మతో) ఏమివదినా ! అన్నయ్య కులాసాగా వున్నారా ?

సుబ్బ:—ఊఁ. దేవుడిదయవల్ల.

లక్ష్మ:—అంతా దేవుడిదయే. లేకపోతే మరి మనయిష్టమా యేమిటి ?

సుబ్బ:—ఊఁ. దోను.

వెంక:—అబ్బాయిని చూసొద్దాం రా పిల్లా.

సుబ్బ:—ఊఁ. పద.　　(ఇద్దరూ వెళతారు.)

౩ - వ రంగం

[నారాయణరావు కుర్చీమీద కూచుండును. లక్ష్మమ్మ వచ్చును.

నారాయణరావు స్కూళ్లకి డిప్టీయిన్స్పెక్టరు. సామాన్యంయెత్తుమనిషి. క్రాపింగుతల. నవ్వుమొహం. సర్కిటువెళ్లడానికి దుస్తులు వేసుకువుండును. చేతిలో దండకడియం పట్టుగొనును.]

లక్ష్మ:—సర్కిటువెళ్లడానికి బట్టలు వేసుకున్నారూ ?

(నారాయణరావు ఆడావిడిగా దండకడియం బేబులో పెట్టుగొనును. లక్ష్మమ్మ పరిశీలించదు.)

నారా:—వచ్చేవూ? ఇంకా రాలేదేమని చూస్తున్నా.

లక్ష్మి:—ఏదో యింట్లో పనిచేస్తున్నాను.

నారా:—ఇంకా పనులేమిటో, నీమొహం. ఇప్పు డాట్టే కష్ట పడి పనిచెయ్యకూడదు. చూసేవా? నీళ్లాడిగోజులొచ్చేయి. చాలా ప్రమాదం.

లక్ష్మి:—ఆలాగేలెండి. (కొంచెం సేపయేక)

నారా:—వచ్చింది.

లక్ష్మి:—ఏమిటో?

నారా:—అయినా చెప్పుగో.

లక్ష్మి:—నాకేం కొరళ మొచ్చుననుకున్నా కేమిటి?

నారా:—నే నిన్నాళ్లూ అలాగే అనుకుంటున్నా.

లక్ష్మి:—మంచిమాటే!

(నారాయణరావు బేబులోనుంచి దండకడియం తీయును.)

లక్ష్మి:—అదేమి టది?

నారా:—ముందట చేతికి పెట్టుగో.

లక్ష్మి:—తర్వాత పెట్టుగుంటాను లెండి.

నారా:—పెట్టుగోమరి.

లక్ష్మి:—పెట్టుగుంటానులెండి.

నారా:—నువ్వు పెట్టుగుంటే మరి నేను చూసి సంతోషిస్తా. నా కానందం అక్కర్లే దనుకున్నావేమిటి.

లక్ష్మి:—పెట్టుగుంటాలెండి. ఇ దందుకు చేయించేరూ?

నారా:—నువ్వు కొంచెం బలుస్తావేమోనని. కడుపులోవుండే మనుష్యులు సాధారణంగా నీరుపట్టి బలిసివుంటారు. కాని నువ్వు బక్కగానేవున్నావు. ఈవండకడియం పెట్టుగుని, యిది దండము నిలవడాని కేనా కాస్తతిని బలుస్తావుంటావని చేయించేను.

లక్ష్మి:—సరేలెండి. వేళాకోళాల కేమిటిగాని, మీఅమ్మకు తెలుస్తే యేమేనా అంటారు.

నారా:—అది అనేదేమిటి దానిమొహం. నాయిష్టం. నా డబ్బు. నాయిష్టం.

లక్ష్మి:—మీయిష్టమని మీ రనగానే సరా యేమిటి. ఆవిడ వూరుకుంటారేమిటి?

నారా:—అయితే నన్ను వెళ్లి చెప్పమన్నావేమిటి? వెళ్లి చెప్తాను, నే నిలా చేయించేను, నా కిష్టమని. (నిలుచొనును)

లక్ష్మి:—ఏమీ చెప్పక్కర్లేదు, కూచోండి.

(నారాయణరావు కూచొనును.)

నారా:—పెట్టుగో మరి.

లక్ష్మి:—పెట్టుగుంటానులెండి.

నారా:—నువ్వు పెట్టుగుంటేగాని నేనివాళ ఆసలు సర్కీకే వెళ్లను.

లక్ష్మి:—పోనీండి అయితే. (చేతికి దండకడియం తొడుగు కొనును.)

నారా:—చూసేవూ, నగ కెంత అంద మొచ్చిందో!

లక్ష్మి:—అయితే, నగ కందంరావడానికేమిటి నగలుపెట్టు గుంటారు?

నారా:—కొంతమందికి నగలు పెట్టుగుంటే అందమొస్తుంది. కొంతమందికి నగలుపెట్టుగుంటే వికారమొస్తుంది. కొంతమంది నగలు పెట్టుగుంటే నగల కందమొస్తుంది. చివరజాతిమనుష్యులలో చేరిన దానివి నువ్వు.

లక్ష్మి:—మీరే అన్నిటికంటే పెద్దనగ నాకు.

నారా:—నిజమే. నిన్ను పెళ్లాడితే నాకు అందమొచ్చింది; ఆజాతిమనిషివని అనసేఅన్నానుగా.

లక్ష్మి:—పోదురూ! అన్నీ యిలాగే అంటారు.

నారా:—నిజంచెప్పితే నిష్ఠూరం. ఉన్నమాట ఆడకతప్పదు.

లక్ష్మి:—అన్నినిష్ఠూరాలూ మీకే తెలుసు. నా కేం తెలీవు.

నారా:—ఇంక వెళతాను మరి. (దండను ముద్దాడును.)

లక్ష్మి:—చాలులెండి. బొత్తిగాను.

(నారాయణరావు మళ్లీముద్దాడును.)

నారా:—మరి వెళ్లొస్తాను. ఇదిగో, అన్నట్టు చెప్పడం మరిచి పోయేను. మీఅమ్మకు ఉత్తరం రానేను, వచ్చి నిన్ను తీసుకువెళ్ల వలసింది పురిటికని.

లక్ష్మి:—చెప్పడం మరిచిపోవడమేమిటో, మీరు ఉత్తరం రాసి నాకు చూపించేరుకదూ, పోస్టులో వెయ్యకమునుపు.

నారా:—మందమతిని, బొత్తిగా జ్ఞాపక ముండడంలేదు అంతకంతకి. ఇప్పుడు జ్ఞాపకమొచ్చింది, నీకు చూపించేవేనేను పోస్టులో అని. ఎప్పుడువేనేను పోస్టులో?

లక్ష్మి:—అటుమొన్న బుధవారంనాడుకదూ.

నారా:—ఔను. మొన్నబుధవారంనాడే వేసేను. ఇంక రేపో నేడో వస్తుందన్నమాట మీఅమ్మ.

లక్ష్మి:—ఊఁ.

నారా:—నేను కాంపులోవుండగా వస్తేమట్టుకు నేనుచ్చే వరకూ వుండమని చెప్పు. చెప్పేం, తెలిసిందా?

లక్ష్మ:—ఉండకేంచేస్తుంది? మీరు రాకుండా తీసుకెళుతుందేమిటి నన్ను. తీసుకెళతానంటేమట్టుకు నేను వెళతానా?

నారా:—అలాగేలే, నేను వచ్చేక వెళుదూగాని. ఓనుగాని వాళ్ళు యీవూరునుంచి బదిలీఅవుతుం దనుకుంటున్నారు అంతా. అంతా అదేమాట. విచిత్రం.

లక్ష్మ:—అయితే బదిలీవద్దని కోరుకోండి.

నారా:—కోరుకోవాలంటే చెన్నపట్నంవెళ్లి డైరెక్టరాఫీసులో సుమాస్తాలకార్లు పట్టుగోవాలి.

లక్ష్మ:—పోనీ కోరుకోండి. ఇక్కడే వుండిపోదాం. ఈవూరు అన్నివిధాలా అనుకూలంగా వుంది. మనవూరికి దగ్గిర. ఇట్టే వెళ్లివస్తూ వుండవచ్చు. ఇక్కడే సుఖంగావుందాం.

నారా:—ఇంకా యేమిచెప్పలేను దాన్నిగురించి. ఇంతకీ యిప్పుడు తొందరేముందిలే.....మరి వెళ్లొస్తానోయ్.

లక్ష్మ:—ఊఁ. మంచిది.

నారా:—ఇదిగో! పిల్లలు జాగ్రత్తసుమా. వీధిలోకి వెళతారు. బళ్లూ గిళ్లూ, పశువులూ తిరుగుతూ వుంటాయి. బళ్లకింద పడతారు. జాగ్రత్త. వీధిలోకి వెళ్లనియ్యకు. వెళ్లొస్తానుమరి.

లక్ష్మ:—ఊఁ. మంచిది. జాగర్త సుమండీ. మూడునాలుగు రోజులవరకూ ఆవెధవల్నిమాత్రం తిరగాలి, బాడిబందలోను. రోడ్డేనా వుండదు. చేలగట్లంబడి తిరగాలి.

నారా:—కొత్తాయేమిటి?

లక్ష్మ:—కొత్తనిగాదు. అయినా మీళ్ళీరం మీరు జాగర్తగా చూసుగోడం అలవాటు లేదు. అందుకని.

నారా:—ఊ. అలాగే. వెళతాను మరి.

లక్ష్మ:—మంచిది.

నారా:—జవాన్! (లోపల 'అయ్యా' అని వినవస్తుంది) పెట్టె, పరుపు పట్టుకు నడుస్తూవుండు. (లోపల 'చిత్తమండయ్యా' అని వినవస్తుంది) వెళతా నింక.

లక్ష్మ:—మంచిది. (నారాయణరావు వెళ్లును.)

లక్ష్మమ్మ:—(తనలో) ఈనగ మాఅత్తగారయినా, మావదిన యినా చూస్తే యేమేనా అంటారేమో. (సుబ్బమ్మ వచ్చును. లక్ష్మమ్మ కొంచెం కంగారుపడును.)

సుబ్బ:—ఏమమ్మా, మాఅమ్మ పిలుస్తూవుంటేనే నిన్ను. వినబడలేదూ? (దండకడియంచూపి) ఇదెక్కడిదో! చాలా బాగుంది.

లక్ష్మ:—మీ అన్నయ్య యిప్పుడే యిచ్చేరు.

సుబ్బ:—మాకెవరికీ చెప్పందే!

లక్ష్మ:—అత్తగారికి చెప్పే చేయించేనన్నారు.

సుబ్బ:—అమ్మేనా చెప్పలేదు నాకు. చేతికి చక్కగావుందో.

లక్ష్మ:—నువ్వుకూడా చేయించుగుందూగాని లే.

సుబ్బ:—ఈనగకోసమే యిప్పుడు దేవుళ్లాడుతున్నాను. ఉన్న నగలు పెట్టుగుంటే చాలులే. నీచేతి కీనగ చాలాచక్కగావుంటో. నగకే కళకాంతులొచ్చేటో.

లక్ష్మ:—వదినవుకాబట్టి హాస్యమాడుతున్నావు, తప్పలేదు.

సుబ్బ:—నువ్వే హాస్యమాడుతున్నావు. నేను నిజమే ఆడుతున్నాను. చక్కగా వుంది. రావో. అమ్మకుకూడా చూపిద్దాము.

(వెంకమ్మ వచ్చును, నడుముమీద చేతులుపెట్టుగుని.)

వెంక:—ఏమేపిల్లా! నువ్వుకూడా యిక్కడే వుండిపోయేవు. పరే, దానికంటే పనిలేదు. ఆది అన్నింటికీ తెగించింది.

సుబ్బ:—చూడేఅమ్మా! అన్నయ్య వొదినకి దండగడియం చేయించేడు.

వెంక:—(బుగ్గలునొక్కుకొనును) అలాను వాడు డబ్బు తగలేసుగుంటూవుంటాడు. స్వయంరాజు, స్వయంమంత్రి. వాడెలాగుతగలేసుగుంటే యెవళ్లకికావాలి. తగలేసుగోనీ. తల్లిమాట విననికొడుకు బాగుపడేదేమిటి.....పిల్లా! నేను వెళ్లి జపంచేసుగోవాలి. ఇవాళ యేకాదశి ఉపోషంకదా. అప్పిడే అస్తమానపేళ అవుతూంది. ఏకోకాస్త చలిమిడి గొంగుళ్లో వేసుగుంటూ, జపం చేసుగుని. రెండుమంచినీళ్లచుక్కలు వేగిరం తాగితేగాని వొంట్లో ప్రాణాలు లేచిపోయేటట్లా వుంది. (లక్ష్మమ్మతో) ఏమే! నువ్వు ఆబియ్యం పూర్తిగా బాగుచెయ్యి.

లక్ష్మ:—అలాగే.

వెంక:—నేను వెళతా. ఇంక మరి జపంచేసుగోవాలి.

(వెళ్లును)

సుబ్బ:—కూచో వదినా!

లక్ష్మ:—అత్తగా రిప్పుడే చెప్పివెళ్లేరు చూసేవా బియ్యం బాగుచెయ్యమని. అంచేత కూచోనుబాబూ. వెళిపోవాలి. వెళ్లి బియ్యం బాగుచేసుగోవాలి. బాగుచెయ్యకపోతే మళ్లా యేమేనా అంటారు.

సుబ్బ:—కాస్సేపు కూచో. నేనూ సాయంచేసిపెడతాను.

లక్ష్మ:—నువ్వు సాయంచేయక్కర్లేదమ్మా. నాపని నేనే చేసుగుంటాను.

సుబ్బ:—పర్వాలేదు. కూచో కాస్సేపు.

లక్ష్మ:—(విసుగుతో) నువ్వు కూచోమంటావు. అదిడ బియ్యం బాగుచెయ్యకపోతే యేమేనా అంటారు. (కూర్చొనును.)

సుబ్బ:—అత్తగారిమాటమీదే నడుస్తూన్నట్టు మహాచెప్తా వేమిటి కబుర్లు.

లక్ష్మ:—అత్తగారిమాటమీద నడవ కేంచేస్తున్నాను ?

సుబ్బ:—ఆనిడమాటమీదకాదు, నోటిమీద నడుస్తున్నావు. ను వ్వంతగా అత్తగారిమాటమీదే నడిచేమనిషివయితే యిన్నిదెబ్బ లాట లెందుకు వస్తూవుంటాయి ?

లక్ష్మ:—నాఖర్మం.

సుబ్బ:—నీఖర్మంకాదు, నాఖర్మం ; మాఅమ్మఖర్మం. మా అమ్మ యెంతముచ్చటపడి చేసుకుందో అంత దూర మయిపోయింది, కొడుక్కి. సరా, తీరిపోయింది.

లక్ష్మ:—నువ్వు వున్నమాట, నేనిమాట ఆడకుమరి.

సుబ్బ:—నామీదా నువ్వు అధికారం చేసేదానివి పుట్టే విన్నాళ్లకి.

లక్ష్మ:—నా కెందుకమ్మా. నా కేగొడవలూ తెలీవు. అలాం టప్పుడు వూరుకుంటేనే మంచిది.

సుబ్బ:—పోనీగాని నిన్నటికి నిన్నరాత్రి కాస్త నొంటిమీద నీళ్లోసుకుని దిబ్బరొట్టి చేసిపెట్టలేకపోయేవా ? ముసిలిముండకదా! ఆమాత్రం కనికరం లేకపోతే అదెలాబతుకుంది? నలభైయేళ్లు దాటేయికదా! అది బతకాలని మనస్సులోవున్న మనిషివేనా నువ్వు. ఉన్నమనిషివయితే అలా వూరుకుంటావా? ఒంట్లో ప్రేమ పుట్టాలికాని ఒకరు చెప్తే వస్తుందా ?

లక్ష్మ:—రాత్రి స్నానంచేసి చెయ్యలేదనేనా నువ్వనడం.

సుబ్బ:—చేస్తేమట్టుకు యేం మునిగిపోయిందని. ఉన్నపాటి నాళ్లయితే చెయ్యరూ, కడుపుతోవుంటేమట్టుకు. నువ్వేగాని మరే యిల్లాలూ కడుపుతోవుండడం లేదు కామోసు. ఇంతోటినాజూకు దానివి పుట్టేవు. (లక్ష్మమ్మ వూరుకొనును) పోనీ, యెన్నడేనా రెండు రాగిడబ్బులు నీచేత్తో దానిచేతిలో పెట్టి యెరుగుదువా? నాకు తెలియక అడుగుతున్నా, చెప్పు.

లక్ష్మ:—ఆయనే యిస్తూవుంటేనే. ఇంతకీ నాదగ్గి రేముం చనీ, నేనియ్యడానికి మానడానికిన్నూ.

సుబ్బ:—పెట్టితాళాలు మెళ్లోనే కట్టుకొన్నావుకదూ పుస్తె ల్లాగా, పూసల్లాగా. మరెవరికీ కనపడనియ్యవుకదూ.

లక్ష్మ:—నాకెందుకూ తాళాలూ, యీరిట్లూ. ఆయనకే యిచ్చేస్తా, మీరే ఆడిగి తీసుకోండి.

సుబ్బ:—నీఅంత పుచ్ఛితంమనిషిని నేచూడలేదంటే నమ్ము. యముడ్నాటికి నమ్ము. వైగా యిరుగూ పొరుగూతో చెప్పి తాళాలు దానియెంపోన్ని కొట్టిస్తావా. అటుంవ నేడిపిస్తావా! ఇదా నువ్వుచేసే పని. నువ్వే 'తాళాలు నాకువద్దు. మీ అమ్మగారి కిచ్చియ్యండి. మీఅమ్మగారికంటే నేనెక్కువా? కన్నతల్లికంటే యీయింట్లో నాకెక్కువఅధికార ముందా?' అని అతనితో చెప్పి ఆతాళా లిచ్చే యొచ్చిద్దూ. ఒకట్లు చెప్పేకా బుద్ధిరావడం. చీవాట్లుపెట్టేక కుక్క కేనా బుద్ధొస్తుంది.

లక్ష్మ:—నువ్వన్నట్టుగానే చేస్తానమ్మా, నా కేగోలా అక్క ర్లేదు.

సుబ్బ:—నువ్వు తాళాలు వదుల్తావా. నువ్వు తాళాలు వదిలే మనిషివే. నువ్వు తాళాలకంటే ప్రాణాలు తొందరగా వదులుతావు. ఆసంగతి నాకు తెలుసు.

లక్ష్మ:—(పుట్టినుంచి తాళాలు తీస్తూ) నాకెందుకమ్మాయీ వెధవతాళాలు. నన్ను దెబ్బలాటలు లేకుండా బతకనియ్యండి. అంతే చాలు. నాకు తాళాలూవద్దు, గీళాలూవద్దు. తీసుకోఅమ్మా తాళాలు. (తాళాలు సుబ్బమ్మకాళ్లదగ్గిర పడవేయును.)

సుబ్బ:—అమ్మోయ్! నాయనోయ్! చచ్చేనర్రోయి, చచ్చే నర్రోయి, చచ్చేను. కొట్టేసిందర్రోయ్, కొట్టేసింది. తాళాలు మీద విసిరేసింది. (ఏమిటే ఏమిటే ఏమిటే అంటూ వెంకమ్మ వచ్చును.) నాకాళ్లు విరక్కొట్టేసిందర్రోయి, తాళాలు విసిరేసిందర్రోయి, నాకాళ్లమీద. కాళ్లు విరిగిపోయేయర్రోయి.

వెంక:—(సుబ్బమ్మను కాగలించుకొని యేడుస్తూ) అయ్యో, అయ్యో, అయ్యో! నేనేంచేశానేతల్లీ. నువ్వెందుకొచ్చేవే అమ్మా. నువ్వు చచ్చిపోతే నేనుండలేనేఅమ్మా. నే నేగోతులోనో, నూతులోనో పడిపోతానే తల్లీ! (లక్ష్మమ్మతో) లంజా, నాపిల్లను చంపేస్తావుటే! నీపొట్ట నెట్టుకుంటావుటే. నా కొక్కకూతురేనే పచ్చగావుంది. నా కొడుకునీ, కూతురినీ కూడా పొట్టపెట్టుకుంటావుటే. అది చచ్చిపోతే నువ్వేంచేస్తావే. నీలాంటివాళ్లు లక్షమంది చచ్చినా నాపిల్లతో సమా నంటే. నీయిల్లు వల్ల కాముగాను. నీవాళ్లంతా నాశనమైపోను. మీఅమ్మ చచ్చిపోను. మీనాయన బూడిదైపోను.

లక్ష్మ:—అసలు ఆనిడకాళ్లకు తాళాలు తగలండే.

సుబ్బ:—అమ్మోయి. ఎంతదెబ్బతగిలిందేవ్. దాని కేంతెలుసు నేవ్. మొకాటిచిప్ప విరిగిపోయిందేవ్. మట్టుగోళేవ్. నేచచ్చిపోతా నేవ్. నన్ను విడిచిపెట్టేయ్యేవ్. నన్ను చంపేసిందేవ్ నీకోడలు.

వెంక:—నువ్వు నాశనమైపోను. నీవాళ్లంతా గంగలో కలిసి పోను. మీవంశం నాశనమవా. అలాను కొడతావుటే పిల్లను.

లక్ష్మ:—మావాళ్ల నెందుకు తిడతారూ. కావలిస్తే నన్ను తిట్టండి.

వెంక:—నీమొగుడు సంపాదించిపెడుతూ మీకాళ్లకు పెట్టె య్యలేదని దేడుస్తున్నాపు నువ్వు. మేమంతా చచ్చిపోతాలని నువ్వు

ప్రతిరోజూ దేవుణ్ణి ప్రార్థిస్తున్నావు. మేమంతా చచ్చిపోతే ఆవెన్న బల్ల యింట్లో పెట్టుకుని కులుకుతూవుండామని చూస్తున్నావు. మేము తింటున్నామని ప్రతిక్షణం యేడుస్తున్నావు.

లక్ష్మ:—రామ! రామ! మీరు తిన్నారని నామనస్సులో నేనెప్పుడూ అనుకోందే! నమ్మండి నమ్మకపోండి.

వెంక:—ఓసి నీఅబద్ధాలు కాలిపోనూ! ఎంతదానివే నువ్వు! ఎంతకైనా తగుదువే నువ్వు! నీఅబద్ధాలు మండిపోనూ! నిజం చెప్పు, మేము తింటున్నామని యేడవడం లేదూ, యేడవటం లేదులే నువ్వు. నిజంచెప్పు. నామొహంవేపు చూసి చెప్పు.

లక్ష్మ:—నిజంగానే చెప్తున్నా. నేనెప్పుడూ మీరు తింటున్నారనీ, మీరు వున్నారనీ, యెన్నడూ యేడవలేదు.

వెంక:—మీవాళ్లందరిమీదా వొట్టేసుకుచెప్పు. మీవాళ్లంతా చచ్చేరని వొట్టేసుకు చెప్పు చూతాం.

లక్ష్మ:—మావాళ్లంతా యెందుకుచస్తారూ. మావాళ్లేం చేసేరనీ చావడానికి. ఎన్ని తిట్లు తిట్టినా నన్ను తిట్టండి కాని వాళ్లని నేమనకండి. వాళ్లేంచేసేరూ మిమ్మల్ని. మిమ్మల్ని యెప్పుడేనా 'కాదు' అన్నమాటేనా ఆడియెరుగుదురా? వాళ్లు నెందుకు తిడతారూ? నన్ను తిట్టండి. కావలసినన్ని తిట్టండి.

వెంక:—(సుబ్బమ్మవైపు తిరిగి) చూసేవా దానితమాషా! అది అలాతెంచి జవాబుచెప్తూవుంటే నే నేంమాటాడగలనమ్మా. నాకో రెందుకు పనికొస్తుందమ్మా. మాటకు పదిమాటలు జవాబు చెప్తూంది. దాని రాక్షసినోటిముందర మనకోళ్లు పనికివస్తాయా! ఇదిగో! యిం ళ్ళ చెప్తున్నా. నువ్వు పెంద్రాడే చస్తే నాకొడుక్కి తిరిగి పెళ్లి చేసుకుంటా. అందరం సుఖంగా వుంటాము. నీశార్ధంనాకు పరవాణ్ణం వంకపెట్టుకుతింటాను.

సుబ్బ:—అ దెప్పుడేనా నిన్ను అత్తగారూ అని పిల్చియెరుగునులే. దానినోరు పుచ్చిపోనూ! దానినోరు మండిపోనూ! దాని వాళ్లు నాశనమవా! మళ్లా పెళ్లిచేస్తేనేగాని మాఅన్నయ్యకు సుఖం లేదమ్మా. వాడు బతకడమ్మా. వా డింక చచ్చిపోతాడమ్మా.

లక్ష్మ:—అలాంటిమాటలు యెందుకూ అనడం. నన్ను తిట్టండి యెన్నయినా.

వెంక:—నీవల్లే వాడు చచ్చిపోతాడు. నీవల్లే వాడు దేశాలంట పోతాడు. మవ్వే వాడిని మింగేస్తావు. నువ్వే వాడిపాలిటి యమురాలివి. నిన్ను నూకాలమ్మ యెత్తుకుపోనూ!

సుబ్బ:—అయినా యిదిమనని తెగకాల్చుకుతింటూండే. ఇది వున్నదన్నిని మింగేస్తుండే, యింక. ఎందుకూ, మాఅన్నయ్యవచ్చేక వాడితో చెప్పు, ఇదిగో యిలాయిలా జరిగిందని.

వెంక:—వా డొచ్చినకంటనే యెలాగా చెప్తాను. చెప్పే దీన్ని యెలాగా చంపించేస్తాను. (లక్ష్మమ్మతో) నీకూ వాడికీ యెడబాపులు చెయ్యకపోతే నాపేరు మాకుపేరెట్టు. వాడిచేత నిన్ను కొట్టి చంపించెయ్యకపోతే నేను బ్రాహ్మణజన్మ యెత్తలేదు, చండాలుడికి పుట్టేననుకో. ఇదే నాపంతం.

సుబ్బ:—అమ్మా, యెందుకే యింక. నాఖర్మం, నీతలరాత, వాడిఖర్మం. అది యింట్లో కాలుపెట్టినప్పటినుంచి యిప్పటిదాకా యిలాగే యేడుస్తున్నాం. మనం బతికున్నన్నాళ్లూ యిలాగే యేడుస్తాం. దానిజీవాని కేడుస్తూనే వుంటాం. ఎంతేడ్చి యేంప్రయోజనం? ఇంకెందుకుగాని, నువ్వు వెళ్లి జపం చేసుకో. ఉపవాసం, ఉపవాసంతోవున్నమనిషిని యిలాచేసినందుకు దేవుడు నాకు తగిన శిక్ష వేస్తాడు. ఎంతనొప్పిపెట్టినా యేడవకుండా నోరుమూసుకుని వూరుకోవలసింది. ఊరుకోలేకపోయేనే అమ్మా! సామ్మసిల్లిపోతానను కున్నానే అమ్మా! చచ్చిపోతా ననుకున్నానే తల్లీ! నిన్ను మళ్లీ కళ్లతో చూస్తా ననుకోలేదే అమ్మా! గుడ్లు తేలేసేనే అమ్మా! చచ్చిపోయేననుకున్నానే తల్లీ! ఎందుకింక. అగ్గమ్మా, నువ్వు వెళ్లి జపం చేసుకో. నామాట విను. పద.

వెంక:—(లక్ష్మమ్మతో) నావంటి ఋషివంటిదాని జపం చెడగొట్టినందుకు నువ్వూ, నీపుట్టింటివాళ్లూ కూడా బుగ్గయిపోకపోతే నాపేరు వెంకమ్మకాదు. ఏమిలే! నే నెవరనుకుంటున్నావే. నావంటి వ్రతమురాలిని, నావంటితపోశాలిని క్షోభపెట్టినందుకు నీవాళ్లు వృద్ధికొస్తారులే. నాశనమైపోరులే! ఋషుల్ని భాదపెట్టినవాళ్లు యెక్కడేనా బతికివున్నారులే.

సుబ్బ:—(వెంకమ్మచేతులు పట్టుకొని) శాంతించు. శాంతించు. తల్లీ, శాంతించు. ఋషిని నువ్వు. సామాన్యురాలివి కాదు. నీమహిమ అల్పులికి తెలీదు. నావంటివాళ్లకి తెలుస్తుంది. మహాప్రభో! నువ్వు కోపించకూడదు. కోపించకు. కోపించకు. వా ళ్లెలాగా నాశనమైపోతారు. దేవుడే వున్నాడు వాళ్ల వంశం దుంపనాశనం చేసెయ్యడానికి. అందుకనే యిలాంటి పని చేయించేడు దానిచేత. (చేతులు విడిచిపెట్టి) నావంటి సత్తెమైన యిల్లాలిని, మహాపతివ్రతను, పరపురుషుణ్ణి యెరుగనిదాన్ని, నావంటి దాన్ని భాదపెట్టినవాళ్లు యెన్నడూ ముందుకురారు. రారంటే వమ్మ. ఎప్పుడేనా ముందుకొస్తారులే. వాళ్లు నాశనమైపోరులే, ధ్వంసమైపోరులే.

వెంక:—చూడు యెలాగ యేడుస్తుందో, దానిమొహం కాల్చియ్యా. అది మంగళవారంనాడు, శుక్రవారంనాడు తప్ప మరొకప్పుడు యేడవనేయేడవదు. దానిప్రతిజ్ఞ అది. మన నది సర్వనాశనం చేసెయ్యాలని చూస్తూంది. కాని దానివాళ్లే కాట్లోకలిసిపోతారని యెరగకపోతూంది.

(లత్మమ్మ యేడుస్తూ వెళ్లిపోవును. చామలు వచ్చును.

చామలు సోములుతల్లి. నలభైయేళ్ల మనిషి. మురికిగుడ్డలు, కంపుకొడుతూవుంటుంది.)

వెంక:—(చామలుతో) ఇప్పు డెంతరణరావణయుద్ధ మయిపోవాలో అంతయుద్ధ మయిపోయింది. మమ్మల్ని చంపెస్తానని అది కత్తియెత్తింది. హా! హా! వద్దన్నాము. అప్పటికే యిద్దరం పీనుగుల్లాంటివాళ్ల మున్నామకాబట్టి యెలాగయితేయేం కిందపడి మీదపడి దానిచేతుల్లోంచి కత్తి లాక్కున్నాం. లాక్కుని ఆమట్టుగు పెట్లో దాచేసేం. ఇంక బతిక్కేంకదా అని అప్పు డనుకున్నాం. అప్పటికే మాపిల్లకి మోకాలికి తగిలింది వెనకంచు. ముందుఅంచు తగిలితే కాలక్కడికి యెగిరిపోవలసిందే.

చామ:— (విచారంతో) అమ్మతల్లో! ఎంతపనిజరిగిందమ్మా!

వెంక:—ఎంతపని జరిగిందేమిలే, చచ్చి బతికింది పిల్ల. మళ్లా పునర్జన్మమెత్తింది.

చామ:—మా పెద్దదెబ్బ తగిలిందమ్మా!

వెంక:—మాపిల్లను నేను కళ్లు చూస్తా ననుకోలేదమ్మా. నాబిడ్డ కేవలం నాఅదృష్టంవల్లే బతికివుంది. పూర్వజన్మాన నే చేసుకున్న సుకృతంవల్లే బతికివుంది. అది మమ్మల్ని చంపివెయ్యాలని చూస్తూంది.

సుబ్బ:—ఎందుకమ్మా చెప్పగోడం. ఇంటిగు ట్టెప్పుడూ చెప్పగోకూడ దన్నారుపెద్దలు. అందుకే రెండుచేతులా నోరుమూసుగుని వూరుకోడం. అంచేతే నే నేడవలేదు, ఇంతదెబ్బతగిలినా. సామ్మసిల్లిపోవలసిందే.

చామ:—అయ్యోబిడ్డా!

వెంక:—ఏమేచామాలూ! మీకోడలు నీతో యెప్పుడేనా దెబ్బలాడుతుందిలే.

చామ:—మాయమ్మో? నాతో దెబ్బలాడడమేనండి! దెబ్బలాడితే బతికుంటదండి! శాపనుతరిగేసినట్టు తరిగెయ్యనండి. నేను మాకోడలిని కొడతానేవుంటానండమ్మా. కొడితే నీపురుగ ట్టిరిగిపోద్దండి. నిన్న పులుసులోకి దుమ్ములులేకుండా కొట్టేనేనండి, నన్నేదో ఆడిందని.

వెంక:—(ఆశ్చర్యంతో బుగ్గలునొక్కుకుని) ఎంతఅదృష్టం! ఎంతఅదృష్టం! ఆహా! (సుబ్బమ్మవైపు తిరిగి) చూనేవేపిల్లా. అలాగుండాలమ్మా. అలాకొట్టకపోతే లొంగుతారా? ఎన్నటికీ లొంగరనుకో. ఒకమాటి కొకమాటు తగలనిస్తూవుండాలి. అయితే నీకొడుకేమి అనడులే చామాలూ, నువ్వుకొడుతూవుంటే.

చామ:—ఆడి కొట్టమంటాడండమ్మా. తప్పాస్తే ఆడి సంపెయ్యమంటాడండమ్మా.

వెంక:— (బుగ్గలునొక్కుకుని) ఎంతపుణ్యం! ఎంతపుణ్యం! ఎంతఅదృష్టంచేసుసుపుట్టేవే, కోడల్ని కొట్టడానికి. నీకేనా అతికారముంది కాని నాకు లేదు. మాయింట్లో మాకోడల్ని కొడితే మావాడు చంపెస్తాడేమో అనిభయం. అంచేతే దాని కొక దండ మెట్టేసి వూరుకుంటున్నా. దానికి నాదగ్గిర చీమతలకాయంత భయం లేదంటే నమ్ము. మాటకిముందు యెదిరించడం, పెడసరం జవాబులు చెప్పడం, తిట్టడం. నేనూ నీలాగే కొడుతూవుంటే అది యిలాచేస్తుందా చెప్పు చూతాం? గజగజ వణికిపోదూ నాపేరు చెప్పేటప్పటికి. నన్ను చూసేటప్పటికి కేవలంగాస వాలిపోదూ. మరి యేదీ అలాజరుగుతూందా? దానికి భయంలేందే. ఏకోశాన్నీ నేనంటే బెదురులేందే. నువ్వు యెంతోపుణ్యం చేసుసు పుట్టేవు. మహాఅదృష్టవంతురాలివి, శూద్రదానివైతే అయేవుగాని.

సుబ్బ:—దానిపుట్టుక మనకెక్కడొస్తుందమ్మా. వెధవబ్రాహ్మణజాతి. దరిద్రపువెధవజాతి. ఈ జాతిలోపుడితే సుఖమెక్కడ?

చామ:—నిజమేనండి. ఇప్పుడు బ్యామ్మర్లంతా యింతే నండి. మానూర్లోళ్లే నయమండి. (కొంతసేపయేక)

వెంక:—(సుబ్బమ్మతో) ఏలాగుంది పిల్లా నీకాలు?

సుబ్బ:—అప్పిడే యేంనింపాదమ్మా! అప్పిడే యేంనింపాదే తల్లీ. ఇంతకీ నా దొక్క బుద్ధిపారపా టొచ్చిందంటే నమ్ము. ఇక్కడికిరాకముందు నువ్వు నాతో చెప్పనేచెప్పేవు 'దానితో మాట్లాడుతూవుండకే' అని. నాదే బుద్ధిపారపా టొచ్చింది. నీమాట వినకపోవడమే యింతముప్పొచ్చింది.

వెంక:—దానిబోలి కళ్లొద్దే అని నీకు మొగలే చెప్పేనా చూసేవా యెంతమట్టు గొచ్చిందో. అందుకే దాన్ని బియ్యంబాగు చెయ్యిపో అన్నాను, నీతో కబుర్లుచెబుతూకూచుంటుండనే.

సుబ్బ:—అమ్మా, నేను చెబుతూనేవున్నానుకదూ. నావల్ల బుద్ధిపారపా టొచ్చింది. నాబుద్ధి గడ్డితింది. ఇహనైనా నాబుద్ధితెచ్చుసుంటా. మరింక మైకంలో పడిపోను. పడిపోను. ఎందుకమ్మా, పోదాంరా. ఎందు కీకేవజాగరం. పోదాంరా, జపం చేసుసుందూగాని.

వెంక:—ఇంకేంజపమే తల్లీ! నాజపాలన్నీ బుగ్గయిపోయేయిలాంటిబతు కొచ్చింది.

సుబ్బ:—చెంబుడునీళ్లోసుసుని యింతచలిమిడి నోట్లో వేసుసుందూగాని రా. అమ్మా! లే.

చామ:—ఎదో పూంత తాగండమ్మా. ఇన్ని సల్లనినీళ్లు తాగినా కడుపులో సల్లగుంటదండమ్మా.

వెంక:—నాకు పిండీవద్దు బిగ్గీవద్దు. (సుబ్బమ్మతో) నీవంటి దానిభాద చూసేక నాకు యేమీవద్దు, ఆఖరికి పచ్చిమంచినీళ్లేనా

వద్దు. ఇలాగే పస్తుపడుక్కుంటూ, వుసూరుమని. దేవుడా యింత చేస్తివా అని కడుపులో కాళ్లెట్టుగు పడుక్కుంటూ.

సుబ్బ:—అలాగు కావమ్మా! కాస్త నోట్లోవేసుకుందూగాని లే.

చామ:—లెగండమ్మా. కాసిన్ని మంచీళ్లు తాగండి. ఆకలి తీరద్ది.

వెంక:—నేను రాను.

సుబ్బ:—నువ్వుతినకపోతే నేనూ యివాళరాత్రి తినను.

వెంక:—అమ్మోయి! నువ్వుమానెయ్యడమే! నాతల్లీ, యింత దిబ్బ తగిలేక తిండితినకపోడమే!

సుబ్బ:—అయితే రామరి.

వెంక:—(లేచి) ఎదో యింత మింగుతాను దానికార్ధం మింగినట్లు, పద. (ముగ్గురూవెళతారు.)

3-వ రంగం

[సాయింత్రంపూట లక్ష్మమ్మ లాంతర్లు తుడస్తూవుండును. రత్నమ్మ వచ్చును.]

లక్ష్మ:—రండివదినగారూ! యేదేనా పనిమీద వచ్చేరా యేమిటి?

రత్న:—లేదమ్మా. ఊరికే వచ్చేను, ఒక్కతుణం కూచుని పోదామని. ఇంటిదగ్గిర వొక్కర్తినీ కూచుంటే యేమీ తోచడం లేదు. అంచేత బయలుదేరి చక్కావచ్చేను.

లక్ష్మ:—ఇలా కూచోండి యీబల్లమీద.

రత్న:—ఎందుకమ్మా! కిందే కూచుంటాను. (కూర్చొనును.)

లక్ష్మ:—చూస్తూనేవున్నారుకదూ, మా నాటకమంతా.

రత్న:—(రహస్యంగా) ఇంట్లోలేరా యేమిటి మీఅత్తగారూ, ఆడపడుచూ?

లక్ష్మ:—ఇప్పుడిప్పుడే బిందెలు పట్టుకు కాలవకెళ్లేరు.

రత్న:—ఒకరువెళితే సరిపోకాయేమిటి యిద్దరూవెళ్లడం.

లక్ష్మ:—ఒకరికొకరు తోడు. వామీద నేరాలు చెప్పుగుంటూ వెళ్లొచ్చు. ఎంతదూరంవెళ్లినా యింతేనా అనిపిస్తుంది. అందుకోసమని యిద్దరూ వెళ్లడం.

రత్న:—వాళ్లమొహం యీడ్చిరిలే.

లక్ష్మ:—మున్న జరిగినయుద్ధం చూసేరా!

రత్న:—ఇదేమియుద్ధమమ్మా! రెండుపక్షాలవాళ్లూ వుంటే యుద్ధంకాని లేకపోతే యుద్ధమేమిటి నామొహం! రెండుపక్షాలూ లేందే! ఒకపక్షమే యుద్ధంచేస్తూవుండడం; రెండోపక్షం వూరుకోడం. దీన్నే శాంతియుద్ధ మంటారు పత్రికలవాళ్లు. గాంధిమహాత్ముడు చెయ్యమంటూన్న దీరకయుద్ధమీ.

లక్ష్మ:—ఏదో శాంతియుద్ధ మనండి, నాబల్లకా డనండి. నన్నుమాత్రం కాల్చకుతినడం తప్పదుకదా! మొన్నటియుద్ధమంతా విన్నారా?

రత్న:—వినకేం. పూసగుచ్చినట్టు మీ అత్తగారే చెప్పింది. ఆవిడచెప్పినదంతా తారుమారు చేసుకుంటూ అర్థం చేసుకున్నా. ఇన్ని అబద్ధాలు యెలావస్తాయమ్మా ఆవిడనోటంట! ఆవిడిది మనిషి జన్మ కాదేమో!

లక్ష్మ:—మా ఆయన యింటికి వచ్చీరావడంతోటే ఆవిడ వున్నవీ లేనివీ చెప్పి ఆయనచేత నన్ను కొట్టించి నామా ఆయనకీ యెడబాపులు చేస్తారుట.

రత్న:—(బుగ్గలు నొక్కుకుని) అమ్మయ్యో! ఎంతమాట!

లక్ష్మ:—నన్ను చంపించెస్తారుట.

రత్న:—ఇంకేం, చాలాబాగుంది. దానికేంగాని, నేనోమాటి చెప్తావిను. ఏమిటంటే—

లక్ష్మ:—అమ్మా! నన్నెన్ని భాదలుపెట్టినా నేనోర్చుకుంటూ కాని, పిల్లలినిపెడితేమట్టుగు నే నోర్చుకోలేను. వాళ్లు నెందుకూ పనికుద్దుల్ని భాదపెట్టడం. నాకు సరే, తిండి తిన్నగా పెట్టడమేలేదు, వాళ్లు తింటూన్నంతసేపూ నేను నిల్చోడం, నిలువుగుడ్డతమిస్తూన్నట్టు, వాళ్లిద్దరూ తిన్నాక యేదోరెండుమెతుకులు నాకు పారెస్తారు. ఉత్తన్నం బుక్కలేకుండా చచ్చిపోతున్నా. పోనీ నాకేం పర్వా లేదు. ఇంతట్లోకి చచ్చిపోను. మరి పిల్లలిసంగతో. వాళ్లకీ అంతే. ఆపాడిమెతుకులు వాళ్లకి పెట్టలేక యేడుస్తున్నా. నిన్న మీయింటికి పచ్చడికోసం రావడం పిల్లలకోసమనే. నన్నెంతకాల్చుకు తిన్నా కిమన్నాస్తి, యేమనను. పిల్లలి నెలా మాడ్చి చంపనమ్మా, పసిగుద్దుల్ని.

రత్న:—అమ్మా! అంతా వింటూనేవున్నాను. నువ్వుపడే భాదలు చూస్తే రాళ్లేనా కరిగి యేడుస్తాయి. మరి మనుష్యులమాట చెప్పే దేమిటి. ఇంతకీ నే వొకటిచెప్తా చెయ్యి. 'ఇలాయిలాగుంది. ఇలాగిలాగు భాదలు పెడుతున్నారు, అత్తాహతుడూ కలిసి. నేను బతకలేను. కాబట్టి మీరు యీవుత్తరంచూసిన తక్షణం బయలుదేరి రావలసింది' అని మీఆయన కోవుత్తరంముక్క రాయి. రాసి మీ బంట్రోతుచేతి కిచ్చి పంపించు వెంటనే. విన్నావా?

లక్ష్మ:—ఆయన యేమేనా అంటారేమో?

రత్న:—నీకెందు కాధియం? నే నున్నా, పరా. అంతమట్టు కొస్తే తెగబడి వచ్చి నేనేచెప్తా. ఇహ అలాంటివాటిలో వూరుకునే మనిషిని కాను. అవసరమొస్తే నేనే చెప్తా యిలాయిలాగు జరిగిందని. విన్నావా? అంచేత ఇవాళ ఒకవుత్తరం తక్షణం రాసిపంపు. మీఆయన కొకటి, మీఅమ్మగారికికూడా ఒకటి రాసిపడెస్తే పడెయ్యి. అలాచేస్తే



(1) 1. శ్రీ. చుండూరు వాకభూషణం గారు. 2. శ్రీ. పాటిబండ్ల రాజేశ్వరమ్మ్ గారు.

1. కీ. శే. బాలసరస్వతి ఇంటూరి పద్మావతీ దేవిగారు. 2. కీ. శే. మల్లంపల్లి శారదాంబగారు.

మరీ మంచిది. ఇక్కడ సంగతులిలాగున్నాయి, నాకు సెలలు నిండేయి కాబట్టి నువ్వురచ్చి నన్ను తీసుకువెళిపోవలసింది' అనిరాయి.

లక్ష్మ:—మాఅమ్మకికూడా రాయమంటారా?

రత్న:—మీఅమ్మకొకటి, మీఆయనకొకటి, రెండు రాసెయ్యి. తక్షణం రాసెయ్యి. మీఅమ్మకి నింపాదిమీదేనా రాయొచ్చు లే. ఆట్టే తొందర లేదు. మీఆయనకిమట్టుగు యిప్పుడు కూచున్న పాళంగా రాసేసి సోములికిచ్చేసి పంపించెయ్యి. విన్నావా మరి? మీఅత్తగా రొస్తుందింక. మరి నేను వెళుకున్నా. మొట్టమొదట మీ ఆయనకి వుత్తరంరాసి పంపించెయ్యి...

లక్ష్మ:—అలాగే.

రత్న:—ముళ్లా వాళ్లొస్తారు. రాసెయ్యి మొదట.

లక్ష్మ:—ఊఁ. వెళుతున్నా. (రత్నమ్మ వెళ్లును.)

(లక్ష్మమ్మ కలం కాగితం తెచ్చుకుని వుత్తరం రాస్తూవుండును. తొంచెంసేపయేక సోములు వస్తాడు.)

లక్ష్మ:—సోములూ, నువ్వు కాస్సేపు అవతల కూచో, యిప్పుడే పిలుస్తాను, పనివుంది.

సోము:—చిత్తమండమ్మా? (వెళ్లును.)

లక్ష్మ:—(తనలో) మాఅమ్మకి రాసేవుత్తరం యింకా పూర్తవలేదు. మరోరెండుముక్కలు రాయాలి. ఈవుత్తరం పోష్టులో వెయ్యాలి కనక దీనిక్కం తొందరలేదు. మొదట మాఆయనకి రాసిన వుత్తరం సోములుచేతికిచ్చి పంపించెస్తాను. సోములూ!

('అమ్మగారూ' అంటూ సోములువస్తాడు.)

సోములూ!

సోము:—అమ్మా!

లక్ష్మ:—మరేమో ఆర్జింటుపనివుంది.

సోము:—అమ్మా!

లక్ష్మ:—ఈ ఉత్తరం తీసికెళ్లి మీఅయ్యగారికి యెక్కడుంటే అక్కడ యిచ్చేసిరా. విన్నావా?

సోము:—అమ్మా!. అయ్యగారు యేవూళ్లోమకాంసేసేరో యింటోనండి.

లక్ష్మ:—వెళ్లి కనుక్కో. ఆఫీసులో కనుక్కుంటే తెలుస్తుంది. గుమాస్తా మంగయ్యగారి వడుగు. అడిగి ఆవూరికివెళ్లి యీ వుత్తరం యిచ్చేసిరా. ఇప్పుడే బయలుదేరు. వెళ్లు. విన్నావా? (ఉత్తరం సోములుచేతి కిచ్చును.)

సోము:—సిత్తమండమ్మా.

లక్ష్మ:—వెళ్లు మరి. బయలుదేరు.

సోము:—సిత్తం. సెలవండమ్మా. యిల్లూ వాకిలీ జాగ్రత్తండి. (వెళ్లాడు.)

లక్ష్మ:—(తనలో) మాఅమ్మకి రాసినవుత్తరం రేపుపొద్దున్న పూర్తిచేసి పోష్టుకు పంపించెస్తా. ఇప్పటికిట్టుకు యెవరికీ తెలీకుండా యిది నాపక్కకింద దాస్తాను. (లక్ష్మమ్మ వెళ్లును.)

(వెంకమ్మ, సుబ్బమ్మ నీళ్లబిందెలతో వచ్చి వంటగదిలో బిందెలు దించుగుంటారు.)

వెంక:—ఏదీ యెక్కడికివెళ్లింది యిది?

సుబ్బ:—ఏమో! యెక్కడికిపోయిందో! అత్తభయమూ, మొగుడిభయమూ, మరెవరిభయమూ! (లక్ష్మమ్మ వచ్చును.)

లక్ష్మ:—గదిలో లాంతరు తుడుస్తున్నాను.

వెంక:—ఇప్పుడేంతొందరొచ్చింది దొరసానిగారికి.

సుబ్బ:—ఆవిడిక్కేం మహారాణీ. సీలాగా నాలాగా అనుకున్నావు బ్రతికి ముష్టిబతుకుక్కి. ఎప్పుడైనా పెట్టిపుట్టాలమ్మా. అదిలేందే అడుక్కుతినేబతుకే ఆయిపోతుంది.

(సీతమ్మవచ్చును. సీతమ్మ లక్ష్మమ్మతల్లి. నలభైయేళ్లమనిషి. లావుగావుండును. పునిస్త్రీ. నవ్వుమొహం. చురుకైనకళ్లు.

ఆవిడవెనక బండివాడు పెట్టె, మూట పట్టుకువస్తాడు. వచ్చి కిందపెట్టి 'అమ్మా, డబ్బులు బేగిప్పించండి. యీదిలో యెద్దెలి పోద్దండి' అంటాడు.)

సీత:—(లక్ష్మమ్మతో) పిల్లా! ఈపావలాతీసుగుని బండీవాడికి రెండణాలియ్యి.

లక్ష్మ:—అక్కర్లేదులే. నాదగ్గిర చిల్లరుంది. (చిల్లరతేవడానికి గదిలోకి వెళ్లును.)

వెంక:—ఏం వదినగారూ! ఇంతఅశాత్తుగా వచ్చేసేరు?

సీత:—మీఅబ్బాయి వుత్తరంరాస్తేనే, వచ్చి పిల్లని మీయింటికి తీసుకువెళ్లండని.

వెంక:—ఆమధ్య రాస్తానని నాతో అన్నాడు మరి. రాసేడనుకోలేదు.

(లక్ష్మమ్మవచ్చి బండీవాడికి డబ్బులిచ్చును. బండీవాడు వెళిపోతాడు. లక్ష్మమ్మ పిల్లాడిచొక్కాకుసుతూ నిలుచుండును.)

సీత:—(సుబ్బమ్మతో) ఏంతోడలా! సుఖంగావున్నావూ?

సుబ్బ:—మీదయవల్ల.

సీత:—మాదయేమిటమ్మా. అంతా దేవుడిదయ.

సుబ్బ:—ఏమో ఆవేదాంతం నాకుతెలీదు.

సీత:—కాలం మళ్లీలేగాని ఆలాంటివి తెలీవు. మాలాంటి వాళ్లకు తెలుస్తాయి. ఏంవదినా! నిజమేనా?

వెంక:—అప్పిడే నన్ను ముసిలిదాన్ని చేసేసేవుటమ్మా, ఎంత మందిపిల్లల్ని కన్నా! మీరంతే ముత్యంలాగ ఒక్క-కొడుకుని, ఒక్క-కూతుర్ని కన్నారు

సీత:—తిండిపెట్టలేక, మీలాగే భాగ్యవంతులమయితే మరిం తమందిని కందుము.

వెంక:—అదంతాయేమిటీ మమ్మల్ని ఆక్షేపించడం. మాకే భాగ్యముంది మీపులేదని. అంతేనా?

సుబ్బ:—ఎవర్నికిభాగ్యముంటే వాళ్లుతింటారు. అంతేగాని వొకర్నికి పెడతారాయేమిటి? గుర్రానికి తోకవుంటే తనువిసురు తుంటుంది. అంతేగాని పాలలోవున్నగుర్రాలన్నిటికీ విసురుకుందా యేమిటి?

సీత:—కోడలు అత్తగారిపేరు మాటాడుకుంటుమ్మా యెంత మంచిదైనా?

సుబ్బ:—అయితే మీరన్నమాటలకర్థం అత్తగారు మంచిదనా, కోడలుమంచిదనా?

సీత:—మీపిల్లలి కాఅర్థాలన్నీ తెలుస్తాయి, మాకు తెలీవు, మేమెకర్థంతోటే మాట్లాడుతాము.

సుబ్బ:—అది యెదుటివాళ్లమొహంమీద యిరవైఅర్థాలతో పేలుతుంది.

వెంక:—మాపిల్ల మీగుట్టంతా బైటపెట్టేస్తుంది.

సీత:—ఎన్నిఅన్నా కోడలిదే మీదుచెయ్యయితే అత్తగారికి సంతోషమే, తనకంటే మంచికోడలిచేతిలో సంసారంపెట్టేసుకదా అని.

వెంక:—మీమాటల కేంలెండి.

సుబ్బ:—అదేమిటేఅమ్మా! వియ్యపురాలాగా స్తే మంచినీళ్లు పూపోనికిచ్చి కాళ్లుకడుక్కుంటారా అని అడగవు. మూటోబెట్టి పీటవెయ్యవు. ఇదేమిటోద్యమే.

సీత:—చూసేరా కోడలిమాటలు!

వెంక:—రండివదినా! కాళ్లుకడుక్కుని మంచినీళ్లు తాగుదురుగాని.

సుబ్బ:—పదండి అత్తా.

సీత:—ఊఁ. పదమ్మా కోడలా. (అంటూ వెళతారు.)

ర - వ రంగం

[సాయంత్రం 4 - గంటలప్పుడు వెంకమ్మ, సుబ్బమ్మ, సీతమ్మ, లక్ష్మమ్మ సావిట్లో కూచుంటారు. సీతమ్మ వూరికే కూచుం టుము. సుబ్బమ్మ వూలుకుట్టుకుంటూ వుండును. వెంకమ్మ, లక్ష్మమ్మ దియ్యంలో వడ్లూ, బెడ్డలూ యేరుతూవుంటారు.]

సీత:—ఏంవదినా! యీమధ్య కాశీశ్వరంయాత్ర చేసొస్తా నన్నాడు. చేసొచ్చేరా యేమిటి?

వెంక:—చేసొచ్చేను! నాబతుకిక్కి యాత్రలుగూడానా! నాబతుకే వొకయాత్రలా వుంది. ఇల్లు సుట్టుగా వుంటే యాత్రలుగాని లేకపోతే యేమియాత్రలమ్మా! ఇల్లు సుట్టుగావుంటే యేస్నే నాయాత్రలు చేసేవడ్డును. లేందే యాత్రలేమిటి నాపిండాకుడు!

సుబ్బ:—సంసారం చక్కబెట్టుకునేటప్పటికే అయిపో తాంది మాఅమ్మకును. తలప్రాణం తోకకొస్తాంది.

వెంక:—ఆంటే అనకూడదుగాని మీకూతురు యింట్లో కోతి కాపరం చేస్తాంది.

సుబ్బ:—నిజంచెప్పాలసొస్తే మీకూతురు కొండముచ్చు కాపరం చేస్తాంది. ఆమాట చెప్పకతప్పదు. మాఅమ్మకాబట్టి అలా భరించు కొస్తాంది తల్లీ. మరొకయిల్లాలైతే యీపాటికి తోకతెంపుకుని దేశాలంట పారిపోను.

వెంక:—అమ్మా! నేనెప్పుడూ అబద్ధమాడియెరగను. జిహ్వ కోసేసినాసరే అబద్ధమాడను. నేనూ పిల్లలిదాన్ని, చూసేరామరి. మీ కేకనక యిలాంటికోడలుంటే పదేళ్లకిందటే యీలోకం విడిచి పైలోకానికి వెళ్లిపోదురు. న న్నెలామాయచేసి పెళ్లిచేసేరో, కన్ను కప్పి పెళ్లిచేసేరు. ఆమాయలవాడు చేసేడు. లేకపోతే కళ్లారా చూసి చూసి చేసుకుంటానా యిలాంటిదాన్ని.

సీత:—నిజమేనమ్మా, మాకూ కళ్లుకప్పేసేడు. లేకపోతే యి లాంటివాళ్లతో సంబంధం చేసుకుంటామా?

వెంక:—మాత వ్వేమొచ్చిందమ్మా అలాగంటున్నావు?

సీత:—మాపిల్లతప్పేమొచ్చిందో చెప్పండి ముందర.

వెంక:—మీపిల్లంత పరమధండాలురాలు లేదు.

సుబ్బ:—అది పరమతుంటరి. అత్తగారిని కాల్చుకుతినడానికి పుట్టింది. మలమల మాడ్చేస్తూంది అందరినీ.

సీత:—(సుబ్బమ్మతో) ఊరుకోవమ్మా పెద్ది మొర్రిగా మాటాడక.

లక్ష్మ:—ఎందుకే అమ్మా చాదన.

సుబ్బ:—(కోపంతో) నేను పెద్దిమొర్రిగా మాటాడుతు న్నానా, మీవు పెద్దిమొర్రిగా మాటాడుకుంటున్నారా? ఇదేం అనకా పిల్లికాదు, అతికారంచెయ్యడానికి. ఇక్కడ రుబిసిపోయి మీకాళ్లు పట్టుకునేవా ళ్లెవర్లూ లేరు. కొంచెం కిందూమీదూ చూసి మాట్లా డండి.

సీత:—మవ్వూ కాస్త అలాగే మాట్లాడుతూవుండు.

సుబ్బ:—మాకాళ్లు మీకు మొక్కడం, మాకుటుమ్మ మీవుట్టిపుట్టలు చవుడడం, కాతకు దన్నులుపెట్టినట్టు. నీబుద్ధికి కుమ్మ బిడ్డుకాపుటమ్మా.

వెంక:—అది కాపరానికొచ్చింతిమొదలు యింతవరకూ (పేటలోనుంచి విద్యుత్తుగింజతీస్తూ) విద్యుత్తుగింజంతపని చేసిపెట్టారు, మీమొహాన్ని కొట్టేరు. ఎప్పుడూ పిండి వేసేకదా రాత్రుల్లు వండుకోడం.

సీత:—ఏమోపిల్లా నిజమేనా? (లక్ష్మమ్మ పూరుకుండును.)

సుబ్బ:—చూసేనా ఎంతముద్దరక్కకాలంలాగ పూరుకుందో. తప్పు తనమీద వుందికాబట్టి పూరుకుంది. లేకపోతే పూరుకుంటుందా? పూరుకుంటుందిటమ్మా. మానం అంగీకారం అన్నాడు. అదే నిజంకాకపోతే యీపాటికి మాజుత్తు పట్టుగు మమ్మల్ని వేలసు రాసీదు!

సీత:—ఇ చెక్కడి ఆడపడుచువమ్మా! ఇన్నినో శ్లోక్కడున్నాయమ్మా నీకు! మాటకి పదహారుమాట లంటున్నావు!

లక్ష్మ:—ఊరుకోవేఅమ్మా అంటే నీకుకాదుటే చెప్పడం?

సుబ్బ:—న న్నొక్కమాటంటే నేను పూరుకునేది లేదు. నే నొక్కమాటపడను. కావలిస్తే మీకూతురు ననుకోండి, మీఅల్లుడి ననుకోండి, మీనియ్యపురాలి ననుకోండి, ఊరందరినీ అనుకోండి. అంతే గాని నన్నన వాటం కాదు. ఇదే పదిసార్లు మీరు చెప్పడం.

వెంక:—నాకు రవ్వంతపని చేపితెరగదమ్మా. సకే రాత్రి పగలూ తెగకాల్చుకుతింటూంది. మలమలమాడ్చేస్తూంది, మంగలం మీదపెట్టి వేచేసినట్టు.

సీత:—మీరు పెట్టేపెట్టుకేనా అది తెగకాల్చుకుతినే స్తూందని అంటున్నారు. పోనీ, అది కాల్చుకుతిందనే అనుకోండి. మీరుపెట్టినపెట్టేముందని. ఇన్నేళ్లయింది వొక్కవస్తువేనా చేయించి పెట్టేరా. పుస్తి, నల్లపూసలు తప్ప మరొక చెరుగునా పిల్ల. ఆఖరికి కడియాలేవా వుంచలేదు. చెన్నుగాళ్లతో అలాగే తిరుగుతూందికాని.

వెంక:—మేము పెడితే యిట్టే మాయంచేసీదుటమ్మా.

సుబ్బ:—మీపిల్లేం సామాన్యురాలమకున్నా లేమిటి?

సీత:—ఊరుకోవమ్మా బుద్ధిమాలినమాట లాడతావు. ఊరు కొంటూన్నకొద్దీ మితిమీరిపోతున్నావు. పెద్దాచిన్నా తారతిమ్యం లేకుండా మాటాడుతున్నావు మరీను.

సుబ్బ:—ఇదిగో నన్నవాటంకాదని మీకు మొదటేచెప్పే నేను. నేను వూరుకునేమనిషినికాదు. వన్నన్నవాళ్లని పట్టుగుదులిపేసి రుూడించెస్తా.

వెంక:—మీపెట్టుపోత లేం మహోవుజ్జాయని మమ్మల్ని చెప్పడానికి. మీపెట్టుపోతలు అలాగవుండబట్టే మాపెట్టుపోత లిలా సున్నాయి. అది బాగానేవుంటే యిదీ బాగానేవుండును.

సీత:—పెళ్లిలో యిచ్చినకట్నమంతా యిచ్చేశారా? యింకా యిచ్చేయా?

వెంక:—ఎవళ్లు మొహాన్నికొట్టేమా? మీపిల్ల మొహాన్ని కొట్టే తే, మీమొహాన్ని కొట్టేము.

సీత:—కొడితే వస్తువు లేవీ?

వెంక:—అది అమ్మవారమ్మకాబట్టి తిసేసింది. అదే బుద్ధిగా వుంటే మేము పెట్టకపోయేమా? మూపిల్లకి కట్టుకాసులపేరు చేయించు గున్నవాళ్లం దానికి వస్తువు చేయించి పెట్టలేకపోయేమా?

సీత:—మీఅందరిబుద్ధికి దాన్ని ఆక్షేపించవచ్చేరు. మీరు చేస్తున్నపనులు యేం మహాబాగున్నాయనో. పిల్లనిచ్చుగున్నవాళ్లం కదా అని యెంతవొగ్గుతూన్నా మరింత నల్లేరుపైబండి అయిపోతూంది మాబతుకు.

సుబ్బ:—పిల్లని మీరు అతాపాతాళంలోకి తొక్కేస్తున్నారు. ఆసంగతి మీరు గమనించేరా.

సీత:—(వెంకమ్మతో) మేమిచ్చినపంచ లెప్పుడేనా మాఅల్లుణ్ణి కట్టుకోనిచ్చేరా? ఎక్కడికి మాయమైపోతాడో యేమిటో? ఇట్టే యిలాయిస్తే అట్టే అలా మాయమైపోతాడు మరోవూరు. మీరు మాయంచేస్తున్నారో, యెవరు మాయంచేస్తున్నారో?

సుబ్బ:—మాఆయన కట్టుకున్నారనేనా మీయేడుపు. ఆపంచలు రెండున్నాయి. అవి ముక్కలుముక్కలుచేసి మీమొహాన్నే పారెస్తాను. అప్పటికి మీకడుపు నిండుతుంది.

సీత:—మీమొహాన్నే పారేసుగోండి.

వెంక:— ఆమ్మోయి! మాఅల్లుణ్ణి అంటేమట్టుకు పూరుకునేది లేదు. బావమరిదికదా అని మావాడు యిచ్చుగున్నాడేమో! యిచ్చుగుంటే తప్పా?

సీత:—అన్నీ యిచ్చుగోడమేనా! పంచముక్కయిస్తే అల్లుడికా, రొక్కమిస్తే కూతురికా. ఏదిస్తే అది యెవరికోవొకరికా. మేమిచ్చినకట్నం మాపిల్లకు పెడతారా, లేక కట్టకాసులపేరూ గాడిదగుడ్డూ చేయించేసుకొంటారా?

సుబ్బ:—మాభూములు మండి బుగ్గయిపోయే యనుకున్నా కేమిటి?

సీత:—మాకు తెలియని ఆస్తిపాస్తు లేమున్నాయమ్మా మీకు? భూములూ గీములూ అంటావు, పుట్టింట్లో పడివుంటున్నానని తెలియక. ఉన్నమాటాడితే వుడుకుమోత్తనం నాచిచ్చం నాకు పెట్టమన్నాడుట.

వెంక:—ఏమమ్మోయి! మీరు యెన్నడూ వొక్కచిల్లిగవ్వ పెట్టలేదు. మీరిచ్చినకట్నంరాళ్లు మీఅల్లుడే తగలపెట్టుకున్నాడు కాటకాశ్లేళ్లకి, నాటకాలకి. పైగా మాఅల్లుడిదగ్గర అప్పుచ్చుకుని తగలపెట్టేసేడు.

సీత:—మీ అల్లుడికున్న ఆస్తికి అప్పుచ్చుగోడంతడాను!

వెంక:—పోనీగాని నేనొక్కరూట అడుగుతానను చెప్పండి. దానికి మీరు ఆచారమేనా ఆఖరికి కాస్త నేర్పిపంపేరా? అంట్లు చేత్తో అన్నీ ముట్టుగోడమే. పేడఅంటే అసహ్యం. చేతులు తిన్నగా కడుక్కోదు, గిన్నెలుముట్టుకుని. ఏమేనా కాస్తనేర్పేరా ఆచారమేనా పోనీ?

సీత:—మీవంటివార్లుండగా మేము వేరే నేర్పడమేమిటమ్మా! ఆచారానికి గురువులు. పేడతట్ట నెత్తి నెట్టుకుపుట్టేరు.

వెంక:—(గొంతుకచించుకుని) మేము పేడతట్ట నెత్తినెట్టుకు పుడితే మీరు అశుద్ధంతట్ట నెత్తి నెట్టుకు పుట్టేరు.

సీత:—అదే నేనుచెప్పడమున్నా.

వెంక:—మమ్మల్ని అంతమాట అంటారా? మీయిల్లు బుగ్గయి పోనూ, మీరు చచ్చిపోనూ, నువ్వు నాశనమవా, నువ్వు వల్లకాడవా. వన్నంతమాటంటావా?

సుబ్బ:—మీకొంప సుభ్రంగా బుగ్గయిపోవకపోతే నన్న నండి. తెల్లారేలోగా ఆకబురొస్తుంది. ఆ, నేనన్నమాట కాపమే.

వెంక:—ఇక్కడికి తినడాని కొచ్చి నన్నడానికేమి అధికార ముందమ్మా నీకు?

సుబ్బ:—మళ్లా మారువిస్తరి వేస్తుందా యీ యింట్లో.

సీత:—తిండికి వాచి చచ్చి పొరుగూరినుంచి వొచ్చేననుకుంటున్నా వేమిటమ్మా. అలాంటివార్లం మేము కాము.

సుబ్బ:—ఎంతేసిమాట లాడుతూందో చూడు. చమత్కారం ఘనిషి. నాకు రక్తం వుడికిపోతూంది.

వెంక:—తిండికి వాచి చచ్చి రాఅక్కర్లేకపోతే మాయింట్లో ఒక్కఘడియ వుండక్కర్లేదు. ఇప్పుడే పోవచ్చు.

సీత:—ఎంతతెలివితక్కువదానివైనా యింకావుంటానుటమ్మా. ఇదిగో యిప్పుడే వెళిపోతున్నా. (లేచి) ఇన్నిసార్లు మీరు నాకు చెప్పాలా! (లక్ష్మమ్మతో) పిల్లా! మీ ఆయన వొచ్చేక నాకోసారి కబురుపంపించు. నేను వెళ్లి రత్తమ్మగారింట్లో వుంటాను, అతనొచ్చేవరకూ. (వెంకమ్మతో) మీకోసిక సిద్ధించిందా? వెళిపోతున్నా. మీయింట్లో విస్తరివెయ్యను.

వెంక:—వెళ్లు. ఎవర్లుండమని నీకాళ్లు పట్టుగున్నారు? కాళ్లా వేళ్లా పడి బతిమాలుతుంటున్నాము వుండిపోవమ్మ అని.

(సీతమ్మ వెళ్లును. లక్ష్మమ్మ తన గదిలోకి పోవును. వెంకమ్మ, సుబ్బమ్మ రహస్యంగా మాటాడుతారు.)

సుబ్బ:—మంచిపనిచేసేవు. ఇలాంటిముండను కొంపలో వుంచడం కాచుపాము నుంచడంలాంటి దనుకో.

వెంక:—మళ్లీ యీకొంపల్లో కాలుపెట్టనిస్తావా?

సుబ్బ:—ఊఁ అన్నయ్య నేడో రేపో వస్తాడు. వచ్చేక యివన్నీ చక్కగా బోధపరుచు. అత్తగారిముండ యెంతచెడ్డదో వాడికి తెలియచెయ్యి.

వెంక:—అసలు వాణ్ణి దానితో మాటాడనిస్తేగా.

సుబ్బ:—మొట్టమొదట వాడిపెళ్లాంచేసినపనులు చెప్పు.

వెంక:—అవి చెప్పేకే ఈవిణ్ణిగురించి చెప్తా. అలాగే పోవాలి పడవకి. మిరింక యీసమ్మం తొక్కకూడదు.

సుబ్బ:—పెరట్లో దాసీది పిలుస్తూన్నట్టుంది, పద. అంట్లకోసంకామోసు, పోదాం. (ఇద్దరూ వెళతారు)

(తెరపడును)

౫-వ రంగం

[సాయింత్రం ౫-గంటలప్పుడు లక్ష్మమ్మ యిల్లు తుడుస్తూవుంటుంది.]

లక్ష్మ:—(తనలో) ఇంకా సోము లేనా రాలేదు. ఏంచెప్మా. ఒంట్లో యేమీ పాలుపోకుండా వుంది. అసలు సోములుకేనా కనపడ్డారో లేదో? వీవూళ్లోవున్నారో యేమిటో? ఇవాళల్లా ప్రతిక్షణం ఆయనకోసమే చూస్తున్నా. తలుపు చప్పుడైతే ఆయనే అనుకుంటున్నా. కేకవినబడితే ఆయనే వచ్చేరనుకుంటున్నా. అప్పుడే సాయింత్ర మయిపోయింది. ఇంకేం వస్తారు! (సోములు వస్తాడు.)

సోము:—అమ్మా!

లక్ష్మ:—సోములూ! వచ్చేవా? ఇప్పుడేనా వచ్చేవు? ఇప్పుడేనా?

సోము:—అమ్మా! అయ్యగారొచ్చేరండి. సామానట్టించుటని కేవుకాడినుంచొత్తున్నారండి. నన్ను బేగెల్లి తపరెలాగున్నారో మాసి కబురు బేగట్టుగురమ్మన్నారండి.

లక్ష్మ:—బాగానే వున్నానని చెప్పు. వేగిరంతీసుకురా. చెల్లు వేగిరం.

సోము:—సిత్తమండి. (వెనక్కిచూసి) అరుగోనండి. అయ్యగారే వొచ్చేత్తున్నారండి. నే సెల్లక్కర్లేదండింక. (నారాయణరావు వచ్చును.)

నారా:—ఏం యెలాగున్నావు, కులాసాగా వున్నావా? మరేంవిశేషాలులేవుకదా. పిల్ల లెలాగున్నారు? ఉత్తరం చూసుకున్నతరువాత బయలుదేరి వచ్చేసేను.

లక్ష్మ:—ఊఁ.

నారా:—పిల్లలు కులాసాగావున్నారా?

లక్ష్మ:—ఊఁ. బాగానే వున్నారు.

నారా:—(సోములుతో) ఒరే సోములూ! ఆసామాను లోపల పడేయించి వాడికి యీఅణా యిచ్చేయ్యి. (అణా యిచ్చును. సోములు వెళిపోతాడు.)

లక్ష్మ:—ఇదిగో! ఈమాట వినండి. మీఅమ్మ మళేమో లేని పోనిశేరాలు నామీద కల్పించి చెప్పి మీరూ నాహా యెడబాపులు చేస్తానన్నారు. అలాచెయ్యకపోతే శపది బ్రాహ్మణజన్మకాదని శపథం పట్టేరు.

నారా:—ఏమిటీ, ఎడబాపులు చేస్తుందా? నీహానాహా యెడ బాపులు చేస్తుందా? ఇంకేం చాలాబాగావుంది! నేనేమిటి పిచ్చి పుల్లయ్య ననుకున్నావేమిటే, ఆముండచెప్పినమాటలన్నీ విని నమ్మ డానికి. వెర్రివాణ్ణేమిటే నేను!

లక్ష్మ:—ఇదిగో, మొన్నసాయింత్రం మాఅమ్మవచ్చింది. నిన్నసాయింత్రం ఆవిడితో తల్లీకూతురూ దెబ్బలాడి యిరట్లోంచి గెంటేసేరు.

నారా:—(ఆశ్చర్యపడి) ఏమిటీ! ఏమిటీ! అంతపని చేసేరా! అయ్యో పిల్లమ్మకడుపులుకాల! పిల్లని గెంటెయ్య! నామర్యాద నాశనం చేసేస్తున్నారు ఈ వెధవలు. పిల్లని చంపెయ్య. పోమ్ములూ!

(సిత్తమండయ్యా అంటూ సోములు వచ్చును.)

నారా:—(లక్ష్మమ్మతో) మీఅమ్మ యెక్కడున్నారు?

లక్ష్మ:—రత్తమ్మగారింట్లో వుండే భోంచేస్తాంది.

నారా:—సోములూ, వెళ్లి రత్తమ్మగారింట్లోవున్న మాఅత్త గారిని నేనొచ్చేనని చెప్పి వేగిరం పిలుచుకురా. పో వెళ్లు. వేగిరం రమ్మన్నా రయ్యగారని చెప్పి జల్దీ తీసుకురా. వెళ్లు. పో.

సోము:—సిత్తమండయ్యా! (వెళ్లును)

లక్ష్మ:—నిన్న యేమిటిచెప్పమన్నారు, తెగయేడ్పించుకు తినేనే రావిణ్ణి! ఏడ్పించి దెబ్బలాడి రాత్రి ఫలహారానికైనా వుండ నియ్యకుండా పొమ్మన్నారు. ఆనిడ అప్పుడువెళ్లి రత్తమ్మగారింట్లో ఫలహారం చేసింది.

నారా:—అబ్బా!.....వాళ్లపని చెప్తాలే. ఇంక వాళ్లకి రోజులు దగ్గిరపడ్డాయి. ఇంట్లోంచి గెంటేస్తా వెధవల్ని.

(వెంకమ్మ, సుబ్బమ్మ వస్తారు.)

వెంక:—వచ్చేవుట్రానాయనా! ఎప్పుడొస్తావో అనుకుంటు—(చూసి) అదేమిట్రోబు ఆలాసున్నావు (సుబ్బమ్మవై పుతిరిగి) అప్పిడే యేమిటో చెప్పేసిండేవ్! అయ్యో నాకళ్లు కాలిపోనూ! ఇంక వీడు నన్ను కాల్చుకుతిసెస్తాడేవ్!

నారా:—నాహా దానికి యెడబాపులు చేస్తావుట కాదూ. ఏదీ యెలాచేస్తావో చూస్తాను, చెయ్యి చూద్దాం. చుప్పనాతిముండవి. నీఅంతపాపపుముండ పుట్టదు.

వెంక:—అదిగో! నేననుకున్నంతపని చేసేసిందమ్మా. నాకంటే అదే ముందు చెప్పేసింది. ఇంకేముంది. నాహా వాడికి యెడబాపులయి పోయింది. నాహా వాడికి యెడబాపులు చెయ్యడానికే ఆది పుట్టింది.

నారా:—మీరిద్దరూ యింట్లోవున్నవాళ్లనీ, వచ్చినవాళ్లనీ కాల్చుకుతింటూవుంటారుకదూ.

సుబ్బ:—న న్నేమేనా అన్నావంటే నేనొప్పుకునేది లేదు.

నారా:—దానిహితురువేకాదుటే నువ్వు. దానికిపుట్టినదానివే కాదుటే. చింతచెట్టుకు పుట్టినచింతపండు పులుపు.

సుబ్బ:—నువ్వుమట్టుకు చింతచెట్టుకు పుట్టలేదేమిటి?

నారా:—నేనా? నేను బడనికను. చింతచెట్టుపులుపు విరి చెయ్యడానికి పుట్టేను. దానిసారం పీల్చి చంపెయ్యడానికి పుట్టేను.

సుబ్బ:—ఏడిసేవ్. వెధవగొప్ప. అంతకంతకి విర్రవీగి పడిపో తున్నావు.

నారా:—నువ్వు సామాన్యపుఆడబొమ్మవుచూ. పిండిబొమ్మ నుచేసి ఆడబొడుచంటే తైతక్కలాడిందిట.

వెంక:—దాన్నెందుకురా అంటావు? నీపెళ్లా న్ననుకో. నీ అత్తగారి ననుకో. అంతేకాని దాన్నిఆనబోకు. నీపెళ్లామే కాల్చుకు తింటూంది యింట్లోవాళ్ల నందరిని.

(సీతమ్మవచ్చును.)

నారా:—అత్తగారూ! వచ్చేరాఅండి. మీరు వచ్చేరన్న సంగతి యిప్పుడే తెలిసింది. పిల్లెంతదెబ్బలాడినా మీరు యిల్లువిడిచి పోడం యేమీ న్యాయంగా లేదు. అలాగెప్పుడూ వెళిపోకూడదు.

సీత:—తండ్రీ! నన్నేంచెయ్యమన్నావు? ఇంట్లో వుండ నిస్తేగా నన్ను. ఇద్దరూ కలిసి నన్నవతలికి సాయంపట్టేసేరు. నావ శంలో లేకపోయింది విడిపించుకుని వుండడానికి.

నారా:—ఇదిగో దానికి తగినముందు వేస్తున్నా లెండి, వాళ్లకి.

సీత:—నాయనా! వాళ్లు నేమనకు. వాళ్లు నీతోవుండవలసిన వాళ్లు, తల్లి, చెల్లెలు. నేనా పరాయిదాన్ని. ఏదో అప్పుడప్పుడు, మీరు పిల్చినప్పుడు చుట్టరికంచూపుగా వచ్చి పోవలసినదాన్ని. అంతే కాని మరేంకాదు కదా. అలాంటప్పుడు వాళ్లు నేమనకు నాయనా!

నారా:—వాళ్లెంతముఖ్యులో మీరూ అంతేముఖ్యులు నాకు. విన్నారా? వాళ్లెంతముఖ్యులో మీరూ నాకు అంతేముఖ్యులు. ఇదిగో నామాట తీసెయ్యకే మీరు మాయింట్లోనే వుండాలి.

సీత:—నాయనా నేనుండలేను. ఇంట్లోవాళ్లకి యిష్టంలేక పోయేక యింట్లో వుండకూడదు. అది చాలాతప్పు. ఎప్పుడూ ఆలా చెయ్యకూడదు.

నారా:—వాళ్ల యిష్టమేముందండీ నాయింట్లోను, నాయిష్టం కాని.

సీత:—ఈమాటికి వూరుకో నాయనా! రత్తమ్మగారింట్లో కూడా చాలాఅనుకూలంగానే వుంది. ఆవిడా అక్కగారికి చేసిపెట్టి నట్టు చేసిపెడుతూంది పాపం. ఉత్తమమైన యిల్లాలు. అంచేత నన్ను పిలవకు నాయనా! నువ్వు చెప్పిన పని చేసుకుపోడాని కొచ్చేను నేను.

నారా:—అలాగు కాదు. మీరు నామాటతీసెయ్యక యిక్కడ వుండిపోవాలి. ఉన్నతరవాత, సంగతులు మాటాడదాం.

సీత:—నువ్వంతబలవంతం చేస్తూవుంటే నే నేంచెప్పగలను? నిన్ను అయిష్టపరచడం నాకు యిష్టంలేదు. అంచేత నువ్వు చెప్పినట్టేకానీ. అలాగే వుంటాను.

నారా:—అదీ మంచిపని. అలాగు చెయ్యండి బాగుంది. ఒక్కళ్ని మనం లెక్కచెయ్యకూడదు. మనపని మనం చేసుకుపోతూ వుండాలి, యెవ్వళ్లేమనుకున్నాసరే.

సీత:—నాయనా! మీబావమరిది తనచదువునుగురించి నిన్న డగమన్నాడు, ఏదిచదువుకుంటే మంచిదో యేమిటో!

నారా:—అలాగా. మంచిదే, మాటాడదాం రండి. అక్కడ ఆరభైటకూచుని మాటాడదాం, యిక్కడ వుక్కపోస్తూంది.

(నారాయణరావు, సీతమ్మ, లక్ష్మమ్మ వెళతారు.)

వెంక:—(గుండెబాదుకుని) అమ్మదీనమ్మకడుపుకాల, యింత రాత్రుసిదాని నే చూపులేదే. యింతవరకూ వినలేదు ఆఖరికి. ఆడక్కడరాత్రుసోగాని. అ దెలాకనిపెట్టిందే వాడు రావడం.

సుబ్బ:—గోతికాడనక్కలాగ కనిపెట్టుకు వుంది. ఇంతకీ, అమ్మా! ఒక్కతప్పుపని చేసేవంటే నమ్మ. పైకి చెప్పేనేవు నువ్వు 'నీకూ నీమొగుడికీ యెడబాపులు చేస్తా' నని. పైకి చెప్పెయ్యకుండా వుండి చెయ్యవలసింది. మహబాగా వుండిపోను.

వెంక:—నిజమే, నావల్ల అదొక్కపొరపాటొచ్చిందే. ఇంకేనా బుద్ధితెచ్చుకుంటా. ఇహముందు అలాగేచేస్తా. అ దెంతచిత్ర మొకాని తల్లితోకూడా దెబ్బలాడేమని చెప్పేసిందే, ఎలాచెప్పేసిందో కాని. అమ్మదీనిల్లుమాసిపోను. ఇంతఘటుకురాలిని నేచూపులేదు. ఇంక పుట్టబోదంటేనమ్మ.

సుబ్బ:—ఎంతఘటుకురాలు కాకపోతే నిన్నూ ననూ యిలా కాల్చుకుతినెస్తూందీ!

వెంక:—ముందుంది ముసళ్లపండుగ. దానిపా ట్లింకా ముందున్నాయిలే. దీనిపని పట్టిస్తా.

సుబ్బ:—ఇదిగో వాళ్లు మననిగురించే చెప్పుకుంటున్నారు. రహస్యంగా విందాంరా, ఏమేంచెప్పుకుంటున్నారో.

వెంక:—ఔనామపద. దానితో తేలిపోతుంది వున్నదంతా.

(వెళతారు.)

(తెరవాలును.)

ఒ-వ రంగం

[సాయింత్రం ఎ-గంటలప్పుడు నారాయణరావు కుర్చీమీద కూచుండును. ఒకఉత్తరం చదువుతూ వుండును]

నారా:—ఇది యెవరికి రాసినఉత్తరం?...వాళ్లవాళ్లకిఅంటే వాళ్లఅమ్మకి రాసినఉత్తరమన్నమాట. అయినా యేమిటి రాసిందో చూద్దాం. నామీద యేమేంనేరాలు రాసిందో యేమిటో (ఉత్తరం చదువును) 'సా. సీతమ్మఅమ్మగారికి, అనేకనమస్కారములు. మీకేమం రాయవలెను. ఇక్కడ నాకేమంసురించి చెబుతున్నాను. ఇక్కడ యింట్లోవుంటున్నానన్నమాటేగానినావొంట్లోమట్టుకు ప్రాణాలుండలేదు. మీఅల్లుడుగా రెంతమంచివారో అంతచెడ్డవాళ్లు మాఅత్తగారు, ఆడబొదుచుగ్గూ. ఇద్దరూ చెరోరాజ్యం యేలగలరు.'...అయితేనన్నుగురించి పితూరీ లేమీ రాయలేదన్నమాటే. బతికేవు. పాపం! స్వతాఁమంచిమనిషి. నాకే వొక్కొక్కప్పుడు పిచ్చికోపంవేసుకొస్తూవుంటుంది, కొడుతూవుంటాను. (మళ్లీచదువును) 'మా అత్తగారు నన్నుపెడుకున్నభాదలు యిన్నీఅన్నీకావు.'...నిజంగానే. నిజమే. ఇంతవరకూ నే నెప్పుడూ అనుకోలేదు. ఆసంగతి యెరగనే యెరగను. మాఅమ్మ మంచిదనే అనుకుని దాన్ని తీస్తున్నాను. (చదువును) 'ఆవిడ లేనిపోనివన్నీ నామీద కల్పనచేసి ఆయనతో చెప్తూవుంటుంది. మొగవారు. ఆయన కేంతెలుస్తుంది పాపం! ఆయన ఆమాటలువిని నన్ను కొడతారు. ఆయన నేమీఅనడానికి వీలులేదు. చెప్పుకుమాట లెంతేనాపనిచేస్తాయి. ఆయనికి నిజంగా నేనంటే యెంతోప్రేమ. పాపం! యీమధ్య సండగడియం చేయించియిచ్చేరు. కాని మాఅత్తగారు యెన్నివిధాలయినా ప్రయత్నంచేసి మమ్మలి నిద్దరినీ సుఖంగా వుండనియ్యరు. ఇదీ ఆవిడప్రతిజ్ఞ. తల్లివికాబట్టి నీకు దాచకుండా అన్నీ చెబుకున్నాను. నాభాద లెప్పుడు విరగడవుతాయో యేమిటో. ఆదేవుడికేనా నామీద దయరాకుండావుంది. వాడిదయకోసమని రోజూ వెయ్యిదండాలు పెడుతున్నాను.'..... అబ్బా! యెంతమాటాడింది! ఎంతమాటాడింది! వాగుండెలలో కూలంలాగ గుచ్చుకుంది. తనుదచ్చిపోవాలనా కోరుకొంటుందా? తను చచ్చిపోతే నేమండగలనా? ఒక్కక్షణమేనా బతకగలనా? ఒక్కక్షణం, అమ్మయ్యో.....అబ్బా! నిష్కారణంగా నేను దాన్ని యిన్ని బాధలు పెట్టేను, అమాయకురాలిని, నిర్దోషిని, చిన్నదాన్ని. అబ్బబ్బ! దీనికంతాకారణం నాతల్లి. నాతల్లిముండ కల్పించి చెప్పిన అబద్ధాలన్నీ నేను పెరివెధవనై నమ్మి దాన్ని కొట్టేను, తిట్టేను. కాఅంతపాపి లేడు. కాఅంతదుర్మార్గుడు లేడు. నన్ను నరకకూపంలో పడేసినా తప్పులేదు, నరకంలోవుండే భయంకరమయిన్ని

దేవుడు నాకు విధించినా నాకు తగినదండన కాదు. అయ్యో! అమ్మా! యింతదుర్మార్గపుదానివి కువ్వని నేను కలలోనేనా అనుకోలేదు. నాభార్యను కాల్చుతినివడమంటే నీకు పరమాన్నంతినడం వంటిదని నే నెప్పుడూ అనుకోలేదు. ఎంత అజ్ఞానం! ఎంతమోసం! అమోసగుట్టుమాటలన్నీ నమ్మి దాన్ని కొట్టేను. కానీ యింకెంత కాల ముంటుంది యిలాగ. మరెంతకాలముంటుంది యిలాగ. ఇంకా యేమేమంఘోరబాధలు పడుతూందో పాపం బిడ్డ. చదివిచూస్తాను. (చదువును) 'అమ్మా! మాఅత్తగారు నన్నొకపువ్వు తాంబూలమేనా పట్టనియ్యను— ఇతరనోములూ వ్రతాలు తలపెట్టేహుడదు. పువ్వులు కొని తలలోపెట్టుకుంటానంటే నువ్వేమి సానిదానివా పువ్వులమీద పడిచావడాని కని అడుగుతుంది. ఆవిడ అనే మాటలు వినలేక నేను చెవులు మూసుకుంటున్నా' ... హరహరా! నేనూ చెవులు మూసుకుంటున్నా. నేనూ వినలేను, అదిఅన్నమాటలు. దానిక్రూర్యం నేను వినలేను, చూడలేను. ఇన్నాళ్లకి నాపాపాలన్నీ వైటపడ్డాయి, నా అదృష్టంవల్ల. నేను బాగుపడేరోజు లొచ్చేయి. ఇంక నే నీవుత్తరం చదవలేను. కన్నీళ్లు దృష్టిని కప్పివేస్తున్నాయి. అక్షరాలు కనబడడం లేదు. అబ్బా! మహాపాపీ! మహాపాపీ! ఇంతదుర్మార్గుణ్ణి, యింత దుష్టుణ్ణి,యింతపాపిని నేనని యింతవరకూ గ్రహించలేకపోయేను. ఎంత అజ్ఞానంలో పడివుండిపోయేను. ఎంతఅజ్ఞానం. నాకూ మంచిరోజులు వచ్చేయి. రావడంబట్టే యీవుత్తరం నాకళ్లపడింది. ఇంతవరకూ నేచేసిన పాపాలుకు నాభార్యను నేను క్షమించమని కోరుకోవాలి. అప్పటికిగాని నాకు పాపపరిహారం లేదు; దేవుడిదయకు పాత్రుణ్ణి కాను. దాన్ని యిప్పుడే పిలిచి క్షమించమని కోరుకుంటా. ఇప్పుడే పిలుస్తా. ఇదిగో, చెనా, ఓయ్('ఎందుకూ, వస్తున్నా'అనిలోపలకేక. లక్ష్మమ్మ రచ్చును.) ఇలారా. కూచో.

లక్ష్మ:—ఏమిటో చెప్పండి. ఇంట్లో బోలెడుపను లున్నాయి. చేసుకోవాలివెళ్లి. అంట్లు తోమమన్నారు అత్తగారు. వెళ్లి చేసుకోవాలమ్మా. తీరిక లేదు.

నారా:—ఇంక అఅత్తగారిముండమాటలు వినకు. నువ్వు వినవద్దు. తెలిసిందా. ఆ దెంచెప్పినా చెయ్యవద్దు. ఇలారా కూచో.

లక్ష్మ:—(ఆశ్చర్యపడి) బాగానేవుంది. మంచిపితోపదేశమే.

నారా:—నామాట వినూ. ఇలారా. కూచో. కూచో, చెప్తా అన్నీ సంగతులు. (లక్ష్మమ్మకూర్చుండును.) అయితే యీవుత్తరం నాకు చెప్పేసింది యింట్లోస్థితి అంతా.

లక్ష్మ:—(భయాశ్చర్యాలతో) ఈవుత్తరం మీచేతులలో యెందుకు పడింది.

నారా:—ఎందుకుపడిందా! భూతభవిష్యద్వర్తమానకృతంవల్ల పడింది. నాకు బాగుపడేరోజు లొచ్చేయికాబట్టి పడింది. నాపాప కార్యాల్ని తుడిచేసేరోజులొచ్చేయి కాబట్టి కనపడింది.

లక్ష్మ:—సరే, బాగానేవుంది. మీ కెక్కడ దొరికిందీ యీవుత్తరం.

నారా:—నీపరుపుమీద పిల్లలు పడుక్కుంటున్నారు కదా! పోనీ రేపు యెండలో వేయిద్దాం. ఇది తీసెస్తే మరోపరుపు వేసుకుంటావని చుడుతున్నాను. చుడుతూవుంటే యీ కాగితం కనబడింది. ఏమిటోఅనిచూసేను. నీదస్తూరీ కనపడింది. పోనీకదా అని చదవడం మొదలెట్టేను. ఇంట్లోవున్నస్థితిఅంతా విశదమయింది. నేను చేస్తూన్నపాపాలన్నీ నాకు బోధపడ్డాయి. నే నెంతపాపినో గ్రహించేను. నీక్షమాపణ కోరుకుంటేగాని నాకు పైలోకాలు లేవని అనిపించింది. నిన్నుపిలిచేను. నేను నీకు చేసినఅపకారాలూ, పెట్టినబాధలకీ నన్ను క్షమించు. నువ్వు క్షమించకపోతే నాకు పుట్టగతులుండవు.

లక్ష్మ:—అదేమిటో. మీవెర్రి బాగానేవుంది. అంతకంతకు మతి పోతూందా యేమిటి?

నారా:—దేవతలాంటిభార్యను నేపెట్టినబాధలు నాకు జ్ఞాపక మొస్తున్నాయి. జ్ఞాపకమొచ్చినప్పుడల్లా నావొళ్లు జలదరిస్తూంది. నిన్నిన్నికష్టాలు పెట్టేను కదాఅని కళ్లంబడి నీళ్లు కాలువలు కట్టి కారుతున్నాయి.

లక్ష్మ:—మీరు పెట్టిందేమిటో, ఆవిడ పెట్టించిందిగాని.

నారా:—ఔను! ఆపాడుముండ నాపాలిటి రాక్షసి అయిపోయింది. ఆముండచేసినపనే యిది. ఆముండను చంపేసినా పాపం లేదు. ఇదిగో యిప్పుడే వెళ్లి దానితల బద్దలకొట్టినంతపని చేసొస్తా.

లక్ష్మ:—ఎందుకండీ మళ్లా దెబ్బలాటలు. ఆని నోమనవద్దు. ఊరుకోండి. (వీధిలో 'అయ్యగారూ' అని పనవస్తుంది.)

నారా:—పోస్టుబంట్రోతు వచ్చేడు. వెళ్లొస్తాముండు. (వెళ్లి కవరుపట్టుకువచ్చును. విప్పిచదువును.)

లక్ష్మ:—ఏమి టాఉత్తరం?

నారా:—నేను నీతో చెనకఅన్నమాటే. బదిలీఅయింది.

లక్ష్మ:—అయిందీ! ఏవూరూ?

నారా:—చాలాదూరం. బళ్లారి అయింది.

లక్ష్మ:—అబ్బా! చాలాదూరమండి. 'నన్ను బదిలీ చెయ్యొద్దు. ఈఊళ్లోనే వుండిపోతా' నని ఉత్తరంముక్క రాసెయ్యండి పైవాళ్ల కి.

నారా:—ఉత్తరంముక్క సరిపోదు. చెన్నపట్నంవెళ్లి అక్కడిసుమస్తాలకాళ్లు పట్టుగోవాలి. డైరక్టరుకాళ్లు పట్టుగో అక్కర్లేదు గాని యాసుమస్తాగాళ్లకాళ్లమట్టుకు పట్టుగోకపోతే మనకు మోక్షంలేదు సరికదా నష్టంకూడా వుంది. తుపూ బారిగాళ్ల చేతుల్లో వుంది యెంతేనాపని.

లక్ష్మ:—పోసీ వెళ్లి ఆపనే చెయ్యండి.

నారా:—ఇంకా ఆలోచిస్తాను. ఇప్పుడప్పిడే చెప్పలేను.

(కొంచెం సేపయేక)

లక్ష్మ:—ఏదీ నావుత్తరం నా కిచ్చెయ్యండి.

నారా:—అది యిప్పుడప్పిడే యిచ్చెయ్యడమే! ఎంతమాట అన్నావు! ఇప్పుడప్పిడే యిచ్చెయ్యడమే! వీలు లేదు. అది పూర్తిగా చదవాలి. పదినూట్లు పారాయణ చెయ్యాలి. చేసి నా పాపాలు క్షమించమని దేవుణ్ణి ప్రార్థించాలి. అప్పుడేనా యిది నీకిస్తానో యియ్యనో, నాదగ్గిరే వుంచుకుని మనస్సులో పూజించుకుంటూవుంటానో చెప్పలేను. (లేచి) ఇదిగో! వెళుతున్నా. ఆముండను కొట్టి నంతపని చేసాస్తా.(లక్ష్మమ్మ పట్టుకుని 'వొద్దువొద్దా'నును. కాని నారాయణరావు విడిపించుకుని వెళ్లును. లక్ష్మమ్మకూడా వెంటవెళ్లును.)

(తెరవాలును)

2-వ రంగం

[పొద్దున్న 7½ గంటలకి నారాయణరావు కుర్చీమీద కూచుని వుండును. లక్ష్మమ్మ కాఫీ పట్టుకొని వచ్చును.]

నారా:—ఈ వో అలాకుర్చీమీద.

లక్ష్మ:—కూచుంటాను లెండి.

నారా:—తాగుతా లే, ను వ్వలాకూచో.

లక్ష్మ:—ఏమీ అలాసున్నా లేమీ! ఒంట్లో నీరసంగా మందంగా వుంటాయేమిటి?

నారా:—ఏమనిచెప్పమన్నావు. ఇంట్లోసంగతుల్నిగురించి నా క్షేమీ తోచకుండా వుంది. తిన్నతిండి వొంటపట్టడం లేదు. కంటికి నిద్ర రావడం లేదు.

లక్ష్మ:—అయితే బెంగెట్టుకుంటే బాగుపడుతుందేమిటి?

నారా:—ఏంచెయ్యడానికీ నాకుతోచడం లేదు. ఈగోడలు యెలావొదులుతాయా దేవుడా అనిచూస్తున్నా. ఎలావొదుల్చుగోడమో యేమిటో. దారేమీకనపడడం లేదు. (సోములు వస్తాడు.)

సోము:—అయ్యగారూ, మరేమో యెంకటేశర్లుగా రొచ్చేరండి.

నారా:—(తొందరతో) ఏడీ వచ్చేడా? ఇలారమ్మను.

లక్ష్మ:—మీప్రియస్నేహితుడు వచ్చేడుకాబట్టి నేను యింక వెళిపోతాను.

నారా:—ఊఁ. తర్వాత మాట్లాడదాం లే. వెళ్లు యిప్పటికి.

(లక్ష్మమ్మ వెళ్లును. వెంకటేశ్వరులు వచ్చును)

(వెంకటేశ్వరులు ముప్పైయేళ్లమనిషి. సన్నగా పొడుగ్గా వుండును. సరదామనిషి)

నారా:—ఏమోయ్, వెంకటేశ్వరులూ, యిలా దయచేసేవు? పనివుంటేగాని కనపడకుండావున్నావులే యీమధ్య.

వెంకటే:—నువ్వు వూళ్లో లేవని విన్నా. (కుర్చీమీద కూచుండును.)

నారా:—మళ్లా వూళ్లోవున్నానని విని వచ్చేవేమిటి?

వెంకటే:—నిన్న మీసుమాస్తా మంగయ్య కనపడ్డాడు. కనపడితే 'ఎప్పుడొస్తాడయ్యా మాగాయీ, మీయినస్పెక్టరుగారు' అని అడిగేను. అతనూ నవ్వుతూ, 'అయ్యా, వూళ్లోనే వున్నారరడి' అన్నాడు. అలానా అనుకుని యివాళ వచ్చేను.

నారా:—ఏమిటీ విశేషాలు?

వెంకటే:—ఏముంది. మరేం లేదు. ఏమున్నాయి విశేషాలు. మరేం లేదు. కాని,నువ్వొక్కవుపకారంచేసిపెట్టాలోయ్. నీచేతిలో వున్నపనే ఆది. తలుచుకుంటే యిట్టే చేసెస్తావు. మావా డొకడు—మామేనల్లు డున్నాడులే. వాడికతుర్రంముక్క లంటలేదు. ఎలాగయితేయేం నాలుగోఫారందాకా డేకించేడు. మరింక పైచదువు వీడికెలాగాఅబ్బదని ఆతర్వాత హైయ్యర్దుఎలిమెంటరీ ట్రయినింగులో పడేయించేను. ఏదో పాసయేడు. వాడికిప్పుడు వుద్యోగంకోసం తంటాలు పడుతున్నా. మునుపు తిరగనివూళ్లు యిప్పుడు తిరుగుతున్నా, యెరగని మనుష్యుల్ని యిప్పుడు యెరుగుతున్నా. ఎంతచచ్చినా యెక్కడా పుట్టకుండావుంటోయ్ వుద్యోగం.

నారా:—నిరుద్యోగసమస్య యెక్కువౌతున్న యీరోజుల్లో వుద్యోగా లెక్కడొస్తాయి? అసలు ఖాళీలంటూ లేందే యెక్కడా!

వెంకటే:—ఏదో కాస్త వాణ్ణి సాయంపట్టి పడేయిస్తివా నీపేరు చెప్పుకుబతుకుతాడు. ఇంతతిండిపెట్టినవాడివైతావు. కాస్త వాణ్ణికనిపెడుదూ.

నారా:—మాడిప్టీయినస్పెక్టర్లుచేతుల్లో యేదోపెద్దఅధికారం వుందనుకుంటున్నావు నువ్వు. అంతేనా? అది వుత్తమాట. వెనకసబసిస్టెంటుయినస్పెక్టర్లుగా వుంటూవుండినప్పుడు కొంతఅధికారం వుండేది. అప్పుడు మేము లెక్కమెండుచేస్తేగాని డైరెక్టరు వొప్పుగుసేవాడు కాదు. ఇప్పుడు తాలూకాఫ్రెసిడెంటుగారే అన్నిటికిన్నీ. వారిచేతుల్లోనేగాని మరెవరిచేతుల్లో యేమీలేదు. అరచేత యేమయినా అయస్నేహక్రియాభిచి పని కానిచ్చుగోవాలి.

వెంకటే:—అయితే బొత్తిగా మీచేతిలో యేమీలేదంటావు!

నారా:—ఉన్నా బహుస్వల్పం. ఇంచుమించుగా లేదనే చెప్పుగోవచ్చు. అంత్రబొత్తిగా అక్షరాలాలేదనిచెప్పలేకనక బోర్డు ప్రెసిడెంటుగారు మెజార్టుగా వేరుశ్తే ఆవిధవనీ తీయించెయ్యొచ్చు.



1. మాజీమీడు హైస్కూల్లు స్కౌటుసంఘము. 2. తెనాలి శ్రద్ధానంద హరిజన పాఠశాల బాలబాలికలు హరిజనదినోత్సవ సందర్భమున పంపుల్లులయిండ్లవద్ది కాపరులు పనులుచేయుట.



1. సంధ్యాల శ్రీమహాగౌరీహనుమద్బాలభారతీవ్యాయామసంఘపు ద్వితీయ వార్షికోత్సవము; 2. జాగర్లమూడి తిరుపస్వామిదొరి గారికిని, పాములపాటి వెంకటకృష్ణయ్యగారికిని దక్షిణభారతదేశమంతా ఎరిగిన వీరాభిమానులకు నమస్కారము.

BOMBAY MUTUAL
Life Assurance Society, Ltd.

బాంబే మ్యూచుయల్

లైఫ్ అస్యూరన్సు సొసైటీ, లిమిటెడ్.

స్థాపితము: **1871.** **64** సంఱల నాటి సంస్థ. హెడ్ ఆఫీసు: బొంబయి.

భారతదేశ పురాతనపు జీవిత భీమాకంపెనీ.

కేవలము ఒకరికొకరి సంబంధము గలది. అంతయు దేశీయము.

వాటాదారులు లేరు. చౌకరుసుములు. అధికమగు బోనసులు.

లాభమంతయు పాలిసీదారులకే జెందును.

63 సంఱలును బోనసు లొసంగబడినవి.

1933 సంఱ లో క్రొత్తగా చెల్లించిన వ్యాపారము:

దాదాపు **1** కోటి **30** లక్షల రూపాయలు

గత బోనసులు.

రు. 26/-లు. యావజ్జీవిత భీమా పాలిసీలకు.
రు. 21/-లు. యెండోమెంటు పాలిసీలకు. } సంవత్సరమునకు రూ 1000/- లకు.

ఏజంట్లు కావలెను: కమీషను ధారాళము. వంశ పారంపర్య మైనది.

వివరములకు:—

యస్. ఏ. రామస్వామి అండ్ బ్రదర్సు,

చీఫ్ యేజంట్లు, 11, లింగచెట్టివీధి, మద్రాసు.

డి. నారాయణరావు, బి. ఏ.,
డివిజనల్ చీఫ్ యేజెంటు,
పంటూరు, కృష్ణా అండ్ నెల్లూరు.
678, ఆచారివీధి, నెల్లూరు.

(లేక)

వి. కృష్ణమూర్తి,
బి. ఏ., బి. యిఎల్.,
విశాఖపట్టణమునకు డిస్ట్రిక్ట్ యేజంటు,
అగ్రహారపువారివీధి, కొత్తపేట, విజయనగరం.

ప్రేమబంధములు



".....రాయిలోను, పనితనములోను, ఎటులుండిన బాగుండునని తలంచితినో, అటులనేయుండి, యుంగరము నాకెంతో ముదముగూర్చెనని మీకు నమ్మకముగా తెలుపుచున్నాను దానిని చూచినవారు గూడ మిగుల సంతోషించి, మెచ్చుకొనిరి....."

(సం) పి. శివశంకరం పిళ్లై, బి. ఏ., బి. యల్.

హైకోర్టు జడ్జి.

సురాజములు

రత్నవర్తకులు, నగలవర్తకులు.

313 యెస్ప్లనేడు — మదరాసు.

యితర ఆఫీసులు :

బొంబయి. — రంగూన్. — ఆన్‌టువర్ప్.

గ్రేట్ గా రోబ్

ದೇವಿಕಾರಾಣಿ

ఆసుపత్రి మాబోర్డు ప్రెసిడెంటుగారు తన మంగలాడికి మేష్టరిగిరీ యిప్పించేడు—వాడు బాగా తువరంచేస్తాడని. ఆమంగలాడో మరి, కాగితంమీద అక్షరాలు రాసియెరగడు, చూసి యెరగడు. ఆసంగతి యెలాగో వొహలాగ నాకు తెలిసింది. వెంటనే డైరెక్టరుకి రాసిపారేసేను, యిలా గిలాంటిసంగతని. అతర్వాత ఆమేష్టరీ అమంగలాడి కూడిపోయిందిలే.

వెంకటే:—అలాగుటోయ్!

నారా:—అలాగున్నాయి సంగతులు. దానిమాటళ్ళంగాని నాలుగుకబుర్లు చెబుదూ, కులాసాగా కాస్సేపు మాట్లాడుకుందాం. శరదాకబుర్లు మాట్లాడి చాలాకాలమయింది.

వెంకటే:—ఔనుగాని, నువ్వు మనిషిని నీరసంగా కనపడుతున్నావే. వొనకున్న చలాకీ లేదు. ఒంట్లో మరేం లేదుకదా.

నారా:—ఒంట్లో మరేంలేదుగాని యింట్లో మామగ్గాలుగానే వుంది.

వెంకటే:—ఏమిటో, చెబ్బలాటలేనా?

నారా:—లేకపోతే మరేమిటింక. మాఅమ్మవొక్కర్తె కాల్చుకుతినేస్తూందోయ్. దానికితోడు మాచెల్లెలొక్కర్తె. ఆడపడుచుఅధార్టీ పూరాగా చలాయిస్తూంది.

వెంకటే:—ఫరే చెల్లెలుమాటళ్ళంలే మనమీద ఆధారపడిన మనిషికాదు. వాళ్ళఅత్తారింటికి పొమ్మంటే తీరిపోతుంది.

నారా:—ఆమాట నిజమే. దాన్ని పొమ్మనొచ్చుకాని మాతల్లి సంగతే వొచ్చిందోయ్.

వెంకటే:—నే నేంచేనేనో మానేవా మాతల్లినిగురించి. నన్నూ, నాపెళ్లాన్నీనుకూడా కాల్చుకుతినేసేది మాఅమ్మ. ఆతర్వాత నీయేడుపు నువ్వేడువని వేరేవుండమన్నామ. నానుమ్మం తొక్కొద్దన్నాను. మాస్వగ్రామంలోనే వుంటూంది యిప్పుడు. నేను సెలకి నాలుగోఅయిదో పంపిస్తూవుంటాను.

నారా:—అవుమగాని నే నొకసంగతి అడుగుతాను చెప్పు. మనిషిఅన్నవాడికి తల్లివై పొకధర్మం, పెళ్లాంవై పొకధర్మమంటూ వుందా లేదా? అలాంటప్పుడు తల్లిని యింట్లోంచి తరిమెస్తే తల్లివైపు నెరవేర్చవలసిన ధర్మాన్ని నెరవేర్చలేదన్నమాటా, కాదా?

వెంకటే:—మంచిసందేహమే కలిగింది నీకు! ఇద్దరూ వొకచోటవుండి కుక్కలిలాగ, పిల్లులులాగ కొట్లాడుతుంటూవుంటే మంచిదా! వేరేవుంటే చెడ్డదా! తల్లివైపు, పెళ్లాంవైపు విధి, ధర్మం అనిపేరెట్టుకుని వాళ్లనిద్దరినీ వొకచోట వుండనిచ్చి పికిలిపిట్టలులాగ కొట్టుగోనిస్తూవుంటే అది విధి ధర్మం నెరవేర్చునున్నట్టా!

నారా:—మరి?

వెంకటే:—మరా. అయితేమీను చెప్తున్నా, నువ్వుకోపు కాబట్టి, వాళ్లిద్దరినీ సుఖపడనియ్యడమే మనకర్తవ్యం. వాళ్లిద్దరూహాయిగా వొకచోట వుంటే సుఖం లేకపోయినప్పుడు యిద్దరినీహాయిగా వొకచోట వుండనియ్యకూడదన్నమాట. పెళ్లాన్ని విడిచిపామ్మనకూడదు కదా. అదికేవలం అన్నిటికీహాయిగా భర్తమీదే ఆధారపడివున్నమనిషి. భార్యాభర్తలిది యెక్కువసంబంధం! భార్య అర్ధశరీరం అన్నారు. అన్నిటికీ యిద్దరూ వొక్కచోటే వుండితీరాలి, మనస్సు మనస్సు కలిసినన్నాళ్లు. మరి తల్లివిషయమా. తల్లికి కొడుక్కి అలాగువిడతియ్యడానికి సాధ్యంకాని సంబంధం యేమీలేదు. తల్లిని వేరేవుండమనడానికి వీలుంది. అన్నిటికీ మనమీదే ఆధారపడినమనిషి కాదు. తన బతుకు తాను బతకవచ్చు. కాబట్టి అటువంటిస్థితిలో భార్యాభర్తల శ్రేయస్సుకోసం తనే ఆలోచించి తల్లి వేరేవుండవలసింది. ఆసంగతి ఆవిడికి తోచి వేరేవుంటుందా మహమంచిమాట. వేరేవుండడా, మనం వేరేవుండేటట్లు చెయ్యాలి. ఆవిణ్ణి యేదో పల్లెటూరులో వుండమని చెప్పు. ఏదో నాలుగైదురూపాయిలు పంపిస్తూవుంటే సరి. ఆపల్లెటూళ్లోనే పడివుంటూ, అంతగా మిన్నుల్ని వచ్చి చూడాలని ఆనిపించుకుంటే యెప్పుడేనా వొకమారు వచ్చి, యేవోమామూలుసామానులుగోళ్లు వుండి చూసి పొమ్మను. స్థిరనివాసంమట్టుకు పల్లెటూరులోనే. ఇదమో్తస్తరుగా చేస్తివా యెంతేనా సుఖపడతావు. ఇదమో్తస్తరుగా చేసి నేను యిప్పుడు యెంతోసుఖంగా వుంటున్నా.

నారా:—అదృష్టవంతుడివికాబట్టి సుఖపడుతున్నావు.

వెంకటే:—నేను చేసినపనే అదృష్టం. అలా విడిపోకుండా కున్నసుకాబట్టే సుఖపడుతున్నా. ఇంక మిరొకటి. ఆస్తులు పాస్తులువున్నవాళ్లు వొకళ్లతో వొకళ్లకి పడకపోతేనేమి వేరేవేరేవుండి సుఖపడుతున్నారు. వాళ్లెంతోమంది వున్నారు. లక్షలకొద్దీ వున్నారంటే నమ్ము.

నారా:—ఎందుకూ, నేనే చూసేను అలాంటివాళ్లని. ఎంతోమంది వున్నారు, ఆమో్తస్తరుగా పరిష్కారంచేసుకుని సుఖపడుతూన్నవాళ్లు.

వెంకటే:—మరి మనలాంటివాళ్లసంగతంటావా? నేను చెప్పనేచెప్పేను యెలాగచెయ్యాలో. నేనలా చేసుకున్నాను. కాబట్టే సుఖపడుతున్నా. నిన్నుకూడా అలాను చేసుకుని సుఖపడమని చెప్తున్నా.

నారా:—నిజమే. నువ్వు చేసినపని చాలాబాసుండయ్యా. నువ్వుచేసినట్టు చేసి చూడవలసిందే. చేసి చూస్తా. దానివల్ల యిగ్గూడవంతా వొదిలిపోతే సుఖపడతాను.

వెంకటే:—తాకు వొదిలిపోయేయి చూసేవా మరి. ఆలాగే నీకున్నూ.

వెంకటే:— కాని దీంట్లో వొకసంగతి వుందిసుమా. విధికి ధర్మానికి పిచ్చిపిచ్చిఅర్థాలు పెట్టుకుని మనిచేస్తే లాభంలేదు. నేను చెపిం దీవిధి, ధర్మంప్రకారమే. బాల్లిద్దరినీ సుఖపెట్టడం మనవిధి. మనం సుఖపడడం మనవిధి. అంచేత బాల్లిద్దరినీ వేరేవేరే వుంచక తప్పదు. విధి, ధర్మానికి వ్యతిరేకంగా నేనూ వెళ్లలేదు. ఆమో స్టరుగా చెయ్యి, మంచిది.

నారా:—బాగానేవుంది నువ్వుచెప్పినమాట. నాకు నచ్చింది. అలాగే చేసిమాస్తా.

వెంకటే:—చేసేవో సుఖపడ్డావో. ఏరట్టూ లేక బతుకుతావు బతికున్నన్నాళ్లూ.

నారా:—అలాగే.

వెంకటే:—మరి నేను వెళ్లొస్తా. వేరేరం వస్తానని యింటి దగ్గిర చెప్పి బయలుదేరేను. వెళ్లొస్తామరి.

నారా:—మంచిదే. నువ్వీ కలుసుకుంటాను.

వెంకటే:—శర, వెళ్లొస్తా. (వెళ్లును.)

(తెరపడును.)

౮-న రంగం

[సాయింత్రం వెంకమ్మ, సుబ్బమ్మ వత్తులుచేసుకుంటూ సాపిట్లో కూచుంటారు]

సుబ్బ:—అమ్మా! నన్నివాళే మావూరు తీసుకుపో. వాడిన్ని మాటలన్నాక నే నుండను, వుండలేను. ఆడబొమనుతనం యేంచేనా చేస్తున్నానుట. తనపెళ్లాన్ని కాల్చుకుతింటున్నానుట.

వెంక:—ఛొనమ్మా! నిజమేతల్లీ! నిన్నెన్ని మాటలేనా ఆనిడేను. అప్పటికి నేనుచెప్పనేచెప్పేను 'నన్నెన్ని మాటలన్నా నేనుపడతాను గాని దాన్ని వొక్కమాటేనా అనవద్దని. కాని వాడు వూరుకుంటాడా? బుద్ధి వుండేకమా! దానివలలో పడిపోయేడు.

సుబ్బ:—నువ్వు పడతావంటే నీధర్మం, నీలలాటలిఖితం అంతేగాని నా కేంవచ్చిందే, నాధర్మంకాలా, వాడన్నమాటలన్నీ పడడానికి. పంచులాంటి నాసంసార మండగా యిక్కడ వుండమే మొచ్చింది నానుటిరాత కాకపోతే. వీడిచేత నానాబాధలూ తినడం నానెత్తిని రాయలేదు దేవుడు ఎప్పుడైతే వాడికీ నాకూ పడలేదో అప్పుడే తెగతెంపులు చేసుకునిపోతాను. నేను నీలాగ యింటిని కుక్కలాగ కనిపెట్టుకు వుంటూనమకున్నావు కమోసు!

వెంక:—నేనుమట్టుకు కుక్కలాగ కనిపెట్టుకు వుంటున్నానుకే. నారాజ్యం నాయిష్టం కాబట్టే యిన్నాళ్లూ వున్నాను. ఈమూడురోజులాయే వాడు నామీద తిరగబడ్డాడు. సరే అయిపోయింది. ఇంతవరకు యెన్నడేనా నామాటకు యెదురాడి యెరుగునా వాడు. నామాట విన్నన్నాళ్లూ అది భయభక్తులతోనే వుండేది. ఇప్పుడో, తాడెక్కిపోయింది.

సుబ్బ:—వాడికి అది మందుపెట్టి లొంగతీసింది. ఆసంగతి నాకు తెలుసు. మరెవ్వరికీ తెలీదు.

వెంక:—నిజమే అయివుండవచ్చు. అది యెంతేనా సాహసురాలు. లేకపోతే వొక్కమాటున గిరుక్కున తిరిగిపోతాడా యిన్నటి దాకా నాఅనుపాజ్ఞలలో వున్నవాడు? దీని కేదో వైద్యం తగల పెట్టించాలి.

సుబ్బ:—ఇంక నిన్ను చగ్గిరికి రానిస్తేగా.

వెంక:—ఆమాట నిజమే. అది బతికున్నన్నాళ్లూ నన్నింక వాడిసగిరికి రానియ్యదు. వాణ్ణి కళ్ల పడనియ్యదు. వాడు సత్తికిక్కిం చుసుంటున్నాడు. అ దెక్కుతూంది.

సుబ్బ:—ఇంకేముందిలే. ఎప్పుడైనే అది సత్తెక్కిందో అప్పుడే అది దిగతొక్కిస్తుంది. అది జప్తాదేవమ్మా! ఎవరికీ తెలీదా సంగతి. ఒకమాటు నాకు కలలో వచ్చి లక్ష్మిదేవి చెప్పింది. ఇలాంటి వంచరికే తెలీవమ్మా. ఎవరో మహాపుణ్యాత్ములంటారు మానేవూ, వాళ్లతో దేవుడు కలలోవచ్చి చెప్తాడు. కలలో తననిజస్వరూపం చూపిస్తాడు. నా కొకమాటు కలలో కనపడి లక్ష్మిదేవి చెప్పింది 'మీయింట్లో జప్తాదేవుంది సుమా, జాగర్త జాగర్త' అని. అప్పుడు నే ననుకున్నాను 'హా! దైవమా! నాలాంటిదాన్ని కాబట్టి నువ్వు నిజంచెప్పి రక్షించేవు. తక్కినవాళ్ల పని అంతేకదా పరమాత్మా' అని. అ ప్పటినుంచీ చానినిసరింది మెలకువగానే వుంటున్నా.

వెంక:—నిజమే, అది జప్తాదేవి అవతారమే. లేకపోతే అత్త గారిని, ఆడబొమనుతని యింత కాల్చుకుతినదు.

సుబ్బ:—అయిందిలే. వాడిసంసారం కూలబడేదినాలు చగ్గిర కొచ్చేయి. ఎందుకనీ, నేను చెప్పడంలేదు, నిజంచెప్తే నిష్ఠూరమని.

వెంక:—నిజమే పిల్లా, నువ్వు చెప్పేవన్నీ నిజమే.

సుబ్బ:—ఛొనుగాని అమ్మా! వాడికి ట్రాన్స్‌ఫర్ అయిపోయిందిశేమిశే?

వెంక:—ఏదో దూరదేశాని కయిపోయిందిట. దేవుడు వాడికి తగినశాస్తి చేసేడు.

సుబ్బ:—నువ్వు వెళతావాయేమిటి అక్కడికి?

వెంక:—నేను వెళ్లేదేమిటి, నామొహం. నాతక్కినయిద్దరి కొడుకులచగ్గిరికీ వెళ్లేదేమిటి. వాళ్లిద్దరూ దూరదేశాల్లో ఒకడు బొంబాయిలోనూ, ఒకడు కలకత్తాలోనూ పడియేడుస్తున్నారనేకదూ వాళ్ల దగ్గిరికి వెళ్లకపోడం. సరే వీడుహూడా దూరమయిపోయేడు. మిమ్మలినందరినీ విడిచిపెట్టి, చుట్టాలని విడిచిపెట్టి, దేశంవిడిచిపెట్టి

వెళ్ళేదేమిటి నామొహం. వాడూ, ఆదీ పోతారు, ముష్టిత్తుకోడానికి. అంతేగాని నేను వెళ్లను.

సుబ్బ:—మంచిపని. అలాచేసేవంటే నిమిషాలమీద బుద్ధొస్తుంది. 'నా' అన్నవాళ్లు లేనికోట వుంటేగాని వాడికి బుద్ధిరాదు.

వెంక:—నిజమే. అప్పుతెచ్చి నా కాళ్లమీదపడి కుమించు, కుమిత్తు, మహాపాతకం చేసేను, తల్లి కింతద్రోహం తెలియకచేసేనని వేడుకుంటాడు. చాపిగడ్డి వాడుతిన్నాక అప్పుకు పోనీగదా బిడ్డడని వూరుకుంటాను.

(నారాయణరావు వచ్చును.)

నారా:—(తల్లితో) ఇదిగో నేను మీరజేశం వెళిపోతున్నాను. బళ్లారి బదిలీఅయింది. నువ్వు నాతో రావడానికి వీలులేదు. అసలు నిన్నెప్పటికీ నాదగ్గిరికి రానియ్యను.

వెంక:—అదివున్నన్నాళ్లూ యెలాగా రాను.

నారా:—అదే నేను కోరేదీ.

వెంక:—నాకు పిండాకుడు దొరక్కపోయిందేమిటి, నీపంచ నుంచేగాని?

నారా:—నా కిన్నిమాటలు పనికిరావు. నేను నీకు నెలకి అయిదురూపాయిలుచొప్పున పంపిస్తూవుంటాను, యెక్కడివుంటే అక్కడివుండు. నాయింటికిమాత్రం రావద్దు. నువ్వు యెన్నడూ నాకొంప తొక్కవద్దు.

వెంక:—ను వ్వసలు కాళ్లమీదపడి బతిమాలుకున్నా నేను రానుగోయి. అలాంటిది నాఅంతట నేనే వస్తానుట్రా. అగిచచ్చే వరకూ యింతే ప్రతిజ్ఞ.

నారా:—ఆదీ నేనూ చచ్చేవరకూ నువ్వు చావనేచావవులే. నా కాసంగతి తెలుసు. మా చావులు చూసేక ప్రాణాలు విడిచి పెడతావు.

వెంక:—దేవుడాయుర్దాయంపోస్తే యెవరేంచెయ్యగలరు? అర్థాయిష్షువెగవలు పోతే పోతారు.

నారా:—'పాపిచిరాయువు' అని వూరికేఅన్నాడుకాదు. నీలాంటి వాళ్లని చూసే అన్నాడు.

వెంక:—నేనుట్రా పాపిని! ఓరిదుర్మార్గుడా! నేను సత్యబుషినిరా. నేను బ్రహ్మబుషినిరా. ఈకాలంలో నాఅంతటివుత్తములు, నాఅంతటిబుషి లేదురా. నీకేంతెలుస్తుంది కుక్కవి. నరకలోకంలో పడవలసినవాడికి నీకు తెలుస్తుందిరా.

నారా:—నాకు తెలియక్కర్లేదు. నాకుతెలియకుండానే వుంచేసే సుఖంగా బతుకుతాను.

(సీతమ్మ, లక్ష్మమ్మ వస్తారు. వెంకమ్మ, సుబ్బమ్మ వెళతారు.)

నారా:—అత్తగారూ!

సీత:—నాయనా!

నారా:—మిమ్మల్ని వొక్కమాటఅడుగుతా చెయ్యండి. మనేరా నాకు బదిలీఅయింది మీరజేశం.

సీత:—నాయనా, బదిలీచెయ్యబడ్డని రాసుకోలేకపోయేనా?

నారా:—నేను తోరే యీబదిలీకి వొప్పుకున్నాను. మాతల్లి దగ్గిరనుంచి కొన్నాళ్లుపాటు యెంతదూరంగావుంటే అంతమంచిదని, అంతసుఖపడతానని కోరుకున్నా. మీరజేశంలో వుంటే అది నావూనేనా తలపెట్టను. నామమ్మమేనా వొక్కడు. ఆసంగతి తెలియడంచేతే మీరజేశంబదిలీకి నేనే వొప్పుకున్నా.

సీత:—మంచిది నాయనా! నీకు మంచిపని యెలాతోస్తే అలాచెయ్యి.

నారా:—నిన్నారా. ఇప్పుడు మీరు చెయ్యవలసిందేమిటంటే, మీపిల్లను యిక్కడినుంచే మీరుతీసుకువెళ్లడం నాకు యిష్టంలేదు. మాఅమ్మ, చెల్లెలూహాడా తనభార్యవంకనాళ్లంటే యిష్టమో, వాళ్లు చెప్పినట్టు చేస్తాడో అని యేడుస్తారు. కనుక వాళ్లు యిష్టపడేదవకుండావుండడానికి మీరు నేను బళ్లారి వెళ్లేక తర్వాత అక్కడికి రండి. అక్కడినుంచి పిల్లని మీరు తీసుకువెళ్లుగాని. రైలు ఖర్చులు నేనే యిచ్చుకుంటాను.

సీత:—రైలుఖర్చుల కేంమునిగిపోయిందిలే బాబు, యింతోటి రైలుఖర్చులు.

నారా:—అలాకాదుకాదు చెబుతున్నా. అలాచేస్తేనే బాగుంటుంది. అంచేత యిక్కడినుంచి మీవూరు ప్రయాణమయి వెళ్లి తర్వాత అక్కడికి రండి. విన్నారా మరి.

సీత:—మంచిది నాయనా! అలాగే చేస్తాను. నీయిష్టంవచ్చి నట్లే చేస్తాను.

(లోపలనుంచి 'అమ్మగారూ' అనిక. 'ఎవరువా'రని సీతమ్మ వెళ్తుంది.)

నారా:—ఏమిరో సమాచారం. మనేవా యేలా పరిష్కార మయిపోయిందో.

లక్ష్మ:—ఏమంది?

నారా:—భేషుగ్గా వదిల్చేసేనా మాతల్లి పీడ.

లక్ష్మ:—మీకు సుఖపడేరోజులు వచ్చేయి.

నారా:—నాకు కాదు నీకు. లేకుంటే యింకా వెనకటిలాగే వుండును అంతా.

లక్ష్మ:—ఊఁ.

నారా:—ఎంట్లో యిప్పు డెంతఆనందంగానేనావుంది.

లక్ష్మ:—ఈంఎకేం, అన్నీ పరిష్కారంచేసుగుంటే.

నారా:—ఏదీ యిలాపెగ్గిరికిరా.

లక్ష్మ:—నెడివాకట్లోనేనా!

నారా:—ముద్దుప తిప్పేయి కే.

లక్ష్మ:—అదేమో బాబో అలారండి (గదిచూపించును.)

నారా:—రమ్మంటే. (లక్ష్మమ్మపారిపోవును) నువ్వన్నమాట నెగ్గించుకున్నావులే. పది.

(వెళ్లును)

(తెరవాలును)

ఉద్యోగ ప్రయత్నము

'అంధకారం'

కామరాజు కృష్ణమూర్తి

(ఇందులో వచ్చువారు:—తండ్రి, తల్లి, కొడుకు, పూజారి, యిద్దరు పురుషులు.)

అంకం ఒకటి—మొదటిసీను

[ఒక గుడిశె. లోపల ఒక నులకమంచం. ఒక తలుపు. లోపల తూర్పువైపున ఒకతాడు కట్టివుంది. ఆత్రాటిమీద చినిగిపోయిన గుడ్డలు. పడమటివైపున ఒకపాయ్యి. ఆపాయ్యిమీద ఒకకుండ. దానిప్రక్కన చిన్నిచిన్ని పిడతలు మూడు వున్నాయి. ఆగుడిశెలో ఒకదీపం మిణుకుమిణుకు అంటుంది. అది ప్రమిదలో వుంది. ఆనులకమంచంపై కొడుకు పడుకొని వుంటాడు. చామనచాయ. తల్లినయస్సు సుమారు ముప్ఫైఏళ్లు. ఒకతరతా మీద నూలుతిస్తున్నది. ప్రక్కన ఏకులు పడివున్నాయి. లోతుకిపోయిన బుగ్గలు, బరువయినకళ్లు. చిక్కుపడిన జుట్టు వెనక చుట్టచుట్టింది కొప్పుమోస్తరు. అప్పుడప్పుడు మంచంవంక చూస్తుంటుంది. ఒక దీర్ఘశ్వాస విడుస్తుంది. కళ్లు మిలమిలలాడి నీటిచుక్కలు క్రిందపడుతాయి. అంతా నిశ్శబ్దం. ఆమెమొహంచూస్తే కష్టజీవి అని తోస్తుంది. అడుగులచప్పుడు వినిపిస్తుంది. తలుపు దభాలున తెరచుకొంటుంది.]

(ప్రవేశం తండ్రి—ఏభయి ఏళ్లు వుంటాయి. మంచి ఒడ్డూపొడవు. చేతిలో ఒకకట్ట. నెత్తిమీద ఒక చినిగిన తలగుడ్డ. పెద్దమీసాలు. నోట్లో పొగాకు. తూలుతూ వుంటాడు.)

ఒసేవు.....(వెకిలినవ్వు).....హి.....
...హి...హి...బువ్వ వండావు...(అని కుండదగ్గరకు వెళ్లి చూస్తాడు. ఏమీవుండదు)...దొంగముండా ...బువ్వ వండకుండా ఏమి చేస్తున్నావు.....

—

తల్లి

(లేచి) గంజికని గూట్లోపెట్టిన డబ్బు ఎత్తుకు పోతే—బువ్వ ఎక్కడనుంచి వస్తుంది అనుకున్నావు: పిల్లోడు యిందాక ఏడ్చిఏడ్చి పడుకున్నాడు.

తండ్రి

(తల్లిదగ్గరకువచ్చి) నామీద దొంగతనాలు కడతావు...నే నేరనుకొన్నావు...హి...హి...నామీద ...దొంగతనాలు కడతావు...ఊ...నామీద. ఎన్నిసార్లు చెప్పినా బుద్ధిలేదు—ఎన్నిసార్లు చెప్పినా (అని తల్లిజుట్టు పట్టుకొని జరాజరా లాగి కొడతాడు.) ఇప్పుడయినా బుద్ధివచ్చిందా? (మళ్లీ తన్నుతాడు. 'అమ్మో' ...'అయ్యో' అని తల్లి కేకలు వేస్తుంది).

కొడుకు

(ఏడుస్తూ లేస్తాడు.) అయ్యా, అమ్మ నెందుకు తెగతాగివచ్చి కొడతావు. (అమ్మదగ్గరకువెళ్లి) అమ్మా ...లేవే (అయ్యో...అయ్యో అనే కేకలు)

తండ్రి

వెధవగాడిదా ... ఏడ్చి — ఏడ్చి పడుకొన్నా పుటగా ... దొంగయేడ్పులు ఎక్కడనేర్చావు ... గూట్లో రెండణాలు తీశావుకదూ ... దొంగవెధవా ... ఎక్కడ పెట్టావో చెప్పు ... (కట్టుతో కొడతాడు. కొడుకు పెద్ద పెట్టున రాగాలు)

కొడుకు

అమ్మోయ్ ... నన్ను అయ్య చంపుతున్నాడు ... అమ్మా ... అమ్మా ... అబ్బా (అని గుడిశెలోనుంచి బయటికి పరుగెత్తుతాడు. తలుపు బార్లా తీసివుంది.)

తండ్రి

నేర్చాడు బయటికి పరుగెత్తటం ... ఈ ముండే నేర్పింది ... వాడ్ని గారాబాలుపెడుతుంది ... ఎందుకన్నా పనికొస్తాడా ... యివన్ని చెడిపోవటానికి ... హి ... హి ... యిదే నేర్పింది (అని రెండుతన్నులు తంతాడు ఆమూలుగుతూన్న తల్లిని.)

తల్లి

రామా ... రామా ... ఎన్నికష్టాలు తెచ్చిపెట్టావురా (ఎక్కి ఎక్కి ఏడుస్తుంది, బాధకు ఓర్వలేక.)

తండ్రి

బువ్వ లేనే లేదు ... ఒక అణా యియ్యి ... బయటికి వెళ్లినస్తా ... యియ్యి ... యిస్తావా లేదా?

తల్లి

వాదగ్గరవుంచే బువ్వే వండిపెట్టేదాన్ని ... ఏమి ... అబ్బా ... లేదు ... రామా!

తండ్రి

లేదు ... లేదూ ... ఆమెళ్లో పుస్తె తెంచి యియ్యి ... నీకెందుకు ... నేను యిచ్చినదేగా ... ఏం ఆలిశ్యం (అని మీదపడి ... అయ్యో — అయ్యో అని ఏడుస్తుంటే తెంచుకొని బయటికి పోతాడు)

తల్లి

(వళ్లు పట్టుకొంటూ — యిటు అటూ సర్దుకొని) ఒరేయి ... నాయ ... నా ... రారా! వే ళయింది ... పడు కొందువుకాని ... నాయనా!

కొడుకు

(తలుపుదగ్గరనుంచి తొంగిచూస్తూ) అమ్మా ... అయ్య బయటికిపొయ్యాడూ? నన్ను తెగకొట్టాడే — అమ్మా నేను పరుగెత్తకపోతే ... నన్ను చంపేశేవాడే అమ్మా ... తెగ్రతాగివచ్చాడు. (లోపలికి వస్తాడు.)

తల్లి

అవునురా! నన్ను నడుములువిరుగకొట్టాడు — రెండు అణాలు తీసుకొన్నావని అంటే. రోజురోజు ఎక్కువయిపోతున్నది త్రాగుడు.

కొడుకు

నాకు నిద్ర వస్తున్నదే అమ్మా (అమ్మకొళ్లిమీద పడుకుని నిద్రపోతాడు. తల్లి కొడుకుబట్లు తడుముతూ వుంటుంది.)

తల్లి

(ఆశ్చర్యముతో) అయ్యో, నీబొడ్డులో ఎక్కడివిరా రెండణాలు (కొడుకు నిద్రపోతూవుండటం చూస్తుంది.) కర్మం! తండ్రి అంతవాడు అవుతాడు కాబోలు. తండ్రికి దొంగతనాలు లేవు. నాప్రారబ్ధకర్మం కాలింది. నాజీవితం అశ్రుధారలతో గడవాల్సిందే. రామా! నీకయినా దయరాదా! నే నేపుపాపం చేశాను? రోజూ నీ ఆలయంలో నిత్యసేవ చేస్తా. నాకొడుకుని, నాకు అలివిఅయిసన్నాట్లు నీపాదాలదగ్గరకు తీసుకొస్తాను. తండ్రీ! నాకొడుకుని కాపాడు. వానిని రక్షించు. (అంటూ ఆవులించి ఒరిగి పడుకుంటుంది.)

గుడిశెముందర వీధి

(ప్రవేశం యిద్దరు పురుషులు)

మొదటిపురుషుడు

రోజు యిదే ఏడ్పుకదా! ఆమహాతల్లి ఏలా ఓర్చుకుంటుందో కదా!

రెండవపురుషుడు

ఏంచేస్తుంది, తెగబ్రతాగి వచ్చి యింకా డబ్బివ్వ మని చావబాదుతుంటే! ఆకొడుకు తండ్రిలాగే తయా రయ్యేటట్టున్నాడు. ఎంత ఓర్పు. ఎంతనిదానం. రోజూ తన్ను లేకదా! మనకీ విసుగు పుడుతున్నది.

(వెళ్లిపోతారు)

•

౨

[రామాలయం. పూరిబయటవున్న అడవిలో వుంది. ఒక పూజారి వుంటాడు. ఆలయంలో దీపం వెలుగుతూ వుంటుంది. జిమ్మని శబ్దం. అడుగులచప్పుడు. దీనాలాపం. నెమ్మదిగా తల్లిప్రవేశిస్తుంది.]

తల్లి

రా...మా! నన్ను ఎంత కష్టపెట్టాలో అంత కష్టపెడుతున్నావు. నాజీవితం నిరర్థకమయింది. ఎంత శరీరకష్టం చేసి సంపాదించినా రెండణాలు రావు. భర్తకు బ్రతాగుడుకు కావాలి ఆడబ్బు. ఇంటిదగ్గర బువ్వకు లేదు డబ్బు. ఇహ పిల్లవాని సంగతి చెప్పక్కరలేదు. వాడిదోవన వాడు తిరుగుతున్నాడు.

పూజారి

(అరవయి దేవుళ్లు వుంటాయి. పంగనామం పెట్టాడు. పెనకాల జుట్టు. దానిలో పువ్వులు. వంటి మీద గంధంపూత.)

అమ్మా, నీఅబ్బాయి ఏడి? ప్రతిరోజు వెంబడి పెట్టుకు వస్తుండేదానివి. నాలుగురోజులనుంచి రావటం లేదు. అయినా పెద్దవాడు అవుతున్నాడులే. చెడ్డ సహ వాసాలు ముదిరాయని విన్నా. నీ వేంచేస్తావు పాపం, ముసలిదానివి!

తల్లి

(కళ్లనీళ్లు కారిపోతూ, యిదివరకు కొడుకు నుంచునే స్థలం చూచి) నాయనా, వీడు పెద్దవాడయి నన్ను వుద్ధరిస్తా డని—వాడు ఏళ్లలో పెద్దవా డవు తున్నకొద్దీ—నాఆశలు పెద్దవయి— నాకష్టాలు గట్టె క్కకపోతాయా అని అనుకొన్నా. ఎన్నిసార్లో వాడ్ని చూసి నాహృదయం పొంగి—ఆరిపోతూన్న నా జీవి తాన్ని నిలుపుకున్నా. నా ఆశలన్నీ వాడిమీద నిలి పాను. కాని... రామా! నాకు గతి ఈరామాలయం, వేరేగతిలేదు. నాకు యిదే శరణాలయం.

పూజారి

అమ్మా, ఎందుకు అంతగా విచారిస్తావు? అయ్యేది కాకమానదు కదా. కొందరిజీవితాలు నిరంతరకష్టా లతో నిండిపోతాయి. అందులో నీజీవితం ఒకటి. నీ కేమయినా సహాయం కావాలంటే నాదగ్గరకు రా. నాకు చేతనయినంతమటుకు సహాయం చేస్తా.

తల్లి

అయ్యా, ఈ ప్రపంచకంలో దయ, కరుణ, జాలి, మృదుత్వమయినపలుకులు అనేవి నేను జన్మించినది మొదలుకొని అనుభవించలేదు; అనుభవించపోను. నా కొడుకు, యింకాకొందరు కలసి దారిదోపిడి చేసి వాళ్లను కొట్టి పాడిచి — ఒకడు చచ్చిపోయ్యాడుట. ఇప్పుడే దోవలో ఎవరోచెప్పకొంటున్నారు—ఆడబ్బు తీసుకొని పారిపోయ్యారుట. దీన్నించి ఏంకష్టాలు ప్రాప్తిస్తాయో తెలియదు.

పూజారి

నీకు తెలియదేమో ననుకొన్నా! తెలిసిందీ. ఎవరుచేశారో ఎవరుచెప్తారు. నీకొడుకు వున్నాడని మటుకు విన్నా. న్యాయాన్యాయములు ఎవరికి తెలు స్తాయి. ఆరాముడే రక్షించాలి.

తల్లి

నిజమేనా నాయనా! సరిపడనివాళ్లు అన్నా రనుకొన్నా. నాలుగు రోజులనుంచి యింటిచాయల రాలేదు. వాళ్లతండ్రి అనలే రావటంలేదు. రామా! రామా! నాకు పుత్రభిక్షం పెట్టవా (అని పెద్దపెట్టున ఏడుస్తుంది.)

పూజారి

కేసు విచారణకు వెళ్దాము. నిన్ను తీసుకొని వెళ్తాను.

తల్లి

ఇంకొక్కడికొడుకు—యిం కొక్కడి విచారణ. నాకొడుకుని చూసేప్రాప్తి లేదు...నాకు చావే శ్రేయస్కరం...నేను ఈకష్టాలు చూడలేను. ఈపుత్రశోకం అనుభవించలేను. నేను చచ్చిపోతే ఈ రామాలయం సమీపంలో ఒక చెట్టుక్రింద పూడ్చివేయించండి. అంతకంటె ఈజీవితంలో నాకు ఆశ లేదు. (వెళ్లిపోతుంది)

౩

వీధి

[ప్రవేశం యిద్దరు పురుషులు]

మొదటి పురుషుడు

విన్నావా ఎంత ఆశ్చర్యం అయినపనో—ఆ ముసలిది, తెలియదటమ్మా—పాపం! ఎప్పుడూ మొగుడు కొడుతూవుంటాడు — ఆమెకొడుకు దారిదోపిడిలో ఒకర్ని చంపేశాట్ట. ఈరోజున కేసు విచారణ అయి ముద్దాయి నేరస్థుడని బుజువయిందట. ఆముసలిదానికి దిక్కెవ్వరు? ఆమె మొగుడా! ఎప్పుడూ తాగడ్రాగి వూళ్లట్టుకొని తిరుగుతూవుంటాడు.

రెండవ పురుషుడు

నేరము బుజువయితే ఉరిశిక్ష అన్నమాటే.

మొదటిపురుషుడు

అన్నమాటే. ఉరిశిక్షవేశారుట. మొద్దులాగు నిలబడ్డాడుట.ఒకవేపు—ఒకవిచారం—ఏమీ లేదుట. ఎంతరాయిగుండె అయితేనేమి—తల్లి కోర్టుకు వచ్చిందిట. వచ్చి శిక్ష వినంగానే 'నాయనా' అని క్రింద పడిపోయిందిట. కోర్టు అంతా గందరగోళం. ఈతల్లి కేక వినేటప్పటికి—ఒకతుపాను వచ్చినట్లు వచ్చింది—ఆ దుఃఖం పొంగిపోయి బావుర్మ ఏడ్వటం మొదలు పెట్టాడు. తల్లి కొడుకు ఒకర్ని ఒకరు కౌగలించుకొని అదే ఏడ్పు, పోలీసులు విడతీసేవరికు. వెళ్లేటప్పుడు 'నీకడుపు చెడపుట్టాను. క్షమించాలి' అన్నాట్ట కొడుకు. నాకుమటుకు ఆముసలిదాన్ని చూస్తే గుండె తరుక్కుపోతుంది.

రెండవ పురుషుడు

ఇంకేముందిరా! ముసలిది చచ్చిపోతుంది. ఎన్ని కష్టాలు అని ఓర్చుకుంటుంది. మంచియిల్లాలు.

మొదటిపురుషుడు

కాని జడ్జిగారు ఒకటిమటుకు చెప్పారుట. 'నావిధి నేను చేశాను. కాని ముద్దాయి నయస్సులో చిన్నవాడవుటచేతను, దుర్జనసహవాసంచేత చెడిపోయినాడు కాబట్టిన్ని, ఉరిశిక్షను యావజ్జీవశిక్షకు మార్చేందుకు సిఫారసు చేస్తాను' అని చెప్పాడుట!

రెండవ పురుషుడు

అది ఎంతవరకు నిజమవుతుందో.

మొదటివాడు

తల్లికిమట్టుకు రోజూ కొడుకునగ్గరకు వెళ్లేందుకు అనుమతి యిచ్చారుట.

రెండవవాడు

ఏముంది—అంతా విచారమేగా. ఉరిశిక్ష ఖాయపడుతే ఏన్నాళ్లు వెళ్లుతుంది. పగవాళ్లకయినా ఆతల్లి కష్టాలు వద్దురా. (వెళ్లిపోతారు)

౪

[రామాలయం. గుళ్లో దీపం. ఆలయముకు యిర వయిగజాలదూరాన వున్న ఒకచెట్టుక్రింద తల్లి పడుకొని వుంటుంది. మూలుగుతూ ఆవేదన పడుతూఉంటుంది. కళ్లనీళ్లు కారిపోతూ ఉంటాయి.]

తల్లి

నాయనా! నేను నిన్ను చూడలేనురా. నా వల్లు నాస్వాధీనం కావటం లేదు తండ్రీ! రోజూవచ్చే అమ్మ రాలేదని ఎంత దుఃఖిస్తున్నావో—పాపం. ఆ పూజారిని పంపాను, నేను రాలేనని చెప్పమని. మంచి



బాలామంటపము

S. S. S.

తల్లి, బిడ్డ
(కాశ్మీరము)

V. R. C.

ఉదారస్వభావుడు. దిక్కు-లేనివారికి దేవుడే దిక్కు. ఎన్నాళ్లని భరించేది ఈకష్టాలు. ఈ పాడు కృశించి పోయినశరీరాన్ని ఎప్పుడు విడిచిపోతాడు ఈజీవుడు. రామా! నాప్రాణం తీసుకొని నాకొడుకుని రక్షించు తండ్రీ. వాడిప్రాణాలు కాపాడు రామయ్యతండ్రీ! చిన్నప్పటినుంచీ పెంచి పెద్దచేసిన వాత్సల్యం చంపుకో లేకుండావున్నాను రామా! నాప్రాణాలు నీ కర్పిస్తాను. (అడుగులచప్పుడు. పూజారిప్రవేశం. చేతులు చాచి లేపుబోతుంది తల్లి. కాని క్రింద తూలిపడిపోతుంది.) అయ్యా!...నా తండ్రి—నాపిచ్చితండ్రి—నాయనా— ఏంచెప్పాడు. దేవుడిలాగా నీవు కనుపించావు. నాదుఃఖ యాత్రలో నీవు నిలబడ్డావు సహాయంగా— చెప్పు— త్వరగా నాయనా!

పూజారి

ఏముంది. నీవు రాలేదని జైలుకొట్టు అంతా తిరుగుతున్నాడు. మాటలు తడబడుతున్నాయి. రేపు వస్తే వస్తాయిట ఆర్డర్లు యావజ్జీవశిక్షవేశామని...రాక పోతే...ఎల్లుండి.

తల్లి

(ఆదుర్దాతో) అంతవరకు వచ్చింది—రామా! నేను ఈకష్టాలు చూడలేను. నేను యింక బ్రతకను. నాకు దడగావుంది. ఆయాసం ఎక్కువగా వుంది. (రొప్పుతూ) మానాయన—ఏలావున్నాడు.

పూజారి

ఏలావుంటాడు. మొహం అంతా పీక్కు-నిపోయి ఎంతముసలివాడులాగున్నాడమ్మా! తల అంతా నెరసి పోయింది—ఒకపదిరోజులలో. మనస్సులో ఆందోళన ఎంతపని చేస్తుంది. ఆ...ఆ...యిది ఏమిటి (పడిపో తున్న తల్లిని పట్టుకుని తల ఒళ్లో పెట్టుకొని కూర్చుం టాడు.)

తల్లి

ఉ....ఊ....నాకు శ్వాస...తిరగటం లేదు. దా...హం...నాకొడుకు...ఉరి...శిక్షా...ఏలా భరి ...స్తావు....తండ్రీ....రామా....నీకు ఒప్పచెప్పా.... పోతున్నా...రా...మా. (కళ్లు తేలవేస్తుంది...గురక. పూజారి గబగబ ఆలయంలోకి పోయి అర్చనజలం ఒకతులసిదళం తీసుకొనివచ్చి తల్లినోటిలో పోసి, తులసి దళం నోటిలో పెడతాడు. తల్లి కళ్లు మూస్తుంది.)

పూజారి

(లేచి) ఎంతభక్తురాలు. మహా పతివ్రత. భర్త మాటకు కొట్టినా తిట్టినా ఎదురాడలేదు. మహాసాధ్వి. పుత్రశోకంతో మరణించింది. రామునిసేవ చేయనిరోజు లేదు. ఇటువంటి భక్తాగ్రేసరులు—ఏకులం అయితే మటుకు ఏమి—వున్నారుకాబట్టే భూదేవి మ్రోయ కలుగుచున్నది. లేకపోతే పాపాలతో భూమి క్రుంగి పోయ్యేది. రామా! ఈమె నీపాదసన్నిధికి చేరుకొన్నది. ఈమెఆత్మకు శాంతి చేకూర్చుము.

(ప్రవేశం యిరువురు పురుషులు. శవంవంక చూచి)

మొదటివాడు

తల్లి చనిపోయిందా! ఎంతవార్త. ఈమెను తెలి యనివాళ్లు ఈగ్రామంలో లేరు. ఎన్నికష్టాలు భరిం చింది. ఈమె కొడుకునకు ఉరిశిక్ష తప్పించారుటగా! తల్లి ఆకబురుకూడా వినలేదా. ఎంతకష్టం...

రెండవపురుషుడు

ఈమెకు యిచ్చటనే సమాధిచేయించాలి. నేను డబ్బుయిస్తాను. ఒక చలువరాతిపయిన "తల్లి...సాధ్వి ...భక్తురాలు....పతివ్రత..... పుత్రశోకమున చని పోయెను" అని చెక్కిస్తాను.

పూజారి

అంతకంటేనా...మీరు ఉదారస్వభావులు.

మొదటిపురుషుడు

మంచిఉద్దేశ్యం. (అందరూ వెళ్లిపోతారు.)

※

[ఒక ముసలివ్యక్తి ప్రవేశం. తలఅంతా నెరసి పోయింది. పెరిగినగడ్డం. చిరిగిపోయినవస్త్రాలు. చేతిలో

ఒకకట్ట. జడలుకట్టి జుట్టు మొహంమీద పడుతోంది. వెట్టిచూపులు చూస్తున్నాడు. ఇటూఅటూ చూస్తున్నాడు. ఆవీధివెంబడి నడుస్తున్నాడు. వీధులన్నీ తిరుగుతాడు. ఆ గుడిశెవంక చూశాడు. తాను చిన్నప్పుడు గంతులు వేశినగుడిశె. కంటివెంబడి అశ్రుధారలు కారుతున్నాయి. కాశేపు అక్కడ నిలబడి తిరిగి ప్రయాణం సాగించాడు—చిన్నప్పుడు తనబాల్యస్నేహితుల గృహాలవంక చూస్తూ. జనం పోతూవుంటారు వీధివెంబడి. కాని ఎవరూ మాట్లాడించరు. మొహం చూచి తెలియనట్లు వెళ్లిపోతారు. కాల్వలుకట్టి కంటివెంబడి నీరుకారుతున్నయి. ఒకనిట్టూర్పువిడిచి పూరిబయటవున్న రామాలయందగ్గరకు వస్తాడు. రెండుచేతులు జోడించి నమస్కరిస్తాడు. పూజారి ఆశ్చర్యంతో చూస్తూవుంటాడు—ఎవరా యిది అని. ఈవ్యక్తి రామాలయంసమీపంలోవున్న సమాధి, ఆవృత్తం చూస్తాడు. ఆ చలువరాయిమీద లిఖించినవి చదివి "అబ్బా! పాపిని—పాపిని" అంటూ తల బాదుకొని హృదయం పగిలేట్టు విలపిస్తాడు. ప్రతిమవలె నిలబడిపోయినాడు రెండునిముషాలు. తిరిగి పయనం సాగించి ఆవూరిప్రక్కన వున్న నదీతీరం దగ్గరకు వెళ్తాడు. జలం ప్రవహిస్తూవుంటుంది. చీకటులు పడుతున్నాయి. పక్షులకోలాహలములు తప్ప వేరే శబ్దములు లేవు. ఆగట్టుమీద కూర్చుంటాడు. కాసేపు కూర్చుని క్రిందకు ఒదిగి పడుకొని చేతులు వెనక్కి జాచుతాడు. ఒకశరీరం తగులుతుంది. లేచి కూర్చుంటాడు.]

కొడుకు

ఎవరది (అని ఆశరీరంవంక చూస్తాడు. శరీరం కదలి, తలయెత్తి కొడుకువంక చూస్తాడు. అది ప్రాణాగి పడియున్న తండ్రి. ఒకర్ని ఒకరు గుర్తిస్తారు. యిద్దరు లేచి నుంచుంటారు.)

తండ్రి

నీవా....దూరంగా....వుండు... పాపివి...దొంగవి...యింకా బ్రతికివున్నావా... (అంటూ చేతిలో ఉన్న కట్టెతో కొడుకుతలమీద కొడుతాడు. కొడుకు ముందరికి వస్తున్నాడు. ఇంకోదెబ్బ వేస్తాడు. కొడుకు తండ్రిమీదవురికి క్రిందపడవేసి గొంతుపట్టుకొని పిసుకుతాడు. తండ్రి చేతులు వ్రేలవేసి నెత్తురు-కక్కి ప్రాణం విడుస్తాడు.)

కొడుకు

అబ్బా...నాతల పగిలింది...నావళ్లు తూలిపోతున్నది. మంచినీళ్లు తాగాలి... (అని నదిలో దిగి నీళ్లు త్రాగటానికి ముందరికి వంగి తూలిపోతాడు నదిలోనికి. నదినుంచి గుటకలువేసినశబ్దం. అంతా అంధకారం.)

భావయుగము

కుందుర్తి నరసింహారావు

వింటివా? సుఖస్వప్నపుష్పితము లైన
అడవితీగెలు మనత్రోవ కడ్డువచ్చె;
అర్ధరాత్రసంగీతమోహ్రవంతి
అడ్డుపరచెను తీవయిల్లాండ్ర సొగసు.

కేకిసలుగొట్టు, పడమటి కెంపుగిరుల
పరచియుంచిన లేయెండపరుపుమీద
నిదురకన్నుల నిసుగైన నిండునెలను
లేచిరమ్మని తల్లి లాలింపలేదు.

చెలి, ముఖస్నిగ్ధ పర్యంకసీమలందు
ప్రాతతెన్నుల కలవాటుపడిన మనము
కోమలీలోచనవిషాదకుంచితములు
నవ్యహృదయపథాలలో నడచుకొట్లు?

ఆరిపోయెను గగనవింధ్యాద్రిగుహాల
మిణుగురుల ప్రోవు వెలిగించు మేలుకొలుపు;
పూరిపోయెను మోహసంబంధమధుర
ప్రాక్తనవిషాదసంశయప్రణయపథము.

భావపురుషప్రపంచక ప్రాంగణమున
అగరువత్తులు వెలిగించినట్టి నీవు
చెలి, చిరంతనవిషదృశ్యమలిన మైన
తులువకనుగవ నీచేత తుడిచిపొమ్ము.

కట్టుకొన్న పాపాల శంఖారవంబు
హోరుమని కర్ణపుటములలో రుతించు:
తెచ్చుకొన్న శత్రువుల సాధించలేక
బధిరత నటించుచున్నాను పరులముందు.

తూరుపుమొగాన పొడిచిన తోకచుక్క—
అందుకొనియె ప్రతీచీలతాంగికేలు:
ఇతరతారకలటు పరుగెత్తబోయి
మాయమయ్యెను రోదసీమధ్యమందె.

జర్జరితలతికా భుజస్కంధమందు
వచ్చిపడె స్వీయసంతానభార మొకటి,
పారలౌకిక చింతానిబద్ధగగన
వాయునిర్మితశిర మట్టె వాల్చవలసె.

తొలుత నాయింట పగడాల తోరణాలు,
ముంగిటను మల్లెమొగ్గలే ముగ్గులయ్యె:
ఇపుడు నే నిల్లువాకిలి యెల్ల వీడి
అడవితీగెల నీడలో ఆడుకొందు.

'నవ్యయుగసృష్టి యింక నెన్నాళ్లుపట్టు,
మానవులకు రెక్కలువచ్చు మార్గ మేది?'
అనుచు నన్నేల ప్రశ్నింతువయ్య నీవు?
యువకుడా, అది నీచేత నున్న దేమొ—

మబ్బుసడిలేని యీమధుమాససమయ
విపినవిశ్వబ్ధ సౌందర్యవీథులందు
కోకిలాంగన తన గొంతుకోసికొనును
పట్టపగ లింటియుడురాజు పగలబడగ.

చెలి చెలీ, ముగ్ధగాతమోసికతభూమి
త్రోవతప్పితి, నను వీడి తొలగిపోకు:
వెనుక నదులెల్ల ప్రౌఢలై వెంటవచ్చి
త్రోవ చూపించెడివి మాకు లేవు నేడు.

శిథిలశృంగారసౌధవాసిని యొకర్తు
ప్రియవియోగచింతాభరవివశ యగుచు
నేటి చంద్రుని గని, కట్టుబొట్టు విడిచి,
ప్రియుని మారుగ వానిపై ప్రేమగురిసె.

పుప్పొడివిదిర్చిన గులాబిమొగ్గ విరిసి
తన యశస్సు జగాల నింపినది నగుచు;
మూసికొనియున్న గన్నేరుమొగ్గసొమ్ము
దాచుకొనెసంచు పొగడెను తాత నచ్చి.

రక్తరాగాట్టహాసముద్రావికాసి
పశ్చిమాశాకుమారుని పైడిడాలు
నిమిసమున ఋక్షగణరంధ్రనిలయమగుట
చెప్పకేచెప్ప నీనాటి చిత్తశుద్ధి.

లెమ్ము, పూదండ సవరించుకొమ్ము, చెలియ
వాడిపోయె నీయుద్యానవసములెల్ల
మన ప్రబంధములో! పేదవాడనైన
నేను తేలేను నందనోద్యాననిధులు.

నీవు రమ్మంక, విరహపాండిత్యబధిర
గహనరోదన విషకర్మకాండ విడిచి:
క్షణయ మొదవక యెట్టులో బ్రదుకవచ్చు,
పట్టెడన్నము నేడు కావలయుగాదె?

పసరుపిందెల గొరికిన పక్కిరేడు
నటకుజచ్ఛాయలో మేను వాల్చియున్న
తీర్థసేవకు డితని కాతిథ్యమిచ్చె,
దినకరాతపమున బోవు మనల విడిచి.

చెలి, యిదే, లేతయుసిరిక చెట్టుకొనల
వగరుపిందెలపై ఈగ వ్రాలలేను,
నిసుగు లాచాయలకు బోవనేర్వలేదు:
ఈయనుభవజ్ఞు లేల లెక్కింతు రిట్లు?

విమతసహిత చింతాభగ్న విప్రలంభ
జనిత తాపానలజ్వాల చల్లబడగ
మలయపవనుడు దిగిచిన మంచుతెరల
మన తొలిపథాల పెన్నెల మరుగుపడియె.

నికటదేశచరస్నేహశకటములకు
పెండిజండాలు గట్టిన వింధ్యశిఖరి
తనకు దూరమైపోనున్నతరిని వాని
రజతగతి లాగికొని వట్టిరాళ్లు చూపె.

లేచిర మ్మింక, పెంపుడులేడినోసట
బూట్టు పెట్టుకాలము దాటిపోయె నిపుడు;
సరసికెరటాల దిరుగు చందురుని జూచి
తామరాకంత కన్నులు తడుపు నిదియె.

మంచికో చెడ్డకో త్రోవ మారిపోయె:
వెలిసినది నూత్న దేవతా విగ్రహమని
త్రోవ కడ్డమువచ్చిన తొలగిపోతి,
కానిచో, కాదె ఘోరసంగ్రామ మపుడె?

వీడిపోలేక యేడ్చుచున్నాడు తరణి
ప్రాగమృతభాండమునకు కరంబు సాచి,
పొడుచు రిక్కల తూరుపు ముసిముసినగు
పగులువారిన దానిమ్మపండువోలె.

మోహితుడనైతి, చెలి, భవన్ముఖతలస్థ
తరళమధుపాత్ర గని! దయార్ద్రివు, నిజమ్ము,
నీవె క్రోలుము మధువెల్ల, నేటినుండి
పాత్ర నానోటి కందించి బ్రదుకనిమ్ము.

మోసగించుచున్నది కనుల్ మూసి తిగిచి
మానసస్థల వింతరూపాలు మరుగుపడగ,
భిదుర మీ, మెరపో అనిపించుచున్న
మొగిలు ముత్తైదువులచేతి ముద్దుబిడ్డ.

కళవళించెడు మనగుండ్లకమ్మదరుల
పొదలమాటున బెబ్బులి పొంచియుండె,
నిన్ను గని వెరగందిన వన్నమాట!
ఏల, లేకున్న, దాగుట యేడ్చుటయును?

రజనిశిరమున నవరత్నరాశి గురిసి
బేలతనము నటించిన పిన్నవాడు
ఆమె తలవాల్చువేళ మోహాంధు డగుచు
సోయగము వాయుచున్నాడు, చూచిపొమ్ము.

పగలు గడచినగాని సంపెగలు పూచి
మగలుగావు శిరోజంపు నిగనిగలకు;
చెలి, ముడిచికొమ్ము, నిగళవిచ్చిన్నమైన
దానిపై వచ్చిపడునో యేకానిపూలు!

వినుము, రిపుదుర్గగోపురధ్వనితగగన
హాసవిన్యాసచరమఘంటారవంబు
జననిపగడాల మొగసాలచాయ నిలిచి
విని తెలిసికొమ్ము నిదురకు వేళ యెపుడో!

అభిసారిక

శిరోమణి, సన్నిధానము సూర్యనారాయణశాస్త్రి

మైమఱచి నిద్రగొన్న సమస్తజంతు
వితతిహృదయబిలంబుల వెలికివచ్చి
మసలెడు తమశ్చయంబన దెసలనెల్లఁ
గటికచీఁకట్లు కార్కొని క్రమ్ముకొనియె.

పడకగది వీడి మెలమెల్ల గడియఁదీసి
తలుపుఁ జీమకు దోమకుం దెలియరాక
తనదు వలపులరాయని, ధనపుమూటఁ
గొల్లగొన నేగుచున్నది కొమ్మ యెపుడు.

తన్నుఁ జూచియుఁ జూడకయున్నపగిదిఁ
బ్రకృతియెల్లఁ దటస్థభావము వహింప
బయలుపడనీక తన నడవడి నొకింత
మింటఁ జుక్కలగమి యొక్కకంటఁ గావ.

తనదు ముఖచంద్రు వెలుఁగుమొత్తంబు లంధ
తమసముల నొత్తగించుచు దారిఁదెలుప
మలయమారుతములు దన కొలువుకత్తె
లట్లు నలువంకలం జుట్టి యనుసరింప.

హృదయ మాశంసితంబైన మదనకేళి
కలన నానందసాంద్రంబుగా లయింపఁ
బాదములు తొట్రిలంబడఁ బైట జాఱ
నవశభావంబు నొంది యాయువతి నడచి.

మెలిక తిరుగుళ్ల సందుగొందులను దాఁటి
కాలిబాటను బాదలును జేలు గడచి
పంటచెఱువుకెలంకునఁ బాడువడ్డ
గుడిని నిద్రించు బుద్ధునిఁ దడవి తాఁకె.

తాఁకుటయు లేచి కూర్చుండి తత్పరమతిఁ
బుణ్యనామసంకీర్తనంబును జలుపుచు
ధర్మసూక్తముల్ చదువుచుఁ దరుణయోగి
శిష్య విభ్రాంతి నాపైపైఁ జేయివైచె.

అతని గాత్రసంస్పృష్టిమహాత్వమేమొ?
మదనకేళీప్రసంగంబుమాకు మఱచి
శిష్యగాఁ గొని దీక్ష నొసంగ వేఁడ
నప్రయత్నంబుగా వ్రాలి యడుగులందు.

తల్లి—బిడ్డ

ఉభయభాషాప్రవీణ, మిన్నికంటి గురునాథశర్మ

ప్రణయమనుచుఁ గూర్మియనుచు రాగమనుచు - వలపటంచుఁ గన్నీటి తర్పణమటంచు
హార్దమనుచుఁ బల్కునవెల్ల స్వార్థపరము - లోకమ్ తల్లిప్రేమంబె యత్యుత్తమంబు.

నాకనుంగవ గిట్టునం దొట్టు నీర మయ్యువిదశోకాబ్ధి కర్ధోదయంబు
నాబోసినోటి చిర్నగవుసొం పామెమొగముచందురునకు రాకాగమంబు
నా వచ్చిరాని ప్రన్ననిపల్కుఁజా లామె జానుగుంగవకు రసాయనంబు
నామెయి నాఁచికొన్న యలంతిబాద యాయమధైర్యశాఖికి నశనిపాత
మస్మదీయపాదోల్లస ద్ధైవనూపు-రోదితఝుళంఝుళన్నినాదోల్బణంబు

ఆ మెమేనికిఁ బులకవర్షాగమంబు - జననివాత్సల్య మెంత ప్రశస్యతమము!

ఇది చేయందగు, నిద్ది చేయఁదగ ది ట్లీకార్యముం జేయఁగ
ల్గ, దిటుల్ చేసినఁ గల్గుఁ గీడని యెఱుంగఁలేని పొగండు న
న్నదిరా వేగనులం గనుంగొనుచు నెం దావంత యూవంతయేఁ
గదుర్ఁరాని తెఱంగున న్మనిచె వేడ్కఁ దల్లి ప్రైవంబెకా.

ఏను దిన్నఁచో గట్టునఁ దాను ప్రేంచు - నే నలంకృతుండను గాఁగఁ దాను మురియు
నేను బాధితుండనుగాఁగఁ దాను గుందు - నేను సుఖపడ నానంద మెనయుఁ దాను
వింతయైనదిగద తల్లి ప్రేమవృత్తి.

నాకుఁ బెట్టికాని యూకె భుజింపదు - తాను దినక నోటిలోనిదైనఁ
దీసి నాకుఁ బెట్టి తృప్తిసెందును దల్లి - కడుపుఁదీపికంటెఁ గడుపు దీపె?

నాయారోగ్యము నాసౌ-ఖ్యాయతి నే నెఱుఁగకున్నయప్పుడు నా కె
న్నో యుపచారములు మురిసి - చేయుచుఁ బెంచినది తల్లి చెల్లదె పొగడఁగ!

తన కందమైన రవణము-లను బెట్టుం దనకు మెప్పలంగొల్పు దుకూ
లనికాయము గట్టుఁ సాగ-సు నెఱుంగని నాకుఁ దల్లి శుద్ధప్రేమ.

పగవాఁడైనను బాలుం-డుగదాయని తాను దినియెడు పదార్థం బే
పగిదినో పెట్టును మాకు నొ-నఁగునట్టులఁ దల్లిగుణము శంసయొనర్తు.

ఘుమ్మున కమ్మతెమ్మెర బుగులొక్కొన నప్పుడు కాఁగు నావునా
జ్యమ్మున దొప్పదోఁగి మృదువై చవులూరెడి రాజనాల య
న్నమ్మును బల్మి నాదు వదనంబున నించుచు బుజ్జగించుచున్
సమ్మతి మ్రింగఁజేసెడిని సాధ్వి మదంబ యదెంతప్రేమయో!

చూచినవెల్ల బెట్టు మనుచున్ హఠమూని పదాల కడ్డమై
రాచుకపోవు గొంతు పెనుఅంతులఁ జింతిలుచుండఁ జంకలో
వైచుక యశ్రులాలలను బాపుచు నేడ్వకుమంచు నాయభీ
ష్టాచరణంబునం బొదలు నమ్మకమాగుణ మేఁ దలంచెదన్.

తీయనిపండో ఖాద్యమొ యెదే భుజియింపుమటంచు నెవ్వరే
నీయఁగ మాకు నిర్వురకు నేఁ ద్రుటి నాయది మ్రింగివైచి పై
నాయమఁ జూడ నామె దరహాసముమై నను జేరి నాయనా,
యీయది తిన్మటంచుఁ దనదిచ్చెడిఁ దల్లి యదెంతప్రేమయో?

అల్లరి చేయుచునుండఁగ - మెల్లఁగ నను జేరి నగుచు మేనునిమురు చీ
'పిల్లఁడు' కృష్ణుఁడు సుమి యను - తల్లిసహానశక్తిప్రేమ తత్త్వము తలఁతున్.

నను జూచి యొరులు రోఁతవ-డినఁ గాంచి సహింపలేదు డెందంబునలై
నను దాఁ దలపోయుద న-ల్లని నాయాకృతిని లాలలఁ జనని తమిన్.

జడకుప్పెలతో వ్రేలా-డెడి జడ ముంగురులపై ముడిఁ గల్కితురా
మెడసొమ్ములు కాల్గజ్జెలు - కడియము లుంగరము లొప్పెఁగా నాశిశుకున్.

నిగనిగలాడు మొగమ్మున ఘుమ్మను నీలపుఁ గస్తురిబొ ట్టిడి క
న్నుఁగవను గ్రహపుఁ గాటుక రేకలు నూల్కొనఁజేసి కరమ్మున నె
మ్మొగ మొకయించుక యెత్తి కనుంగొని బుద్ధి నెటుల్ దలపోయునో న
ల్లగ నొకచుక్కను వామకపోలతలంబున నుంచెడుఁ దల్లి భళీ!

అడుగఁగ నోరులేక నడయాడఁ బదంబులులేక చిత్తమం
దడరిన వస్తు వియ్యది యటంచును జూపఁగఁ గేలులేక చే
డ్పడిన శిశుప్రజంబునకు బ్రహ్మ ఘటించెనో యేడ్వసత్తియం
చెడఁదఁ దలంచుఁగాని యెపుడుం గనరం జన దమ్మ యింతయున్.

పోకిరిబాలురఁ గలిసి యె-వో కొంచెపనుల్ వొనర్పఁ బూడమెడి కినుకన్
'నీకడుపు పండ' యనియెడిఁ - గాక జనని నన్నుఁ దిట్టఁగడఁగద యెపుడున్.

తాఁకునది తప్పునది యే-వీఁకం దెలియంగలేక, విన్నఁదనంబున్
శోకం బభీష్టసిద్ధికి - సాకుగ శైశవము జాలె సౌఖ్యాంబుధిలో.

నెడుగుగూళ్ళో? చెఱుపట్టియొ కుం-దుఁడో బంతియొ పుట్టచెండో దొరయాటయొ దాఁ
గుడుమూఁతయొ బిళ్లాటయొ - యొడలుచెమటలోయ నాడుచుండుం, బిదపన్.

ఇంటికి నక్కుచు రా నొక-కంటం గనిపెట్టి నానగా రెజీగిన-చోఁ
దంటా లుభయులకును నీ - వింటనె చదువుకొన కిట్టు లేగుదువటరా!

వేళాపాళా లేదా?- కూళలతోఁ గలిసి యాడుకొనుటయె యిఁకఁ బా
ఠాలను జదువుట యెప్పుడు? - చాలవె యీటవిడుపుదివసంబులు రెండుఁ?

అని తెప్పవడనిచూపునఁ - గనుచు నషట్కర్ణరవముగాఁ బల్కుచు న
క్కున నోత్తి ముంగురులఁ దన - కొనగోళ్లం దువ్వుఁ దల్లి కొండిక నన్నున్.

మీపంతు లేల రాలే - దాపద్యం బనుచుఁ గినుక నఱచుచు బాదన్
వాపోవు నిన్నుఁ గని నిలు-పోపునె నాప్రాణ మనుఁ బ్రసూత్తంసంబున్.

ఇచ్చినవాఁడుఁ మఱచిన - నొచ్చెల యేండ్లింతలోన నొట్టవె? వీడుం
బచ్చంగ నున్న నెన్నఁడొ - ముచ్చటగాఁ గనుట యనుచు మురియు జనన్నియున్.

నాపున్నెమ్ముల పంటయు - నీపగిదిం గృతుల వ్రాయు నిటునలుగురిలోఁ
జూపట్టు మిన్నవై యని - చూపు శుభోదర్క-మునను జొనుపుఁ గనికవిన్.

పౌరాణికకథాప్రపంచంబు వినిపించెఁ బ్రతిదినంబును నుగ్గుఁబాలతోడ
భక్తిప్రబోధ మాసక్తిఁ గావించెను బాటించుచును లాలిపాటతోడ
నీతులుగఱపె మేల్చేతలఁ జేయ నొప్పెడురీతి జోకొట్టునడులతోడ
ఆశ్రమాచారధర్మాళి బోధించె సంప్రీతి బోర్కాడించు క్రియలతోడ
భళి! యుదాత్తాదులం బల్కు పద్ధతులు గడుం గఱపె నాకు వెన్నఁబెట్టుటలతోడ
నస్మదీయ భావ్యభివృద్ధి కన్నియిన్ని-యనఁగరాని యిడుమ లందె నమ్మగారు.

తలిదండ్రులు పేదఱికము-వలనం బాదవడుచున్నఁ బాటింపక ని
చ్చలుఁ జూచినవెల్లం గా-వలయు ననుచుఁ బోరుపెట్టు బాల్య మ్మరిగెన్.

ప్రొద్దున నేడ్చుచు లేవ - న్నిద్దుర, తత్క్షణమ చెంత నిలిచి పిలుచుచున్
ముద్దిడి కేలంగొని య-క్కద్దకొనెడిఁ దల్లి నన్ను నాసుఖ మరిగెన్.

అన్నము దిని చని నాయీ - డున్న సఖులతోడఁ గూడి యుల్లాసమునన్
వెన్నెలకుప్పల నాడుచుఁ - గన్నమ్మకు ముదముఁగూర్చు కాల మ్మరిగెన్.

అవి చిన్ననాఁటి సుఖములు - నవుదేఱెడిమోముతో జనని త్రచ్చుచుఁబాల్
నవనీతము మీఁగడపెరు - గవశ్య మిడి కొసరికొసరి యన్నము వెట్టున్.

అయ్యవి యెన్నటి మాటలొ - క్రయ్యం ద్రాడుగల బుజ మెరసి వ్రేలెడి యా
కొయ్యపలక దస్తరము - జయ్యనఁ గొని శ్రీకి బడికిఁ జకచక చనుదున్.

అవి చిన్ననాఁటి సుఖములు - రవిపుట్టనికాలమున శిరఃస్నానము మో
ము విభూతి బద్ధపరిధా-తవస్త్ర ముఖలేశు ధ్యానతత్పరత భళీ!

ఇది కష్టం బదిసౌఖ్యం - బిది లే దది యున్న దను వికృతిపొందని నె
మ్మది హాయిగఁ దినతిరిగెడు - నదృష్ట మది బాల్యమందె యరిగెను నాకున్.

కవిశేఖర పండిత కాళ్లకూరి గోపాలరావు గారి

సుప్రసిద్ధాంధ్ర కావ్యములు

సౌందర్యమంజరి –

క్రొత్తగా వెలువడిన యభినవభావకావ్యము; భారతీయసనాతనతత్త్వమును అధునాతనప్రకృతి శాస్త్రవిజ్ఞానమును సమన్వయింప సమకట్టిన యపూర్వగ్రంథము. "శక్త్యుపాసన, భాషోపాసన, రసోపాసన, మన్మథోపాసన" — ఇవి యిందలి ప్రధానాంశములు. డాక్టర్ సర్ యస్. రాధాకృష్ణన్ గారి మున్నుడియు దేశోద్ధారక విశ్వోదాత్త మహాశయ కాగీనాథుని నాగేశ్వరరావుపంతులుగారి కావ్యపరిచయమును విశేషవిషయములు. ఘనమైన కాగితము, ముచ్చటైన యచ్చు, సర్వాంగసుందరమైన సంపుటీకరణము; హస్తభూషణమైన పుస్తకము.

"సౌందర్యమంజరి విశ్వసౌందర్యధ్వనిసుబద్ధ మైన కావ్యము. పాటపాటనందును ధ్వనియుక్త మైన భావ భారసమోహానందము ప్రతిధ్వనించుచున్నది ... గోపాలరావుగారు ప్రాచ్యపాశ్చాత్యసంస్కారములం దనుభవజ్ఞులు, పండితకవులు, రసజ్ఞులు; కావ్యమున ఉభయసంస్కారములను రసమోహానందమందు లగ్నము చేసిరి."—కావ్యపరిచయము

(1 రూపాయ)

వాల్మీకినాటకము –

తస్కరనాయకుడు తాపసకవీంద్రుఁ డగుట, మనఃపరిణామనిరూపక మగు నభినవరూపకము. మద్రాసులోను బైటను పెక్కుసమాజములచే ప్రదర్శింపబడినది.

(1 రూపాయ)

వసంతసేన –

గోల్డస్మిత్తు 'హెర్మిట్టు' ననుసరించిన స్వతంత్ర ఖండకావ్యము. పండితారవుల కవితాశైలీలక్షణము లిందుఁ గల వని వేదము వేంకటరాయశాస్త్రి గారు వ్రాసిరి. తంజనగరము దేవరాజసుధి గారి కావ్యప్రశంస యద్భుతము.

(14 అణాలు)

అపూర్వసంఘసంస్కరణము –

అద్భుత మైన వివిధవిషయకహేళనకావ్యము. కట్టమంచి రామలింగారెడ్డి గారుపోద్ఘాతము వ్రాసిరి; కన్నడ భాషలోనికి కూడ పరివర్తింపఁబడినది.

(12 అణాలు)

నీతికథాసంగ్రహము –

చిన్నచిన్న కథలు; సులభ మైన పద్యములు. సచిత్రము, సటిప్పణము, బాలికాబాలకు లందరును పఠింపఁదగినది

(4 అణాలు)

చంద్రరేఖావిలాపము –

హృచిమంచి జగ్గకవి ప్రణీతము; హాస్యరసప్రబంధరాజము. 'ఈ కృతికి సమమ్ముగా గృతినేకవులును జెప్పఁజాలరిది చిరుచిమ.' తంజనగరము దేవరాజసుధి గారి కృతిప్రశంస యద్భుతము. గోపాలరావు గారు సంస్కరించిన హార్పు.

(14 అణాలు)

స్నానఘట్టము –

అపూర్వ మైన కావ్యచిత్రము. పేరును బట్టియే యిది శృంగారతరంగిణి యని యూహింపఁదగును.

(అచ్చగుచున్నది)

ప్రకాశకులు — శిల్పా డిసోవారు, 4, ఆచారప్పన్ సందు, జార్జిటవును, మదరాసు

గ్రంథములు వెలుకు దొరకు స్థలము — ఆంధ్రపత్రికా కార్యాలయము,

పోస్టు బాక్సు 212, మద్రాసు

ది యిండియన్ మ్యూచుయల్ లైఫ్ అసోసియేషన్ లిమిటెడ్

69, బిగ్ స్ట్రీటు, ట్రిప్లికేన్, మద్రాసు.

The Indian Mutual Life Association Ltd.,

Head Office:—69, Big Street, Triplicane, MADRAS.

అన్నివిషయములందును, మీజీవితభీమాకు ఆదర్శనీయమైన సంస్థ.

నిర్మాణమునందును, లాభములందును, సంస్థయొక్క హక్కుబాధ్యతలయందును, పాలసీదారులకు అన్యోన్య సంబంధము గలది. మొఱటియంచనాయందే ఎక్కువ గణనీయమైన బోనసు ప్రకటింపబడినది.

మిక్కిలి నమ్మకమైనది. ఘనానావారిచే నడుపబడుచు, చుక్కుదనముగల సమర్థనీయులచేత నిర్వహింపబడుచున్నది. అందువలన జీవితభీమావిషయమున ప్రజాసముదాయమునకు నెక్కుడు ప్రయోజనకరముగా నుండుననుట కెట్టిసందియమును లేదు.

"ఇండియన్ మ్యూచుయల్" యొక్క ఏజన్సీ అనగా, ప్రజాసేవము, స్వకీయలాభదాయక మార్గమని తాత్పర్యము ఏజన్సీకి సంబంధించిన వివరములకు వ్రాయుడు:—

జెనరల్ శెక్రటరీ,

69, బిగ్ స్ట్రీటు, ట్రిప్లికేను, మద్రాసు.

వఫ్

కుట్టుయంత్రములు

సోల్ ఏజంట్లు:—

బెల్ అండు కో, లిమిటెడ్

బొంబయి, 2. 21 బ్రాడ్వే, మదరాసు.

కుటుంబములకు, వర్కుపాపులకు, చేతితోను, కాలితోను, ఎలెక్ట్రిక్‌మోటారుతోను, పనిచేయు కుట్టుయంత్రములు గలవు.

అన్ని విషయములందును సర్వాంగశోభితములై యున్నవి. కాయకష్టము, ధనము, కాలము, మిగులును.

చక్కని కుట్టు, నిశ్శబ్దమై మృదువైన యంత్ర చలనము.

ది మాడరన్ హిందూ హోటల్, ఆంధ్రభవన్.



గాలి బాసుగా వచ్చు వసతి, ప్రత్యేక యేర్పాటులు, బ్రాహ్మణులచే తయారగు భోజనములు. సరసము లేట్లు. మంచి వసతులు, ఆవరణ గలవు. వ్యాపారస్థులమలకు, పబ్లిక్ ఆఫీసులకు అతిసమీపము. ప్రొప్రయిటర్:

యు. కే. జనార్దనరావు,

8, చిత్తరన్‌జన్ యవెన్యూ, కలకత్తా.

తంతివిలాసము: "కుకిలర్" ఫోనునెం. 4050, బారాబజార్.

ח ח ב



బ్రాహ్మణాగ్రహారం

పండిత శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి

"ఎవరు వారు?"

"నేను కొండుశ్రేష్ఠిని. చయనులుబాబయ్యలా వుంది."

"అవునురా నాయనా! అంతా క్షేమంగా వున్నారా?"

"నీఆశీర్వచనం. నువ్వు కులాసాగా వచ్చావా?"

"ఆల్టున చీపలేమురా యీమాటు."

"చాలారోజులికి వచ్చావు. ఫాల్గునంలోకామా—"

"అవునవును. పదిమాసాలయింది."

"చెల్లినపని తృప్తిగా—"

"తృప్తన్న తృప్తా? కురిసి పోయాయిరా రూపాయలు. చేట్టు దులిపినట్లే. మహామంచిసంపాదన జరిగిందిరా యీప్రయాణంలోను."

"పునహాసశారాలు చెల్లి ను చ్వెప్పుమా తక్కువ లేలేదు; కాని నిలవమాత్రం చేశావుకాదు."

"దానిసిగ్గోసిన నిలవ. డబ్బా ప్రధానం దర్జాకానీ..... ఇంతకీ; మనిషిని ధనం నిలవచేస్తుందా, ధనాన్ని మనిషి నిలవ చేస్తాడా?"

"అదీ నిజమే."

"ఇంకేం మరీ? ఎప్పుడు కావాలంటే అప్పుడే అవుతుంది సంపాదించేవాడికి నిలవ. పిడికిలి గట్టిగా బిగిస్తేసరీ."

"తలుచుకుంటే నువ్వు నిముషాలమీద వేలు నిలవచేస్తావు."

"అవునుగదా?.....కాని చిల్లుకుండలాగామిగాణ్ణి మట్టంచేసీ దాకా నిలవచెయ్యడంమాట తీసెయ్యి నాదగ్గిర."

"నీపట్టుదల మహాచెడ్డది బాబయ్యా!"

"కాకపోతే వాణ్ణిక బతకనిస్తానుట్రా నేనూ!"

"నీకు కోపంవస్తే అంతే."

"నేను దేశంలోసే లేనుకదా అని కిలకిల్లాడుతున్నాడూ కామోసునేం వాడు?"

"ఇంకేనా శాంతించవూ పెద్దబాబయ్యా?"

"శాంతించమంటావా? శాంతించేపనే చేశాడా వాడూ?"

".....

"నాఅంతర మేం, తనఅంతర మేం? నిండుసభలో తీసి పారేస్తాడా నన్ను? రెండోశాంబూలం యిప్పించడూ నాకూ?"

"నిజానికి వాడు తొందరపడ్డాడు; కానీ—"

"ఇక కానీయెందుకూ మరీ?.....తోటపంపుతనకూ అయి పోయింది కదా? కాంపవేలంపెయ్యడమే తరవాయిగదా? ఇకరంగ సానిబాడవా? చూస్తూవుండు, ఈ దెబ్బతో అది క్రియమే."

"నువ్వు తలుచుకున్నావంటే—"

"తిండికేనా సరిపడ్డ ధాన్యం రావుకదా నామీద కక్షకట్టడ కాడా?"

"

"నాతో విరోధపడ్డాకేనా వాడికి దిగతీత ప్రారంభం?"

"అవును."

"ఆజ్ఞానం వుండాలా అక్కర్లేదా? దీపంమీద పడ్డ కలభం లాగ మాడిపోవాలి; గాని నాతోపోరి—"

"ఇప్పటికేనా వాడికి బుద్ధిరావలసింది."

"ఇంకా రోమేనా వాసుతున్నాడా రోమిటి?"

"వాడి మాటకి జమేమిటి, పద్దేమిటి పోనిస్తు బాబయ్యా!"

"అయిన్నా సంగతేమిటో కాస్త చెబుమా వొరే!"

"చెప్పే దేమిటి పదిమ-ట్లు? ఎవ్వర్తికి తెలవం దేవుందీ?"

"తిరుతున్నాడా యేమిటి?"

"....."

"కవిత్వం అల్లుతున్నాడా?.....ఆమగ్య ఛందస్సేడి ళాడుకామూ భట్రాజుపద్దిళ?"

"వాడిమొఖం. కవిత్వమే?"

"మరేమిట్రో?"

"ఇక మూడోతాంబూలంకూడా ఇప్పించెయ్యమంటు నీకు"

"ఏమో?"

"రెండుతాంబూలాలు మొదటకర్మజ్యేష్ఠులికి వెయ్యమన్నాయి కనక యిక మూడోతాంబూలం విద్యాధికుడికి యెళ్లడం ధర్మమట."

"ఆలాగేం?"

"చాలాబింకంగానే చెబుతున్నాడు కథగ్గు."

"ఆ?"

"ఇంతకీ: కొంపెల్ల వెంకప్ప వాడితో కలిశాడు నువ్వు పెళ్లిన వెల్లాళ్లకి."

"బాగుంది.....ఇది వాడి పురమాయింపే అనుకుంటాను."

"ఇద్దరూ వొక్కమాటమీద—"

"జోగీ జోగీ రాసుకుంటే బూడిపరాలిందిట."

"మహాబాగా చెప్పావు."

"వెంకప్పగాడి బుకుకు మనచేతిలో వుంది."

"ఎలాగా?"

"వాడు బొడ్డుపెరుమాళ్లుశెట్టికి యెనిమిదివందలికి నోటు రాశాడు, యెరుగుదువా?"

"చేండేళ్లు దాటింది."

"శెట్టి యెన్నిమాట్లడిగినా "యిదిగో", "అదిగో" అంటూ వచ్చాడుగాని దమ్మిడీఅయినా వసూలుపెట్టలేదు."

"అయితే?"

"శెట్టి యిక ఆగడు."

"దావా-

"సగంపాయిదా యిస్తే నోటు నాకు ట్రాన్సుఫరుచేస్తా నన్నాడు శెట్టి."

"అదెప్పుడు?"

"ఇక యెల్లాళ్లకి నేను వెడతా ననగానూ."

"ఇక పొలమూ, కొంపాకూడా జప్తన్నమాట."

"ఇక చూసుకో నాప్రతాపం."

"ఇంతకీ జమ యేమాత్రం బాబయ్యా?"

"అంచనాకట్టు."

"సహస్రం."

"ఛా! ఎప్పుడూ లేదూ."

"రెండు—"

"దాన్ని రెండింటు గుణించు."

"అబ్బా!"

"ఏమనుకున్నావు మరీ?"

"అయితే రామదీక్షితులూ, వెంకప్పా చచ్చారన్నమాట."

"వెధవల్ని తిప్పితిప్పి కొడితేనుగాస్తూపుండు.....నువ్వు నాలోవాడవేనా?"

"నాలోవాడివేనాఅంటే నాసంసారంసంగతి నువ్వెరగంది కాదు. ఏరోజున అర్థరూపాయి లేకపోతే ఆరోజున—"

"ఏమంటావు?"

"నాదారిని నన్ను పోనియ్యి."

"నువ్వు దివాన్గిరీ బాగా చేస్తావు. నువ్వు నాపక్షంలో వుంటే తక్కిన నాపనులు ఆగిపోవు."

"నేను పూనుకోవడమే వస్తే ప్రాణం యిచ్చేయ్యగలసిందే. వెధవకృత్రిమం నాచేతకాదు బాబయ్యా!"

"అందుకోసమే—వొక్కకాగితం పారేస్తాను, పుచ్చుకో."

"....."

"ఏమంటావు?"

"....."

"ఆలోచించుకో."

"....."

"ఎన్ని పెళ్లిళ్లూ వొడుగులూ చేయిస్తే రానూ వంద రూపాయలు: ఇంతకీ! నీ కన్ని ఆశ్రమా లుండినా యేడాది కన్ని శుభకార్యాలు తగులుతాయీ పెద్దవీ?"

"భయపడకు."

"కొడతారనీ, తిడతారనీనా?"

"నే నేం తక్కువచెప్పలేదు. మూడుపుట్ల ధాన్యం అన్న మాట."

".....

"గాది బాగుచేయించుకో."

"అలా అన్నావా?"

"అంతే అనుకోకు. యీ పైచాపులు అసమానమైనవి దొరికాయి. నాలుగు—అరడజన నిచ్చేస్తాను, దర్జాగా కట్టుకో."

".....

"నీకొడుక్కి హూడా బట్టలూ, పుస్తకాలూ యిచ్చేస్తా నీయేటికి. ఏం?"

"నువ్వు పేరుపేరువరసని యింటిల్లపాదికీ—"

"ఇక కోడలికిమాత్రం బంతిలో బాలపతుంచెయ్యడం యెందుకూ? వొకపునహాచీర దానిక్కూడా పట్టుకుపో."

"మాఅత్తకేనా యెప్పుడూ యిలాగ సంతోషమెట్టలేదు—"

"వాళ్లమొగుడు. ఏనంటావు మరీ?"

"ఇక తప్పుకుందా?"

"ధీమాగా చెప్పావుకాదు."

"పనిచెయ్యాలా, మాటచెప్పాలా ధీమాగా?"

"అయితే సరే...మధ్యాహ్నం కనపడతావుకామా?"

"రాయవరం వెళ్లాలి వొకకుణం వుండి. అక్కడ నవగ్రహ శాంతి-అర్ధరూపాయేనా మట్టుతుంది."

"పోనియ్యకు."

"పున్నానికి బియ్యం అయిపోతాయంటోంది నీకోడలు."

"కేపే కొలిపించేస్తాను ధాన్యం, కొలగాడితో చెప్పి. వాయిదావేస్తా ననుకున్నావా యేమిటి?"

"అబ్బే. నువ్వు దాచేస్తావనా?"

"మరి వెళ్లు. సాయంత్రం—"

"తప్పకుండానూ."

"గప్‌చిప్."

"వేరే చెప్పాలా?"

"అయితే.....వూళ్లో వున్నట్టేనా?"

"ఎవరూ?...ఆ! ఆ! నిన్న పొద్దున్నే వచ్చింది మేళానికి వెళ్లి. దండిగానే లాక్కొచ్చిందిట యీమాటు. కోనసీమ దోచేసిందని చెప్పుకుంటున్నారు."

"ఆసాధ్యురాలురా ఆదీ.....నేసుకసక లొంగి నమ్మకంగా పడివుంది."

"అవునవును. రామదీక్షితుల్ని నోరెత్తాటప్పటికి విసిరికొట్టింది, మరిచిపోతానా?"

"ఆపరాభవం చాలదుట్రా వాడికీ? నీలాచలా న్నలా నిలపగలిగేడా వాడూ? నన్ను చూసిందంటే పక్కకి అయిపోడూ ఆదీ?"

"నీచేతికి యెముకలేదుకనక."

"చూస్తూ, పాకేసీచోట పారెయ్యాలి. వొక్కమాసం తిరిగానంటే సానికి సంవత్సరంపోషణ. లేకపోతే మర్యాదా నిలుపుకోగలమా?"

"నీశక్తి అలాంటిదే. మరి తోటలోకి వెళ్లి చక్కా వస్తాను."

"పద.....పోనియ్యరా కుర్రాడా బండి. పెద్దవీధికే పోనియ్యి, కరణంగారి యింటిదగ్గిర మళ్లించవచ్చు. చూడూ, వూళ్లోకి వెళ్లాక గాలప్పరుసుమీద వెళ్లాలి సుమా. తెలిసిందా?"

౨

"ఏమట్టుకి వచ్చిందిరా కథా?"

"ఏమట్టుకయితే యేం? నేనేమో తప్పకుండా నెగ్గేస్తాను; కాని మూడురోజులకిందట వూరికి వెళ్లింది."

"ఏవూరూ?"

"రామేశ్వరం."

"ఏమిటో?"

"అదే వచ్చింది చిక్కు."

"చక్రం అడ్డుపడెయ్యలేకపోయావా?"

"కుదిరిందికాదు."

"ఇక ముందుమాట యేమిటి?"

"నేనూ అదే ఆలోచిస్తున్నాను."

"పోనీ, యిదేఅన్నమాట యేమిటి? మరోటి చూడు."

"తీరా, ఫలోన్ముఖం అయినాక యీస్వల్పకారణంకోసం విడిచిపెట్టనా? చేదాయేమిటి? మీరంతా వుండనేవున్నారుకదా మార్గదర్శకులు?"

"మాలాగే వుండాలా నువ్వునూ? అయినా అంతఅశ్రద్ధగా యెందుకున్నావూ?"

"అశ్రద్ధకాదు. వ్యవహారం అంతా వడిదుడుగ్గా వచ్చేసింది."

"ఏమిటదీ?"

"అసలు రామేశ్వరంయాత్ర హఠాత్తుగా—అంటే చూడవేనా లేకుండా తటస్థించింది. సోమిదేవి మేనత్త తనమనుమర్ని తీసుకువెడుతూ దీన్నికూడా పంపిస్తారేమో అని కనిగ్రహంలాగ వచ్చి

ఫడింది. దానితో సోమిదేవి యింత మిత్తుకున్నా భీమన్నశాస్త్రులు మామ పదపదమంటూ పడగెంచేశాడు."

"ఇంకా యిరవై సంవత్సరాలేనా నిండాయో లేదో, అప్పుడే యీపుట్టిమునక యేమిట్రా?"

"మనమతం వోతి వెధవమతంరా. జుట్టుతీసే స్తేమాత్రం గుణం ఘరుతుందా యేమిటి?"

"మరి మీచెల్లెలికి—"

"మంచో చెడ్డో అది పదోనాడే అయిపోయిందికదూ?"

"అదో కప్పదాటు.....సరే, తరవాత?"

"ఎలాగేనా తప్పించేద్దామని రెండురోజులు మహాతిరిగాను; కాని మాట్లాడ్డానికే వీలయిందికాదు."

"ఏం?"

"ఎప్పుడు వెళ్లినా సుందరంగాడు వాకట్లో కూచునివుండే వాడు యములాడిలాగ."

"అదేమిటి?"

"శాకుంతలం పాఠం మొదలుపెట్టాడురా వాడు భీమన్న మామదగ్గిరా."

"వుద్దేశం యేమిట్రో?"

"ముప్ఫయ్యేళ్లు దాటాయిగదా నీకింకా చదువేమిట్రా అని నే నడగ్గా, "సర్వేశ్వరుడి దయవల్ల భుక్తికి లోటు లేకుండా పోయిందిగదా, చదువుకోక యిం కేం చెయ్యనూ" అన్నాడు."

"అంతేనా?"

"అంతే?"

"నీకు పోటీ—"

"ఛఛా! నల్లమద్దితుండులాగ కారునలుపూ వాహ—లాటరీలో పదివేలు రావడంతోటే అందగా డయిపోయాడా యేమిట్రా వాడూ?"

"నలుపైనా వాడి కళ్లల్లో మంచి తేజస్సూ, ఆకర్షణశక్తీ వున్నాయిరా. పైగా నోరువిప్పాడంటే చకచకచక—కిన్నెరలు మోగుతూ ఆకంఠమూ, ఆరాగవరసా—ప్రస్తావన మొదలుపెట్టాడంటే వొకటేధోరణికదా గంటలకొద్దీని? మధ్యమధ్య శ్లోకాలు విడిచిపెడుతూ, చేతులు తిప్పుకుంటూ—అసలు వాడు మాట్లాడితేనే నవరసాలూ వొలికిపోతాయి. అంచేత యెక్కడికి వెళ్లినా పెద్దపెద్ద పండితులతో సరిగ్గా వాడికి సత్కారాలు జరుగుతున్నాయి."

"ఆసత్కారాలకీ, దీనికీ సమ్బంధం యేమిటోయ్?"

"అలా అనకు. అమ్మాణ్ణి చూశావా యెలా యెదిరిస్తోందో వాడికి?"

"అదో పిచ్చిముండ."

"వాణ్ణిచూస్తే చాలామంది ఆడాళ్లు పిచ్చిముండ లైపోతారు."

"అయినా సోమిదేవిదగ్గిరమాత్రం ఆమాట తీసెయ్యి. దాని మనస్సు నామీదే పూర్తిగా లగ్నం అయిపోయింది. ఇక ఆరు మూడైనా అది తిరిగిపోదు. అపలు దాని మనస్సు కదిపినవాణ్ణి నేనే కనక చలించినవెంటనే నామీదే పడిపోయింది దానిచూపు."

"ఎప్పుడేనా—వొక ముద్దేనా?"

"ఇంకా లేదు—కాని అది నాసాత్తే."

"బాగా నమ్మకమే?"

"ఇటు సూర్యుడటు పొడిచినా తిరిగిపోదిక."

"సరేమరీ. నీ కంతధైర్యం వుంటే నేను కాదంటానా? కాని సుందరానికి పెళ్లయింది సుమా!"

"ఏమిట్రో?"

"ఇప్పుడే తెలిసింది నాకు."

"ఎప్పుడు, ఎక్కడి?"

"నిన్నకాక మొన్న సాయంత్రం, చెన్నపట్నంలో."

"తణుకోయి మాచారం అన్నట్లదేమిట్రా?"

"అదో గమ్మత్తు."

"పిల్ల నిచ్చిన అభాగ్యు డెవర్రా?"

"ఇవ్వడమూ, పుచ్చుకోడమూ కాదు, కోరడమూ అంగీకరించడమూనూ."

"అంటే?"

"స్వయంవరం అన్నమాట."

"అంత యేబ్రాసిపిల్ల—"

"పిల్లంటే పిల్ల కాదు. మంచి ముమ్మరంలో వుంది."

"వెధవముండా యేమిట్రా?"

"సరిగ్గా కనిపెట్టావ్."

"చెన్నపట్నంలో అయితే రాయవరం కృష్ణయాజులు గారి అల్లుడు చేసివుంటాడు."

"అదీ అంటే. లేడా లేదు. కానీ—"

"ఇంకేమిటి?"

"పెళ్లిమట్టుకే ఆయన చేశారు."

"బోధపడలేదు."

"మాట పెళ్లిచెయ్యండంటూ పెళ్లికొడుకూ, పెళ్లికూతురూ వచ్చి కోరిదాకా ఆయన యిదేమీ యెరగరట."

"వులిక్కిపడ్డావేం?"

"ఏమీ లేదు...అయితే—"

"ఆంధ్రపత్రికలో దంపతుల ఫోటోకూడా పడింది..... చూడు."

"పేర్లు మానేస్తావేం?"

"పెళ్లికూతురెవరో కనిపెట్టూ, చూస్తాను."

"...ఎక్కడోచూసినట్టుంది.మన ప్రాంతమే అనుకుంటాను."

"బాగా పరకాయించు."

"రామచంద్రపురంలో చూశా నిలాంటి మనిషిని. అయితే ఆమనిషి రాచది; కాని వెధవముండల్ని పెళ్లాడేవాళ్లకి జాతిభేదం అక్కర్లేదేమో."

"అదంతా నీకెందుకోయ్?"

"అయితే యిది చూసిన మనిషిమాత్రం—"

"మాట్లాడిన మనిషికూడా—"

"ఆ! ఆ! ఆసి రంకుముండా! సోమిరా."

"ఈమాటు చదువుకో కిందవున్న విషయం."

".....ఎంతపని చేసిందిరా దంకుముండా?"

"తిట్టకు."

"తిట్టాలా, పాతిపెట్టాలా? నన్ను దగాచేస్తుందా?"

"అదేమీ చెయ్యలేదు నిన్ను."

"నన్నే కాదు, యింకా యెందర్ని మోసంచేసిందో యిలాగ. లేకపోతే మళ్లీ పెళ్లాడ్డానికి సిద్ధపడగలదా?"

"ఇప్పుడీకాదుట్రా మహాపతివ్రత అన్నావూ?"

"ఎవడిమట్టుకి వాడికే పతివ్రత; కాని సుందరంగాడి పని పట్టాలి. ఎంతపని చేశాడూ పాడువెధవా?"

"ఏంచేస్తా వేమిటి?"

"బోలెడుసామ్మతోటీ, వొంటెడు నగలతోటీ లేవతీసుకు పోయాడని భీమన్నమామచేత ఛార్జీ తగిలిపిస్తాను. ముందు వాళ్లిద్దరికీ అరదండాలు వేయిస్తాను మూడునిమిషాలలో."

"లాభంలేదు, వూరుకో."

"ను వ్వూరుకో. నా కడ్డువస్తాడా ఫాజీ?"

"లేవకు. వామాట వినుు. వా డేమీ చెయ్యలేదు నిన్ను."

"అది,కోరికేమాత్రం? గ్రాండంతా నేను ప్రిపేరుచెయ్యగా మధ్యలచచ్చి వాడు తన్నుకుపోతాడా?"

"భాగుంది వాదం!"

"ముందు పత్రిక యిలాతే."

"వుండు. వుళాళ్కొకు. పత్రిక యెందుకూ?"

"భీమన్నమామకి చూపించాలి."

"గుమ్మంలోకి వెళ్లావంటే మొగమ్మీద—తెలిసిందా?"

"ఏం?"

"సోమిదేవి అతనికి వుత్తరం రాసింది."

"ఆ?"

"నువ్వు చేసిన కుట్రలంతా రాసేసింది. నువ్వు చెరపడానికి సిద్ధపడ్డావుట. సుందరాన్ని తానే కోరగా పెళ్లిచేసుకుంటే వొప్పుకుంటానన్నాట్ట వాడు. వా డామాట అన్నాక నీబుద్ధి అంతా బోధపడిందిట దానికి. మద్రాసుస్టేషన్లో తాను జట్టులోనుంచి తప్పించుకుపోవడమూ, సుందరం ఆబండిలోనే జట్టువాళ్లకి తెలవకుండా రావడమూ, తనజట్టువాళ్లు బళ్లు కుదుర్చుకొంటూవుండగా తానూ, సుందరమూ మోటారెక్కి యెగరిపోవడమూ, సుందరం అదివరిళ్ళే రాసివుండడంవల్ల కృష్ణయ్యాజులుగారి అల్లుడు ఆసాయంత్రమే తమకి పెళ్లిచేసెయ్యడమూ—అంతా పూసగుచ్చినట్టు రాసేసింది."

"దానిల్లు వల్లకాడు—"

"అదేం కర్మం? ఇక దానిల్లు బోసతోట అయి కలకళ్లాడుతూవుంటుంది."

"అదీ వొకబుుక్క!"

"బుద్ధి చలించాక అదే నయం."

"అయితే నువ్వుకూడా కానియ్యవోయ్!"

"అది తరవాత ఆలోచించుకుందాం."

"అయినా నే నూరుకోను. వాళ్లని సుఖపడనివ్వను నేను."

"వాళ్లకి పెద్దపెద్దల ఆసరా వుంది. ఎగిసెగిసిపడకు."

"ఏంచెయ్యమంటావురా మరి?"

"కిక్కురుమనకు. ఏమీ యెరగనట్లు—"

"సిద్ధాన్నం తన్నేశాడురా ఛండాలుడు."

"పెట్టిపుట్టాడు వాడు. ఇప్పటిదాకా పెళ్లికాకపోయినా చివరికి నిశ్చేపమూ, నిశ్చేపంలాంటి పెళ్లామూ—"

"పోతూపోతూ నాకూడా బిగించిందిరా దంకుముండ వురీ!"

"కవక చప్పచప్పగా వూరుకో. కాస్తుల్లుమామ కదిపితే "అదే నన్ను కోరింది" అని బుకాయించు."

"సమ్మతిస్తాడా?"

"అయితే నెల్లాళ్లు వూళ్లో వుండకు."

"ఎక్కడికి పోనురా?"

"మండపేట వుండనేవుందికదూ?"

3

"కొప్పవరంనుంచి కబురు వచ్చిందా?"

"ఇప్పుడిప్పుడే. మరుక్కాలవ దాటితా డీపాటికి గుమాస్తా."

"నీమాట పంతులుగారితో నిన్న చాలామారం చెప్పాను. నాతోపాటు నలుగురికీ ముట్టచెప్పించాలని చూస్తానుగాని నామట్టుకే చూసుకోను నేను."

"నుంచునే మాట్లాడుతున్నావు."

"స్నానాని కిప్పటికే అలస్యం అయిపోయింది. అల్లుడు కూడా వచ్చాడు రాకరాకా."

".వొక్కతీణం."

".....చాపెందుకోయ్?"

"వుందికాదూ?"

"....."

"అయితే యెవరెవరి కేర్పరిచావు?"

"నాకు, నీకు, సీతాపతిశాస్త్రికి, సుబ్బావధానికి, రామభద్ర చయనులికి—"

"మొన్ననే నాలుగువేలు కొట్టుకువచ్చాడుగదా—"

"అలాకాదు. వాణ్ణికూడా కట్టుకోకపోతే చిక్కులున్నాయి. వాడు నోరుగలవాడు. డబ్బులత్యం లేదు. చేతిలో లేకపోతే నిమిషంలో సంపాదిస్తాడు. పైగా అధికారిప్రాపకం వున్నవాడు."

"నువ్వు కొంచెం లౌక్యం—"

"ఇంతకీ: పెద్దకూతుర్ని మక్కాప్రయాణం తప్పించి రామేశ్వరం తీసుకునెళ్లినందుకు వాడిమీద పంతులుగారికి చాలావిశ్వాసం వుంది కూడాను. పదిమాట్లు చెప్పారు ఆయన వాడిమాట."

"అప్పుకు చేదుమేళాడా యేమిటి వాడు?"

"వచ్చేచోట నువ్వుమాత్రం వొదులుకుంటావా యేమిటి?"

"నామాట కేంగాని, రామదీక్షితులు వొప్పుకో డనుకుంటాను."

"కుర్రకుంక, వాడికేంతెలుసునోయ్, వ్యవహారాలూ?"

"ఇంతకీ: నూరేసీ యేర్పరిచా వేం?"

"అక్కడికే యెక్కువ. సీమవెళ్లా డన్నమాటేగాని సుబ్బారావు కేమేనా అంటిం దనుకున్నావా యేమిటి? బారిష్టరనిపించుకున్నాడు. అంతే. నోరూ వాయీ లేదు. వొక్కళేసు కడవగలడని తోచదు."

"దానితో మనకి పనిలేదు కాచూ?"

"నిజమే. తాలూకామొత్తంమీద సనాతన ధర్మసభకి ప్రెసిడెంటుగా వున్నారు; కనకగాని లేకపోతే రామచంద్రుడు గారు మాత్రం సిద్ధపడతారా యేమిటి కొడుక్కి ప్రాయశ్చిత్తం చేయించడానికి? సుబ్బారావయినా తండ్రి కెదురుచెప్పలేక తల వూపాడు; గాని యిది కాస్తా అయిపోయినతరవాత—అవేమిటే స్టేమన్లో వుంటాయీ? వాట్లలో అయినవీ, కానివీ తినడం మానతాడాయేమిటి రుచిపడ్డాక? మన మామోతాదు గ్రహించవద్దూ? పైగా మనకే ఐదువంద లయినాయి. సంతర్పణకీ, సంభావనకీ మరో మూడువంచలేనా కావాలి. ఆపైని చిల్లర లుంటాయి. లౌక్యులికి కాఫీలూ అవ్వీకూడా పోస్తారుట. సాయంత్రం హరికథా, రాత్రి గొల్లవేషమూ కూడామట. మొత్తానికి సంచీ పూర్తి అవుతుంది."

"సరే మరీ. వచ్చేదుంటే నువ్వుమాత్రం పోనిస్తావా యేమిటి? దీనితో పిల్లవరికిస్తీ చెల్లిపోతుంది కదా?"

"వెంకుసోదెమ్మ చెల్లిస్తుందిలే మార్చికిస్తీ. చెంగపెట్టుకోవ."

"అదికూడా సిద్ధమన్నమాటే?"

"సిద్ధంఅంటే ద్వాదశినా డయిపోవాలి. ఏకాదశివుపవాసమూ ద్వాదశిపారాయణా—అన్నీ కలిసిరావద్దూ? కొడుక్కి శేషావధాని కూతుర్ని చేరమాడుతోంది. వాడుకూడా మొగ్గుతున్నాడు. అంతా చేతే తలోవందా యివ్వడానికి వొప్పుకుంటోం దది."

"శేషిగాడు మొగ్గుతున్నాడంటే ఆశ్చర్యమా? యాభైవేలున్నాయి ముండదగ్గిర. కానిపనిచేస్తేమాత్రం దానికేం పోయిందీ? మేమమ్మా మహామహా చదివేశామని విర్రవీగుతున్నాము; గాని మనలో వొక్కడివగ్గిరా పదివేలేనా లేవు."

"మన దేవతార్చనలే వనకి ఆస్తి. అవి లేకపోతే మనల్ని చూసేవా రెవరోయ్?"

"అదీ నిజమే; కాని దేవతార్చనవంట తాను చేస్తానంటుందేమో వెంకుసోదెమ్మ?"

"అది తప్పదు. లేకపోతే దాని కేంలాభం? మనం స్వయంపాకాలు చేసుకోడానికా యేమిటి అయిదువందలూ, పైఖర్చులూ—"

"దిక్కుమాలినముండ రంగూనుకూడా తనులడిందని చెప్పుకుంటారుగదా, చూస్తూచూస్తూ మాలకూడు తినమా?"

"ఇక అదంతా కట్టిపెట్టు. పంచగవ్యప్రాశన చేశాక—మంత్రాలికి కత్తి వుందంటావా లేదంటావా?"

"లేకపోతే అయిన నూరేసీ కరుకులు గుమ్మరించి మనల్ని బతిమాలుకోడం యెలా వస్తుందీ?"

"ఇంకేం? ఇంతకీ: శంకరాచార్యపీఠం మూలపడిందికనక సరిపోయిందిగాని లేకపోతే మన కేంవుందీ? నాలుగేసి రూపాయలతో తృప్తిపి—"

"అవునవును."

"లోకం యెలా వుందో మనం కొంచెం చూసుకుంటూ వుండాలి. బిగించనూకూడదు; విడిచిపెట్టనూకూడదూ. పదిరూపాయలు చేతిలో పడే వుపాయమే ముఖ్యంగా చూసుకోవాలి."

"శాస్త్రంమాత్రం యేం చెబుతోందీ? శాస్త్రంలో వున్న బండారం అంతా ప్రాయశ్చిత్తాలే కాదూ?"

"అదిగదీ మాట. చాంద్రాయణం చేస్తే అన్నిపాపాలు చెల్లూ. చాంద్రాయణం అంటే?"

"మనకి తలోవందా—"

"అంతే. అంతే. "విత్తశాఠ్యం నకారయే" త్తనికాదూ కారికా? ఎంతచెట్టు కంతగాలి అన్నట్లు నడిపించాలి మనం."

"అవును...అయితే సుబ్బలక్ష్మి రామభద్రచయనులు వెన కాళ్ళల తిరుగుతోందిట యేమిటోయ్?"

"నిజమే. ప్రస్తుతం తోడికోడలు తెచ్చిన మనోవ్యర్థిదావాలో పనిచేసిపెట్టమనిమాత్రమే. కాకపోయినా, ముప్పయ్యేళ్లు నీనుసు. ఏదోయేమవుస్తుంది పోనిద్దూ."

"వూరంతా చుట్టబెట్టేలా వున్నాడు వాడు."

"పోనీ తోడికోడలిపక్షం నువ్వు కాసుకో."

"నా కక్కర్లేదుసుమా, నన్నిలా పోనియ్యి."

"రామసోదమ్మే చాలు నీకు."

"పామ్మంటే యెన్నివిధాల గొంటినా విడవనంటుం దది. బలవంతాన పామ్మనడానికీ మనస్సాప్పడంలేదు నాకూ. పాపం మాట లనుకోగూడదు. అడుగంటిపోయేసమయంలో నన్ను లేవ తీసిం దదే. విశ్వాసం అంటే దానిదేచెప్పాలి."

"పెట్టిపుట్టావు.....రేపు సోమేశ్వరంలో సదస్యం నిశ్చయమేనా?"

"చల్లపడేటప్పటికి కబురు వస్తుంది."

"తలోరూపాయీ—"

"అయిదుగురికి పిల్లకాసులు- అయిదుగురికి కోనసీమచాపులు, పాతికమందికి రూపాయలు—"

"సెలగోసెలగ. అస లంతమంది పండితులేరోయ్ మన ప్రాంతంలోనూ? అయితే కాసులు—"

"నీకూ నాకూ తప్పదు."

"రామభద్రచయనుల్నికూడా కలుపు."

"ఏం?"

"చెబుతాకాదూ."

"వాడి కూతుర్ని నీమనమడికి—"

"అప్పుడే యెక్కతీశావూ?.....నిశ్చయం కావాలిగదా?"

"ఏమాత్రం?"

"వెయ్యినూటపదహార్లిచ్చి వుభయఖర్చులూ పెట్టుకోవం."

"పోనియ్యాకు."

"జామార్లు కట్టుకోడం తరవాయి. రేపు దశమినాడు స్థిర పరిచాం."

"బాగుంది."

"మరి వెడతా. పదికొండుకాదూ?"

"అదిగో.....సరిగ్గా కొడుతోంది విన్నావా?"

"మీరంతా సంపాదించారోయ్ తలోటీనీ. నాకే శ్రద్ధలేక పోయింది."

"నువ్వు పాతికరూపాయలు మాలాగ గంగలో పోస్తావు టోయ్?"

"గంగలో పాయ్యడానికేంగాని—మరి పోతా."

"పద."

౪

"నువ్వు లక్షచెప్పు, కోటిచెప్పు, నేను మానను."

"నే నెందుకు చెబుతున్నానో కొంచెం ఆలోచించుకో."

"మాశెల్లెలు వెధవ, రజస్వల అయినప్పుడు వాడుచేసిన అల్లరి మరిచిపోయావా? తరవాత దానికి పెళ్లి అయిందనిపించాటప్పటికి నాగడ్డి నేను తిన్నానే?"

"మీనాన్న వాణ్ణి తిప్పలుపెట్టాడు. వాడు మిమ్మల్ని వీథిలో పెట్టాడు."

"ఇంకేం? ఈవిరోధం మాకు తరతరాలనుంచీ వస్తోన్నదే. నేను దాన్ని భంగపరచడం యెందుకూ?"

"అలా కాదు. కాస్త పస్తాయించు."

"బుద్ధిపూర్వకంగా కోడల్ని విషంపెట్టిచంపుతే వాడెక్కడో దేవుడంటూ నన్ను దిగతీస్తావేమిటోయ్?"

"నూతికవచ్చి చచ్చిపోతే విషంపెట్టాడంటా వేమిటి నువ్వూ? రాయచంద్రపురంనుంచి పెద్దడాక్టరు వచ్చి రెండురోజులుయించెక్షన్లు కూడా చేసివుండగా ముందూ వెనకా చూడకుండా గంతులేస్తావేమిటీ? కేసు నిలుస్తుందా?"

"నిలిచీదాకా యెందుకూ? దహనం కాకుండా రెండుపూటలాపుచేస్తే చాలనూ వాడికి ప్రాయశ్చిత్తం?"

"నీమాటమీద మనసుబు బకీరురాసి శవాన్ని అటకాయిస్తాడన్న నమ్మకం యేదీ?"

"లేకపోతే అతన్నిమాత్రం వదిలిపెడతానా నేనూ?"

"నువ్వే మొగాడవు వూళ్లోకల్లానూ. ఇంకెవడికీ యేమీ చేతకాదు. ఏం?"

"ఈవిషయంలోమాత్రం నా కడ్డులేదు."

"వాడిపక్షంలో రామభద్రచయనులుగా రున్నారు, తెలుసునా?"

"వుం-శే?"

"రేపీపాటికి సీసంగతి యింజక్షన్లో పడిపోతుంది. యెగిసెగిసిపడకు."

"పారేస్తాను మగోచ్చోట లెచ్చీం ఆయనే మహా వడ్డీవ్యాపారం చేస్తున్నాడా యేమిటి?"

"అంత చులాగ్గా డబ్బుపుట్టేవాడవు నిన్నగాక మొన్న యెందుకు తిరగరాశావూ నోటూ?"

"విషమప్రశ్నలు వేసి నువ్వు చంపుతా వేమిట్రా ననూ?"

"నిన్ను చంపడంకా దిది, అనవసరపు గొడవల్లో మునిగిపోకుండా లేల్చడం."

"శవం యింకా అవతలికి వెళ్లకుండానే సీకూతుర్ని స్థిరపరుద్దా మనుకుంటున్నట్టున్నావు నువ్వు, ధోరణి చూడగానూ."

"పోనీ, నీకూతురికి మాట్లాడనా?"

"నాకు మరోసమ్మంధం ధోరకదా యేమిటి?"

"నాశే దొరకదు పాపం! అవునా?"

"అయినా నన్ను విడిచిపెట్టేస్తూ."

"పట్టుకున్నానా యేమిటి? ఇక నీయిష్టం వచ్చినట్లు తంటాలుపడు. నడుంగా యిరొష్టంతా నాకెందుకూ?"

"నుంచో.....వోరేయ్! మాట పూర్తికాకుండానే తారకం అంటితే యెలాగరా దానిల్లు వల్లకాడయిలేనూ?"

"నేనవతలికి పోయినా తప్పే?"

"పోయి వూరుకుంటావా యేమిటి నువ్వు? పట్టామడీని తిరగదీస్తావు. మూడువే లివ్వాలి నీకతగాడు. నువ్వు కల్లిర్రచేస్తే కుయిమనలేడు."

"రామభద్రచయనులుగారు యెదుట నిలబడితే మహాపాడి చేస్తావుకాబోలు నువ్వు!"

"నాకు కడుపు మహామండిపోతోందిరా వాణ్ణి తలుచుకుంటేనూ. వొక్కమాటు బదులుతీర్చుకోనివ్వరా!"

"కానియ్యి. నీకడ్డేమిటి? నేను వెళ్లిపోతానన్నానుగానూ?"

"అబ్బా! తడిగుడ్డతో గొంతుకోస్తావురా నువ్వూ!"

"నువ్వే మహాధర్మరాజవు. కదూ?"

"పోనీ, వాడప్పు డలా అల్లరిచెయ్యవచ్చునా?"

"చేశాడుకనకనే నువ్వు బదులుతీర్చుకోవా లనుకుంటున్నావు. అది వొకవిధంగా ధర్మమే; అయితే నువ్వు బదులుతీర్చుకోవాలంటే అవకాశం వుండాలా అక్కర్లేదా? వాడికోడ లిప్పుడు చచ్చిపోయిందంటే అందులో యేమేనా అనుమానాస్పదం వుందా? అలాంటికోడలు మళ్లీ దొరుకుతుందా వాడికి? అది పోయినందుకు ఇంటిల్లపాదీ యెంతగోలపెడుతున్నారో చూశావా నువ్వూ?"

"కనక తప్పకుండా అల్లరిచెయ్యాలి."

"కానియ్యమన్నానుగా నేనూ?"

"నవనాడులూ కుంగదీశావు, కానియ్యమంటున్నావు. కిందమంటపెడుతున్నావు, పైని నీళ్లు చల్లుతున్నావు."

"నీకంతకష్టంగా వుంటే—"

"నుంచో.....పోనీ నాపుక్రోమం పోయే వుపాయం చెప్పు."

"నేను చెప్పింది నీకు నచ్చదు."

"అయినా చూద్దాం....."

"నీకిలాంటి కష్టం వచ్చిందా అని మనస్ఫూర్తిగా పరామర్శ చెయ్యి వాణ్ణి."

"చ-ప్ప-గా వుంది."

"జ్వరితుడికి పంచదార చేదు. పచ్చకామెర్లరోగికి జగత్తంతా పసుపు. అసలు నీజన్మ చప్పనిదీ. నీబుద్ధి చప్పనిదీ. నీహృదయం చప్పనిదీ—"

"ఇక నీదారిని నువ్వు వెళ్లునాయనా! ఇక నేనేమీ చెయ్యనులే."

"వాణ్ణి నువ్వేంచేసినా నాకు పోయా దేమీలేదు. నీకు వొరిగీ దంతకంటే లేదు. కడుపు చించుకుంటే కాళ్లమీద పడుతుంది."

"అది అందరికీ వుండొద్దూ?"

"వుండాలి. లేదు కనకనే యిప్పుడు బ్రాహ్మడంటే కంపు కంపు."

"మాట్లాడితే నువ్వు లెక్చరు మొదలుపెడతావు."

అక్క–, చెల్లెలు
(కాశ్మీరము)

బుడబుడక్క–లవాడు M. K. R.

"తప్పా?.....ఇంతకీ నీచెల్లెలు రజస్వల అయిందని వాడల్లరిచేస్తే నీకు వచ్చిన నష్టం యేమిటి? వెంటనే దానబ్బసమ్మంధం మరోటి వచ్చిందిగాని పెళ్లి ఆగిపోయిందా? పోనీ, నువ్వు మొదట స్థిరపరిచిన కొంకుదురు సమ్మంధం మహాశ్రీయమైనదేమో అంటే ఆపెళ్లి కొడుక్కి పద్దెనిమిదో యేటగదావొడుగయింది? ఈలోపున—"

"చెప్పకురా."

"ఏం? ఇవాళ వెగటుపుట్టిందా?"

"వొరేయ్! ఇక నువ్వు నోరు మూసుకుంటావా లేదా? చీపురు తోడేస్తావేమిటి పిశాచంలాగ?"

"నీకంతకష్టంగా వుంటే పోతానులే."

"ఈ వుపకారానికి వాడు నీకేం చేసినా చెయ్యకచ్చు."

"నేను చేసింది వుపకారం అని నీకు బోధపడినప్పుడు అది వాడికిగాక నీకని తెలవకపోవడం ఆశ్చర్యమే!"

"విన్నారా?"

"ఏమిటి?"

"పోనీ తెలిసిందా?"

"ఏమిట్రా అదీ?"

"ఇవాళ శంకరప్పతండ్రితద్దినం."

"అయితే?"

"నిన్నరాత్రి యెనిమిదింటికి ప్రవేశించాడు పిచ్చాయి మేడ. మళ్లీ యివాళ వంటలయిపోయా యని కబురుమీద కబురువెళ్లగా యిప్పు డిప్పటి కివ్వచ్చా డివతలికి."

"మీరంతా అంతేగామా? ఇప్పటి కుర్రకారుకి మంచీ చెడ్డా యేమేనా వుందా? పుట్టింది బ్రాహ్మణకులం అన్న జ్ఞానం వుందా? వాళ్లని మేళాలకి పెళ్లనివ్వడం లేదుగదా మీరు సరిగ్గానమ్?"

"పెద్దపెద్దలుమాత్రం—"

"పెద్దలేమిటి చిన్న లేమిటి, చెడ్డపని అన్నప్పుడు అందరిదీ తప్పే. కాని వొక్క తేడా వుంది. పెద్దవాళ్లు వూరుమాటుమణ కుక్కుండా వాళ్లయింటికి వెళ్లరు. తెల్లవారితే అక్కడ వుండరు. వ్రతం పాడుచేసుకుంటున్నారు; గాని వాళ్లకులం చెరుపుకోవడం లేదు. మీకు ఆహారపానాలు సాధారణంగా అక్కడేకదా?"

"అదే నేను చెప్పవచ్చేది."

"మాకు తెలవం దేమిటి?"

"ఇది వినాలి."

"కానియ్యి, పోయిం దేమిటి? ఇదివరకి విన్నవాళ్లకంటే చెడ్డది వుండదు."

"బోగందాని చేతి కాఫీ తాగివచ్చాడు వాడు."

"ఇంకా?"

"వుప్మాకూడా తినేవుంటాడు."

"నువ్వు చూడలేదన్నమాట."

"మీ రిలా అంటారని నాకు తెలుసు."

"ఏమనాలో?"

"అలా చేసినవా ళ్లందరికీ సమానంగా గడ్డిపెట్టరేం?"

"రుజు వేదీ?"

"నేను చెప్పేనదంతా అరణ్యరోదనమే?"

"నువ్వు చూశావా?"

"ఆ."

"మరి తినేవుంటా డన్నావేం?"

"అదిమాత్రం నేను చూడలేదు."

"కాఫీ పుచ్చుకోడం—"

"కళ్లారా చూశాను.మా మేడవసారాలోమంచంటే స్పష్టంగా కనపడుతుంది."

"ఏంజరిగిందో చెప్పు."

"పిచ్చాయితల్లి, వాళ్లు కూచునివున్న గదిలోనుంచి రెండు కండిక ప్పలు తెచ్చి వసారాలో కడిగింది."

"అయితే?"

"వొకటి వాడు తాగిందీ, వొకటి అది తాగిందీనీ."

"పోరా!"

"పోనీ, పిచ్చాయి తమలపాకుల చిలకలు వాడినోటి కందిస్తూ వుంటే నేను చూశానండీ!"

"వాడు పట్టే వేస్తాడుకాదూ?"

"....."

"అది నల్లమందులాంటిది. తద్దినం అయేది, చివరికి శ్రాద్ధం అయేది అలవాటయినవాడు మానలేడు."

"ఏమంటారు మీరూ?"

"ఏం వుందీ?"

"మరి నేను సుభద్రాచలం యింటో సగ్గుబియ్యపుపరమాన్నం పుచ్చుకుంటే మీరంత తర్జనభర్జన చేశా రెందుకూ ఆవేళా?"

"నువ్వు ఆపని చేశావుకనక."

"మరి వాడు?"

"సాక్ష్యం?"

"ప్రతీఅక్షరానికీ సాక్ష్యం కావాలంటే సాధ్యమా?"

"లేకపోతే మేమేంచెయ్యమనూ? నువ్వు కోడిగుడ్లు తిన్నావంటాడు వాడు వచ్చి. తగినంత నిదర్శనం లేకుండా నమ్మకలసిందేనా?"

"....."

"....."

"నిదర్శనంవున్నవిషాడా మీరు వదిలేస్తున్నారు అనేకసంగతులు."

"ఏమిటేమిటి?"

"చెప్పమంటారా?"

"ఒకటి....."

"....."

"పోనీ రెండు....."

"....."

"నాలిక కదలదేం?"

"....."

"చెవలవాజమ్మా! నోటికివచ్చినట్లల్లా వేల్తావూ?"

"....."

"వాడూ నువ్వూ యెక్కడో పోటీలు తగులడ్డారు. అక్కడ గుడ్డిగవ్వకి మారలేకపోయావు. ఇలా వేస్తున్నావు యెత్తు."

"..... ....."

"అనవసరపు గొడవల్లో దిగక వొళ్లు తెలిసి మసులుకో."

"సీతప్పహతుడు బ్రూణహత్య చేసిందా లేదా మొన్న మొన్న? రామచంద్రుడుహతుడు రంగూన్‌దారి పట్టిందా లేదా? జోగన్నశాస్త్రి మనమరాలు అత్తింటోనూ కాకుండా, పుట్టింటోనూ కాకుండా—వారంరోజులు మాయమైపోయిందా లేదా? నాగావధానులుగారి శంధన్న మాలపాలికాపుకి గడ్డిమో పెత్తాడా లేదా?"

"సాక్ష్యం. సాక్ష్యం. పాడిమాటలు పనికిరావు నాకు."

"అలా అయితే: రంగూనులో నాలుగేళ్లు జమాబందీ చేసి వచ్చిన వెంకుసోడెమ్మయింటో మీరంతా దేవతార్చన చేశారా లేదా?"

"దానినాలిక తెగ్గొల్చాం. పంచగవ్యాలు పడపోశాం—"

"తలోవందా కొట్టారు."

"అదా నీయేడుపు?...మా కా శాహతు వుంది. మా కాఅధికారంవుంది.మా కాప్రామాణికత్వంవుంది. తప్పుచేసినవాళ్లని శిక్షిస్తాం. పశ్చాత్తాపపడ్డవాళ్లని ప్రాయశ్చిత్తంచేసి వుద్ధరిస్తాం."

"వెళ్లండీ మీనీతులూ మీరూనూ."

"మేం కదలం. మేం చలించం. నువ్వు వెళ్లవలసిందే శీఘ్రంగానూ."

"హు."

"పుండాఖోరా! నువ్వు మహాశిష్టాదిసురుపులా యేడుస్తావు .....వీళ్లంతా వొక్కతాటిమీదే వున్నారు. అప్రాచ్యులు."

"ఎక్కణ్ణుంచోయ్?"

"పిచ్చాయియింటోనుంచి వస్తున్నాను. సూర్యనారాయణ సోమయాజులుగారి శంకరప్ప—"

"అవునట. ఇప్పుడే చెప్పాడు భాగన్న."

"నిజంచెబుతావా లేదా అని నిలవతీస్తే కాఫీపుచ్చుకోడం నిజమే అండి."

"ఇలా వుంది బ్రాహ్మణ్యం."

"ఏమిటి చెయ్యడం?"

"తద్దినం పెట్టాడు. అంతకే సంతోషిద్దాం మనం."

"కాస్తకాస్త మగ్గమగ్గ టూకలేస్తూ వుండకపోతే—"

"చయనం చేసినవాడవు నువ్వే వేశ్యాలోలుడవై యున్నావు గదా—?"

"వొదిలేద్దాం ఆ ప్రస్తావన."

"ఏం? ఎందుకు వొదిలెయ్యాలీ?"

"నీకిప్పుడు అవసరం లేదుకనక."

"చాలామూరం వెళ్లింది ఆమాట—ఇక కట్టిపెట్టు."

"ఏం? ఎందుకు కట్టిపెట్టాలీ?"

"....."

"....."

"ఇంకేవీ లేవాయేమిటి చెప్పుకోవలసినసంగతులు?"

"ఇవి కాకపోలేగాదూ?"

"అన్నీ వుడిగినవాడితో ఆ ప్రస్తావన లేమిటి పోనిస్తూ."

"అలాగేం?.....పోనీ, జ్ఞాపకంవస్తే యెంతబాధ కలుగుతుందో పాపం! వెడతాను."

"సాయంత్రం వోమాటు కనపడు."

"ఆ."

"పునూరుమంటూ వస్తున్నావు."

"కాచ్చేశాడు."

"ఆ?"

"పైగా ఖర్చులుకూడా ముదరాయిచ్చుకోవాలిట."

"అయ్యో!"

"మిమ్మల్ని నమ్ముకున్నాను--"

"నే నేమేనా అసందర్భాలు చెప్పానా?"

"రామరామా! మీ రెలా చెప్పాలో అలా చెప్పారు. నాకోసం మీరు మొదణ్ణుంచి చివరదాకా శుద్ధాబద్ధాలు చెప్పారు.--"

"నువ్వుకనక. తెలిసిందా? మరొక డిలా చెప్పనుంటే గుమ్మంలోకి రానివ్వకపోదును."

"అవునవును. నేనెరగనూ? మాఅమ్మ బతికివున్నంతకాలమూ మావ్యవహారాలు మీరే దిద్దారు. తరవాత మామామగారు పూనుకోడం చేత నైతేనేమి--"

"ఏమైతేయేమిలే."

"చెప్పవచ్చిం దేమిటంటే? మీ రేమీ లోటుచెయ్యలేదు; కాని--"

"నన్ను బాగా--అంటే నేను చయనం చెయ్యకమే కాకుండా గొప్పచిద్వాంసుణ్ణనీ, కర్మిష్ఠినని, ప్రామాణికుణ్ణనీ బాగా యెరుగును. పొగడుతాడు. ఇంటో కొత్తకుండతడుపుకుంటే నేను వెళ్లాలి. నాసాత్యమేనా మంజూరుచెయ్యకుండా--"

"వొక్క సంగతి విన్నాను."

"ఏమని?"

"కనకాచలం వొకరాత్రి మకాంవేసిందని తెలిసింది--"

"అలా చెప్పు."

"రామభద్రచయనులుగారు పురమాయించారుట. పాతిక రూపాయ లిచ్చాట్ట వెంకటేశం దానికి."

"జులాయితనంవుంది మనిషిదగ్గిర. సందేహం లేదు. మున్సబీ అయినాక హెచ్చుకూడా అయిందిట. పోనీ నువ్వుకూడా పంపలేక పోయావా యేవెంకటాచలాన్నేనా?"

"తీర్పు చెప్పింతరవాత తెలిసింది. ఇంతకీ: కొండుశ్రౌతి నిలువునా దగాచేశాడు."

"నేను చెప్పలేదూ వాడు రామభద్రచయనులుశాలూకు మనిషనీ?"

"ఎంతచమత్కారపు రాకడ వచ్చాడో చూశారా? దస్తూరీతన దేబ్బ; కాని సొమ్మివ్వడం తాను చూడలేదుట. తనచేత నోటురాయించి, తనయెడమ సాక్షిసంతకాలుచేయించి నోటు నాచేతి కిచ్చి వెంకటేశం నాతోకూడా మాయింటికొని వచ్చాడుట.తన కంతే తెలుసుట."

"సాక్షులుకూడా బాగా దగా చేశారు."

"రాధాకృష్ణమూర్తి కొంతవరకు బాగానే చెప్పాడు గాని-"

"వాడి మొగం. నువ్వన్నీ రూపాయలే యిచ్చాననగా వాడు కొన్ని నోట్లుకూడా యిచ్చావన్నాడు. ఇక సుందరప్ప సరేసరి!"

"రామభద్రచయనులుగారు నామీద యింతకక్ష కడతారను కోలేదు. చివుకుల రామదీక్షితులునిబట్టి నన్ను దిబ్బచేశాడాయన."

"అసలు తొమ్మిదివందలా?"

"ఫాయిదాతో సహకొండువందల యిరవై దాటాయి. వెయ్యి న్నూటపదహార్లు--"

"పెద్దదెబ్బ సీకు."

"రామదీక్షితులు మంచి వ్యవహారత అనుకున్నాను; గాని-"

"అధికారి గడ్డితింటే వాడేం చేస్తాడు పాపం?"

"కొండుశ్రౌతి నాదగ్గిర గడ్డిమేసి-"

"తరవాత వాడిదగ్గిర గుగ్గిళ్లు మేశాడు. ఇటూ అటూ కూడా కొట్టేడు వాడు. గుండెలు తీసినబంటు."

"సూరపరాజుగారిమీదకూడా దావా పడెయ్యాలి. చయనులు గారు దానిలోకూడా--"

"పూనుకుంటాడు. తప్పదు. పోనీ నువ్వు అతగాణ్ణి ఆశ్రయించ రాదూ?"

"ఆశ్రయిస్తే రామదీక్షితులుమీద దావా పడెయ్యాలి. లేక పోతే నోటు ఆయనికి ట్రాన్సఫరు చెయ్యాలి. ఇందులో యేం చేసినా వాడికి కైదే."

"అదీ నిజమే."

"ఆయన కోటిరెడ్డికికూడా రాయబారాలు పంపుతున్నారుట. కానిరోజులు వచ్చిపడ్డాయి. కన్ను పొడుచుకున్నా డబ్బుపుట్టక ప్రతివాడూ ఏకోళ్ళో, అబద్ధాలకోళ్ళో సిద్ధపడుతున్నాడు. అసలికికూడా ఆశవుండేటట్లు కనపడదు."

"భూమి కొనెయ్యరా అంటే విన్నావా?"

"శనిగాడు నెత్తిమీద కూచున్నాడు. ఏం చెయ్యనూ?"

"అప్పీలు చేస్తావా లేదా?"

"మానడం యెలాగా?"

"ఈమాటు ప్లీడర్ని నేను కుదురుస్తాను. నువ్వు లొందర పడకు."

"అలాగే."

"ఏమంటాడు?"

"వినిపించుకుంటేనా ఏమేనా అనడానికీ మానడానికీనీ?"

" ....."

"కొన్ని కొన్ని చిక్కులు చూపించాను. చివరికి భయ పెట్టాను."

"ఏమనీ?"

"దావాపడితే చాలా నష్టం అనీ, పైగా అప్రతిష్ఠ అనీ."

" ....."

"ఏంచేసినా వొకటేమాట. "అది నాపిల్లాంకాదు. దాన్ని నేను కోరలేదు. నే నంగీకరించలేదు. నా కేమీ తెలవనివయస్సులో మూవాళ్లు చేసినదానికి నేను బాధ్యుణ్ణికాను—"

"ఎవరుట బాధ్యులు?"

"తల్లీ తండ్రినిట. ఇవతల మీరుట. మీ అమ్మాయిమ్మకూడా అలాంటి అధికారమే వుందిట. మళ్లీ పెళ్లాడవచ్చుట!"

"వాడికి ఘటశ్రాద్ధంకూడా చెయ్యవచ్చా?"

"....."

"గొప్పవిద్వాంసు డవుతాడని యింగ్లండు పంపిస్తే పశువై వచ్చాడు. బోలెడుసొమ్ము—"

"అవునట. ఆమాటకూడా వాడేచెప్పాడు. తనకోసం మీ రెంత ఖర్చుపెట్టారో అంతటికీ ప్రస్తుతం నోటు రాసియిస్తాడుట. తరవాత రెండేళ్లలో అడాపైసలతో తీర్చేస్తాడుట."

"ఆ?"

"ఎంతనేర్పూ ప్రేమ, ప్రేమ—మరోమాట లేదు. ప్రేమ కలగనిపోట పెళ్లేమిటుంటాను. వధూవరు లిష్టపడి పెళ్లి చేసుకోవాలి; గాని మధ్య మీరంతా యెవ రన్నాడు."

"పోనీ వొకపని చెయ్యమనలేకపోయావా?"

"ఏమి టది?"

"మాపిల్లతో స్నేహం చెయ్యమను. త నిక్కడికి వచ్చినా సంతోషమే. దాన్ని తనదగ్గిరికి పంపమన్నా సంతోషమే. మా కేమీ అభ్యంతరంలేదు. ప్రేమ కుదురుతుందా, ఏలుకోవచ్చు. అవసరమైతే తనయిష్టంవచ్చినపద్ధతిలో మళ్లీ పెళ్లి చేసుకోవచ్చు. ప్రేమ కుదరకూ? మాపిల్ల మాయింటోనే వుండిపోతుంది. ఇంకేమీ మాట్లాడము. ఆదీ, మేమూ మాకర్మానికి యేడుస్తూపడివుంటాము."

"ఇంత ఆలోచన తోచలేదు నాకు; కాని మరొకవిధంగా చెప్పాను."

"ఎలాగ?"

"దాన్ని రహస్యంగా మాయింటికి తీసుకువస్తాను. మీ రిద్దరూ మాట్లాడుకోండి, నచ్చి నీకు దానిమీద ప్రేమకలిగితే తీసుకు వెళ్లు. లేకపోతే మానెయ్యి— "

"ఏమంటాడు?"

"చదువుకాని మూఢురాలితో స్నేహం యేమిటిట!"

"తనచదువు యిలా తగులడుతోంది...పోనీ, వాహాతుర్ని ప్రేమించవద్దు. దాన్ని తనపెళ్లాంగా భావించవద్దు, పెళ్లాంగా చూడ వద్దు. తనయింటికి తీసుకుపోతే చాలు. దానిపనులు చేయించుకుంటూ అయినా తనదగ్గిర వుండనిస్తే చాలని యేడుస్తాం దది. తాను మరొక పోరసాన్ని పెళ్లాడినా సంతోషమే."

"అదీ చెప్పాను, అంతబ్రౌదార్యం వుండేవాడి కిలాంటిబుద్ధి యెందుకు పుడుతుందీ?"

"ఏం చెప్పాడు?"

"నీవాహాతుర్ని వాడు ఇటీవల చూడలేదుట; కాని అందం గానే వుండవచ్చుట. కనక దాన్ని తనయింటో అట్టే పెట్టుకుంటే సెలో, రెణ్లెల్లో చూసేటప్పటికి తనమనస్సు చలించవచ్చుట. దాని మీద తనకి మోహం కలగవచ్చుట. అది పెరిగిపోవచ్చుట. స్వాధీనం కాకపోవచ్చుట. దాంతో కొన్నిసంవత్సరాలు ఆజంజాటాలో పడి వుండిపోవలసివస్తుందిట. అది వోపట్టాన వదలదుట. ఈసంఘటనవల్ల తనకిక పెళ్లి కాదుట. యావజ్జీవమూ యీ మూఢురాలితో వుసూరు మంటూ కడపవలసివస్తుందిట. సుఖం వుండదుట. ఆనందం వుండదుట. శాంతి వుండదుట. తన అమూల్యజీవితం దుఃఖభాజన మైపోతుందిట!"

"అబ్బా!"

"ఎంత గడుసుతనంగా— "

"ఇంతకీ: ఈతప్పంతా నాది. "

" ..... "

"చిన్నతనంలో చురుగ్గా వుండడం చూసి నేనే యింగ్లీషులో ప్రవేశపెట్టమని సలహాచెప్పాను. తరవాత ఆస్తి తక్కువైనా పిల్ల నిచ్చాను. ప్రొఫెసర్లంతా మంచి తెలివైనవాడని పొగడితే యింగ్లండు పంపించాను. సొమ్మూ పోయింది, దిమ్మా పట్టింది."

" ....."

"నేను చేసినదానికి శిక్షకూడా నాకే అయితే బాగుండిపోను. మా అమ్మాయి గొంతుకోసినట్టయింది. దాన్నిచూస్తే కడుపు చెరువై పోతోంది."

"పైవాళ్లే చూడలేకుండా వున్నారు."

"ఇంకోటిచూడూ. ప్రేమ ప్రేమ అంటూ అంత గుంజు కుంటాడు గదా? నిజంగా ప్రేమవున్నవాడయితే యింత మొండి కెత్తగలడా? ప్రేమ హృదయాన్ని మృదువుపరుస్తుందా, రాయిగా చేస్తుందా? తాను ప్రేమకలవాడే అయితే వాహాతురుస్థితికి జాలి కలక్కుండా వుంటుందా?"

"నిజమే. ప్రేమవున్నచోట యింత కాఠిన్యంవుండడం అసహజం."

"కనక వాడికి నిజంగా ప్రేమించడం తెలవదు. ఎవర్తిమీదో కన్నువేశాడు. అది వీణ్ణి యింకా లక్ష్యపెట్టడంలేదు. దాన్ని మరిచి పోలేడు. దీన్ని సుఖపడనివ్వడు. ఇలాంటివాళ్లకి చివరి కాలంటిగతి పడుతుందో యెరుగుదువా?"

"ఆశ్చర్యమూ?"

"ఇలాచూస్తే బ్రాహ్మణలక్షణమా లేదు. అలాచూస్తే ప్రేమికుని లక్షణమూ లేదు. చివరికి మనిషి అనికూడా చెప్పడానికివీల్లేదు."

"ఇంతకీ: ఇంగ్లీషు మన గొంతుకోస్తోంది."

"అది తెలివితక్కువమాట. ఆచారాల్లోనూ, నడతలోనూ భేదం కలిగించవచ్చు. ధర్మంలోనూ, నీతిలోనూ కొత్తదారి తొక్కించవచ్చు. హిందువుగా పుట్టినవాణ్ణి క్రిస్టియనుగా మారిస్తే మార్చవచ్చు; గాని పెళ్లామనీ, బిడ్డలనీ, సంసారమనీ తెలవకుండా చేస్తుందా యింగ్లీషు?"

"ఏమో! నాకు—"

"అలాకాదు; కాని వొక తెలివితక్కువపనిమాత్రంచేస్తున్నాం మనం. ఇంగ్లీషు చదువుకున్నవాళ్లకి ఆడాళ్లుకూడా చదువుకోవాలని వుంటుంది. మనం మొగపిల్లలికి యింగ్లీషుచెప్పించి వూరుకుంటున్నాం గాని ఆడపిల్లలిక్కూడా చెప్పిస్తే యీ కుర్రకారుగోల చప్పగా తుదురుతుంది."

"అది మరీ—"

"చివరికంటా విను. ఇంగ్లీషు మొగపిల్లలికి పడమటిమూపు కలిగిస్తోంది. ఆడపిల్లల చూపు తూర్పుకే వుండిపోతోంది. దీనితో—"

"కాని ఆడపిల్లలికికూడా యింగ్లీషు అలవాటుచేస్తే మన సంప్రదాయాలు నిమిషంలో గంగలో కలుస్తాయి."

"అది నిజమే; కాని యీవుప్పెనచూశేవా?"

"ఏంచెయ్యడానికీ తోచదు."

"కానియ్యి. ఇంకా యెంతకాలం యిలా యేడవాలోమాపిల్ల. వొక్కపిల్ల. పైగా వజ్రపుతునక. ఎన్నిముచ్చట్లు తీర్చుకోవాలని ఆశపడ్డామురా దీనిమూలంగానూ? ఎంతవిఘాతం....."

"అదేమిట్రా?"

"....."

"ఛా! ఆడదానిలాగ—"

"ఆడదానికేగాని మొగాడికి దుఃఖం వుండదూ? పదిమోదీర్లు తెల్లాయి. దాన్ని చూస్తూ యెలాగ భరించడం? దానికి గతి ప్రేమిటి? పుట్టిల్లో వొకభాధ అత్తవదులుతున్నాం. అప్పుడే పోయి వుంటే యింతతోత లేకపోవును కూడు. వొక్కొక్కప్పుడు దాన్ని కిరస్తానీలలో కలిపేసి— మేంకూడా కలిసిపోయి మరొకడికి పెళ్లి చేసేద్దామా అన్నంత వుద్రేకం కలుగుతూవస్తుంది. కాని వాడు దారికి రాకపోతాడా అని ఆశపడుతూవుంటుంది. చూడూ. ఇంతవూరుంది. నూరిళ్ల బ్రాహ్మణాగ్రహారం. అంతా పండితుల్లోనే జమ. అంతా కర్మిష్ఠుల్లోనే లెక్క. మాట్లాడితే ప్రాయశ్చిత్తా లంటారు; కాని వాడికి గడ్డిపెట్టరేం? మాపిల్లకి మళ్లీ పెళ్లిచేస్తే-"

"ఇక తరవాయా? అవి కారికలు కావు, అవిసభలు కావు, అవి చర్చలుకావు, అవి తీర్మానములుకావు, అవిబహిష్కారాలు కావు—"

"ఛీ! ఏంజాతిరా మనదీ?"

౮

".....నూతినీళ్లుకాబోలు."

"ఆవునండి."

"చాలా బాగున్నాయి.....ఈమధ్య తమయింట్లో శుభకార్యం యేమేనా జరిగిందా?"

"మాచెల్లెలిపెళ్లి చేశాం. అందుకోసమే యీపందిరి వేశామండి."

"బాగుంది.....మీయింటిపేరు?"

"చావలివారు."

"నామధేయం?"

"వేంకటావధాని."

"మీ రేం అధ్యయనంచేశారు?"

"అన్నీ అయినాయి—"

"ఏమేమిటి?"

"మొదట సంహితఅంతా అయిపోయింది. తరవాత పదాయతం పూర్తిచేశాను. స్మార్తం అయిందనిపించాను. చివరికి పంచ కావ్యాలుకూడా పాడేశాను; కాని—"

"ఇంకా కానీయేం?"

"వాట్లవల్ల యేమీ లాభం లేకపోగా స్కూలు మాస్టరుగా ప్రవేశించాను."

"ఇంగ్లీషుకూడా—"

"తెనుగే చదవలేదూ. నాలుగోక్లాసు. ఇనస్పెక్టరుగారి నాళ్ళో యించగా వా చిన్నతనంలో శారీఖుచేసి ప్రయిమరీ సర్టిఫికెట్టు దయ చేశారు. ట్రెయినింగుకికూడా వారే—"

"కాంబూలం యేమాత్రం—?"

"ఇంటభ్రట్టిందే పడమటావుపెయ్యా, తోలిచూలుది వుండగా తోలిపెట్టాను. నూటపాతికరూపాయలికి తరిమితరిమి అడిగారు బేరగాళ్లు దాన్ని."

"బాగుంది. ఇహంలో భుక్తికి దారి. పరంలో—అయితే; ఆయన బ్రాహ్మడేనా?"

"మనవాడే. చేబియ్యంవారు."

"అయితే; పరంలో ముక్తికి సోపానం. కిరీటంలేని రాజన్నట్లు ధారపాయ్యనిదానం."

"చిత్తం, చిత్తం."

"జీతం యెంత?"

"పదిహేనో డిస్తా రిప్పుడు."

"అంతేనా?"

"అదేనా కడిగేసి."

"పగా—వూళ్లో—"

"అవి పూర్వపుమాటలు. ఇప్పుడు దమ్మిడీకూడా ముట్టదు. గిలకలు పట్టిస్తామంటే సగం సుమాస్తాలకి దాఖలుచెయ్యాలి. ఆపైని ఇనస్పెక్టరుగారికి విందుచెయ్యాలి. ఇప్పటి ఆదాయానికి లంచా లక్కర లేదు; కాని పిండివంటలతో భోజనాలూ, టీపార్టీలూ—"

"మొత్తానికి మనలో మనమాట. ఇప్పుడు చదువులూ ఆలాగే వున్నాయి."

"నిజమే. మీదగ్గిర దాచడం యెందుకు? బోర్డువారొకందుకు పాఠశాలలు నడుపుతున్నారు. మే మొకందుకు మేష్టరీ చేస్తున్నాం. తల్లిదండ్రు లొకందుకు పిల్లల్ని పంపుతున్నారు. పిల్లలు మరొకందుకు వస్తున్నారు."

"సరిగా చెప్పారు. అందరికీ కాలం గడిచిపోతోంది."

"కాని దీల్లోకూడా వుచ్చులు బిగుస్తున్నాయి. బ్రహ్మగాళ్లకి ట్రెయినింగుఆళ లే దిప్పుడు. చేర్చుకోవడం లేదు."

"అదోటికూడానా? అయితే చిక్కే.....మీకు సంతానం..... ..."

"ఇద్దరు కొడుకులతరవాత వొకమాతురు. పెద్దవాడికి మొన్ననే మాచెల్లెలిపెళ్లిలో వొకపోచ వేశాను."

"మీచెల్లెలి సేవూ రిచ్చారు?"

"ఇక్కడే పులుగుర్తి. కల్లూరివారి అబ్బాయి. ఫోర్తుఫాతం చదివి, ట్రెయినింగు కానిచ్చేశాడు; కాని యింకా మేష్టరీ దొరకలేదు. ఆక్టింగులు—"

"కట్నం యేమాత్రం యిచ్చారు?"

"రెండువందలు కరుకులు గుమ్మరించాను. పైగా లాంఛనాలు—"

"రెండో మూడో వందలు. చెప్పేదేమిటి? ఇదంతా—"

"పాలం తనఖాపెట్టానండీ!"

"ఊహూ?అడ్డివొదిలేటప్పటికి మురొకటి తగులుకుంటుంది."

"వొదిలీదాకా వుంటే అదీ వొకఅందమే. మీదటికి నాలుగో చెల్లెలికి పెళ్లి చెయ్యాలి. అడలావుండగా మాపెద్దకుర్రవాడికి సమ్మంధాలు వస్తున్నాయి. నలుసురైదుసురు కొందరచేస్తున్నారు."

"కట్నం యేమాత్రం యేర్పరిచారు."

"అయిదువందలికి గుడ్డిగవ్వ తగ్గితే మాట్లాడ నక్కరలేదు."

"పైగా లాంఛనా లివ్వాలి. బాగావుంది."

"పుట్టయఖర్చులూ పెట్టుకోవా లంటా మనుకుంటున్నాను."

"ఆలోచన యెందుకూ?"

"ఆలోచనే లేదు. అనేవేశాను—"

"తమకి వసతి యేమాత్రం వుందండి?"

"నలుసురం పంచుకోవాలి; కాని నాసంగతి—మా అత్తవారు సాయం—"

"ఇంకేం? అది అనేకవిధాల కాపురము. సమష్టికుటుంబంలో ఆమాత్రం ఆధారంవున్నవాడు చులాగ్గా తేలిపోతాడు."

"వొకాయన దానికూడా సిద్ధపడుతున్నాడు; కాని పిల్లతాత—పితామహుడు గంగాధరత్వం—"

"ఆ? కొట్టిందాయేమిటి?"

"ఇంతకీ: ఆయన పోయి పాతిక్కళ్లయింది. పిల్లతండ్రి చిన్నతనంలో వారసత్వం నిలిపా డంటాయ; గాని యిప్పుడు వడ్డీ వ్యాపారం చేస్తున్నాడు."

"ఇప్పుడు బంగారపుపిచిక్కేదా? పోనివ్వకండి."

"తాంబూలాలు పుచ్చుకోడం తరవాయి."

"భేషుగ్గావుంది."

"మరి తమరు పొద్దుండగా—"

"ఈవూరే వచ్చాను. ఆపీఠికి వెళ్లి భోజనంసంగతి చూస్తాను లెండి. మాచుట్టాలయింట్లో పెళ్లి. బోగంమేళం కావాలి. ఈరాత్రే మాట్లాడుకొని తెల్లవారగట్ల కూడా తీసుకపోవాలి."

"కావలిస్తే పేరుపడ్డ వాయకురాలు నేను చెబితే విన్నిదుంది. కబురంపుతాను. భోజనంచేసి దయచెయ్యండి."

"తమకి అలాంటి అలవాటుకూడా వుంటే చాలామందికి; మరి సెలవూ.."

"చిత్తం. పెద్దవేమూరివారియింటికి వెడితే మీకు భోజనం దర్జాగా—ఇవాళ వారియింటో నామకరణంహూడా అయింది. నేనుచెప్పిన నాయకురాలు మేజువాణీచేసింది వారియింటోను. వారి నడిగితే దాని సంగతి మీకు తెలుస్తుంది."

"చిత్తం."

"మీరు వచ్చాటప్పటికి కబురుపంపి రప్పించమంటారా?"

"నేను వచ్చాక—"

"ఆప్పటికి దానికి యిల్లు కడలడానికి వీలవుతుందో కాదో? ఈలోపుగా కబురువెడితే మంచిదీ."

"దానిపే రెవరండీ?"

"పుదేనాపువ్వుఅని దానికి మారుపేరు. మంచి చురుకైనపిల్ల."

"దానికోసమే నాప్రయత్నం. అయినా నేను వచ్చేదాకా మీరు శ్రమపడవద్దు."

"మీరే దానియింటికి వెడతారా?"

"కొంచెం పరిచయం వుందండి."

"సరిసరి. ఇంకేం? మహాబాగావుంది."

సీ. చొటుపై నిది బ్రాహ్మణాగ్రహారమునకు;
వివిధప్రవృత్తుల, వివిధగతుల
ఛాయలేగాని అసత్యముల్ లే విందు;
పెంచనులేదు, కుదించలేదు;
ఆత్మవృత్తము వాఙ్మయాదర్శమునయందు
తనరూపు మించుటద్దమునతోచు
నట్లవగాహనమ్మగునంచు భూర్భృతి
భిన్నస్థలమ్ముల వృత్త మొకట;
ఋషులు తీర్చిన ధర్మప్రవృత్తి యిదియె?
బ్రాహ్మణుని బ్రతు కేమికావలయు ముందు?
ఊడికిన ఫలమ్ములే; దూరపుండగాదు,
దిద్దుకొనుట యొక్కటె మంచి తెరువు నేడు.



తేయాకు ఫ్యాక్టరి, నీలగిరి

—యస్. మీనాక్షీసుందరము.



హాయమయిపోయిన నక్షత్రాలు *

కూర్మా వేణుగోపాలస్వామి,
శేషుబాయి గోపాలస్వామి

"సార్" అన్నాడు మానౌకరు, నేను వ్రాస్తోన్న పద్యంలో రెండోచరణం పూర్తి చేస్తోండగా. "ఇద్దరు దేవతలు మీతో మాట్లాడ్డానికి వచ్చి గుమ్మంలో ఉన్నారు సార్."

"ఏవీ,విసిటింగుకార్డులు ఇచ్చారా?"అని నేనడిగా.

"ఇవిగోండి సార్."

ఒకదానిమీద 'హేలియల్' అనిన్నీ, ఇంకో దానిమీద 'జేఫెయిల్' అనిన్నీ ఉండగా చదివాను. ఇద్దరూ దేవతలే. అనుమానం ఏమీ లేదు.

"సరే వాళ్లను లోపలకు రమ్మను." అన్నా నేను.

అంతటి గొప్పవాళ్లు నన్ను చూడ్డానికి వచ్చి నప్పుడు వాళ్లని ఆదరించడం నాకు సంతోషం ఇవ్వక పోలేదు. వాళ్లు పెద్ద రెక్కలు ధరించారు. ఒకొక్క రెక్కకు ఏడేసి ఈకలున్నాయి. వాట్లమీద ఉండే మెత్తటి బొచ్చులోంచి ఇంద్రధనుస్సులో ఉండే ఏడు రంగులూ తెల్లపారుజామునవచ్చే మంచుపొగలాగ తళ తళ మెరుస్తోన్నాయి. వారి శరీరాలు,కనబడినంతవరకూ, స్వచ్ఛమైన మంచుతో కొంచెం గులాబీరంగు కలిపిన ట్లున్నాయి. వారిని కూర్చోమని చేతిని ఊపుతో ప్రార్థిస్తో నా కీ పరిచయంకలుగచేసి గౌరవపరచడానికి కారణ మేమని వినయంగా అడిగా.

"కష్టంగా చెప్తాం." అన్నాడు హేలియల్. "పదహారు సంవత్సరాలక్రిందట జూలైనెల్లో ఒకచక్కని రాత్రి మేము బిలియర్డ్సు ఆడుకొంటున్నాం, జేఫెయిలు న్నూ నేనున్నూ, పచ్చని తివాసీ యగు ఆకాశంమీద."

"క్షమించండి" అని నే నడ్డం వచ్చా. "నేను ఆకాశం నీలివర్ణం అని అనుకున్నా."

"అంతటి విస్తీర్ణంలో కొన్నిచోట్ల నీలివర్ణమే; కాని యితరచోట్ల, ముఖ్యంగా పర్షియాదేశంలో ఉండే పట్నాలమీదా, బయలుప్రదేశాలమీదా అది కంటికి మిక్కిలి ఇంపైన చక్కని ఆకుపచ్చనివర్ణంగలది."

నే నేం జబాబు చెప్పలేదు.

హేలియల్ తిరిగి చెప్పడం మొదలుపెట్టాడు:

"మాకు కనబడ్డ నక్షత్రాల్లో మిక్కిలి అంద మైనవాటిని బంతులుగా వాడాం."

"మరి బంతుల్ని కొట్టేకట్టలో?" అని నే నడిగా.

"తోకచుక్కల తోకలు: కనుకనే సహాజంగా, ఆ ఆట చాలా ముచ్చటగా ఉంది. నేను గెలువడానికి సిద్ధంగా ఉన్నా. అప్పుడు ఒక పెద్దదెబ్బతో రెండు బంతులూ ఒక్కడాటిపొయ్యేటట్టు కొట్టేసాను."

"ఒక్క డాటిపొయ్యేటట్టా?"

---

* ఫ్రెంచ్ గ్రంథకర్త యగు కాతూల్ మెండీసునుండి తెనిగీరచబడ్డది.

ది లక్ష్మీ యిన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్

లాహోరు

జాతీయనాయకులను లజపతిరాయి, మోతీలాలు నెహ్రూగార్లచే స్థాపింపబడినది.

హిందూదేశమున దినదినాభివృద్ధిగాంచుచున్న జాతీయభీమాసంస్థ.

మొదటిఅంచనాలో అధికము రు. 1,25,000 రెండవ అంచనా రు 5,25,000

అమలులోనున్న వ్యాపారము రు 3,75,00,000 క్రొత్తవ్యాపారము రు 80,00,000

ఇంకనుప్రీమియములుచెల్లింపకుండ, పాలిసీలనుఉచితముగా అమలులోనుంచుసౌకర్యముగ్యారంటీచేయబడును.

సమిష్టిజీవితము—ఎండోమెంటు శుద్ధమగు ఖరం యెండోమెంటు మాప్రత్యేకలక్షణములు.

ఏజంట్లకు ఛాతాళమైన కమీషను యెసంగబడును. వివరములకు వ్రాయుడు:—

బి. రంగస్వామి,
మేనేజరు.

మద్రాసుబ్రాంచి:—
నెం. 6, సుంకురామచెట్టివీధి, జి. టి. మద్రాసు.

లేక

యం. నరసన్న చౌదరి, బి. యే.
ఆర్గనైజింగుశెక్రటరి, రాజమండ్రి.

పి. ఆర్. యస్. రావు,
ఆర్గనైజరు, బెంగుళూరు.



లోకప్రసిద్ధిబొందిన
పి. వి. రాజన్ అండు కంపెనివారి
మదరాసు ముక్కుపొడి

గాటు, కమ్మదనం, సువాసన అన్నిటిలో శ్రేష్ఠమైనది. ఖర నెం. 1 ముక్కుపొడి వీశె 1-కి రూ. 4-0-0 నెం. 2 (120 తులములవీశె) వీశె 1-కి 3-4-0

కలకత్తా, పూనా, మైసూరు మొదలయిన వస్తుప్రదర్శనశాలలలో బంగారు పతకములు బహుమానము పొంది డాక్టర్ల వల్ల పరిశోధింపబడిన

R. S. సుగంధ ముక్కుపొడి

దీనిని వుపయోగించుటవల్ల శీతలము, పీనసము, తలనొప్పి మొదలయిన శిరోరోగములను నివారించును.

ఖర బాటిలు 1-కి 0-4-0 డజన్ 2-4-0.

24 తులముల టిన్ను 1-12-0.

పోస్టేజి వి. పి. వగయిరా రెయిలుచార్జి ప్రత్యేకము.
మిగిలిన వివరములకు

పి. వి. రాజన్ అండు కంపెని,
నెం. 44, గోవిందప్పనాయకన్‌వీధి, మదరాసు. బి.

పెక్కు-రోజు లెదురుచూచినది ! ఇప్పుడే వెలువడినది !!

ఆది
గాన భాస్కరము

అత్యుత్తమమైన యొక సంగీత గ్రంథము.

సంగీత సాహిత్య విద్వాంసులైన

కె. వి. శ్రీనివాసయ్యంగారిచే రచియింపఁబడినది

వెల రూ. 7-0-0. తపాలుచార్జి ప్రత్యేకము

సంగీతవిద్యాభ్యాసకులకును, విద్వాంసులకును, సంగీతాభిమానులకును నత్యంతోపయుక్తమైన సంగీతబొక్కసమనందగును. మహనీయులును, ఖ్యాతివహించిన ప్రాచీన సంగీతవిద్వాంసులును రచియించిన గొప్ప గ్రంథములయందలి సారాంశములును, వారి కీర్తనములలో ముఖ్యమైనవియు స్వరసాహిత్యములతో వ్రాయబడియున్నవి. అదియుంగాక శ్రుతిసంబంధమైన విషయములును, అష్టోత్తర శతతాళవివరణములును, మేళకర్త జన్యరాగ మాదిగాగల సకలరాగములయొక్క ఆరోహణావరోహణక్రమములును, భావ శాస్త్రప్రభావమును, పల్లవి పాడవలసిన పద్ధతియు, అభినయపద్ధతియు, కాలిపించవలసినరీతియు విపరముగా రచియింపఁబడియున్నది. ఇందు శ్రుతులకు సంబంధించిన ప్రకృతపు చర్చలును లేకుండాను ఖండనములతోను తెలుపఁబడియున్నవి.

ఇందలి ముఖ్యాంశములు :—

ప్రసిద్ధవాగ్గేయకారకుల సంగీతము మార్గ - దేశ్య సంగీతలక్షణములు నాదవిభాగములు.

శ్రుతిసంబంధమైన చర్చలు :—

సంగీతరత్నాకరాది సంస్కృత గ్రంథములందలి పాఠ పాటులును వానికి ఖండనములును, వీణయందు శుద్ధవికృతస్వర నిరూపణము, స్వరముల విమర్శనము, వాద్యాది స్వరములును, అందలి చర్చలును, ఖండనములును అంతరగాంధారకాకలినిషాద నిరూపణములు.

రాగ విమర్శనములు-తాళ ప్రకరణము :—

సంగీతరత్నాకరములోని 120 తాళముల గాంధర్వలక్షణము ఉత్తమగాయక లక్షణము శబ్దదోషములు, కారీరలక్షణము కీర్తనములయొక్కలక్షణములును, ప్రకృతపు నవవిడికలకు ఖండనమును.

శ్రీ త్యాగరాజయ్యగారు, వీణ-కుప్పయ్యగారు, మునూరు-సదాశివరావుగారు, పట్నం-సుబ్రహ్మణ్యయ్యగారు, శ్యామాశాస్త్రులవారు, సుబ్బరాయశాస్త్రులవారు, ముద్దుస్వామిదీక్షితులాదిగాగల విద్వాంసుల కీర్తనలు-స్వరసాహిత్యములతో పంచవిధవీణలను, వానికొక్క విమర్శనములను జూపెడి పట్టిక. అష్టోత్తర శతతాళ వివరము. సంగీత నైపుణ్యత గలుగజేయు గ్రంథమిదియే.

ఆది పాండురంగ భక్తవిజయము:—

5 భాగములు, 880 పుటలు, 21 ఆఫ్‌టోన్ పటములు గల భక్తిరసగ్రంథము. నాస్తికులకు దైవభక్తిని జ్ఞానమును గలిగించును. ఆస్తికులకు గల దైవభక్తిని జ్ఞానము నభివృద్ధి చేయగల అపూర్వమైన గ్రంథరాజము. దైవభక్తి, ఆచార్యభక్తి, పతిభక్తి గలిగియుండి, తరించినట్టి సనాతనప్రవర్తకు లగు స్త్రీ, పురుష జీవితములు విపులముగా గలవు. చదివి ఆనందించవలసినదాని మనిషిని వ్రాయనలవిగాదు. వెల రూ. 6—0—0.

ఆది శ్రీ త్యాగరాజ హృదయము :—

3 సంపుటములు గల ఒక సెట్టు రు. 10-0-0. ప్రత్యేకముగా తీసిన సంపుటము 1-కి రు. 4-0-0.

ఆది శ్రీ త్యాగరాజస్వామి కీర్తనములు వెల రూ. 8-0-0.

ఆది సంగీత సుధాంబుధి వెల రూ. 8-0-0.

ఎం. ఆది అండు కంపెని,

సంగీత పుస్తక వ్యాపారస్థులు, 11/286, ఎస్ప్లనేడ్, మద్రాస్.

V. R. C.

జీలుమునది

సూర్యాస్తమయము

V. R. C.

"అవును. దిక్కుక్రం ఒడ్డు. ఇట్లవడంవల్ల పెద్ద విపత్తు వచ్చింది. ఎందుకంటే స్వర్గంలో రెండు నక్షత్రాలు తక్కువ అవడం చాలా ఆందోళన గలిగించేవిషయం అని మీకు తెలిసే ఉండవచ్చు. మేమా నక్షత్రాల్ని వెదికి తెచ్చి వాటిస్థలాల్లో ఎప్పట్లాగ తిరిగి పెట్టేసే వరకూ, స్వర్గంలో ఉండే ఆ[illegible]దాన్ని పొగొట్టడానికి వీల్లేదని స్వర్గాధిపతి మమ్మల్ని ఆజ్ఞాపించాడు.

"మేము ఈ పదహారేళ్లనుంచి, భూమికి వైన క్రింద, నక్షత్రాలు సాధారణంగా ఏడేచోట్లంతా ఎంత వెదికామో మీరే ఆలోచించుకోవచ్చు.. కాని మా అన్వేషణా లన్నీ వృథా అయిపోయ్యాయి.

"అనంతమైన దేశభ్రష్టతే మాకు గతి అని గుండె నిబ్బరం చేసుకోబోతున్నాం. అంతలో ఒకయువతి యొక్క అసమానమైన కంఠస్వరం గురించి విన్నాం. ఆమె మీ ప్రియురాలట— దేశం అంతా వెళ్లడి అయిన పుకారు నమ్మదగిందయితే. మామూలుగా మానవులకు ఉండే కంఠస్వరాలకు బదులు మేము వెదికేనక్షత్రాలే ఆమెకు కంఠస్వరాలుగా ఉన్నాయని అన్నివిధాల సూచించడం వల్ల ఆమె వాటిని తిరిగి ఇచ్చివేయడానికి ఇష్టపడుతుందని మేము ఆశిస్తున్నాం."

ఈ మాటలు నన్ను విపరీతంగా కలవరపెట్టేశాయి. నాప్రియతరమైన ప్రియురాలి కంఠస్వరం నాదగ్గరనుండి తీసుకుపోతోన్నారనే మాట వినేటప్పటికే నాకు చెప్పశక్యముకానటువంటి దిగులు పుట్టింది. ఇద్దరు దేవతలకు వాళ్ల వైదికమయినపిత్రార్జితం వాళ్లకి తిరిగి స్వాధీనపరచుకొనడంలో సాయంచేయడం నాచేతుల్లో ఉంది! నేను మెసాస్యోని పిలిపించి, ఆమెకు కొద్దిమాటల్తో ఈ విషయాన్ని స్పష్టపరిచా.

ఆమె ఆశ్చర్యపడ్డట్టుగాని, వ్యాకులత చెందినట్టుగాని కనబళ్లేదు. కాని కొన్ని క్షణాలు ఆలోచించి, వచ్చినవాళ్లవంక తిరిగింది. తిరిగి తనకంఠస్వరాన్ని తెరవడానికి సాధ్యమయినంతవరకూ తెరచి, "చూడండి, ఓచక్కని దేవతలారా, మీనక్షత్రాలని గుర్తుపట్టగలరేమో చెప్పండి." అని అంది.

వాళ్లు దగ్గిరకువచ్చారు. మెసాస్యోనిర్మలమైన కళ్లను చాలా జాగ్రత్తగా పరీక్షచేసారు. కొన్నినిమిషాలు, న్యాయమూర్తులు తమఅభిప్రాయాలు మార్చుకునేట్లు, ఒకళ్లతో ఒకళ్లు మెల్లగా సంభాషించారు. తర్వాత హేలియల్ అన్నాడు: "కాదు. ఏడుపురేళ్లక్రిందట మాయమయిపోయిన నక్షత్రాలివి కావు. ఆ జ్వాలైకాంతి అవి ఎంతప్రకాశంగాఉండాలో అంతప్రకాశంగాఉన్నా, వాటికి ఈకాంతిగాని, ఈమెరుపుగాని లేదు."

అంతట వాళ్లు మిక్కిలి విచారిస్తూ వెళ్లిపోయ్యారు. అయితే నాప్రియురాల్ని వాళ్లు నాదగ్గరనుండి అపహరించలేదని సంతోషపడినప్పటికి వాళ్లను చూచి మనఃపూర్తిగా జాలిపడ్డా.

ఇక మెసాస్యో యో? ఆమె కడుపుబ్బ నవ్వింది. "నేను వాళ్లను బొగా మోసం చేయలేదా" అన్నది. "వాళ్లు చెప్పింది నిజమే— నేను పుట్టిన కొద్దిరోజుల్లోపల కటికీలు తెరచిఉంచే రెండు నక్షత్రాలు వచ్చి సరిగ్గా నాకనురెప్పల్లో పడ్డట్లు మాఅమ్మ నాకు ఒహ నూరుసార్లయినా చెప్పింది. అయితే ఆదేవతలు నన్ను పరీక్షించేటప్పుడు, మొదటిసారి మీరు నాపెదిమలమీద ముద్దును ముద్రించినప్పటి సంగతి తలుచుకున్నా. ఆ ఆనందాన్ని జ్ఞాపకానికి తెచ్చుకుంటే, ఇదివరకు పోయిన నక్షత్రాలైన నా కళ్లు ఆకాశంలో ఉన్న ప్రకాశతరమైన నక్షత్రాల కంటె ఎక్కువ కాంతివంతం అవుతాయని నాకు బొగా తెలుసు, ప్రియా."

పండగ మామూలు

వెంపటి నాగభూషణం, యం. ఏ.,

పండగనీ-పర్వమనీ,సంబరమనీ-సంతోషమనీలోకమంతావుంది.

తత్సందర్భాలలో బంధువులు నలుగురూ కూడుకోవడం, కులాసాగా కాలం గడపడం రివాజు. కాని అట్టిసమయాలలో ప్రత్యేక గౌరవం వుండేది ఒక్క-అల్లుళ్లకే. అన్నీ దర్జాగా జరిగిపోతాయి- మరీ ముసిలిఅల్లుళ్లు అయితేతప్ప. క్షమించాలి, 'ముసిలి' అనేపదం యథాలోపాన వాడాను. 'పాత' అని ఉపయోగించాలిసింది ఎంగచేత నంటే ముసిలివాళ్లుగూడా (రెండోపెళ్లి, మూడోపెళ్లి మొదలైనవి చేసుకున్నవాళ్ల సంగతి మనవిజేస్తున్నాను!) ఒకప్పుడు క్రొత్తఅల్లుళ్లుగా మారకం పొందుతారు. అట్టిపరిస్థితులు సంభవించినప్పుడు- ముసిలి- పడుచు తారతమ్యాలు సమసిపోతాయి. అల్లుడు!-ఆమాటలోనే వుంది, మంత్రం-మహిమ. ఎండిపోయి వంగివున్న తాడిచెట్టును 'అల్లుడా' అని సంబోధిస్తే, తక్షణమే లేచి నిశ్చాగ్గా నిలబడ్డదిట. అల్లుడు-అంటేసరి, బుద్ధులు, చేష్టలు ఎల్లా వున్నాసరే, అత్తవారింట్లోనేగాక, చుట్టుప్రక్కల యిళ్లల్లోనూ, అదృష్టముంటే ఊరంతాను, గౌరవం కట్ట కట్టుకొచ్చి కాళ్లమీద పడ్తుంది.

నాకూ అంతే అనుకున్నాను. ముమ్మాటికి అనుకున్నాను. మీమీద ఒట్టు! దీపావళికి రావలిసింది అని మామగారిదగ్గరనుంచి ఉత్తరం వచ్చింది. పెళ్లి జరిగి రెండేళ్లయినా పండగకు రావలిసిందని ఆహ్వానంరావడం యిది మొదటిమారే. అందుచేత అత్యావేశంతో ఆహ్వానాన్ని అందుకొని, ఫలానాతేదీకి, ఫలానారైల్లో వస్తానని మర్నాడే వ్రాసివేశాము. ఇంకా నాలుగుదినాలు వుండగానే ప్రయాణ సన్నాహం ప్రారంభించాను. వెళ్లేది అత్తవారింటికాయె; అందులో పండగకాయె; అందులో మొదటిసారాయె. ఉన్నవాటిల్లో ఉత్తమమైనవన్నీ రెండు పెద్దపెట్టెలనిండా సర్దుకుని, వర్జంలేకుండా నిర్ణయించబడ్డవారంనాడు బయల్దేరాను. మాఅమ్మ వాకిలిదాకా వచ్చి- "నాయనా, జాగ్రత్తసుమీ. ఎప్పుడూ పరాయిచోటికి వెళ్లివుండి ఎరుగవు. ఎట్లా నిర్వహించుకొస్తావో. వెంటపంపుతామంటే ఒక్క ఆడదికైక్కూడా లేదు. పోనీ నేనే వద్దామంటే, మీనాయనకు చేసిపెట్టేవాళ్లు లేరు. నానాయిబ్బందీ పడ్తారు. కాస్తే, మూడుపూజలే గదా, వాళ్లుమాత్రం నీ కేం లోపం చేస్తారు? ఏదన్నా కావలిస్తే మొహమాటపడకు బావమఱది వున్నాడుగా, అన్నా అడిగి చేయించుకో, మరేం తప్పులేదు." అని సాగనంపింది.

నాలుగుగంటలుమాత్రమే రైలుప్రయాణమైనప్పటికీ, వెళ్లేది అత్తవారింటికిగదాయని ఇంటరుక్లాసుటిక్కట్టు కొనుక్కొని, కంపార్టుమెంటంతా నాదేనన్న తీవితో హూర్చున్నాను. రైలు కదలడానికి యింకా అరగంట వున్నది. పెట్టెలో నేను ఒక్కణ్ణే. ఏక మేవాద్వితీయంగదా, హాయిగా వుంటుంది ప్రయాణం అని లోపల ఆనందిస్తూ, జరుగబోయే గౌరవ మర్యాదల్నిగురించి ఊహాగానం చేస్తూన్నాను: —వెళ్లడం మొదటిమారుగదా, తప్పకుండా మామగారు స్టేషనుకు వస్తారు; బహుశః తోడిపిల్లీడరు దెబరిదైనా మోటారుకారు తీసుకురావచ్చు; వెంటవచ్చే నౌకరు రెండుచేతులూ బోడించి దణ్ణం పెట్టి సామాను మోస్తాడు; దర్జాగా వెళ్లవచ్చు: ఒకటేమిటి, లక్ష ఆలోచనలు దొర్లిపోయినై. ఇంతలో ఏమి టాగాలిమేడలు అన్నట్టుగా-గార్డు ఈలవేయడం, పచ్చజెండా ఆడించడం, రైలు కదలడం అన్నీ ఒక్కమారు జరిగినై. ఆ అవసానకాలంలో ఒక పాట్టి నల్లటి మనిషి ఒకచారలపెట్టె,రెండుమూడు మూటలు మోసుకుని,రెండుకాళ్ల తుపానల్లే గభాలున తలుపుతెరిచి నాపెట్టెలో ప్రవేశించాడు.

"ఇసికాదు, ఇసికాదు, ప్రక్క-పెట్టెలో ఎక్కు." అన్నాను.

"ఏం, ఎందుచేతనేం?" అన్నాడు శ్వాసకోసం పెనుగులాడుతూ.

"ఏం, ఏమిటి? ఇది ఇంటరుక్లాసు. కనపడ్డంలేదూ?"

"నాకూ ఆమాత్రం తెల్సు. ఇజీయస్ నమకున్నావా?"

"భ్రమపడ్డాను" అన్నాను.

రైలు సాగిపోతోంది. ఆనల్లటిమనిషి పెట్టె భద్రపరచి, మూటలు మూలకు త్రోసి, కోటు విప్పి కొంకెకు తగిలించి, ఓవైపున కూలబడ్డాడు. అతనివంక చూడ్డానికిగాని, అతనితో మాట్లాడ్డానికి కానికి యివ్వంలేక, కొన్న "హిందూ" పేపరు ముఖానికి అడ్డుపెట్టుకుని చదవడం ప్రారంభించాను. అయిదునిమిషాలు అయిందో లేదో, అతను "ఇదిగో చూడండి, పత్రిక ఓమారు యిప్పించండి" అన్నాడు, చొరవగా. వినీవినిపించీనట్టుగా వూరుకొన్నాను. అందుచేత అతను మరోమారు పూర్వంకన్న బిగ్గరగా—"ఇదిగో చూడండి, మిమ్మల్నే. కాస్త ఆపత్రిక యిల్లా పారవెయ్యండి

అంశే, వినపడలేదూ?" అన్నాడు గడుసుభార్యగొంతులో చెప్పద్దూ, నాకు కోపం వచ్చింది. కాని దిగమింగుకుని, "వినపడ్డ దండీ. ఇది ఇంగ్లీషుపేపరుగదాయని వూరొక్కన్నాను." అన్నాను. ముప్పైరెండుపళ్లు బయటపెట్టి "ఏదో ఆమాత్రం యింగ్లీషు నాకూ వచ్చండీ. మీదయవల్ల బి. యే. బి. ఇడి. ప్యాసైనాను. యం. ఏ. కు ప్రైవేటుగా చెల్లా లనుకుంటున్నాను. ఎప్పటికప్పుకు అల్లాగే అక్షర్ధ అయిపోతోంది. ప్రస్తుతం బందరుహైస్కూల్లో మాష్టరీ చెలగచెస్తూ నాలుగురాళ్లు సంపాదించుకుని భార్యాపిల్లల్నీ పోషిస్తున్న సకుటుంబీకుణ్ణి. మరీఅంత తీసిపెయ్యక్కరలేదు." అని వినయంగా టూకీగా స్వీయచరిత్ర చెల్లడించాడు. పడ్డతొందరకి కొద్దిగా నాలుక కరచుకొని, మరోమాట మాట్లాడకుండా పైకాగితం తీసి ఆయనకు అందిచ్చి, తిరిగి పేపరుచాటున ముఖం దాచుకున్నాను. రెండు మూడునిమిషాల్లో ఆయన మళ్లీ ఎలుగెత్తి "చూడండి, యిది ఎడ్వరు టైజుమెంటుకాగితం. ఆ మగ్గ్యకాగితం యిప్పించండి" అన్నాడు. నొళ్లు మండింది. అణ్ణార తగలేసి పేపరు కొంచెం, ఒక్కపేజీ అన్నా సరిగ్గా చూడ్డానికి ప్రాప్తిలేకుండా శిఖండిమొస్తరు అడ్డు పడ్తూన్న సైకాన్ను మనసారా తిట్టి పేపరంతా మడతపెట్టి "తమరు చూడండి. నేను సావకాశంగా తర్వాత చూస్తాను." అని అందిచ్చాను. ఆనందంతో అందుకొని తిరగవేయడం ప్రారంభించాడు. ఏమిచేయడానికీ తోచక, కిటికీలోంచి బయటి చంక్రమణంచేస్తూన్న ప్రకృతిలీలావిహారాలను పరికిస్తూ, ఉన్నతభావాలకు, ఊర్ధ్వలోకాలకు పునాదులువెయ్యడం ఉపక్రమించాను. పట్టుమని పదినిమిషాలైనా జరగలేదు. వీపుమీద గుద్దినట్టుగా "అయితే చూడండి." అని సంబోధించాడు. అప్రయత్నంగా ఆయనవైపు చూచాను. పేపరు మడతపెట్టి విసుర్కుంటూ "ఎందాకా?" అన్నాడు. కల్గిన విసుగునంతా క్రోడీకరించుకొని, "రైలు పోయిందాకా" అన్నాను.

"అంశే?"

"అంశే అదే. రైలు ఎక్కడ ఆగితే అక్కడదాకా."

"అయితే, బందరా?"

"ఊఁ."

"మనపేరు?"

.....

"ఊర్ను?"

.....

"బందరులో బంధువు లున్నారా?"

.....

"చదువా, ఉద్యోగమా?"

ప్రశ్నావళి హెచ్చిపోయి క్రుతిమించి రాగానపడ్తోంది, ఊరొక్కన్నకొద్దీ. కనవ సి. ఐ. డి ప్రశ్నలన్నీ వినేసరికి అరకాలిమంట నెత్తి కెక్కింది. ముఖం ఎర్రజేసి ఒక్కసారిగా అన్నాను: "పేరు పార్థసారథి. ఊరు బెజవాడ. హరితసగోత్రం. ప్రవర జ్ఞాపకంలేదు. ఇరవైనాలుగో ఏడు. కాశీలో యం. ఏ. చదువుతున్నాను..... మీదగ్గర ఎవరన్నా పెళ్లికి ఎదిగిన గుంటలున్నారా ఏమిటి?"

ఇకిలిస్తూ, "కాదండీ--" అని ఏమోమో అనబోతుండగా అడ్డంబెల్లి అన్నాను: "ఒకవేళ అటువంటి అపేక్ష ఏమైనా ఉన్నట్టయితే క్షమించాలి. అదృష్టంవల్లో, దురదృష్టంవల్లో పెళ్లి అయింది. ప్రస్తుతం అత్తవారింటికే వెడ్తున్నాను. కోదండరావుగారు మామామగారి పేరు. వకీలువృత్తి." అని పనసచెప్పాను.

"కోదండరావుపంతులుగారు తమరి మామగారాఅండీ, చెప్పరూ. మహాదొడ్డపురుషులు. మాస్కూలుకమిటీలో మెంబరు. మహాఉదారహృదయులు. వారి అబ్బాయికి--అదే మాబావమఱదికి క్రిందటేడు పరీక్షలముందు ఆరునెలలు రాత్రింబవళ్లు కష్టపడి ట్యూషన్ చెప్పాను. తత్ఫలితంగా ఈ సంవత్సరం నాఉద్యోగం ఖాయంచేయించారండీ. మహాఉదారస్వభావులు.....ఆలాగా, చిత్రం--వారు మీమామగారాఅండీ, చెప్పరూ,...అయితే మీకు కావలసినవారన్నమాట...ఏదో వూరొక్క పలుకరించాను. చీకాకు పడ్డారు. కాని నాఅదృష్టం, క్రిందటిమారుమల్లేకాకుండా యీమాటు మంచిసహవాసందొరికింది." అన్నాడు దగ్గరగా జరిగి.

అతని ఫక్కి చూస్తే చిత్రంగా కన్పడ్డది. అందుచేత ఏదన్నా వాగెద్దామని అన్నాను--"క్రిందటిమార్లేకాకుండా అన్నారు, ఏమిటి?"

"ఏదోలెండి అయిపోయింది. కదుపుచించుకుంటే కాళ్లమీద పడ్తుంది. అదో నాటకం. బుద్ధి గడ్డితింది."

"అబ్బే, అట్లాకాదు. దాంట్లో ఏముంది. ఎవరికన్నా వస్తాయి కష్టాలు. ఏం జరిగిందో చెప్పాలి. మనలోమనకేమిటి" అన్నాను ఆప్యాయంగా.

అమాయకుడు పడ్డాడు వల్లో. ఇంకా కొంచెందగ్గరకు జరిగి పేక్సిగ్నరుమొహం పెట్టి ఊసు మొదలుపెట్టాడు.

"మీరు కావాలంటున్నారుకాబట్టి చెప్తున్నాను. కాని అది మన యిద్దరిమధ్యే. మూడోవాడికి తెలియగూడదు."

"అబ్బే.అంతేనండి. మళ్లీ తభావతా? నాటమాత్రం తెలియదూ." అనిఅభయవాక్యమిచ్చాను.

ఉపక్రమించాడు.

"మొన్నండీ, మొన్నంటే మొన్నేనండీ, బందరుమంచి తెనాలి బయలుదేరాను. బందరుప్లాటుఫారంమీద పచార్లు చేస్తుం

డుగా, ఓకంపార్టుమెంటులో ఒక్క స్త్రీయే వుంది. చెప్పద్దూ మీకు, ఆవిడవాళ్ళంటే అమితభయం నాకు. మాఆవిడ అల్లా అనుఫులో వుంచింది. కాని ఆరోజు జరిగేమో బుద్ధి వక్రించింది. రైలు కదలబోయేకి ఆవిడ్డెట్లోకి ఎక్కాను.....బ్రహ్మాండమైన ప్రయత్నం మీద నేనుగూడా ఆవిడ్డెట్లో వున్నానుఅనేవిషయం ఆవిడకు స్ఫురింపజేయగల్గాను. మెల్లగా సంభాషణ మొదలుపెట్టాను. తర్వాత గుడి బాంబేలో ఆగినప్పుడు ఆవిడ మరచెంబుతో నీళ్లు తెచ్చిపెట్టమంది. డబ్బాకు పోయి, స్వెన్సరుకలసి - అయిస్ నివేదించుకున్నాను. బెజవాడలో దిగినతర్వాత ఆవిడ్డెట్టెలు మూటలుమోలీవాడిచేత మోయించడమేమిటి అనే అహంభావంతో చచ్చీచెడి సామానంతా, బుజాలు క్రుంగేటట్టు,నడుం వొంకిపోయేట్టు వెయిటింగురూముదాకా మోశాను. హోటలునుంచి కారియరులో ఆన్నం తెప్పించాను. తిరిగి సామానంతా తెనాలిబండిలో ఎక్కించాను. ఇక ఒళ్ళేమిటి కొండి, పుచ్చినకుక్కల్లో 'ఆహాం' అనేది దంభకుని అర్ధమైనట్టుగా ఆవిడకి చేశాను. చెప్పటం మరిచాను, కొజవాషన్లేషనులో వుండగా భోజనమైతర్వాత ఆతిథ్యాగ్రహంగా ఒక్కొకానీ చేతులోపెట్టి కిల్లీ కొనుక్కురమ్మంది. ఇందోకానీ యిచ్చి నన్నుగూడా కొనుక్కొమ్మంటే ఏంపోయింది చెప్పండి? ఇంతా అయింతర్వాతి, ఒక్కపాటైనా చనువిచ్చినప్పుడూ పట్టాడికుండా, చేసిన ఉపచారాకీనీ మరించి ఒక్క కృతజ్ఞతా వాక్యమైనా వినకుండా, నాతోపాటు తెనాలిలో దిగనైనా దిగకుండా వెళ్ళిపోయింది. ఇంతకన్న ఏమన్నా వుండబోతే భూరికలి. రామ, రామ, చెప్పే సమ్మతాదో లేదో, కేరులో ఏమిక్కడీ ఆంటే ఏమిక్కడ లేదండీ, వాడడిన్నే తిని, బాల్యాలకొద్దీ అంటా అన్నవాడంటికి దేరను. వాడిబ్బోరి కేరగానే ఆరడ్డ పీర్ల అన్నట్టుగాను ఆమ్యాయంగా, "ఏం, బండికిరాకలాడాయనా, ఎంపం వసిసెవచ్చావా?" అనేసరికి సుండెకాయ మోకాళ్లదాకా జారిపోయింది. వచ్చిన కర్మం-వెళ్లండి ఆర్తవారింటికి. చా, చా, నానాధండాలం అయింది. అదేమిటోనండీ గ్రహచారం వాకిట్లోనూ యిటువంటి గ్రహచారాలే సంగతిస్తాయి. పూర్వజన్మసుకృతం ఆమకుంటా. ఏమిటోలెండి, వెధవమండికు దొరికేవన్నీ.....అన్నట్లు. ఇంతకూ నా మొగాను యిటువంటి అనుభవాలే వ్రాశాడుకాబోలు దేవుడు. ఊఁ ఏమిటోలెండి.....మరిచిపోయినాను, అత్తగారు బట్టలు కొనుక్కోమని డబ్బిస్తే, కొంత భుర్చుపెట్టి దగ్గిరా ఇంచురుటిక్కట్టు కొనుక్కొని యిందులో పడ్డాను. అపురూపభాగ్యంవల్ల మీసహవాసం లభించింది.....అల్లాగా, కోదండరావుగారి అల్లుడుగారా మీరు, చెప్పరూ? "

"అబ్బ, ఎంతకథ జరిగిందండి. గ్రీకుట్రాజిడీని మించిపోయింది. కాళిదాసువంటి కవిపుంగవుడీహ్యూడా అందనటువంటి బీభత్సరసవర్ణనం. మీది నిజంగా రాతిసుండెకాబట్టి ప్రాణాలు నిల్పుకున్నారు. మరొకరైతేనా, పరాయి ఆడదానిచేతిలో అనవసరంగా పడ్డ పరాభవానికి ఉద్ధరిణెనీళ్లల్లో పడి ప్రాణత్యాగం చేస్తారు. కాని, ఏమిటోలెండి, కష్టాలు యిల్లుకట్టుకు కాపరంచేస్తాయా?"

"అవునండి. ఆభావాలు క్రళ్లే నేనూ అనుజాయించాను. లేకపోతే యింతసేపా. మీరు చెప్పింది మమ్మాటికీ నిజం. కాని ఏంచెయ్యను చెప్పండి. ఇంటికిగ్గర గంపెడు సంసారం. ఇంకా పుట్టేవాళ్లు, పెరిగేవాళ్లూను. జీవితం దిక్కుమాలింది, మహాచెడ్డదండీ. ఆదర్శాలకు, అనుచరణలకు సమన్వయం చేసుకొచ్చేసరికి తాడు తెగుతుంది....."

"పాపం. నిజమేలెండి. మీరుగూర్చి ఏంచేస్తారు. అక్కడికో మూకుళ్ళబుద్ధితోనే ప్రవర్తించారు. కాస్తసహనం, మహాసహనం ప్రాణం తీసుకుంటూనూ ఏం?—తీసుకుంటే తిరిగి రమ్మంటే వస్తుందా? మళ్ళీ తప్పనిసరి వస్తేతప్ప, ఈశ్వరుడిచ్చిన ప్రాణం అనే సొత్తుతో మనకు యిష్టం వచ్చినట్లుగా చెలగాటం ఆడవచ్చు. చెప్పగావంటిది?" అంటూండగా రైలు బండిరు సమీపించింది. అది గమనించి, అతను తన నూటమూడ్లెహూడ తీసుకుని "మరి వెళవు. ఇక వెళ్లివస్తాను. తిరిగి ఊళ్లో చర్చనుచేస్తాను.....మాగ్రంథాలనిషయం కొంచెం ప్రసంగించాలిసండి" అన్నాడు.

"మీగ్రంథమా లేమిటి?"

"అంటూ ఒకటి లేవదీశాలెండి. సావకాశంగా చెబినేస్తాను. కాని మరోమనవి. మీమామగారితోనగ్రం నాగూర్చు, ఏగ్రోజనం ముందో ఎప్పుడో, కాస్త చెబితెయ్యాలి. అశ్వమేధయాగం చేసినంత పుణ్యం మంటుంది."

"అల్లాగేలెండి. చాలుకోయింది?"

"చాలాథాంక్స్ అండీ...అయితే మరచిపోయినాను, మీపేరేమిటి యిందాక చెలవిచ్చారు?"

"చెప్పినికాదు, పార్థసారథి అని...కాని యింటికిగ్గరమాత్రం పార్థుడని చలామణి."

"పార్థఅనేపేర పద్యాలు, కథలూ వస్తూంటాయి పత్రికల్లో. మీరేనాఏమిటి?"

"ఆహా, నేనే—అంటూ మూర్ఖున్నచోటునుంచి లేచాను, రైలు ఆగడం గమనించి.

"చెప్పరూ, ఎంతవారండీ. అల్లాగా, ఆపార్థ మీరేనా?మీవి చాలా చదివాసుమండీ, మహాదోరుగా వుంటాయి."

"ఏమిటోలెండి. ఈరోజుల్లో ఆంధ్రవాఙ్మయానికి అన్ని విధాలా అరిష్టకదినాలు వచ్చినట్టున్నై. అడ్డమైనట్టుగా వ్రాసేందుకు వస్తాడు లున్నారు. అవన్నీ ప్రచురించడానికి పత్రికలూ వున్నాయి. ఉదాహరణకు చూడండి, మీకు సంభవించిన ట్రాజిడీ వుందిచూడండి, అటువంటివన్నీ కథలుగా రూపాంతరం పొంది, తగుదునమ్మా

అంటూ వాచ్మాయరంగంలోకి ప్రవేశిస్తాయి. కుక్కలొడుసుల్లే పుట్టి గిట్టిపోయే "పత్రికారాజముల"కు ఏచెత్తయినా చాలు."

"అవునవును. మీరు చెప్పింది ముమ్మాటికీ నాస్తవం. నా మట్టుకు నేను, పత్రికాధిపతిహాస్యం లేనిదేనూ, నాలుగురాళ్లు రాలకపోతేను పత్రికలకు వ్రాయను. ఏది ఎట్లానున్నా, మన గౌరవ ప్రతిష్ఠలని అమ్ముకోమాడదుమాడంకి....." అని ఇంకేమో చెప్ప బోతూ, రైలు ఆగిందనే విషయం తెలుసుకొని, మామగారు కంటబడ్తారేమో అనేభయంతో, కెలవుతీసుకుని గభాలున, ఎక్కి నంతతొందరగానూ దిగి, అదృశ్యు డైనాడు.

ఇక నానాటకం:

సామానంతా ఓపోలుగా పెట్టి టికీలోంచి చూస్తూ నిల బడ్డాను—మామగారి ఆహ్వానాన్ని అందుకొనేందుకు సిద్ధంగా. కాని చెల్లెవాళ్లేగాని నాపైపుకు వచ్చేనా స్లోకమూ కన్పడలేదు. అయిను నిమిషా లయినతర్వాత, ఒకవేళ మామగారొచ్చి నేను కన్పడలేదని దేవుళ్లాడుతున్నారేమోనని, రైలుని స్లాపుఫంచినా నిలబడ్డాను. ఎవ్వరొచ్చినజాడా కన్పడలేదు. తనకు వీళ్లేకవానే కొడుకు బ్రతి కున్నాడుగదా, పోనీ వాణ్ణిఅయినా పంపుమాడదా అని కోపం వచ్చింది. రైలుస్టేషనులోనే ఆగిపోయి, తిరిగి సాయంకాలంనైళ్లో వెళ్లిపోదామా అని యోచనకల్గింది. కాని తమాయించుకున్నాను... చివరకు సామాను మూలివాడినెత్తిన పెట్టించుకుని స్టేషనుబయటికి వచ్చాను. దూరాన కారు కన్పడ్డది. దాన్ని బహుశః నాకోసమే పంపివుంటారని ఊహించి, మూలివాణ్ణి అడిగాను "అది లేడీ డాక్టరుగారిదండీ" అని ఘాటుగా జవాబిచ్చాడు. తిక్క తల కెక్కింది; విచారం నిమిషాల్లో శరీరమంతా ఆవరించింది. కాని ఏం చెయ్యను? సరాసరి జట్కాబండిదగ్గర కెళ్లాను. దాన్ని ఎక్కబో తుండగా ఒకనొకరు మెల్లగా పక్కకొచ్చి—"బా, ఆఆ...ఆబు, మీ...యీయీ...యీ పేరేంటి?"—అని, వాడి నత్తితోపాటు తుంపరలుపాన్ను అంతా నామొహానే విసిరాడు. నోట్లు మండి పోయింది. చేతులో రివాల్వరు లేకపోయిందిగాని, వున్నట్టయితే ధఢామని వాణ్ణి పేల్చేశేవాణ్ణి. ఎంచుచేత్తనంటే, బందరంతా సి. ఐ. డీల మయమనీ, ఒకసారి అంటుకుంటే వదలరనీ, కాలేజీ విద్యార్థులనగ్గరనుంచీ కద్దరు చేసుకుని ఆవృత్తికి లోబడ్తారనీ, కాఫీ హోటళ్లలో నేస్తం చేసుకొని, కుట్రకేసుల్ని పట్టియిస్తారనీ, అదీగాక వచ్చిపోయే కొత్తవాళ్లని ఆపాదమస్తకం పరిశోధించి అవస్థపెడ్తారనీ—అనేకం విన్నాను, అందుచేత వీడుగూడా ఆ బృందంలో చేరినవాడే అనుకుని విముఖత్వం చూపాను. కాని వాడు మామగారి బంట్రోతని తెలుసుకుని, నత్తి వున్నదని గమనించి బాధపెట్టవల్సిరాక—"నేనే అల్లుణ్ణి" అన్నాను. వాడు వంగి వంగి దణ్ణాలుపెట్టి బండికి ముందు ఆధిష్ఠించాడు. నేనూ ఎక్కిన తర్వాత వాహనం కదిలింది.

పావుగంట, ఇరవైనిమిషాల్లో ఇల్లు చేరుకున్నాం. బండి దిగ్గానే బావమరది కాళ్లు కడ్డుపడి, సామాను జేరనెయ్యకుండా, బండివాడికి నౌకరుకి చేయూతయిచ్చి నన్ను లోపలికి ఆహ్వానించాడు. ఉంటాయి పదహారు, పదిహేడు ఏళ్లు. కాని కాయశరీరం—వామ నావతారం అవహంచేత అంతఈడు వున్నట్టుగా అవుపించదు. —నీటనాలుమొహం, కోలకళ్లు, చదరపుముక్కు—ఒకటేమిటి—వుండవలసిన అవలక్షణాలన్నీ వున్నాయి.....ఓగదిలో గృహప్రవేశ మైనాను. బట్టలువిడిచి సావకాశంగా కుర్చీ ఆక్రమించాను. అత్తి గారిపనే అనుకుంటాను—ఇంట్లోవున్న సకలోపస్తువులతో గదంతా అలంకరించి వుంచి.....పదినిమిషాలు జరిగినతర్వాత బావమరది కాఫీ-ఫలహారం పట్టుకొచ్చాడు. బలవంతంచేసినా తినకుండా (అల వాటుంటేగా!)—అన్నీ నాకే నివేదించాడు. సోదరి నివేదితను తలతన్నిపుట్టాడు అని లోలోపల నవ్వుకుంటూ, ఆట్టే మొహమాట పడకుండా చాలాభాగం ఆరగించాను. అప్పటికి నాలుగున్నరగంట లైంది. చీకటిపడకముందు స్నానం చేద్దామనే వుద్దేశ్యంతో శ్యాల కుణ్ణి పిల్చి చెప్పాను. ఆజ్ఞలనన్నీ "శిరసావహ్నామి"గా నెరవేరుస్తున్న అతను అన్నీ సిద్ధంచేసి వచ్చి లోపలికి కొంచెంపోతుండగా మామ గారు వేంచేశారు. సవినయంగా నిలబడ్డాను.

"స్నానానికి వెడ్తున్నావా?" అన్నారు.

"ఊఁ."

"అయితే పదకొండుగంటలవ్వేళ్లో బయల్దేరావా?"

"ప్రయాణం కులాసాగా జరిగిందా?"

"ఊఁ."

"వంట్లో కులాసాగా వుందా?"

".....బావా, రావూ?"

"ఛీ, వెధవా! బుద్ధిలేదూ, మాట్లాడుకుంటే చావబాడేవేళ లేక.....ఊఁ-మీయింట్లో అంతా క్షేమమా?"

"ఊఁ."

"సరే, నేను క్లబ్బుదాకా వెళ్లివస్తాను. ఇంట్లో వుంటావుగా."

"ఊఁ."

నిమ్మళించారు మామగారు. 'నీళ్లాడ్డానికి వెళ్లాను నేను.

* * * *

రాత్రి సుమారు ఎనిమిదిన్నరకి భోజనానికి లెమ్మని కబురు తెచ్చాడు శ్యాలకుడు. పాపం, అంతచాకిరీ అతనే. ఇంకెవ్వరు చేస్తారు మరి. మాఅత్తగారికి—మామగారికి—ఇంతవరకు ఒక్క కొడుకు, కూతురుమాత్రమే కల్గారు. వారు తర్వాత సంతానవృద్ధికై స్వయంకృషిగాని, దైవప్రార్థనగాని చేసినట్లు తోచదు. ఎందుచేత

సంజే, చాలావర్షాలు గడచినై. కొడుక్కి పదిహేడు; కూతురికి పదిహేను. మానవులయొక్క శక్తిసామర్థ్యాలు తెలుసుకోడానికిగాని, దేవుడుయొక్క ఆశీర్వచనం ఫలించడానికిగాని పదిహేనేళ్లు చాలు. మీఅభిప్రాయం అంతే ననుకుంటాను.

పిలుపు నందుకుని, మర్యాదార్థం తీసేసి, బట్ట - బనీనుతో వంటింట్లోకి వెళ్లాను. తలుపక్కన మెరసి గొంతేసి పారిపోయింది, బొద్దు వరండాలోకి, బళఅమ్మాయి. తెల్లచీర జాకెట్టుమాత్రం దిడ్డాత్మతంగా గోచరించింది. మాఅవిడే అయివుండాలి. కాని రూఢిగా చెప్పలేను. ఎంచేతనంటే, రెండున్నరఏళ్ల క్రిందట పెళ్లిలో తలవంచుకుంటుగా ఏంచూశానో అంతే! తిరిగి చూడలేదు. అవకాళ మొస్తేగా! మన హిందూసంఘంలోవుండే దిక్కుమాలిన కట్టుబాట్లే యివి. బాగుపడమని,ఎంతమందిఘోషిస్తే ఏంప్రయోజనం?ప్రవక్తలు,సంస్కర్తలు పుట్టిపోతూనేవున్నారు. మనం, మనసంఘం, క్లీలమ్మం– యిట్లాగే వున్నాం. అచలాయతనం– కాదండీ మన జీవితమకుటం–మరి!..... సరే ఈనీతిబోధలక్కంగానండి, పెళ్లిలో సరిగా చూడనిమాట వాస్తవం. మీతోడుసుమండి! అందుచేత యిప్పుడు మనస్సు ఆఅమ్మాయి నిమ్నోన్నతమైన వైపు జోరబడి కొంచెం సంచలనం చెందినమాట రూఢి. మళ్లీ ఎందుకు మీతో అబద్ధంచెప్పడం. కాని అన్నిభావాలు సమరతితో బిగబట్టుకొని–నాకెగదా అని వూహించి కొండికంచం వున్న ఆసనం ఆక్రమించాను. అంతవరదాకా, నాసికాగ్రం హస్తాగ్రంతో మూసుకొని విశ్వామిత్రుడు పోజుపెట్టి, ఊర్ధ్వరేతుడు నీళ్లతో ఊర్ధ్వలోకాల్ని దర్శిస్తూ తపస్సమాధిలో మగ్నుడైయున్న మామగారు, వేనక అప్సరాంగనావతరణంచేత భగ్నపరుపబడినవాని వలె కళ్లుతెరిచి నావంకచూచి, నివ్వెరబోయి, కొంచెం వొత్తిగిలి,

"అయితే పట్టుబట్ట తేలేదూ?" అన్నాడు.

"ఊహూ."

"బనీనుకూడా విడవడం మానేశావా?"

"లేదు. కొంచెం చలిగావుంటేను."

"చలిగావుందీ. చలి. మేమంతా మనుష్యులం గామూ. చలివుందనుకుంటే వుంది; లేదనుకుంటే లేదు. మొన్నే క్లబ్బులోచెప్పారు. ఇటీవల నవంబరులో మనమహర్షి సాంబమూర్తి గారు ఉత్తరహిందూస్థానం వెళ్లినప్పుడు కాశీలో తెల్లవారుఝామున నాలుగున్నరకే లేచి గంగలో స్నానం చేసేవారట. రాత్రిళ్లుకూడా అట్లాగే అంగవస్త్రంతో వుండేవారట. యూనివర్సిటీ విద్యార్థులందరూ ఫ్లానలుసూట్లు, పుల్ ఓవర్లు, స్వెటర్లు, సాక్సులు దట్టంగా వేసుకుని, "ఇక్కడ చలి చాలా తీవ్రమండీ, కాలువగాని, రగ్గుగాని కప్పుకోండి" అని ఆయన్ను బ్రతిమాలుకున్నప్పుడు,"ఛలా, ఎక్కడ నాకేం అనిపించడంలేదే."–అని ఆంధ్ర అసోసియేషను మీటింగులో హాస్యంచేసారట. నీకు తెల్సుగా కాశీలో ఎంతచలో"

నేను మొండికేసి కంచంవంకే చూస్తూన్నాను. జవాబు చెప్పలేదు. ఇంతలో, నా అల్లుడుతనంమీదికి ఎగిరివచ్చే మామగారి బాణాన్నికి అత్తగారనే సుదర్శనచక్రం అడ్డుపడి, "పోనీండి. ఎల్లా సూర్చుంటే ఏం? విస్తర్లు ఎడం, ఎడంగానే వున్నాయిగా. మీరు కావలిస్తే యింకా కొంచెంమారంగా జరుపుకోండి...అందరూ ఒక్కమోస్తరుంటారూ?" అని ఎత్తిపొడిచింది, వడ్డనసాగిస్తూ. అత్తగారు నాపక్షం. మేగదాయని ఆనందించాను. కాని మామగారేనా మెత్తగా వూరొక్కనేవాడు? అగ్నిపర్వతంలాగ పేలి—"ఛండాలం ముండా, నువ్వూ చెప్పేదానివే నాకు; స్గర్గలేక" అని గర్జించాడు. ఆధాటికో, లేక విధివశాత్తుగానో తెలియదు, పైన దండాన ఆరవేసిన గావంచా గ్రుల్లి క్రిందపడ్డది. నాసండెల్లో రాయి ప్రవేశించింది. మామగారి వైఖరిని గురించి, కోపాన్నిగురించి, కబ్జాలప్రయోగాన్నిగురించి, యిదివరకే వి న్నా గాని, స్వ యంగా అనుభవం లేదు.



"ఏమిటి నీపిండాకూడు.....రేపే నేతితప్పాలా బయటపడేస్తావా ఏం?"

అందుచేత యీస్వల్పందానికే చెదిరిపోయి, భోజనం సవ్యంగా ఎల్లా చెడ్తుందాఅనే సంశయంలో పడ్డాను. నా ఎడంప్రక్కను హార్చున్న భావమరిదికి ముఖాన నెత్తురు అప్పుడే నిమ్మళించింది. అత్తగారు ఆకేకకు హడిలిపోయి కిక్కురుమనకుండా వడ్డనపూర్తిచేసింది. నాకు మొదట్లో కొంచెం భయమేసిందన్నమాటేగాని, ఎంత చెడ్డా అల్లుణ్ణి గదా, తలతిక్కగా వుంటేమాత్రం వచ్చిన నష్టమేమిటి అనే ధీమ వుతో వున్నా.

కలియబడ్డాం!

భోజనానికి! వణుకుతూన్న చేతుల్తో అత్తగారు నేతిచుక్కా పుచ్చుకొని, చాలు అన్నా ఆగకుండా ఓపావుసేరు గ్రుమ్మరించింది కంచంలో. చూశాడు యజమాని. భళ్ళున కన్నెర్రజేసి, ముక్కోర్లు ఎత్తిపెట్టి: "ఏమిటి నీపిండాకూడు, సత్రబొక్కువ్యాపారంగా వుంది. అంతంతబోర్లిస్తా వెందుకు? రేపేనేతి తప్పాలా బయట పడేస్తావా ఏం? ..... అడేమిటి నీబొంద. ఆగరు వులు అంతంత వడ్డించావు కంచంచుట్టూ-గేదెక్కట్టు మొదల్లే. కావాలిసి వుంటే అడిగివేయించుకోమూ. మొహమాటమా ఏంటీ" అని స్వరయుక్తంగా పనస ప్రారంభించాడు. ఇటువంటి ధాటీలకు అల వాటుపడ్డ అత్తగారు లక్ష్యంచేయకుండా తనపని చూచుకుంటోంది. నాకు లోపల నవ్వూ వస్తోంది, రోషమూ వస్తోంది. కాని ఏమీ అనలేక నాపనిమీద నేనున్నాను. మామగారు లోటులేకుండా అడిగివేయించుకుని తింటూ, అటూయిటూ చూపుతో తనకి మొనలుపెట్టాడు...గ్రహచారం...కంటపడ్డాడు!--కూడుకు, నోరు తెరవడానికి భయపడి, విస్తట్లో వున్న ఆగరువు ఒకదానిమీద వ్రేలుపెట్టి, అది కావాలి అని తల్లికి సంజ్ఞచేశాడు. పట్టుకున్నాడు తండ్రి: "దరిద్రుడా! పానకాలరాయుడ్ని, బాడీరాయుడ్ని మించి పోతున్నా వేం? సత్రాలవెంబడి పంపుతా రేపటినుంచీ--" అన్నాడు. నాకు ఫక్కున నవ్వువచ్చింది. సహాయపుకుని, మామగారివైపు తిరిగి "పోనీండి, చిన్నపిల్లాడు. ఎందుకల్లా కసుమతారు?" అన్నాను.

"చిన్నపిల్లాడు...వంటిపిల్లా డన్నావుకాదు, నయం రేపు రోగమొస్తే ఎవరు చేస్తారు? సంపాదనంతా తిండికీను డాక్టర్ల బిల్లుకీనా? అవ్వతీసిన గంధం...సరిట! అల్లా వుంది."

నేను మళేమీ అనలేదు. ఇంతలో అత్తగారు వినీవినబడ కుండా "చాలు, నాటకం" అని ముఖం చిట్లించుకొని, "ఒసే అమ్మాయి, ఆర్మాలులో వున్న కొండిగిన్నయీనా పెట్టిపోవే. మర్చి పోయినాను." అని పాలికేక పెట్టిందిమా ఆనిడేగదా వచ్చి యివ్వాలిసింది. తప్పనిసరిగా కంటపడ్తుంది అని ఉద్విగ్నుడుతూ, ద్వారంవంక కొంచెం దొంగతనంగా చూడ్డం ప్రారంభించాను. చూస్తూనేవున్నానుసుమండీ, కాని అదృష్టమంటేనో అన్నీ వున్నా యీబట్టి ఆ అమ్మాయి మేము తూర్పున్న తట్టున వెనకవున్న ద్వారంలోంచి వచ్చి, అత్రంతో గిన్నె మాటెనక జారవిడిచి చక్కా పోయింది. గిన్నె చప్పుడవడం, మామగార్లు గర్జించడం—రెండూ ఒక్కమారే సంభవించినై "ఉండాలా, వూచ్చిపెట్టుకుపోవాలా. పాడుపిల్లా, ఎన్నిసార్లు చెప్పాను శ్రద్ధగా వుండమని!" అన్నాడు. శ్యాలకుడు గిన్నె అందుకొని నాకు అమర్చాడు. అత్తగారు పాయ సం వడ్డించింది. ఆద్రవం ఏమిటో తెలియక ఓగరిపెడు పోసిందాకా ఓపికపట్టి, చెయ్యి అడ్డుపెట్టాను. ఆనిడెకు ఏంచెయ్యడానికీ తోచక చూస్తూండగా యజమాని అందుకుని, "ఊ, చాలును. తెలియడం లా కావలిస్తే అడుపతాడులే." అన్నాడు. "అబ్బే, చాలడం, చాలకపోవడం కాదు. నాకు పాయసం సయించదు" అని విన్న వించాను.

"సహించదూ. నిక్షేపం లాగుంటేను. కాఫీహోటల్లల్లో అయితే వెడ్తుందీ లోపలికి." అని ఎత్తిపొడిచాడు. ఊరొర్కొ న్నాను. అదొక్కటే భక్ష్యం అవడంచేత, అది నేను ఆరగించక పోవడంచేత అత్తగారి నవనీతపు మనస్సు చివుక్కుమని, "నా చేతులు పడిపోనూ. అల్లాగనితెలిస్తే మరోటే చేసేదాన్ని" అన్నది సన్నగా. విన్నాడు పాములచెవుల మామగారు. "ఏం, దీనిక్కేం, తెగులా, పెద్దరోగమూ. అందరి యిళ్లల్లోను యింతకంటె ఎక్కువ చేసుకుంటారా?" అని గుమగుమలాడుతూ, తాను మరినాలుగు గరిటెలు వడ్డింపించుకొని, క్షీరాన్నంయొక్క గుణగణాల్ని విశదీక రించి పాగుడ్తూ జుర్రడం ప్రారంభించాడు. నక్క-కొంగ కథ జ్ఞప్తికి వచ్చి నవ్వుకొన్నాను. తర్వాత, పెరుగు వడ్డించేప్పుకు మరింత రాద్ధాంతంతో—అక్కడికి భోజనకాండ సమాప్తి.

సరాసరి నాకు ఏర్పరచబడ్డ గదిలోకి వచ్చి ఈజీచైరులో విశ్రమించాను. శ్యాలకుడు తాంబూలంతెచ్చి బల్లమీద పెట్టివెళ్లాడు. అంతలోకే మామగారు ప్రత్యక్షమై, "ప్రయాణ బడలిక వుంటుంది. పడుకో. మాట్లాడేది ప్రత్యేకం ఏముంది?"అని నేనేమీ బదులుచెప్పక పూర్వమే చక్కా పోయినాడు. చేసేదేమీ కన్పడక, తాంబూలం వేసుకోవడం పూర్తిచేసి, ఎలిక్ట్రిక్‌లైటు ఆర్పేసి పాన్పుమీద బరిగాను. భుక్తాయాసంచేత కొంత, క్లాంత్యధికంచేత కొంత, చాలానేపటివరకు నిద్రపట్టక ఆలోచనాపరంపరలు విజృంభించినై. రైల్లోజేష్టమైన వల్లటిమనిషి, తిక్కశంకరయ్య అయిన మామగారు, తటిల్లతాప్రభతో మెరసి మాయమైన మాఆనిడె-వరుసగా తలపుకు వచ్చినై. తుద కెప్పుకు నిద్రపట్టిందో నాకే తెలియదు.

* * * *

కొంతజాను గడదిపోయింది. బహుశః పన్నెండుగంటలు అయి వుంటుందేమో అనుకుంటా—లోపలయింట్లోంచి కేకలు, రాద్ధాంతం వినబడ్తోంది. రంగం వంటింటివైపు అవడంచేత మాటలు స్పష్టంగా వున్నాయిగావు. కాని, మామగారు, అత్తగారు ఏదో వాగ్యుద్ధంలో ఉన్నారనిమాత్రం సుబోధక మైంది. ఇంటివ్యవహారాలేమైనా నేమో వని ఊరొర్కొన్నా. మరికొన్ని నిమిషాలకు వారిద్దరూ ఒక రొకరు

తుమకుంటూ, నేను పడుకున్నగదికి ఎడమవైపునున్న మామగారి ఆఫీసుగదిలోనికి వచ్చారు. ఆయన గబగబా ఏదో డ్రాయరులాగడం వినబడ్డది. అత్తగారు అంటోంది: "ఊరోర్కోండి, బాసుండదు. అతను వింటే బాసుండదు ఇంతమా మనం కంటితో చూడ లేదామె. దొంగతనం కట్టడం ధర్మమా?" "చూడకపోతే మాత్రం, అతనుతప్ప యింకెవ్వరు రావడానికి అవకాశం వుంది? దరిద్రం లుచ్చా. ఇంటికి పంపగకని పిలిస్తే యింతపని జేస్తాడా! తెల్లవారనీ, పోలీసులాకప్పుగో వేయించి మక్కెలు విరగేయించి, డబ్బు కక్కిస్తాను. ఫుంఖానోర్ వెధవ."

"ఊరోర్కోండి, ఊరోర్కోండి. బాసుండదు. పక్కగదిలోనే పడుకున్నాము. వినబడ్తుంది. నేను తిన్నగొద్దీ, మీరు హెచ్చుతాకేం? .....పోనీండి, నాకాసులపేరు తీసుకు ఘుగ్గుపెట్టండి. మీ నాలుసువందలు మీకు వస్తాయి."

"అప్రాచ్యమండా. నీ కాసులపేరు తడ్డమేసి అల్లుడి దొంగతనం దాస్తానా? వాడు చేసిన అపచారంపని నచ్చిందేం? ఇల్లాంటి అత్తలుండబట్టే అల్లుళ్లు ఆటలు సాగుతాయి. కాశీచదువుకు వెళ్తానని, రామేశ్వరంయాత్ర చెయ్యాలని, తిరుపతిమొక్కు తీర్చుకుంటానని—మామగార్లకి ఉత్తరాలు బరాతం. అవేమీ జరక్కపోతే గదిలోకి పోనని, అన్నమ్మయిని వల్లనని, మీ గడపెక్కనని బెదిరింపులు. శుంఠమండానాల్లు. అన్నింటికి అత్తగార్ల ఆమోదన. అల్లుళ్ల కోర్కెలు తీర్చిందాకా యింట్లో రొమ్ములివ కుంపటివకు. దిక్కుమాలిన ఆడజాతి.....ఇవన్నీ యిల్లా వుండగా, నీపోరు పడలేక, పోనీ పంపిద్దాం నాలుసుపెత్తుకులు తినిపోతాడు, మళ్లీ మూర దేశం వెడ్తాడు గదా అని పిలుస్తే—నాలుసువందలరూపాయల నోట్లూ అమాంతం మాయంచేస్తాడా. వొళ్లు మండిపోతోంది. చెవు లేక్కడ యిప్పుడే అడుగుతాను."

"వద్దు, వద్దు. నామాట వినండి. పగ్గం వెడ్తాను. తెల్లవార నీండి, పోనీ మీసందేహం అట్లాగే తీర్చుకుందురుగాని. మీరు కాక పోతే, నేను అడిగి తెల్సుకుంటాను. పోలీసుదాకా వెళ్ళకండి. నలు గురునోళ్లల్లోనూ పడ్డంతప్ప వేరే ఏం లేదు. ఇప్పటికే మన సంగ తంతా వీధుల్లో తెలుసు. నామనవి వినండి."

ఇంతలో నాగదితలుపు తోసినట్టుగా శబ్దమయ్యేసరికి కన్నెత్తి చూచాను. నల్లటి చీరల్లో, తెల్లనిదుస్తులు ధరించిన వ్యక్తి వాకిలి దగ్గర సంచరించింది. చావగొట్టడానికి మామగారే పరశురామావతార ప్రభతో వచ్చారేమోనని బెదిరిపోయాను. కాని కొంచెం నిదా నంగా చూస్తే స్త్రీరూపం. అత్తగారేమో ననుకున్నాను. కాని పోలిక సరిపోలేదు. కాని మాఆనిడేమో ననుకోడానికి ఆట్టే ఆధా రాలూ కన్పడలేదు.

రెండుమూడు నిమిషాలు ఆవ్యక్తి అక్కడే తలుపుదగ్గర నిల బడ్డది. ధైర్యం తెచ్చుకొని పలుకరించాను.

"ఎవరు వారు?"

....

"ఎవరు వారు?"

"నేనే—" మా ఆవిడెకొంతు స్ఫురించింది.

"ఎందుకు రాధా?"

.....

"ఎందుకు యిప్పుడు వచ్చావు?"

"కొంచెం మాట్లాడ్డానికి—"

ఏమీ అర్థంకాక, మంచం దిగి స్విచ్‌వెయ్యబోతుంటే "వద్దు" అన్నది. దిగ్గరకు వెళ్లి ఆప్రయత్నంగా రెండుచేతులూ రాధాభుజం మీద వేసి, మంచందాకా తీసుకెళ్లి కూర్చోపెట్టాను. ఇంకా తెల వంచుకునేవుంది.

"ఏమిటి విషయం చెప్పు" అని చేత్తో రాధముఖం పైకి యెత్తాను. కన్నీళ్లు కారిపోతున్నవి.

"ఎందుకు ఏడుస్తున్నావు?"

.....

"చెప్పు, భరణం లేదు. ఎందుకు?"

"చెప్తాను, కోపం రాదుగదా?"

"రాదు."

"నేను చెప్పినట్టు చేస్తారా, మరి?"

"ఏమిటో చెప్పు."

"చేసి తీరాలి. లేకపోతే బ్రతికను."

"చేస్తాను, చెప్పు."

మా నాన్నగారు ఆఫీసుడ్రాయరులో, సాయంకాలం క్లబ్బుకుపోతూ, పార్టీ యెవరో యిచ్చిన నాలుసువందల రూపా యలకట్ట పెట్టారట. ఇందాక ఆరగంటక్రింద చూస్తే లేదుట. మీరు తీశారని ఆయననమ్మకం. ఊరోర్కోమని అమ్మ ఎంత బ్రతి మాలినా వినడం లేదు. రేపు పోలీసుల్తో చెప్తారేమోగూడా."

"నామీదే ఎందుకు ప్రత్యేకంగా అనుమానం?"

"సాయంకాలం మీరేగా యింట్లో వుంది. ఈగదిలోంచి మెల్లగావచ్చి తీశారని నమ్మకం."

"డ్రాయరు తాళంవెయ్యలేదూ?"

"వేశారు. కాని యథాలాపాన తాళంచెవులు బల్లమీదనే మరిచిపోయినారట."

"నాకర్లు తీసివుండకూడదూ?"

M. K. R.

కడుగాలు

శ్రీనగరపు పడవ

V. R. C.

ది భారత్ యిన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్.,

హెడ్ ఆఫీసు :

భారత్ బిల్డింగ్సు, లాహోరు.

(స్థాపితము 1896.)

భారత దేశమందలి పురాతనపు జాతీయ భీమాసంస్థ.

జీవిత భీమావిషయమున సమస్త సౌకర్యములొసంగి ప్రజాసేవ నొనర్చుటకు స్థాపింపబడినది.

గత అంచనా బోనసు— } రు. **25**/-లు. యావజ్జీవిత భీమాకు.
సం॥కు రు. 1000 లకు } రు. **21**/-లు. యెండోమెంటు భీమాకు.

భీమావిషయమున అత్యధికమగు బోనసు ప్రథమముగా ప్రకటించినది భారత్ మాత్రమే.

"భారత్"లో యిన్సూరుచేసి దానిలాభములను పొందుడు"

"భారత్"యొక్క యేజన్సీ అనగా, ప్రజాసేవకీయుము, గౌరవప్రదమైన స్వతంత్రజీవనోపాధి సంగ్రహించుకొనుము యగును.

వివరములకై యీక్రిందిస్థలములలోని యేమేనేజరు వేరనైనను వ్రాయుము.

మద్రాసు. మధుర. కాలికట్టు.

THE COCHIN CHEMICAL Co.,

ది కొచిన్ కెమికల్ కంపెనీ,

ఆయలూరు - కొచ్చిన్ స్టేటు

(మాచే తయారుచేయబడినవి)

1. "క్లోరియాజీ" టూత్ పేస్టు, ట్యూబు	రు.	0	8	0
2. "క్లోరియాజీ" టూత్ పౌడర్, (ప్యాకెటు 0 1 0) స్లీసా	,,	0	4	0
3. "టాచ్ మహల్" గుడ్డలసబ్బు 50 పౌనులు	,,	8	0	0
4. "హెచ్ అండ్ యస్" రబ్బర్ సొల్యూషను డజను	,,	1	5	0
5. "హారిసన్సు" ఉష్ణప్రదేశపుతేనె, "డి" విటమిను కలిసినది సీసా	,,	0	12	0
6. "చాకొలాక్సు" ఆదర్శనీయమైన తీయని భేదిమందు 50 బిళ్లలు	,,	1	0	0
7. "కోకెమికో" సువాసన గల తలనూనె 4 ఔన్సుల సీసా	,,	0	12	0

హరి అండ్ సన్సు, మేనేజింగు ఏజంట్లు.

HARI & SONS,
MANAGING AGENTS.

గవర్నమెంటు

సిల్క్ వీవింగ్ ఫ్యాక్టరీ - మైసూరు

భారతదేశమునందలి పట్టు మిల్లులలో అగ్రగణ్యమైనది. మిక్కిలి నాజూకుగల సొగసైన పట్టులో అనగా, జార్జిటీ, క్రేపిడిసైక్, సటిక్, టఫెటా మున్నగు రకము లందు ప్రత్యేకనిదర్శనము గావింపబడుచున్నది.

అద్దకము, నేత మున్నగువానికి ఆధునికయంత్ర సముదాయము నుపయో గింపబడుచున్నది.

గవర్నమెంటువారి సైలేచరులో తీయబడిన శుభ్రమగు మైసూరు పట్టుదారమే వాడబడుచున్నది.

ఈఫ్యాక్టరీయొక్క జార్జిటీ, క్రేపె, టఫెటా రకములచీరలు మిక్కిలి మనోహర ముగా నుండును.

మైసూరుపట్టు చాలకాలము నిలచుటకు, నిగనిగమని మెరయుచుండు కాంతికి చక్కదనమునకు పేరొందినవి.

రంగువెల్లబారిన పట్టుగుడ్డలకు తిరిగి అద్దకముచేయుట, గొప్పగొప్ప ఖరీదుగల పట్టుచీరలు తయారుచేయుట మా ప్రత్యేకలక్షణము.

మిగిలిన వివరములు కోరువారు దయచేసి వ్రాయుడు:—

సూపరింటెండెంటు,

సెరికల్చర్ యిన్ మైసూరు.

మనంతోడి రోడ్, మైసూరు.

"ఇద్దరునౌకర్లూ, దాసీపిల్ల అయిదింటికే వెళ్లిపోయినారు."

"మీ అన్నయ్య ఏమైనాడు?"

"వాడు ఆడుకోడానికి వెళ్లివచ్చి, మీతోపాటు భోజనం చేసి పడుకున్నాడు."

"అయితే యిక మిగిలింది నేనే నన్నమాట. అందుచేత నా మీద అనుమానం బాగానే వుంది. మీనాయన వచ్చి పోనీ నన్ను అరెస్టుచేయిస్తాడా?"

"అరెస్టుచేసే అరెస్టుచేస్తారేమో తెల్లవారి. లేకపోతే పెంకె మనిషి. సరాసరి వెళ్లి పోలీసులో రిపోర్టుయిస్తారేమో.....అబ్బా! భయ మేస్తోంది." అని వెక్కి వెక్కి ఏడుస్తూ నాతల్లో మొహం దాచుకుంది.

దగ్గిరగాతీసి, పమిటికొంగుతో కన్నీళ్లు తుడుస్తూ అన్నాను—"ఏమవవద్దు. ఏం చెయ్యాలో ఆలోచించు. యథార్థానికి నాకేం తెలియదు."

"అవును. లేకపోతే నిజంచెప్తారా. ఆయన నేమో మతిపోయినిమ్మల్ని అంటున్నారు కాని."

"అదే యిప్పుడు విచారించవలసింది. నిందారోపణచేసి అల్లరి పెడ్తాడేమో?"

"అని నడుమునుండి ఆభరణంతీసి చేతులోపెట్టింది"

"అందుకే వచ్చాను. ఇదిగో వడ్డాణం. ఉంచండి. తెల్లవారి త్వరగా అంగడికివెళ్లి, వస్తువు మార్చి పైకం తీసుకురండి. నాలుగు వందలకు పైగా వస్తుంది. నవర్నుగరి హెచ్చుగా వుంది." అని నడుమునుండి ఆభరణం తీసి చేతులో పెట్టింది.

"అంతపని నాచేతుల్తో చెయ్యనా? వేరేమార్గ మేమీ లేదూ?...ఇంతహా నేనేమీ ఎరగనే. డబ్బు యిస్తే నేరం వొప్పుకొన్నట్టు కాదా? అదిమాత్రం అపర్దిష్టకాదా?"

"నిజమే.....పోనీ, ఓపని జేదాం. మీరు డబ్బు పట్టుకురండి. నేను తిరిగి దాన్ని డ్రాయరులో రహస్యంగా పెడ్తాను. ఆయనే చూసుకొంటాడు."

"ఆఆలోచన బాగానే వుంది. కాని నామనస్సు యింతపనికి వొప్పుకోవడం లేదు."

"నాకోసం చెయ్యండి. దణ్ణం పెడ్తాను. ఇందాకటినుంచీ నా నుండె బ్రద్దలైపోతోంది." అంటూ రెండుచేతులూ పట్టుకుంది.

మనస్సు కరగింది. రాత్ర చెప్పినట్టే చేద్దామని నిశ్చయించుకున్నా. సరేనని మాట యిచ్చాను...రాత్రముళ్ళం విప్పారింది. కన్నీళ్లు కట్టిపై. ముఖం తుడుచుకుని, వడ్డాణం నాతలగడక్రింద భద్రపరచి, "తెల్లవారగానే ఆలస్యం చెయ్యకుండా పని పూర్తి చెయ్యండి. వెళ్తాను" అని లేచి నిలబడ్డది.

"వెడ్తావా?"

"ఊఁ."

"మరి, మీనాన్న నీవడ్డాణ మేదని అడుగుతే?"

"ఏదో చెప్తాను...తర్వాతసంగతి అది."

"నాకోసం వడ్డాణం దానంచేస్తావా?"

"ఇంటులో పిస్తదానమా? తర్వాత మీరు సంపాదిస్తే తిరిగి చేయించుకోవూడదా? అయినా వడ్డాణమెందుకు నాకు? ఎవరికి ప్రీతి నగలంటే.....మాదొడ్డమ్మగార్ని ఎరుసున్నారుకామా. ఆవిడే తన నగలన్నీ విద్యార్థులకు దానంచేసింది. దొడ్డయిల్లాలు. చదువంటే అంత ఆపేక్ష. దానము ధర్మము అంటే ఆమెర్దా.....నా కెందుకు నగలు. అన్నిటికీ మీరే వున్నారు.....వెడ్తాను."

"ఊఁ. వెడ్తావా?"

"ఊఁ."

"వెళ్లిపోవడమేనా? నీయొక్క మాటలచేత, చేష్టలచేత నాహృదయకుంజంలో ఆనందాన్ని పల్లవింపజేశావు. ఉన్నతభావాలతో ఉత్తేజితుణ్ణిగా జేశావు. నా భాగ్యానికి గర్విస్తాను..... ఒక్కమారు.....నెళ్లడమేనా?".....

జవాబులేదు. ఆమెకర్లుమాత్రం నవ్వినట్టుగా కనపడ్డాయి. చెయ్యి చాచాను...అందుకుంది. దగ్గరకు తీశాను.....

.....

చెదిరిన మాలతీచెండును, నలిగిన చీరెను సర్దుకుని, త్రపతో తలవంచుకుని, "ఇక వెళ్లవచ్చునా?" అన్నది మెల్లగా. ఏమీ అనలేక నవ్వాను. తను నవ్వుతూ చీకట్లో మెరుపుతీగల్లే మెరుస్తూ, తిరిగిచూడకుండా వెళ్లిపోయింది.

క్షణమాత్రమే సంభవించిన సౌఖ్యాన్నిగూర్చి అదృశ్యమైన ఆనందమూర్తినిగూర్చి ఆలోచన నెమరవేస్తూ పడుకోగా, జరిగిన కలహం, జరుగవున్న యుద్ధకాండ తలపుకు వచ్చినై. కలతనిద్దరతో తెల్లవారింది.

* * * *

కాలకృత్యాలు తీర్చుకుని, ఛప్పన దుస్తులు వేసుకుని బయల్దేరాను. శ్యాలకుడు ప్రత్యక్షమై "బయటికి వెడ్తున్నావా బావా? ఉండు కాఫీ త్రాగి వెడ్దుగాని."

"కాఫీ లేదు, నీమొహం లేదు. మాట్లాడకు."

"ఎందుకు, కోపంగా వున్నావు?"

"కర్మంచేత—" అని ఉత్తరీయం మీదవేసుకుని చర్రున బయటికి బయల్దేరాను. వాకిలిదాకా వెళ్లేసరికి మామగారు ఎదురొచ్చారు. అగాము.

"ఎక్కడికి బయల్దేరావు ప్రొద్దున్నే?"

"బయటికి."

"ఎందుకు?"

"పనుండి."

"ఏం పని?"

"ఏదైతేనేం?"

"అల్లాగేం? సరే అయితే.....నేను నీతో మాట్లాడాలి."

"మాట్లాడవచ్చు."

"నిన్నొకవిషయం అడగదల్చుకున్నాను, నిష్కర్షగా."

"అడగవచ్చు."

"నిన్న సాయంకాలం నాఆఫీసు డ్రాయరులో నాలుగువందలరూపాయల నోట్లకట్ట పెట్టాను. రాత్రిచూస్తే కనపడలేదు."

"అయితే?"

"ఆవిషయం నీకేమన్నా తెలుసా?"

"ఎల్లా తెలుస్తుంది?"

"తెలియదేం?.....అంచేతే. నీమీద నాకు అనుమాన ముంది!"

"సరే అయితే?"

"ఏమిటి ఆమొండితనం...మర్యాద వుండక్కర్లేదూ?"

"సరే."

"ఆమొండితనమే వద్దన్నాను. ఇచ్చేసినెయ్యి; డబ్బు."

"ఇవ్వకపోతే?"

"ఏం చెయ్యాలో అదేచేస్తాను. తర్వాతా చూస్తాను."

"సరే."

"మర్యాదగా యిచ్చెయ్యి."

"నిజం చెప్తాను. ఆవిషయం నాకేం తెలియదు. మీఅనుమానం, ఆగ్రహం—అంతా ఆధారంలేనివి. ఎందుకు అనవసరంగా గల్లంతుచేస్తారు?"

"గల్లంతు, గల్లంతుచేస్తున్నానేం? నాలుగువందల రూపాయలు, కష్టపడి చెమటోడ్చి సంపాదించినని పోతే నోరునూసుకు ఉండమన్నావేం?"

"అయితే నామీద ఎందుకు అనుమానం?"

"నువ్వుతప్ప తస్కరించడానికి మరెవ్వరికీ అవకాశం లేదు. నౌకర్లు లేరు. అబ్బాయి ఆటకి వెళ్లాడు. ఆడవాళ్లు యింట్లో పనిలో వున్నారు. నీగదిలోనుంచి ఆఫీసులోకి ఉన్న ద్వారం తెరిచేవుంది. ఆసమయం కనిపెట్టి చేచిక్కించుకొనివుంటావు."

"అల్లాగేనని నిశ్చయించుకొన్నారా?"

"ముమ్మాటికి."

"అయితే సరే. ఏంచేస్తారో అది చెయ్యవచ్చు."

"సరే, సరే. ఆమొండి 'సరే' ఏమిటో తెల్పిస్తాను. దబాయిస్తే సరిపోతుందనుకున్నావేం? ఆపాగరుబోతుతనం వదిలించి, డబ్బు కక్కిస్తాను. కబడ్దార్."

"సరే."

"అదే, అదే, ఆజలుబునీళ్లే వదిలిస్తాను."

"సరే".....

ప్రాణం విసుగుచెట్టి, ముఖం చిట్లించుకొంటూ గబగబా లోపలికి వెళ్లిపోయినాడు. నాత్రోవన నేను అంగడికి నడిచాను.

* * * *

గంటున్నర గడిచింది. బజారు వెళ్లి కార్యం చక్కబెట్టుకొని తిరిగివచ్చాను. వచ్చి గదిలోకి ప్రవేశించగానే రాధ మెల్లగా

వచ్చింది. నాలుగువందలనోట్లకట్ట అందిచ్చి, "పైన యింకా ఆరవై రూపాయలు వున్నాయి." అన్నాను.

"అని మీవద్దర వుంచండి. ఇవి నేను డ్రాయరులో పెడ్తాను చప్పుకాకుండ." అని సంతోషితస్వాంతంతో నిమ్మళించింది. మరి ఐదునిమిషాలకు అత్తగారు కాఫీ-ఫలహారం పట్టుకొచ్చి నా ప్రక్కన బల్లమీద పెట్టి, గడపదిగి కొంచెం చాటుగా నిల్చుని, "ఎందుకు అంతతొందరగా వెళ్లారు, ప్రొద్దున, కాఫీయైనాత్రాగకుండా?...తీసుకోండి. (అని నేను నిశ్శబ్దంగా వుండడం గమనించి రెండునిమిషాలుండి) మామగారి శేకలకు ఏమీ అనుకోవద్దు. వారి ధోరణి ఎప్పుడూ అంతే. ఏట్లువచ్చినకొద్దీ ఆగ్రహం ఎక్కువవుతోంది."

"అవును. ప్రొద్దున నాదిగ్గర కొచ్చారు."

"మీవద్దరకా? ఎప్పుడు? నాకు తెలియదే."

"వచ్చారు. వచ్చి రాత్రికాండను గురించి అడిగారు."

"నిజంగానా నాయనా?...ఆయనకు అదేం పోయేకాలం. నేను అల్లా అడగవద్దన్నానే. అయ్యో యిదేం పాపం!"

"అడిగారు, పోయినడబ్బువిషయం!"

"అయ్యో, అయ్యో, అపర్దిష్ట! ఇంటికి పండక్కని పిలవడ మేమిటి, యీ లేనిపోని మాటలేమిటి!"

ఇంతట్లో వాకిటిముందర మోటారుకారుచప్పుడు, సైకిలు గంటచప్పుడు. ఎవరో వచ్చారని అత్తగారు లోపలికి వెళ్లింది. ఎవరో మామగారికోసంకాబోలు అనుకొని, కాఫీగ్లాసు, న్యూసు పేపరు దిగ్గరకు తీసుకొని, ఈజీచైరులో జార్లగిలాను. ప్రక్క-ఆఫీసు గదిలో మామగారిది, మరి అయిదారుగురివి గొంతుకలు వినబడ్డాయి. తరువాత క్షణంలో నాగదితలుపుకు అడ్డమున్న తెరచాటునుంచి 'శార్, శార్' అని వినబడ్డది.

"ఎవరూ?"

"శార్!"

"ఎవరూ?"

కర్టను తొలగించి, ఎర్రజరీతలపాగా పెట్టుకుని, కాకిపార్టు, మర్టు అలంకరించుకున్న అయ్యంగారు సబ్ యిన్స్పెక్టరు అవతరించాడు.

"ఎవరికోసం?"

"మీకోసమే, శార్"

"అయితే రావచ్చు."

"వస్తాను, శార్, వచ్చేటందుకుదా వచ్చాను." అని దర్జాగా వచ్చి ఓకుర్చీలో ఆసీనుడై, "అయితే శార్, నిండా మంచికార్యం చేయించారే?" అన్నాడు.

"ఎవరికార్యం? నే చేయించడ మేమిటి. అర్థంకావడం లేదు. నే నెరుగున్నంతవరకు యీయింట్లో ఎవరి గర్భాధానకార్యం జరగలేదు. మీకు యిచ్చేందుకు ఫలప్రదానం ఏమీలేదు."

"అంతా జోక్‌గా వుందాశార్. అదిదా చెప్తాను. మామగారివి నాలుగువందలు అట్టనే గబక్కున మాయమైందే. ఘమ్మజోర్‌గా వుందా?"

"అయితే ఏంకావాలి యిప్పుడు?" అన్నాను, జరిగిందాన్ని, జరుగుతున్నదాన్ని, జరుగబోయేదాన్ని సమన్వయంచేసుకొని.

"మీరుదా కావాలి శార్. ఈచోరీ వున్నదే, శార్, యీ చోరీ, దానివిషయందా, మీకేమన్నా కొచ్చమైనా తెల్సునా, అందును. ఆఁ. ఆమ, అదిదా కావాలి శార్."

"ఊఁ. కావాలిస్తే?"

"ఎన్నయిదీ. నిండాట్రబుల్‌గా మాట్లాడుతాశే శార్. అడిగేదానికి నేరుగా సమాధానందా చెప్పమీ."

"అంటే, ఆకొంగతనానికి నాకూ ఏమన్నా సంబంధ మున్న దేమోననా ప్రశ్న?"

"ఆఁ. ఆమ. అదిదా ముఖ్యమూ."

"ఆవిషయం నాకేం తెలియదు."

"అదంతా ఇల్లెశార్. మీమామగారుదా నాకు చెప్పినారూ, మీకే తీసివుండేది అని."

"అయితే ఆయన్నే అడగండి ఆవిషయం."

"ఘమ్మ. ప్రయోజనమిల్లె కబుర్లు యెందుకు శార్. నిజందా ఖయ్యకూడదా? అట్లా దుడ్డుచా ఎత్తితే, నిండా ఆక్వర్డ్‌గా లేదా సామీ!"

"నోరుముయ్. సాంబారుకబుర్లు చెప్పక. అనవసరంగా బోల్లు మాట లంటే చెవు లెక్కిస్తాను."

ఇంతలో మామగారు "రండి, డ్రాయరు చూపిస్తాను." అని ఇన్‌స్పెక్టరును కేకవేశారు. అతను నమ్మగూడా రమ్మన్నాడు. పోసీ గదా అని వెళ్లాను. ఆఫీసుగదిలోకి పోయేసరికి అఖండమైన దృశ్యం గోచరించింది. వాట్లో ఎర్రతలపాగావాళ్లు విచ్చుబాకులతో డజను మంది. ఈ కలవరమంతా గమనించి మూగిన త్రోవపోయ్యేవాళ్లు రెండుడజన్లు. ఆవతలగదిలో కన్నీళ్లతో కుమిలిపోతూన్న రాధ, అత్తగారు.

మామగారు ఆవేశంతో చదివించుకుపోతూ, "ఇదిగో నండీ, యిదీ డ్రాయరు. తాళంచేతులు యిక్కడ మరిచిపోయినాను. ఇందులోనుంచి ఆగదిలోకి వున్న ద్వారం యిది. తెరిచే వున్నది. నిన్న సాయంకాలం అదృష్టవశాత్తు నాకర్లండరు పెందరాడే వెళ్లిపోయినారు. కాబట్టి నే చెప్పేదేమంటే..."

ఇంతలో యిన్స్పెక్టరు నావంక



"మామగారు ఆవేశంతో చదివించుకుపోతూ.....
ఇందులోనుంచి ఆగదిలోకి వున్న ద్వారం యిది."

చూచి, "ఏమంటారు?" అన్నాడు.

"ఏమిటి అనేది, అందులో పెట్టారుకాబోలు. మాయమైంది."

"మాయమైందా, శార్, తమరు తీస్తేదా మాయమౌతుంది." అని, మామగారివైపు తిరిగి, "తాళం గట్టిదిగాదా శార్!" అన్నాడు.

"అయ్యో, గట్టిదేనండి. నాలుగులివర్లది. కాని ఏం లాభం? చెవులు బల్లమీదే మరిచిపోయినాగా? ఇదిగో చెవి, దీనితో తీసి వుండాలి." అని చెవి అందులోపెట్టి డ్రాయరు లాగాడు. లాగి లాగకముందే "ఆఁ" అని ఆంబోతురంకె ఒకటేసి, "ఉన్నది, ఉన్నది" అని నెత్తివాడల్లే గంతులేశాడు. ఇన్స్పెక్టరు మామగారివద్దరకుపోయి, చేతులో కట్ట పరికించి "ఉన్నాయా, శార్, చాలగమ్మత్తుగుండే, శార్. మాడిపార్టుమెంటుపేరు చెప్పేసరికి ఆట్లుండాలి శార్" అని ఆత్మస్తుతి చేసుకొన్నాడు. మామగారు నోట్లు సరిగా లెక్కపెట్టుకొని, ఉదారహృదయంతో, ఇన్స్పెక్టరుకి, బృందానికి వందనసహస్రాలు అర్పించారు. వచ్చి చేసిన ఘనకార్యానికి సంతోషిస్తూ, అంతా తనమీదే మేనని దృఢంగా నమ్ముతూ, నావైపు తిరిగి, "పోదునా, శార్. నిండా బుద్ధిశాలిపని చేస్తిరి. ఒకవేళ తీస్తిచే అనుకో, తిరిగి అట్లా పెట్టివేయవలదా. నిండా మంచివాడవు శార్" అన్నాడు ఇన్స్పెక్టరు. "నోరుమూయ్. ఆశ్చర్యకరం. ప్రాణంతో వెళ్తున్నందుకు సంతోషించు." అని గిరాలున నాగదిలోకి వచ్చి, నాసామాను సర్దుకోవడం మొదలుపెట్టాను.

ఇంతలో ఎక్కడినుంచో రాధ వచ్చింది. తానుచేసిన ఆలోచన, ప్లానూ సక్సెసవిగదా అనే సంతోషం ముఖంలో తాండవిస్తోంది. కాని నాహఠావిడి గమనించి కొంచెం తెల్లబోయి, "ఎందుకు సర్దుతున్నారు?"

"వెళ్లిపోతున్నాను, మాఊరు."

"వద్దు, వుండండి. వెళ్లద్దు, నాకోసం..."

"వుండను, రాధా. అడ్డుపెట్టకు. ఒక్కనిమిషంగూడా వుండడానికి నాకు ఆస్కారంలేదు. జరిగిన అవమానం చాలు. పెళ్లి అయిన రెండేళ్లకు మొదటిసారి వచ్చినందుకు మీనాన్నగారు దయ

చేసిన పండగమామూలు చాలు. చాలాసంతోషం. కాని వచ్చినందుకు విచారం ఏమాత్రం లేదు. చాలాసంగతులు క్రొత్తని తెల్సుకున్నాను. ముఖ్యంగా, నీయొక్క ఆపేక్ష, అనురాగం ఎంత ఉత్తమమైనవో తెల్సుకొన్నాను. నిన్ను యిటువంటిస్థితిలో వుంచడం యిష్టం లేదు. వీలైనంతత్వరలో పిలిపించుకుంటాను, నాపట్టరకు." అని సర్దుబాటు పూర్తిచేసి, కన్నీళ్లు వరదలుకట్టిస్తూ దీనంగా నిలబడ్డ రాధదిగ్గరకు వెళ్లి, "విచారపడద్దు. మీనాన్న చేసిందానికి నువ్వేమి చేస్తావు? త్వరలో యిద్దరం సుఖంగా వుందాం. నే వెళ్తున్నానని విచారపడద్దు. వెళ్లడమే మంచిది." అని కన్నీళ్లు తుడిచి, "మంచిపిల్లవు— బండ్రోతును బండి తెమ్మని చెప్పు" అన్నాను. చెప్పినదానినంతా క్షణంలో గ్రహించి, మారుమాట లేకుండా ధస్సున వెళ్లింది రాధ.

మరి అయిదునిమిషాలకు అత్తగారు వచ్చింది, మామగారి చర్యకు క్షమాపణ చెప్దామని. కాని సామాను సర్దిపుండడం గూచి నిర్భ్రాంతపోయి, "ఏమిటో?" అన్నది.

"ఏమీలేదు. ఊరికి వెళ్తున్నాను" అన్నాను.

"అమ్మో, అమ్మో! అంతపనే నాయనా! నామీది ఒట్టు. క్షణిను పండగ. అట్లు వెళ్లకూడదు. జరిగినదంతా మరచిపోవలసింది. మామగారి సంగతి తెలియని దేముంది. నాకోసం ఉండండి. నా మాట కాస్త వినవచ్చు. మా కింక తలపెట్టకుర తిరగడానికి ఆస్కారం వుండదు. బ్రతిమాలుకుంటాను." అంటూండగా బండ్రోతు బండి వచ్చిందని కబురుచెప్పాడు. "క్షమించాలి, వెడ్తాను. వెళ్లడమే మంచిది. రాధతో యిప్పుడే మాట్లాడి అన్నివిషయాలు చెప్పాను. మీకు సావకాశంగా తెలియజేస్తుంది" అని, మాట్లాడానికి ఆవిడకు యిక అవకాశ మివ్వకుండా బయల్దేరాను. బండ్రోతు సామాను జేర వేశాడు బండిలోకి. శ్యాలకుడు యింట్లో లేడు. మామగారు పోలీసుదళాన్ని సాగనంపడానికి కచ్చేరీదాకా వెళ్లాడు కృతజ్ఞతా సూచకంగా. బిక్కమొహాలతో అత్తగారు, ఆమెచాటున రాధ వాకిలిదాకా వచ్చారు. అత్తగారికి తిరిగి నమస్కరించి, రాధవైపు చూచి, "వెడ్తాను. సంతోషంగా వుండు." అన్నాను.

"ఉత్తరాలు వ్రాయండి" అన్నది మెల్లగా.

"అలాగే వ్రాస్తాను. బాగా చదువుకో" అని బండి ఎక్కి కదిలాను.

పూర్వం, బృందారణ్యసీమను, పరిసరాలను తన మృదుమధుర గానామృతంతో పునీతంచేసి, నదీనదములన్నీ, తారాగణములన్నీ రస ధారల తానమాడించి, తాండవింపజేసిన నవనీరదశ్యాముని, మదన మోహనుని, మురళీకృష్ణుని ఉత్సాహపరచి, ఉత్తేజితునిగా జేసిన ఆనందామృతమూర్తి రాధాదేవియే, అదృష్టవశాత్తు నారాధగా పున రుద్భవించినదా - ధవళచంద్రికాతుల్యమగు మందహాసంతో, ఉమా కాంతిసమన్వితమగు విశాలనేత్రకోచిస్సులో, తంత్రీస్వనభూయిష్ట వాగ్విలాసంతో?.. ...అనే లావణ్యభావసముద్రఫేనమాలికాడోలి కలలో ఉయ్యాలలూగుతూ రైలుప్రయాణము పూర్తిజేశాను.

* * * *

ఇంటికి వచ్చానన్నమాటేగాని మనశ్శాంతి ఏమాత్రం లేదు. జరిగిన ఉదంతమంతా మొదటినుంచి చివరదాకా తల్చుకుంటే నొప్పి ఇతిహాసపరిపూర్ణం దాల్చింది. లోపల్నుంచి దోసిలినలం అగ్ని పర్వతంలాగ మండిపోవడం. ఇల్లా వుండగా, మర్నాడు ఉదయం, ఏనాన్న గ్రంథకాలక్షేపంతోనైనా శమను పొందుదామని ఆర్యాలు డగ్గరకు పోయి, ఒక్కొక్కటే దొర్లించి ఆఖ్యాయంగా, పింగళి మాష్టరుగారి "సంక్రాంతి" పుచ్చుకొన్నాను. చదువుకుంటుండగా కంటబడ్డది:

"అన్నిపంచువులందు ముఖ్య మిదిగాన
నత్తవారింటి కేగు మోక్రొత్తపెండ్లి
కొమరుడా! యందు నీకు నెక్కుడు సుఖమ్ము
ముద్దుమాటలు నీతోటి మున్చటాడు,
వదినె నీతోడ నాటికి వరుసలాడు,
.....
.....
ఊరివారలు ని న్నతిగారవమున
మన్ననలు సల్పుదురు, నీదు మామకూడ
నడుగులకు భృత్యుడై మసలుగలాత్తు(?)
నత్తవారింటి కేగరావయ్య నీవు!

మన్మథునిచేత భగ్నపరుపబడ్డ తపోనిష్ఠాగరిష్ఠుడు శివుని కూడా అంత ఉద్వేగం పుట్టియుండదు. తోక్రొక్కబడిన తాచల్లే, హరనేత్రజ్వాలలను మించిన ఉష్ణంగల బుస్సలు కొడ్తూ స్వగతం ప్రారంభించాను:

"ఏమిటి, ఏమి టీ అపభ్రంశం వ్రాతలు! చేతకాకపోతే ఊరోక్కవాలి. మానవస్వభావసాగరాన్ని కూలంకషంగా మథించి వెలికితెచ్చిన అమృతభాండంలాగ ప్రదర్శించారు. హాలాహలమని గ్రహించాలి గ్రంథకర్తలు. వ్రాసిన యిర్వురికవులకీ వారివారి అత్త వారింట అనుభవాలు అంతే అయితే కావచ్చు కాని అందరికీ అంతే అవుతుంది—తప్పకుండా అత్తవారింటికి వెళ్లండి అని ఉద్బోధన ఎందుకు చెయ్యడం? అదే రాజకీయమైతే గిలక ఎ. శేషను పని జేసేది. కాని సారస్వతసామ్రాజ్యానికి నాధుడు లేకపోవడంచేత... వారి అనుభవమే అధికమనుక అయితే "అయ్యా, మాఅదృష్టంవల్ల మాకు యిట్లా జరిగింది. మీయిష్టం. మీజాతకాల్లో ఎల్లా వుంటే అట్లా జరుగుతుంది. మమ్మల్ని నమ్ముకొనిమాత్రం వెళ్లద్దు." అని సవినయంగా విన్నవించుకోవలసింది. నా ఒక్కని విషయమే చెప్పడంలేదు. ఎంతమంది అల్లుళ్లకి—అత్తవారికి—సఖ్యత వుంది లోకంలో? అత్తవారింటి మర్యాదలతో, ఆదరణలతో, ప్రవర్తన

లతో తప్పుపట్టుకొని, విసుగుకొంది, విరక్తిపొందని అల్లుళ్లు ఎంత మందివున్నారు లోకంలో? తుదకు ఇల్లరికం వెళ్లిన అల్లుళ్లలో మాత్రం అత్తవారిని దుమ్మెత్తిపొయ్యనివాళ్లు ఎవరున్నారు? భోజనం సరిగా లేదనో, ఫలహారాలు సరిగా అమరలేదనో, బట్టలు సవరుకొనలేదనో, చదువుకు డబ్బుయివ్వలేదనో, ఆస్తివ్రాసి కట్టబెట్ట లేదనో, ప్రతిఅల్లుడికీ ఏదో ఒక కంప్లెయింటు వుంటుంది. ఉండక పోతే శిసలైన అల్లుడు కాదన్న మాట. మమ్మాటికీ కాదు!

ఇంత వివిధప్రకృతిగల సమస్యలు పదిపంక్తుల్లో క్షుప్తంగా, సున్నితంగా, తియ్యగా, లిఖిస్తే, ఏమిటి యీ జంటకవుల ధైర్యం. మేక్స్పియరులో వుండే గొప్పతనం ఏమిటి?— విశాలత్వం! ఎవరికి ఏసమస్యకు సమాధానం కావలసినా అతని రచనల్లో ఉన్నాయి. అపారము! అట్టి ఉత్తమలక్షణాలు ఏమీ చూపెట్టకుండా, గీతాలు వ్రాస్తే—రామలింగారెడ్డిగారిపీఠికవుంటేమాత్రం—ఎట్లా సర్వజనా దరణం అవుతాయి. అవకపోవడమే కాకుండా, అపచారంకూడాను. కాబట్టి యీకవులు రాబోయే ముద్రణములోనైనా తప్పకుండా మార్చివ్రాయాలి. ఈలోపున కంటపడితే వారిపని ఉండనేవుంది! 'నీదుమామగూడ నడుగులకు నీకు భృత్యుడై మడుగులొత్తునట!— విన్నారా? మామామగారుమాత్రం మామగాదా! పండగ మామూలు!" అని ఏమిటో వెర్రిధోరణిలోపడి మహాబాధ పడ్తూండగా పోస్టువాడు పిల్చి ఉత్తరం యిచ్చాడు. విప్పి చూచాను. రాధ దగ్గరనుంచి. సేబయల్దేరిన మరిరెండుగంటలకే వ్రాసింది.

"నమస్కారములు—

నిన్న మీరు వెళ్లిన మరిగంటకు మానాన్నగారు యింటికివచ్చి మీరు వెళ్లారని తెలిసిగూడా ఎటువంటిచింతా కనుపర్చలేదు. డబ్బు దొరికిందిగదా అని ఒక్కటే సంతోషం. తర్వాత, కోర్టువేళకి, స్నానంచేయడానికి లేచి, తువ్వాలు తీసుకోడానికిపోయి, పొరబాటున మాఅన్నయ్య పెట్టె తెరిచారు. అందులో బట్టలమధ్య జేబురుమాలు పొట్లం ఒకటి కన్పించగా అనుమానంతో విప్పిచూచారు. నాలుగువందలరూపాయలకట్టా మడతపెట్టివున్నది. కెవ్వున కేకవేసి మా అమ్మదగ్గర కొచ్చి, "అబ్బాయిపెట్టెలో దొరికింది చూశావా!" అన్నారు. మాఅమ్మకు ఎక్కడలేని రోషం, కోపం వచ్చి, ఆయన్ని నానామాటలూ అన్నది. తను మీమీద అన్యాయంగా చేసిన నిందారోపణకి, అన్నమాటలకు కించిత్తు పశ్చాత్తాపమన్నా కనుపర్చకుండా, మానాన్నగారు, "అబ్బాయి ఓవేళ తమాషాకు దాచాడేమో! వాడి కింతవరకూ చెడ్డబుద్ధులు లేవు." అంటూండగా, అన్నయ్య పరుగెత్తుకుంటూ వచ్చి, "అవునునాన్నా, కాళంచెవులు యథాలాపంగా పెట్టినందుకు తమాషాచేద్దామని, దాచాను." అని ఆయన్ను కాగిలించుకొన్నాడు. మాఅమ్మ మండి పడ్తూ, "వెధవా! కడుపున చెడబుట్టావు. తమాషాకు దాచావా? ఇంతకాండ జరుగుతూండగా దొంగను తేలుకుట్టినట్లు వూరొక్కున్నావు. ఇంటిదొంగను ఈశ్వరుడేనా పట్టలేడు. ఎంతఅపర్దివి! అల్లకల్లోలం! అల్లుడిమీద అనవసరంగా దొంగతనం కట్టారమ్మాఅని బ్రతికున్నన్నాళ్లు కాళ్వతంగా వుంటుంది. దరిద్రంవెధవా" అని చేతులో వున్న గరిటె విసిరివేసింది. విధివశాత్తు తప్పింది. ఇక అక్కడ వుంటే తనకు, పిల్లవాడికి మర్యాద దక్కదనికాబోలు మానాన్నగారు స్నానానికి వెళ్లి, అన్నయ్యనుగూడ అక్కడనుంచి పంపేశారు. ఆయన వెళ్లినతర్వాత అమ్మతో రహస్యంగా నేచేసిన సాహసం చెప్పాను. మొదలు కొంత గాబరాపడ్డదిగాని, సమయానికి తెలివిగా చేసినందుకు సంతోషించి "అవునే, అమ్మా, మంచిపని జేశావు. ఆడబ్బు అప్పుకు డ్రాయరులో కన్పడకపోతే, ఆయన్ను పోలీసుకు వప్పచెప్పేవారే మానాయన. మంచిపనిజేశావు! నాకు ఆలోచన తోచనేలేదు...ఆడబ్బు తీసుకుని మానాన్నగారిదగ్గర నుంచి, వడ్డాణం తిరిగి చేయిస్తానులే. మాఆయనదగ్గర మిగిలిన అరవై రూపాయలతో బట్టలుగాని, ఆయనకు యిష్టమైనది మరేమన్నగాని కొనుక్కోమని వ్రాయి. తప్పకుండ—" అని నన్ను బుజ్జగించింది. కాబట్టి మీరు జరిగినదంతా మరచిపోయి ఆసామ్మి పెట్టి మీకు యిష్టమొచ్చింది పండుగ్రపెజంటుగా కొనుక్కోండి. ఏం నిశ్చయించుకుంది వ్రాస్తే సంతోషిస్తాను. మీరు సుఖంగా ప్రయాణంజేసి యిల్లుజేరారుఅని తలుస్తాను. మళ్లీ వారంలో కాశీకివెళ్లి ఆరునెలల దాకా రారుకాబోలు. క్షేమసమాచారం అప్పుడప్పుడు తెలియ జేయండి, దయయుంచి.

—రాధ."

ఉత్తరం ఒకటి—రెండు—మూడుమార్లు చదువుకొని డైరీ తెరిచి రాధఫోటోకి పక్కగా పెట్టాను. డైరీ మనిషిహృదయం మోస్తారు. ఎన్నిరహస్యాలు, ఎన్నిరహస్యసందేశాలు, ఎన్నిఫోటోలు, ఎన్నిపూరెమ్మలు—గుప్తంగా కాపాడుతుంది.

ఇక ఉంటాను.

శోభనములబావి

నేలపైఁ దెల్లటై తేలిన యాంధ్రరక్తపుసారమే జలధారగాఁగ
కాకతీయుల దానగతజలపూరమే యుడివోక పొంగు క్రియ్యూటగాఁగ
కాకతమ్మ రసార్ద్రికరుణాకటాక్షవీక్షణములే భంగసంగతులుగాఁగ
మహితరాణ్మందిర మణిగణచ్ఛాయలు నిరతసంధ్యారాగగరిమగాఁగ
ఆంధ్రసామ్రాజ్యకలితకల్యాణవేది - నమృతవర్షంబుఁ గురిసి, మహాప్రతాప
రుద్రపట్టాభిషేకాంబురుచిరమైన - శోభనంబుల బావి; నిఁ స్తుతియొనర్తు.

గణపతిరాజు తిక్కకవికాంతుపదంబుల నే జలంబుతోఁ
బ్రణుతియొనర్చి ము న్నడిగె, భారతి మంజులకావ్యనౌకపైఁ
బ్రణయవిహారముల్ సలిపె భావ మెలర్పఁగ నెందు, నమ్మహా
మణిరుచిరంబు, కూపము, ఋమానదృశంబయి రూపుమాయునే.

ప్రత్యహరుగ్మఖమున బ్రాహ్మణబృందంబు సాహిత్యగోష్ఠుల సల్పె నెందు
శ్రీ స్వయంభూదేవ శీర్షస్థశీతాంశు పీయూషధారలు ప్రిదిలె నెందు
యాదవాదుల గెల్చి యలనాఁడు రుద్రాంబ ఖడ్గరక్తంబును గడిగె నెందు
కవిరాజకంఠస్థకల్హారమాలికాగంధంబు జలములఁ గలిసె నెందు
ఆమహాకూపరాజమా ! ఆంధ్రభూప-మకుటమణిగణశోభాసమానచంద్ర
కాంత పాషాణసోపానకలిత మైన-శోభనంబుల బావి, నిఁ జూచి వగతు !

రాజపురంధ్రు లెచ్చట నిరంతరముఁ జలకంబు లాడిరో
రాజకళాధరుండు గిరిరాజకుమారి; ప్రతాపరుద్రరా
డ్భోజితనౌకపైఁ దిరుగుచుండిరొ యెచ్చట; తన్మహాజల
భ్రాజితకూప మీప్రకృతివక్త్రిగతంబయి సొంపుమాయునే.

పనితనమందు నేర్పుగల ప్రాజ్ఞులు శిల్పులు ముప్పదేం డ్లాన
ర్చినకృషి కాకతీయనృపశేఖరలక్ష్మికి నాటపట్టు, మా
తెనుఁగుతనంపుఁబాటవము దెల్పు మనోహరమైన చిన్నె, శో
భనముల బావి మేలిమిసొబం గణగారుట చింతగూర్పదే. (?)

కలహంసాదివిహంగనంవృతమునై కల్హారపద్మాదిగం
ధిలవాఃపూరితమై నృపాలతరుణీ దీవ్యత్తనూసాంకవా

కలితంబైన మనోజ్ఞకూపమునకా, కాకత్యభూపాలని
ర్మలశిల్పంబునకా, అవాచ్య కలుషప్రారంభ సంరంభముల్!

శిథిలముల్ దిలకించి శిల్పవిన్యాసంబు లరయుకోరిక మున్నె యంతరించె
ప్రభవదాంకితములో పాషాణములపయి కను లద్దుకొనువాంఛ గంగగలసె
జాతీయచిహ్నముల్ చారిత్రగతము గావించు రౌచికుల ధీ సంచలించె
అన్యజనాసాధ్యమగు నాంధ్రశిల్పంబు నరయువేడుక మదియండె యణగె
కాలగతిచేఁ బ్రతాపభూపాలరాజ్య - మంతరించినయందుకుఁ జింతలేదు
నాఁటి కీర్త్యంకముల పరిపాటి దలఁచి - నగతుఁ గన్నీరు పొంగి కాల్వలయి సార.

కాకతీయుల భోగభాగ్యముల నరసి - సమ్మదాశ్రులు విడిచిన జనుల నెఱిఁగి
శిథిలకూపంబునకు నశ్రుసేచనంబు - నాచరింతువుగాని ర మ్మాంధ్రపుత్ర!



ఉపకమండలము రైలుస్టేషను

—యస్. మీనాక్షీసుందరము.



1. వీరభద్రవ్యాయామమండలి, బందరు. 2. కోయంబత్తూరు వ్యవసాయశాలా ఆంధ్రవిద్యార్థిసంఘము.

సంసారి

కీ. శే. పండిత జంధ్యాల శివన్నశాస్త్రి

ఘన కష్ట నష్ట నక్రగ్రాహ సందోహ ఘోరభీకరము సంసారజలధి
శశ్వదాయాస్యద్వినశ్వరద్విపదూర్మివారపూరితము సంసారజలధి
మహితశుభాభాసమానకార్యానేక జాలవేల్లితము సంసారజలధి
ఉత్తమర్ణద్విపదుపలగర్తముహుర్ముహూర్లోధకమ్ము సంసారజలధి
సారహీనమ్ము నిట్టి సంసారజలధిఁ - దాఁటఁజేయఁగ హరిపదధ్యాన మనెడు
నౌకయే యింక లభ్యమ్ము గాకయున్న - నబ్బ! సంసారిపా ట్లూరయఁగ వశమ్మె!

తల్లిదండ్రుల యప్పచెల్లెండ్ర మాటల నాదరింపంగ నిల్లాలు కినియు
నిల్లాలిమాటల నెల్లఁ బాటింపంగ సతిమాటఁ జవదాఁటఁజాలఁ డండ్రు
ఉభయులకును న్యాయమూని చెప్పంగ నుభయులకోపమునకుఁ బాత్రుఁ డగును
వారల కోపమ్ము బాటింపకున్న గృహమునఁ గల్లోలమ్ము లతిశయిల్లు
ఇరుగుపొరుగున నుండువారెల్ల కడిఁది - చులకజూచుచునుండ్రు రచ్చలను వాని
మాటపాటింపకుండ్రు సమ్మాన ముండ - దబ్బ! సంసారిపా ట్లూరయఁగ వశమ్మె!

నిన్ననో మొన్ననో తన్నుఁ గూడెనో లేదొ పెండ్లమన్నను నింతప్రీతి యేల
ఎల్లకష్టముల సహించి తన్గాంచిన తల్లియన్నను పెద్ద దయ్య మేల
పెండ్లిపేరంటముల్ ప్రీతిఁ జేసిన తన జనకుఁ డన్నను గర్భశత్రు వేల
ఏకగర్భమున జనించిన సోదరీసోదరులనఁగ నసూయ యేల
ననుచు పరిపరిగతుల నిందను బొనర్చు - లాతివారల పలుకు లెల్లను వినుచును
బ్రతుకవలయును జీవచ్ఛవంబుబోలె - నబ్బ! సంసారిపా ట్లూరయఁగ వశమ్మె!

గడగడవడఁకుచు నడుగుకు మడుగుల నెంతయొత్తిన లాభ మేమి యుండు
పెంచి పెద్దలఁజేయు పితరులగూడ వదలివచ్చెనని సుంత దలఁపవలదె
తనజీవితంబునంతయు నాత్మవశముచేసెనని యొక్కింత యోజింపవలదె
తల్లియుఁ దండ్రియు దైవమ్ము గురుఁడును తానె యంచును గృప నూనవలదె
అకటకట యేటిమాట లీయవి నెలంత-లెట్టిచేనియు మగవారి కెందు పితలె
మొక్కు వను సతిమాట లాలించు చెట్టు - లబ్బ! సంసారిపా ట్లూరయఁగ వశమ్మె!

కవియైనచో వాని కవనమెల్లను పాడు, ధనియైనచో వానిధనము పాడు
మానవంతుండైన వాని మానము పాడు, బలియైనచో వాని బలము పాడు
శౌచియూ నెడ వాని శౌచమెల్లను పాడు, నియమియూనెడ వాని నియతి పాడు
ఉద్యోగియైనచో నుద్యోగ మగు పాడు, ధీశాలియైన బుద్ధి యగు పాడు
దైవభక్తుండ యగునేని దైవభక్తి-యెల్ల పాడగు భవి కిల నలఘుదుఃఖ
మొక్కటియదక్క- మిగిలిన దొండుగలదె-యబ్బ! సంసారిపా ట్లారయఁగ వశమ్మె!

గయ్యాళియూనెడఁ గాఁపురంబగు భగ్న మని విచారంబు నాత్మనువహించు
సౌందర్యవతియేని జారు లెవ్వారేని యాసింతురో యని గాసిఁ జెందు
రూపసంపద కర మేపారకున్న నా యింతిసంగతి కేవగించు మదిని
విదుషియూనెడ తనపేరుప్రతిష్ఠల కేలోపమో యని యెదను గుందు
సంధ్య యగునేని పరితాపభరితుఁ డగును - వత్స ద్విప్రసూతయై వఱలెనేని
యష్టకష్టంబులకుఁ బాత్రుఁ డగుచునుండు - నబ్బ! సంసారిపా ట్లారయఁగ వశమ్మె!

పెండ్లియైనదిమొదల్ పెండ్లి మెప్పుడు స్వగృహమున కేతెంచునోయని తపించు
వచ్చినదాదిగ నెచ్చెలికిని నింటివారికిఁ బడమికి వంతఁ జెందు
దైవయోగమ్మునఁ దద్బాధలేకున్న సంతతికయి కొంత చింతఁ జెందు
సదియునుఁ జేకూఱు సదిమొదల్ తదపత్యరోగాదులకు మదిరోయుఁ గడిఁది
గడచెనేనియు నట్టిరోగంబు లెల్ల - పిదప వారలఁ బోషింప వివిధకష్ట
ములను బొందఁగవలె నెల్లభవులుఁదిరిగి - యబ్బ! సంసారిపా ట్లారయఁగవశమ్మె!

పొగడువారలఁ జూసి భూషణమ్ములను జేయింపుఁడంచును నేడిపించుఁ గాంత
తాము జూచిన వస్తుతతినెల్ల కొనిపెట్టుఁడంచు సంతతి నిరోధించుచుండు
సర్పించుఁ డెల్లప్రదన్యంబును వడ్డితో ననుచు బాధించెద రప్పవారు
అనయమ్ము గిల్లి కయ్యమునకై కాలుద్రవ్వుచునుందు రాయింటిపోరుగువారు
లజ్జ విడనాడి యిద్ది కాలమ్ముకాదు - పొండు పైసయు లేదని ప్రొక్కువఱకు
వీడకయ యర్థిజనములు వేచుచుందు - రబ్బ! సంసారిపా ట్లారయఁగ వశమ్మె!

మానినీమణిమోవితేనెఁ గ్రోలఁగవచ్చు పిల్లపాపల ముద్దుపెట్టవచ్చు
సుదతి యొనర్చు శుశ్రూష లొందఁగవచ్చు సజ్జనులకు సేవ సలుపవచ్చు
పితృదేవతలకునుఁ బ్రీతిఁ గూర్పఁగవచ్చు బంధువులనుఁ జాలఁ బడయవచ్చు
యజ్ఞయాగాదుల నాచరింపఁగవచ్చు అతులసౌఖ్యంబుల నందవచ్చు
అగ్నిహోత్రాదికంబుల ననవరతముఁ - జేయఁగావచ్చు నంచు నాసించి సుఖము
పడుచునుందురుగాని ఈభవజలధిని-అబ్బ! సంసారిపా ట్లారయఁగ వశమ్మె!

తననోటవచ్చుపల్కును లక్ష్యపెట్టకే కాంత సారెకుఁ దన్నుఁ గసరికొట్టు
తమతండ్రి వట్టిమూఢమతియంచును గన్న సంతానమేని విశ్వాసముంచ

దిర్గుపొర్గుననున్న యెల్లవారలు తన్ను చుల్క-నగాఁ జేసి పల్కు-చుంద్రు
గ్రామస్థులును శుభకార్యమ్ములందు తఁ బెద్దఁజేయుచు గారవింపకుంద్రు
ప్రియమెలర్పఁగ దన్నాదరింపకుంద్రు - బంధుజనములు తా ద్రవ్యవంతుఁడేని
యురుతరోద్యోగియేని గాకున్న నింక - నబ్బ! సంసారిపా ట్లారయఁగ వశమ్మె!

ఇల్లు గుల్లగఁజేసి యెంతఁ గూర్చినఁగాని యల్లునిఁ దృప్తుఁ జేయంగవశమె
కూఁతులకన్న నెక్కు-వప్రేమఁ జూచిన గోడండ్రకుం దృప్తిఁ గూర్చఁగలమె
ఎంతప్రీతిగఁ జూచెనేనియు సతికి జన్మగృహావాసముకాంక్ష మాన్పఁగలమె
గొప్పవిందుల నెన్ని కుడువఁబెట్టిన బందుగుల దెప్పలను దప్పకొనఁగఁగలమె
ఘనమనోవ్యాధు లెన్ని యిక్క-ట్లు లెన్ని - కపటవేషంబు లెన్ని సంకటము లెన్ని
మహిని సంసార మనఁగను మాటలొక్కొ--యబ్బ! సంసారిపా ట్లారయఁగవశమ్మె!

జాయ జారిణియైన పండుఁడంచును బల్కు-వారిమాటలు రద్దుఁపరచుఁజెట్లు
తల్లి పాంసులయైన తండ్రి నీ కెవఁడు వచింపుమం చన నేమి చెప్పవలయు
భగిని స్వైరిణియైన భావకులే నీకు వీ రెల్ల రనఁగ జీపించుఁజెట్లు
తనకూరు భ్రూణహత్య నొనర్చువా రుండిరే న్బురంబునఁ జరియించుఁజెట్లు
చోరులగుచు నాత్మీయు లెవ్వారుగాని - అల్ల గోదావరీస్నాన మాచరించి
యేఁగుదెంచిరయేఁ దలయెత్తు ఁజెట్టు - లబ్బ! సంసారిపా ట్లారయఁగ వశమ్మె!

ఏల్లవిద్దెలఁ బఠియించి శిష్యుం డల్ల యాచార్యుతో గ్రుద్దులాడినట్లు
రోగముల్ పోయి యారోగ్యవంతుండగువాఁడు వైద్యునితోడ వదరినట్లు
నావ నారోహించి యావలిదరికేఁగి పోతవాహునితోడఁ బోరినట్లు
పడతి పజ్జకుఁజేఱుపదపడిఁ దనుఁగన్న తల్లిదండ్రులమాట నొల్లనట్లు
తమకు సంతతిగల్గునందాఁక సతులు - కడిఁది శుశ్రూషఁజేతురు గాంత్రు ప్రీతి
నాపదంపడి మోమెత్తియైనఁజూడ - రబ్బ! సంసారిపా ట్లారయఁగ వశమ్మె!

ఇంటనుండినఁ దన యిల్లాలు బెల్లమ్ము నల్లమ్ము లేదని వల్లెవెట్టు
పణ్యవీథికి నేఁగ బచ్చులు పద్దుల రద్దుజేయుఁ డటంచు రద్దిఁజేతు
రేపాలంబునకేని యేఁగినఁ బాలికాపులు జీతమిమ్మని పలుకుచుందు
రేకూరికేని పోయిన ఋణదాతలు విత్తమీయుఁ డటంచు వెంటఁబడుదు
రింక నుదకాగ్నులంబడియేని విసము - ద్రావియేని ప్రాణముల్ తరలుద మన
నాత్మహత్యయ న్దోషంబు ప్రాప్త మగును - నబ్బ! సంసారిపా ట్లారయఁగ వశమ్మె!

సుతలనే భయపెట్టఁజూడ మే మెటులైన నన్యులమే కదా యంద్రు వారు
కోడండ్రనే కసరొక్కఁగ మే మొకరి బిడ్డలముగదా యంచు పలుకుచుంద్రు
యింటికిఁ బెద్దయైయుంట వైరమ్ము మాన్పకయున్న జననిందఁ బడయనగునె
స్నుషలకు సుతల కన్యోన్యవైరము నైజ మగుట మాన్పంగ శక్యంబుగాదు

ఈచరాచరజగముల నెల్లఁజేయు - ధాతయేసియు నందఱిఁ దన్నఁగలఁడె
యింక నరమాత్రునకు శక్య మెట్టులగును - అబ్బ! సంసారిపా ట్లారయఁగ వశమ్మె!

కుండపోయెను వంటవండు కొట్టులు నింక ననియేడ్చు సతిపల్కు- వినుటయెట్లు
బారుగులో యనుపదంబును విన్నమాత్రన బుడుతల చెవ్వులను మూయు కొట్లు
చాకరా కొక్క-పర్యాయ మేనాఁడో యేతెంచు బందుగులఁ బంపించు కొట్లు
చలికాలమందు బట్టలు లేక పిల్లలగాత్రంబు చలిమంటఁ గ్రాచు కొట్లు
స్వాన్నసారంబు నిట్టి సంసారమునకుఁ - దోడు దారిద్ర్యముంగూడ గూడియున్న
నింక జీవించు కొట్లు మహీతలమున - నబ్బ! సంసారిపా ట్లారయఁగ వశమ్మె!

తాసన్నఁ జాలపెద్దగఁ జూచువారలు తనయింటి కేతెంచఁ దన్ననియు
ఈతఁడన్ననుఁ బెండ్లమేని మన్నింపఁడు భీయని జనులు భాషింతురనియు
చెలికాండ్రతోడ భుజించుకాలమ్మున గరిఁతో తనచెట్టి జరచుననియు
ఈపెత్తో పెండ్లిండ్ల కేగిన నెటకేని పదిమందిలోఁ దన్నుఁ బాదుననియు
వదలిపెట్టిన నిందింత్రు భార్యనేల - వీఁ డశక్తుఁ డంచును జనుల్, వేయియేల
గఁసుపెండ్లము భూసరకంబుసుండి - యబ్బ! సంసారిపా ట్లారయఁగ వశమ్మె!

వావదూకుండైన వాచాలుఁ డందురు వాచంయమిని మూగవాఁ డటంద్రు
అగణితసాహసుఁ బూగరుబో తందురు స్వపథగామిని వట్టిపంద యంద్రు
సత్యభాషణుని దూషణశీలుఁ డందు రుపేక్షాస్వభావు గూబిగ వచింత్రు
శాస్త్రానుసారిని ఛాందసుఁ డందురు స్వేచ్ఛాచరుఁ తుంటవిధవ యంత్రు
లోభియంద్రు మితవ్యయు, లోలుఁడంద్రు-చూచినవియెల్లఁ గొనువాని, క్షోణినెఱులు
నున్నవంకలు నిక నొందకుందరొక్కొ - యబ్బ! సంసారిపా ట్లారయఁగ వశమ్మె!

కప్పునిండఁగ దినఁగల్గువారికి జొన్నయన్నమైనను సంబలైన నుండ
దర్థరాసుల నోలలాడువారలకు కారపుమెతుకులును జీర్ణములుగావు
లేదనుపదము బల్కిన దోషమనువారియొద్ద దమ్మిడియైన నుండఁబోదు
మెతుకుపోయిన నింక బ్రతుకుపోయెడు ననువారి భాగ్యమునకు మేరలేదు
ఇట్టి విపరీతముగ సృజియించినట్టి - యల్ల చతురాస్యున కొకింతయైన మేధ
యుండునే సల్పునొక్కొ- లేకున్న నిట్టు - లబ్బ! సంసారిపా ట్లారయఁగ వశమ్మె!

అనుకూలవతిని భార్యగఁ గాంచఁగావలె పాడిపంటల వృద్ధిఁ బడయవలెను
తనయాజ్ఞ మీఱని తనయులఁ గనవలె వారికాంతలు నట్టివారె వలెను
రోగమన్మాట నెఱుంగకుండఁగవలె నెద నవిచారము గదియవలెను
సంతతి మృతినిగాంచకయుండఁగావలె నంచితకీర్తి నార్జించవలెను
తగులవలయును ధర్మార్థ తత్త్వబుద్ధి - నున్నచో నిన్నియున్ సుఖ ముండుఁ గాని
యిందు కొన్నింటినేనియు నొందకున్న - నబ్బ! సంసారిపా ట్లారయఁగ వశమ్మె!

పుత్రులకొఱకునై మొగమువాచినవారి భార్యలు వంధ్యలై పరఁగుచుంద్రు
ప్రోవంగలేక మొట్టో వద్దువద్దను నరులకేలేట సంతతి గడింది
సరసాగ్రగణ్యుఁడో జనునకు నిలభార్య యెడ్డిమానిసి యయి యెసగుచుండు
మూర్ఖమూర్ధన్యుఁడో పురుషున కిల్లాలు నెఱజాణయై కరం బరిదిఁ గూర్చు
ఒకటియుండిన యుండ దింకొకటి లేక - రెండు సున్నయ, యుండిన రెండు సనను
రూపముగ నుండు నీభనకూపమందు - అబ్బ! సంసారిపా ట్లూరయఁగ వశమ్మె!

కనదనలజ్వాల గని ఫలమనుభ్రాంతిపడి శలభం బందు పడినభంగి
ఘనపిపాసార్తుఁడై కాంచి మరీచికల్ జలమంచు రయమునఁ జనినయట్లు
కాలసర్పంబును గాంచి దండం బని యెంచి హస్తమున గ్రహించినట్లు
గురుగురుద్రోహియై నరున కెఱుంగక విద్య యన్యత్ర మర్పించినట్లు
సౌఖ్యసారమ్ముగలది సంసారమనుచు - మోహితాత్ములై భవవార్ధి మునిఁగి తమ య
నర్ఘ్యజీవిత మెల్లను వ్యయముజేతు - రబ్బ! సంసారిపా ట్లూరయఁగ వశమ్మె!

గాలిపీచుట పయికప్పదెల్లను లేచె వానచేఁ గాల్వలు వాఱె నింట
ఆఁకలి కోర్వలేమని యేడ్చుచును బసికాయలు గుండెఁ బగుల్చుచుంద్రు
కనునెల దాఁచరించిన తనయిల్లాలు ప్రసవంపువేదన పడుచునుండె
కోడలిపురిటికై కూడవెట్టిన యాముదముకుండ పగులుటఁ దల్లి యేడ్చు
కానిడబ్బును కంటికి గానకుంట - నేమినేయఁగఁ దోఁచక యేడ్చుచుండె
తాను నొకమూలఁ గూర్చొని, ధాతకైన - నబ్బ! సంసారిపా ట్లూరయఁగ వశమ్మె!

ప్రకృతినటన

జి. జాషువ

మిటమిట యెండ గాచినది, మేదిని పీటలువాతిపోవ, నం
తట సుడిగాలి రేగి, వసుధారజమున్ గలగించి రేచె, బి
మ్మట నినమండలంబు తెలిమబ్బుల దాగుడుమూతలాడె, నా
దట, గఱులున్న కొండలవిధంబున బేరెములెత్తె మేఘముల్.

ఉఱుములు మెఱుములు గల యొక - శరదము గగనమున మసలి ప్రణాకాలమునన్
గురిసెం బ్రచండవర్షము - నిరులు గవియ మిన్నుమన్ను నేకమగుక్రియన్.

మగడు దిట్టిన రోదించి మానుకొన్న - పెద్దగయ్యాలివలె వాన వెలిసిపోయె
మమత లుడిగిన సన్న్యాసిమనసుఓలె - గగనమండలంబెల్ల నిష్కలుషమయ్యె.

ఆకటం దూలు సస్యశ్యామలక్షేత్ర కన్యగర్భము చల్లగా భుజించె
బక్కచిక్కినకొండవాగు దటాకంబు సిరివచ్చి చిటుకలో జియ్యబట్టె
ముమ్మ్మాయిముత్యంబుఓలి తామరమీద వర్షబిందువు తాండవంబుసేసె
నడయాడు రితనంబువడువున నాడాడ నారుద్రపుర్వ ప్రత్యక్షమయ్యె
చెలగి చేయూర దానంబు జేసిచేసి - కొఱతవడియున్నవాని కాపురముఓలి
యుబ్బసెడి తూలె నొక చిన్నమబ్బతునక - యుత్తరంబుగ దిక్కుల కొత్తిగిల్లి.

వానదడిసిన భూమిదర్పణమునందు - ప్రకృతిరమ తలక్రిందుగా ప్రతిఫలించె
ముసలిసూర్యుని 'పసలేని మోముజూచి - మూతిముడియించె బడుచు టంభోజవనము.

పడమట, నెట్టిపట్టు జిగిపట్టుతిపాచులమీద, వృద్ధసూ
ర్యుడు నివసించె, వీడ్కొలుపు టుత్సవగానము లాచరించుచున్
నడిచె శకుంతకోటి సదనంబుల కంతట బ్రొద్దు గ్రుంకె, సం
దడులు క్రమక్రమంబుగ నణంగె, వసుంధర కన్ను మూసినన్.

కళింగదేశపు తూర్పుగాంగరాజుల పరిపాలనావిధానములు

రాళ్లబండి సుబ్బారావు, యం. ఏ., యల్. టి., యఫ్. ఎ. యు.

తూర్పుగాంగవంశపురాజులనుగురించి, పశ్చిమగాంగ రాజులచరిత్ర తెలిసికొనినంతబాగుగ ఇది వరలో, అనగా ౮ లేక ౯ సంవత్సరములకు పూర్వము, తెలిసికొనుటకు తగినన్ని ఆధారములు దొరకకుండెను. ఇటీవల దక్షిణహిందూదేశశాసనములు నాల్గు, ఐదు, ఆరుసంపుటములు వెలువడినకారణమున తూర్పుగాంగ రాజులచరిత్ర మిక్కిలిబాగుగా తెలియవచ్చినది. అంత కుపూర్వము, చెన్న రాజధాని సర్కారుశాసనాధికారుల సంవత్సరాంతపునివేదికలలో ప్రకటింపబడిన శాసనపు సూచనలవల్లనేమి, హిందూదేశశాసనావళి మొదలగు సంచికలలో ప్రకటింపబడిన ఈరాజులశాసనములవల్ల నేమి కొంతచరిత్ర (ఈరాజులకుసంబంధించినది) దొరికి నను, హిందూదేశశాసనముల సంపుటములవల్లనే ముఖ్యముగా పూర్తిచరిత్ర దొరికినదని నమ్మవలెను. ఇవిగాక, ఈరాజులకు సంబంధించిన బంగారునాణెములు, గంగ వంశానుచరిత్ర, మాదలాపాంజి మొదలగుగ్రంథములు, ముఖలింగ-నగరకటకము, వారణాసి- కటకము, కళింగ పట్టణము మొదలగుతావులలో దొరికిన చారిత్రకవస్తు శిథిలములు, ఈవంశపురాజులచేత కట్టబడి ఇప్పటికిని నిలిచియున్న ముఖలింగము, శ్రీకూర్మము, అరసవిల్లి, మహేంద్రగిరి, సింహాచలము, నారాయణపురము, జగన్నాథము, కోనార్క- మొదలగుస్థలములలోని దేవళములు- ఇవిఅన్నియు ఈరాజులచరిత్రను మిక్కిలిబాగుగా తెలియజేయును.

ఈరాజులును, మైసూరుదేశమును పూర్వము పాలించిన పశ్చిమగాంగులును ఒకేవంశమునకు ప్రాచీన కాలమున చెందియున్నను, విధివశమున వేర్వేరై, ఒకశాఖవారు కళింగదేశముననను, మరియొక శాఖ వారు మైసూరుదేశముననను స్థిరవాసము లేర్పరుచు కొనిరి. అనాదిని, అనగా గాంగులు రెండుశాఖలుగా విడిపోకముందు, ఈవంశమువారు గంగానదీప్రాంతము వారని వారిశాసనములవల్ల తెలియుచున్నది. మరియు క్రీ. పూ. ౪-వ శతాబ్దాంతమున పంజాబుదేశముపై దండెత్తి దానిని జయించిన అలెగ్జాండరు గంగానదీ ప్రాంతదేశములనుగూడ జయింపదలపెట్టగా ఆకాలమున అందండురాజు బహుపరాక్రమవంతుడనియు, ఆతనికి సామంతులుగానున్న అందలిజాతులు గాంగరిడులు, ప్రాచ్యిజాతులని పిలువబడుచుండిరనియు గ్రీకుచరిత్ర కారులవ్రాతలవలన మనకు తెలియుచున్నది. కనుక, గంగానదీప్రాంతపువారైన ఈగాంగులు కళింగమున నివసించుటచేత తూర్పుగాంగులనియు, మైసూరునందు నివసించుటచేత పశ్చిమగాంగులనియు నవీనచరిత్రపరిశోధకులచే పిలువబడుచున్నారు. ఈతూర్పుగాంగులచరిత్రయు, పరిపాలనావిధానములును తెలిసికొనుట మనకు ముఖ్యావసరము. ఏలనన ఆంధ్ర, కళింగదేశములందు ఈవంశపురాజులు క్రీస్తుశకము ౫-వ శతాబ్దాంతభాగము మొదలుకొని ౧౫-వ శతాబ్దార్ధభాగమువరకును తమ ఏలుబడిని చక్కగ జరిపిరి. వారికిపూర్వము దేశము

అనేక చిన్నచిన్న రాజ్యములుగా చీల్పబడియుండెను; జైన, బౌద్ధ మతములసంప్రదాయములతో నిండియుండెను. వాణిజ్యవ్యాపారములు, నాగరికతయు అడుగంటెను. వీరి రాజ్యప్రారంభమునుండియు ఆర్యమత సంప్రదాయములు, నాగరికత, బ్రాహ్మణమతము, వేదవిద్యలు, దేవాలయములు, వాణిజ్యవ్యాపారములు దేశమున నిండియుండెను. వీరిరాజ్యము ప్రప్రథమమున గంజాంజిల్లా, విశాఖపట్టణంజిల్లాలయందుమాత్రమే స్థాపింపబడినను, క్రమక్రమముగా గంగా, గోదావరీ(బకప్పుడు కృష్ణా) నదుల మధ్యప్రదేశమునందంతటను వ్యాపించెను. ఈ తూర్పుగాంగవంశపురాజులలో రెండుశాఖలు గలవు. అనగా, రాజ్యకాలములనుబట్టి రమారమి క్రీస్తుశకము ౯ - వ శతాబ్దాంతమువరకును రాజ్య మేలినవారు పూర్వతూర్పుగాంగరాజులనియు, తర్వాత రాజ్య మేలినవారు పరతూర్పుగాంగరాజులనియు పిలువబడుచున్నారు. అయినను, వీరుభయులును ఒకేవంశమునకు చెందినవారనియే నమ్మవలెను. పరగాంగరాజులశాసనములలో పేర్కొనబడిన ఒకరాజు మధుకామార్ణవుడు వారివలె తనశాసనమున శకాబ్దసంవత్సరమును పేర్కొనక పూర్వరాజులవలె గాంగవంశశకసంవత్సరమును పేర్కొనుటచేత ఉభయశాఖలవారు నిజముగ ఒక్కవంశమువారనియే నమ్మవలెను. ఇదిగాక, మధుకామార్ణవునిశాసనమున పేర్కొనబడిన గాంగవంశశక సంవత్సరమును, ఆతని తర్వాత రాజ్యమునకువచ్చిన మూడవ వజ్రహస్తదేవుని శాసనమున పేర్కొనబడిన శకాబ్దసంవత్సరములు, వంశావళి, రాజ్యకాలములను బట్టి శకసంవత్సరముగా మార్చుటకు వీలు చిక్కినది. దీనినిబట్టి గాంగవంశపురాజుల కాలనిర్ణయములు స్థిరపరచబడినవి. గాంగవంశము కళింగమున రాజ్యమేలుటకు ప్రారంభముగావించినది క్రీస్తుశకము ౮౮౫-వ సం. అని తేలినది. ఈవిషయములు ఇదివరలో పూర్తిగా చర్చింపబడి కొందరు పరిశోధకులచే అంగీకరింపబడినవి.

Ind. Ant. Vol XIII, p 273 f.

పైవిషయములు తెలిసికొనినగాని, రమారమి ౧౦౦౦ సం. తూర్పుతీరము నేలిన గాంగరాజుల పరిపాలనావిధానములు బాగుగ గుర్తెరుంగుట కష్టము. పూర్వరాజుల (అనగా క్రీస్తుశకము ౯ - వ శతాబ్దాంతమునకు ముందున్న రాజుల) రాజ్యవిస్తీర్ణము మిక్కిలి చిన్నది. గంజాంజిల్లాలోని ప్రస్తుతపు బరంపురం తాలూకామొదలు గోదావరినదివరకును గల దేశము వారిస్వాధీనమున నుండెను. ప్రస్తుతము పాడుపడిన దంతపురము మొదటరాజధాని. తర్వాత నగరకటకము రాజధాని. కళింగపట్టణము, భీమిలిపట్టణము, విశాఖపట్టణము మొదలగునవి రేవ్రస్థలములు. మహేంద్రగిరిపై స్థాపింపబడిన గోకర్ణస్వామి వీరికి కులదేవత. గాంగరాజులు బ్రాహ్మణులకును, దేవుళ్లకును అగ్రహారములు విరివిగా దానముచేయుచుండిరి. ఒకప్పుడు జైన, బౌద్ధమతములతో నిండిన కళింగదేశమున వీరి యాదరణమున హిందూబ్రాహ్మణమతము స్థిరవాసము జెందెను. పూర్వగాంగరాజులలో నొకడగు అనంతవర్మకుమారుడు దేవేంద్రవర్మ వరాహావర్తనివిషయమందలి (ఇప్పటి శ్రీకాకుళం తాలూకా) తామరచెరువు గ్రామకుటుంబినులను సమావేశముచేసి సూర్యగ్రహణసమయమందు ఆగ్రామమును 300 మంది బ్రాహ్మణులకును, మహేంద్రగిరి గోకర్ణభట్టారకదేవునకును ౫౧ - వ గాంగశకసంవత్సరమున దానముచేసిన విషయము తెలియుచున్నది.* సాధారణముగ దానములు దేవ, బ్రాహ్మణాగ్రహారములుగా చేసి యివ్వబడుచుండెను. అట్టి దానములకు ఎట్టి పన్నులుగాని, ఆటంకములుగాని లేకుండెను. వివాహకాలమునందును, యుద్ధసమయములందును, వ్యాధిపీడితు లైనప్పుడును, తటాకాదిసప్తసంతానప్రతిష్ఠకాలములందును, ఉత్తరాయణ, దక్షిణాయన పుణ్యకాలములందును, సూర్య, చంద్రగ్రహణ పర్వకాలములందును, రాజ్యపట్టాభిషేక కాలమునందును భూదానములు చేయబడుచుండెను.

కుటుంబమున కందరికి

కుటుంబములో ప్రతియొక్కరికిన్ని క్వాకర్ వోట్సు ఆదర్శనీయమగు ఆరోగ్యమైన యాహారము. బిడ్డలకు వాడి నచో, త్వరలో పండ్లువచ్చి, రక్తము శుద్ధిపడి, నరములకు బలము చేకూరును. ఆరోగ్య సౌధము చిరకాలము నిలచియుండుట కది మంచి పునాదివేయును.

ఎదిగెడు బిడ్డలకు క్వాకరువోట్సు, నరముల పటుత్వము కలుగజేసి, మంచి బలిష్ఠములను కండరములను పెంచి మెదడుకు చురుకుదనమును కలిగించును. ఆటపాటలయందు వ్యయముచేయబడిన బలమునంతయు తిరిగి సమకూర్చును.

పెద్దవారికి గూడ ఆరోగ్యమున కవసరమగు బలము, నరముల పటుత్వము నొడగూరును.

శుద్ధమైనదానికి క్వాకరు బొమ్మను చూడుడు.

క్వాకరు ఓట్సు

చేతులతో స్పృశింపబడనిది.

బలహీనత — అపాయకరమే



శక్తి, సామర్థ్యము తగ్గుట—భోజనమునందు పనియందు అయిష్టత—జీవితమందొక్క సౌఖ్యము సమకూర్చుటకు గల అసమర్థతకు యేదో-ఒక కారణముండవలెనని మీ రెరుగుదురు.

ఆరోగ్యభంగమునకు మార్గమున కిది చిహ్నమనియు, దీనిచే దుర్భరముగా కష్టములు—అనగా తీయ, పక్షవాతము, మూర్ఛ, మతిభ్రమ, ఆయితే నరముల బలహీనతకు గుఱి యగునట్టి యితర జబ్బులుకూడ గలుగునని మీకు తెలియును.

యిప్పుడైన యిట్టి యోచన మీ మనస్సునకు తట్టినప్పుడు, దాని మీరు అలక్ష్యముచేయక, మిక్కిలి భద్రమైన అతిశ్రేయమైన, త్వరితముగా గుణమునిచ్చునట్టి ఔషధమును (తరువాత దుర్గుణములు కలుగని) సేవింపుడు.

రసాయనములన్నియు కల్పితములని తలచి వివేకశూన్యులుగాకుడు. ఏలనగా కొన్ని మాత్రమే నిజముగా అట్లుండును. అనేకమంది ఆలస్యముచేయుటవలనను, ఉపేక్షవలనను వారి జీవితాశయమును వదలుకొనిరి. మీకది శ్రేష్ఠమైనదని పరిశీలించి తెలుసుకొనుడు—

వైద్యవేత్తలచే ప్రపంచమునందంతటను యేది వాడబడి, ప్రశంసింపబడుచున్నదో, అదే రీతిగా బాగుపడునట్టి వారిచే గూడ స్తుతించబడినదో—అతి దుష్టవ్యాధులుకూడ దీనిచే పారదోలబడినదో అట్టి దానిని నీవు గ్రహించి సేవింపుము.

ఈదిగువ విషయమును జ్ఞాపకమునం దుంచుకొనుట శ్రేయస్కరము

"అస్‌గంధర"

అస్‌గంధ్ర రసాయనమునందు, (బలమునకు) సాలామిశ్రీ, (దీర్ఘాయువుకు) కాల్‌సియం, (మెదడుకు) ఫాస్‌ఫారస్, (దానికి చేరినపనుల నిర్వహించుటకు) కాయగూరలందు గల విట్‌మినులు (తిరిగి పుష్టినికలిగించుటకు) శ్రేష్ఠమైన ఓషధులు, వేరులు మున్నగు వాటియందుగల తప్పని అద్వితీయగుణములుండుటచే హిస్ ఎక్సలెన్సీ మద్రాసు గవర్నరుగారి యాజమాన్యముక్రింద జరిగిన అఖిలభారత వైద్యశాస్త్రజ్ఞులు ఎ. ఐ. ఎస్. అండ్ ఎస్. ప్రదర్శనమునందు బంగారు పతకము నొసగిరి.

మా మాటను మాత్రమే మీరు నమ్మవలసినదని మేము తెలుపుటలేదు!
దీనిని పరిశోధించి, వుపయోగించినవారి అభిప్రాయమును కూడ గ్రహింపుడు.
అస్‌గంధ్ర ధరతక్కువ. యిత రసాయనము లన్నిటికంటె యెక్కువ గుణము నిచ్చును.

పారగన్ ప్రొడక్ట్స్ కంపెనీ,

(అద్భుతమైన ఓషధులశాఖ)

బల్లారు ఎస్టేట్, బొంబాయి.

ఏరా:—హిందూదేశము, బర్మాదేశములందలి సుప్రసిద్ధ వైద్య దుకాణములలో దొరకును



1. రావుబహదూరు యస్. రంగనాథాచార్యులుగారు. 2. మానూరి వెంకటకృష్ణారావుగారు. 3. శ్రీ. వి. రాధాకృష్ణశాస్త్రిగారు.
4. కాశీపైద్య, కాయవరపు ఆదుర్తికామయ్యగారు. 5. శ్రీమతి కాశీ చిరంతని చౌదరి.

1. టి. జియ్యరుదాసుగారు. 2. అల్లూరి నారాయణరాజుగారు. 3. వేముల కూర్మయ్యగారు.
4. అప్పన సుబ్బారావుగారు. 5. డా. వి. వి. సాగరుగారు.

దేవుళ్లకు నిత్యనైవేద్యపూజాదిసత్కర్మలకు దానములు చేయబడుచుండెను. అట్లు దానములు "సర్వకరపరిహారైః" అనగా సిద్ధాయము, దండు, అపరాధము మొదలగుపన్నులనుండియు, సర్వాటంకములనుండియు అనగా, అచట, బటమొదలగువారి రాకపోకలతో నిమిత్తము లేకుండగా తప్పింపబడి ఇవ్వబడుచుండెను. అట్టిదానములు చేయబడుసమయమున ఆయా గ్రామమునందలి కుటుంబినులను (వ్యవసాయదార్లను) సమావేశము చేసి వారి ఎరుకతోను, అనుమతితోను రాజాజ్ఞలను వినుపించుచుండెను. ఒక్కొక్కప్పుడు ఆయా రాష్ట్రములందలి ప్రధానులను, మాండలికులను, జానపదులను సమావేశముచేసి రాజు తనయాజ్ఞలను వినుపించుచుండెను. దానములు సరిగా జరుగుటకై సంధివిగ్రహికునకో, లేక సామంతమాండలికునకో రాజు ఆజ్ఞ యొసగుచుండెను. దానములు పొందిన బ్రాహ్మణులు వేదవిద్యనేర్పుటకును, వేదమతము, లేక వైదికమతము దేశమున వృద్ధిచేయుటకును, రాజ్యపరిపాలనావిధానములందు రాజునకు తోడ్పడుటకును నియమింపబడినట్లు తోచును.

దానార్ణవునికొడుకగు ఇంద్రవర్మయొక్క గాంగ సంవత్సరము 154 తాలూకు ఒక్కలిశాసనమునుబట్టి* అప్పటి కాలమానములలో బ్రహ్మదేయపుకాలమాన మొకటుండెననియు, భూములకు తటాకములందలి నీరు కాలువలద్వారా ప్రవహింపజేసి సాగుబడి చేయుచుండెడివారనియు, భూమి, నీటి పన్నులు రాజులు సంగ్రహించుచుండెడివా రనియు తెలియుచున్నది. ఈ శాసన ఆజ్ఞప్తి మహామహత్తర హరిశర్మ. ఈ మహామహత్తర దేశమునందలి పెద్ద యుద్యోగి యని చెప్పవచ్చును. సంధివిగ్రహి రాజకీయవిషయములం దారితేరినట్టియు, యుద్ధములు, సన్ధిచేయుట మొదలగుపనులు గల్గిన యుద్యోగి. మహామండలికుడు ఒక మండలాధిపతిగా నుండిన యుద్యోగి. మండలములు ఇప్పటి జిల్లాలకంటె చిన్నవిగను, విషయములు, లేక భోగములు ఇప్పటి తాలూకాలకంటె చిన్నవిగాను ఉండెను. విషయ, లేక భోగ పతులు మండలాధిపతులక్రింది సామంతోద్యోగులు. ప్రతివిషయమునను ఒక్కవందలగ్రామము లుండెను. గ్రామాధిపతులు, గణకులు, కరణికులు, ఉపాధ్యాయులు, తలవరులు, అచటబటులు, భోగిక, వారిక మొదలగు చిన్న ఉద్యోగులు ప్రతిగ్రామమునందు నుండిరి. జానపదులు, కుటుంబినులు, రాష్ట్రికూటప్రముఖులు రాజాజ్ఞలను శిరసావహించి కొనసాగించుచుండిరి. గ్రామ కుటుంబినులందరును కలిసి గ్రామము మొత్తముపై చెల్లించవలసిన పన్నులకు బాధ్యత వహించుచుండిరి.

ఈ ఇంద్రవర్మకాలమున అనగా క్రీ. శ. రమారమి ౬౨౩ మొదలు ౬౫౦ వరకు దేశము బహుశాంతిగొనెను. శాసనములనుబట్టి కళింగులు ఆంధ్రభాషనే వాడుచుండి రని తెలియును. శాసనముల లిపి ప్రాచీనపు తెలుగు; భాష సంస్కృతము. దేశమున వేదవిద్యయు, వైదికమతసంప్రదాయములును, ఘటికాశ్రమములును, దేవాలయనిర్మాణములును వృద్ధిపొందుటచేత ఆర్యుల నాగరికత హెచ్చెను. ప్రాయశః ఈతనిరాజ్యకాలమునసే చీనాదేశపు బౌద్ధయాత్రికుడగు యుఆన్ ఛ్వాంగు కళింగదేశమునసంచారము చేసెను. ఆతని గ్రంథమును బట్టి కళింగదేశము ౧౦౦౦ మైళ్లు చుట్టుకొలత గలిగియుండెను. దానిరాజధానిపరిమైళ్లువిస్తీర్ణముగలిగియుండెను. భూములు ఫలవంతములైసస్యసమృద్ధి గలిగియుండెను. దేశమునందలికారడవులు, కొండలు మైళ్లకొలది వ్యాపించి మదపుటేనుగులతో నిండియుండెను. ప్రజలు అనాగరకులు, మోటువారలయ్యు విశ్వాసపాత్రులుగాను, న్యాయవాదులుగాను, స్పష్టముగా మాట్లాడువారుగాను ఉండిరి. దేశమునందు కొద్దిమందిమాత్రము బౌద్ధమతస్థులు. విశేషించి ప్రజలు హిందూమత మవలంబించిరి. దేశమున ౧౦ బౌద్ధమఠము లుండ, నూరుకంటె ఎక్కుడుగ హిందూదేవాలయము లుండెను. నిగ్రంథులు (జైనులు) గూడ నుండిరి. దేశము ఋషిశాపమున జనహీనముగా నుండెను.

* Ep. Ind. vol. XVIII. pp- 307-311.

ఈ ఇంద్రవర్మ సమకాలికుడును, తూర్పుచాళుక్య వంశీయుడును, వేంగీభూపాలుడును నగు మొదటి జయసింహు (క్రీ. శ. ६33-६६६) నాస్థానము నలంకరించిన దండిమహాకవి రచించిన దశకుమారచరిత్రమునుబట్టి కళింగ, వేంగిదేశములకు యుద్ధములు జరుగుచుండెనని యు, నావికదళము లుండెననియు తెలియుచున్నది. కళింగులు ఆకాలమున తూర్పుదీవులు, చైనా, లంక, మొదలగు ప్రదేశములతో విరివిగా వర్తకము సాగించుచుండిరి. ఆకాలపునాణెములు గంగమాడలనుపేరను, వంగపరక లనుపేరను, పెక్కులు అనేకస్థలములందు దొరికినవి. నాణెములు ముద్రించుటకు టంకశాలలు, శాసనములు రచించుటకు లేఖకస్థానములు ఏర్పరచబడెను. సముద్రతీరపుపట్టణములందు నావికదళములు, వర్తకపుపన్నులు వసూలుచేయుటకు సుంకాలయములు ఉండెను. తూర్పుదీవులకు, సువర్ణభూమికి, లంకకు కళింగులును, ఆంధ్రులును వలసబోయి తమమతమును, భాషను, నాగరికతను అందు నెలకొల్పిరి. దీనికి ఆదేశములలో కన్పట్టు శైవాలయములును, తెల్గులిపియందు వ్రాయబడిన శాసనములును, క్లింగులని పిలువబడు ప్రజలును నిదర్శనములు.

ఇంక, పరగాంగరాజులశాసనములనుబట్టి తెలిసికోదగిన పరిపాలనావిషయము లెన్నియో కలవు. బూబ్బిలితాలూకాయందలి నారాయణపురమునన్న నీలేశ్వరదేవాలయమునందును, గరిజాంజిల్లాలోని శ్రీకూర్మం, ముఖలింగం దేవాలయములందును, విశాఖపట్టణముసమీపమునన్న సింహాచలాలయమునందును, తూర్పుగోదావరిజిల్లాలోని ద్రాక్షారామభీమేశునిదేవాలయమందును గల పెక్కువందల శిలాశాసనములనుబట్టియు, ఈపరగాంగరాజుల తామ్రశాసనములనుబట్టియు, ఆకాలపు రాజకీయపరిస్థితులు మిక్కిలి బాగుగా తెలియుచున్నవి. క్రీ. శ. ౧౦-వ శతాబ్దము మొదలు ౧౫-వ శతాబ్దార్ధభాగమువరకును గంగా కృష్ణామధ్యస్థదేశమునంతను పరిపాలించిన ఈ సుప్రసిద్ధ తూర్పుగాంగరాజులు తమ రాజ్యాంగవిధానములనుఉచ్చస్థితియం దుంచిరి. అప్పటికాలపు రాజకీయపు టుద్యోగములు కొన్నింటి నిందు పొందుపరిచితిని. వాటినిబట్టి చదువరులే ఆకాలపు రాజ్యాంగవిషయములు గ్రహింతురుగాక.

సేనాపతి, మహాసేనాపతి, నాయక, నాయకాణి, సంధివిగ్రహి, మహాసంధివిగ్రహి, దండనాయక, మహాదండనాయక, శ్రీకరణ, రాచపురవరి, సాహిణి, లవణకరాధికారి, ప్రధాని, మూలభండారమున ముద్రహస్త, మండలిక, మహామండలిక, రాచపడిహస్త, శాసనకుడు, రట్టడి, మహాదండవాసి, మహారాణక, విషయపతి, నగరపాలక, పురోహిత, దండపాసి, తలవరి, నగరాధ్యక్ష, కళింగరక్షపాలక, రాజగురు, మహాప్రధాని, మహాపాత్ర, పాత్ర, మహాసామంత, సామంత, రాజానక, కుమారామాత్య, ఉపరిక, గ్రామాధ్యక్ష, మహాప్రతిహార, ప్రతిహార, పంచవిషయమండలేశ్వర, పంచపాత్ర, రాజపాదోపజీవిన, సామభాజి, మహామహత్తర, మహత్తర, బుడయివెంక, భోగపరీక్ష, కళింగదండపత. ఆకాలమున కళింగదేశము అనేకమండలములక్రింద విభజింపబడియుండెను. ఒకమండలము అనేకనాడులు, లేక విషయములుగ విభజింపబడెను. శాసనములలోని కొన్ననాడులు ఇట్లు పేర్కొనబడినవి: చోడవల నాడు, గుద్దవాడినాడు, జంతరునాడు, సరుడనాడు, ప్రోల నాడు, నుంగనాడు, పొత్తపినాడు, దిమిలసీమ, వరాహవర్తని, కులవర్తని, రూపవర్తని, క్రోష్టుకవర్తని, ప్రక్కినాడు. ఆకాలమున రాజులును, రాణులును, ఉద్యోగులును, ప్రజలును విశేషముగా దానములను జేయుచుండుటయు, అట్టిదానములు దాతల ఆయురారోగ్యైశ్వర్యాభివృద్ధికైకాని, పుత్రపౌత్రాభివృద్ధికైగాని, మాతాపితృస్వర్గపుణ్యాభివృద్ధికైగాని, దేవబ్రాహ్మణ, రాజ, గురు, బంధుజనప్రీతికైగాని చేయబడుచుండుట ఆచారము. దానములు అఖండవర్తిదీపమునకై చేయబడుచుండెను. అట్టిదానములు పురవరి, లేక ఇతరఉద్యో

గీయులవశమునగాని, బోయలు, లేక పశువులకాపరుల వశమునగాని బెట్టుట ఆచారము. దీపదానము జరుపుటకై ఆవులు, గొఱ్ఱెలు, మేకలు, భూములు, నాణెములు పెట్టుట కలదు. పలురకముల నాణెములు శాసనములలో పేర్కొనబడినవి. మచ్చునకు కొన్నింటిని ఉదాహరించుచున్నాను: మాడలు, గండమాడలు, గంగమాడలు, మల్లమాడలు, మత్స్యమాడలు, చిరుగండమాడలు, చిన్నాలు, టంకాలు, సగుటంకాలు, మత్స్యగద్యలు, పరకలు. రాజులకుగల బిరుదములనుబట్టి వారు నిజముగ చక్రవర్తులని చెప్పవచ్చును. శకసం. ౧౦౦3 నాటి అనంతవర్మచోడగంగుని కొర్ని శాసనమునను, ముఖలింగాలయమున నున్న శిలాశాసనమువల్లను గాంగరాజుల కందరకును అనంతవర్మ మహారాజు, రాజాధిరాజు, రాజపరమేశ్వర, పరమభట్టారక, పరమమాహేశ్వర, త్రికళింగాధిపతి మొదలగు సార్వభౌమబిరుదము లుండినట్లు తెలియుచున్నది. ఆశాసనమున రాజు వరాహావర్తనివిషయమందలి రాష్ట్రికూట ప్రముఖులను, కుటుంబినులను సమావేశముచేసి పురోహిత, అమాత్య, యువరాజ, సంధివిగ్రహి, దౌవారిక ప్రముఖ పరిజనసమక్షమున ఖోన్నగ్రామమును సట్కర్మనిరతులగు 3౦౦ బ్రాహ్మణులకు దానము జేసెనని తెలుపబడినది.

ఈగాంగరాజులు కటకమునకు క్రీ. శ. ౧౧3౨ లో తమరాజధానిని మార్చకమునుపు సింహాచలము, ముఖలింగము, శ్రీకూర్మము, అరసవిల్లి, దీక్షాసి, మహేంద్రగిరి, నారాయణపురము మొదలుగాగల స్థలములలో పెక్కుశివాలయములను గట్టించిరి. అనంతవర్మచోడగంగ కటకము జయించి తనరాజధానిని అక్కడకు మార్చినదాదిగా వైష్ణవమతమునం దాసక్తి గలవాడయ్యెను; పురి, లేక జగన్నాధమున పురుషోత్తమున కాలయము కట్టించెను.

ఈతనితర్వాత రాజ్యమునకు వచ్చిన రెండవ రాజరాజదేవు, రెండవ అనంగభీమదేవులకాలములలో భువనేశ్వరమున పెక్కుశివాలయములును, వైష్ణవాలయములును కట్టబడెను. మూడవ అనంగభీముని కాలమున (క్రీ. శ. ౧౨౧౧-౧౨3౮) నరసింహామహామునులు తమమతమును వృద్ధిచేసెను. రాజు జగన్నాధాలయమున కనేకమండపములు, గోపురములు కట్టించెను. ఈతనికొడుకగు మొదటినరసింహదేవు (క్రీ. శ. ౧౨3౮-౧౨౬౮) కోనకోనయందు సూర్యదేవునికి సుప్రసిద్ధమైన యాలయ మొకటి కట్టించెను. ఈకోనార్కాలయమును, అందలి సూర్యరథము, నాట్యమందిరము, అందలి నటకులయొక్కయు, గాయకులయొక్కయు, విగ్రహములును ఆకాలమునాటి శిల్పచాతుర్యమును చాటుచున్నవి. ఈకాలమునసే ఈరాజుగురువగు నరహరితీర్థులు కళింగమున మండలికపదవియం దుండి మాధ్వమత సంప్రదాయములను కళింగదేశమునందంతటను వ్యాపింపజేసెను. అనేకమఠములు, దేవాలయములు కట్టబడెను. రాజులును, మంత్రులును పెక్కు దానశాసనములను చెక్కించుటచే మనకు అప్పటికాలపు మతచరిత్ర, రాజకీయపరిస్థితులు బాగుగా తెలియుచున్నవి. నాల్గవ నరసింహదేవుని పురి (జగన్నాధము) తామ్రశాసనములనుబట్టి, రాజులు తరుచుగా దేశమున సంచారములు సల్పుచుండెడివారనియు, మహామ్మదీయులు దండెత్తకుండ దేశమును సంరక్షించుచుండిరనియు, పెక్కు సామంతరాజవంశీయులవల్ల కప్పములను గైకొనుచుండిరనియు, రాజకీయ, ఆర్థిక, మత విషయములం దారితేరి సామంతోద్యోగులను పురికొల్పుచుండెడివారనియు, రాజ్యము (గంగాగోదావరీనదుల మధ్యప్రదేశము) శాంతిని, సౌఖ్యమును పొందియుండెననియు తెలియుచున్నది.



పూడూరు శిథిలములు

మారేమండ రామారావు యం. ఏ., బి. ఇడి.,

చంద్రగుప్తమౌర్యునికాలమునకే జైనమతము దక్షిణాపథమున వ్యాపించినది. అంతటినుండి క్రీ. శ. ౧౧-వ శతాబ్దిపరకు నీమతము ప్రబలముగ నుండినది. క్రీ. శ. ౧౧౫౭ ప్రాంతమున బసవేశ్వరుడు వీరశైవమతమును బోధించెను. ఆతనియేలికయగు బిజ్జలకాలాచుర్యుడు జైనుడగుటవలన బసవేశ్వరునికి రాజాశ్రయముచే నప్పటికి ప్రబలముగనుండిన జైనులవలన పెక్కుకష్టములు గలిగెను. కడపటి నీమతబోధకుడు రాజును చంపించి తదాశ్రితులగు జైనులనేకనిగ్రహముల హింసించెను. కాలక్రమమున జైననిగ్రహనమునశైవమతవ్యాపనమునకు ముఖ్యసాధనముగ నేర్పడెను. ఎన్నియోస్థలముల శైవమతస్థులు జైనులను జంపియు, వారిసంస్థలను నాశమునర్చియు, జైనమతమును విధ్వంసమొనర్చిరి. దక్షిణాపథమతచరిత్రమునం దిదియొక ముఖ్యమగు ఘట్టము. బసవపురాణాది శైవగ్రంథములందును, కొన్ని స్థానిక చరిత్రములందును ఈమతయుద్ధములప్రశంస గలదు. అందును కాకతీయుల కాలమునం దీజైనవిధ్వంసనము ప్రబలముగ నుండినట్లగపడుచున్నది. ఈవాఙ్మయాద్యాధారములను బలపరచు నితర చారిత్రక ప్రమాణము లరుదుగ లభించినవి. కట్టడములనుండియు, శిల్పములనుండియు నీజైనమత విధ్వంసమునుగూర్చి యెఱుంగనగును. ఇట్టిని జైనారాష్ట్రాంతర్గతములగు కొల్లిపాక, గంగాపురము, పూడూరు మున్నగు స్థలముల గలవు. పూడూరుగ్రామమునందలి శిథిలములను వర్ణించి యని పైమతయుద్ధనిమయకములను వాఙ్మయాద్యాధారముల సెట్టుబలపరచునో యీవ్యాసమున జూపబడును.

పూడూరు హైదరాబాదు-కర్నూలు రైలుమార్గమున గద్వాల కైదుమైళ్లదూరమునందుండు చిన్నగ్రామము. గ్రామమును సమీపించినతోడనే రైలుమార్గ మొకదిట్టముగనున్న మట్టిగోడగుండా పోవును. ఈగోడ గ్రామమునుట్టును వలయాకారముగ నున్నది. ఇదిగాక శేషవస్వామియాలయము, మల్లికార్జునసుడి, వీరభద్రదేవళము నాగ్రామమున జూడదగిన ప్రదేశములు.

శేషవాలయము చతుర్ప్రమగు నొకయావరణపు మధ్యభాగమున నిర్మింపబడినది. ఈయావరణ పడమటిగోడలో సింహద్వార మున్నది. నీలశిలానిర్మితమును, చక్కని శిల్పముగలదియు నగు నీ ద్వారము చాళుక్యులకాలమున నిర్మింపబడినది. స్థానికులనడుమగగా నాయీరభావిని త్రవ్వునపు డీద్వార మములనే దొరకెననియు, దాని నంతకుపూర్వముండిన సుమ్మమును దీసినైచి యట సింహద్వారముగ నమర్చిరనియు జెప్పిరి. ఇచ్చటి శేషవాలయమునం దొకప్రవేశమంటపమును, దానినంటి యంతరాళమంటపమును, దానివెనుక గర్భాలయమును గలవు. ఆలయము పైభాగమున గోపురములేదు. చుట్టును వసడమునులమొత్తిన నొకపిట్టగోడమాత్రము గలదు.[1] పదునారవ శతాబ్ది యుత్తరార్ధమునందుండిన గద్వాలురాజు పెదసోమభూపాలుడప్పటికి శిథిలమైయున్న పూడూరి శేషవాలయము నుద్ధరించెనని స్థానిక చరిత్రములలో నున్నది.[2] ౧౭, ౧౮ శతాబ్దములనాటి యాంధ్రవాఙ్మయమున నీశేషవస్వామిప్రశంస విశేషముగ గన్పించుచున్నది. మొదటినుండియు నీమూలయమువనుండిన శేషవస్వామి విగ్రహము గద్వాలదుర్గమునందలి శేషవాలయమునకు గొనిపోబడెననియు,[3] గొంతకాలమయినపిమ్మట నొకచేయి భిన్నముకాగా నావిగ్రహము కృష్ణలో పడవేయబడెననియు స్థానికులు చెలుపుదురు

శేషవస్వామిమూలయమున కుత్తరముగా రెండుఫర్లాంగులదూరమున ముందుచేరొక్కనబడిన మట్టిగోడ గలదు. ఈ స్థలమున నిచ్చుతస్థులుగాబడియున్న చదరపుగళ్లనుండియు, గోడలోగల యానవాళ్లను

---

౧. గద్వాల సంస్థానములోని దేవళములు చాలవరకు నిటులే నిర్మింపబడినవి.

౨. గద్వాల కైఫీయతు. Loc. Rec. Vol. XXXVIII.

3. గద్వాలదుర్గమును, అందలి శేషవాలయమును పెదసోమభూపాలునిచే క్రీ. శ. ౧౬౯౨-౧౭౦౫ ల నడుమ నిర్మింపబడినవి.

బట్టియు నిట గోడలో నొకద్వారముండెడిని యూహింపవచ్చును. ఈగోడ యావలిభాగమున ముత్తరముగనేసు బాట గలదు. ఈమార్గము ననుసరించి యొకఫర్లాంగుదూరమేగినచో, బాటకెడమవైపున చిన్న దేవళమొకటి గన్పించును. ఇదియే మల్లికార్జునపుడి. ఐదడుగులయెత్తు గలతిన్నెపైగట్టబడిన యీగుడిలో నొకలింగముమాత్ర మున్నది. వెనుక వైపునుండి యాలయము పడిపోవుచున్నది. ఇచ్చట నొకచింతచెట్టు క్రింద ర అడుగులయెత్తున ప్రాక్పశ్చిమముగ నొకచిన్నగోడగలదు. దీనినాని యీక్రిందివిగ్రహములు గలవు:

౧. ఇర్వురు ద్వారపాలకులు.

౨. కూర్చునియున్న యొకగోవిమూర్తి.

3. అటులేయున్న పురుషవిగ్రహము.

౪. పద్మాసనమున గూర్చొని తలపైయేడుపడగల సర్పముగల యొకధ్యానజైనమూర్తి.

౫. నిలచియున్న మరియొకజైనవిగ్రహము.

౬. సుందరముగ చెక్కబడి యాభరణాదులతోనుండిన మరి యొక జినమూర్తి.

ఈ విగ్రహములన్నియు భూమిని త్రవ్వునపుడు వెలువడిన వనియు, వీనికి జైనబొమ్మయ్యలని పేరనియు స్థానికులు చెప్పిరి.

మల్లికార్జునపుడినిదాటి కొంతదూర మేగినచో నొక శిలా ప్రాకారశిథిలము గాననగును. ఇదియు వలయాకారముగనే యున్నది. బహుశః ఇయ్యది బహిఃప్రాకారమై యుండుము. దీని కుత్తరముగ రెండుఫర్లాంగుల దూరమున వీరభద్రాలయము గలదు. చరిత్రాన్వేషుల కీయాలయము మిగుల ముఖ్యమైనది. ఇందు ముందరిభాగమున నొక చిన్ని మంటపము (Porch)ను, దానివెనుక విశాలమగు ప్రవేశ మంటపము, నటుపై అంతరాళమంటపము, నటుపిమ్మట గర్భాలయ మును గలవు. గర్భగుడిలో నొకలింగ మున్నది. ప్రవేశమంటపమున గుడివైపున వీరభద్రుని విగ్రహము గలదు. దీనినుండియే యాలయము నకు వీరన్నగుడి యనిపేరు వచ్చినది. శేళవాలయమునందువలె గాక నీగుడి పైభాగమున శిఖరము గలదు. ఇది మెట్లుమెట్లుగ నుండి పైకి పోనుపోను సన్నమగును. అగ్రమున తలక్రిందుగ పోర్లింపబడిన కల శముగలదు. రకట్టిపద్ధతినినిర్మింపబడిన శిఖరములు జైనదేవాలయములపై గాంచనగును. పశ్చిమాభిముఖమగునాయాలయమున కెదురుగ నొకచిన్న మంటపమున చక్కని నందియు, దానివెనుక నొకవేదికపై ధ్వజస్తంభ మును గలవు. అటుపై ఆలయ సింహద్వార మున్నది. ఈద్వారము నంటి యుత్తరముగ నొకమట్టిగోడ గలదు. ఆగోడలో నీక్రిందిశిల్పక లములు విగింపబడినవి:

౧. ఒకచేతకత్తిని, మరియొకచేత డాలునుగల నాలుగు నాగీ విగ్రహములు.

౨. ఇరుపార్శ్వములను చామరములు వీచు స్త్రీ లుండ మధ్యభాగమున ధ్యానముద్రలో పద్మాసనమున గూర్చొనియున్న జినము. వానిక్రింద సుత్తిముపై నొకస్త్రీయు, పురుషుడును.

3. సుత్తిములపైనున్న యిర్వురు యోధులు లాండొరులతో బోరుట.

౪. పై నొకధ్యానజైనవిగ్రహము. క్రిందిభాగమున నిర్వురు యోధులు కత్తులతోబోరుట.

౫. ఒకటియు నంతకుమించినవియు నగు పడగలుగల నాగ విగ్రహములు.

వీరన్నగుడికావల ప్రాక్పశ్చిమముగ నొకసత్రి మున్నది. దీని కుత్తరముగ నొకశాఖయు గలదు. ఈసత్రి మిట్టేవల బాటసారుల సౌక ర్యమునకై నిర్మింపబడినది. దీనికుత్తరశాఖయొక్క వెలుపలిగోడలో నెన్నియో మనోహరములగు శిల్పములు విగింపబడినవి. ఇవియును పాలకులదున్ననపుడును, రావులను ద్రవ్వునపుడును గొరకినవియేయని స్థానికులు చెప్పిరి. ఈశిల్పములలో నీక్రిందిని ముఖ్యములు:

౧. ఒకద్వారబంధపుస్తంభము. దీనిపై చక్కని నగిషీపని గలదు. నడుమనున్న గజలక్ష్మివిగ్రహము మనోహరమైనది.

౨. అట్టిదే మరియొకస్తంభము. దీనిపై తాండవనృత్యము చేయుచున్న నటరాజవిగ్రహము గలదు.

3. రామాయణమునందలి సీతారామవనవాసమును, శూర్ప ణఖానాసికాచ్ఛేదమును చిత్రింపబడిన యొక స్తంభము.

౪. ఇది యొకవిశేషమగు శిల్పము. ఇందు మొదటివరుసలో చామరహస్తలగు నిర్వురు స్త్రీలనడుమ నొకధ్యాని జైనవిగ్రహమును, దానిప్రక్క నొకపీఠికపై లింగమును గలవు. రెండవవరుసలో శివలిం గముక్రిందనిలచిన యొకపదాతి జినప్రతిమక్రింద నున్న యొకరాతు సుత్తిమును ఈటెతో పొడుచుచున్నటు లున్నది. వీనిక్రిందుగ రాతునకుదగ్గరగా మృతదేహమొకటి యున్నది.

పైనపేర్కొనబడిన కట్టడములును, శిల్పములేగాక ఫూడూ రులో కర్ణాటాంధ్రభాషలలో నారుశాసనములు గలవు. వానిసారాం శము నీక్రింద నొసంగుచున్నాను:

(i) మల్లికార్జునగుడివద్ద, బాటకెడమవైపున నొకచేమగట్టు పైనున్న బండపైగల కన్నడశాసనము. దీనికాలము ౧౨-వ చాళుక్య విక్రమసంవత్సరము. ఇందు పశ్చిమచాళుక్యచక్రవర్తియగు త్రిభువన మల్లుని సామంతుడగు పూంపూరవల్లకరస తనగురువును ద్రవిడసంఘ

---

౪. హనుమకొండలోని సిద్ధేశ్వరాలయమునకును, పద్మాక్షిగుడిపైనను, వరంగల్లులోని స్వయంభూదేవాలయమువీదనుగూడ నిట్టి శిఖరములు గలవు.

మునకు జెందిన పల్లవజినాలయమున వసించువాడునగు కనకసేనభట్టార కునికి జేసినధర్మములు వేరొక్కనబడినవి. ఈశాసనమునందలి మొదటి వైపున అనుబంధభాగమున నొకసంస్కృతశ్లోక మిటులున్నది:

స్వస్తి శ్రీజగతీతలైకతిలకే శ్రీపుండ్రసంజ్ఞేపురే
శ్రీమత్పల్లవరాజ(డ్డ)జలతో దుర్గే యళస్సంచరే,
చూతారామసుగంధశాలివనకే సంతిష్ఠతే సద్గురుః
శ్రీమత్కాంచనసేనపండితపతిః విఖ్యాతకీర్తిప్రియః.

ఈశాసనారంభమున నొకజినప్రతిమయు, దానిక్రింద

శ్రీమత్పరమగంభీర స్యాద్వాదామోఘలాంఛనం
జీయా త్త్రైలోక్యనాథస్య శాసనం జినశాసనం.

నిత్యప్రూజాలయ స్సన్వం శ్రీపల్లవజినాలయం
నిత్యప్రూజాలయ స్సర్వం శ్రీపల్లవజినాలయం.

అను రెండుశ్లోకములు గలవు.

(ii) పూడూరుపశ్చిమభాగమున గణపతిగుడివద్ద బాటనాని యుండు బండపైనున్న కన్నడశాసనము. ఇందును ప్రారంభమున జిన విగ్రహమును, పైరెండుసంస్కృతశ్లోకములును గలవు. ఈశాసనము పైహల్లకరస మరుసటిసంవత్సరము చేసినదానమును వేరొక్కనను.

(iii) మల్లికార్జునగుడికెదురుగ బాటనడుమగల శిలాఖండముపై గల శాసనభాగము. కరికాలచోలప్రదీపకాది తెలుగుచోడ బిరుదములు గల రాజశేఖరు డనువానికాలమునాటిది.

(iv) కేశవస్వామిగుడిలో, ప్రవేశమంటపమునందలి యొక స్తంభ ముపై నుండు శాసనము. అరిగిపోయినది. కోపమార్పురవరాధీశ్వరుని ప్రశంస యిందు గలదు.

(v) వీరన్నగుడిప్రక్కనుండు సత్రము గోడలో గజలక్ష్మీదూల ముపై రెండుపంక్తులలోని పాతకన్నడాక్షరములు. "స్వస్తి శకవరిస ఎన...నాల్వత్తెట్ట నెయ సర్వజిత్సంవత్సర ప్రవర్తిసె" యని యొకపంక్తియు, "శ్రీపోరవఁగావుండమాడిసిది"యని మరియొకటియు చెప్పుచున్నవి.

(vi) అదేసత్రములో మూలలో నిలువున నగుభాగము బిగింప బడిన స్తంభముపై తెలుగుశాసనము. ఇందు "శకవరుషం, ప్రజాపతి సంవత్సర, జగదాళ, ఈశ్వరప్రతిష్ఠ, గుడి కట్టించి" యను పదములు తెలియుచున్నవి.

ఇంతవరకు నుదాహరింపబడిన కట్టడములనుండియు, శిల్పముల వలనను, శాసనములసూలమునను, మధ్యయుగమునాటి రాజకీయమత చరిత్రములకు సంబంధించిన విశేషాంశములు గొన్ని తెలియనగు చున్నవి. మల్లికార్జునగుడివద్దనున్న శాసనముండి పూడూరునకు పూర్వము పుండ్రపురమను నామ ముండెడిదనియు, నిట నొక దుర్గముం డెడిదనియు తెలియుచున్నది. నేటికిని గాంచనగ మట్టిగోడ దాని లోనిభాగమై యుండును. ఈపూడూరిదుర్గమును పండ్రెండవశతాబ్ది ప్రారంభమున హల్లకరసయనునతడు పాలించుచుండెను. ౧౩-వశతాబ్ది కీపూడూరుసీమపై వీరారెడ్డియనునతడు నాడగొడుగనుండెను. ఆతనియనంతర మాతని దౌహిత్రుడగు పెదసోమభూపాలు డీసీమకధిపతియయ్యెను. ఆరాజు తననివాసమును గద్వాలదుర్గమునకు మార్చినపిమ్మట పూడూరుదుర్గము క్రమక్రమముగ శిథిలమయ్యెను.[1] పశ్చిమచాళుక్యులకును కాకతీయులకును నడుమ ఆంధ్రదేశమును తెలుగుచోడు లేలిరి. ఆచారిత్రకాంశమును బలపరచుటకు పూడూరులో రాజశేఖరచోడుని శాసనముగలదు. వీరభద్రగుడివద్ద సత్రములో నొకమూలనున్న శాసనస్తంభము తిరువాత జరిగిన వృత్తాంతమును దెలుపుచున్నది. ఇందు శకవర్ష సంఖ్యగలభాగము తెలియుట లేదు. ప్రజాపతి సంవత్సరముమాత్రము గలదు. ఇందలి యక్షరములు కాకతీయగణపతిశాసనములలోని యక్షరములను పోలియున్నవి. ఈ శాసనములలోని జగదాళియనునతడు పాఖాలశాసనమున కాకతిగణపతి సామంతుడుగ పేర్కొనబడిన జగదాళుడు గానోపును. సుప్రసిద్ధ మైన స్థలమగు పూడూరులో శివాలయప్రతిష్ఠ చేయుబడెనని యీశాసనము దెల్పుచున్నది. గణపతిదేవునికాలమున జైనులు హింసింపబడిరనియు, శైవమతము విజృంభించెననియు స్థానికచరిత్రములు మున్నగునవి ఘోషించుచున్నవి. కాన నీశాసనమందలి జగదాళుడు పాఖాలశాసనములలోని జగదాళుడేయని చెప్పవచ్చును.[2] దానినుండి పూడూరులోగూడ తెలుగుచోళులకు వెనుక కాకతీయులు రాజ్య మేలిరని చెప్పనగును.

పూడూరుస్థిలములు మతచరిత్రమునకు మిక్కిలిముఖ్యములు. నేటివీరభద్రాలయము మొదట జైనదేవాలయముగ నుండెననుట కాయాలయశిఖరమే ప్రబలనిదర్శనము. మల్లికార్జునగుడివద్దనున్న కన్నడ శాసనములలోని పల్లవజినాలయ మిదియేయగును. అటులయినచో దీని చుట్టును చక్కనిమామిడితోటయొకటి యుండియుండవలెను. హల్లక రసగురువగు కనకసేనభట్టారకు డిటనే యుండెను. మల్లికార్జుననిగుడి ప్రక్కన గోడకాన్చియుంచబడిన విగ్రహములలో నేడుపడగలపర్వము తలపైగల దిగంబరజైనవిగ్రహమును, అచటివేయగు స్త్రీపురుషదేవ తావిగ్రహములను చేర్చినచో, నొకజైనతీర్థంకరుడు, వానినిచెంబడి గాంచనగ యక్షయక్షిణీవిగ్రహములు నగును. జైనశిల్పశాస్త్రముల ననుసరించి ౨౩-వ తీర్థంకరుడగు పార్శ్వనాథునితలపై నిట్టిపడగ యుండవలెను.[3] కాన నీవిగ్రహము పార్శ్వనాథునిదనియు, నీతడు

---

౧. యక్షశ్లోక తాత్పర్య భారతోద్యోగపర్వము, పుటలు ౬—౮.

౨. ఈయూహానుబట్టి యీశాసనములోని ప్రజాపతి సంవత్సరము క్రీ. శ. ౧౩౧౧ కు సరియైనదని నిర్ణయింపవచ్చును.

౩. Ind. Ant. for 1927, p. 8.

నీతని యత్యుత్కృష్టవిగ్రహములను పూడూరు పల్లవజినాలయమున మొదటనుండినదనియు జెప్పరచ్చును. ౧౨-వ శతాబ్దిలో జైనశైవమత ములకు యుద్ధముజరిగి, శైవము జయించి జైనమతమును విధ్వంసమొన ర్చెనని యిదివరలో చెప్పియుంటిమి. ఆమతసంఘర్షణము పూడూరు లోగూడ జరగినది. పల్లవజినాలయము వీరన్నగుడిగ మారి, యందలి జైనతీర్థంకరునకుబదులుగ శివలింగవీరభద్రవిగ్రహములు స్థాపింపబడుట యిందుల కొక ప్రబలనిదర్శనము. ఈవీరన్నగుడివద్దర సత్రపుగోడలో నున్న శిల్పములలో నాల్గవదిగూడ నీవిషయమునే సూచించుచున్నది. ఇది యొకసాంకేతికశిల్పమని తోచుచున్నది ఇందలిచినవిగ్రహమును, లింగమును జైనశైవమతములను సూచించును. వీనిక్రింద నిర్వుగు యోధులు పోరాడుట వైరెండుమతములకును జరిగిన సంఘర్షణమును దెల్పుచున్నది. జైనవిగ్రహముక్రిందనుండు రాతుకాళ్లు బద్దగల మృతదేహ మాతనిదేయనియు దస్తూలమున జైనమత పరాజయమును, శైవమతవిజయమును సూచింపబడుచున్న వనియు స్పష్టమగుచున్నది. దీనికిఫలితముగనే పల్లవజినాలయమున శివలింగమును, వీరభద్రవిగ్రహమును ప్రతిష్ఠింపబడియుండును. ఇచటి సత్రములోని స్తంభముపైగల శాసనమున నొక శివాలయము గట్టింపబడెనని యున్నది. ఇది నేటి వీరన్నగుడియనుటకు వీలులేదు. కాన నీయూర మరియొక శివాలయ ముండెడిదని చెప్పవలెను. సత్రముగోడలో బిగింప బడిన నటరాజవిగ్రహముగలదూల మీ యాలయములోనిదే యనియు, నీయాలయము నాదూలమువలె భూగర్భమునం దుండునని యు నూహింపవచ్చును. ఇట్టి నటరాజవిగ్రహముగల దూలము హనుమ కొండ రుద్రేశ్వరాలయమునం దుండుట పై యూహను బలపరచు చున్నది. పూడూరులోని శైవాలయము ౧౩-వ శతాబ్దినాటికే శిథిల మైనదని యిదివరలో చెప్పియుంటిమి. ఇచటి సత్రపుగోడలో నున్న రామాయణమునంపలి ఘట్టములు గల స్తంభ మచటిదే యైయుండును.

ఈవిషయమున పూడూరుగ్రామములోని శిథిలములు మిసలముఖ్య ములైనవి. ఇంతవరకును వాఙ్మయమునను, స్థానికచరిత్రములంగును గాంచనగు మతచరిత్రమునందలి ముఖ్యాంశములు వానినుండి స్పష్ట ముగ దెలియుచున్నవి.

క్రాపింగుల గ్యాలరీ—(కొన్ని సూచనలు)

మిణుగురా!

కృష్ణవేణమ్మ

ఈయిరుల నీమెఱుపు లేలనే మిణుగురా!
ఈనిశల నీపయన మెచటకే మిణుగురా!

విశ్వహృదయమ్ములో
వెల్లివిరిసే సుధా
ప్రేమసౌందర్య మ
న్వేషించుకొనెదవా?—

మిసిమివెన్నెల లీను
పసిడిమాలల నల్లి
ఈ నిశాంగనగళము
నిట్టె కైసేతువా?—

ఈ యిరుల నీమెఱుపు లేలనే మిణుగురా!
ఈనిశల నీపయన మెచటకే మిణుగురా!

నలుపులే నిండారు
భాగ్యజీవనముతో
ఆటగా పాటగా
అలయ నర్తింతువా?—

జ్యోతిర్లవమ్ము లగు
ద్యుతిపరంపరలతో
పదునాల్గు భువనాల
బంధించివైతువా?—

ఈ యిరుల నీమెఱుపు లేలనే మిణుగురా!
ఈనిశల నీపయన మెచటకే మిణుగురా!

విసపుచీకటిగములు
మసలు ఈరేయిలో
చుక్కలుగ చుక్కలుగ
సుధలు చిలికింతువా?—

విసికి వేసారకే
విశ్రాంతియే లేక
ధాత్రిలో ఎడతెగని
యాత్రసాగింతువా?—

ఈ యిరుల నీమెఱుపు లేలనే మిణుగురా!
ఈనిశల నీపయన మెచటకే మిణుగురా!

ఆగవే—నీపయన
మాపి, నాయెడద నీ
కర్పించు కానుకల
నందుకొందువుగాక!—

కొనిపోవగదవె! నను
కూడ నీవెనువెంట
ఎచటికో దూరాన
ఏపుణ్యభూమికో!—

ఈ యిరుల నీమెఱుపు లిట్టె మెఱసినదాక!
ఈనిశల నీపయన మిట్టె సాగినదాక!



(15) యం. పి. పి. బట్లు, కొన్న పురి.

1. కెప్టెను జార్జిను. 2. పాటియాలా యువరాజు. 3. మేజరు సి. కె. నాయడు. 4. గాదె నారాయణమూర్తిగారు.
5. వివిపాటి రామమూర్తిగారు. 6. వాలి నారాయణరావుగారు.

దేశప్రియ జతీంద్ర మోహన సేనుగుప్త

పి. సుబ్బారావు, యం ఏ., బి. యల్.



["Let freedom be the thought of your day and the dream of your night." —J. M. Sengupta.]

దేశప్రియుని మరణవార్తను విన్నంతనె దేశమెల్ల దుఃఖాబ్ధి మునిగిపోయినది. వినయ వివేక మనోబల సంపన్నుం డగు నీ యనఘుని అకాలమృతివలన పుత్ర మిత్ర బాంధవానుచరులలో చింతింపనివారు లేరు. వలచి వలపింపజేసి జీవితాంతమువరకు అత్యధికప్రేమాదర ములచే తన్నానందడోలికల నూపిన ప్రియుని పోకచే ప్రియురాలు పుత్రుల నిరుపుర కొగలించుకొని పెద్ద పెట్టున విలపించినది. స్వాతంత్ర్యసమరమును సంరంభ ముతో నడపిన మహారథుడు మడిసెగదాయని మహా త్ములు కన్నీరు నించిరి. ఎల్లవేళల సోదరులవలె మన్నించి ప్రేమించిన పురుషోత్తముడు తమ్ము విడనాడిపోవుటచే తురకలెల్ల శోకనిమగ్నులైరి. మానసికాధ్యాత్మికశక్తుల నెల్ల మాతృభూమికే యర్పణజేసిన మహనీయు లొకరి వెంట నొకరు మృత్యువునోట బడుట మిగుల శోచ నీయము. జతీంద్రుడు సాటిలేని స్వార్థత్యాగి. ఐహిక సుఖముల నెన్నడు నతడు పాటింపలేదు. ఆధ్యాత్మి కానందమే యతడు వాంఛించినది. స్వాతంత్ర్యరంగమే యతని పడకటిల్లు. నిరుపేదలే యతని బంధువులు. తృణమైనను విశ్రాంతి యెరుగని సైనికోత్తముడతడు.

జతీంద్రునిజనకుడు స్వాతంత్ర్యాభిలాషి. పుత్రుని జాతీయభావముల స్తుతించువాడు. ఇంగ్లాండులో బారి స్టరుపట్టము నొంది ౧౯౧౦-వ సంవత్సరములో జతీం ద్రుడు కలకత్తా హైకోర్టులో న్యాయవాదవృత్తిని స్వీ కరించెను. కాని యాతని హృదయమెప్పుడును జాతీయో ద్యమంపు దెసయే తిరుగుచుండెడిది. అయిదారు వత్సర ములు పెనగులాడియు న్యాయవాదులలో పేరు గడింప లేక పోయెను. అయినను ౧౯౧౮-వ సంవత్సరమునుండి జతీంద్రునిప్రాక్టీసు క్రమముగా విజృంభించినది. సాటిలేని క్రిమినలులాయరని యతనిపేరు నలుమూలలకు ప్రాకి పోయినది. ధనార్జనమునకు గొరతలేదు. మరియు నతనికి పిత్రార్జితం బగు గొప్ప 'జమీ' గలదు. ధనధాన్య సౌభాగ్యము లెన్నియున్నను అతడు మన భరతజాతిని మరువలేదు. రేయింబవలు భారతజాతీయ దాస్య శృంఖలల చెగనరుకు మార్గముల నన్వేషించువాడు. పేరుపడి వైకివచ్చురోజులలో దేశసేవ కడ్డుతగిలెనని వకీలువృత్తిని విసర్జించిన సత్యాగ్రహి జతీంద్రుడు.

ఇంతలో ౧౯౨౧-వ సంవత్సరము ఏప్రిలునెల వచ్చినది. చిటగాంగులోని బర్మాఆయిలుకంపెనీలో పని చేయు పనివాండ్రను పాలకులు బాధింపసాగినారు. చిట గాంగు జతీంద్రుని జన్మభూమి. సోదరులమొరల నాలించి సమ్మెకట్టించినాడు. పాలకపాలితులమధ్య రాజీ ప్రయత్నములన్నియు విఫలమగుటచే పనిలేని ౧౫౦౦

మంది పనివాండ్ర బోషించుబాధ్యత పైనబడినను జంకక నడుముబిగించి నాయకత్వమును బూని దీనులపాలిటి కల్పవృక్షమైనాడు. పైతృకంబగు జమీయెల్ల దెగనమ్మి వారల నందరిని నాలుగుమాసములు పోషించినాడు. న్యాయవాదవృత్తిని విసర్జించుటచే చేత గవ్వలేకుండినను రు. ౪౦౦౦ ఋణముజేసి పలుకష్టములకు పాలైనాడు.

ఇంతలో సహాయనిరాకరణోద్యమపు భేరీలు మ్రోగినవి. మహాత్ముడు దేవదత్తమును పూరింప నాయకులెల్ల సన్నద్ధులైరి. జతీంద్రుడు రణరంగమున దుమికి పలుమారులు కారాగృహావాసకష్టముల ననుభవించినాడు. చిత్తరంజనుడు స్థాపించిన స్వరాజ్యపక్షపు కార్యనిర్వాహకుడై యామహనీయునకు కుడిభుజమైనాడు. నిరుపమానమగుజతీంద్రమోహనుని కార్యదక్షత, స్వార్థత్యాగము, వ్యూహనిర్మాణదక్షత చిత్తరంజనుని ఆకర్షించినవి. పదునుపెట్టినకత్తి జతీంద్రుని బుద్ధి. మృదుత్వమున పూరేకులను మించినది జతీంద్రుని హృదయము. ఆంగ్లయువతి యగు గృహిణిని నెల్లీగ్రేను తగురీతిని పోషింప దగుధనము లేకున్నను దేశప్రియుడు ధైర్యమును వదలలేదు. విసరివైచినభక్ష్యమగు న్యాయవాదవృత్తిని మరలస్వీకరింపలేదు. నెల్లీ సతియు సదానాథుని ననుకరించు సాధ్వి. ఆంగ్లయువతి యయ్యు వస్త్రాభరణాలంకారనిత్యమర్యాదలలో భారతరమణీమణులనే యనుకరించును. అనిబిసెంటుకువలెనే నెల్లీకి భారతీయులయెడ ప్రేమాదరణములు మెండు. పతిత భారతజాతిని లేవనెత్తుట కామె కంకణముకట్టినది. భారత జాతీయ దాస్యవిముక్తికై పాటుపడు ప్రియునికి దోడునీడయై ప్రోత్సహించుచుండెడిది. నెల్లీజతీంద్రుల దాంపత్యమే దాంపత్యము.

చిత్తరంజనుని బుద్ధికుశలతకు జతీంద్రుని కార్యసాధనతత్పరత తోడై వంగరాష్ట్రమున ద్వంద్వప్రభుత్వ విధానముల నంతరింపజేసినది. చిత్తరంజనుని మరణానంతరము ఆమహనీయుని స్థాన మధిష్ఠించుటకు జతీంద్రుడే తగియుండెను. వంగీయులెల్ల నేకగ్రీవముగ జతీంద్రుని వంగరాష్ట్రీయ-కాంగ్రెసు-సభాధ్యక్షునిగను, రాష్ట్రీయ శాసనసభాజాతీయపక్షనాయకునిగను, కలకత్తామేయరుగను ఎన్నుకొనిరి. ఇట్లు కిరీటత్రయము నొక్కపరి ధరించిన దేశప్రియుని దీవించి మహాత్మాజీ 'సకలజనసంస్తుతిపాత్రుడగు సజ్జను' డని సెలవిచ్చిరి. స్థానికసంస్థలను, శాసనసభలను అన్నిటిని వశపరచికొని నిరంకుశప్రభుత్వపు పోకడల బ్రతిఘటించుటకు స్వరాజ్యపక్షనాయకులు ప్రతినవట్టినకాల మది. పురపాలక సంఘాధ్యక్షుడై స్వరాజ్యపక్షనాయకుడయ్యు తన పలుకుబడినంతను దేశీయోద్యమప్రాచుర్యమునకే వెచ్చింపక రేటుపేయర్ల కష్టసుఖముల పాటించి యలరిన మహారాజకీయవేత్త జతీంద్రుడు. అతని కధికారకాంక్ష లేదు. పురపాలక నియమానుష్ఠానములకును, రాజకీయవ్యవహారములకును జతీంద్రు డెన్నడును లంకెపెట్టలేదు. పురపాలకసంఘ సభ్యులగు యూరోపియనులు, తురుష్కులు, హిందువులు, హైందవక్రిస్టియనులు, ఆంగ్లోయిండియనులు-అందరును జతీంద్రుని నిష్పక్షపాతబుద్ధిని ప్రేమించి కొలుచుట వలననే అయిదుపర్యాయములు నగరమునకు మేయరై ప్రపంచవిఖ్యాతమగు కీర్తిని ఆర్జించినాడు. అతనిపాలనమున నగర మన్నివిధముల బెంపొందినది. జాతిమత భేదముల లెక్కింపని పూతచరిత్రుడు జతీంద్రుడు. ప్రాక్పశ్చిమనాగరకతాసంప్రదాయములు జతీంద్రునిలో మేళవించినవి. లోకమాన్యుని స్ఫురణకుదెచ్చు జతీంద్రుని పట్టుదల, ఉత్సాహము, నిరంతరపరిశ్రమ పాశ్చాత్యధర్మసంప్రదాయముల మూర్తీభవింపజేసినవి. హైందవులకు సహజములగు సహనశక్తి, పరమార్థచింత, ఐహికకాంక్షావిరతి, అన్నియు జతీంద్రునిజీవితమున బ్రతిబింబించినవి. జతీంద్రునివాగ్ధోరణి కరంబు స్ఫుటమై, ఆవేశపూరితమై, సర్వజనాకర్షణీయమై యుండెడిది. అతని ప్రకృతికి సహజము లగు నిష్కపటత్వము, మొగమాటములేమి, నిరహంకారము, ఫలనిరపేక్ష అన్నియు అతని నిత్యకృత్యములలో, అతని యుపన్యానపరంపరలలో ప్రతిధ్వనించుచుండెడివి.

జతీంద్రుడు కాంగ్రెసునాయకులలో అతివాది యని కొందరందురు. చీటికిమాటికిని మతములమార్చు కొనుమత మతనికి నచ్చదు. ఆదర్శము లను సీటిబుగ్గల నెగురనెంచని కర్మయోగి జతీంద్రుడు. నిరంకుశాధి కారుల స్తోత్రపాఠముల కుబ్బి తబ్బిబ్బులై తాళములు వేయు మితవాదులన్న నతనికిరోత. తరుచ్ఛాయలగాంచి తరువులేయని భ్రమించు నజ్ఞత్వ మతనికి లేదు. స్వయంకృషియే స్వరాజ్యసోపానమార్గమని జతీంద్రుని యుపదేశము. నలువదిమూడవ జాతీయమహాసభాహ్వాన సంఘూధ్యక్షోపన్యాసమున జతీంద్రు డిట్లుచెప్పెను: "దేశ మాతయొక్క దాస్యవిమోచనము ఆమె సంతతి యైననే ఆధారపడియున్నకతమున జాతియంతయు నొక్క పరి నడుముబిగించి ఏకోద్దేశ్యముతో సమష్టిగా కృషి చేయుటయే శరణ్యము. స్వబలముల భ్రోరేపించుచు మనకాళ్లపైననే పూనికతో మనము నిలువవలయును. నవీనశకమున మనలనావరించిన విపరీతజాత్యాచార ములే మన విఫలప్రయత్నములకన్నిటికిని మూలాధార ములు. పురుషోత్తముడగు మహాత్ముడు పూని నడిపిన సహాయనిరాకరణోద్యమ మేల విఫలమైనది? అరవిందు డేల సన్యాసియయ్యె? చిత్తరంజనుని హృదయకుటీర మేల పటాపంచలైనది? మూఢభక్తి, సాంఘికవైషమ్య ములు, వర్ణవిభేదములు, మగువలమునుగులు (Purdah), బహుపత్నీత్వము, బాల్యవివాహములు: ఇవి అన్నియు భారతజాతియారోగ్యపతనమునకు మూలహేతువులు. మనజీవితములలో పొందిక లేదు; ఐక్యము లేదు. మన దేశభక్తి సాంఘికము. మనఅన్యోన్యతయన కేవలము పరస్పరసద్భావముమాత్రమే. దానిలో జీవము లేదు; స్థిరత లేదు. ఈ నూత్నప్రపంచములో మనజాతి తల యెత్తి తిరుగవలెనన్న సనాతనత్వమునకు తిలోదకముల నివ్వవలెను. త్రుప్పవట్టిన శస్త్రాస్త్రములచే మింటనెగయు విమానముల నెగురగొట్టగలరా? స్వాతంత్ర్యపీఠమును స్త్రీకి సమర్పింపుడు. నిర్లక్ష్యముతో సగముజాతిని దాస్యకూపముల మురుగబెట్టి నిర్జీవమగు తక్కినసగ ముతో స్వప్రయోజనముల సాధింపజాలరు. వర్ణవిభేద ముల దరుమగొట్టుడు. ఆధునికహైందవార్థికజీవిత ములో అది సాధించుకార్యమేమి? ఆదిని, వర్ణాశ్రమ ముల వెన్నంటియున్న ఆర్థికోద్దేశ్యము లిప్ప డంతరించి నవిగదా! ఈవర్ణవిభేదములు అర్థములేని సాంఘికకలహ ముల కునికిపట్టయి జాతీయభావముల నణగ ద్రొక్కు చున్నవి. సదా పూర్వాచారముల మన్నించు మూఢ మతము మనలో నాటుకొనియుండుటచే గతపురుషాంత రముల వేయబడినపునాదు లక్కరకు రాక వెంటనే జీర్ణించుచున్నవి. కనుకనే రామమోహనరాయ, విద్యాసాగర, వివేకానందులవంటి మహనీయులు జీవిత పర్యంతము సల్పినకృషి రవ్వంత ఫలించి జాతీయాభి వృద్ధికి దోడ్పడినను వెనుదిరిగి మరల యథాస్థానముల జేరుచున్నాము. కాన, రాజకీయవిప్లవమునకు చేదో డుగా సాగిపోవు సాంఘికవిప్లవ మత్యవసరము. సాంఘిక రాజకీయవిషయములలో క్రమేపి స్వాతంత్ర్యమును సాధింపనగునని మనము నమ్మజాలము. సమూలపరి వర్తనము లేకున్న అది దుస్సాధ్యము. రేయింబవలు స్వాతంత్ర్యమంత్రమునే సంస్మరింపుడు. రానగుకష్టపరం పరల లెక్కింపక, నిరంకుశులు చేయనగు కఠినచర్యల ధాటికి చలింపక హైందవసోదరసోదరీమణులెల్ల జాతీయ పతాకముల నెగురవైచుచు సర్వమానవసమానత్వ సహోదరత్వాదిభండననాదములతో స్వతంత్రభారత సౌఖ్యపుజీవితముల పొంతకు దరలిపొండు. శక్తులనన్నిటి గుమిగూర్చి విజృంభించి మహోన్నతపదవిని మెరయు చుండు భరతమాత పదపద్ములచెంతకు మహోత్సా హమున దరలిపోవు మిమ్ముల నెట్టిశక్తియు నిరోధింప నేరదు."

అఖిలభారతనియంతయై శాసనోల్లంఘనోద్యమ మును నడుపు జతీంద్రమోహనుని ౧౯౩౦-వ సం. నవం బరు మూడవతేదీన రాజద్రోహనేరముపై నిరంకుశాధి కారులు నిర్బంధించి యొకసంవత్సరము విడిపైదును విధించిరి. పలుమారులు కారాగృహముల నిర్బంధింప

బడుటచే జతీంద్రుని యారోగ్యము చెడినది. బలిష్ఠమగు కాయ మెంతకృశించినను జతీంద్రుడు సత్యాగ్రహవ్రత మును విడువలేదు. ఎన్ని విఘాతము లుప్పతిల్లినను లెక్క గొనక భారతవీరుడగు కర్ణునిపోల్కి ద్విగుణీకృతోత్సాహముతో ముందుకు దుముకుచుండెడివాడు. విపరీతమైన రక్తపుపోటుచే నవయువకుండయు రణభూమిని వీడలేదు. శిక్షాకాలము ముగియగనే ఆరోగ్యాభివృద్ధికై జతీంద్రుడు పత్నీసహితుడై ఆంగ్లదేశమున కరిగి భారత జాతీయాశయముల వేనోళ్ల చాటినాడు.

అప్పుడు గాంధిగారు రెండవ రౌండుటేబిలు సభలో పాల్గొనుచుండిరి. గాంధిగారు మరల హిందూ దేశమునకు దిరిగిరాకమునుపే గాంధి - ఇర్విన్ ఒడంబడికను నిర్మూలింప ప్రభుత్వాధికారులు నిశ్చయించి, జవ్వారిలాలు, గపూరుఖాన్ ప్రభృతుల నిర్బంధించిరి. చేయునదిలేక గాంధీజీ మరల శాసనోల్లంఘనమును ప్రారంభింప, నాయకులెల్ల నొక్కపెట్టున కఠినశాసనముల పాలైరి. ఇదంతయు జతీంద్రుని హృదయమును క్షోభింపజేసినది. కష్టకాలమున మాతృభూమిని విసర్జించుట జతీంద్రునకు రుచింపలేదు. సమరసమయముల రణరంగమును వీడియుండుట వీరునికి లోపమని జతీంద్రుడు నిశ్చయించెను. శరీరమున రుగ్ణత నశింపకున్నను స్వదేశమునకు బయలుదెత్తెను. భారతభూమిపై నడుగిడకముందే ౧౯౩౨-వ సం. జనవరి ౩౦-వ తేదీన ౧౯౩౮ సం.పు మూడవ రెగ్యులేషనుక్రింద మరల జతీంద్రుని నిర్బంధించిరి. అతని యారోగ్యము తిరుగ క్షీణించినది. ఇట్టి నాయకోత్తముని ఆపత్సమయమందైనను విడుదల చేయుట ప్రభుత్వమునకు 'కనీసధర్మ' మై యుండెను. ఢిల్లీసింహాసనాధిరూఢులగు నిరంకుశప్రభువులు స్వధర్మముల గుర్తింపలేకపోయిరి. 'జల్పాయిగురి' జయిలులోను, అలిపూరు సెంట్రలు జెయిలులోను జతీంద్రుని పలుకష్టములపాలుచేసి అవసానసమయమున 'రాంచీ' సానిటోరియమున నుంచిన లాభమేమి? ౧౯౩౩-వ సం. జూలై ౩౧ - వ తేదీ రాత్రి జతీంద్రుని రక్తపుపోటు తీవ్రముగ పెచ్చినది. దుర్భరమగు తలనొప్పిచే బాధపడుచు ప్రియసతియగు నెల్లీని చేరువకు పిలిచినాడు. కనుల జలములొలుక కడసారి కాగిలీయమన్నాడు. పొరలివచ్చు కన్నీటిధారలు నేల దొరల చేసాచినది నెల్లీ. ఇంతలో జతీంద్రునికి స్పృహ తప్పినది. మూసినకనులు తిరుగ తెరువలేదు. జతీంద్రుని ఆత్మ అంతర్ధ్యాథుల నప్పుడే పరుగిడిపోయినది. భౌతికశరీరమును త్యజించినాడు జతీంద్రుడు. అనాథయగు దేశమాతహృదయమెల్ల నిలువునీరైపోయినది. మరునాడు ప్రాతఃకాలసమయమునకు జతీంద్రునిశవము కలకత్తాపురము ప్రవేశించినది. ఎల్లెడ విషాదపుమసురు. అనుచరుల ఆర్తనాదములు మిన్నుముట్టినవి. శవమువెంట నూరేగుచు శ్మశానమున మూగినమూక మూడులక్షలకు మించినది. ఆనాడు కలకత్తానగరమంతయు కన్నీటి కాలువలమయమై పోయినది. మేయరైన సంతోషకుమారబాసుగారు మృతకళేబరమును పుష్పమాలాలంకృతంబుగ నొనర్చి సాటిలేనివీరుడని పెచ్చరించిరి. విద్యార్థులు, విద్యాధికులు, పండితులు, పామరులు, నాయకులు, గాయకులు, పాలకులు, పాలితులు, హైందవులు, తురుష్కులు, బాలురు, వృద్ధులు, స్త్రీలు, పురుషులు-అందరును జతీంద్రుని శవమునకు జోహారులొనర్చిరి. శాసనోల్లంఘనోద్యమమును అణచివైచితిమని తలచు నధికారులికనైనను జతీంద్రునిమెడ జనులెల్ల వెలిపుచ్చిన భక్త్యనురాగముల బరికించి తమ మతముల దిద్దికొందురుగాక! పూతచరిత్రుడగు జతీంద్రమోహను డైహికదేహమును విసర్జించినను కళంకరహితమగు ఆపుణ్యుని యాత్మ దికొన్నాచికయై మింట మెరయుచు భారతజాతిని కనిపెట్టియేయుండును. కాని, రవీంద్రుడన్నట్లు, ఇట్టిమహనీయులను కారాగృహకూపములు మడియనీయుట మనజాతికెల్ల మాయని మచ్చ.

"He was a man of peace and refinement, but when his country called he rejoiced to offer his life at the altar of his country's freedom. The memory of such a life, nobly lived and fr ely given, is at once India's glory and shame." —Rabindranath Tagore.

జతీంద్రుని ఆత్మకు శాంతియగుగాక!

జీవాబు

కుడితిపూడి అచ్చమాంబ

[మార్వాడీ సంస్థానాధిపతి అమరసింగుగారాబుపుత్రుడు విమల తురకల సరకుగొనక వారితోడి పెండిలి నిరాకరించి తొజపుత్రునిదక్క వేఱొక్కని వరింపనని నిక్కపుప్రతిన బట్టి కన్నియగనే కాలము గడపుచుండెను. అట్టితరి జోరంగజేబు కిల్లాలు, విమలకు తోబుట్టువు నగు కేసరి తగు నాడంబరముతో పుట్టింటికి వచ్చెను. తలిదండ్రులు, తక్కుంగలవారు తగినరీతి నామెను గారవించిరి. విమలమాత్రము పాపభీతిచే నామె మొగము జూడనొల్లక, ఒంటరిగ నొకగదియందు పూర్చుండి ముక్కుంటి గొలుచుచుండ, చెల్లెలిజూచు నిచ్చతో కేసరి అచ్చటికి వచ్చి ముక్కుంటి దెగడి, పాదుషాను బొగడి, అతనిని వరింపుమని పలికెను. దానికి కోపించి ప్రత్యుత్తరించిన పలుకు లివి :]

వడతిరో : ఏల కీ మిడిసిపాటు ప్రభుం డవురంగజేబు ప్రే
ముడిచెలి నైతినంచు తలపోయుచు సర్వము విస్మరించి, యీ
బెడిదపు పోటుమాటల నుపేక్షగ దైవము దూలనాడగా
చెడుతల పేలగల్గెడు నిసీ ! తలకెక్కెనె కన్ను లింతకున్ .

పుట్టిన రాజపుత్రకుబముఁ బరికింపక, పాదుషాను చే
పట్టిన కుటుంబగారవము భగ్న మొనర్చి తురుష్కజాతిలో
చెట్టతనంబునన్ బ్రతుకుజీవిని నిన్గని మానినీమణుల్
రట్టొనరించుటన్ గనియు లజ్జను బొందవిదేమి కేసరీ !

పోతపోసిన బంగారుబొమ్మ వీవు - గూనిగడ్డాల పోతుసుల్తాను వాడు
వెలది, కోతికి కొల్లాయిపెట్టినట్లు - ఏమిపొం దిది తెలియ దూహించుచూడ.

చెలియరో ! తండ్రి నీ కమరసింగు మహానయశాలి, అన్నద
మ్ములు రసపుత్రకుంజరులు, పొచ్చెములేని స్వరూపదీప్తి, కా
వలసినయంత వైభవముపై తులదూగెడి నీవు కాకిముక్కునన్
గలిగిన దొంకపండువలె గన్పడుచుంటి తురుష్కు జేరినన్ .

పెల్లుగ వైభవా లనుభవించుతలంపున నీవు వీరుల
ఒల్లక, ఆర్యధర్మముల నొప్పరికించి త్యజించి మానమున్
ఎల్లిదుడా తురుష్కుని గ్రహించియు " తా చెడుకోతి అ వ్వనం
బెల్లను చెర్చి"నట్టుల వచింతువు పెండిలియాడుమంచు నన్ .

ప్రాణములనైన బాయుదుగాని మాన - ముజ్జగించి ధర్మంబు గోల్పోయి, తురక
వెధవమొగమైన నేను దర్శింపసుమ్ము - దైవ మీమహేశ్వరుని పాదముల సాక్షి.

భారతీయ రాగ పద్ధతి

వింజమూరి వరాహనరసింహాచార్యులు

ప్రస్తార మేళములు

కడచిన ఆంగీరస, శ్రీముఖవత్సరముల ఉగాదిసంచికలందు భారతీయరాగపద్ధతినిగూర్చి చెప్పను గ్రామరాగకాలమందలి భాషావిభాషాంతరభాషాజాతిగ్రామరాగాది విభాగమునుగూర్చియు, అనంతరము మేళపద్ధతినిగూర్చియుచెప్పచు రామామాత్యుడు, సోమనార్యుడు, దామోదరుడు, అహోబలుడు మున్నగు వాగ్గేయులమతము ననుసరించి గ్రహింపబడు మేళములు, వీనియందలి జన్యరాగములు మున్నగువాని గూర్చియు దెలిపియుంటిమి. మరియు రాగములు పరిస్ఫుటమగుటకు వలయు గ్రహాంశాదిలక్షణము భరతశార్ఙ్గదేవరామామాత్య సోమనార్య వేంకటమఖ్యాముల యభిమతముల ననుసరించి గ్రహింపబడునట్లు చెప్పియుంటిమి. గ్రహాంశాదుల వివరమునూడ క్షుప్తముగ దెల్పియుంటిమి.

మేళములపద్ధతి వేంకటమఖికాలము (క్రీ. శ. ౧౬౬౦) వరకు అనుసరింపబడినట్లు శ్రీముఖఉగాదిసంచికయందు తెలిపి యుంటిమి. ఈపద్ధతియందు వారివారిమతముల ననుసరించు ప్రకృతివికృతిస్వరములను ప్రతిమేళమునందు ఒకటి తరువాత మరియొకటి చేర్చి యిరువది, లేక యిరువదియొకటి, లేక పందొమ్మిది యిట్లు మేళములు వరుసగ రామామాత్యుడు, సోమనార్యుడు, వెంకటమఖి—వీరిచే చెప్పబడిన విధము తెలిపితిమి. ఏయేమేళమునం దేస్వర మెట్లు చేర్పబడినదియు నిప్పు డెంచుట భావ్యము కాకపోదు. వీని నిట్లు చూడనగును :

రామామాత్యుని మేళములు:—

ఈయన వెలయించిన మేళములందలి స్వరముల నారయుటకు ముందు వీరిప్రకృతి వికృతస్వరములను గుర్తించుట ముఖ్యము. రామామాత్యుడు శార్ఙ్గదేవునివలె ౧౯ స్వరములను గ్రహింపక శుద్ధస్వరావళిగ సెంచబడు షడ్జగ్రామస్వరావళియు, మరి వీనువికృతస్వరములును మొత్తము పదునాలుగుస్వరములు చెప్పియుండెను. ఇతని వికృతిస్వరములు—(౧) మట్స్యోతిబుద్ధభేదము, (౨) అంతరగాంధారము, (౩) చ్యుతమధ్యమము, లేక చ్యుతమధ్యమగాంధారము, (౪) చ్యుతపంచమము, లేక చ్యుతపంచమమధ్యమము, (౫) కైశికినిషాదము, (౬) షడ్జనిషాదము, లేక కాకలినిషాదము, (౭) చ్యుతషడ్జము ఇట్లున్నవి. మట్స్యోతిబుద్ధభేదసాధారణగాంధారములు, మట్స్యోతిధైవత కైశికీనిషాదములు, శుద్ధగాంధార పంచశ్రుతి బుద్ధభేదములు, శుద్ధనిషాద పంచశ్రుతిధైవతములు ఒక్క-స్వరస్థానము కలిగియున్నవని ఇతని అభిప్రాయము. వీనిజేర్చి తన యిరువదిమేళము లిట్లు చెప్పినాడు:—

మేళము పేరు	స్వరములు
౧. ముఖారి	శు. స, . రి, శు. గ, శు. మ, శు. ప, శు. ద, శు, ని.
౨. మాళవగౌడ	శు.స, శు. రి, చ్యుతమధ్యమ గ, శు.మ, శు.ప, శు. ద, చ్యుతషడ్జ ని.
౩. శ్రీరాగము	శు.స, పంచశ్రుతి రి, సాధారణ గ, శు.మ, శు.ప, పంచశ్రుతి ద, కైశికి ని.
౪. సారంగనాట	శు.స, పంచశ్రుతి రి, చ్యుతమధ్యమ గ, శు.మ, శు.ప, పంచశ్రుతి ద, చ్యుతషడ్జ ని.
౫. హిందోళ	శు. స, పంచశ్రుతి రి, సాధారణ గ, శు.మ,శు.ప, శు.ద, కైశికి ని.
౬. శుద్ధరామక్రియ	శు.స,శు.రి,చ్యుతమధ్యమ గ, చ్యుతపంచమ మ, శు.ద, చ్యుతషడ్జ ని.
౭. దేశాక్షి	మట్స్యోతి రి, చ్యుతమధ్యమ గ,శు.మ, శు.ప, పంచశ్రుతి ద, చ్యుతషడ్జ ని.
౮. కన్నడగౌళ	శు.స, మట్స్యోతి రి, చ్యుతమధ్యమ గ, శు.మ, పంచశ్రుతి ద, కైశికి ని
౯. శుద్ధనాట	శు.స, మట్స్యోతి రి, చ్యుతమధ్యమ గ, శు.మ, మట్స్యోతి ద, చ్యుతషడ్జ ని.
౧౦. ఆహిరి	శు.స, పంచశ్రుతి రి, సాధారణ గ, శు.మ, శు.ద, చ్యుతషడ్జని.
౧౧. నాదరామక్రియ	శు.స, శు.రి, సాధారణ గ, శు.మ, శు.ద, చ్యుతషడ్జ ని.

౧౨. శుద్ధవరాళి—శు.స, శు.రి, శు.గ, చ్యుతపంచమ మ, శు. ద, చ్యుతమడ్జ ని.

౧౩. రీతిగౌళ—శు.స, శు.రి, శు.గ,శు.మ,ప్రంచశ్రుతిద,కైశికి ని.

౧౪. వసంతభైరవి—శు.స, శు.రి, చ్యుతమధ్యమ గ, శు.మ, శు.ద, కైశికి ని.

౧౫. కేదారగౌళ—శు.స, పంచశ్రుతి రి, చ్యుతమధ్యమ గ, శు.మ, పంచశ్రుతి ద, చ్యుతమడ్జని.

౧౬. హంజ్జుజ్జి—శు.స, శు.రి, అంతర గ,శు.మ,శు.ద, కాకలి ని.

౧౭. సామవరాళి—శు.స, శు.రి, శు.గ, శు.మ, శు.ద, కాకలి ని.

౧౮. దేవగుప్తి—శు.స, శు.రి, అంతర గ, శు.మ,శు.ప,శు.ద,శు.ని.

౧౯. సామంత—శు.స,మట్ఛ్రుతి రి,అంతర గ,శు.మ, మట్ఛ్రుతి ద, కాకలి ని.

౨౦. కాంభోజి—శు.స, పంచశ్రుతి రి, అంతర గ,శు.మ, శు.ప, పంచశ్రుతి ద, కాకలి ని.

వెంకటమఖి మేళములు:—

ఇక వెంకటమఖి మేళములంచలి స్వరముల నారయుదము. వికృతస్వరము లెంచుటలో రామామాత్యునకును, వెంకటమఖికిని కొలదిన్యత్యాసము కలదనునది మరువకూడదు. రామామాత్యుడు చెప్పిన అంతర, కాకలిస్వరస్థానము లితడు చెప్పలేదు. వెంకటమఖి చెప్పిన అంతరగాంధారకాకలి నిషాదములు వరుసగ రామామాత్యుని చ్యుతమధ్యమగ, చ్యుతమడ్జని స్వరస్థానములకు తుల్యములు. తక్కిన స్వరములు సమములే. వేంకటమఖి మేళములు స్వరములతో నిట్లున్నవి:

మేళము పేరు.	స్వరములు.
౧. ముఖారి	శు.స, శు.రి, శు.గ, శు.మ, శు.ప, శు.ద, శు.ని.
౨. సామవరాళి	* శు.రి, శు.గ, శు.మ, * శు.ద, కా.ని.
౩. భూపాల	శు.రి, సా.గ, శు.మ,శు.ద, కై, ని.
౪. హంజ్జుజ్జి	శు.రి, అం.గ, శు.మ, శు.ద, శు.ని.
౫. వసంతభైరవి	శు.రి, అం.గ, శు.మ, శు.ద, కై.ని.
౬. గౌళ	శు.రి, అం.గ, శు.మ, శు.ద, కా.ని,
౭. భైరవి	పంచశ్రుతి.రి, సా.గ, శు.మ, శు.ద, కై.ని.
౮. ఆహిరి	పంచశ్రుతి రి, సా.గ, శు.మ, శు.ద, కా.ని.
౯. శ్రీరాగం	పంచశ్రుతిరి, సా.గ, శు.మ, పంచశ్రుతిద, కై.ని.
౧౦. కాంభోజి	పంచశ్రుతిరి, అం.గ, శు.మ, పంచశ్రుతి.స,కై.ని.
౧౧. శంకరాభరణ	పంచశ్రుతి రి, అం.గ, శు.మ, పంచశ్రుతి ద, కా.ని.
౧౨. సామంత	పంచశ్రుతి రి, అం.గ,శు.మ,మట్ఛ్రుతి ద, కా.ని.
౧౩. దేశాక్షి	మట్ఛ్రుతి రి, అం.గ, శు.మ, పంచశ్రుతిద, కా.ని.
౧౪. నాట	మట్ఛ్రుతిరి, అం.గ, శు.మ, మట్ఛ్రుతిద, కా.ని.
౧౫. శుద్ధవరాళి	శు.రి, శు.గ, వరాళి మ, శు.ద, శు.ని.
౧౬. పంతువరాళి	శు.రి, సా.గ, వరాళి మ, శు.ద, కా.ని.
౧౭. శుద్ధగామక్రియ	శు.రి, అం.గ, వరాళిమ, శు.ద, కా.ని.
౧౮. సింహారవ	పంచశ్రుతి రి, సా.గ, వరాళి మ, పంచశ్రుతి ద, కై.ని.
౧౯. కళ్యాణి	పంచశ్రుతి రి, అం.గ, వరాళి మ, పంచశ్రుతి ద, కా.ని.

పైవిధములగు మేళములవలన వీరిరువురిమతములు తెలియుటయేకాక వారివారికాలములందలి లక్ష్యసంగీతమగూర్చియు నెరుగవచ్చును. రామామాత్యుడు, శార్ఙ్గదేవుడుచెప్పినట్లు ౧౯ స్వరములను ఎంచక వానియందలిదోషములను, అనగా అచ్యుతషడ్జము, షడ్జమునకు వేరుకావనియు మరియు అచ్యుతపంచమము, అచ్యుతమధ్యమములు శుద్ధములకు వేరుకావనియు నిట్లు చెప్పి తాను గ్రహించుపదునాలుగుస్వరములను చెప్పియుండెనుకదా. ఇతడు చెప్పిన అంతరగాంధారకాకలీనిషాదములస్థానముల కొక్కశ్రుతి వ్యత్యాసమున మాత్ర ముండిన చ్యుతమధ్యమగాంధార, చ్యుతషడ్జనిషాదములు గ్రహించుట సులభము కాదని వెంకటమఖి ఎంచినాడు. నూరువత్సరములకు వెనుకనున్న వెంకటమఖి రామామాత్యునిచ్యుతస్వరములు గ్రహించియు వానిస్థానములందు అంతరకాకలీస్వరముల నొప్పించుట కాలమునూర్పుగ నెంచవలసియుండును. అంతియేకాని వెంకటమఖి వలె రామామాత్యునిగూర్చి హేయముగ బలుకుట భావ్యముగ దోపదు. ఈస్వరములు సరళుజేయకయు, దన ౧౯ స్వరములను చేర్చి పైమేళములు వెంకటమఖి తనకాలమందలివానిని చెప్పియుండెనంటిమి. ఇందుచే నితడు రామామాత్యునియిరువదిమేళములు తప్పులుగ నెంచి పదునాలుగు† గ్రాహ్యములని యభిప్రాయపడినాడు. రామామాత్యకృతసహితము ఈసంగతి గ్రహించియుండకపోలేదు. అంతర, కాకలీస్వరములు చ్యుతమధ్యమ చ్యుతషడ్జములకు భిన్నములనవి యని గ్రహింపనొల్లనిచో మేళములు పదునైదుమాత్రము కలుగునని ఇత డిట్లు చెప్పినాడు:

"అంతరస్యచ కాకల్యాః స్థానే ప్రతినిధిః క్రమాత్,
చ్యుతమధ్యమగాంధారః చ్యుతషడ్జనిషాదకః
అయం ద్వితీయః ఫక్కోత్ర మేలాః పంచదళ స్మృతాః."

---

* ఈ పలు అన్నిట శుద్ధములే కావున వేరుగ గ్రాహ్యములేదు.

† కేదారగౌళ, సారంగనాటమేళము లొక్కటిగ చెప్పివందును.

కాని వెంకటమఖి రామామాత్యుని స్వరములను తప్పులుగ నెంచుట చెల్లదు. రామామాత్యుడు అంతర, కాకలీ స్వరములను శార్ఙ్గదేవుడు అంతరస్వరములుగ చెప్పినట్లు గ్రహించినచో నాపత్తుమందు ౧౫ మేళములుమాత్రము కలుగుననిచెప్పియుంట వెంకటమఖి గ్రహింపక పోవుట శోచనీయము. ఈసంగతి రామామాత్యు డిట్లు చెప్పినాడు:

"ఏతదే వాభిసంధాయ కథితం శార్ఙ్గనూరిణా,
అల్పప్రయోగః సర్వత్ర కాకలీ చాంతరస్వరః."

శార్ఙ్గదేవుని యనంతర మీయంతరస్వరములు జనబాహుళ్యము నొందియుండనోపు. అందుచే రామామాత్యుడు వీనినిగ్రహించి వికృతస్వరములందు చేర్చిచెప్పినాడు. వెంకటమఖి వీనినే గ్రహించి యు వీనిస్థానము లొక్కశ్రుతి యధికముకలిగ జేసి చెప్పియుండెను. అందుచే నితనికి అంతరకాకలీస్వరములు రామామాత్యుని చ్యుత మధ్యమషడ్జములకు భిన్నములుగ లేవు. ఈసంగతివలననే వెంకటమఖి రామామాత్యునిగూర్చి గర్హ్యముగ పలుకుట భావ్యముగ దోపదు.

పైసంగతులవలన రామామాత్యుని వసంతభైరవియందు హూజ్జిజ్జి మేళము, సామవరాళియందు శుద్ధవరాళి, బాళియందు కేవలపు ప్తి, కన్నడగౌళయందు సామంత, సారంగనాటయందు కాంభోజిమేళము-ఇట్లంతరోచ్ఛ్రితము లసచున్నవని రామామాత్యు డెంచినాడు.

'వసన్తభైరవీమేళే లీనో హూజ్జిజ్జిమేళకః,
అథ సామవరాళ్యాశ్చ మేళో యః ప్రాగుదీరితః.

అంతరోచ్ఛ్రితః స్ఫుటం శుద్ధవరాళీ మేళకేచ సః,
బాళ్యాశ్చ మేళకే లీనో కేవలపు ప్తి మేళకః.

మేళే కన్నడగౌలస్య లీనః సామన్తమేళకః,
సారంగనాటమేళేచ లీనః కాంభోజిమేళకః.'

రామామాత్యుని ౨౦ మేళములందు కేదారగౌళ, సారంగనాటమేళ ములకు స్వరస్థానము లొక్కటేయగుననట్లు చెప్పబడుట లేఖకదోష మనవలయును. అట్లు కానిచో నితనిమేళములు ౧౮ అగును.

మరియు రామామాత్యుడు కాంభోజిమేళమందు కాకలీ నిషాదము పేర్కొనుటయు, అంతరగాంధారకాకలీనిషాదములుగల శంకరాభరణరాగము సాధారణగాంధారకైశికీనిషాదములుగల శ్రీరాగ మేళజన్యముగ జెప్పుటయు, గౌళమేళజన్యములగు పాడి ఆర్ద్రదేశిరాగ ములు శుద్ధరామక్రియమేళజన్యములుగను, భైరవిజన్యమగు ఘంటా రవరాగము కన్నడగౌళజన్యముగను, నాదరామక్రియమేళము అంతర గాంధారయుతముగ జెప్పుటకు మారుగ సాధారణగాంధారముతో చెల యించియు నిట్లు తప్పులుగ జెప్పినట్లు వెంకటమఖి రామామాత్యుని గూర్చి పల్కినాడు. శతాబ్దము వెనుకమండిన వెంకటమఖికాలము నాటికి సంగీతములక్ష్యమందు కొంతమార్పు జెందియుండిన నుండ వచ్చు ననునది గ్రహింపనొల్లడు. ఇందుకు కారణము లేదు. అట్టు లయ్యు రామామాత్యునిగూర్చి గర్హ్యముగ బలుకుట తనయాధిక్య మును చెప్పుకొనుటే. వెంకటమఖి తీవ్రముగ ఖండించుట చూడుడు:

౧. శ్రీరాగమేళము

"తథాహి భైరవీరాగః శంకరాభరణ స్తథా,
గౌళరాగశ్చ కథితా స్త్రయ్యా శ్రీరాగమేళజాః.

తత్ర్కథా భైరవా శుద్ధభైవతే నాన్వితాఖిలు,
శంకరాభరణా రాగోఽన్తరగాంధారవాం స్తథా.

సకాకలీ నిషాదశ్చ గౌళీరాగ స్త్రయ్యం పునః,
జాతో మాళవ గౌళాఖ్య రాగమేళాది సంస్థితః.

రాగాణాం పున రేతేషాం జన్మ శ్రీరాగమేళకః,
కథం వికత్థసే రామ రామ రామ తవ భ్రమః."

౨. శుద్ధరామక్రియమేళము

"యచ్చోక్తం భవతా శుద్ధరామక్రీరాగ మేళకః,
పాడీ రాగార్ద్రదేశాఖ్య రాగజన్మ భవేదితి.

తద్దోషజాతయే రామ రామస్మరణ మాతను,
పాడ్యార్ద్రదేశిరాగౌచ ప్రసిద్ధౌ గౌళమేళజౌ."

3. కన్నడగౌళ

"దేశాక్షీమేళ ఏవైష కైశిక్యాఖ్య నిషాదకమ్.

ప్రాప్య కన్నడగౌళః స్యా ద్గౌళస్యాతి మృషావహో,
కన్నడగౌళ శ్రీరాగమేళనతో మతో న కిమ్."

౪. ఘంటారవ

"యచ్చ కన్నడగౌళస్య మేళే సముపజాయతే,
ఘంటారవ ఇతి ప్రోక్తం పాతకే నామునా పునః.

సత్యం విమోక్ష్యసే రామ రామనేతుం గతోఽపిన,
భైరవీమేళసంభూతో రాగో ఘంటారవః ఖలు."

౫. నాదరామక్రియ

"యద్వాప్యుక్తం త్వయా నాదరామక్రీరాగమేళకే,
సాధారణాఖ్య గాంధారః సంగ్రాహ్యా ఇతి తత్వతః.

అపూర్వ భయకారత్వ మావేదయతి రామ తే,
నాదరామక్రియామేళే గా ధారోఽప్యంతరాభిధాః."

౬. రీతిగౌళ

"యచ్చోక్తం రీతిగౌళాఖ్య రాగమేళస్య లక్షణమ్,
శుద్ధాః సరిగమాః పశ్చ పంచశ్రుతిక ధైవతః.

కైశిక్యాఖ్యనిషాదశ్చే త్యత్ర రామక్రియ స్తథా,
భైరవీరాగ మేళోఽయం రీతి గౌళః ప్రకీర్త్యతే."

౭. కాంభోజి.

"కాంభోజీరాగమేళస్య కైశిక్యాఖ్య నిషాదకః,
ఇతి నోవేత్తి కిం వీణావాదినాం గృహదాస్యపి."

(16) 1. శ్రీశారదానికేతన హరిజనవిద్యార్థినులు. 2. శ్రీమతి ఇందిరా. యస్. వినులగిరి.

1. శ్రీమతి కె. రామసుబ్బమ్మగారు. 2. శ్రీమతి డా. మాలినిబాయి సుక్తంకరు. 3. కుమారి కౌముది.

ఇనాం! రు. 100 ఇనాం!!

అసలు పుష్యరాగముల ఆభరణములు

గల దుకాణమునందే ఎల్లప్పుడూ లావాదేవి చేయుటకు ప్రతియొక్కరు అభిలషింతురు. గాన మీరు యీదిసువస్థలమునకు వచ్చిన మేలైన అసలు పుష్యరాగములు, ఇతర మేలగు మణుల ఆభరణములు న్యాయమైన ధరకు దొరకును.

అసలు పుష్యరాగములు కాదని రుజువుపరచునట్టివాడికి **100** రూపాయలు ఇనామివ్వబడును.

జలగం సుబ్రహ్మణ్యం నాయుడు కంపెనీ, 222, మైనాబజారు రోడ్డు, మద్రాసు.

ఏలూరు, అన్న, వస్త్ర, వైద్య, విద్యాదాన సమాజము (ఏలూరు)

ఈ సమాజము 1913 సం॥ స్థాపించబడెను. దీనికిస్థలము ప్రభుత్వమువారు ధర్మముగ నొసగిరి. బొమ్మా రత్నంగారు భవనమును కట్టించి ధర్మముగ నొసగిరి. ఇచ్చట ప్రతిదినము అశక్తులకు అన్నదానము జరుగుచున్నది. సంవత్సరమున కొకసారి 15 డిశంబరు తేదీన 1000 వెయ్యిమందికిపైగా బీదలకు వస్త్రదానము జరుగుచున్నది. వేసవికాలము చాలుగు మంచినీళ్ల చలివేంద్రలు పెట్టబడుచున్నవి. వైద్య, విద్యాదానములు జరుగుటకు ప్రయత్నములు జరుగుచున్నవి. దాతల పేరున ప్రతి సంవత్సరము సెలరోజులు రెండవత్రాటి అన్నదానము జరుగుచున్నది. అనాధశరణాలయముకూడ స్థాపించుటకు ఏర్పాటులు జరుగుచున్నవి. రు. 10 లు లగాయతు శాశ్వతనిధి ధర్మమునిచ్చి రశీదులు, పట్టాలుపుచ్చుకొని సమాజాభివృద్ధికై సహాయపడ కోరుచున్నాము.

యితర వివరములకు :—

1. రా. బ మోతేగంగరాజు జనిందారు
2. కొత్తమాసు శీతారామయ్య (సోల్ ట్రస్టీలు,)
3. పసుమర్తి పురుషోత్తము (ప్రెసిడెంటు)
4. మద్దుల వెంకటచిన్నరాజు
5. నున్న గంగరాజు } (వైస్ ప్రెసిడెంట్లు)
6. కందుల రామయ్య (సెక్రటరీ)

FOR PLEASURE & PROFIT, JOIN

THE CURRENT CIRCULATING LIBRARY

183, MOUNT ROAD, MADRAS.

BOOKS IN TAMIL, TELUGU, ENGLISH & FRENCH

ON ALL SUBJECTS

Our Library Books are classified as follows

Section I FICTION
- Classics
- Detective
- Humour
- Mystery, Adventure
- Wild West, Western
- War Novels

Section II MISCELLANEOUS WORKS
- Belles Letters
- Biography
- Drama and Poetry
- Health
- History
- Humour
- India
- Palmistry
- Politics
- Religion
- Russia
- Science & Inventions
- Sex & Sociology
- Sports, Games and Pastimes
- Travel
- War Literature
- Wireless, Radio

Section III JUVENILE LITERATURE

Section IV FRENCH LITERATURE

Section V TAMIL BOOKS

Section VI TELUGU BOOKS

Subscription for Madras residents Re. 1/- per month.

,, Mofussil ,, Rs. 18/- for 4 books at a time for 1 year.

Branches at:—

Bangalore — Coimbatore — Vellore.



(౨౯) 1. వర్ధమానియందు మహోత్సవము, పి. యస్. ఆంధ్రానుగారును. 2. శ్రీ లక్ష్మీదేవదానుగాంధీల పరిణయము

1. రైలుప్లాటుఫారములలో మహాత్ముని దర్శనమునకు. 2. గోరీ బిస్కూరులో సభ. 3. సీతానగర సత్కారగ్రహీతలమునకు కాళీనడక.
4. చికల్టాలో తోటపికారు. 5. తిరుచూరుచేరువ శ్రీరామకృష్ణ గురుకులమునకు కంకుస్థాపన.

వెంకటమఖి ఇట్లు నిర్దాక్షిణ్యముగ రామామాత్యుని బుక్కట తనగూర్చిక్కమును చెప్పుకొనుటకన్న వేరుకాదని యొంచితిమి. చ్యుత మడ్జమకన్న తక్కువ నిషాదమే రామామాత్యుడు కాంభోజియందు చెప్పినాడు. ఇతని కాంభోజియందలి నిషాదము వేంకటమఖి చెప్పు కాకలినిషాదము కాదనునది విశదమే. శంకరాభరణము మున్నగు వానిగూర్చి యొంచునప్పుడు కొంత భిన్నపద్ధతులు కాన్పించినను అందులకు కారణము సంగీతము లక్ష్యమందు ఆయా కాలానుసరణ ముగ మార్పు చెందుచుండిన దనునది గ్రహింపవలయునే కాని ఒక కాలమునందలిపద్ధతి మరియొకప్పుడు లేనిచో నది తప్పుగ శిష్టు లగదు. లక్ష్యమందు సంగీతము మార్పులుచెందుటగూర్చి వెంకటమఖి యేమి, సోమనార్యుడేమి ప్రతివారును గ్రహించుచునే యుండిరి. అప్పకవి లక్షణముకన్న లక్ష్యమే ప్రధానమని వీరెల్లరు వాకొని యున్నారు. రామామాత్యుడు

"తస్మా ల్లక్ష్యప్రధానం తన్నతు లక్ష్మప్రధానకమ్."

ననియు, కార్ణ్ణదేవుడు

"యద్వా లక్ష్యప్రధానాని శాస్త్రాణ్యేతాని మన్వతే"

నియు నిట్లు చెప్పుచుండిరి. ఇట్లు ఆయాకాలములందు సంగీత లక్షణమునకు గొంతవ్యత్యాసముతో లక్ష్యమందుంచే నప్పకవి లక్షణగ్రంథములు లక్ష్యమునను సరించి రచింపబడుచుంట విదితము.

"సంగీతశాస్త్రే బహుశా సప్తస్వేవ లక్ష్యేషుచ లక్షణేషు,
సర్వసమో కృత్య స రామమక్తో తనోతు శాస్త్రం వచసా తవేతి." (శ్రీ)

అని రామామాత్యుడు చెప్పినాడు. వెంకటమఖి తన కాల మున గా మేళములుమాత్రము వాడుకయం దుండినట్లును, ప్రస్తార మేళములు డెబ్బదిరెండు తాను నిర్మించినట్లును చెప్పుకొనుటచే నితని కాలపుసంగీతమునకును, అనంతరమునందానికిని వ్యత్యాసము కలదని గ్రహింతుము. వెంకటమఖికాలమునాటి మేళములుమాత్రము కాక యితని అంతరకాకలీస్వరములుసహిత మిప్పుడు బాహుళ్యము నొందలే దనునది విదితము. ఏల, వెంకటమఖి ౭౨ మేళముల పేర్లు కూడ నిప్పుడు కానము? ఇట్లు ఆయాకాలములందు సంగీతము కొంత వేరుగ గన్పట్టుటచే రామామాత్యుని మేళములు, జన్యరాగములు వెంకటమఖికి దోషములుగ దోచుట నవ్యము కాదని మాతము.

వెంకటమఖి

వెంకటమఖి తనస్వరములను షడ్జము, శుద్ధఋషభము, పంచ శ్రుతిఋషభము, శుద్ధగాంధారము, షట్శ్రుతిఋషభము, సాధారణ గాంధారము, అంతరగాంధారము, శుద్ధమధ్యమము, ప్రతిమధ్యమము, పలచమము, శుద్ధధైవతము, పంచశ్రుతిధైవతము, శుద్ధనిషాదము, షట్శ్రుతి ధైవతము, కైశికినిషాదము, కాకలినిషాదము లనుపదునాలుగింటిని చెప్పి యిందు పంచశ్రుతిఋషభశుద్ధగాంధారములు, షట్శ్రుతి ఋషభసాధారణగాంధారములు, ఇట్లు పంచశ్రుతిధైవత శుద్ధనిషాద ములు, షట్శ్రుతిధైవత కైశికినిషాదములు వీని స్వరస్థానము లొక్కటియగునని యొంచి వీనిని రామామాత్యునికన్న కొంత క్రమ పద్ధతిని మేళములందు నేర్చి తన గా మేళములను చెలయించినాడు. రామామాత్యుడు రాగములకు కార్ణ్ణదేవుడు నూచించిన రాగాం గోపాంగభాషాంగపద్ధతిగ మేళముల నేర్పరచి కృతకృత్యుడాయెను. ఈమేళపద్ధతి కర్ణాటకసంగీతవేత్తలెల్లరు, సోమనార్యుడు, వెంకటమఖి, రఘునాథరాయలు మున్నగువారుసహితము అనువదించు చుండిరి. అందుచే నితడు మార్గదర్శకుడుగ నెన్నబడును. వెంకట మఖి తనమేళములు సహితము ప్రకృతివికృతస్వరముల క్రమప్రస్తార నిర్మితములుగ లేవని గ్రహించి మేళప్రస్తారపద్ధతి ననువదించెనని చెప్పబడును. ఇప్పు డనువదింపబడునది ఇదియే.

మేళప్రస్తార పద్ధతి

మేళప్రస్తారపద్ధతి వెంకటమఖి స్వనిర్మితమే యని గర్వముగ చెప్పుకొనినను ఇయ్యదియితనితండ్రి గోవిందదీక్షితనిర్మితమనియొంచుట కాధారములు కలవు. గోవిందదీక్షితులు తంజపురిసేవిన రఘునాథ రాయల యాస్థానమున నమాత్యపదవి నలంకరించి యుండెననియు, నితనివలన "సంగీతసుధ" అనులక్షణగ్రంథము వెలువడెననియు చెలి యుదుము. ఈగ్రంథము రఘునాథరాయలు తాను రచించినట్లు తన పేరు పెట్టుకొనెను. వెంకటమఖియు దన తండ్రిగారు సంగీత లక్షణ గ్రంథము రచించినట్లును, తనకది యాధారమగుచుండినట్లును చెప్పుకొని నాడు. ఇయ్యది "సంగీతసుధ" యే యని గ్రహింపనగును. మేళప్రస్తార పద్ధతి ఇట్లు తండ్రిగారివలన గ్రహించియుండనోపు. అట్లయ్యు నితడు

"మేళా ద్విసప్తతిః శ్రీమద్వేంకటాధ్వరి కల్పితాః."

అని చెప్పుకొనుట తనఘనతను వెల్లడించుకొనుటకే.

మరియు గోవిందాచార్యకృత "సంగీతశాస్త్రసంక్షేపమ్"అను ప్రాచీన శాస్త్రగ్రంథమున * డెబ్బదిరెండు ప్రస్తార మేళములు చెప్ప బడియున్నవి. ఈగ్రంథమందలి మేళములపేర్లు వెంకటమఖి చెప్పు చొప్పున లేవు. ఇప్పుడు వాడుకలోనుండిన కనకాంగి, రత్నాంగి, ఖరహరప్రియ మున్నగుపేర్లు ఈగ్రంథమున జూతుము. గోవిందా చార్యప్రణీతగ్రంథము వెంకటమఖిగ్రంథముకన్న ప్రాచీనమైన ధని యొంచవలసినచో నీప్రస్తారపద్ధతికూడ వెంకటమఖికి ఆధార మాయెనని యొంచవలసి యుండును. అందుచే నితని పై వాక్యమునందువలె ౭౨ మేళములు స్వనిర్మితములే యని చెప్పుటలో రసము లేదు. ఎట్లయినను వెంకటమఖి ప్రస్తారమేళములం దొక్కొక్క మక్కువకలిగియుండెనంట చెల్లు. ఏమికారణముననో వెంకటమఖియొక్క అంతర గాంధార, కాకలినిషాదముల స్వరస్థానములుకాని, పంచశ్రుతిఋషభ ధైవత

* అడయారు పుస్తకభాండాగారము, నెంబరు 30A ౭౨.

ములుకాని, కనకాంబరి, రత్నాంబరి మున్నగు ప్రస్తారమేళముల పేర్లు కాని ఇప్పుడు వాడబడుటలేదు. కాని దీక్షితసోదరులు మున్న గువా రీపేర్లను గ్రహించియుండిరనునది మరువఁగూడదు. ఈసంగతులు ముందు మరియొకవ్యాసమున చర్చింతుము.

ప్రస్తారక్రమము

వెంకటమఖి స్వరావలిని పూర్వాంగోత్తరాంగము లను రెండు విభాగములుగ నెంచెను. షడ్జమము మొదలు మధ్యమము వరకు పూర్వాంగస్వరము లనియు, పంచమముమొదలు నిషా దమువరకు ఉత్తరాంగస్వరములనియు నెంతుము. ఇట్లు శుద్ధ మధ్యమముతో జేర్చబడిన ౩౬ మేళములు పూర్వాంగములనియు, వరాళిమధ్యమముతో జేర్చబడినమేళము లుత్తరాంగములనియు నెంచబడును. రెండువిభాగములను మధ్యమము లిట్లు చేర్చబడెను.

అ, ఇ, ఉకారములు:— ఆయాస్వరములకు అ, ఇ, ఉకా రములు చేర్చి వానిని సంజ్ఞలతో వెలయించు వెంకటమఖిభావము భావ్యమే. అ, ఇ, ఊలు స్వరముల ఉచ్చస్వనమును చెప్పగలుగు చున్నవి. 'అ' కన్న 'ఇ' ఉచ్చస్వనముకలది. 'ఇ' కన్న 'ఊ' ఉచ్చస్వనము కలది. ఇయ్యవి చేరి ఓంకారమైనందున నాదము ఓంకారస్వరూపమని యెంచబడుచున్నది. ఈసంగతివలనకాబోలు త్యాగరాజు 'ఓంకారసప్తస్వరగృహముల - గురుతేమోక్షమురా ఓ మనసా' అని పాడినాడు. పాశ్చాత్యశాస్త్రవేత్త "హెల్మ్‌హోల్ట్స్" అచ్చులస్వనముగూర్చి చెప్పుచు వీనిధ్వనిని లెక్కవేసి వరుసగ హెచ్చు ధ్వనికలిగియుండినట్లు పేర్కొనినాడు. మిగుల ప్రాచీనకాలమునాటి దిగ నెంచబడిన *కుటుమియామిలైశిలాశాసనమందు స్వరములు పై విధమగు నచ్చులతోజేర్చి చెప్పబడెను. అందుచే నీశాసనము వెంకట మఖికి ఆధారమాయెనని యెంచ వీలగుచున్నది. ఈశాసనమందలి సంగీ తముగూర్చి వేరువ్యాసమువ్రాయుదును. ఎట్టులైనను వెంకటమఖి స్వర ములందు అ, ఇ, ఊలు చేర్చి ర, రి, రు; గ, గి, గు; ద, ది, దు; న, ని, ను; ఇట్లు పదునారుస్వరములుచెప్పినాడు. వాని నిట్లుగ్రహించునది:

పూర్వాంగములు.				ఉత్తరాంగములు			
స్వరము	జతి సంజ్ఞ	తుల్య స్వరము	జతి సంజ్ఞ	స్వరము	జతి సంజ్ఞ	తుల్య స్వరము	జతి సంజ్ఞ
౧. శుద్ధరి	ర	—	—	౭. శుద్ధద	ద	—	—
౨. పంచ			క	౮. పంచ			
శ్రుతి రి	రి	౩. శుద్ధగ	గి	శ్రుతి ద	ది	౯. శుద్ధని	ని
౪. మట్స్యి		౫. సాధా		౧౦మట్స్యి		౧౧. కైశి	
తి రి	రు	రణగ		తి ద	దు	కి ని	
—	—	౬. అంత	గు	—	—	౧౨. కాక	ను
		ర.గ	మ			లి ని	
౧౫. షడ్జ	—	౧౩. శుద్ధ		౧౬. పంచ	—	౧౪. వరా	మి
మము		మ		మము		ళిమ	

* ౧౨-వ శతాబ్దమునకన్న ప్రాచీనమైనదిగ జెప్పబడెను.

సప్తస్వరములు ప్రతిప్రస్తారమేళమునందు ఉండునట్లు ప్రతిస్వరమును క్రమముగ బ్రస్తరింపబడుట ౭౨ మేళములందు చూతుము. వెంకట మఖి తన ౧౬ స్వరములు ప్రస్తరించునప్పుడు అందలి రి, గలు; రు, గిలు; ది, నలు; దు, నిలు; ఒక్కస్వనమును కలిగియున్నవనునది గ్రహించియే యట్లు లెక్కవేసె ననునది మరువఁగూడదు. అప్పుడు ౭౨ మేళములుమాత్రము కలుగును. ఎట్లో ఇటుచూడనగును.

పూర్వాంగస్వరములందు ప్రస్తారయోగ్యములు రి, గలుకాబా పీని నిట్లు ప్రస్తరింపవచ్చును. ఈప్రస్తారములు ఆరుఅగును.

౧.	శుద్ధబుమభ	శుద్ధగాంధారములు	లేక సంజ్ఞలతో	రగ
౨.	,,	సాధారణగాంధారములు	—	రగి
౩.	,,	అంతర ,,	—	రగు
౪.	పంచశ్రుతి బుమభ	సాధారణ ,,		
౫.	,,	అంతర ,,		
౬.	మట్స్యిశ్రుతి	,, ,,	,,	

ఉత్తరాంగస్వరము లిట్లు ధైవతనిషాదములు ద, నిలను ఆరువిధ లుగమాత్రము ప్రస్తరింపవచ్చును.

౧.	శుద్ధ ధైవత	శుద్ధ నిషాదము	లేక	దన
౨.	,,	కైశికి ,,	—	దని
౩.	,,	కాకలి ,,	—	దను
౪.	పంచశ్రుతి	,, కైశికి ,,	—	దిని
౫.	,,	,, కాకలి ,,	—	దిను
౬.	మట్స్యిశ్రుతి	కాకలి ,,	—	దును

లారింటితో జేర్చిన ముప్పదియారుమేళకర్తలు కలుగును. ఇయ్యవి శుద్ధమధ్యమ వరాళిమధ్యమయుతములుగ జేసిన రెండుబదిరెండు మేళకర్త రాగము లగును. పైవిధమున ౧౬ స్వరములను ప్రస్తరించిన ౭౨ మేళ ములు కలుగవని కొందరు దురభిప్రాయ పడుచుండిరి. వీరు ౩౬ మేళకర్తలే గ్రహింతురు. ఇయ్యవి వెంకటమఖియొక్క ౧౨ స్వర ముల ప్రస్తారము ననుసరించునవని వీరి యభిప్రాయము. వెంకటమఖి ౧౬ పేర్లు చెప్పినను ౧౨ స్వరముల ప్రస్తారమువలననే ౭౨ మేళ కర్తల నెరిగెనని వీరు గ్రహింపవలయును. వెంకటమఖి యభిమతము నమసరించి యిట్లు చెప్పనగును. వెంకటమఖిచెప్పిన 3 రిలు, 3 గలు ఇట్లు ప్రస్తరించి వీనిని 'దని'లతో జేర్చవచ్చును. ఇట చూడుడు:

బుమభగాంధారములు (౧) రగ, (౨) రగి, (3) రగు, (౪) రిగ, (౫) రిగి, (౬) రిగు, (౭) రుగ, (౮) రుగి, (౯) రుగు

ఇట్లు తొమ్మిదివిధములుగ జేర్చవచ్చును. కాని పంచశ్రుతిరి=శుద్ధగ, షట్శ్రుతిరి=సాధారణగ కావున పైవానియందు రిగ; రుగ; రుగిలు గ్రహింపబడవు. కావున ౬ ప్రస్తారము లగును. ఇట్లు ధైవతనిషాద ములచే నారు ప్రస్తారములు కలుగును. అందుచే ౩౬ మేళకర్తలగును. వీనియందు శుద్ధవరాళి మధ్యమములనుజేర్చి ౭౨ మేళకర్తలను జెప్ప వచ్చును.

చక్రములు

వెంకటముఖి పూర్వాంగస్వరములను ప్రస్తరించి ౬ చక్రము లను వెలయించుట భావ్యమె. ఉత్తరాంగస్వరములు ప్రస్తరించిప్రతి చక్రమందును ౬ మేళకర్తరాగములు చేర్చినాడు. ఇందుచే

౧ వ	చక్రమందు	శుద్ధబుుమధ్య	శుద్ధగాంధారమును
౨ వ	,,	,,	సాధారణ ,,
౩ వ	,,	,,	అంతర ,,
౪ వ	,,	పంచశ్రుతి ,,	సాధారణ ,,
౫ వ	,,	,, ,,	అంతర ,,
౬ వ	,,	షట్శ్రుతి ,,	అంతర ,,

ఇట్లున్నవి. ఒక్కొక్కచక్రమందు ధైవతనిషాదము కలిగి ఇట్లున్నవి:—

౧ వ	మేళకర్త	శుద్ధధైవత	శుద్ధనిషాదము
౨ వ	,,	,,	కైశికి ,,
౩ వ	,,	,,	కాకలి ,,
౪ వ	,,	పంచశ్రుతి ,,	కైశికి ,,
౫ వ	,,	,, ,,	కాకలి ,,
౬ వ	,,	షట్శ్రుతి ,, ,,	,,

కావున ఆయామేళకర్త ఆయాచక్రమం దాయాస్థానమున నుండునట్లు గ్రహింపవలయును. ఇందుచే మేళకర్తసంఖ్య తెలియ వచ్చిన నందలి వికృతస్వరావలి నెరుగ నగును. ఎట్లో ముందు చూతము. పైచక్రములకు వెంకటముఖి వరుసగ (౧) ఇందు, (౨) నేత్ర, (౩) అగ్ని, (౪) వేద, (౫) బాణ, (౬) ఋతు అని పేర్లు చెప్పినాడు. వీనికి దుల్యమగు వరాళిమధ్యమయుతము లగునవి (౭) ఋషి, (౮) వసు, (౯) బ్రహ్మ, (౧౦) దిశ, (౧౧) రుద్ర, (౧౨) ఆదిత్యులు. మొదటి యారుచక్రములు పూర్వాంగములు. తక్కినవి యుత్తరాంగములు. పూర్వాంగచక్రములందలి రాగముల స్వరములే యుత్తరాంగము, వానియందును వరాళిమధ్యమముతో గూడి యున్నది. ఇట్లు మధ్యమము వేరుగ నుండినంతనే పూర్వాంగములు మారుచున్నవి. ఇందుకు దృష్టాంతముగ వేంకటముఖి ఇట్లుచెప్పినాడు:

"కటాహాసంభృతం క్షీరం కేవలం దధిబిందునా,
యథా సంమోజ్యమానంతు దధిభావం ప్రపద్యతే;
తథైవ పూర్వమేలాస్తే మధ్యమేన విసంజ్ఞికా."

మరియు వాయాచక్రమునందలి ఈవరుసరాగములు వ్యాశకము జెందుట గమనింపదగినది.

౧ వ	చక్రమునందలి	౧ వ	మేళకర్త — కనకాంగి.
౨ వ	,,	౨ వ	,, — హనుమతోడి.
౩ వ	,,	౩ వ	,, — మాయామాళవగౌళ.
౪ వ	,,	౪ వ	,, — ఖరహరప్రియ.
౫ వ	,,	౫ వ	,, — ధీరశంకాభరణము.
౬ వ	,,	౬ వ	,, — చలనాట.

ఈరాగము లాయాచక్రములందు ముఖ్యము లగుటచే నా చక్రము లాపేర్లతో వాకొనుటయు దప్పుకాదు.

కొన్ని ముఖ్యాంశములు:—

౧. మేళకర్తలన్నియు సంపూర్ణములుగ నిష్పాదించబడును. సప, పలు అవినాళి, అనగా వికృతములు లేనివి యగును.

౨. తక్కిన వినాశిస్వరములు రి, గ, మ, ద, ని లలో మధ్య మము ౭౨ మేళకర్తలను విభాగించుచు మొదటి ౩౬ మేళముల శుద్ధ మధ్యమము కలవిగను, తక్కిన ౩౭-౭౨ మేళకర్తలు వరాళిమధ్య మము కలవిగను ఉన్నవి.

౩. ౧ మొదలు ౧౮ మేళకర్తలు వీనికి సమములైన వరాళి మధ్యమయుతములను ౩౭-౫౪ మేళకర్తలు శుద్ధబుుమధ్యయుతములు.

౪. ౧౯-౩౦ మేళకర్తలు వీనికి సమములైన వరాళిమధ్యమ యుతములను ౫౫-౬౬ మేళకర్తలు పంచశ్రుతి బుుమధ్యయుతములు.

౫. ౩౧-౩౬ మేళకర్తలు వీనికి సమములైన వరాళిమధ్యమ యుతములు. ౬౭-౭౨ మేళకర్తలు షట్శ్రుతిబుుమధ్యయుతములు.

౬. ౧ మొదలు ౬ను, వానికిసమములైన వరాళిమధ్యమముగల ౩౭-౪౨ మేళకర్తలును శుద్ధగాంధారయుతములు.

౭. ౭-౧౨ మేళకర్తలును, ౧౯-౨౪ మేళకర్తలు వీనికి సమములైన వరాళిమధ్యమముగల ౪౩-౪౮ మేళకర్తలును ౫౫-౬౦ మేళకర్తలును సాధారణగాంధారయుతములు.

౮. ౧౩-౧౮ మేళకర్తలును, ౨౫-౩౬ మేళకర్తలు వీనికి సమములైన వరాళిమధ్యమముగల ౪౯-౫౪ మేళకర్తలును, ౬౧-౬౬ మేళకర్తలును అంతరగాంధారయుతములు.

౯. పూర్వాంగోత్తరాంగమేళ చక్రములందలి ౧, ౨, ౩ మేళకర్తలును శుద్ధధైవతయుతములు. ఇట్లు ౪, ౫ మేళకర్తలు

పంచశ్రుతిధైవతయుతములు. ౬-వ మేళకర్త మట్ఠ్యశ్రితి ధైవత ముతో గూడినది.

౧౦. పూర్వాంగోత్తరాంగమేళచక్రములందు వరుసగ ౧-వ మేళకర్త శుద్ధనిషాదము, ౨-వ మేళకర్త కైశికినిషాదము, ౩-వ మేళకర్త కాకలినిషాదము, ౪-వ మేళకర్త తిరిగి కైశికినిషాదము, ౫, ౬, మేళకర్తలు కాకలినిషాదము ఇట్లు కలవిగ నున్నవి.

ఇట్లు ఋషభగాంధారములు మేళచక్రములను ధైవతనిషాదములు చక్రమునందలి వరుస మేళకర్తలను నిరూపింపగలుగుచున్నవి.

ఈపద్ధతి యుపయోగములు

మేళచక్రములును, చక్రములందలి మేళములును నియమాను సరణముగ నుంటచే మేళకర్తసంఖ్య తెలిసిన అందలి ప్రకృతివికృతి స్వరావళి సెరుగవచ్చునని యించితిమి. ఉదాహరణముగ ౨౩-వ మేళకర్తయందలి స్వరావళి నారయుట కిట్లు చూచునది:

౧. తొలుత స . . . ప . . సి ఇట్లు అవినాశి స్వరములను వ్రాయునది.

౨. సదరు మేళసంఖ్య పూర్వాంగోత్తరాంగములం దెచ్చట కలదియు సెరిగి శుద్ధ లేక వరాళిమధ్యమమును వ్రాయునది. స . . శు.మ ప . . సి

౩. ఇకపూర్వాంగస్వరములు రి, గ, ల సెరుగుటకు సదరు సంఖ్య ఏచక్రమందుండునదియు సెంచునది. ౨, ౩, సంఖ్య ౮-వ చక్రమందు కలుగును. కావున నది పంచశ్రుతిఋషభ సాధారణ గాంధారములు కలిగినదగును.

స, పం, సా.గ, శు.మ, ప . . సి

౪. ఉత్తరాంగస్వరములు ద, ని ల నారయుటకు సదరుసంఖ్య ఆచక్రమం దే స్థానమునెనున్నది తెలియవలయును. ౨,౩,సంఖ్య ౮-వ చక్రమందు ౫-వ స్థానమున నుంటచే నిందు పంచశ్రుతిధైవత కాకలినిషాదములు కలుగును. కావున స్వరము లిందు:—స, పం. రి, సా.గ, శు.మ, పం.ద, కా.ని, సే. ఇట్లు కలవు. మేళసంఖ్య ౩౬ కు మించిన నద్దానియందు ౩౬ తీసివేసి పైక్రమమున స్వరములు తెలియ నగును. ఇందు వరాళిమ. కలుగును.

కటపయాది నియమము

పైవిధమగు మేళకర్తసంఖ్య తెలిసిన నందలి స్వరావళి సెంచ నగునుకదా. మేళకర్తపేరు ననుసరించి సంఖ్య సెరుగుటకు కటప యాదినియమము అనిచెప్పబడును. క, ట,ప, య అనగా—కాదినవ,టా దినవ, పాదిపంచ, యాద్యష్ట – అని గ్రహింతము. వీని స్థానములు సంఖ్యల నిట్లు తెల్పును:

	౧	౨	౩	౪	౫	౬	౭	౮	౯	౦
కాదినవ—	క	ఖ	గ	ఘ	ఙ	చ	ఛ	జ	ఝ	ఞ
టాదినవ—	ట	ఠ	డ	ఢ	ణ	త	థ	ద	ధ	న
పాదిపంచ—	ప	ఫ	బ	భ	మ					
యాద్యష్ట—	య	ర	ల	వ	శ	ష	స	హ	-	-

మేళకర్తల తొలిరెండక్షరములు వానిసంఖ్యను తెలుపునట్లుగ చెలయించునప్పటి మనవాగ్విశక్తి వర్ణనాతీతము. మేళకర్తయందలి ప్రథమాక్షరము కటపయాదులం దెచ్చట నున్నదియు గ్రహించి యా సంఖ్యను లిఖించి యద్దానివెనుక రెండవ యక్షరముయొక్క సంఖ్యను చేర్చిన నాసంఖ్య మేళకర్తను తెలుపగలుగుచున్నది. ఇ, న, లు శూన్యాంకము కలవి. మేళకర్తలందలి సంయుక్తాక్షరములలో ద్విత్వ ములు గ్రాహ్యములు.

ఉదాహరణము:—రత్నాంగియందు 'ర' ౨ ను తెలుపును. తక్కిన 'త్నా'యందు 'న' తీసికోబడి యది శూన్యముగ సెంచ బడుటచే నీమేళకర్తసంఖ్య ౨ మాత్ర మగును. ఇట్లు తక్కినవి గ్రాహ్యములు. కాని కొన్నిట ద్విత్వమునకు మారుగ పై యక్షరమే తీసికోబడినది. "చక్రవాకము" నందలి 'చ' = ౬ ను, క = ౧ తెలుపునదిగ సెంచి యద్దాని ౧౬-వ మేళకర్తగ జెప్పబడెను. 'రత్నాంగి' యందువలె ద్విత్వము 'ర' గ్రహింపబడలేదు. ఇట్టి విధివిరోధము లగునవి కొన్ని 'కనకాంగి' మున్నగు మేళకర్తల పేర్ల యందు చూతుము. వీని వివరము మరియొక వ్యాసమున వ్రాయు దును. ఇప్పటి కర్ణాటకరాగములన్నియు నిట్టి మేళప్రస్తారపద్ధతి నను సరించి యుండినవని గ్రహింపవలయు. వీని జన్యములు, రాగ విభాగము మున్నగు నంశములనుగూర్చి వేరువ్యాసమున దెలుపుదును.

గర్జనము

కొమ్మినేని వెంకటసుబ్బమాంబ, క్రొత్తపల్లి సీతారామమాంబ

[కర్ణాటకదేశమందలి బేలగామమండలములోని బేలవాడీభుయికోటకు ఏలికయైన ఏసాజికి ఇల్లాలు సావిత్రి. శివాజీసైన్యాధిపతియగు దాదోజీపీరుడు ఏసాజీని, గెలువగోరి భుయికోటను ముట్టడించెను. ఏసాజీ పగఅజాచి బెగడొందక మగటిమితో శత్రుల డీకొనుచుండెను. కాని యధర్మయుద్ధంబున దాదోజి ఏసాజీని హత మొనర్చెను. వీరపత్ని సావిత్రి పతిమరణమునకు కుందక తన పరివారముతో రణరంగంబు జేరి పతిశేబరమునకు మూమ్మారు భక్తితో ప్రదక్షిణించి తల్లడపాటుతో చెల్లాచెదరగుచున్న తన సైనికులకు శౌర్యాగ్ని ప్రజ్వరిల్లునట్లు గర్జించిన ఘట్ట మిది :]

వీరవరేణ్యులార, పరువెత్తుదురేమి త్యజించి యుద్ధమున్
భీరువులైన స్త్రీలబలె బిక్కమొగంబులువైచి మానముం
బౌరుషమున్ గణింపక క్షణత్వయభుద్బుదతుల్యజీవముల్
గోరుచు నీచశాత్రవులకున్ చెయిమోడ్చి నమస్కరింపుచున్.

ఆజి నొకింతయేనియును న్యాయములేక చలంబుతోడ ఏ
సాజిని మీప్రభూత్తముని శాత్రవు లేకత ముట్టడింప దా
దోజి మహాపరాక్రమముతో చనుదెంచి వధించియుండ మీ
తేజ మదెందు డాగెను ప్రతిక్రియకున్ దలపెట్ట రింతకున్.

మీప్రభువరేణ్య లిట్లు సమీకమందు-చచ్చిపడియుండ ప్రాణంబు లిచ్చగించి
పిరికిపందలగుచు పరువెత్తుచుంట-రాజభక్తులు మీకు ధర్మంబటయ్య!

తలచి యెరుంగరయ్య తమతాతలు తండ్రులు నీచభోగముల్
తొలగి యెరుంగరయ్య వెతతో పెనుభీతితో యుద్ధరంగమున్
నిలిచి యెరుంగరయ్య ప్రభునిన్ వధియించి పరుల్ క్రమింపగా
పలికియెరుంగరయ్య తమపాదములన్ బడువార మంచునున్.

సమరమునందు కాలిడుటొ శత్రులనొంచుటొ లేక తారు ప్రా
ణములను బాయుటో జరుగగావలెకాని భయంబుతోడ మా
నమును త్యజించి వైరిచరణంబుల వ్రాలి నమస్కృతుల్ రచిం
చి మనుట శౌర్యవంతులకు సిగ్గులచేటుసుమీ తలంపగా.

రాజభక్తిని విడక సంగ్రామమందు - ప్రాణముల గోలుపోయి స్వర్గంబు జేరి
పూజ్యగౌరవస్థానంబు బొందినారు - ధన్యులగుచును మీ తాత తండ్రు లకట!

అట్టివీరుల కడుపున బుట్టి మీరు - తుచ్ఛభోగంబు లాసించి ద్రోహులగుచు
రాజభక్తిని వీడి సంగ్రామమందు - మొరకుపగరకు బత్తి కేల్మోడ్తు రేమి?

స్వీయదేశమానంబు రక్షించుకొరకు - ప్రతినబూనినవారలై పడతులెల్ల
కాళికామూర్తులగుచు సంగరము జేరి - పరుల దునుమ తమకు తలవంపుగాదె.

సైనికులార, లెండు తమ సాహససంపద జూపరండు యు
ద్ధాన నరాతివీరుల మదం బడగింపగ పొండు తేకువ
ప్రాణములన్ గణింపక మహాహవమందు జయంబుతెండు మీ
మానము గాచుకొండు తుదిమా టిదె సిద్ధముకండు పోరికిన్.

(ప్రకృతి చిత్రము)

—శ్రీపాద కృష్ణారావు.

ఆయుర్వేదములోని అద్భుత చికిత్సలు

మంగిపూడి వేంకటశర్మ

పార్శ్వపునొప్పికి — నొప్పి గలవారిని దంతధావనము చేయకపూర్వమే సూర్యోదయమగువేళకు రమ్మని చెప్పి వారిని పడమటిముఖముగా నిలిచియుండబెట్టి వారికి ఏపార్శ్వమున నొప్పియుండునో ఆపార్శ్వమున నీడలో కనుబొమ్మమీద భ్రూమధ్యమునొదలు కనుబొమ్మ చివరదాక మూడుమేకులను నేలలోనికి కొట్టవలయును. నీడలో కనుబొమ్మ బాగా గుర్తించి కొట్టవలయును. నీడ బాగా ఆనకయున్నయెడల ఆపార్శ్వమున చెవిలో ఒకరూళ్లపెన్నిలుగాని, ఆలాటి సన్నని పుల్ల వేరొకటిగాని పెట్టుకొని ఆపుల్లచివర పట్టుకొమ్మని చెప్పి చెవికిని (చెవిరంధ్రమునకును) కనుబొమ్మకును ఎంతయెడము గలదో అంతయెడము మీదకు చూచిన యెడల కనుబొమ్మస్థానము తెలియును. అప్పుడు మేకులు సరియైన స్థానములో కొట్టుటకు వీలగును. ఒకవేళ ఎండ మసకగానుండి ఇంకను నీడ సరిగా కనపడకయుండిన యెడల మేకులు నిదానముగా గాక ఎగుడుదిగుడుగా కొట్టినయెడల ఏదోయొకమేకుఅయినను కనుబొమ్మ మీద పడకమానదు. అదియైనను చాలును. ఒక్క మేకు కనుబొమ్మమీద పడినను పార్శ్వపునొప్పి వెంటనే ఆశ్చర్యకరముగా తగ్గిపోవును. మేకులు బొత్తిగా సన్నముగా నున్నయెడల నీడ సరిగాలేనపుడు కనుబొమ్మలో పడవు కనుక లావుపాటి బాగడమేకులు కొట్టినయెడల సులభముగా కనుబొమ్మమీద పడును. మూడు మేకులలో ఏమేకు కనుబొమ్మనీడలో దిగినను నొప్పి ఆక్షణములోనే చేతితో తీసివేసినట్లు మాయమైపోయి బరువు తగ్గి సుఖముగలిగి యింద్రజాలము చేసినట్లు రోగికి తోచును. అట్లు నొప్పి, బరువు తగ్గి వెంటనే సుఖము కలుగనియెడల మేకులు సరియైనచోటున పడలేదని నిశ్చయించుకొని మరునాడు మరల జాగ్రత్తగా చూచి యీచికిత్స చేయవలయును. రెండుమూడురోజులు చేసినయెడల ఒకనాడయినను ఎండ బాగుగానుండి మేకులు కొట్టవలసినచోటు నీడలో స్పష్టముగా కన్పడవచ్చును. ఈ చికిత్స మావైద్యశాలలో వేలకొలది మందికి చేయబడినది. అందరికిని అమోఘముగా కుదిరినది. మబ్బువేసిననాడుగాని, వర్షపుదినములలోగాని ఈ మేకులవైద్యమునకు వీలుండదు. కనుక అప్పుడు ఈ క్రిందిచికిత్స చేయవలయును. నొప్పిగలవాడు ఉదయమునకు పూర్వమే దంతధావనము చేసి ఒక బొన్ను ఆవుపాలలో ఇరువదిచుక్కలు ఆవునెయ్యి వేసి త్రాగవలయును. ఇట్లు ఒకవారము, పదిదినములవరకును చేయవలయును. నొప్పి తప్పక తగ్గిపోగలదు. అనేకులకు తగ్గినది.

బుడ్డలు — చిన్నపిల్లలకు కొందరికి బరబీజములు (ఒక్కటి పెద్దదిగా ఒకటి చిన్నదిగా నుండును.) మిక్కిలి పసితనములోనే వచ్చును. ఈబీజములలో పెద్దదిగా నున్నదానిని లోపలికి గెంటినయెడల పోవును. మరల నడచినగాని, ఊపిరి గట్టిగా విడిచినగాని వచ్చును. అట్టిదానికి క్రింది చికిత్స చేయవలయును. కంసదుంపలు, లేక కాజదుంపలు అను పేరుగల దుంపలు రెండు తేవలయును. (కంసమొక్కలు, లేక కాజమొక్కలు ఊడుపు

చేలులో తుచుగానుండును. కాలువలలో నీటివారను గట్టులనంటియుండును. నీరు నిలిచిన గుంటలలోనుకూడ మొలుచును. వీటి ఆకులు ముక్కి-లిదళసరిగా నుండును. పువ్వులు తెల్లగా - కృష్ణతామరపువ్వులవలె - కాడలవలె నుండి కొద్దిగా పలచనిరేకులు కొంచెము కలిగి యుండును.) రెండుదుంపలను పిల్లలబుడ్డలకు దిగదుడిచి ఒకదుంప అన్నము వండుకొను పొయిలో పాతిపెట్ట వలయును. రెండవదుంప యింటిగుమ్మమునకు వ్రేలాడ గట్టవలయును. పొయిలోని దుంప అన్నము వండు నపుడు నిప్పుశెగకు ఉడికి కరిగి హరించిపోవుచుండును. బుడ్డకూడా తగ్గి నారంభించును. పొయిలోని దుంప హరించిపోవునప్పటికి బుడ్డ సమానస్థితికి వచ్చును. ఇది అద్భుతము. అయితే ఈచికిత్సలో కొందరికి గుణము కనుపించలేదు. అనేకులకు పనిచేసినది. ఈబుడ్డలలో భేదము లుండి తగ్గలేదో మరి యేమిహేతువో శ్రద్ధగల వైద్యులు పరిశోధనలు చేసి కనుగొని వెల్లడింప వేడు చున్నాను.

తేలుకాటుకు--మామిడిచెట్లు పూచినరోజులలో ఉదయమునసే చెట్లుసమీపమునకు పోయి దంతధావన ము చేసుకొనవలయును. వెంటనే చెట్టుయొక్క ఒక్క-వాలుకొమ్మకేసి చూడవలయును. ఆకొమ్మ చేతికి అందు సదిగా నుండవలయును. చూడగానే ఏపువ్వులు కన్ను లబడునో ఆపువ్వులగుత్తి పట్టుకొని గుత్తి కొమ్మనుండి కోయకయే రెండుచేతులతోను నలిపి ఆరసమును రెండు చేతులయొక్క అరచేతులలోపలను, వెలుపలను వ్రేళ్లను వ్రేళ్లసందులను బాగుగా పట్టునట్లు పూసుకోవలయును. ఇంతవరకును ఆపువ్వులగుత్తిగల కొమ్మను వదలివేయ రాదు. అనగా కొమ్మయొక్క పూగుత్తిని పట్టుకొనగానే నలిపివేసి చేతులనిండ ఒక్కసారిగానే ఒక్కనిమిషము లోనే ఆపసరు, లేక రసము పట్టునట్లు రాచుకోవల యును. కొమ్మను వదలిపెట్టి మరల పట్టుకొని నలిపి రాచుకొనగూడదు. ఇంకొకకొమ్మకాని, గుత్తులుగాని అసలే పనికిరాదు. మొదటచూచినగుత్తులే నలపవల యును. దంతధావనము చేసికొని పువ్వుగుత్తులు చూచు వరకును తలవంచుకొనియో, యింకొకదిక్కుకు చూచు చునో యుండవలయునుగాని చెట్టు కేసి (చెట్టువంక) చూడరాదు. ఈలాగు చేతులకు పూసుకొన్న పువ్వు రసముయొక్క మహాత్మ్యము ఏడాది (ఒక్కసంవత్సరము) వరకు నుండును. ఇప్పుడు పునాసచెట్లు దేశమంతటను దొరకుచున్నవిగాన ఆరునెలల కొకసారి యీలాగు చేసి నచో మరియును మంచిది. ఈరీతిగా పసరు పట్టించు కొన్నతరువాత ఇంటికివెళ్లి చేతులు కడిగివేసికోవచ్చును. ఆనాడుమొదలు తేలుకుట్టినవారు వచ్చినయెడల కుట్టిన చోటు అడిగితెలిసికొని, కాలు అయినయెడల తొడ లవద్దనుండి క్రిందికిని, చేయిఅయినయెడల చంకలదగ్గర నుండి క్రిందికిని గట్టిగా పట్టుకొని దిగజార్చవలయును. మెస్మరిజముచేసినట్లు దిగిపోవును. రెండుచేతులతోను (కుట్టినకాలుగాని చెయ్యిగాని) గట్టిగా పట్టుకొని (తనచేతులు) క్రిందికి దిగజార్చవలయును. యక్షిణివలె బాధ తగ్గిపోవును. ఇదికూడచేసి చూడబడినది.

తేలుకాటుకు ఇతరచికిత్సలు—తేలు కుట్టినచోట వేడినీళ్ల ఆవిరి పట్టినయెడల చెమటతో విషము పైకి వచ్చి త్వరలో బాధ ఉపశమించును గనుక ఎక్కువబాధగలవా రికందరికిని ఆవిరిచికిత్స ముందుగా చేయించుట మంచిది. చింతగింజ ముదిరినది, పెద్దది, అనగా పెడలుపుగానుండు నది తెచ్చి దానిపైనిగల బెరడును (పెచ్చు, లేక పెంకు) అరగదీసి తీసివేయవలయును. నీళ్లతో అరగదీయ వచ్చును. బెరడు అంతా అరగదీసివేయవలయును. లోపలిపదార్థమును అనగా చింతగింజలోనిపప్పును తేలు కుట్టినవారు వచ్చినయెడల ఒక్కనీళ్లచుక్కవేసి రాతి మీద కొద్దిగా అరగదీసి, అనగా ఒకటిరెండుచుట్టులు మాత్రము అరగదీసిన ఆగింజకు కొద్దిగా జిగురువచ్చును. ఆగింజను కుట్టినచోట అంటించవలయును. అయిదు, లేక పదినిమిషములలో నిశ్శేషముగా బాధ తగ్గిపోవును. చింతగింజ అని తెలిసినయెడల గురియుండదు గనుక ఆగింజను గుండ్రముగా అరగదీసి మణిరాయివలె చేయ

షెలత్

సబ్బులు

పీటినే మీ రేల
ఉపయోగింపవలె ననుటకు
ముఖ్య కారణములు

1. ఇవి చౌకధరలకు దొరకుటయేగాక చాలకాలమువరకు పనికి వచ్చును.
2. కొలదికాలములోనే మీ వస్త్రముల మురికినిపోగొట్టి శుభ్రపరచును.
3. ఎక్కువ కష్టములేకుండ ఈ సబ్బులు బట్టలమురికిని సులభముగ బోగొట్టును.

షెలత్ సిరావాడుము

కారణమేమనగా

1. బుడకలు పడకుండ ధారాళముగా జారును.
2. సిరాబుడ్డిలో గడ్డకట్టుకొని యెండిపోదు.
3. కలమును బాగుగా సాగనిచ్చును.
4. విస్పుటమైన నీలపురంగులో వ్రాయుచు, కొంతసేటికి నల్లగా ఆరిపోవును.
5. మిక్కిలి చౌక. మనహిందూదేశమున తయారు చేయబడినది.
6. పౌంటెన్ మొదలగు అన్నికలములకు నుపయోగించవచ్చును.

Manufactured by:—

SHELAT Bros,

China Bazar Road, MADRAS.

ఉచిత సమోనాలను పరీక్షించి మీరే తెలిసికొనుడు

కామినియా ఆయిల్ (రిజిస్టర్డు)

తలవెండ్రుకల ఆరోగ్యమునకు

కొన్నిదినములు కామినిగూ తలకూసె వాడినచో మెదడు చల్లగా నుండును. తలవెండ్రుకలు ఊడిపోవు. నానాటికి కురులు పెరుగుచు, అతిమనోహరమైన లావణ్యము చేకూర్చును. సీసా రు. 1-0-0. 3 సీసాలు 2-10-0. పోస్టేజి వేరు.

నమూనాలకు 0-0-6 తపాలబిళ్లను పంపుదుము.

ఆటో దిల్ బహార్ (రిజిష్టర్డు)

అత్తరులలో అగ్రగణ్యమైనది

కొన్ని చుక్కలు చేతిరుమాలుపై వేసికొనినయెడల, చిరకాలము నిలచు చక్కని వాసన నలుగడల వ్యాపించును. ఆటో దిల్ బహారును ప్రాద్దోశమున ఆబాలగోపాలము వాడి ఆనందించు అత్తరు. వెల ¼ ఔన్సు సీసా రు. 1-4-0. పోస్టేజి వేరు.

నమోనాకు 0-2-0 తపాలబిళ్ల పంపుదుము.

ఆటో మస్క్-బహార్ (రిజిష్టర్డు)

హృదయాహ్లాదము గలిగించు కస్తూరివాసనలు దీనినుండి బయలుదేరును. ఈ ఆటో మస్క్-బహారునందు అరుదైన అమూల్యమైన నిజమైనకస్తూరి చేరియున్నది. వెల ¼ ఔన్సు సీసా రు.1-4-0. పోస్టేజివేరు. ఉచితనమోనాకు రు.0-2-0. తపాలబిళ్లలు పంపుదుము.

సోల్ ఏజంట్లు :— **ది ఆంగ్లోయిండియన్ డ్రగ్ అండ్ కెమికల్ కంపెనీ,**

285, జుమ్మా మశీద్, బొంబాయి 2.

రత్నపురుషలేహ్యం

నెలరోజులమందు రు. 2-8-0.

శుక్లమేహము మొదలగు 20 మేహములు క్షీణనొప్పులు, శీఘ్రస్కలనము, నడుము కాళ్లు లాగుట, యిట్టిరోగములను పోగొట్టి వీర్యవృద్ధి, బలము కలుగజేయును.

పటుపలగంధకచూర్ణం

4 తు. రు. 2.

ఏజాతిగజవాయి అయినను, మాన్పి రక్తమును బాగు చేయును. యితర సమస్తచర్మరోగములు, వాతములు, మూత్ర నాళమందలి వ్రణములు, తగ్గించును.

వసంతకుసుమాకరం

1 తు. రు. 16.

అతిమూత్రవ్యాధులు, మధుమేహము, స్త్రీల కుసుమ రోగములు, తగ్గించి రక్తమును బాగుజేయు రాజౌషధము. బంగారము, మంచి ముత్యము, కస్తూరి మొదలగు విలువ అయిన వాటితో తయారుకాబడినది.

శ్రీ పట్టాభిరామ వైద్యశాల,

రాయవరం, తూర్పుగోదావరి జిల్లా.

డాక్టరు వామన్ గోపాల్స్ ఐరోడైజ్డ్ సరసపరిల్లా

రక్తమును చక్కగా శుభ్రపరచును.

మానవ జీవితమునకు స్వచ్ఛమైన రక్తమే ముఖ్యాధారము. అందుకు తగినది ఫరసపరిల్లా ఒక్కటిదే. ఏ కారణము వలనగాని చెడిపోయిన రక్తమును శుభ్రపరచును. టార్పిడ్ లీవర్ డెబిలిటీ, ఎరప్షన్స్, సిఫిలీస్, వాతనొప్పులు, చర్మవ్యాధులు, దుర్బలత్వము, కృశించుట మున్నగు వ్యాధులందిది అమూల్యమైనది. వెల రూ. 1-4-0.

డాక్టరు గౌతమరావు కేరాస్ ఫాస్ఫొరస్ మాత్రలు.

మొదటి అలసట కద్భుతమైన టానిక్. సామాన్యపు నరముల బలహీనత, పుష్టితగ్గుట, పుంస్త్వము నాశమొంట మున్నగు వాటికి అద్వితీయమైనది. వెల రూ. 1-0-0.

దిగువ విలాసమున కూడ దొరకును :—

ఉత్తరములు ఆంగ్లభాషలోనే వ్రాయబడెను.

దామోదర్ & కో., చైనాబజారు, మద్రాసు.

Madras Agents: Damodar & Co., China Bazaar.

మహాత్మునితో హరిజనయాత్ర



1. తిరుపత్తూరులో మహాత్ముడు విక్రమించిన క్రైస్తవులాక్రమము. 2. మహాత్ముని కనుదెప్పవలె కాపాడుచు పరిచర్యలుపుచున్న మీరాబెను కన్య. 3. నిద్ర. 4. భక్తులొసగిన ఫలాదులు విద్యుంతునకు.

1. 'జాతిమతములు హరిజనులకు పరమశత్రువులు' అనిచ్చాటిన యొక చిత్రమునకు మహాత్ముని నిరసనము. 2. సంకటమునకోరిన యొక బాలుని ఫోసుల కోరుట. 3. కుష్ఠురోగముది నిలుచుదోషము. 4. విజయనగరము మహారాజుగారి

వలయును. ఈచికిత్సను వేలకొలదిమందికి చేసినాము. నూటికితొంబదిమందికి గుణమిచ్చినది. చెరుకుబెల్లము ముక్కనుతెచ్చి తేలుకుట్టినవారిని నోటిలో ఆముక్క పెట్టుకొని ఊటను మ్రింగించుచు ఆనోటిలోని ముక్కనే కొంచెము ఉమ్మితడితోనే కుట్టినచోటను రాచుచు (మెల్లగామర్దించుచు) తెల్లావాలు, తలవెండ్రుకలతుక్కు, చెరుకుబెల్లము పొగనేయవలెను. బాగుగా గుణమిచ్చును. అనేకులకు గుణమిచ్చినది.

పశువులకుకరిం(మర్మస్థానము)పుచ్చినందుకు-చిట సట కాయలమొక్క, ప్రేలుడుకాయలమొక్క అనిపిలువ బడు చిన్న ఆకులుగల మొక్క యుండును. దీనికాయలు నీళ్లిలో వేసిన టప్పమనిప్రేలును. పిల్లలు దీనికాయలను నోటిలో పెట్టుకొని ఉమ్మితడి తగులగానే అవి పగిలి చప్పుడైన ఆనందించుచుందురు. ఈమొక్కలఆకులు తెచ్చి కరిం పుచ్చి పురుగులుపట్టిన పశువులయొక్క ముచ్చికలగుంటలో (మెడకిందగుంటలో) ఆపసరు పిండి కొంతపసరు వెన్నుపొడుగునను రాయవలయును. ఇట్లు ఒకటిరెండుపూటలు చేయగానే పురుగులు పడిపోయి పుచ్చుమానిపోవును. ఇదికూడ చేసి చూచినదే. అమోఘమైనగుణము.

మూర్ఛకు— ఈమహామహిమగలమూలికారా జముపేరు తెలియలేదు. ఇదియొకతీగ. దీనిఆకులు కాకర ఆకులవలె నుండునుగాని ఈయాకులకు ప్రతిఆకునకును గూడ ఏడేసిచీలిక లుండును. ఏపుగాపెరిగినకాకరపాదు తీగలంతలావుగా దీనితీగె లుండును. ప్రత్తికాయలంత లేసికాయ లుండును. కాయపైన కొంచెము నూగు ఉం డును. దూరదగొండి నూగువలె ఇదియును శరీరమునకు తగిలిన దురదపెట్టును. కాయలోపల పలుచనిదూది యుండును. ఆదూదిలో గింజ లుండును. ఆగింజలు కంది గింజలంతలేసి యుండును. గింజలరంగు గోధుమలను పోలియుండును. గోధుమగింజల కుండునంతమెరుగు లేక కొంచెము కనుమాసినరంగుగా నుండును. ఈయాకుల రసము మూర్ఛగలవారిముక్కులలో పిండనక్కరలేదు. ఆకులు నలిపి వాసనయైన చూడనక్కరలేదు, ఇంటిలో ఆతీగపాదు, లేక ఆమొక్క, లేక ఆఆకు లుండినచాలును. మూర్ఛయనుపిశాచము పారిపోవును. ఆమొక్కయొక్క లేక ఆకులయొక్క గాలి మూర్ఛగలవారికి సోకిన చా లును, మూర్ఛలు అమోఘముగా నివారణయి ఆరోగ్య భాగ్యము కలుగును. ఈమహామూలికపేరు బొత్తిగా తెలియకుండుట శోచనీయము. ఆయుర్వేదవైద్యులు, పరిశోధనలయం దభిరుచిగల బుద్ధిమంతులు ఈమూలిక పోలికనుబట్టి (పైనిప్రాసినదానినిబట్టి) గ్రహించి ఉప యోగించి చూచి దీనిమహత్వమును వెల్లడిచేసి లోకులకు మహోపకారము చేయుదురుగాక.

మూర్ఛలకుచేకొణిదచెట్టు (క్షీరమోరటి)యొక్క ఆకులు నలిపి ఆపసరు ముక్కులలో పిండినయెడల మూర్ఛరోగము నివారించును. కొద్దినెలలనుండి ఉన్న రోగమైనయెడల ఒకటి రెండుసారులు పిండిన చాలును. ఏళ్లకొద్ది నిలవగా ఉన్నరోగమైనయెడల నాలుగయిదు సారులు చికిత్సచేయవలయును. చేకోణిద చిన్న చెట్టుగా నుండును. ఆకులుచిన్నవి. ఆకులు నలిపితే జిగురుగా నుండును. రసముత్వరగా రాదు. ఈచెట్టులు సామాన్య ముగా చాలమందికి తెలిసియుండును. ఈచికిత్సవల్ల అనేకులకు గుణము కలిగినది.

రక్తపుటొత్తిడి (Blood-pressure)

మండ వెంకట నరసింహారావు, బి. ఎ.

ప్రకృతి జ్ఞానముగూడ విషయముగనే పరిణమించును. ఎప్పుడును తెలియనవసరములేని విషయములుసైతము లోకములో గొన్నియున్నవి. కాక యట్టివిషయములు తెలిసినపిదపనే మానవునకు జెడుగులు సంభవించును. ఈ రక్తపుటొత్తిడియను విషయము గూడ నట్టివానిలో జేరును.

రక్తపుటొత్తిడినిగూర్చి మనశాస్త్రము త్రాత లెరుంగరు. ఎరుంగవలె ననుయత్నమును వారు చేయలేదు. కాని సుమారిరువదివత్సరములనుండి యీ విషయమైన విజ్ఞానము దేశమున వ్యాప్తము గాజొచ్చినది. నాటినుండియు నేతద్విషయకములగు వ్యాధులు మానవ మానసములను గలంచివైచుచున్నవి. కనుక జ్వరము, తలనొప్పి మొదలగువ్యాధుల విజ్ఞాన మెట్లు మానవ సామాన్యమైనదో యట్లే యీవిషయముగూడ గావలయును.

రక్తనాళములలోని రక్తముయొక్క యొత్తిడియే రక్తపుటొత్తిడి యనబడును. గుండెకాయనుండి శుద్ధ రక్తము నాళముల కంపబడుటచేత నీయొత్తిడి గలుగుచున్నది. మనుజుని యారోగ్యమునకు గొంతయొత్తిడి యావశ్యకము. కాని యొకటొత్తిలో గాలి నెక్కువగ పూరించిన నాటొత్తి యెట్లు పగులునో యట్లే రక్తాధికత వల్లగూడ జీవి కాపద గల్గును.

మణికట్టునొద్దను, జేతులమీదను మున మీరక్తపుటొత్తిడిని కనుగొనగలము. దేహోష్ణశాస్త్రపరిశీలనమున నెట్లు శీతోష్ణపరిమాణయంత్రము (Thermometer) వలయునో యట్లే దీనిని బరీక్షించుటకుగూడ నొకయంత్రము గావలయును. నాడీనిదానమున దీని నంతగ గనుగొనలేము. దీనిని బరీక్షించుయంత్రము, యంత్రము నుపయోగించు నైపుణ్యము గలవైద్యుడు నుండిననే కాని దీనియెక్కువతక్కువలు తెలియజాలవు. ఈరక్తపుటొత్తిడిలో నత్యధికము, నత్యల్పము రెండును బ్రమాదములే. నేడు వైద్యశాస్త్రమునం దీవిషయమే యత్యధిక ముఖ్యస్థానము నందియున్నది.

అధికమగు రక్తపుటొత్తిడి మలబంధాతిశయము వల్లను, లోనిరక్తమునందుఁ గల్మషములు చేరియుండుట వల్లను, సారా, కల్లుమొదలగు నసహజపదార్థము లతీతములుగ సేవించుటవల్లను గలుగుచున్నది. క్రోధము, నసూయయు దీనిలో విశేషములు గలిగించును. కావున రక్తపుటొత్తిడివలని రోగములకు దేహమానసములు రెండును నిదానములనుట స్పష్టము.

ఎంతయోకాలమునుండి చికిత్సాసాధ్యములైన రోగములుసైత మేతద్విషయకపరిశోధనానంతరము తేలికగ గుర్తుర్పబడుచున్నవి. దీనినంబంధమగు పరిశోధన వైద్యశాస్త్రమునకంగూడ వింతపరిణామమును గల్గించినది.

అధికమగు నీరక్తపుటొత్తిడివలన గల్గెడిరోగములు నేడు సమాజమునందు విరివిగ వ్యాపించి యల్లకల్లోలము చేయుచున్నవి. కాన నిట్టిజాడ్యములు రాకుండ బ్రాగ్రత్తపడుటయు, నేలోపమువల్ల నేని వచ్చినచో ద్వరగ గుదిర్చికొనగల్గు జ్ఞానశక్తి గల్గుటయు మన

కర్తవ్యావశ్యకము. ఉపవాసము, విశ్రాంతి, సుఖవిరేచనము మొదలగునవి యీజాడ్యప్రవేశము నాటంకపరచును. కనుక మనుజులెల్లపుడును మృష్టాన్నములపైని, అమితమగు ఫలాహారములపైని యాసక్తులు గాక తమ జీవితమునందు యుక్తసమయములలో పైజెప్పబడిన యుపవాసాదినియమము లవలంబించుట సర్వోత్తమము.

మరియొకవిషయము. మజ్జిగయొక్క విలువను మనదేశమింకను గ్రహింపలేదు. ఎందరో జనులు ముఖ్యముగ గ్రామీణులు తమభోజనమ్మునందు మజ్జిగను వాడకుండుట మనము చూచుచున్నాము. రష్యాదేశమున నీమజ్జిగలోని సుగుణములనుగూర్చి దేశదేశప్రచారములో బడియవవంతు మనదేశమున జేయుచో నాయుఃక్షయమునకు హేతువులగువానిలో నొకదానిని నిర్మూలింపజేసిన ట్లగును. కాని పరిస్థితులు భిన్నములు. అట్టి సత్ప్రచారములకు దేశము నేడాభిముఖ్యముచూపు దృష్టిలో లేదు.

మజ్జిగ యుదరములో నిరికియున్న కుళ్లును బాఱదోలి మలబద్ధమును బోగొట్టును. దాన రక్తపుటొత్తిడియొక్క తీక్ష్ణత రూపుమాయును. మరియు సూర్యకిరణప్రసారము, సంతోషస్వాంతము, ప్రాతఃకాలమున వాహ్యాళి, లవణరహితభోజనము నివియన్నియు రక్తపుటొత్తిడివలన గల్గెడి జాడ్యములను నిర్మూలింపజేయును.

ప్రబంధసుందరి—సాదృశ్యమే నిజమైనచో (బాలకవుల కుపయోగపడుటకు చిత్రము)



బాలబోధము

శ్రీ శ్రీ శ్రీ విక్రమదేవవర్మ

(జయపురాధిపతి)

తల్లిదండ్రుల ననవరతంబుఁ బూజ
సలుపుచుం బాలనముసేయవలయుఁజుమ్మి
ఒదిఁగియుండుము పెద్దలయొద్ద నీవు
నడువుమీ విశ్వపిధులను గడవకుండ
సుస్థములుగ నుంచుము మనస్సును దనువును
పనులఁజేయుము యోచించి బాగుగాను
అప్పఁగొను టగుఁజుమ్మి నింద్యమ్మి దలఁప
దానిఁ గొనియెదవేని బితానఁడీర్ప
ఇరువునకుఁ దగునట్లు మందిరముఁ గట్టు
చేయు నిజవృత్తిని దురాశఁ జెందకుండ
దరను దగ్గించి యమ్మకు ధాన్యములను
అర్కజదినంబున శుభ మభ్యంజనంబు
ఇల నిరోధ ముత్తమము నిర్వృతి యధమము
పరుల యీవుల నడ్డగింపకుము నీవు
పెఱల కెఱిఁగింపకుము నీదు విత్తగరిమ
ఇయ్యఁదగుదాని యాచకుం డెఱుఁగుఁగాక
దానధర్మములను జేయఁబూను మెపుడు
ఇతరులకు నిచ్చి పిమ్మటనే భుజింపు
శాస్త్రకథితంబులందు నశ్రద్ధ దగదు
నిక్కముగ నెఱింగినదానినే నుడువుము
అన్యులను వేఁడు టది నైచ్య మగును జుమ్మి
చనెడువఱకు సద్గ్రంథంబులను బఠువుము
పలుకుచుండుము ప్రియవాక్యములనె యెపుడు
కపటమైత్రి యపద్రవకరమునుమ్మి
విషయసక్తుల సంగంబు విడుచు టొప్పు
సజ్జనులమైత్రినే సదా సలుపఁదగును
పొదలనీయకు మెపుడును మదిని వంత
సతత మఖలాధిపతిభక్తియుతుఁడ వగుము.

సృష్ట్యాదికాలము

చివుకుల వెంకటరమణశాస్త్రి

సృష్టి ప్రారంభమై ఎంతకాలమైనది అనునివిషయమును సయుక్తిక ముగ విమర్శింతము. కాలవిధాయక మగుశాస్త్రము జ్యోతిశ్శాస్త్రము (Astronomy). దీని ననుసరించుచు ప్రాచీనోక్తులను కేవలముగా విశ్వసించక ప్రత్యక్షముగా మన కగపడు పరిస్థితులను బట్టియే ఈసృష్ట్యాదికాల నిర్ధారణనుగూర్చి విమర్శింతము:

ఆకాశమందు కాంతివంతములుగ (వెలుగుచున్న) మన కగపడు నవి గ్రహములు, నక్షత్రములు. అందు గ్రహములకుమాత్రము చలన మున్నట్లు మనకు ప్రత్యక్షముగా నగపడుచున్నది. ఆకాశమందలి సూర్యసంచారమార్గమునకు (The sun's path in the heavens) క్రాంతివృత్తమని (Ecliptic) పేరు. ఖగోళమధ్యయం దనగా ఉత్తర దక్షిణధ్రువములకు మధ్యనుండు వృత్తమునకు విషువద్వృత్త (Celestial Equator) మనిపేరు. భూగోళమందును, రెండు ధ్రువములకు మధ్యనున్నదియే భూమధ్యరేఖ (Terrestial Equator). కావున దీని ప్రదేశమందుండువారికి సరిగా నెత్తిమీద అభిముఖముగా ఖగోళ మందు విషువద్వృత్తముండును. ఈ క్రాంతివృత్తము విషువద్వృత్త ములో రెండుస్థానములందుమాత్రమే కలిసియుండి రెండుస్థానము లందు దీనికి 24 భాగలచారములో ఉత్తరముగాను, దక్షిణము గాను ఉండును. అందు కలసినస్థానమునకు మేషాది (First point of Aries) అనిపేరు. ఇచటనుండి 90 భాగల (Degrees)మార ము వరకు క్రాంతివృత్తము, విషువద్వృత్తమున కుత్తరముగా క్రమముగా పెరుగుచుండును. అచట, అనగా పరమక్రాంతి (Obliquity of the Ecliptic) యను 24 భాగలచారములోనున్న స్థానమునకే కట కాది (Cancer) యని పేరు. అచటనుండి క్రమముగా తగ్గుచు 90 భాగలచారములో పూర్తిగ తగ్గి విషువద్వృత్తములో కలియును. దీనికి తులాది (Libra) యనిపేరు. ఇచటనుండి క్రాంతివృత్తము విషువద్వృత్తమునకు దక్షిణముగా నుండును. ఈచారము క్రమముగా 90 భాగలవరకు పెరుగును. దీనికి మకరాది (Capricorn) యని పేరు. ఇచటనుండి క్రమముగా ఆచారము తగ్గును క్రమముగా 90 భాగలచారములో తిరిగి విషువద్వృత్తములో కలియును. ఇదియే మేషాది. ఇదియే క్రాంతివృత్తము. ఇందు సూర్యుడు సంచరించును. ఈసంగతులన్నియు మనకు ప్రత్యక్షముగా నగుపడును. ఎట్లనగా, భూమధ్యరేఖయందలి దేశములో నున్నవాడు ప్రతిదినము మధ్యాహ్న కాలమందు తననీడను పరీక్షించును. మార్చి 20 వ తేదినాడు తన నీడ నేమియు ఉండన ట్లాతడు చూచెను. అందుచే ఆదినమున సూర్యుడు తన నెత్తిమీద నుండెనని తెలిసికొనెను. ఆ దినమునుండి క్రమముగా అతడు తననీడను తనకు దక్షిణముగా క్రమముగా పెరుగు చుండినటుల చూచెను. అందుచే సూర్యుడు తననెత్తిమీదికి ఉత్తర ముగా వెళ్లుచుండెననియు, క్రమముగా ఉత్తరముగా వెళ్లుమార్గ మధిక మగుచున్నదనియు ఆతడు తెలిసికొనెను. ఇట్లు 21 జూన్ వరకు తననీడ ఉత్తరముగా పెరిగి, ఆ దినమునుండి తన నీడను వెనుక పెరిగినట్లుగా ఇప్పుడు తగ్గునున్న ట్లాతడు గనెను. దీనినిబట్టి అటనుండి సూర్యుడు తిరిగి దక్షిణముగ వచ్చుచున్న ట్లాతడు గనిపెట్టెను. ఇట్లు తగ్గుచు, సెప్టెంబరు 23-వ తేదీని తన నీడ లేన ట్లాతడు చూచెను. అందుచే వెనుకటివలె సూర్యుడు తన నెత్తిమీద నుండెనని యాతడు గుర్తించెను. ఇట్లే ఆదినము మొదలు అతడు, తననీడను, తనకుత్తరముగా వచ్చుట చూచి, సూర్యుడు దక్షిణముగా నున్నాడని తెలుసుకొనెను. డిసంబరు 22-వ తేదీ నాడు, వెనుక తననీడ ఎంతదక్షిణముగా నుండెనో అట్లే ఈదినమున అంతఉత్తరముగా తననీడను చూచెను. అటనుండి తననీడను క్రమ ముగా తగ్గుచున్నట్లును, తిరిగి మార్చి 20-వ తేదీనాడు నీడ ఏమియు లేనట్లును ఆతడు చూచెను. దీనినిబట్టి ఆతడు వెనుకచెప్పిన క్రాంతి వృత్తస్వరూపమును, సూర్యసంచారమును గుర్తించెన.

అట్లే, ఇతరదేశములం దున్నవారుగూడ దీనిని గుర్తింపనగును. భూమధ్యరేఖనుండి, తమదేశమున కెంతదూరముండెనో (Latitude) అంతదూరముగ సూర్యు డుండుదినమున వీరికి నీడ శూన్యమగును. తనీడ క్రమముగ ఉత్తరముగా పెరిగినచివరదినమున, అచట చిహ్న ముచేసి, దక్షిణముగా పెరిగినచివరదినమునగూడ నిట్లే చిహ్నముచేసి,

ఈరెండుచిహ్నములమధ్యను, ఒకరేఖ గీచినచో అదియే విషువద్వృత్తమగును. ఇట్లే దీనినిబట్టి వెనుకటివలె అంతయు గుర్తించనగును.

ఇట్టి వృత్తసంపాతమే (Vernal Equinox) ఆరంభస్థానము. అటనుండి క్రమముగా పెరుగుటచేత, సూర్యునికి గతిగలదని ఆతడు గుర్తించెను. ఇట్లు తిరిగి ఆస్థానమునకు వచ్చుదినమునుబట్టి ఆతడు సూర్యు డొకసంవత్సరకాలములో తిరిగి, ఆరంభస్థానములో నగుపడునని తెలుసుకొనెను. ఇట్లే చంద్రుడుమొదలైనగ్రహములను వేధచేసి, వాటికి దినగతులను, వార్షికగతులను పరీక్షించనగును. ఎట్లనగా వేధచే నీదినమున మేషాదినుండి కొంతదూరములో గ్రహము కనబడినది. శేషటిదినమునగూడ నిట్లే వేధ చేయగా మేషాదినుండి గ్రహమువరకు గలదూరము తెలిసెను. ఈరెంటికిమధ్యనున్న దూరము ఆదినమందు ఆగ్రహముచే ఆక్రమించబడినదిగా నతడు గుర్తించెను.

ఈగతులనుబట్టి, వారు చక్రమును చుట్టివచ్చుట కొంతకాలము పట్టునో తెలియనగును. అట్లే ఒకసంవత్సరములో అనగా సూర్యుడు ఆరంభబిందువునుండి తిరిగి ఆబిందువును చేరుకాలములో ఏగ్రహ మెంతదూరము నడచునదియు వేధవలన తెలియనగును. ఇది మనకు ప్రత్యక్షముగా గాన్పించును. ఇట్టిపరీక్షచే ఒకసంవత్సరకాలములో గ్రహముల కింతగతియని గుర్తించనగును.

	రా.	భాగ.	వివ.	విలి.
రవికి	ం	ం	ం	ం
చంద్రునకు	ర	౧౩	ర౬	ర౦
కుజునకు	౬	౧౧	౩ర	౯
బుధునకు	౧	౩ర	ర౫	౧౫
గురుకు	౧	ం	౩౧	౬
శుక్రునకు	ఴ	౧౫	౧౧	౫౩
శనికి	ం	౧౩	౧౩	౫౦

ఇట్లు పరీక్షించుటలో, గ్రహము కొంతకాలము వేగముగను, కొంతకాలము మెల్లగను, నడచుచున్నట్లగపడుచున్నది. ఎప్పుడు భూమికిగాని, ఆకర్షకునకుగాని అతిదూరములో గ్రహముండునో



అప్పుడు గ్రహము మెల్లగ నడచుచున్నట్లును, ఆకర్షకునకు అతిసమీపములో నున్నపుడు శీఘ్రముగ వడచుచున్నట్లును వేధవలన (by observation) మన కగుపడుచున్నది. దీనిని బట్టి గ్రహముల నాకర్షించు విశేషశక్తిగల ఒకానొకదేహవిశేషమున్నదనియు, దాని ఆకర్షణలోనికి హెచ్చుతగ్గులనుబట్టి గ్రహగతి హెచ్చుచు, తగ్గుచు నున్నదనియు కనుగొనవచ్చును. దీనికే మనవారు ఉచ్చ (Apogee) యని పేరిడిరి.

ఈ ఉచ్చకుగూడ కొంతగతియున్నట్లు మనకగుపడుచున్నది. ఎట్లనగా గ్రహము తిరుగుచున్న కక్ష్యావృత్తములో (Orbit) మధ్యబిందువునుండి వేధచేసినపుడు డొకవిధముగను, పార్శ్వబిందువు (ఆకర్షకస్థానము Focus) నుండి వేధచేసినపుడు మరియొకవిధముగను అగుపడుచున్నది. ఇట్లు ప్రతిదినము చూచుచుండగా, నీరెంటికి భేదము కొంతకాలము పెరుగుచును, మరికొంతకాలము తరుగుచును ఉన్నట్లు మన కగుపడుచున్నది. దీనిని నిపుణముగా పరీక్షించినచో, గ్రహము ఉచ్చవద్దనున్నపుడు రెంటికిని అంతరము కనుబడుటలేదు. ఇట్లే నీచ వద్ద గ్రహమున్నపుడును భేద మగుపడుటలేదు. అనగా నీసమయము లందు మధ్యనుంచి వేధచేసినను, పార్శ్వబిందువునుంచి వేధచేసినను ఒక్కే విధముగా గ్రహ మగుపడుచున్నది.

ఇట్లేపరీక్షించినపుడు గ్రహ మగుపడునో, తిరిగి అట్లగుపడు మధ్యకాలముండుటి లేఖానుబట్టి ఈ ఉచ్చకు గతి యున్నట్లు తెలియనగును. అనగా మేషాదినుండి కొంభాగలదూరములో గ్రహమున్నపుడు మధ్యసార్శ్వబిందువులలో నెచటినుండి చూచినను అంతరమగపడుట లేదు. అనగా ఆగ్రహమునొక్క ఉచ్చ (Apogee) గూడ మేషాదినుండి ౯౦ భాగలదూరములో నుండెనని తెలుసుకొంటిమి. తిరిగి రెండవమారు గ్రహము మేషాదినుండి ౯౦.౫ భాగల దూరములో నుండునపు డీయుచ్చస్థాన మగుపడెను. అందుచే గ్రహ మొక పర్యాయము తిరిగివచ్చుకాలములో ఉచ్చ ం.౫ దూరము కదలెనని తెలుసుకొంటిమి. దీనిని బట్టి ఇది సంవత్సరమున కొంతదూరము కదలునదియు, ఇది చక్రమును చుట్టివచ్చుట కొంతకాలము పట్టునదియు తెలియనగును.

ఇట్లే క్రింది విధమైన గతులు, ఉచ్చలకు ౧౦౦ సంవత్సరములలో కావలయును:

రవి	ఉచ్చ	భాగాది	ం	ం	౧౧	౩౬
చంద్ర	,,	,,	౧౦౯	౩౧	౩౦	
కుజ	,,	,,	ం	ం	౬	౭
బుధ	,,	,,	ం	ం	౧౧	౩
గురు	,,	,,	ం	ం	౩౭	ం
శుక్ర	,,	,,	ం	ం	౧౬	౩
శని	,,	,,	ం	ం	౧	౧౦

ఈప్రకారముగానే గ్రహములను ఉత్తరముగాను, దక్షిణముగాను ఆకర్షించుశక్తిగల "పాతలు" (Nodes) గలవని వేధవలన నిర్ధారించిరి. అ పాటలనగా, గ్రహములు కొంతకాలము క్రాంతివృత్తమున కుత్తరముగాను, మరికొంతకాలము దక్షిణముగాను, మరి కొంతకాలము క్రాంతివృత్తమందును నడచుచున్నట్లు మన కగుపడుచున్నది.

క్రాంతివృత్త మెట్లు విషువద్వృత్తముతో రెండుస్థానములందుమాత్రమే కలసియుండి, విరళ్ళీనముగా నున్నదో అట్లే గ్రహా

ములు తిరుగు కక్ష్యావృత్తములు క్రాంతివృత్తములో రెండుస్థానము లందుమాత్రమే కలుసుకొని, తిరస్కృతముగా నున్నట్లు మనకు వేధవలన అగుపడుచున్నది. ఈ రెండువృత్తములు (క్రాంతివృత్తము, గ్రహ కక్ష్యావృత్తము) కలసినస్థానములకే 'పాత' (Nodes) అని పేరు.

వేధవలన గ్రహం మేదినమున క్రాంతివృత్తమందు గనుపించెనో ఆదినమున, ఆగ్రహముతో సమానమైన మేషాదిమారములో దాని పాత యుండును. ఇట్లు గ్రహము తిరిగి అచటికన్న కొంతవెనుక నుండగనే ఆగ్రహము క్రాంతివృత్తమం దగుపడుచుండెను. అందుచే గ్రహము ఒకపర్యాయము చక్రముచుట్టు తిరిగివచ్చుకాలములో, దాని పాత కొంత వెనుకకు నడచినదని తెలియుచున్నది. ఇదియే 'పాత' యొక్క విలోమగతి. ఉదా. మేషాదినుండి ళ భాగలమారములో గ్రహ మున్నపుడు ఇది క్రాంతివృత్తం దగువడెను. తిరిగి ఆ గ్రహమా దానిని దాటిపోయి చక్రమును చుట్టివచ్చి, మేషాదినుండి ౩.౭ భాగల (Degrees) దూరములో నుండగనే ఆది క్రాంతివృత్త మం దగుపడెను. ఇదియె పాతస్థానముగదా! అందుచే నీమధ్యకాల మందు ఆగ్రహముయొక్క పాత ౦.౩ భాగలమారము వెనుకకు నడచినట్లు స్పష్టముగా మన కగుపడుచున్నది. దీనినిబట్టి 'పాత' ఒకసంవత్సరకాలములో నెంతెంత నడచునదియు, చక్రమును మట్టి వచ్చుట కెంతకాలము పట్టునదియు తెలియనగును. ఇట్లన్ని గ్రహముల పాతలకును ౧౦౦ సంవత్సరములకాలములో విలోమగతి ఈక్రిందివిధముగ నుండును:

			రాశి.	భాగ.	లిప్త.	విలి.	పర.
రాహువు లేక చంద్ర పాత	గతి		౪	౧౫	౧౯	౦	౦
కుజ	,,	,,	౦	౦	౦	౫	౩౫
బుధ	,,	,,	౦	౦	౦	౧౪	౫౯
గురు	,,	,,	౦	౦	౨	౫౫	౧౪
శుక్ర	,,	,,	౦	౦	౦	౩౩	౫౫
శని	,,	,,	౦	౦	౦	౧౯	౫౧

ఇదంతయు మనకు ప్రత్యక్షముగా వేధవలన అగుపడుచున్నది.

ఇకను మనకు ప్రకృతమందు విమృశ్యాంశమగు సృష్ట్యాదికాల నిర్ణయమునకుపక్రమించుదము. ఆరంభకాలములో అన్ని గ్రహములు వాటి ఉచ్చములు, పాతలు, అన్నియు ప్రారంభస్థానమగు మేషాది (Vernal Equinox) యం దుండవలయును. అట్లారంభస్థానమం దుండనిచో దానికి ఆరంభస్థాన మను సంజ్ఞ వ్యర్థముగదా!

కొన్నిగ్రహములయొక్క మాత్రమే ఈ ఆరంభస్థానమం దున్నచో అది ఆరంభకాలము గానేరదు. అంతకుపూర్వము ఏవిధమైనగ్రహ ములుగాని, ఉచ్చములుగాని, పాతలుగాని ఏర్పడకయుండి అపుడే ఏర్పడినకాలమే సృష్ట్యాదికాలమన సర్వసిద్ధాంతము. అందుచే, అన్ని గ్రహములు ఉచ్చము, పాతలు, ఒక్కమారు సృష్టింపబడి, ఒక్క చోటనుండి తిరుగుట ప్రారంభించినదనియు, అదియే సృష్ట్యాదికాల మనియు చెప్పక తప్పదు.

ప్రకృతమందుండు గ్రహస్థితినిబట్టియు, వాటిగతులనుబట్టియు వెనుకకు వెళ్లగా, సెప్పము ఈగ్రహ, ఉచ్చ, పాతల కింపరపు సామ్యముగా ఆరంభస్థానమందు స్థితియుండునో అదియే సృష్ట్యాది కాలము. ఇట్లు వెనుకకుపోగా ౧,౯౫,౫౮,౯౫,౦౩౪ సంవత్సరముల క్రిందట, ఇవన్నియు ఆరంభస్థానమగు మేషాదియందుండును. కాన నిదియే సృష్ట్యాదికాలము.

గణితమర్యాదానుసారముగా గ్రహములకు సామ్యకాలము ౪౩,౭౦,౦౦౦ సంవత్సరములు. అనగా ఇంతకాలమున కొకమారు గ్రహములన్నియు ఆరంభస్థానమం దుండును. కాని ఈకాలమునకు ఉచ్చము, పాతలు ఆరంభస్థానమునకు రానేరవని మనకు ప్రకృతము అగుపడుచుండుట గ్రహగతులచే స్పష్టపడుచున్నది. ఈగ్రహములకైనను ఈకాలములోపల సామ్యము గలుగనేరదని దిజ్మాత్రముగా ప్రది ర్శించుచున్నాను.

		కనిగతి	చంద్రగతి	కుజగతి	బుధగతి	గురుగతి	శుక్రగతి	శనిగతి
		రా. భా. లి. వి.	రా. భా. లి. వి.	రా. భా. లి. వి.	రా. భా. లి. వి.	రా. భా. లి. వి.	రా. భా. లి. వి.	రా. భా. లి. వి.
౩౦౦౦	సంవత్సరములకు	౦-౦-౦-౦	౩-౩౬-౦-౦	౮- ౫-౩౦-౦	౩-౧౦-౦-౦	౩-౧౩-౩౦-౦	౧- ౬-౦-౦	౧౦- ౮-౦-౦
౫౦౦౦	,,		౧-౩౦-౦-౦	౮-౧౩-౩౦-౦	౨-౩౫-౦-౦	౬-౧౮-౩౦-౦	౯- ౦-౦-౦	౩-౩౦-౦-౦
౬౦౦౦	,,		౧౧-౧౮-౦-౦	౦-౧౬- ౦-౦	౩- ౦-౦-౦	౧౦-౧౦- ౦-౦	౩-౧౮-౦-౦	౬-౩౮-౦-౦
౧౦,౦౦౦	,,		౩-౧౦-౦-౦	౮-౩౬-౮౦-౦	౧౧-౩౦-౦-౦	౧- ౬-౮౦-౦	౬- ౦-౦-౦	౩-౧౦-౦-౦

సూర్యుడుమాత్రము సంవత్సరమున కొకమారు ఆరంభస్థాన మునకు వచ్చును. గ్రహములకు పైనచూపినవిధముగా ౪౩,౭౦,౦౦౦ సంవత్సరములలోపల భిన్నమగుగతు లుండుటేగాని, ఏకరీతిగల గతి యుండి అన్నియు ఆరంభస్థానమునకు రానేరవు. ౪౩,౭౦,౦౦౦ సంవ త్సరములకాలమునకు గ్రహములన్నియు ఆరంభస్థానమునకు రాగలవు. కాన మందోచ్చలు ఈకాలములో రావేవు. ఈకాలములో వాటి గతి ఈక్రిందరాశి. భాగ. లిప్త. విలిప్తలలో కనపర్చబడుచున్నది.

రవి ఉచ్చ	౪-౧౯-౧౯-౧౨	చంద్రోచ్చగతి	౦-౦-౦-౦
కుజ ,,	౨-౧౩-౨౬-౨౪	కుజ పాతగతి	౨-౧౭- ౨-౨౪
బుధ ,,	౪-౧౨-౨౪-౪౮	బుధ ,,	౫-౨౫-౪౦-౪౮
గురు ,,	౧౦-౨౪- ౦- ౦	గురు ,,	౨- ౨-౩౪-౨౪
శుక్ర ,,	౬-౧౨-౩౬- ౦	శుక్ర ,,	౧౦-౨౫- ౪-౪౮
శని ,,	౦-౧౪- ౨-౨౪	శని ,,	౭-౨౮-౧౯-౧౨

ఇవి ప్రకృతమందు మన కగుపడు గతులచేత సాధింప బడినవి.

చంద్రపాత or రాహుగతి ౦- ౦- ౦- ౦

కావున ౪౩,౨౦,౦౦౦ సంవత్సరములకాలములో గ్రహము లన్నియు ఆరంభస్థానమగు మేషాదిలోనికి వచ్చినవనుట ఉచ్చలు, పాతలు, ఆరంభస్థానమునకు రాజాలవందున ఈకాలము సృష్ట్యాదికాలము గానేరదు. ఈగ్రహములగతి సామ్యకాలమునకే (ఆరంభస్థానమునకు అన్నిగ్రహములు చేరుకాలమునకు) ప్రాచీనులు గూఢముగ "మహాయుగ" మని పేరిడిరి. వారియాశయ మిదియై యుండునోపు!

ఇట్లే ఉచ్చ, పాతలు, గ్రహములు అన్నియు ౪౩,౦౦,౦౦,౦౦౦ సంవత్సరములకాలములో ఆరంభస్థానమునకు చేరును. ఈలోపల చేరజాలవు. ఇందుకు ప్రకృతమందు మన కగుపడుగతియే తార్కాణము.

ఇట్టికాలమునకే ప్రాచీనులు 'కల్ప' మని పేరుపెట్టిరి. ఇదియే దీనికి హేతువుకాబోలు!

కావున ప్రకృతమందలి గ్రహస్థితిని, వాటిగతులనుబట్టి ఈగ్రహములు, ఉచ్చలు, పాతలు, ఇవన్నియు ఆరంభస్థానమునకు చేరుకాలమును వెనుకకు శోధించగా ఇప్పటికి రమారమి ౧౯౫,౫౮,౨౫,౦౩౪ సంవత్సరములక్రిందట అయియుండునని పైవిధముగావిమర్శింపనగును.



ఆలయములో

—కొత్తపల్లి సుబ్రహ్మణ్యము, కాకినాడ.

1. ఖూబాల్లఘుల పురుషోత్తంగారు. 2. సూర్యనారాయణ సోదరకవులు. 3. కవిసింహ, పోతూరి కాశీపతిగారు
(ఖారి భర్మపత్నిరయు) 4. పోతూరి చిదంబరంగారు. 5. ఆంజనేయ అవధూత బ్రహ్మానందస్వామిగారు.



1. దంటు నాగేశ్వరరావుగారు. 2. మంగళగిరి రాఘవదాసుగారు. 3. కొమ్మూరి బాలబ్రహ్మానందదాసుగారు.
4. ముదునూరి వేంకటకృష్ణరావుగారు. 5. బొల్ల వెంకటసుబ్బారావుగారు.

శ్రీ కృష్ణజననము

మాడభూషి మతం వెంకటాచార్యులు, బి. ఏ.

[శ్రీ విష్ణుచిత్తులు ద్రావిడమునఁ బ్రసాదించిన "కణ్ణపుడంగళ్" అను ప్రారంభముగల పాశురములు: ద్రవిడదివ్యప్రబంధములోనిది.]

వన్నెమాడువులను వరలు గోష్ఠిపురాన
వెన్నఁ డుద్భవింపఁ జెన్నుమీఱఁ
జమురు సున్ని గొని వసంతంబు లాడంగఁ
బంకమయ్యెఁ గృష్ణు ప్రాంగణంబు.

పరువులెత్తువారుఁ, బడువారు, ముదమారఁ
బెనఁగువారు, నేఁడి బిడ్డఁడనుచు
నెమకువారు, వాయిదము నొట్టఁబాడువా
రాడువారు నైరి యాలపల్లె.

ఇడుమవాసి చెల్వ మెసఁగ బిడ్డఁడువుట్టఁ
జూడఁబోవువారుఁ, జూచి మరలు
వారు, వీనిసాటి రా రెవ్వ, రితఁడు శ్రీ
వణసతి, జగమేలు నన్నెడివారె.

ఉట్లుఁ దెచ్చి ముంగి నురలించి యాడువార్,
పాలు పెఱుఁగు నేయి పంచువారు,
నెత్తికురు లిడంగ నెఱసి నాట్యము తెల్వి
కూలినట్టి రయిరి గొల్ల లచట.

గట్టిత్రాటియుట్లుఁ, గఱకైన గొడ్డండ్లు,
మొగలిసెజ్జ దండమును, చెలంగ
మొల్లపూవుదంతముల గొల్ల లపుడు "నె
య్యాడ*" లాటలాడి రాలపల్లె.

కాలుకేలు నిమిరి గంగాళపున్నీటఁ
జక్క- నార్చి చిన్నిచాయపసపు
నాల్క-గీచినట్టి నాతికి వా సూప
బిడ్డనోటఁ గాంచె విశ్వ మామె.

విశ్వ మట్లు గాంచు వెల్ఁగుక సఖులెల్ల
గొల్లబిడ్డ గాఁడు, గొప్పదైవ
మఖిలసుగుణశీలుఁ డగు మేటిబాలుండు,
మాయకాఁ డటంచు మలయువారె.

పదిదినములు గడవఁ బిదపరెండవనాఁడు
అన్నిదిక్కు-లను జయధ్వజంబు
నిలిపి కొండతాల్పునేర్పుకానినిఁ గేలఁ
గొనుచు సంతసిలిరి గొల్లలెల్ల.

పండఁబెట్టఁ దొట్ల పగులఁదన్నును, జంక
నెత్తుకొన్న నొడలనెల్ల విఱుచుఁ
జిక్కఁబట్టి యొమ్మి నేర్పఁ గడ్పునఁ బాఱు
నోర్వ కలసిపోతి నువిదలార.

వరిపయిరులమళ్ల వరగోష్ఠిపురమందు
సామి యవతరించుచందమెల్ల
వెలయఁజెప్ప విప్రవిష్ణుచిత్తుల పాట
లివి పఠించువారి కెడరు లేదు.

---

* నెయ్యాడల్ - ద్రవిడము- గొల్లల క్రీడావిశేషము.

మనుస్మృతి–వేదాధారము

జటావల్లభుల పురుషోత్తము, బి. ఏ.

ప్రస్తుతము ౨౬౯౪ అనుష్టుప్ఛందఃశ్లోకములతో నొప్పుచున్న మనుస్మృతిని మనువు వ్రాయలేదనునంశము మనుస్మృతిని బట్టియే స్పష్టమగుచున్నది. అందలి ప్రథమాధ్యాయమున నీక్రిందిగాథ కలదు.

"మునులు మనువునొద్దకేగి వర్ణాశ్రమధర్మములను తెలుపవలసిన దని కోరిరి. మనువు వారికి సృష్టిక్రమమునకు సంబంధించిన కొన్ని యంశములను దెలిపి నే నిదివఱలో భృగువునకు వర్ణాశ్రమధర్మములను చెప్పియుంటిని. ఆతడు వానిని మీ కిపుడు తెలుపగలడు.' అని చెప్పెను. అంత భృగువు మనువు తన కుపదేశించినవిధముగ వర్ణాశ్రమధర్మముల నుపదేశించెను."

ప్రథమాధ్యాయములోని ౬౦-వ శ్లోకముచివఱను భృగుని మాటలు ప్రారంభమగుచున్నవి. అంతవఱకునుగలగాథను గ్రంథస్థము చేసినవారెవరో మనకు తెలియదు. భృగువు సరిగ మనువు చెప్పిన యక్షరములతోనే ధర్మములను చెప్పియున్ననుగూడ మొదటి యరువది శ్లోకములకును మనువు కర్తకాడనియు, నొక యజ్ఞాతకవియే కర్తయనియు చెప్పవలసియున్నది. కాని భృగువుచెప్పినధర్మములు మనువుమాటలలో లేవని స్పష్టముగ తెలియుచున్నది. ఏమన ననేక స్థలములలో 'మనురబ్రవీత్' అని భృగువు చెప్పుచున్నాడు. ఒక్కచో భృగుని స్వీయాభిప్రాయముగూడ చెప్పబడినది. (౩ అ. ౧౬ శ్లో.) మఱియు నప్పుడప్పుడు మునులు భృగువును ప్రశ్నించుచుండుటయు, భృగు వందులకు సమాధానముచెప్పుటయు గాన్పించుచున్నది. మునులు వేయబోవుప్రశ్నలను గూడ మనువే వచించెనని చెప్పుటకు వీలులేదు గదా! ఈయంశములనుజూడ భృగువు మనువుచేసిన ధర్మోపదేశము యొక్క సారమును తనమాటలతో కుదించిగాని పెంచిగాని మునులకు చెప్పెనని తేలుచున్నది. కొన్నిచోట్ల మనువు చెప్పినమాటలే యుండిన నుండవచ్చును. మొత్తముపైన మనువుచేసిన ధర్మోపదేశమును స్మరించి భృగువు తాను స్వయముగ మునులకు వాని నుపదేశించినాడు. కావున భృగువు మునులకొదుటి మనుస్మరణను లేకమనుస్మృతిని వేసినాడని చెప్పవలెను. ఈమనుస్మృతి ప్రస్తుతమనుస్మృతిప్రథమాధ్యాయములోని ౬౧-వ శ్లోకమునుండి ప్రారంభమగుచున్నది. గ్రంథాంతము వఱకును గూడ మనుస్మృతియే యున్నది.

అట్లగుటలో మొదటి యరువదిశ్లోకములలోను నచ్చటచ్చట గాన్పించు సృష్టిక్రమాదికొన్నిరహస్యములు మనుప్రోక్తము లని యందు చెప్పబడినదికదా. అవిగూడ మిగిలినగ్రంథ భాగముతో సమానముగనే ప్రమాణములా కావా యనుప్రశ్న యుదయించును. ఈ యరువదిశ్లోకములును వ్రాసిన యజ్ఞాతకవి తనవాటికి దేశములో వ్యాపించియున్న మనుప్రోక్తము లని నమ్మబడుచుండిన యీరహస్యములను తనమాటలతో నింపి వ్రాసియున్నాడని మన మూహింపవలెను. అంతకుపూర్వమే భృగుప్రోక్తములైన మనుధర్మములు ప్రజలలో పఠనపాఠనములలో నుండియున్నవనియు నీ యజ్ఞాతకవి రచించిన సృష్టిరహస్యాదివిశేషణములతోను పైన పేర్కొనబడిన గాథతోను గూడుకొనిన యరువదిశ్లోకములును భృగుప్రోక్తగ్రంథమునకు చక్కని యుపోద్ఘాతముగ నేర్పడినవనియు, నందుచే వానికి మనుస్మృతితో నవినాభావసంబంధ మేర్పడినదనియు చెప్పవలసియున్నది

మనుప్రోక్తవిషయమును స్మరించి వ్రాయబడినది కావున దీనికి మనుస్మృతి యను నామము గల్గినదని యిదివఱలో చెప్పియున్నాను. నారదుడు వ్రాసినది నారదస్మృతి యనియు, పరాశరుడు వ్రాసినది పరాశరస్మృతియనియు నీవిధముగ స్మృతులకన్నిటికిని వాని కర్తల నామములు గన్పట్టుచుండ మనుస్మృతికి మాత్ర మట్లేల యుండదని కొందఱు ప్రశ్నింపవచ్చును. ఇందులకు రెండు సమాధానములు: (౧) నారదాదిస్మృతు లాయా ఋషులచే ప్రోక్తములైన ధర్మములను తెలుపుచున్నవనియే మన ప్రాచీనులు చెప్పినారు కాని వారు వానిని లిఖించినారని చెప్పలేదు. (౨) మనుస్మృతి యన్నిటికంటెను ప్రాచీనతమమగుటచే మిగిలిన స్మృతులు వ్రాయబడుకాలమునకు స్మృతికర్తయు ధర్మశాస్త్రగ్రంథమను నర్థమున రూఢియై కొందఱు ఋషులు వ్రాసిన ధర్మశాస్త్రమను లాయాఋషుల నామాంకితములైన స్మృతులుగ తెలియబడుచు వచ్చినవి.

స్మృతులలో వేదములయర్థము స్మరింపబడుటచేతనే వాని కట్టినామము గల్గినదని (ప్రతిపత్తి మునయః స్మరంతి చ తథాస్మృతిం) చిరకాలమునుండి మనవారు చెప్పుచున్నారు గదా. మనుస్మృతియను గ్రంథములో మనువను నాతనిమాటలు స్మరింపబడి నవేకాని వేదము స్మరింపబడినదని చెప్పుటకు వీలు లేదుకదా. కావున ప్రాచీనసంప్రదాయము ననుసరించి ప్రస్తుతమనుస్మృతి నిజమను స్మృతి కాకనేపోవునుగదా యని కొంచెము వాదింపవచ్చును. ఇందులకు నేను చెప్పబోవు సమాధానము కొండఱ కాశ్చర్యమును గల్గింపవచ్చును. కాని వారు కొంచె మోపికతో వినవలసియున్నది.

మనువును స్మరించుట యనగా వేదమును స్మరించుటయే యని యర్థము. మనువు ఋషిగ గలిగి ధర్మప్రతిపాదకమైన కొంత వేద భాగ మొకప్పు డుండెడిది. ఆభాగములో మానవులు నడచుకొన వలసినవిధానము సవివరముగ వర్ణింపబడియుండెను. ఆవేదభాగమును స్మరించి భృగువు స్మృతిని ప్రవచనపిమ్మట ప్రజలకు దురవగాహముగ నుండిన యావేదభాగము లుప్తమై యీస్మృతియే మిగిలినది. ఆవేద భాగము లుప్తమగుటకు మఱొకహేతు వది యేయజ్ఞయాగాదుల లోను పఠింపవలసినది కాకుండుటయే యని చెప్పవచ్చెను. అందు వర్ణింపబడిన ప్రవర్తనవిధానమే ముఖ్యముగుటచేతను నదియంతయు నవీనసంస్కృతములో స్పష్టముగ గన్పట్టుచుండుటచే నాదివైదిక రూపములోనే దానిని చగువవలె ననుపట్టుదల ప్రజలకు లేకుండెను. విషయములోనేకాక కొంతవఱకు భాషలోకూడ ప్రస్తుతమనుస్మృతి యావేదభాగమునే పోలియుండుటచేతనే ప్రజ్ఞ కీ స్మృతియుండగ దానియవసరము గాన్పింపదాయెను. వేదవాఙ్మయములో భాగముగ నుండినపుడుకూడ నిది యనుష్టుప్ఛందములోనే యుండియుండ వచ్చును; ఋగ్వేదములోకూడ ననుష్టుప్ఛందము చాలసూక్తములలో వాడబడియున్నదిగదా! ఈవిధమున నక్కరములలోకూడ భేదము లేకుండ వైదికభాగములు స్మృతులలో గన్పట్టుట యసాధారణవిషయము కాదు. గౌతమధర్మసూత్రములలోని ఒకటవ అధ్యాయమంతయు సామవిధానబ్రాహ్మణములోనున్న దేకదా! ఆర్ష ప్రయోగములు లౌకిక ప్రయోగములుగ మారుటయను స్వల్పపరివర్తనముతోనే యావేదభాగ ములో కొంత ప్రస్తుతమనుస్మృతిలో నిలచియుండవచ్చును. ఆర్ష ప్రయోగములు లౌకికప్రయోగములుగ మారుట యనునది చాలధర్మ శాస్త్రగ్రంథముల చరిత్రములలో గన్పట్టుచున్నది. ఆపస్తంబధర్మ సూత్రములకంటె ప్రాచీనమైన గౌతమధర్మసూత్రములలో నార్ష ప్రయోగములు తక్కువగ నుండుటకారణ మాగ్రంథములోనియార్ష ప్రయోగములు తరువాతికాలములో నవీనవ్యాకరణము ననుసరించి పరిష్కరింపబడుటయే యని పాశ్చాత్యపండితులందఱు నంగీకరించియే యున్నారు. అన్నిటికంటెను చెక్కుడు పఠనపాఠములలో నుండిన మానవధర్మశాస్త్రములో నిట్టిసంస్కరణములు జరిగినవని చెప్పుటలో నాశ్చర్యమేమియులదు! కొన్నివేదభాగములే ప్రస్తుతమనుస్మృతిలో నిలచియున్నవను సిద్ధాంతమును ప్రతిఘటించు కొన్ని యుక్తులకు సైతము సమాధానము లీయబడగానిక నా వేదభాగము లెట్లు వైదిక స్వరరహితమైన వనుప్రశ్న రావచ్చును. అందులకు సమాధానముకూడ వీనికి యజ్ఞకర్మలలో వినియోగము లేకుండుటయే యని చెప్పవలెను. మంత్రభాగమే యజ్ఞములలో పఠింపబడిన దగుటచే నదియే స్వరయుక్తముగ నేటివరకును కాపాడబడినది. యజుర్వేదమునకు సంబంధించిన బ్రాహ్మణములును, తైత్తిరీయశాఖకు చెందినయుపనిషత్తులును దక్క మఱే యితరవైదికవాఙ్మయమునుగూడ నేడు స్వరయుక్తముగ లేదు. వానిస్థితియే యిట్లుండ యజ్ఞకర్మలలో వినియోగము లేకుండుటతోబాటు భాషావిషయకముగ పరిణామమునకు లోనైన పైనపేర్కొనబడిన వేదభాగములమాట చెప్పుట కేమున్నది?

మనువు ఋషిగగలిగి ప్రస్తుతమనుస్మృతి కాధారమైన వేదభాగ మొకప్పు డుండెడిదనుట కార్యవాఙ్మయములో నాంతరంగిక సాక్ష్యము లేవైన కలవా యను నంశము విచారింపవలసి యున్నది. అట్టిసాక్ష్యి మొకటి ప్రస్తుత మనుస్మృతిలోనే యున్నది. సృష్టిస్థితి దిలో పరమేశ్వరుడు మనువునకు ధర్మశాస్త్రము నొకదానిని చెప్పె ననని మనుస్మృతిలో నున్నది.

ఇదం శాస్త్రంతు కృత్వాసౌ మామేవ స్వయమాదితః,
విధివద్గ్రాహయామాస మరీచ్యాదీం స్త్వహంమునీన్.

—౧ అ. ౫౮ శ్లో.

ప్రతికల్పారంభమునందును వేదములు పరమేశ్వరుని ముఖము నుండి ఋషులకు వినబడుచుండునని శాస్త్రములు చెప్పుచున్నవిగదా! అట్లు కల్పారంభమున వేదమును వినినవారిలో మను వొకడని పై శ్లోకము చెప్పుచున్నది. ఆ శ్లోకములో శాస్త్రమును భగవంతుడు మనువునకు చెప్పిన ట్లున్నదేకాని వేదమును చెప్పినట్లు లేదేయని కొంద ఱనవచ్చును. కాని శాస్త్రమనుపదము వేదమనునర్థమున కూడ వాడబడుటకలదని 'తస్మాచ్ఛాస్త్రం ప్రమాణంతే' యను గీతావాక్యము మున్నగువానిని వినినవారికెల్ల తెలియగలదు. అంతియేకాక సృష్టిస్థితి దిలో మనువునకు భగవంతుడు తెల్పినది వేదేతర మెన్నటికిని కాజాలదు. అట్లనుచో వేదమొకటె ప్రాచీనమైన వాఙ్మయ మండెడిదని యంగీకరింపవలసివచ్చును. అ ట్లంగీకరించుట ప్రాచీనార్యమతమునకే కాక నవీనపండితుల సిద్ధాంతమునకుకూడ వ్యతిరేకమే.

కావున మనువునకు భగవంతుడు తెల్పినది వేదమే యని చెప్పవలసి యున్నది. కల్పారంభమునందు ప్రతిఋషికినిగూడ నన్ని వేదములను వినబడక యొక్కొక్కని కొక్కొక్కభాగమే వినబడినట్లును తరువాత నివియన్నియు కలిసి వేదమునుపేరుతో వ్యవహరింపబడినట్లును తెలియుచున్నది. ఎవని కేభాగము వినబడినదో యాత డాభాగ మునకు ఋషి. మనువునకు వినబడినభాగమున కాతడు ఋషి యగుటయు, వానికి వినబడినభాగమున కంతకును గలిపి మనుసంహిత యను పేరు గల్గుటయు నిట్లు సిద్ధించినవి.

ఆదిలో వేదమంతయు నందఱు ఋషులకును పూర్ణముగ వినబడకుండుటచేకాక యందఱకును వారివారిభాగము లాపర్యాయము వినబడలేదనికూడ చెప్పవలసియున్నది. ఈసిద్ధాంతముకూడ నార్యమతమునకుగాని, నవీనపండితులసిద్ధాంతమునకుగాని విరుద్ధముగ లేదు. ఇట్లు వేదమును వినినవారిలో ప్రథములలో మనువొకడని మను స్మృతినిబట్టియే తెలియుచున్నది.

తప స్తప్త్వా సృజద్యంతు స స్వయం పురుషో విరాట్,
తంమాం విత్తాస్య సర్గస్య స్రష్టారం ద్విజసత్తమాః.

అహం ప్రజా స్సిసృక్షు స్తు తప స్తప్త్వా సుదుశ్చరమ్,
పతీన్ ప్రజానా మసృజం మహర్షీ నాదితో దశ.

(౧ అ. 33, 35 శ్లో. లు)

ఇతరవేదద్రష్టలు జన్మించుటకు పూర్వమే మనువు జన్మించెనని యీశ్లోకములవలన తెలియుచున్నది. మను వంటతీకంటెను పూర్వు డనువిషయము వేదమునుండికూడ తెలియుచున్నది. అందును ప్రాచీనతమమని నమ్మబడుచున్న ఋగ్వేదములోగూడ నిట్లే చెప్పబడియున్నది. ప్రథమమండలములోని యెనుబదవసూక్తములోని పదునారవఋక్కులో మను వంపఱకును పితయని చెప్పబడినది.

'యా మగర్వామనుష్పితా దగ్ధ్యక్ ధియ మన్తత.'

తైత్తిరీయసంహితలోగూడ ప్రజలందఱును మనుసంతతివారే యనిచెప్పబడినది

'మానవ్యోహి ప్రజాః.' (౫-౧-౫-౬)

మనుస్మృతిలో చెప్పబడిన మనువృత్తాంతము సత్యమైనదే యని యీవిధముగ వేదములు స్రువపఱచుచున్నవి. మనువునకు కొన్ని వేదమంత్రములు వినబడిన వనునంశములోగూడ వేదములు మనుస్మృతిని బలపఱచుచున్నవి. ఋగ్వేదములోని (౮-౩౦) యొక సూక్తమునకు మనువు ఋషియని నేఁడు మనకు తెలియుచునే యున్నదిగదా! ఇంకను అనేకమంత్రములకు మనువు ఋషి యనియు, నాతడు తాను దర్శించిన యొక్కొక్క వేదభాగము నొక్కొక్కరికి చెప్పచుండెనివాడనియు వేదమునుబట్టియే తెలియుచున్నది. ఈసందర్భమున నీక్రింది వేదవాక్యములు గమనింపదగినవి:

"మనుః పుత్రేభ్యో దాయం వ్యభజ త్స నాభానేదిష్ఠం బ్రహ్మచర్యం వసన్తం నిరభజ త్స ఆగచ్ఛ తోఽబ్రవీ త్కథా మా నిరభాగితి నత్వా నిరభాక్ష మిత్యబ్రవీ దంగిరస ఇమే సత్ర మాసతే తే సువర్గం లోకం నప్రజానన్తి తేభ్య ఇమం బ్రాహ్మణం బ్రూహి తే సువర్గం లోకం యన్తో య ఏషాం పశవ స్తాగ్ స్తే దాస్యన్తీతి తదేభ్యోఽబ్రవీ త్తే సువర్గం లోకం యన్తో య ఏషాం పశవ ఆసన్ తా నస్మాఅదదుః." —తై. సం 3-౧-౯-౪, ౫.

అర్థము:—మనువు తన యాస్తిని పుత్రులకు పంచి యిచ్చెను. కాని వేదాధ్యయనము చేయుచున్న నాభానేదిష్ఠుడను పుత్రునికి మాత్రము భాగ మీయలేదు. ఆపుత్రుడు వచ్చి యేహేతువుచేనన్ను భాగరహితునిగ చేసినావని తండ్రి నడిగెను. అంత తండ్రి 'నేను నిన్ను భాగరహితునిగ చేయలేదు. నీకు భాగమువచ్చు మపాయము చెప్పెదను వినుము. అంగిరసులు మున్నగు ఋషులు సత్రయాగము చేయుచున్నారు. వారు స్వర్గప్రాప్తిసాధనము నెఱుగకున్నారు. నీవు చనుచుండి యున్న యీబ్రాహ్మణమును వారికి చెప్పుము. అట్లు చేసినవారు స్వర్గమును పొందగలరు. నీకు వారు యాగముచేయుగా మిగిలిన పశువుల నీయగలరు. ఇదియే నీకు భాగప్రాప్త్యుపాయము.' అని చెప్పెను. ఇట్లుపదేశింపబడిన కుమారు డాబ్రాహ్మణము నంగిరసులకు చెప్పెను. అంత వారినుండి యవశిష్టములైన పశువులను పొందెను.

ఈగాథనుబట్టి మనువు తనకుమారున కెవ్వరును నెఱుగని యొక వేదభాగమును బోధించెనని తెలియుచున్నది. ఇదేవిధముగ నన్నీకుల కన్నేవేదభాగముల నాతడు బోధించియుండవలెను. ఏమన: మనువు చాల వేదభాగములను చెప్పెనని వేదమునుండియే తెలియుచున్నది.

"యదైవ కించ మనురవద త్తద్భేషజం"

—తై. సం. ౫-౨-౧౦-౭.

[అర్థము:—మనువేదిచెప్పిన దది యౌషధము.]

మను వేదిచెప్పినది మంచిదని యావలసినంతగ్రంథము గాని, యున్నదానిలో నంత ప్రాశస్త్యముగాని ప్రస్తుతవేదములో మనకు గోచరమగుట లేదు. పైన చెప్పబడిన విధమున వేదభాగములను మను వెందఱితో యుపదేశించియుండవలెనని యీవిధముగ తేలుచున్నది. ఇంతియే కాదు. ఈవిధముగ మనువుచే నుపదేశింపబడిన వారిలో భృగు వొకఁడనియు, మనువుచే నితరులకు ప్రసాదింపబడిన వేదభాగములలో వర్ణాశ్రమధర్మప్రతిపాదకమగునది యొకటనియు మనుస్మృతినిబట్టి తెలియుచున్న రెండంశములకును గూడ వేదములలో బలీయములగు సాక్ష్యములు గన్పట్టుచున్నవి.

మనువు భృగువునకు దేనినో యుపదేశించినాడని మనుస్మృతి చెప్పుచున్నదానికి వైదికాధారమేమియో ముందుగ మాతము. ఋగ్వేదము (౭ మం. ౫సూ. 3 ఋ) లో మనువు అగ్నిని సృష్టించెనని యున్నది. ఋగ్వేదములోనే (౧-౫౮-౬) భృగువు లగ్నిని మానవుల నమము కు తీసికొనివచ్చినారని చెప్పబడినది. మనువు కనిపెట్టిన యొకపదార్థమును లోకములో వ్యాపింపజేసినవారు భృగువులని యిందువలన తెలియుచున్నది. దీనింబట్టియే మనువునకును భృగువుల కును గురుశిష్యసంబంధ మున్నట్లు స్పష్టమగుచున్నది. భృగువంశీయు లాదిలో మనువునుండి యొకవేదభాగమును గ్రహించిరని దీనింబట్టి చెప్పుటకు వీలుగలుగుచున్నది. ఆమనుసంహిత యాభృగువంశమువారిలోనే

యొక్కడుపలనపాఠములలో నుండుటచే దానిరహస్యమును వివంశ ములోనివాడేయను నొక డర్వాచీనకాలమున తన స్వీయవాక్యములతో చెప్పుటచే నది మనుస్మృతి యయ్యెను. ఒక్కొకవంశమువారియధీన మున నొక్కొకవేదభాగ ముండుట యమనది యందఱు నెఱిగినవిష యమే. ఋగ్వేదములోని రెండుమొద లేడువఱకునుగల మండలము లకు గోత్రమండలము (Family Books) లని పాశ్చాత్యులు పేరు పెట్టియేయున్నారు. ఈవిధముగ చూడ భృగువంశములోనివాడను నొకభృగు వర్వాచీనకాలమున, ననగా వేదేతరవాఙ్మయ ముదయించు టకు పూర్వ మీమన్వృతిని ప్రాసెనను సర్వవిధములచేతను సంభవ ముగనే గన్పట్టుచున్నది.

మనువు బుషిగ గల యొకవైదికభాగము వర్ణాశ్రమధర్మప్రతి పాదకముగ నుండెనని స్థిరపఱుపబడినపిమ్మటనే కాదా యీయూహ చెల్లుట యను నొకపూర్వపక్షము సహజముగ వచ్చును. కావున కొన్ని వేదమంత్రములకు మనువు బుషియని యిదివఱలో బుజువు చేయబడినదానికి తోడుగ నిపుడు ఆట్టి వేదమంత్రములలో కొన్ని వర్ణాశ్రమధర్మప్రతిపాదకములని బుజువుచేయుచున్నాను.

వర్ణాశ్రమధర్మము లనగా మానవులు ప్రవర్తించుకొనవలసిన విధానమును తెల్పు ధర్మములని చెప్పవచ్చును. ఇట్టి విధానము నొక దానిని మనువు ప్రజల కిచ్చియున్నాడని ఋగ్వేదములో నున్నది.

"మానః పథఃపిత్र్యా న్మానవా దధిమూరం మైత్రపరావతః."

—ఋగ్. సం. ౮-౩౦-౩

[అర్థము:—మూఢుడైన మనువు మా కేర్పఱిచిన మార్గము నుండి మమ్ము దూరముగ కొంపోపము]

ప్రజ లేరీతిగ వఱచుకొనవలెనో తెల్పు మనుధర్మశాస్త్ర మొకటి యీఋక్కుచ్చరింపబడుటకు పూర్వమే యార్యావర్తమున నుండినదనునంశము దీనినుండి స్పష్టమగుచున్నది. మఱియు నా మను నిర్దిష్టధర్మగ్రంథము చాల ప్రశస్తమైనట్లుకూడ నిందువలన తెలియు చున్నది. ప్రస్తుతము మనకు లభ్యముగ నున్న వేదములలో నెచ్చటను గూడ నట్టిగ్రంథము గన్పట్టుటలేదు. కాన నావేదభాగము లుప్తమైన దని చెప్పవలసియున్నది. అది యేవిధముగ లుప్తమైనదో యిదివఱ లోనే చెప్పియున్నాను.

మనుస్మృతి కాధారమై వర్ణాశ్రమధర్మప్రతిపాదకమైన వేదభాగ మొకప్పు డుండెనని చెప్పుటకు గలహేతువులు పైనవివరింపబడినవి. ఈసిద్ధాంతమును బాధించునట్లు గన్పట్టు కొన్నియంశములనుగూడ పైన గన్పఱచి వానికి సమాధానము చెప్పియుంటిని. ఆట్టియూహాపణము నింకొకదాని నిట పరిశీలింపవలసియున్నది.

ఋగ్వేదకాలములో వర్ణపద్ధతి లేదనియు, నది క్రమముగ నేర్పడి బ్రాహ్మణములకాలమునాటికి స్థిరపడినదనియు నవీనపండి తులు చాలమంది చెప్పుచున్నారు. ఋగ్వేదములోని యనేకఋక్కు లకంటె పూర్వమే మనుసంహిత మనువునకు విసబడెనని పైనచెప్ప బడినది. కావున మనుసంహితనాటికి వర్ణపద్ధతియే లేదని తేలుచుం డగా నది వర్ణాశ్రమధర్మప్రతిపాదక మెట్లు కాగల దనునొకప్రశ్న వచ్చును. ఇందులకీక్రిందిసమాధానములను చెప్పుచున్నాను:

ఋగ్వేదమునాటికి వర్ణపద్ధతి యేర్పడలేదని చెప్పువారు తమ వాదము నింతవఱకును రుజువుచేసియుండకపోవుటయేకాక ఋగ్వేద దశమమండలములో చాతుర్వర్ణ్యమును పేర్కొనుసూక్తముఋగ్వేదకా లములోనిదికాక తరువాతిదని రుజువుచేయలేకపోయినారు. ఋగ్వేద ములో ప్రాచీనములని నమ్మబడుచున్న భాగములలోగూడ బ్రాహ్మ ణాదివర్ణములు పేర్కొనబడియున్నవి. బ్రాహ్మణశబ్దము జాతిపర ముగ నెనిమిదిపర్యాయములును, పురోహితుడనుఅర్థమున నలువదినూరు సారులను ఋగ్వేదములో వాడబడినదని మాక్డొనెల్ పండితుడే (History of Sanskrit Literature Pp. 161 - 162) యంగీకరించి యున్నాడు. క్షత్రియశబ్దము కూడ ననేకపర్యాయ ములు వాడబడియున్నది. అది జాతిపరముగకూడ వాడబడిన దని అవినాశనంద్రదాసుగా రంగీకరించియున్నారు. ఎట్లన క్షత్రియేతరులను వైశ్యులుకూడ యుద్ధముచేయుట ఋగ్వేదములో గాన్పించుచున్నదని వారు తమ గ్రంథము (Rg. Vedic culture P. P. 182-183) లో వ్రాసియున్నారు. వైశ్యజాతికూడ ఋగ్వేద కాలములో నుండెనని వా రంగీకరించినట్లు దీనింబట్టి తెలియు చున్నది. గ్రామణి తరచుగ వైశ్యుడైయుండెనని వా రాగ్రంథ మునే (పుట ౧౩౩) వ్రాసియుండుటచేతగూడ వైశ్యజాతి ఋగ్వే దకాలమునాటికే యేర్పడెనని యీపరిశోధకుని యభిప్రాయమైనట్లు స్పష్టమగుచున్నది. శూద్రశబ్దము దశమమండలము (౯౦-౧౨) లో మాత్రమే పేర్కొనబడినమాట వాస్తవమే. అంతకంటె ప్రాచీనము లగు ఋగ్వేదభాగములలో శూద్రజాతి లేదని చెప్పుటకేమాత్రమును వీలులేకుండుటయేకాక శూద్రజాతి యున్నదని చెప్పుటకు గొప్ప యాధారమున్నది. ఋగ్వేదములోని ప్రాచీనభాగములలో దాసశబ్దము జాతిపరముగ వాడబడినదని యందఱు నంగీకరించినవిషయమే. మను స్మృతిలోని ద్వితీయాధ్యాయములోని ౩౫-వ శ్లోకములో శూద్రు నకు పైష్యసంయుతమైన నామ ముంపవలెనని చెప్పబడినది. శూద్రునినామమునకు చివర సేవకార్థబోధకమగుపద ముండవలెనని దీని యర్థము. అనగా 'దాస' మున్నశబ్దములు శూద్రుని నామమునకు చేర్పవలెనని యిట నుండుటచే దాసశబ్దము శూద్రవాచక మెట్లగునో తెల్లమగుచున్నది. విష్ణుపురాణములో స్పష్టముగ 'దాసశూద్రస్య కాల యేత్' అని చెప్పబడినది. ఇట్లే యనేకార్షగ్రంథములలో దాసశబ్దము శూద్రవాచకముగ చెప్పబడినది. ఈయంశములన్నియు చూడ ఋగ్వే దములోని ప్రాచీనభాగములలోగూడ శూద్రులప్రశంస యున్నదని చెప్పవలసియున్నది.

ఈవిధముగ బ్రహ్మక్షత్రియవైశ్యశూద్రులను నాలుగుజాతుల వారును ఋగ్వేదకాలములో నుండిరని తేలుచున్ననుగూడ వేదకాలములో జన్మమబట్టి వృత్తినిర్ణయము లేదని చెప్పుచు నవీనాశ్చంద్ర దాసుగారు మూడుహేతువులను గన్పట్టుచున్నారు: (1) విశ్వామిత్రుడు క్షత్రియుడైయుండియు ఋషియాయెనని ఋగ్వేదములో నున్నది. (2) ఒకఋషితండ్రి వైద్యుడనియు, తల్లి పిండిపిసరుని దనియు ఋ. సం. 9-112-3 లో నున్నది. (3) ఋషిపుత్రులు కొందఱు యుద్ధముచేసినట్లును, కొందఱు రథములను చేసినట్లును గలదు. వీని కన్నిటికిని సమాధానములను చెప్పుట సులభము. (4) వర్ణసంకరములను బాగుగ బోధించుచున్న ఇతిహాసికగ్రంథములలోగూడ విశ్వామిత్రునిగూర్చి యిట్టివృత్తాంతము గలదు. తపోమహిమచే నతడు బ్రహ్మర్షి యగుట మున్నగువృత్తాంతమును చెప్పుచున్న ఇతిహాసికవాఙ్మయము నాటికి వర్ణపద్ధతి సునిర్మిక్తమైనదని యొప్పుకొనువారు, ఈ వృత్తాంతమునే తెలుపు వేదభాగము రచింపబడునాటికి వర్ణపద్ధతి సుస్థిరము కాలేదని తేలుచున్నదని యొట్లుచెప్పగలరో తెలియకున్నది.(5) తండ్రి వైద్యుడును, కుమారుడు ఋషియును, తల్లి పిండి విసరునదియునగు వర్ణసంకరముల నేమాత్రమును విరుద్ధముకానని చెప్పవలసియున్నది. మనుస్మృతిలో నెచ్చటనుగూడ బ్రాహ్మణు లీగూడువృత్తులను చేయుటకు వీలులేదని చెప్పబడియుండలేదు. (6) అవసరము వచ్చినపుడు బ్రాహ్మణుడు చాపము ధరించుట యన్నియుగములలోను గాన్పించుచున్నట్లే వైదికయుగములో కూడ గాన్పించుచున్నది. ఇక ఋషిపుత్రులు తుళ్ళుడైన రథకారకులని యేలచెప్పబడినదన రథకరణమును ఋగ్వేదనతో పోల్చుట ఋగ్వేదములో నసేకస్థలములలో నున్నదని మాక్డొనెల్ (A History of Sanskrit Literature P. 66) చెప్పియున్న యంశమును మనము జ్ఞప్తియం దుంచుకొనవలెను. అప్పుడు మనకు ఆఋషిపుత్రులు చక్కగ మంత్రములను కూర్చువారనుసంగతి తెలియగలదు. ఋగ్వేదములో కొన్నిస్థలములలో వర్ణాంతర వివాహములు జరిగినట్లు గన్పట్టుచుండుటచే నాకాలమునాటికి వర్ణవ్యవస్థ స్పష్టముగలేదని నవీనపండితులు కొందఱు చెప్పుచున్నారు. కాని మనుస్మృతిలోగూడ వర్ణాంతర వివాహముల ప్రశంస యున్నదని మనము జ్ఞప్తియం దుంచుకొందుమేని యీ హేతువుచే మనుస్మృతి నాటిసంఘమునకును ఋగ్వేదమునాటి సంఘమునకును భేదముండవలసిన యవసరము లేదని తెలియగలదు.

మానవులు నడచుకొనవలసిన విధానమును దెల్పుచు మనుస్మృతి కాధారమైన యొక వేదభాగ మొకప్పు డుండెననియు, మనుస్మృతి రాకచే నది లుప్తమయ్యెననియు చెప్పుశ్రమయు నావశ్యకముండ జాలదని యీవిధముగ తేలుచున్నది. మఱియు భృగువు మనుద్రష్టకు మైనయావేదభాగమును స్మరించి యీగ్రంథమును చెప్పుటచేతనే దీనికి మనుస్మృతియనునామము కల్గినదనికూడ వ్యక్తమగుచున్నది. ఇక భృగువుచే చేయబడిన మనుస్మృతి నేటివఱకును మార్పులచెందకయే నిలచియున్నదా, లేక నడుమ దీనిలో ప్రక్షిప్తములుకాని, లుప్తములు కాని యేమైనమండినవా యనుప్రశ్న యుదయించును. భృగుకృతమను స్మృతి మార్పులనుచెందియే మనయొద్దకు వచ్చినదని పండితులయభిప్రాయము. మనుస్మృతి పదవయధ్యాయములోని నలుబదినాల్గవశ్లోకమున యవన, కాంభోజ, పల్హవ, శక, చీనులను, నలుబదియెనిమిదవ శ్లోకమున ఆంధ్రమేదులను చేర్చినబడుటచేతను నీజాతులవారంద అును నీశ్లోకకర్తకు తెలియవలెనన్న నాతడు క్రీస్తుపూర్వము మూడవ శతాబ్దికిపూర్వమువాడు కాజాలడని చెప్పవలసియుండుటచేతను మనుస్మృతిలోని కొన్నిశ్లోకములు క్రీస్తుపూర్వము మూడవశతాబ్దమున వ్రాయబడినవని బహుపండితులు కొండఱు చెప్పియున్నారు. కాని ప్రస్తుతము మనకు లభ్యమైయున్న వేదేతరవాఙ్మయమంతలోను ప్రాచీనతమమైన నిరుక్తములో మూడవ యధ్యాయమున దాయభాగమువిషయమై మనువునకు గల యొక యభిప్రాయమును దెల్పుశ్లోక మొకటి యుట్టంకింపబడుటచే మనుస్మృతి నిరుక్తకారునకుకూడ తెలిసియేయుండె ననియు, మహాభారతములో వందలకొలది ప్రదేశములలో మనువు ప్రమాణముగ చెప్పబడుటయేకాక మనుస్మృతిలో నేమను గన్పట్టుచున్న రెండుపదుల శ్లోకము లాగ్రంథమున నుట్టంకింపబడియుండుటచేతను, గౌతమ, వసిష్ఠ, బోధాయనాదులనూత్రములలో మనువు ప్రమాణముగ చేర్చినబడియుండుటచేతను వేదేతరమను సమస్తహిందూగ్రంథసముదాయము కంటెనుకూడ పూర్వమునసే భృగువు మనుస్మృతిని చేసెనని తేలుచుండగా మహాభారతాదులను కొన్నిగ్రంథములలో మనుశ్లోకములుగ చెప్పబడినని నేటి మనుస్మృతిలో గన్పట్టకుండుటచేతను, వసిష్ఠ నసేకపర్యాయశ్లోకములు నేటి మనుస్మృతి చేర్చినుట్టంకింపుటచేతను, ఉత్తర్యతవము డను నామమున గౌతమునికూడ చేర్చినియుండుటచేతను యవనాది నవీనజాతులను మనుస్మృతి చేర్చినుటచేతను మనుస్మృతి ప్రథమమున వ్రాయబడుట యతిప్రాచీనకాలమందే (వేదేతరగ్రంథము లన్నిటికంటెను పూర్వమందే) జరిగినను చాల యర్వాచీనకాలమువఱకును దానిలో నిలోపాగమములు జరుగుచునే వచ్చినవని చెప్పవలెనని నేటిపండితుల యభిప్రాయము. కాని యీ లోపాగమములు మూలగ్రంథస్వరూపమునే మార్చునట్టివిగ నున్నవని యెవ్వరును చెప్పియుండకపోవుటచే నేటి మనుస్మృతికి కర్త భృగువే యనియు, నాతడు మనుద్రష్టకును, వర్ణాశ్రమధర్మప్రతిపాదకమై ప్రస్తుతము లుప్తమైయున్న వేదభాగమును స్మరించి యీగ్రంథమును రచించుటచేతనే మనుస్మృతి యనునామము దీని కన్వర్థమగుచున్నదనియు చరమసిద్ధాంతము తేలుచున్నది.

మతవైషమ్యపరిహారము

శతావధాని అవ్వారి సుబ్రహ్మణ్యశాస్త్రి

త్రయీ సాంఖ్యం యోగః పశుపతిమతం వైష్ణవమితి
ప్రభిన్నే ప్రస్థానే పర మిద మదః పథ్యమితిచ;
రుచీనాం వైచిత్ర్యా దృజుకుటిలనానాపథజుషాం
నృణా మేకో గమ్య స్త్వమసి పయసా మర్ణవ ఇవ.

ఇది యొకభక్తుఁ డొనర్చిన భగవత్ప్రార్థన. ఇందు సర్వమతసమరసభావము పొడఁగట్టెడి. జీవులయభిరుచులు భిన్నభిన్నములై యుండునుగాన భిన్నభిన్నమతబోధ లేర్పడెననియు, గమ్యస్థాన మొక్కఁ డేయనియు సమర్థింపఁబడినది. హిందువుల నిత్యప్రార్థనయగు సంధ్యావందనమునఁబర "ఆకాశా త్పతితం తోయం యథా గచ్ఛతి సాగరం, సర్వదేవనమస్కారః కేశవం ప్రతి గచ్ఛతి" అనియున్నది. వానినీ కెక్కుటఁబడియు సముద్రమునఁ జేరున ట్లేదేవతకు నమస్కరించిను భగవంతునకే చేరునని దీనియాశయము. ఇంతకన్న హిందువులమతము పరమతసహననముగల దనుటకేమి నిదర్శనము కావలెను?

ధర్మార్థకామమోక్షములు పురుషార్థము లందురు. మనుజునకుఁ గావలసినది పురుషార్థమందురేని కామ మెట్లు పురుషార్థమగును? భోగములు నిరర్థకములు, హానికరములు నని "సర్వేంద్రియాణాం జరయన్తి తేజః" అను సుపనిషద్వాక్యము చెప్పుటగదా. "చెప్పకు మిట్టి తుచ్ఛసుఖముల్ మీసాలపై తేనియల్" అని పెద్దనమహాకవియుఁ దెల్పుచున్నాఁడుకదా? కాన మనుజులు కోరుచుండునవి పురుషార్థము లవవలెను. కొందఱు ధార్మికులును, గొందఱర్థలుబ్ధులును, గొందఱు భోగపరాయణులును, మఱికొందఱు మోక్షతత్పరులును బ్రజలలోఁ గన్పట్టుచున్నారు. అందఱకోరికలను వీనిలోఁ జేరియే యుండును. అర్థము అనుదానిలో ధనధాన్యరాజ్యకీర్తిపాండిత్యాది లసేకములు చేరు. ఇట్లు రుచిభేదములుగల ప్రజల నెందఱిని ననుసరించి వారికి తరణోపాయములు బోధింపఁబడవలెను. ఒకభోగపరాయణునియొద్దకుఁ బోయి ముముక్షుత్వమున కుపన్యసింపఁబడినవిషయవిముఖత్వాదులను బోధించిన ఫలితం డడ్డగించి యట్లు వడఁచెఁగాని కృతార్థుఁడు కాఁగలఁడా? అట్లే ఒకధర్మపథునియొద్దకుఁ బోయి విషయభోగప్రాముఖ్యమును బోధించిన ఆనిజోదమున కది నచ్చునా? ప్రవరునిజపరాయణినిచేసి మైనదినీ? అర్థలుబ్ధుఁగ నుండెడువానికి దానధర్మములు చేయుమనిన విసువుకొదా? దుర్యోధనుఁడు పాండవులకు నూదిమోపినంతభూమి గూడ నీయలే నన లేదా? కావున వేదముపుడ సర్వజగదుద్ధరణమున కేర్పడినదికాన నానావిధాంతఃకరణములు గలజనులకు నానావిధోపాయములను విధించుచున్నది. దానంజేసియే వేదమున శత్రుహింసోపాయములు మొదలుకొని సర్వము నీయాత్మయే యనుబోధవఱకుఁ గల బోధలెల్లఁ గన్పట్టెడి. ఏవిధమైనకోరికకు బద్ధుఁడైనవానినైనను, బలవంతముగ నీకోరికను వదలుకొమ్మని బోధించుపద్ధతులకన్న యుక్తిగా వారి నాపతుల నుండి మానిపించుట మంచిది. ఇట్టిపద్ధతియే వేదమునఁ బెక్కుచిన్నలలోఁ గైకొనఁబడినట్లు తోఁచెడిని. ఆపద్ధతి యిట్టిది—ఒకవిషయమున బద్ధానురాగుఁడై తిప్పలుపడువాని నావిషయముకొఱకే వేల్పులఁ బ్రార్థింపుమని వేదము చెప్పును. అట్లతఁ డభీష్టసిద్ధికి దేవతారాధన మొనర్చినేని విషయము సిద్ధించుటయకాక యావిషయమున విరక్తియు, నాదేవతమీఁద భక్తియు నేర్పడును. ఇది ధ్రువునికథయందుఁ గన్పట్టెడిని. ధ్రువుఁడు సర్వోన్నతికోసము తపస్సుచేసెను. భగవంతుఁడు ప్రత్యక్షమై దాని నిచ్చెను. ధ్రువుఁ డది పడసి వెంటనే చింతించెను. అతనిచింత యిది—అక్కటా! భగవంతుఁడు నిత్యానందము నొసఁగువాఁడు కన్నట్టినపుడు మోక్షమును గోరనైతినిగదా? ఈలభించినయాన్నత్య మేనాఁటికేని ధ్వంసరమేకదా? చూచుఁడు. ఈకథ యేమిచెల్పుచున్నది? ధ్రువుఁడు దేవతాప్రార్థనచేఁ గోరికపడయుటయే కాక విజ్ఞానప్రాబల్యలాభమునఁ జేసి వైరాగ్యభాగ్యము కలవాఁడయ్యెఁ. పురుషప్రయత్నమున నహంకారపూరితులమై కోరికలను సెడవేర్చుకొంటిమేని కోరికలు పిల్లలఁ బెట్టును. అనఁగా మఱికొన్ని కోరికల నది కలిగించును.

శతాయు ష్కామః కామానా ముపభోగేన కామ్యతి,
వాణిజా కృష్ణకర్ష్యైవ భూయసీ నాభివర్ధతే.

అని మనుస్మృతి. దేవతారాధనమునందేసి యథేష్టములఁ బశిసితిమేని వాంఛితములు సమకూరుటయేకాక దేవతాభక్తికూడఁ గల్గును. భక్తి ప్రాబల్యమునం జేసి రక్తి కొరపిడికలిగి వైరాగ్యభాగ్యము కరతలా మలకమగును.

ఈరీతి ననుసరించి శత్రుద్వేషములపాలై యహిర్నిశములు పాటుపడువారి కాశత్రునాశనమును దేవతారాధనమున సమకూర్చు కొనవచ్చు ననుబోధలే వేదములోని యాభిచారికవిధులు. ఇట్లే వివిధభోగపరాయణులగువారికి భోగసాధనముల సమకూర్చుఁ తరణోపాయముఁ జూపు దేవతారాధనలఁ జూపించుటయే వేదములోని కామ్యవిధి విధానరహస్యము.

దేవతలమీఁద నించుకంత భక్తి యేర్పడినపిమ్మట దానిని బల పఱుచుకొఱకై ఫలకాంక్షవదలి మంచిపనులను (వేదవిహితములను) జేయు మనుట. ఇది మనభగవద్గీతలలో మొదటిశ్లోకమాదిగ ఇతిశ్రీ అనునంత దాఁక మనకు గోచరమగు కర్మయోగము. ఇఁక సగుణోపాసన,నిర్గుణోపాసన యను భక్తికూర్చులును, జ్ఞానకూర్చును, జ్ఞాననిష్ఠ యనుమోక్షమును ఇనియొల్లఁ దారతమ్యములతో నుండెడి యుత్తమాంతఃకరణములవారి తరించుటకై కల్పించిన విధానములే.

ఏనరుఁడైన నినియొల్లఁ దెలిసికొని యేది తనయోగ్యతకుఁ దగియున్నదో అను నంశమును పురుల (పెద్దల) సహాయముచేతను, విజ్ఞుల సలహాలచేతను నిర్ధారణ చేసికొని యాస్వధర్మమున నడచుకొనెనేని తరింపఁగలుగును.తన యోగ్యతకు తగనిధర్మమునఁ దాను ప్రవేశించెనేని తనతత్త్వమునకుఁబడనిమందు సేవించినవానివలెఁ వీని గాంచును. ఇదియే 'స్వధర్మము స్వధర్మము' అని భగవద్గీతలలోఁ బల్మారు చెప్పినది. "పరధర్మో భయావహః" అనుటయుఁ దనచేతఁగానిపనిఁ జేయఁబూనుట వ్యర్థమో, హానికరమో అనుటయే.

ప్రార్థనలచే వాంఛితసిద్ధి ప్రయత్నము లేక కలుగునా? అను శంకయు గలుగవచ్చు. మన మెవ్వరమును ప్రయత్నములేక తపస్సులచేఁ గోరికలను బడయుట నెఱుఁగము. మనవాఙ్మయమున నేమూలఁ జూచిను ఇది ధ్వనించుచుండును. పతంజలియోగసూత్రములలో భావనచేతనే గజబలాదులు గలుగునని కలదు. కాని "నదేవా దండమాదాయ రక్షంతి పశుపాలవత్" అనునది మనకే అట్టిప్రభుమంత్రతంత్రశక్తుల వేల్పులు గర్లింతురని బోధించెఁగాని. ఆధ్యానములోని మహిమ యిది. ఇట్లు పనులు సెగ్గుటనే దేవతల పరతులుగ భావింతురని కొంద ఱండ్రు. ఎట్లయినసేమి? ప్రార్థనలుసూడ పనులు కావేర్చుకొనుటకు సాధనము లనునది వేదవిజ్ఞానములోఁ దెలిసి యున్న భరతఖండవాసులకుఁ బ్రొత్తగ బోధింపవలసినదికాదు. మనకుఁ జేతగానివెల్ల సృష్టిలో లేవని కొంద ఱనుకోనిండు. హిరణ్యకశిపురావణాసురులబలములు తపస్సిద్ధములని పురాణములు వాకొనుఁగదా. శంకరులు అద్వైతమె నిజమనిరి. శ్రీరామానుజాదులు నిట్లే కొన్నిసిద్ధాంతములను నిర్ణయించిరి. వీరిలో నెవరు సర్వజ్ఞులు? పూర్వులను బరులు కాదనుకొనుట వీరిలోఁ గలదు. అని మనకు శంక గల్గుచున్నది. కాని నేను వెనుక మనవిచేసికొనినట్లు వారివారికాలములలో నాయాబోధల కర్హులైనశిష్యులకెక్కువగనుండుటయే వారి విలక్షణసిద్ధాంతము లేర్పడుటకుఁ గారణము. ఇట్లనుకొనుట సర్వమతస్థుల సామరస్యమునకు హేతువు కావునను మన కుపాదేయము. శంకరులకాలమున కద్వైతతత్త్వమును నిరాకారమును బోధింపవలసినయావశ్యకతలు గల్గియుండవచ్చును. అప్పటిప్రజల యధికారములు (అర్హతలు)అట్లుండెను. శ్రీరామానుజులవారినాఁటికి మనుజులద్వైతసిద్ధాంతమును సరిగఁ దెలిసికోలేక చేతగానిభావనలలోఁబడి దురాచారాలపాలై యుండవచ్చును. వారియెడ దయగలిగి రామానుజులు విశిష్టాద్వైతమును బోధించియుండవచ్చు. అప్పుడుసూడ కొంద అద్వైతమున కధికారు లుండవచ్చును. ఉన్నదేమి? వా రదియువలంబించియే సిద్ధులపదుగురుగాక! రామానుజబోధలు నిరర్థము లెట్లగును? పలువు రాయనకిన్నలకుఁ గన్పట్టుటంజేసి యట్టిబోధకుఁ జతఁడయ్యె. ఇట్లే శివవిష్ణ్వాదిధ్యానములను రుచిభేదములంబట్టియే యేర్పడినవి. ఒకరిదారియొకరికి ద్వేషపాత్రము కాఁగూడదు. మతకర్తలెల్లఁ బరమతఖండన మేల చేసిరని యొక శంక వొడము. శ్రద్ధావిశ్వాసములు శిష్యులపఁ గల్గించుటకే అని సమాధానము.

సర్వోన్నతమనినంగాని యొవ్వఁడును విశ్వసింపఁడు. ఆసర్వోన్నత్యము పరమతఖండమునంగాని తేటపడదు.

ఒక బి. ఏ. పాఠము చెప్పువాఁ డుండఁగా ఇంటర్మీడియేటు ప్యాసైనవాఁ డెంతబాగుగఁ జెప్పునను వానియొద్ద నెవ్వఁడును సామాన్యముగఁ బాఠము చెప్పుకొనసెంచఁడు. అంతటి గుణగ్రహణశక్తి లోకమునఁ జాలవిరళమనక తప్పదు. వేషభేదములనుబట్టి కూడ మతకర్తల మతములు భిన్నములు కావచ్చును. సుహమ్మదు, క్రీస్తు మొదలగువారి బోధలిట్లే భిన్నాకారములతో వేఱువేఱుగ నుపాయములను దెల్పుచున్నవి. తన పూర్వు లేమతమునఁ బ్రవేశించిరో ఆ మతధర్మముల యథాశక్తి ననుష్ఠించుచున్నఁ బరమార్థమునకు లోటుండదు.

మోక్షమునకు మనుజుని జేర్చునది భక్తి. అది పెద్ద వ్యక్తుల సెలకానుప్రేమయే. గురువులో, దేవతలో, భగవంతుఁడో ఎవరో మనస్సునకుఁ బట్టి ప్రేమింపఁబడుచుండిరేని నరుఁడు తప్పక తరించును. అందులో భగవద్భక్తి దబ్బున నందదు. భగవంతుని రూపము పచ్చి దానందమయము. అట్టివగ్గర్తిని నరుఁడు తన జన్మమున సెఱుఁగఁడు. రూపము సెఱఁగినంగాని సామాన్యనరుఁడు భజింపలేఁడు. కాన దేవతాభక్తి భగవద్భక్తికి సాధనము. దేవతలరూపములు మనరూపులకన్న విలక్షణములైనను భగవంతునివలెఁ నవాఙ్మనసాగోచరములుకావు. కాన హిందువులలో గృహస్థాశ్రమమున దేవతాభక్తి విధింపఁబడినది. బ్రహ్మచారికి గురుభక్తి ప్రధానము. దీన నాతీతేఱిన వాఁడు దేవతలను గృహస్థయి యర్చింపఁగలుగును. పశ్చిమసాంస్కృతియైన సన్యాసమునఁ బరమాత్మధ్యానము హిందూమతమున విహితమగుట కిదే కారణము



1. శ్రీమతి సముయుక్త రాజ్యలక్ష్మి. 2. తూర్పుశిక్షణశాఖ పర్యవసయిన బరోడా ఆర్యకన్యా మహావిద్యాలయ విద్యార్థినులు.
3. శ్రీమతి కొంచి సీతమ్మ. 4. దక్షిణభారతహిందీప్రచారసభవారి పరీక్షలకు రాజమండ్రి అభ్యర్థినులు.

1. శ్రీమతి చంద్రాదత్తు సతి. 2. రాజమహేంద్రవరము శ్రీమహిళాగాన సభవారి ప్రథమ ప్రదర్శనము.

"స్వాస్టిక్" చిట్టాముదము

మీ ముద్దు బిడ్డల చిట్లింపు మొగములు మీరు చూడ నవసరము లేదు. రుచిగాని రంగుగాని లేదు. శాస్త్రీయపద్ధతులపై నిర్దుష్టముగ తయారు చేయబడినది. హిందూదేశము నిజముగ గర్వపడవలసిన విషయము. "స్వాస్టిక్" కంటె శ్రేష్ఠతరమైనది లభించుట అసంభవము. మీ సమీపవైద్యుడు దానిని ధృఢపరుపగలడు.

దానిని తయారుచేయునదెవరో మరువకుము. బొంబాయిలోని స్వాస్టిక్ ఆయిల్ మిల్సు లిమిటెడ్. ఈ వ్యాపారమునందు భారతదేశములోని గొప్ప కంపెనీలలో ఒకటినై యున్నది. అది హిందూదేశ మందలి గొప్పగొప్ప వర్తక ప్రవీణులచేత నిర్వహింపబడుచున్నది.

ప్రొపిడెస్సి యేజంట్లు:—

జయ భారతం కంపెనీ.,

పోస్టు బాక్సు 83. మద్రాసు. ఫోను 2111,

ఓమ్

గో సంరక్షణ సమితి, ఏలూరు.

(అహింసాపరమోధర్మః) స్థాపితము 1918 సం॥

ఇందు దిక్కులేని గోవులు కసాయివాని బారినుండి తప్పించి రక్షించబడుచున్నవి. విరివిగా రక్షించవలెనన్న, యింకను ధన మవసరము. ప్రాణదానముకంటె మించినదానము లేదు. మీరు భూమి కొనవలసియున్నది. అక్కడక్కడ దీనికి శాఖలుగా గోశాలలు నిర్మించవలసియున్నవి. చంటిబిడ్డలకు, రోగులకు, దైవపూజకు, బీదలకు పాలు ఉచితముగా యివ్వబడును. మంచిస్థితిలోనికివచ్చిన గోవులను గృహస్థులకు అమ్మెదరు. దిపవ లెలియపరచిన శాశ్వతనిధి ధర్మములకు రసీదులు, పట్టాలును, ధర్మములకు రశీదులును యివ్వబడును.

శాశ్వతధర్మముల తరగతులు

1. శాశ్వతధర్మకర్తలు	రు. 500 లు	6. నెం. 2 రు శాశ్వతసభ్యులు	రు. 68 లు
2. శాశ్వతపోషకులు	రు. 250 లు	7. నెం. 3 రు శాశ్వతసభ్యులు	రు. 35 లు
3. శాశ్వతసహాయులు	రు. 180 లు	8. నెం. 4 రు శాశ్వతసభ్యులు	రు. 20 లు
4. శాశ్వత అభిమానులు	రు. 150 లు	9. నెం. 5 రు శాశ్వతసభ్యులు	రు. 10 లు
5. నెం. 1 రు శాశ్వతసభ్యులు	రు. 100 లు		

యితర వివరములకు:—

(1) రా॥ బ॥ మోతే గంగరాజు జమీందారు, (ప్రెసిడెంటు.)

(2) ముద్దుల వెంకటచిన్న రాజు, (వైస్ ప్రెసిడెంటు.)

(3) పోలిశెట్టి గోపాలస్వామి, (కార్యదర్శి.)

ది ట్రావెన్‌కూర్ నేషనల్ బ్యాంక్ లిమిటెడ్.

1912 లో తిరువాన్‌కూరునందు స్థాపింపబడినది

రిజిష్టర్డు ఆఫీసు : తిరువల్ల. హెడ్డాఫీసు : అల్లెప్పీ.

డైరెక్టరులు

శ్రీ. సి. మమ్మెన్ మాపిళ్లైగారు, బి. ఏ., యెడిటర్; యిన్‌చీఫ్, "మళయాళ మనోరమ" కొట్టాయం (అధ్యక్షులు); పి. పిలిపోడ్ గారు, వకీల్, హరిపాడ్; శ్రీ. జి. థామస్‌గారు, బ్యాంకరు, కాయంకులం; యి. సుబ్రహ్మణ్యఅయ్యరుగారు, యం ఏ యం. యల్. ప్రిన్సిపాల్, గవర్నమెంటు లా కాలేజి, ట్రివేండ్రము; ఏ. టి. యస్. ఖాదర్ భాయిగారు, మిల్ యజమానులు, క్విలన్; శ్రీ. పి. కృష్ణమీనన్‌గారు, బి. ఏ. యల్. టి. హెడ్‌మాష్టరు, యస్. యస్. యింగ్లీషు హైస్కూల్, మన్నారు; డబ్లివు. పి. ఏ. సౌందరపాండ్యన్‌గారు, యం. యల్. పి. పట్టివీరన్‌పట్టి, మధుర; శ్రీ. సి. యిపెన్‌గారు, బి. ఏ. (మేనేజింగు డైరెక్టరు); శ్రీ. యం. యిపెన్‌గారు, యం. ఏ. బి. యల్. (కార్యదర్శి).

164 బ్రాడ్వే. మద్రాసు బ్రాంచీలు : మూంటురోడు.

ఇతర బ్రాంచీలు :

ఆలెప్పీ, బొంబయి, కాలికట్టు, కొచ్చిన్, దేవికోలం, యెర్నాకులం, కొట్టాయం, కరైకుడి, మన్నారు, మధుర, ఉదిక మండలము, పాల్‌ఘాటు, పొల్లాచి, పెరంపవూరు, క్విలను, శ్రీరంగము, ట్రిచెంద్రము, తిరుప్పూరు, తిరువల్లి, తిరుచునాపల్లి, ట్రిమూరు, త్రిపునిత్తుర, ఉదమల్‌పేట, విరుధునగర్, మంగుళూరు.

1933 సం॥ 31 డిశంబరుతో అంత్యమయ్యే షష్ఠతాపట్టికతో అనుబంధింపబడిన డైరెక్టరుల రిపోర్టునుండి, బ్యాంకుయొక్క రాబోవు రజతోత్సవము గురించి తెలియజేయబడిన యీక్రిందివిషయము గ్రహింపబడినది.

"బ్యాంకుయొక్క వివిధశాఖల కార్యనిర్వాహకము యెక్కువ తృప్తికరముగ జరుపబడుటకుగాను, 1932-వ సంవత్సరములో మొదటిపర్యాయము, అందరియేజంట్లయొక్క సమావేశము గావింపబడెను. ఇట్టిసమావేశములు, మిక్కిలి ప్రయోజనకరముగాను, ప్రోత్సాహజనకముగాను గోచరించుటచేత, ఇంకను కొంతకాలము యీవిధముగనే తరచుగా వార్షికసమావేశములు జరుపుటకు నిశ్చయింపబడెను. గత సంవత్సరపు యేజంట్ల సమావేశమునందు, బ్యాంకు, స్థాపించినదిమొదలు 1937 లో 25 సంవత్సరములు గడచుటనుబట్టి, అప్పుడు జరుపబడు రజతోత్సవమునకు ముందుగా, కొన్ని చిక్కని నిర్ణీతినూతన పద్ధతులపై, బ్యాంకు వ్యాపారాభివృద్ధికొరకును, "ఐదు సంవత్సరముల ప్లాను" సూచింపబడి, దానిని విజయవంతముగ సేరవేర్చుటకుగాను యేజంట్ల సహకారము అర్థింపబడెను. గతసంవత్సరమునందు బ్యాంకుగాంచిన యభివృద్ధిని, క్రిందటిసంవత్సరములలో జరిగిన పనితో పోల్చి చూడగా, 1933 సంవత్సరమున సదరుప్లాను నిర్వహణమునకై తలచినదానికంటె యెక్కువ తృప్తికరమగు అభివృద్ధి గలిగెనని గమనించుటకు మేము మిక్కిలి ముదమొందుచున్నాము."

అభివృద్ధి సూచనపట్టిక.

సంవత్సరము	మూలధనము		మూలనిధి	డిపాజిట్లు	నగదు నిల్వ	జి. పి. నోట్లు వగయిరామీద పెట్టుబడి	మొత్తము వ్యాపార మూలధనము
	అనుమతిపొంది జారీ చేయబడిన	చెల్లించిన					
	రూ.	రూ.	రూ.	రూ.	రూ.	రూ.	రూ.
1912	2,00,000	18,000		19,000	211		38,000
1917	2,00,000	59,000	3,000	1,10,000	500		1,87,000
1922	10,00,000	2,60,000	24,000	3,75,000	15,000	14,000	7,17,000
1927	10,00,000	3,02,000	1,10,000	9,27,000	1,07,000	68,000	15,27,000
1932	10,00,000	4,22,000	2,00,000	36,69,000	5,86,000	4,80,000	53,18,000
1933	50,00,000	5,20,000	2,20,000	58,33,000	8,37,000	10,46,000	86,02,000

దీనినిబట్టి, గతసంవత్సరమునందు డిపాజిట్లలోని యభివృద్ధి, క్రిందటి 5 సం॥లనాటి యభివృద్ధికంటె యెక్కువ తృప్తికరముగ నుండినట్లు గోచరించును. ఈబ్యాంకు, అనేకములయిన బ్రాంచీలతోను, యితరమార్గములతోను, అన్నివిధములయిన బ్యాంకింగు సౌకర్యము లొసంగుటకుగాను తగినశక్తి గలదై యున్నది.

కే. యం. యిపెన్, ఎం. ఏ., బి. యల్. కార్యదర్శి.

కావున నే మతమయినను భక్తి గలిగియున్న శ్రేయోదాయకమే. కావునసే హిందుమతములలోని కితరులను జేర్చుకొనుట యనుసంప్రదాయము హిందూమతధర్మమై యుండలేదు. ఏమతములలోనివారామతముల సిద్ధాంతములకు లోబడి నడచుకొనుచు స్వేచ్ఛావశులై భేదమోహములపాలు కాకుండుటయే దేహము నాత్మగా భావించి కించిజ్ఞులై శోకమోహములకును, తుత్పిపాసలకును, జరామరణములకును మిథ్యాశీవయాత్రల నర్పింపకుండుట అనుటయే హిందూమతసంప్రదాయము.

మనభరతఖండమునం బూర్వరాజులను ధర్మరాజాదులు పరరాజులను జయించియు నక్కడివారినే వినీతులుగం జేసి యాయారాజ్యముల నిల్పి వచ్చి రనునట్టి కథలు పురాణములలో వినబడులు కలవు.

మనహిందూమతముసైతము సర్వమతజననివలె నెల్లమతముల యభివృద్ధిని, విహితధర్మానుష్ఠానమును శ్రేమించును. ఈయంశం బితరమతములవారికి దురోభిగలు చేసి తనలోం జేర్చికొనుడని శ్రుతిస్మృతి పురాణాదులు చెప్పకుండుటచేతనే బోధపడుచున్నది.

ఎల్లమతములు నేదో గొప్పవస్తువునుగూర్చి మానవులభావములను బ్రయాణముచేయించుచునే యున్నవి. అట్టియాత్రికుల యంతఃకరణములలో భక్తికి తావు లేకపోలేదు. అట్టిభక్తినే ముక్తికి యుక్తిగా వేదవేదాంతము లధికారానురూపముగ బోధించెడి. కాన ఇతరమతములో వంశకులపారంపర్యక్రమాగతముగం జేరియుండెడి వారిని వారిమతులు చెరచి తనలోనికి రమ్మనవలసిన యావశ్యకత మంచిమతములకేల?

మతధర్మమును వాసనచూచి రొట్టుగనినాంధ్రయ్యను తిండికోసమో, డబ్బుకోసమో మతములలోం జేరి సంఖ్యను బెంచి మతగౌరవమును సభలలోని కెక్కించెడి చెడుసంప్రదాయము నెన్నండును మంచిమతము కోరకుండుగాత! కాలప్రభావమునం గల్గెడి యశ్రద్ధ మతములలోం జేరినప్పు డెల్లమతములవారలు నొక్కయాపయని విజ్ఞులు తలంకురుగాత. స్వాభిమానములను బోంగొట్టు ధర్మశ్రద్ధ భక్తివిశ్వాసములతో లోకమున నల్లుకొనుంగాత. భక్తుడై సుజనుండైనవాడు ఏమతమువాడైనను బూజ్యుండె. అజ్ఞులకు మతాంతరరుచిచే బుద్ధిభేదము గల్గకుండుటకు పరమతము పెద్ద బాహ్యపూజ మానినను దోషముకాదు.

అభయము

కొంపెల్ల జనార్దనరావు

నావిముక్తైకశిఖము క్రొందళుకుపోక
ప్రేల చఱచిన అలహాసజ్వాలిక నను
జార్చుకొన్నది నీపదచ్ఛవుల, నీదు
అభయహస్తమ్మునీడల నక్షితెఱువ.

ఒకక్షణాదాగతము పునరుత్థగగన
చకితగతిమద్విహారకౌతుకము నీదు
అభయహస్తమ్ము చలువఱూర్పయి మెలంగు
టిది అవశ్యము నీకు జ్ఞాపితమొనర్తు.

అగును మఱి యేలా పొనరుక్త్యమిటు?-కాని
నీఅభయహస్తమిపుడు సంచితసమర్చము:—
అంత, 'బ్రదు'కన్నదొకటి పరాస్తనకల
పూజ్యమని నాచెవుల రొదపుత్తు వీవు.

సంస్కృతనాటకము-ఉత్పత్తివిచారము

సుకవితాభూరీణ, కపిస్థలం కృష్ణమాచార్యులు, బి. ఏ, యల్. టి.

సంస్కృతనాటకవికాసముయొక్క ప్రాథమికావస్థలు మనకు గోచరించుటలేదు. కాఁబట్టి, సంస్కృత నాటకముయొక్క విశ్వసనీయమైన యుత్పత్తిని విమర్శించు ప్రయత్నము లూహలతో నిండియుండునలసినదే. ప్రస్తుతము మనకు లభించియుండు నాటకములలో మిక్కిలి పురాతనమైనవి అశ్వఘోషుని నాటకముల ఖండములు, భాసుని నాటకములును. ఇవి నిర్ణయమగు నొక పరిపక్వదశను సూచించుచున్నవి. కావున, ఇంతకుఁ బూర్వము కొన్ని శతాబ్దములనుండి యీకళ వికాసము చెందుచువచ్చిన దని యూహింపవలసియున్నది. ఆ కాలములలో నది యెట్లుండినదో, ఇప్పుడు నిర్ణయించుటసాధ్యము. యవన (Greek) నాటకసాదృశ్యము ననుసరించి యనేకప్రాక్పండితులు సంస్కృత నాటకచరిత్రమును దాని యాదినుండి నిర్మింప యత్నించిరి. కాని, ఇంతవరకును వారిప్రయత్నములు నిరాక్షేపణీయములగు ఫలితములను కలిగింపలేదు. సంభాషణల రూపమునఁగాని, స్వగతములరూపమునఁగాని యుండు ఋగ్వేదములోని యనేకసూక్తములకును యవనుల Mystery Plays కును సాదృశ్యమున్నదని యీ పండితులలో ననేకుల యభిప్రాయము. ఈయభిప్రాయమునాధారముగ నుంచికొని వీరు సంస్కృతనాటకోత్పత్తిని గూర్చిన తమ వాదములను సూత్రీకరించిరి. వీరియనంతరము సుప్రసిద్ధుఁడగు ప్రతిరచయితయును వీరి వాదములను పూర్ణముగ విసర్జించి, తనవాదములను నెలకొల్పెను. లేదా, వీరివాదములను చాలవరకు మార్చెను.

వేదసూక్తము లన్నియును మతముతకు సంబంధించియుండవలయు ననునియమము లేదని యీవిమర్శకులలో ననేకులు గ్రహించినట్లు తోఁచుటలేదు. నాటకమునకు మతసంబంధమైన యుత్పత్తిని స్థాపించి, దానిని వేదసూక్తములలో గుర్తించు నాత్రమున, ఈ సూక్తములలో కొన్ని లౌకికము కావచ్చు నని వీరు విశ్వసింపకున్నారు. విశ్వామిత్రసూక్తము (III 33), వసిష్ఠసూక్తము (VII 33), మండూకసూక్తము (VII ౧౦3), ద్యూతకరసూక్తము (X 3౪) మొదలగునవి లౌకికము కాకున్న మఱేమి? మతమునకు సంబంధించిన సూక్తములలో దాదాపుగ నన్నిటి నేదో క్రతుక్రియార్థ ముపయోగించి, పిమ్మట క్రతుక్రియా వాఙ్మయము లౌకికసూక్తములను విసర్జించినది. పూర్వపు ఋషులు కొన్ని ఋగ్వేదసూక్తములను లౌకికము లని భావించిరనుట కిదియే నిదర్శనము. సంభాషణగాని, స్వగతముగాని ఋగ్వేదకవుల రచనభేదము. ఇది యెల్లప్పుడును మతమునకు సంబంధించి యుండదు. ఇది యేదో యొకవిధమున పురాణయుగమునకుండి, పిదప నాటకమున పరిపక్వదశను గాంచినది.

మరికొందరు పండితులు Indo-Germanic తెగల సస్యాభివర్ధకక్రతువుల (Fertility rites) వంటివానిలో గీర్వాణనాటకోత్పత్తిని గుర్తించి, మండూకసూక్తమువంటి కేవలాపహాసిక సూక్తములలో వర్షాకర్షకాదిక్రతువులను (rain charm etc.) చూచుచున్నారు. వీరి వాదము లింతవర కెల్లర యామోదమును బడయకున్నను, ఇవి

తుదకు సంభాషణసూక్తములలో Vedic Mysteries ను గుర్తించువారి వాదములకంటె దృఢమైనవి.

ఇక కొందరు దేశములోని ప్రాచీనవాఙ్మయమును పరిశీలించి నాటకపుబీజముల నందు గుర్తించు నవసరము లేక, సంస్కృతనాటకమునకు యవనోత్పత్తిని సుఖముగ నాపాదించుచున్నారు. అంకవిభజనము, వస్తునియమము (Unity of action), అభియోగము (Central conflict) వంటివి యవననాటకములకును, భారతీయ నాటకములకును కొన్నిపోలికలు లేకపోలేదు. కాని, బలవత్తరము లైన యసాదృశ్యాంశములనేకములున్నవి. యవనకవుల Tragedy సంస్కృతకవులకు తెలియనే తెలియదు. అట్లనటేల?—Tragedy కిని సంస్కృతకవులకును సరిపడదు. ఖేదము నాయకుని పతనమున నుండునప్పుడు తప్ప, ఒకనాటకము ఖేదాంతమగుటవలననేయది Tragedy కానేరదు. సనాతనధర్మమును బోధించుటకు తమ నాటకము నుద్దేశించు సంస్కృతకవులు సజ్జనుల కపజయమును, దుర్జనులకు విజయమును గలుగుట నూహింపలేదు. కాబట్టి, భాసుని 'ఊరుభంగము' వంటి నాటకములు కొన్ని యప్పుడప్పుడు ఖేదాంతము లైనను, ఖేదమెల్లప్పుడును ప్రతినాయకునిపతనమున నుండునట్లు వారు జాగ్రత్తగ చూచికొనిరి. అందువలన నిజముగ నంతమున నాయకుని కానందమే. యవనుల కాలనియమము, స్థాననియమము (Unities of time and place) సంస్కృత నాటకమున లేవు. మరియు, సంస్కృత నాటకములలో ప్రాకృతభాష నుపయోగించు పాడుకవంటిది, యవన నాటకములలో లేదు. సంస్కృతనాటకములలోని ప్రస్తావనకును, యవననాటకములలోని Prologue కును సాదృశ్యము లేదు.

కథనము, గానము, నృత్యము, అభినయము మొదలగునవి తన వాఙ్మయమునందే యుండవానిని మేళవించి, నాటకమును ప్రభవింపజేయుట కీదేశమును పరదేశముల ప్రోద్బలమును ప్రతీక్షించుచుండదు. యవనసంయోగము నాటకమును కొంత యలంకరించి యుండవచ్చును. కాని, అది యే యలంకారమునకు హేతుభూత మైనదో నిర్ణయింపలేము.

మరి, ఏండ్లకొలఁదిగ వేరువేరుగ నివసించుచున్నను, ఒకేమూలమున జనించిన రెండుజాతులవారికి తమ యభివృద్ధిలో నేదశయందును నొకరినుండి యొకరు గ్రహింపకయే, సాదృశ్యము గల పరిస్థితులలో తమతమ నాటకముల నుద్భవింపఁజేసికొన నసాధ్యము కాకపోవచ్చును. వారినాటకములయం దచ్చటచ్చటి సాదృశ్యములతోకూడ ముఖ్యము లగు భేదములుండుట కిదియే కారణ మేమో.

భరతుని నాట్యశాస్త్రమున నాటకోత్పత్తినిగూర్చి వింతయైన యైతిహ్యమొకటి కానవచ్చుచున్నది. మనకు ప్రస్తుతము లభించియుండు నాట్యశాస్త్ర మట్టి శాస్త్రములలో మొట్టమొదటిది కాదు. ఏలనన: అందచ్చటచ్చట శ్లోకచ్ఛందమునఁగాని, ఆర్యచ్ఛందమునఁగాని యుండునట్టి యనువంశ్యసూత్రములును, సూత్రానుబద్ధమునుండి యావిషయమునకు సంబంధించిన కొన్నిసూత్రములును నుదాహరింపఁబడియున్నవి. అందప్పడప్పు డూరక 'కేచిత్' అని యితరరచయితలుకూడ సూచింపఁబడియున్నారు. ప్రస్తుతము మనకు లభించియుండు గ్రంథము భరతుని మూలగ్రంథమునకు సంగ్రహమగుటవలన, దీనిలో నుదాహరింపఁబడియుండు సూత్రములు మూలములోనివి కావచ్చును; కాకున్న, పాణిని యుదాహరించిన శిలాలి, కృశాశ్వుఁడు-వీరి నటసూత్రములవంటి సూత్రముల నవి సూచింపవచ్చును. ఈవిషయమున తగిన యాధారములు లేకుండుటవలన మన యూహాలీయెడలలో నిరాక్షేపణీయములు కానేరవు.

ఇక మన మాయైతిహ్యమును పరిశీలింతము. నాలుగువేదములును త్రైవర్ణ్యులకే సంబంధించియుండుట వలన, దేవత లందరును నింద్రపురస్సరముగ బ్రహ్మ కడకుఁ జని,నాల్గవవర్ణమునకుఁ జేరినవారుకూడ నుపయోగింపఁదగినదియు, మనోహరమును బోధకమును నగు

నదియు నగు నొక పంచమవేదమును సృష్టింపుమని యతనిని ప్రార్థించిరి. బ్రహ్మ ప్రసన్నుఁడై నాట్యవేద మును సృష్టించెను. దానిని సృష్టించుట కతఁడు ఋగ్వేదమునుండి కథనమును, సామవేదమునుండి గాన మును, యజుర్వేదమునుండి నృత్యమును, అథర్వణ వేదమునుండి రసములను గ్రహించెను.

"జగ్రాహ పాఠ్య మృగ్వేదా చ్ఛాస్త్రభ్యో గీత మేవచ,
యజుర్వేదా దభినయా న్రసా నాథర్వణాదపి."

అతఁడు నాట్యవేదమును రాఁగల తరతరములవారి యౌన్నత్యమునకు సాధనముగ నుద్దేశించెను. దాని నతఁడు భరతమహాముని కి బోధించి, ఇంద్రుని ధ్వజ మహోత్సవసందర్భమున నొక ప్రదర్శనమువలన దేవత లను సంతోషపెట్టు మని యతనిని నియమించెను. ఆ ప్రదర్శనమున కితివృత్త మసురపరాజయము. కాఁబట్టి, అసురులు కోపించి విఘ్నము లొనరించిరి. రంగము మీఁది నటకులు తమతమపాత్రములను మరచిరి; వారికి నోట మాట రాకుండెను. కాలు సేతులు కదలకుండెను. వారు రంగమున చేష్టలుడక్కి నిలిచిరి. అప్పు డింద్రుఁడు విఘ్నకారుల నణఁచి, శాంతి నెలకొల్పెను. పిమ్మట దేవతలు బ్రహ్మపాలికి జని, అసుర లొనర్చిన విఘ్నముల నతనికి విన్నవించిరి. బ్రహ్మ తోడనే విశ్వకర్మను రావించి యొక నాట్యమందిరమును నిర్మింపుమనెను. అది నిర్మింపఁబడిన యనంతరము దేవత లందరును సాధ్య మైనంతవరకు దానిని రక్షింపవలసియుండెను.

తమప్రయత్నములన్నియు నిట్లు నిష్ఫలమగుటఁ జూచి, విఘ్నకారుల నాయకుఁ డగు విరూపాక్షుఁడు దేవతలకువలె తమకుఁగూడ మూలపురుషుఁడగు బ్రహ్మ యెల్లప్పుడును దేవతలయెడ పక్షపాతము వహించి యుండునని బ్రహ్మను నిందింపసాగెను. బ్రహ్మకునింద సమంజసమేయని తోఁచెను. వెంటనే యతఁడుకోప పడియుండు తనబిడ్డలను శాంతి పరుపఁదలఁచి, ఈ విధమున వారికి సంధిచేసెను: నాటకరంగమున దేవతల ఇతివృత్తములేకాక, అసురులు, నృపులు, బ్రహ్మర్షులు వీరి యితివృత్తములుగూడ ప్రదర్శింపఁబడవలయు ననియు, అవి ప్రపంచౌన్నత్యమునకు సాధనములుగ నుండవలయు ననియు శాసించెను.

"లోకోపదేశజననం.....
దేవానా మసురాణాంచ రాజ్ఞోకస్యైవహి,
బ్రహ్మర్షీణాంచ విజ్ఞేయం నాట్యం వృత్తాంతసంశ్రయమ్."

అదియునుగాక, తాను సృష్టించిన నాట్యవేదము దేవతలతోకూడ అసురులును, మానవులును సమాన ముగ ననుభవింపఁ దగినదనియు స్పష్టము చేసెను. నాట్యశాస్త్రమునకు సమస్త శాస్త్రములును, కళలును పనికివచ్చుటవలన, దాని కుపయోగపడని యే శాస్త్రము గాని, కళగాని తనపేరునకు తగదనియు చెప్పెను.

"నతచ్ఛ్రుతం నత చ్చిల్పం నసా విద్యా నసా కలా,
నాసౌ యోగో నతత్కర్మ యున్నాట్యేస్మి న్నదృశ్యతే."

అప్పు డసురులు తృప్తిపడిరి. నాట్యమందిరముతో సంపూ ర్ణముగ వికాసము నొందిన నాటకము వాడుకకువచ్చినది.

ఇది యేదో కల్పితమని యీమైతిహ్యమును సుల భముగ విసర్జింపరాదు. సాధారణముగ నైతిహ్యము లలో చారిత్రకములగు సత్యములు కొన్ని యంతర్గత ములై యుండును. ఆసత్యములను విమర్శించి వెలికీయుట కొన్ని సందర్భములం దసాధ్యముగనుండును. ఈమైతిహ్య మున నాటకవికాసమును గూర్చిన చారిత్రకసత్యములు కొన్నియున్నట్లు నాకుఁ దోఁచుచున్నది. దానిని క్రింద వ్రాయుచున్నాను.

ఋగ్వేద సూక్తములు ముఖ్యముగ పఠించుట కుద్దేశింపఁబడి యుండుటవలన నావేదము కథనవేదము. సామవేదసూక్తములు గానముచేయఁదగిన వగుటవలన నావేదము గానవేదము. యజుర్వేదమున కొన్నియెడల పురోహితులు దేవతలపాత్రములను ధరింపవలసియుండు నట్లు తెలియుచున్నది. నేటికిని, పిత్ర్యశ్రాద్ధములు చేయుటయందు మనలో నిట్టి యభినయము వాడుకలో నున్నది. కాఁబట్టి, అభినయము మొట్టమొదట యజుర్వే దమునుండి వాడుకకువచ్చినది.

మరియు, మన శ్రాద్ధకర్మలు వేదకాలమునుండి యీకాలమువరకును విరామములేక వచ్చుచున్నవని పండితు లొప్పుకొనియున్నారు. కావున, అభినయము యజుర్వేదమునుండి వాడుకకు వచ్చినదని మన మూహింపవచ్చును.

అథర్వణవేదము మంత్రతంత్రాదిసూక్తములతో దాదాపు నిండియున్నది. మంత్రతంత్రాదులకును ప్రేమ, భయము, కోపము, ద్వేషము, జుగుప్స, కరుణ మొదలగు భావములకును పరస్పరసంబంధ మున్నది. రంగమున ప్రదర్శింపఁబడునట్టి యీభావములయెడఁ గలుగు పురుషభేదములులేని ప్రత్యేకాభిరుచియే రసము. కాఁబట్టి నాటకమునందలి రసము లథర్వణవేదమునుండి గ్రహింపఁబడియుండవచ్చును.

కథనము, గానము, నృత్యము, అభినయము మొదలగువానిని నాలుగువేదములనుండి యవి యుద్భవించినక్రమమును చూచినయెడల నాటకము క్రమక్రమముగ వికాసమునొందినదని తోఁపఁగలదు. వేదములు సహితము క్రమముగ నుద్భవించినవని సూచించు గూఢార్థముగల భాగము లందందు వేదవాఙ్మయమున కనుపట్టుచున్నవి.

"ఋచ స్సామాని జజ్ఞిరే..... "
"యజుస్తస్మా దజాయత."

కావున, నాటకము మొట్టమొదట మనపౌరాణికము లలోని కథనమువలె నుండినదని యూహింపసాహసించుచున్నాను. తదనంతరమందు గానము ప్రవేశించి యుండును. అప్పుడు మన హరికథాభాగవతములవంటివి పుట్టియుండును. కొంతకాల మైనపిదప దానియం దభినయము కలసియుండును. అప్పుడు నాటకము మనజాతరలు, వీధినాటకములు మొదలగువానివంటిదై యుండియుండును. రసము వికాసమునొందినప్పటినుండి కావ్యము యొక్క యాత్మ గోచరింపసాగినది. సర్వాంగసుందరముగు నాటక మాకాలమునుండియే పరిపక్వము కాఁ దొడఁగెను.

ఋగ్వేదములోని యితిహ్యమునందలి దేవతలును, రాక్షసులును రసికలోకమును, పామరలోకమును సూచించుచున్న ట్లున్నది. రసము నాటకమున కాత్మ వంటి దని గ్రహించుటకుపూర్వము నాటకప్రదర్శనములు వీధినాటక మాడిన ట్లుండియుండును. అప్పుడు రంగమని యొకటి యుండలేదు; మనవీధినాటకములు రంగమట్లే బయలైనను రంగ మగుచుండెడిది. రసమును కనుఁగొనినప్పటినుండి రసికులు కొందరు నాటకము నభివృద్ధిపరచి, దానిని తమవశము గావించికొనియుందురు. సహజముగ పామరులు కోపఁడి వారి ప్రదర్శనములకు విఘ్నములొనరించియుందురు. కాఁబట్టి, రసికు లావరణముల యావశ్యకత నెరిఁగి నాట్యమందిరములను నిర్మించిరి; తమకిష్టమువచ్చినవారినే యందు ప్రవేశపెట్టుచుండిరి. చేయునదిలేక విఘ్నకారులు వారితో సంధి చేసికొనిరి. పిమ్మట పామరులును సప్పడప్పుడు ప్రవేశింపఁదగిన సార్వజనీననాట్యమందిరములు వాడుకకు వచ్చినవి.

ఇట్లు నాటకము రెండువిధములుగ నభివృద్ధిచెందినది: రసికులది, పామరులది అని. పామరుల నాటకము, తన స్వభావములతో వీధినాటకములరూపమున నేటివరకును నిలిచియున్నను, రసికుల భాణము, అంకము, వీధి మొదలగువానికి హేతుభూతమైనట్లు తోఁచుచున్నది. రసికుల నాటకము సర్వవిధముల నభివృద్ధిచెందుచు నాటకము, నాటిక, ప్రకరణము మొదలగువానికి కారణమైనది.

నాట్యశాస్త్రములలోని యితిహ్యమునుండి గ్రహింపఁదగిన దింతియే. ఈవిధముగ నాట్యశాస్త్రము సంస్కృతనాటకోత్పత్తివికాసముల కానుషంగికసాక్ష్యమొకటి యిచ్చునట్లు తోఁచుచున్నది. అయినను, ఆశాస్త్రమే యతిప్రాతనము గాకుండుటవలన నీవిషయమున నది సాక్షాత్సాక్ష్యమీయఁజాలదు. దశవిధనాటక ముద్భవించిన చాలకాలమునకు నాట్యశాస్త్రము జనించినది. నాట్యశాస్త్రమునందు కొంతవిపులముగ చర్చింపఁబడియుండు రసములు, వృత్తులు, సంధులు

సభివృద్ధిగాంచినయనంతరము దశవిధరూపకములు జనించినవని వానినుండి తెలియుచున్నది. నాట్యశాస్త్రము యొక్క కాల మెద్దియైయుండవచ్చును?

నాట్యశాస్త్రమున నలంకారశాస్త్రము బీజావస్థయం గున్నది. ఉపమ, దీపకము, రూపకము, యమకము అని యలంకారములు నాలుగువిధములనియం దున్నది.

"ఉపమా దీపకంచైవ రూపకం యమకం తథా;
కావ్యాస్యై తే స్యాలంకారా శ్చత్వారః పరికీర్తితాః."

అందు ఉపమాలంకారము బాగుగ చర్చింపఁబడ లేదు. అయినను, యమకము శాస్త్రసమ్మత మగు విధమునఁనే చర్చింపఁబడియున్నది. అర్థాలంకారములకును శబ్దాలంకారములకును భేదమున్నట్లు దానినుండి తెలియుటలేదు. ప్రస్తుతము మనకుఁ దెలిసియుండునట్టి యాలంకారికులలో మొదటివాఁడు భామహుఁడు. అతఁడలంకారములను నాట్యశాస్త్రమునకంటె విపులముగ చర్చించియున్నాఁడు. కాఁబట్టి, నాట్యశాస్త్రమునుండి భామహునివర కలంకారశాస్త్రము కొన్నిశతాబ్దము లభివృద్ధి చెందిన దని మన మంగీకరింపవలయును. భామహుఁడు క్రీ. శ. ౫-వ శతాబ్దమువాఁడని పండితుల యభిప్రాయము. కావున నాట్యశాస్త్రము సుమారు క్రీ. శ. 3-వ లేక ౪-వ శతాబ్దమునాఁటిదై యుండును.

క్రీ. శ. ఆరంభమునాయందు నాటకము పరిపూర్ణముగ నభివృద్ధి చెందియుండెనేని, నాటకవికాసావస్థలను నిర్ణయింప నుపయోగపడఁగల సాక్ష్యాధాన్యము నాట్యశాస్త్రమునఁగాక మరియొకదైనను లభింపఁగలదు. అశ్వఘోషుని నాటకములఖండములయందును, భాసుని నాటకములయందును గల యభివృద్ధిని నాట్యకళ కాంచుటకు కొన్నిశతాబ్దములు పట్టియుండునని వానినుండి పూర్వమే గ్రహించియున్నాము గదా.

'హేతుమచ్చ' (III-౧-౨౬) అను పాణినీయ సూత్రమును విమర్శించునెడ, పతంజలి యతిపురాతన మగు విషయమును తెలుపుటకు వర్తమానము నుపయోగించుటలోని సామంజస్యమును చర్చించుచు, శౌభికులు, గ్రంథికులును ప్రేక్షకుల సమక్షమున నప్పుడే జరిగినట్లు 'బలిబంధనము', 'కంసనాశనము' ప్రదర్శించుట నుదాహరించి యున్నాడు (మహాభాష్యము III ౧). శౌభికులు పూనప్రదర్శనముల (Pantomimes) లోని నటకులనియు, గ్రంథికులు వేషధారు లగు కథకు లనియు కొందరు పండితుల యభిప్రాయము. కొందరు పండితులు శౌభికులు పూనప్రదర్శనములను ప్రేక్షకులకు విశదీకరించి చెడివారనియు, గ్రంథికులు వట్టి కథకులనియు ననెదరు. అయినను, వసుదేవునిపట్టపువారుగను, కంసునిపట్టపువారుగను అభినయము చేయుటకై గ్రంథికులు తమ ముఖములకు వర్ణములు పూసికొనుటను పతంజలియే వర్ణించియున్నాఁడు. కాఁబట్టి గ్రంథికులు నటకులనుట నిస్సంశయము. పతంజలికాలమున నొకవిధమగు నాటకమును, నటకులసంఘములును నుండినవని యిందొక సాక్ష్యాధాన్యము మగపడుచున్నది. దీనితో పాణిని యుదాహరించిన నటసూత్రములను కలిపినయెడల, నాటకము క్రీ. పూ. ౫-వ శతాబ్దమునాఁటిదని తేలుచున్నది. ఇంతకంటె తగిన యాధారములు లేకుండుటవలన ప్రస్తుతము మన మింతటితో తృప్తిపడవలసినదే.

కాళిదాసుఁడు, శ్రీహర్షుఁడు, భవభూతి వీరినాటకములలో నైతిహ్యము మరియొకటి కాననగుచున్నది. వీరి నాటకములలో కొన్నిటియందు స్త్రీలు ప్రదర్శించిన యంతర్నాటకము లున్నవి. విక్రమోర్వశీయములో ఊర్వశి మొదలైన యప్సరోవనిత లింద్రసభలో 'లక్ష్మీస్వయంవరము' అనునాటకమును ప్రదర్శించిరి. ప్రియదర్శికలో వాసవదత్తయొక్క చెలులు 'ఉదయనచరితము' అనునాటకమును ప్రదర్శించి యామెను సంతోషపెట్టిరి. ఉత్తరరామచరితములో, వాల్మీకి తన యతిథుల యెదుట సీతాపరిత్యాగము మొదలుగల కథను ప్రదర్శింపఁజేసెను. ఇయ్యెడలలో స్త్రీలే పాత్రములను ధరించిరి. ఈపాడుక తుద కంతఃపురములలోనైన నుండకుండిన దీని నీకవులు తమనాటకములలో చేర్చియుండరు. స్త్రీలు నాటకమాడరా దను దురభిమాన మాకాల

ములో నుండినది. అట్లుండియు, రాణివాసపు స్త్రీ లేల యానిందలపాలు గాలేదు? అంతఃపురమున నాటక మేదేని ప్రదర్శింపమని వారినాథు లేల వారిని ప్రోత్స హించుచుండిరి?

నాటకముయొక్క ప్రాథమికావస్థలలో నాటక ములయందు స్త్రీపురుషులు ధారాళముగ పాల్గొనుచుం డిన ట్లున్నది. ఈదురభిమాన మాకాలమందే యుండిన దని నానమ్మకము. ఈనమ్మకమును 'ప్రస్తావన'కొంత బలపరచుచున్నది. రంగమున స్త్రీపురుషులు కలసిమెలసి యుండుటవలన ముఖ్యముగ స్త్రీలు చెడుట సహజమే. 'జాయాజీవాఃఅనుపేరు నటకుల కర్థముతోడనే పెట్టి యుందురు. స్త్రీ లప్పటినుండి నాటకమాడుట మానిరి. ఆదురభిమానమును మాయమయ్యెను. పూర్వకాలపు బౌద్ధసన్యాసులును, జైనసన్యాసులును తమవారు నాటక ములకుఁ బోరాదని నియమించికొనుటకును, వారి యనంతరముండిన అశ్వఘోషుఁడు మొదలగు సన్యా సులు నాటకములను తమ మతధర్మములను ప్రచారము చేయుట కుపయోగించుటకును నిదియే కారణము.

అంతఃపురములందువలె స్త్రీలే యన్ని పాత్రలను ధరించినప్పు డాదురభిమాన ముండుటకు హేతువు లేదు. రాణివాసపు స్త్రీల యధీనమందుండినప్పుడు నాటకము వారిచే కొంతపెంపొందింపఁబడియుండుట సుసాధ్యమే. దీనికొరకే, నాటకకర్తలైన యాస్థానకవులు తమ నాటక ములను, పట్టణములలోను, నగరములలోను గల నాట్య మందిరములయందు ప్రదర్శించుటకు పూర్వము అంతఃపురములలో ప్రదర్శింపఁజేయుచుండిరేమో. రసికలోకపు నాటక మిట్లు కాళిదాసభవభూత్యాదిమహాకవుల నాటక ములలో పరిపక్వమైయుండవచ్చునుగదా.

కార్తీక పౌర్ణమి

చావలి బంగారమ్మ

పత్తులు పలుకకే పడియుండినాయి
వృక్షాలు చూచుచూ పూరకున్నాయి
తనవెంట బడుచున్న
తరుణి చూడడి దేమి
పోవుచున్నాడు తాను
అదు గదుగో
పొంగు లోకాలు గనను.

గాలివుయ్యాలలై కదలుచుండెడి మబ్బు
కనుల కడ్డము రాగ కాలైనతడబడక
పోవుచున్నాడు తాను
తన గర్వ
పొంకములు దెలుపుతూను.

వాద్యములు వినబడవో చోద్యములు కన
బడవో
నిముసంబు నిలువ జేనీడనిలుచునో గాని
పోవుచున్నాడు తాను
గర్వంపు
పొంగు బోకారిపోను.

పక్షికలకలములే పరిభవంబని యెంచి
తెల్ల బోయినమోము తెలియకుండుటకునై
పోవుచున్నాడు తాను
తనువెల్ల
తారుమారగుటచేను.

ఉపాధ్యాయుఁడు - జాతీయత

తిరుమల రంగాచార్యులు

వర్తమానకాలమున 'జాతీయత' అనుపదమును మన మనుదిన మును విసుచుచేయుచున్నాము. ఉపాధ్యాయునికిని జాతీయత కును గల సన్నిహితసంబంధమును జర్చించుటయే యీవ్యాసము ముఖోద్దేశము.

ఉపాధ్యాయుఁడనుపదమునుగూర్చి మొదట జర్చింతము: ఈపద మిపుడు 'అ ఆ' తిద్దించుట అయ్యవారు మొదలుకొని అధ్యాప కులవఱకు నంటిచే నుపయోగింపఁబడుచున్నది. కాని అమర కారుఁడు "ఉపాధ్యాయోధ్యాపకోఽస్య స్యాన్నిష్కాదికృద్గురుః, మంత్రవ్యాఖ్యాకృదాచార్యః—" అన్నాఁడు. క్షీరస్వామి వ్యాఖ్యా నము చేయుచు "ఉపేత్య అధీయతే అస్మాత్ ఇతి ఉపాధ్యాయుఃl" (ఈతని సమీపించి యధ్యయనము చేయుదురు. "అధ్యాపయతి ఇతి అధ్యాపకఃl" (అధ్యయనముచేయించువాఁడు) నిష్కాదికృత్, నిష్కము, సీమంతము మున్నగునని చేయించువాఁడు) గురుఃl, వ్యుత్పత్తి: గృణాతి ఉపదిశతి గాయత్ర్యాదికం గురుఃl—మంత్రవ్యాఖ్యాకృత్ (కల్పసూత్రాదిసహితమైన వేదము నధ్యయనము చేయించి తదర్థమును వ్యాఖ్యానము చేయువాఁడు) ఆచార్యుఁడు. వ్యుత్పత్తి: ఆచారం గ్రాహయతీతి ఆచార్యఃl మనువుగూడ "ఉపనీయతు యఃl పూర్వం వేద మధ్యాపయే ద్విజఃl; సాంగంచ సరహస్యంచ తమాచార్యం విదుర్బుధాఃl." (ఉపనయనముచేసి శిష్యోద్యంగములతో వేదరహస్య మెవఁ డెఱిఁగించునో యట్టిబ్రాహ్మణుఁ డాచార్యుఁడు) అని వచించెను. అధ్యయనమన వేదాధ్యయనమనుట ప్రసిద్ధమెకదా! ఇఙ్, ధాతువునుండి పుట్టినది ధాత్వర్థము నధ్యయనమే. కాన నుపాధాయుఁడు, అధ్యాపకుఁడు, గురువు, ఆచార్యుఁడు అనుశబ్దములను సర్వసామాన్యముగ నందఱికి నుపయోగించు టెంతయొప్పో విజ్ఞులాలోచింత్రు గాక!

ఇక నిపుడు చదువుచెప్పువారల కంతరములఁబట్టి ఆంగ్లభాషా పదములగు "టీచర్" "లెక్చరర్" అనునర్థమిచ్చు 'బోధకుఁడు, ఉపన్యాసకుఁడు,' అనుపదములు చక్కగా అన్వయించునని నాయూహ. ఇక వీరు చెప్పుచదువును, పద్ధతియును విజాతీయములే! పదిగంటలకో పదిమెకుకులు పండ్లతో నొక్కి విసవిస విద్యాశాలల కరుగుట, భోజనప్రకాశము పాఠముముగిసినను ముగియకున్నను బయటికి వచ్చుట, పాఠశాలయూసియు మూయకముందే బ్యాటు గైకొని బంతులాడఁబరుగు లిడుట, పద్దుగ నెలకీతమును గైకొనుట, పంతులుగార్కికి పరిపాటి యైపోయినది. ఇంటిలోనివారి నేడిపించి కొందఱును, ఇల్లిల్లు తిరిగి యింతమోఁగెర మెట్లో గడించి కొందఱును, వసతిగృహములలోని వంటలవారిపై స్వారీతీసి కొందఱును, అన్నముతిన్నశాస్త్రము చేసి పరుసులతోఁ బాఠశాలచేరుట, ప్రక్కవారితోఁ బలుమఱు పకపకలు, పరియాచకములు, అయ్యవారిపృష్టి యటువ్రాలఁగనె దొలుకను మించిన పిల్లివలె నుంకుట, కడుపులోఁగాలుచుండుటచే కడపటిగంట గణగణయని యెపుడు మ్రోఁగునని వేచియుండుట, అదియు మ్రోఁగిన వెంటనే యల్లే లేచి యరుగుట, సాయంకాలము కాఁగనే యాటలకుఁ గొందఱును, పాటలకుఁ గొందఱును, బరువులిడుట, పరీక్షలలో దొంగిలినవికొన్ని, వెంగలివికొన్ని వింత్రవాతలు వ్రాసి ౧౦౦ కి 3౫ కొందఱును, మొత్తముపైఁ గొందఱును, మోసపురీతిని గొంద ఱును గణములను సంపాదించి యుత్తీర్ణు లనిపించికొనుట విద్యార్థుల విద్దెయైపోయినది. "గంతకుఁ దగిన బొంత" యన్న ట్లీవిద్యార్థులకు నాయయ్యవారలకు ముడి చక్కఁగాఁబడినది. జాతీయత సర్వతో ముఖముగ వికసించుటకు మూలకారణభూతులను వీరిస్థితి యిట్లుండ నది సర్వాంగసౌష్ఠవముతో నెట్లు నిలుచును? ఏకొలఁదిమందియోతప్ప బోధకులందఱును విజాతీయవేషధారులే! కాని మహోత్కృనిపుణ్య మా యన వీరిసంఖ్య క్రమక్రమముగఁ దగ్గిపోవుచున్నది. బాహ్యవేష ధారణము తప్పనున్నను భావవిజాతీయత్వముమాత్రము బాగుగ నాటి కొనిపోయినది. అనుకరణమే స్వభావముగఁ గల యర్భకులమాట చెప్పనేల? "యూపం తదోజస్వి తదేవవీర్యం తదేవ సైసర్గిక మున్న తత్వం" అన్నరీతిగ విద్యార్థులందఱు నచ్చముగ నయ్యవారలనే యూహించుకుఁ దెచ్చుచుందురు. ఆచార్య, అంతేవాసులస్థితి కడకు నేఁడిట్లు పరిణమించినది.

జాతీయత యనిన నేమియో జర్చింతము. జాతీయతయన జాతీయునిస్వభావము, లేక కృత్యము. జాతికి సంబంధించినవాఁడు జాతీయుఁడు, లేక జాతికి హితుఁడు జాతీయుఁడు. జాతీయత యను పద మేజాతిపరముగ నుపయోగింపఁబడునో యూజాతీయత యని యర్థము. కాని మనజాతి దౌర్భాగ్యస్థితినిబట్టి యీవ్యాసంశీర్షము

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్‌సన్స్

292, ఎస్ప్లనేడ్, చెన్నపురి. ఈ.

త్రిలింగ
TRILINGA

ప్రస్తుతపు రాజకీయపరిస్థితుల నిష్పక్షపాతముగ జర్చించు వారపత్రిక. దేశాభ్యుదయమునకై పాటుపడుచున్న ఈపత్రిక యందు ఆర్థిక రాజకీయ, సాంఘిక, నైతిక, పారిశ్రామికాది విషయములు నిష్పక్షపాతముగ జర్చింపఁబడుటయేకాక వాజ్ఞ్మయమునకంగములగు విమర్శనములు, పరిశోధనలు, శాస్త్ర చర్చలుకూడఁ బ్రకటింపఁబడుచున్నవి. ఈపత్రికకు తాము చందాదారులుగా చేరి అన్నివిధములఁ దీనియభివృద్ధికి దోడ్పడుదురని ప్రార్థన.

సంవత్సరమువకు చందా రు. 2—8—0.

మేనేజరు:—త్రిలింగ.

328, తండయార్‌పేట, చెన్నపురి.

ఆంధ్రవచనభారతము

ఆదిసభాపర్వములు	ప్రతి 1-కి రూ.	2-8-0
ఆరణ్యపర్వము	,,	2-8-0
విరాటోద్యోగపర్వములు	,,	2-8-0
భీష్మద్రోణపర్వములు	,,	4-0-0
కర్ణ, శల్య, సౌప్తిక, స్త్రీపర్వములు	,,	2-8-0
శాంతిపర్వము	,,	4-0-0

అనుశాసనికము మొదలు ఆశ్వమేధపర్వము వరకు (అచ్చగుచున్నది.)

శతఘంటము వేంకటరంగశాస్త్రికృత

ఆంధ్రవచనభాగవతము

ద్వాదశస్కంధములు, ఒక జేబు సంపుటము, రూ. 6-8-0

,, 3 సంపుటములు ,, 7-0-0

ఆంధ్రవచనరామాయణము

రెండుసంపుటములు రూ. 12-0-0.

హిందూ యువజనసంఘము,
ఏలూరు
Young Men's Hindu Association, Ellore

ఈసంఘము 1904 సం॥ స్థాపింపబడెను. 1918 సం॥ రిజిస్టరుచేయబడెను. ఈ సంఘమునకు రా॥ బ॥ మోతేగంగ రాజుజమీందారుగారిచే రు 50000 (యాభై వేలరూపాయలు) వెచ్చించి దివ్యభవనము నిర్మించి ధర్మ మొసగబడెను. ఇందు దిన, వార, పక్ష, మాసపత్రికలు 60-వరకు వచ్చుచున్నవి. ఆంగ్ల, ఆంధ్ర, సంస్కృత గ్రంథములు 10000 పదివేలువరకు గలవు. మాజిక్ లాంతరు తెప్పించబడినది. ప్రతిసంవత్సరము ఆదాయమునుమించిన వ్యయమగుచున్నది. ఎలక్ట్రిసిటి, కేఁమో ఆవశ్యకము. ఇంకను తెప్పించవలసిన గ్రంథములు చాలగలవు. దాతలెల్లరు రు. 10 లు లగాయతు శాశ్వతనిధిధర్మమునకు సహాయపడి రశీదులును పట్టాలును పుచ్చుకొని గ్రంథాలయాభివృద్ధికై తోడ్పడగోరుచున్నాము. ఇతర వివరములకు:—

రా॥ బ మోతే గంగరాజుజమీందారు,
(ధర్మకర్త సభాధ్యక్షుడు.)

మద్దుల వెంకటచిన్నరాజు,
(ధర్మకర్త సభాగారవకార్యదర్శి.)

ఆంధ్రపత్రికా కార్యాలయము,

పోస్టుబాక్సు నెం. 212, మదరాసు.

కావ్యాత్మ	2	0	0
ఆంధ్ర ఋతుసంహారము	0	8	0
ప్రార్థనగీతావళి	0	4	0
హిందీ తెలుగు బాలశిక్ష	0	6	0
హిందీ తెలుగు మొదటివాచకము	0	6	0
ఏకభాషాలిపిప్రశంస	0	4	0
ఆరోగ్యసాధనము	0	4	0
ఆంధ్రశబ్దచింతామణి	0	6	0
నెహ్రూనివేదిక	0	8	0
శ్రీరామవిజయము	0	4	0
అడవిపువ్వులు	1	0	0
శతకములు:—వృషాధిప, నశ్వేశ్వర, దేవకీనందన శతకములు. ఒక్కొక్క శతకము వెల	0	1	0
అమృతాంజన శతకము	0	1	0

DONGRE'S
BALAMRIT
CHILDRENsTONIC

డొంగ్రే గారి బాలామృతము

బలహీనమైన బిడ్డలకు పుష్టియున్ను, బలమున్ను, ఆరోగ్యము, నిచ్చును. అన్నిస్థలములందు దొరకును.

Madras Agents :—

DAMODAR & CO.,

China Bazaar.

సౌందర్య సాధనము

ప్రతి నవలారత్నము యీ జర్మనీ రబ్బరు సాధనము ధరింపవలెను. విశాలమై సౌష్ఠవమైన రొమ్ము భాగము కలిగియుండి ఎనలేని చక్కదనము పొసగును. నవనవోన్మేషమైన యౌవనదశలోని ఫలవ్యము పొందవచ్చును.

వెల ఒక్కొకటి రు 3/-లు. 3 రబ్బరుల ఖరీదు రు 7/-లు.

ఒకసారి 3 రబ్బర్లు కొనువారికి పోస్టేజి యుచితము.

SCIENTIFIC PUBLISHING CO.,

(Novelty Dept.),

Bhowanipore, Calcutta (6)

(Copyright).

తగ్గింపుధరలు తగ్గింపుధరలు

1. సువర్ణ సూర్యావర్తి

మేహపైత్యము, నిక్కాక, వాంతులు, అశీర్తి. మొదలుసానికి పనిచేయును. తులం రు. 5-0-0

2. శతపుట కృష్ణాభ్రకభస్మము

మేహ, ఉడుకు, అతిమూత్రము, క్షయ, మాన్పును. దీనినిగూర్చి విరివిగా వ్రాయునక్కరలేదు. తులం 3-0-0

3. మాదీఫలరసాయనం

పైత్యము, గేరు, ఉడుకు, మొదలగు వానిని మాన్పును. గర్భిణీస్త్రీలకు మిక్కిలి ఉపయోగము 4 ఔన్సులసీసా 0-12-0

4. కేతకి తైలం

నరములజాలు, తీపు, పక్షవాతములకు చాలామంచిది. 4 ఔన్సులు 0-12-0

5. మహాభృంగామలకి తైలము

శిరోవ్యాధులు, నేత్రవ్యాధులు, మాన్పి జ్ఞాపకశక్తిని వృద్ధిపొందించును. విద్యార్థులు మున్నగు మనోవ్యాపారులకు ముఖ్యము. 4 ఔన్సులు 0-12-0

6. తామరమందు

తామర, తీపు, మొదలగు చర్మవ్యాధులకు మంచిది. 1 ఔన్సు సీసా 0-8-0

మీకు యింకను యేమికావలసినను మాకు వ్రాయుడు.

విరివిగా తీసినవారికి మంచికమీషన్ యివ్వబడును.

కేటలాగునకు నేడే వ్రాయుడు. యీనాముగా పంపబడును.

వైద్యభూషణ, వైద్యరత్న,

గూడూరు మల్లేశ్వరరావు,

శనివారపేట, యేలూరు.



1. పెదపాలెము ఆర్యబాలభూజగ్రంథాలయపు 28-వ వార్షికోత్సవము, అధ్యక్షులు: కా. నాగేశ్వరరావు గారు.



1. తిరువాంకూరు దివాను సర్ మహమ్మదు హబీబుల్లాగారికి అల్లాహు గోవిందదాసుగారి విందు.
2. ఉత్తరహిందుదేశమున సంచారముచేయుటకై కొదలిన మదరాసు హిందీప్రచారకులతో వీడ్కోలు.

కేటి వైట్ రోజు తలనూనె (రిజిస్టర్డు) నెం. 777 బ్రాండు

వెండ్రుక లూడిపోవుటమాన్పి, నూతన అందమును గూర్చును.

హిందూదేశములో ఉష్ణప్రదేశములందు, మీతుంతలములు ఆరోగ్యస్థితిలో నుండుటకు ప్రత్యేకపోషణ మవసరము. కావున మీరు వాడవలసినది కేటి వైట్‌రోజ్ తలనూనె నెం. 777 అది మీ మెదడును చల్లగా నుంచుటయేకాక, తలనొప్పి మున్నగు బాధలు రాకుండ కాపాడును. మీరు కొనునప్పుడు సీసామీద 777 నెం. (రిజిస్టర్డు) బ్రాండుమార్కు గమనింపుడు. సీసా వెల 0-14-0 లు. పోస్టేజి వేరు.

కేటి ఆటో రోజు (రిజిస్టర్డు)

ఇది అసమానమైన వాసన గలది. గులాబిపువ్వుల సారముతో తయారుచేయబడినది. దీనివాసన క్రొత్తగా పుష్పించిన గులాబిపూవుల వాసనవలె అతి మనోహరముగా నుండును.

½ ఔన్సు సీసా రు. 1-12-0 లు. ¼ ఔన్సు సీసా రు. 1-0-0 లు. పోస్టేజి వేరు.

సోల్ ఏజంట్లు:— **ది కతియవార్ ట్రేడింగ్ కంపెనీ,**

కేట్ వాడి మెయిన్ రోడు, బొంబాయి. 4.



ఈగ్రంథము ప్రతిగృహమందుండిన వైద్యసహాయ మక్కరలేదు
ఈగ్రంథము వైద్యునివద్దనుండిన మిక్కిలి సహాకారిగానుండును

50 సంవత్సరముల నుండి

ఆంధ్రదేశమందంతటను కొనియాడబడుచున్న

వస్తుగుణదీపిక

MATERIA MEDICA.
DICTIONARY OF DRUGS MEDICINAL PLANTS EATABLES & etc.

అతిఅవసరమైన క్రొత్తప్రచురణము తయారై అమ్మకమునకు సిద్ధముగ నున్నవి. 1100 పుటలుగల గ్రంథము నిండు క్యాలికోతో సుందరముగ బైండుచేయబడినది.

ఈ గ్రంథము సమస్త వస్తువుల సుగుణ దుర్గుణములను, స్నానము, నిద్ర, వ్యాయామము మొదలగు నిత్యకృత్యముల విధులను యింకను అనేక విషయములను గురించి చక్కగ బోధించు మహత్తర గ్రంథరాజము. ఈ కూర్పునందు అనేక నూతనాంశములం జేర్చి ముద్రింపించితిమి.

వెల రు. 5. పోస్టేజీ ప్రత్యేకము.

కర్తయొక్క ప్రత్యేక [illegible]

బులయిబారు:— వైద్యవిద్యార్థి

[illegible] సీతారామయ్య, [illegible]

విజయలక్ష్మి

జనరల్ అస్యూరన్సు కంపెనీ లిమిటెడ్,

హెడ్డాఫీసు : మదరాసు.

చేర్మన్

సామి వెంకటాచలం చెట్టిగారు యం. యల్. సి.

మేనేజింగ్ యేజంట్లు

పున్నయ్య, చెంచయ్య అండ్ కో., లిమిటెడ్.

అనుమతిపొందిన మూలధనము	రు 5,00,000
జారీచేయబడిన మూలధనము	రు 2,00,000
చందామూలధనము	రు 1,00,000
చెల్లించినమూలధనము	రు 1,00,000

ఆధునికపద్ధతులమీద ప్రజోపయోగకరముగా నడుపబడుచు, శ్రేష్ఠమై నమ్మకమైన

శుద్ధ స్వదేశీ జీవిత భీమా సంస్థ

మాకంపెనీయొక్క నిర్వహణమునుగూర్చి 1934 సం.రం జనవరి 2వ తేది రికార్డుచేయబడిన సుప్రసిద్ధులగు యిండియనుయాక్చ్యరీ, జి. యస్. మరాతే, యం. ఏ., ఏ. ఐ. వీ గారియభిప్రాయము:—

"విజయలక్ష్మి జనరల్ అస్యూరన్సుకంపెనీ లిమిటెడ్‌యొక్క మేనేజింగు డైరెక్టరు, దర్శి వెంచయ్య గారు, కంపెనీ హెడ్డాఫీసునకు దయతో నన్ను ఆహ్వానించి కంపెనీ నిర్వహణమునందు వాడబడుచున్న బహువిధములగు పుస్తకములు, రికార్డులుచూపించిరి. నదరుపుస్తకములు ఎక్కువ తెలివితేటలతో ఆధునికపద్ధతుల ననుసరించి యేర్పాటుచేయబడినని కనుగొంటిని. ఏజంట్లుగూడ తృప్తికరముగా వ్యాపారాభివృద్ధికి తోడ్పడుచున్నారు. ఇప్పటికి కంపెనీస్థాపించి 8 నెలలుగడచినను, పుస్తకములలోని ప్రస్తుతపు లెక్కలనుబట్టి నేను చెప్పగలిగినవిషయమేమనగా, వ్యయములు సరిగాను సాధ్యమైనంత తక్కువగాను మనుషులట్లు ప్రయత్నింపబడుచున్నది. ఈకంపెనీ యిప్పటివలెనే కడుసమర్థతతోను, నమ్మకమైన పద్ధతులతోను నిర్వహింపబడుచున్నచో అది శీఘ్రముగా నభివృద్ధిగాంచగలుగునని నా యభిప్రాయము."

నేడే మాకంపెనీయందుభీమాచేసి మీవృద్ధాప్యదశకును, అకాలమరణము సంప్రాప్తించినచో మీఆలుబిడ్డల పోషణమునకును తగినవసతి కలుగజేసికొనుడు.

విజయలక్ష్మి జనరల్ అస్యూరన్సు కంపెనీ లిమిటెడ్,

4/109 ఆర్మీనియన్ వీధి, మదరాసు.



[illegible]



1. అమరావతి స్తూపపు ఉత్తరపుటంచు-దృశ్యం. 2. అమరావతి అవుటిల బౌద్ధ చిత్రకారులు.

మనకే యొక్కువగ నన్వయించుచున్నది. ఏలన, — ఒక్కొక్క జాతికి నొక్కొక్క రీతియైన వేషమును, భాషయును, ఆచారమును, వ్యవహారమును, సహజములై యుండును. వీనినిబట్టియే యీతడు జీజాతివాడని క్రొత్తవారిని సామాన్యముగా సులభముగా నుర్తింపవచ్చును. దీనఁ గల్లు సుపయోగములుహూఁ చెక్కులు. మచ్చున కొకదృష్టాంతము: విదేశములకుఁ బోయినవాఁ డొకఁ డచటఁ గడగండ్లఁ బడుచుండినపుడు తనదేశస్థుఁ డెవఁడైన నచటికి రాఁదటస్థించిన నతనిఁ గనుకొనుటకు జాతీయతకంటె వేఱుసాధన మెద్ది? అంతవఱకు నొకరిముఖము లొకరు చూడకున్నను స్వదేశ వేష భాషాదులు ప్రోత్సాహపఱచుచుండ నపు డాక్రొత్తవాఁడు కొంత నాపన్ను నికిఁ జేతనైనంతసాయము చేయుఁగదా! పరిచితు లైనచో ఇఁకఁ జెప్పఁబనియేమి? జాతీయవేషధారికానిచోఁ జిరపరి చితులఁగూడ నుర్తింపఁ గష్టమగుచుండుట ప్రసిద్ధమేకదా!

కాన జాతీయత యనునది కాలానుగుణమైన మార్పులతోఁ గూడఁ జక్కఁదిద్దఁ బోషింపఁదగినది. మార్పులనుటలోని యభిప్రాయ మేమన, కాలప్రవాహమునఁబడి కొట్టుకొనిపోవునపుడు మంచివైనను జెడ్డవైనను గొన్నిమార్పులు కలిగియేతీరును. కాని బుద్ధిశాలురు జాతీయము లీమార్పులుహూఁ దేశకల్యాణమునకై యుపయోగపడునట్లు చేయవలయు. లేకున్న ముమ్మందుఁ గీముకర్రుబుదేకాక జాతీయతకు మొదటికే మోసమువచ్చు. ఎవరిపైన జాతీయతాభివృద్ధియంతయు నాధారపడియుండునో యట్టివిద్యార్థులకు జాతీయశిక్షణ నొసఁగుచున్న బోధకుల బాధ్యత యెంతయొక్కువయో, వా రెంత మెలఁకువతో నుండవలయునో వేఱుగ వక్కాణింపనేల? విద్యార్థులశిక్షణ మంతయు విద్యాబోధకులపైనె కొంచెక్కువగ నాధారపడియుండుఁగదా? అట్టియెడ బోధకులకే జాతీయతాభిమానము పూర్ణానుస్వారమంచో వారిమాటలే వేదవాక్యములుగఁ, వారినడవడియే యాచరణముగను దలఁచు విద్యార్థులస్థితి విజాతీయముగనే యుండక తప్పదుగదా! ఇట్టి వీరు పెద్దనాటైనను బాల్యదశనుండి పట్టుబడిన విజాతీయత్వ మెట్లు విడువగలరు?

ప్రకృతకాలస్థితినిబట్టి ఉపాధ్యాయుఁడు, అధ్యాపకుఁడు, గురువు, ఆచార్యుఁడనుపదముల నర్థము నన్వర్థముచేయఁబీలులేదు. విద్యాశాల లన్నియు విజాతీయవిద్యాస్థానము లగుచుండఁ దద్గతాధ్యాపకులలోఁ జొచ్చుక్కిడిది? ఉపాధ్యాయు లనఁబడువారు పెక్కండ్రు ప్రభుత్వముయొక్కయు, దత్పద్ధతులనే తలఁచుగా ననుసరించు స్థానికసంఘములయొక్కయు, నితర ప్రత్యేకసంస్థల యొక్కయు యాజమాన్యమునకు లోఁబడియున్నారు. వేషధారణ మునుగూర్చి కొన్నినియమములుగూడ నేర్పడియున్నవి. ఆనిబంధన లలోఁ గొన్ని విజాతీయవేషధారణమునకుఁ బ్రోత్సాహము నొసఁగు చున్నవికదా యనవచ్చు. నిజమే కాని, యోగ్యమైనవేషము ధరింప వలెనని యీనిబంధనలముఖ్యాభిప్రాయ మటుచే జాతీయవేషధార ణమున కవి యేమాత్ర మడ్డుతగులుటు లేదు. ఏనను గొందఱు భావ దాస్యమునకు లోనై విజాతీయవేషధారు లగుటచే నిబంధనము లెఱుంగనియితరులుకూడ వారిసే యనుసరించుచున్నారు. అట్లు కాక బోధకులందఱు నియమముల యంతరార్థమునెఱిఁగి యైకమత్య ముతో జాతీయవేషధారణము నొనర్చిన వేషధారణవిషయమున నైనను జాతీయతను నిల్పుకొనవచ్చును. ఇపుడిపుడు పునాదుల నేర్ప డుచుఁ గొనుచున్న దాక్షిణాత్యబోధకసంఘము, దానియుపసంఘ ములు నీయంశమును జక్కఁదిద్ది యొక్కుమ్మడి నిక్కార్యము సెఱవేర్పవచ్చును. ప్రస్తుతపాఠశాలలలో(సంస్కృతపాఠశాలలు తప్ప)నధ్యయనమునుగూర్చిమాత్ర మనుకొనినైన నఁకాళీ మనిపి. విశ్వ విద్యాలయాధ్యక్షులు మొదలొక్కొని విద్యాలయబోధకులవఱకు నంద ఱును బ్రకృతవిద్యాపద్ధతి విసర్జింపఁదగినదని విధవిధముల ఘోషించు చున్నారు. కాన మున్ముం దెపుడైన జాతీయవిద్యాప్రణాళిక యేర్ప డునా యనునాళీ యంకురించుచున్నది.

ఇప్పటి పాఠశాలలలో నెక్కువగ శ్రద్ధనైకొని నేర్పఁబడునది యాంగ్లభాష. కాన బోధకులెల్లరుఁ దద్భాషావేత్తలుగనే యున్నారు. ప్రాథమిక పాఠశాలలలోఁగూడ నాంగ్లభాషావేత్తలను బోధకులసంఖ్య క్రమముగ నతిశయించుచున్నది. ఆంగ్లభాషాబోధనకాలమున దానినే యుపయోగింపక తప్పదు. విద్యాలయవ్యవహారముగూడ విదేశభాష నుండి నడుచుచున్నది. ఇంతియకాక దేశచరిత్రము, భూగోళ శాస్త్రము మున్నగునవికూడ నాంగ్లభాషలోనే బోధింపవలయు. విద్యార్థులను బరీక్షలలోఁ బైభాషనే పదింబదిగ నుపయోగింప వలయు ఇట్లుండ స్వభాషావిషయమున సంపూర్ణమున దృష్టినిల్పు టకు వీలెక్కడ? అని ప్రశ్నింపవచ్చు. ఇదియథార్థముకూడ. కాని యిట్టినిమపరిస్థితులు గలవు కాఁబట్టియే విద్యాలయబోధకులు వివే కము నెక్కువగ నుపయోగింపవలసివచ్చినది. ఇట్టిపరిస్థితులలోఁగూడ జాతీయభావమును నిల్పుకొనుటలోనేకదా యొక్కువ నేర్పును గన్ప ఱుపవలయు. అ దెట్లు నిల్పుటన, ఒక విశ్వవిద్యాలయ ప్రణాళికను జూచి మఱొక్క విశ్వవిద్యాలయము గూడ ఆంగ్లభాషనుతప్ప నితరాంశముల నన్నిటిని మాతృభాషలోనే బోధింపవలెనని నిర్ధారణచేయుచున్నవి. కాన నిఁకఁ గొన్నాళ్లలోనే యన్నిటి నాంగ్లభాషలో బోధింపవలెననుట యదృష్యమగును. పాఠశాలావ్యవహారవిషయమున అధికారులతో నుత్తరప్రత్యుత్తర ములు జరుపులలోఁ దప్పనిసరిగ నాంగ్లభాష నుపయోగించియే తీర వలెను. కాన నిం దేమిమార్పుచేయఁబడఁ బ్రస్తుతము వీలులేదు. కాని చిక్కిచిటఁగల్గుచున్నదన బోధకులు విదేశభాషాబో ధనమయమున సులభశైలి యుపయోగింప స్ఫురింపక నడుమనడుమ మాతృభాష నుపయోగించుటయు, మాతృభాషలోమాటాడవలసినప ట్లమతి కారాకయు, సభ్యసభలకును విదేశభాష నుపయోగించుటయు తటస్థించుచున్నది. మాతృభాషలో మాటలాడునపుడుకూడ నవభర

ముగ నాంగ్లభాషాపదముల నుపయోగింతురు. వేళ, వంటవాడు, పిల్లవాడు మున్నగుపదములకుగూడ విదేశభాష నుపయోగించుచున్నారు. వీరినే యూపర్శముగ నుంచుకొన్న విద్యార్థులుగూడ నీవెట్టిలో మున్ముం దడ్డేమి? ఎంతటి యాంగ్లభాషావేత్తలైనను జిన్న నాటినుండి యుర్దూబాలతోఁబాటుగ నలవడియున్న మాతృభాషను మఱచిపోదురా? వారేల నీటికిమాటికి నితరభాషాపదముల నుపయోగింపవలయు? తమభాషలో లేనట్టియుఁ, గల్పించుకొనఁగూడఁ గష్టమయినట్టియు మాటల నుపయోగించుటలో నర్థము కలదు; కాని సులభముగ స్ఫురించు సర్వసామాన్యపదములకు మాఱుగ నితరభాషాపదముల వాడుటలో నర్థమున్నదా? విద్యావంతులు వీరిట్లుప యోగించుచుండుటచే నితరులు గూడ దీనిలో నేమో గొప్పతన మున్నదని యీపద్ధతినే యనుసరింతురు. ఇపు డీపద్ధతి పల్లెలకుగూడఁ బ్రాకి, కొన్నిజాతీయపదము లప్రశ్యములసుస్థితి యరుదంచినది. ఇంతకును గారణమేమన ఏ. బి. సి. డి. లు నేర్చియు నేర్వకముందే స్వభాషలో వ్రాయుటకని, నాలుగుమాటలాడుటకాని నాగరికతకు లోపమని తలఁచినుఁ గ్రొత్తగఁ గొనితెచ్చుకొనిన యీ విజాతీయభాషా జ్యేష్ఠాదేవిని నెత్తికెక్కించుకొనుటయే. ఇట్లుచేయుటయేకాక స్వభాషాగ్రంథములమొగమైనఁ జూడక చదువులకుగూడ విదేశభాషాగ్రంథముల విరివిగ నుపయోగించుటచేఁ దమభాషలో ధారాళముగ మాటలాడుటకుఁ జేతకాకుండి నలుగురిలో మాటలాడవలసిన నైచ్యాను సంధానముకూడ నానవిడిచి చేయుచున్నవన్నచ్చు. దీనికిఁదోడుగ విదేశవేషధారణము, విజాతీయసంప్రదాయము వబ్బినవో వీరిక్రింది విద్యార్థుల కలకనవి వింతవేషములు, విచిత్రభాషణములు, వింత పోకడలుతప్ప మఱేమి? కాన బోధకులు అత్యంతావశ్యకమైనపుడు తప్ప మిగిలినసంపర్కముల మాతృభాష కెక్కువగ వాడుచు భాషావిషయమునఁగూడ జాతీయతను నిలువఁబెట్టవలయు. 'సంఘే శక్తిఃకలౌ యుగే' అన్నరీతిగ బోధకసంఘము లీయంశమున శ్రద్ధఁబూనవలయు.

జాతీయసంప్రదాయములు బోధకులకు జక్కఁగాఁ దెలియవలయు, తెలిసికొనుటయేకాక వాని ననుసరింపవలయు. సర్వధారి సంవత్సరమన్న వగలుచూచువారును, మాఘమాసమన్న మఱికిరాక మార్చిసెలయాయను బోధకులును ఎందులేరు. 'గాంధెస్, అనువఱకు గంగయను పదము తలఁపుకురాని వీరికి 'శతద్రు' నదియే సట్లజ్ అన్నచో నాశ్చర్యము జనింపదా! వైసుంఠకాదశినాఁడు కూడ విందులకుఁదుచువారి వివేకము నేమనవలయు? బంధుమిత్రాదులలో నెవ్వరి కేరీతి లేఖలవ్రాయవలయునో యనుటకూడ దెలియనివా రెందఱు లేరు? మహోత్సవులఁ గాంచినపుడు మనఃపూర్వక నమస్కృతు లర్పించురీతిమాత్ర మెందఱికిఁ దెలియును? బోధకు లనఁబడు కొందఱు స్వభాషాగ్రంథములఁ జదువుసంప్రదాయము కూడఁ దెలియక సామాన్యుఁడగు పల్లెటూరిపంతులు చక్కఁగాఁ జదువుచుండ వినినపుడు పురపురఁ బొక్కఁబలసినదేకదా! పర్వములనాఁ డ్రాకంతపటిపూర్తిగ భక్షించుటతప్ప నవి యేల యాచరింపఁబడు మన్నవో యని తెలిసినవా రెందఱు? తెలిసికొనఁ దలంపైన వీరికిఁ గలదా? జాతీయసంప్రదాయములఁ జక్కఁగ నెఱుంగమిచే దదవలంబకులఁ జూచి తటాలున నవ్వుటయేకాక తలకుమించిన వేగాకోశము చేయు సర్వజ్ఞమ్మన్యులఁ జూచి విజ్ఞులు పరితపింపవలసినదే కదా! చెప్పఁబూన నిట్టి చెన్నియో యున్నది. ఆపర్శప్రాయులను నయ్యవారలే యిట్లుండ సంఘప్రాయముగ వారి ననుసరించు నజ్ఞులను విద్యార్థు లంతకంటె నొకయంజ యధికముగా వైతురు. కాన బోధకులు స్వజాతీయసంప్రదాయ విషయమై పూర్ణశ్రద్ధ గైకొనవలయు. ఇంతియకాక అనాలోచితముగ నిట్టివానిని నిరసించుటలో సహనమహిమకును జాఱుట గూడ మానవలయును.

వ్యాయామక్రీడలపైఁగూడ బోధకులు పరిపూర్ణశ్రద్ధను గైకొనవలయు. ప్రస్తుత పాఠశాలల కనుబంధములుగ బ్యాడ్‌మింటన్, హాకీ, క్రికెట్ మున్నగుక్రీడావిశేషముల నేర్పఁబడియున్నారుగదా! నేటివిద్యాప్రణాళికప్రకార మిని నిర్బంధముగ నాడవలసిన నియమములు లేకున్నను బాలకాలమునుండి యలవాటుపడుటచే నీయాటలు పాఠశాలలోఁడిప్పక యేర్పఱుపవలెనను నభిప్రాయము సర్వసామాన్యముగ వ్యాపించినది. ఒకొక్కపాఠశాలయు నీక్రీడాపరికరములకై యేఁటేఁట నెంతపైకము వెచ్చమొనర్చుచున్నదో చూచినఁ బరితాపము జనించును. విద్యార్థులుగూడ విలువ యెక్కువగల యీపరికరముల విశేషముగఁ గైకొందురు. బోధకసంఘము లీయనర్థమును గుర్తించి యీయాస్థలములఁ బ్రత్యేకనామములతోఁ బేర్కొనఁబడు జాతీయవ్యాయామక్రీడల నేలయేర్పఱుపరాదు? హాకీ, క్రికెట్ మున్నగువానికంటె జాతీయక్రీడ లెక్కువయుపాయకరములు కావుగదా? మీఁదుమిక్కిలి విజాతీయక్రీడావస్తువులపై వెచ్చించువిశేషధనవ్యయముకూడఁ దగ్గిపోవు. విద్యాశాలలలో విధిగ నేర్పఱుపవలయునుకొన్నను వానిలో నేమాత్రము సంబంధములేని క్రీడాసంఘములలోఁగూడ వీనినే యేల యేర్పఱుపవలయు? ఇట్టిసంఘము లీకాలమున నెన్ని యేర్పడుచున్నవో చూడుఁడు. మొత్తముపై నివి యన్నియుఁగూడ విజాతీయక్రీడలఁ బ్రోత్సహించునవియే. విద్యాశాలలలోని విజాతీయక్రీడలఁ జూచియు, విద్యాబోధకులకుఁ గూడ వీనియందుఁ గొంతకుఁగొంత సంబంధ ముండుటచేతను బ్రత్యేకసంఘములుకూడ పరంపరగ నీక్రీడల నేర్పఱుచున్నవి. బోధకులు కొందఱు జాతీయభాషావేషములయావశ్యకతలు గ్రహించి యున్నారు. కాని యీయంశముమాత్ర మింతవఱకు నెవరికి నెదవాటులేదనుట సాహసము కాదు కారణ మేమనఁ గతానుగతికత్వమే! జాతీయవాదులను బోధకులస్థితియే యట్లుండఁ దదితరులఁ గూర్చి తడవనేల?

వాఙ్మయసభాసమావేశాదికముల విమర్శింతము. ఉపన్యాసములలోఁ బస లేకపోయినను ఉన్నతవిషయములు, తప్పవు. ఆచార

ప్రకార మాయనొట్ల నధ్యక్షుమహోదయు నరయక తప్పదు. ఎంత పెద్దయుద్యో గ్యు యధ్యక్షుడుగ దొరికిన నంత మేలు. అన్నియు సమకూడిన అధ్యక్షునాధిక్యమును జెప్పుట యరగంట ఆతనినై చ్యాను సంధానమునంతియ. కల్పోక్తరీతిగ గార్యపర్మి కార్యవృత్తాంత నివే దికకును జనువు టొకగంట. ఇంతలోనే శ్రోతల కింతింతయనరాని విసుగు జనించును. కానఁ జర్చనీయాంశము చకచక చెప్పక తప్పదు. ఉపన్యాసకుఁడు తన్మయుఁడై యుబుసుపోక మాటు లుజ్జగించి ఉపన్యసించిన నొక్కరొక్కరే యూహని బాడుదురు. ఆద్యంతము నధ్యక్షులయభినందనములు కార్యక్రమ ములలో సతిముఖ్యములు. కానఁ బ్రధానాంశము లుపన్యసించుటకు మిగులుకాలము మిగులఁ గొంచెము. వక్తలీ కొంచెపుకాలములోనే శ్రోతల కంచేత వైకుంఠము చూపింపవలయును. ఇట్లుంటచే నీయుపన్యాసకునివేమ మెట్టిది? ఎంతసే పతఁడు వింతమాటలఁ జెప్పెను? ఎవని రూపరేఖా విలాసములు హెచ్చు? ఎవఁడు గడగడఁ జెప్పెను? అనుప్రశ్నములే యచటిశ్రోతలకుఁ గలుగునని గదా! ఎవరో యపరిచితులు, సెకుఁడవిద్యాపంతులును చ్చినపుడు, అట్టివారినంపఁ కాలు కపఱుపవలసినదేకాని ఎప్పుడును ఇనాముపట్టావలె అధ్యక్షపదము నధిష్ఠించువారికి ఇగురుపాగుపువారికి నవసరాభినందనము లేల? విషయము విశిష్టమైనపు డుపన్యాసకులు వేళకై గడియారములఁ జూడ నేల? ఒకగంటకాలములో నుపన్యాసము లున్నవన్నియు ముగింప వలెననుటకంటె నొకపైనదొక్కటి చాలదా? చేఁతకిక్కనయవకాశము చెడిపోవుననుఁ కన్నియు నఖిలభారతసభలు కావుకదా? కాన బోధకు లీ యనవసరాడంబరముల నుజ్జగించి సభాకాలము సద్వినియోగపఱు నట్లు విద్యార్థులకు చెల్లడిచేయవలెను.

ఐన నూత్నపద్ధతుల నన్నిటి నుజ్జగింపవలెనా? జాతీయత యనుపేర విజాతీయముష్టైన యుత్తమపద్ధతులను విడువవలయునా? వేలమునెట్టితో విజాతీయపద్ధతుల ననుసరించు వినేవన శక్తిలేని విద్యార్థుల వినేకులఁ జేయ వీలుపనా యనుప్రశ్నము లీఁ గల్గవచ్చును. జాతీయముష్టైనను, విజాతీయముష్టైనను చక్కనిపద్ధతు లనుసరింపఁ దగినవే. కాని యాపద్ధతులు తమప్రత్యేకస్వామనకుఁ గొనట్లు పరి పుచ్చుకొనవలయుఁ గాని యనర్థకగమలనునన్ని పద్ధతులను కు, చ, లు తప్పక యనుసరింపఁగూడదనియే యీవ్యాసరచనోద్దేశము. ఉన్నవి కొన్నియు, లేనివికొన్నియుఁ జెప్పుచు నుచ్ఛ్వాసనిశ్వాసలవృత్తినున్న బోధ కులే విద్యార్థిపతనమున కుత్తరవాదు లనక తప్పదు. ఇట్టివీరినిఁజూచి విద్యార్థులును, వీరిఁగాంచి పెట్టోలోకమును చెడిపోవుచున్నది. కాన బోధకులు దమయనివేకమువలన జాతీయత కట్టిభంగము గలుగు చున్నదో గ్రహించి సంఘశక్తి నుపయోగించి స్వజాత్యుద్ధరణ మునకుఁ గడంగనుగాక!

ఒకడు

ఉభయభాషాప్రవీణ, ఇంద్రకంటి హనుమచ్ఛాస్త్రి

దయిత జీవితమ్ము నాశించినాడు
ముసలిగొంతుల హుంకరింపులకు దలకి
దిగులుపడినాడు నవనవేందీవరార్ద్ర
హృదయసుకుమారనేత్రాల కొదిగినాడు.

దద్దరిల్లును కులపర్వతాలు కెరలి
ఘూర్ణమైపోవు సప్త మహార్ణవములు
విరుచుకొనిపడ్డ జీవనవిషమభరము
జాలిగా ఆమెకన్నుల వ్రాలినంత.

గ్రుడ్లు నెత్తుటి పొంగు క్రుక్కుకొనినాడు
సానుభూతిని హృదయమ్ము చాచినాడు
గుసగుసలుపోయినారు ముక్కోటిజనులు
తొలగిపోలేదు; హృదయ మందుకొనలేదు.

బుసలుగొట్టుచు చంద్రికావిసరమందు
పర్వకొని రేకురేకు నాశీర్విషమ్ము
క్రక్కినది యెరుగ దామె మహాధ్వమున నవ్వు
మల్లెపూదండ యగునె ఈతెల్లత్రాచు?

ఏటిగాలికి పొంగిన పాటతీపి
కరచుకొన్నది యామె రక్తంపు మెదను
పచ్చివెన్నెల కన్నుల పరుస మరసి
పాటలకు నోచుకోని నిరాభ్యగ్యళము.

ఒకరి చూచిన నొకరు నవ్వుకొనినారు
ఎదతెరచి యాతిథేయ మందిచ్చె నతడు
పేదకన్నుల సుధవోసి పిలిచె నామె
పిడుగుపడినది: ఇరువురు వడకినారు.

పగులదన్నము వజ్రకవాటములను
ఆవులించి గూండ్రించు సింహాల నదిమి
బొబ్బలెత్తింపు! కృతసటాస్ఫోటనమున
యువక, నీస్నిగ్ధహృదయమ్ము ఉడికెనేని.

ప్రాచీనకాలమందలి వ్యవసాయము

చువ్వారి బాలకృష్ణమూర్తి

మనదేశములో పూర్వకాలమునందు వ్యవసాయ మెట్లుండెడిదో గ్రహించుటకు ప్రత్యేకాధార ములు ఏమియు లేకపోవుటచేత శ్రుతిస్మృతులలోను, పురాణేతిహాసములలోను, తరువాత శాస్త్రకావ్యప్రబంధాదులలోను సందర్భానుసారముగ నుదాహరించబడిన చెదురుముక్కలనుబట్టి ఊహించవలసినదేకాని, యిద మిత్థమని నిశ్చయముగా నొక్కిచెప్పుట కేఆధారగ్రంథములును లేవు. ప్రత్యేకముగా వ్యవసాయశాస్త్ర మొకటి యుండియుండినను మన కింతవరకు నెచ్చటను లభ్యముగాలేదు. వృక్షాయుర్వేదము, సస్యానందాది ఖండగ్రంథము లుండినను వాటివలన పూర్వకాలమునందు మన దేశమునందలి వ్యవసాయ మిట్లుండెనని చెప్పుటకు వీలు కలుగకున్నది. కాని, యితరదేశములలో వ్యవసాయాభివృద్ధిమార్గములు తలయెత్తకమునుపే, యీ దేశమందలి వ్యవసాయపద్ధతులు మంచిమార్గములననుసరించియుండెనని దృఢముగా చెప్పుటకు కౌటిల్యుని అర్థశాస్త్రమే ప్రమాణము.

ఈ గ్రంథరాజమును విష్ణుగుప్తుడు, చాణక్యుడు అను నామాంతరములు గల కౌటిల్యుడను మహారాజకీయవేత్త క్రీస్తుశకమునకు పూర్వము నాల్గవశతాబ్దములో రచించియుండెనని చరిత్రకారులు నిర్ధారణ చేసియున్నారు. శ్రీరామచంద్రమూర్తి రావణసంహారము జేసి విభీషణునికి పట్టము గట్టినరీతి నీ మహామహుడు నందవంశమునున్మూలనముచేసి చంద్రగుప్తునికి రాజ్యము నిచ్చినవాడని విష్ణుపురాణాదిగ్రంథము లుద్ఘోషించుచున్నవి. ఈ అమూల్యగ్రంథము నతిప్రయాసపైన సంపాదించి ఆంగ్ల భాషాంతరీకరణముతో ప్రచురించిన మైసూరు సంస్థానాధీశుల ప్రాచ్యగ్రంథ భాండాగారాధ్యక్షులగు శ్రీయుత ఆర్. శ్యామశాస్త్రిగారి రెంతయు అభివందనీయులు. వారి భాషాంతరీకరణసహాయము లేనిదే పాఠకులను సరిగా అర్థముచేసుకొనుట బహు కష్టము. ఇందు రాజనీతి తంత్రమంతయు నూటయాభై అధ్యాయములుగా విభజింపబడి, యితర ధర్మశాస్త్ర ములరీతినే సూత్రములుగా గద్యపద్యాత్మకముగా రచింపబడినది. అందు వ్యావసాయికవిషయములను బది పండ్రెండు అధ్యాయములలో సూక్ష్మముగా వివరించిరి. వాటిలో "సీతాధ్యక్షుః" వ్యవసాయాధ్యక్షుని విధులను నిరూపించిన అధ్యాయములో నేద్యపుసంగతులెన్నో కలవు. అందు ముఖ్యసూత్రము లీక్రింద నుదాహరించబడినవి:

"సీతాధ్యక్షుః కృషితంత్రగుల్మవృక్షాయుర్వేదజ్ఞస్తజ్ఞసఖోవా సర్వధాన్యపుష్పఫలశాక కందమూలపాల్లీ క్యక్షౌమకార్పాస బీజాని యథాకాలం గృణయాత్."

(వ్యవసాయాధికారి (సీతాధ్యక్షుడు) తరు గుల్మల తాదులను పెంచుటలో తగినవ్యవసాయజ్ఞానము కలిగి గాని, అట్టిశాస్త్రజ్ఞానము గలవారి సహాయమునుపొంది గాని ధాన్యపుష్పఫలశాక కందమూలాదుల విత్తనములను యుక్తకాలములో భద్రముచేయవలెను.)

"బహుమూలపరిక్లిష్టాయాం స్వభూమౌ దాస కర్మకరదండప్రతికర్తృభి ర్వాపయేత్."

(తృప్తికరముగా బహుపర్యాయములు దున్న బడిన రాజన్యభూములయందు నాఖర్లచేతనున్ను, కూలీలచేతనున్ను ఖైదీలచేతనున్ను విత్తనములను చల్లించవలెను.)

" కర్షణయన్త్రోపకరణబలీవర్దైశ్చ సంగం కారయేత్."

(వ్యవసాయపుపనిముట్లు, పశువులు తక్కువగుటచే పైవాళ్లచే చేయించివలసినపని చెడిపోనట్లుగా నుండవలెను.)

" కారుభిశ్చ కర్మారకుట్టాక మేదకరజ్జు వర్తక సర్పగ్రాహాదిభిశ్చ."

(కమ్మర్లు, వడ్రంగులు, తోలులు కోయువారు, త్రాళ్లువేయువారు, పాములనుపట్టువారు, మొదలగువారి సహాయమును సంపాదించుటలో ఆలస్యముచేయరాదు.)

" తేషాం కర్మఫలవినిపాతే తత్ఫలహానం దండః."

(పైవాళ్లవలన గలిగేనష్టమునకు తగినంత అపరాధమును విధింపవలెను.)

" షోడశద్రోణం జాంగలానాం వర్షప్రమాణ మధ్యర్ధ మనూపానాం దేశవాపానా మర్ధత్రయోద శాశ్మకానాం త్రయోవింశతి రవన్తీనా మమిత మపరా న్తానాం హైమన్యానాంచ కుల్యావాపానాంచ కాలతః."

(ఎడారిప్రదేశములలో కురియువాన ౧౬ద్రోణ ములుండును. తేమగలచోట్ల ఇంకొక అర్ధభాగ మెచ్చుగా నుండును. వ్యవసాయయోగ్యమైన దేశములలో మహా రాష్ట్రములో ౧౩౫ద్రోణములు, ౨౩ద్రోణము లవంతి లోను, పశ్చిమదేశములో అమితవర్షమును హిమాలయ ప్రాంతము మొదలగు వ్యవసాయమున కుపయోగపడు నీటికాలువలుగల ప్రదేశములలో అమితవర్షము కురి యును.)

" వర్షాత్రిభాగః పూర్వపశ్చిమమానయోః
ద్వాత్రిభాగా మధ్యమయోఃసుసమా రూపం.—"

(కురియువర్షములో మూడోవంతు సస్యారం భాంత్యమాసములయందును మిగిలిన రెండువంతులు మధ్యకాలమున కురిసినయెడల సస్యానుకూలవర్షమని చెప్పనగును.

" తస్యోపలబ్ధి ర్బృహస్పతే స్థానగమన గర్భా ధానేభ్యః శుక్రోదయాస్తమయచారేభ్యః సూర్యస్య ప్రకృతివైకృతాచ్చ—"

(బృహస్పతి స్థితిగమన గర్భాధానాదులను బట్టియు, శుక్రోదయాస్తమయ చలనాదులను బట్టియు, సూర్యుని ప్రకృతివికృతులబట్టియు వర్షపాతమును సూచించవచ్చును.)

" సూర్యాబీజసిద్ధిః, బృహస్పతే స్సస్యానాం సమ్యక్కారితా, శుక్రా ద్వృష్టి రితి.

(సూర్యునివలన బీజోత్పత్తిని, బృహస్పతివలన సస్య వృద్ధిని, శుక్రునివలన వర్షపాతమును కనిపెట్టవచ్చును.)

" త్రయస్సప్తాహికా మేఘా అశీతిః కణశీకరాః;
షష్టిరాతపమేఘానాం ఏషావృష్టి స్సమాహితా,
వాతమాతపయోగంచ విభజ న్యత్ర వర్షతి,
త్రీణికర్షకాంశ్చజనయ త్ర సస్యాగమో ధ్రువః"

(ఏడురోజులువిడవకవర్షించుమేఘములు మూడు, తుంపరలుమాత్రముపడుమేఘములుయెనభయి,ఎండతో కలిసివర్షించు మేఘములు అరవయి. ఇదే వర్షపాతము.)

గాలి యెండ లేకుండ మూడుదిక్కులు దున్నుట కనుకూలమగునట్లు వర్షించినయెడల మంచిపంటలు పండుట నిశ్చయము.

" తతః ప్రభూతోదక మల్పోదకంవా సస్యం వాపయేత్—"

కనుక వర్షపాతముయొక్క హెచ్చుతగ్గుల ననుసరించి ఎక్కువనీరు తక్కువనీరు కావలసినపైర్లవిత్తనములను చల్లించవలెను.

" శాలి వ్రీహి కోద్రవ తిల ప్రియంగు దారక వరకాః పూర్వవాపాః—"

(వరికలకములు, ఆరికలు, నువ్వులు, సజ్జలు, పిల్లిపైసర మొదలగు పూర్వసస్యములను వర్షారంభమున చల్లవలెను.)

"ముద్గమాషశైబ్యాః మధ్యఫాపాః—"

(పెసలు మినుములు మొదలగునవి మధ్యకాల మున పండ్లనవలెను.)

"కుసుమ్భమసూర కుళుత్థ యవగోధూమ కలా యాతసీ సర్షపాః పశ్చాద్వాపాః—"

(కుసుమలు, మసూరీలు, ఉలవలు, యవలు, గోధుమలు, పప్పుదినుసులు, సీమఅవిసి, ఆవాలు వర్షాకాలాంతమున చల్లవలసిన సస్యములు.)

"యథర్తువశేనవా బీజావాపాః"

(లేక, ఋతువులమాస్పునుబట్టి విత్తుచుండవలెను.)

"నాపాతిరిక్త మర్ధపీతికాః కుర్యుః."

(కూలీలు చాలక చల్లకుండా మిగిలినభూమిని సగముపాలికి పండించుకునేవాళ్ల కీయవలెను.)

"స్వపీడ్యోజీవినోవా చతుర్థ పంచభాగికాః యథేష్ట మనుసరిభాగం దద్యు రన్యత్ర కృచ్ఛ్రేభ్యః స్వసేతుభ్యః."

(స్వయముగా కష్టపడి పనిచేయువారలకు పండిన పంటలో నాలుగవ వంతుకో, అయిదవ వంతుకో విడిచి పెట్టవలయును. వ్యవసాయము చేయుటకు కష్టతరమైతమ స్వంతభూములు మినహా మిగిలినవాటిని పండించువారికి భారము లేకుండా వాళ్లిచ్చువంతుకే యియ్యవలెను.)

"హస్తప్రావర్తిమముదక్భాగంపంచమందద్యుః."

(చేతులతో నీళ్లుతోడుకుని సాగుచేయువారు నీటిపన్నుక్రింద పంటలో అయిదోభాగ మియ్యవలెను.)

"స్కంధప్రావర్తిమం చతుర్థం."

(బుజాలమీద నీళ్లుమోసి పండించువారు పంటలో నాలుగోభాగ మియ్యవలెను.)

"స్రోతోయన్త్రిప్రావర్తిమంచ తృతీయం."

(నీళ్లుతోడు యంత్రములతో పండించువారు మూడోవంతు.)

"చతుర్థం నదీసర స్తటాకకూపోద్ఘాటం—"

(నదులు, సరస్సులు, చెరువులు, బావులలోనుండి నీరుతోడి పండించువారు పంటలో నాల్గవవంతు నీటి పన్నువ యియ్యవలెను.)

"కర్మోదక ప్రమాణేన కేదారం హైమనం గైష్మికంవా సస్యం స్థాపయేత్—"

(లభ్యమగు కూలీలనుబట్టిన్ని, నీటివసతికి తగినట్లుగా వ్యవసాయాధ్యక్షుడు మాగాణిపైర్లుగాని, శీతకట్టు పైర్లనుగాని, వేసవిపంటలనుగాని పెట్టించవలెను.)

"శాల్యాదిజ్యేష్ఠమ్—"

(వరిపైరు ఉత్తమము)

"మండో మధ్యమః"

(కాయగూరలు మధ్యమము.)

"ఇతుః ప్రత్యానరః ఇతుమోహి బహ్వాబాధా వ్యయప్రగాహిణశ్చ."

(చెరకు కనీసము. చెరుకుకు వ్యయప్రయాస లెక్కువ.)

ఇంకను నేలలస్వభావములను ఉత్పత్తినిబట్టి వాట్లలో వేయతగినపైర్లు వివరించబడినవి. విత్తనములు భద్రముగా నుంచుటకు తగుయేర్పాట్లు చెప్పబడినవి.

విత్తనములను చల్లునప్పుడు చేయవలసినవిధులును, ఈక్రిందిమంత్రమును చెప్పబడినవి.

"ప్రజాపతయే కాశ్యపాయ దేవాయచనమః సదా, సీతా మే బుధ్యతాం దేవీ బీజేషుచ ధనేషుచ."

పనివాళ్లకీయవలసినజీతములుభత్యములువివరించబడినవి.

దేవబ్రాహ్మణనివేదనము చేయవలసిన సంగతులును పరిగయేరుకొనుట ధర్మములు చెప్పబడినవి. చేలను కోసి కుప్పలువేసి కళ్లములలో గమనించవలసినవిధానములుపేర్కొనబడినవి.

కొలతలు, తూనికలు, దేశకాలములను విభజించు మార్గము లెన్నో చెప్పబడినవి.

ప్రభువులకొట్లమీద అధికారులవిధులను చెప్పటలో వ్యవసాయమునకు సంబంధించినసంగతులు విశేషముగా వివరించబడినవి.

ఇట్టి విశేషాంశములు గలిగిన గ్రంథరాజమును తగినవారు ఆంధ్రీకరణము నోనర్చి ఆంధ్రదేశమున కుపకారము చేయుటకు ప్రార్థించుచున్నాను.

అప్పల వీరవెంకటజోగయ్యశాస్త్రి
(కవిమిత్రమండలి)

చండభాస్కరఖరకర సంచయంబు
అగ్నికీలలఁ గురియించి నట్లు దోఁప
సర్వజీవితకోటులు సంచలింప,
అబ్జజాండము తహతహ లాడఁజొచ్చె!

సరసు లింకెను సెలయేళ్లు తఱిఁగిపోయె
లలితశృంగారవనవృక్షరాజి బడలె
పాంథజనకోటి మృగతృష్ణపాలఁ బడియె
నోలి గ్రీష్మర్తుదీర్ఘదినాలవేళ.

ప్రీతిఁ గార్తాంతికులు గ్రహవీక్షణముల
గతులఁ దిలకింప; ఛాందసగణములెల్ల
సంచితగతి సహస్రఘటాభిషేక
మీశునకుఁ జేసి పూజించి రెల్లవిధుల.

ఆకసంబునఁ గనుపించె నంత చిన్ని
జలదఖండాలు నీలపుం జాలువోలె
స్మరహరుని దిక్కునం దోఁచె మెఱుఁగుదీగ
వానకురిసెను గడుపువ్వుసోనవోలె!

భూజనంబులు సద్భక్తిఁ బూజసేయ
నమలసంతోషరసపూరితాత్ము లగుచు,
నమరకోటులు రాల్చు హర్షాశ్రులనఁగ
నాఁటి వర్షంబు చెన్నొందె నందునందు!

ప్రబలజంఝానిలోద్ధూత బహుళభయద
ఘుమఘుమధ్వానసంకీర్ణ ఘోరనిబిడ
నీలనీరదసంఘాత నిర్గమములు
కానుపించెను మఱునాఁడు గగనవీథి.

సలిలదంబుల కెదురేగె చాతకంబు
చండకరుఁ జేరె పరివేషమండలంబు
కుక్కుటారావమును సల్పె కోకిలంబు
జనులు సుదియఁబడ నిద్రగనుపు దోఁచె!

భూరివారణకరనిభధార లెసఁగ
నాకసము చిల్లివడినట్లు లమితగతిని
నింగి నేలయు నేకమై పొంగిపారలఁ
గురిసె నెడలేక వారంబు కుంభవృష్టి!

మిట్టుఁబల్లంబు జలరాశి మేదినియును
నొక్కతీరునఁ గాన్పించె లెక్కలేక
నురుఁగుకెరటాలతో నోడల్ విసుచుకొనుచు
వచ్చె గౌతమి ప్రజ తన్ను మెచ్చిచూడ.

తీర మొఱయుచుఁ జనుదెంచు తీరు గాంచి
యంచితంబుగ భయభక్తు లతిశయిల్ల
పౌరకాంతలు పుష్పాలఁ బసుపుకుంకు
మముల గౌతమిఁ బూజించి మఱలి రంత.

రమ్ము మానోమునంట! రారమ్ము తల్లి!
మాతృగమనాపహారి! సమ్మాన్యచరిత!
లీలఁ జరియింపు గోదావరీప్రవంతి
యంచు నెంజలులిడె జను లాత్మ లొంగ!

క్షుభితకుటిలతరంగనిర్ఘోషణములు
వాతచలితోరుభూరుహధ్వానములును
ప్రథితమండూక సంకులారావములును
భూనభోంతరములు నిండిపోయె నంత!

సందె - నీక కనుచీఁకటిసమయమందు
సగము మునిఁగిన లంకల చక్కఁ బెక్కు-
తాళవృక్షాలు కనుపించె దవ్వుదవ్వులఁ
దలలు విరబోసికొన్న భూతాలపగిది.

చలితనిర్ఝరిణీవీచికలను దేలి
లీల నూఁగుచు చిన్నియుల్లాలఁబోలి
దరికిఁ జనుదేరయత్నించు తరణి యొకటి
గౌతమిని దోఁచె దూరానఁ గన్నుఁగవకు.

ప్రళయకాలమహాధ్వాంతపటలసదృశ
తిమిరసంఘాత మెల్లెడ దీటుకొనఁగ
సర్వశూన్యంబుగాఁ దోఁచె జగతిఁగన్ను
దెఱచినను మూసినను నొక్కకరణి నంత!

జగతినంతయు మెఱయించి సంభ్రమించి,
మబ్బుతునుకలలో మటుమాయమయ్యె
విమలవిద్యుల్లతాకాంతి వీక్షణంబు -
ఏనుల మిఱుమిట్లు గొలుపుచు క్షణములోన!

అసలె వర్షంబు దానిపై నంధకార -
మశనిపాతంబు - నామోద అనిలభూత
మట్టిసమయాన ధైర్యం బడెట్టు నిలుచు
మఱచితిని నావమాట, యమ్మెఱుపు మాట!

కాంచుచుండఁగ విడియె మేఘాల గుంపు
తళుకుమంచును దారకావళులు దోఁచె
పిదప చంద్రోదయం బయ్యెఁ బిండియార
బోసిన విధాన వెన్నెల పొలుపుమీఱ!

హిమకరుఁడు నాదుమేను దహింపసాగె
క్రమ్ముకొనె రోమకూపాల ఘర్మజలము
మండె కన్నవ యది యేమి మాయయొ నట
నప్రయత్నాన "వెన్నెల" యంటి నేను!

జాముపొద్దెక్కె- వెన్నెల యేమి? ఏలన
రింతలా యంచు నాసతి సుంత నవ్వె -
సూర్యకిరణాలు మేనెల్లఁ జుట్టుకొనఁగ
కన్నువిచ్చితి విభ్రాంతిఁ గలయటంచు!

నంది

—కొత్తపల్లి సుబ్రహ్మణ్యము, కాకినాడ.

ది యునైటెడ్ యిండియా లైఫ్ అస్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్.

చారిత్ర ప్రసిద్ధిగాంచిన చెన్నపురిపట్టణమున పురాతకముగ స్థాపింపబడిన జీవితభీమాసంస్థ

మంచినమ్మకము జాగ్రత గలిగిన కంపెనీ. కేవలము భారతీయులచే నిర్వహింపబడుచున్నది.

"యునైటెడ్ యిండియా"యొక్క వర్తమానస్థితి, మితవ్యయముసామర్థ్యము మిళితమైయున్న భారతీయుల నిర్వహణాప్రవీణతకు నిదర్శనముగ నున్నది.

యునైటెడ్ ఇండియాలోని పాలసీ నమ్మకమైన పెట్టుబడి

యునైటెడ్ యిండియా యేజన్సీయనగా, గౌరవప్రదమగు స్వతంత్ర జీవనోపాధియూర్జించుచు సాంఘికసేవచేయుట యని తాత్పర్యము.

వివరములు హెడ్డాఫీసునుండిగాని, బ్రాంచీలనుండిగాని, లేక దేశములోని చీఫ్ యేజంట్లు, యేజంట్లు, యితరప్రతినిధులు మున్నగువారినుండి గాని బడయవచ్చును.

హెడ్ఆఫీసు:
" యునైటెడ్ఇండియా
అస్యూరెన్సు బిల్డింగ్సు "
శంభదాసవీధి, పోస్టుబాక్సు నెం. 281
మద్రాసు.

యం. కే. శ్రీనివాసన్,
మేనేజింగు డైరెక్టరు.

గొప్పరకము సబ్బులను ఉచితనమోనాలపరీక్షించి
మీరే తెలిసికొనుడు

కామినియా టాయిలెట్ సబ్బులు

మీరు ముఖ్యముగా కోరెదరు
మనోహరములైన నానావిధ వాసనలతో నిండిన
శ్రేష్ఠమగు సబ్బులు

మకోల్లాసము గలిగించు పరిమళముతో గూడిన గొప్పరకము. "కామినియా టాయిలెట్ సబ్బులు" మీకు యింపుగా నుండును. "కామినియా టాయిలెటు సబ్బు" శరీరమును శుభ్రపరచి మృదువుగా నుండునట్లు చేయును. ఈక్రింది "కామినియా టాయిలెటు సబ్బులు"లలో నేదియైనను నిత్యస్నానమునకు వాడినచో శరీరము మృదువుగానుండి హాయిగానుండును.

"కామినియా వైట్‌రోజ్‌సోప్" గొప్పరకము సబ్బు, గులాబివాసనలను వెదజల్లు చుండును.

"డిల్‌బహార్ సోప్" "ఆటో డిల్‌బహార్" పరిమళము గలది. దానివాసన చిరకాలము నిలచును.

"కామినియా శాండల్‌సోప్" శుద్ధ చందన పరిమళముతో ఘుమాయించు చక్కని సబ్బు. మిక్కిలి యింపుగాను, మనోజ్ఞముగాను నుండును. ఒక్కొక్కరకము 8 బిళ్లలుగల పెట్టె. రు. 1-0-0. పోస్టేజి వేరు. పైరకము సబ్బులలో యొకదాని ఉచిత నమోనాకై 0-0-6 పోస్టుబిళ్లను పంపుడు.

సోల్ ఏజంట్లు :— **ది ఆంగ్లో యిండియన్ డ్రగ్ అండ్ కెమికల్ కంపెనీ,**

285, జిమ్మా మశీదు, బొంబాయి. 2.

BADSHAHI SOAP

ప్రపంచ ఖ్యాతి గనిన

బాద్‌షాహి సబ్బు

సువాసనతో కూడినది. ఎల్లవుడు నుపయోగింపుడు

నవీన రోమనాశని

వెంట్రుకలను రాల్చివేయు రకములలో నీసబ్బు ఒక్కటియే మిక్కిలి శ్రేష్ఠమైనది
నిరుపయోగమైన నమూనాలను జూచి మోసపోకుడు
నాజూకైన టిన్ను పెట్టెలలోగల 3 బిళ్లల వెల రు. 1-0-0 పోస్టేజి ప్రత్యేకము.
ప్రతిచోటను విక్రయింపబడును.

C.C.MAHAJAN & Co BOMBAY.2

Madras Agent:-
J. M. SHETH,
26; China Bazar.

1. అఖిల భారత మహిళా మహాసభ సమావేశము, చెన్నపురి. అధ్యక్షురాలు: శ్రీమతి కృష్ణమాచార్యులుగారు.

2. తేడీ విల్లింగ్డను వైద్య పాఠశాల (ఎగ్మూర్) వార్షికోత్సవము.

1. లండనున మహోత్సవ [illegible] మిషన్ ఐరియల్ లిస్టరుగారు మదరాసు స్వదేశీ ఎంపోరియమును దర్శించుట.

2. మదరాసు చీనా[illegible] కి. పి. కామ్ అంసు కో., ఔషధాగారము ప్రారంభోత్సవము.

జపాను—జాతీయాభివృద్ధి

ప్రతివాదిభయంకర పార్థసారథి బి. ఎ., బి. కామ్., ఎల్. ఎల్. బి.,

జపాను ఎక్కడనున్నదియు నాగరికప్రపంచమున కెబ్బది సంవత్సరములకుపూర్వ మెవరికిని తెలియదు. ఏకాలదిమందికో జపాను పసిఫిక్ సముద్రమున నున్న యొకచిన్నద్వీపమనిమాత్రము తెలిసియుండిన నుండవచ్చు. అంతమాత్రమే. అట్లంతవరకును నామరూపములులేని జపాను, నేడు, ప్రపంచమందలి ముఖ్యరాజ్యములలో నెల్లరచేతను గణన చేయబడుచున్న యొప్పదవిని పొందియున్నది. నేడు జపా నేమిచెప్పినను, ఏమిచేసినను ప్రపంచమంతయు నాతురతతో చెవులొగ్గి విని గమనించుచున్నారు. మొన్నమొన్నటివరకు నానాజాతిసమితిలో జపాను చాలాముఖ్యమపదవి నధిష్ఠించియుండినది. నేటికి, నానారాజ్యసమితి (League of Nations) నిగూఢధిక్కరించి, మొత్తముమీద ప్రాక్పశ్చిమరాజ్యములెల్లదస్సెదురొక్కనినను లక్ష్యపెట్టక, తననిశ్చితమును సాగించుకొనుటకు బలయుక్తి సామర్థ్యములను సంపాదించినది. ఇట్టిమహోదృష్టమసు జపానుఅభివృద్ధి ప్రపంచ చరిత్రయందు శాశ్వతస్థానమును గొంది, దేశ మెంతక్లిష్ట పరిస్థితులలో నుండినను, దుస్సాధ్యములను నాటంకము లెన్నియుండినను, నెట్టిలోటుపాట్లుండినను, నేదేశమైనను, విసుగువిరామములేని పట్టుదల, స్వార్థహీనమైన దేశభక్తివలన దేశము నెంతటిమహోన్నతపదవికి, యెంత స్వల్పకాలములో లేగలదో ప్రత్యక్షనిదర్శనముగ నుండగలదు. అందునువిశేషించిగతవ సంవత్సరమునకుపూర్వము, నేడుహిందూదేశ మెట్టిస్థితియం దున్నదో, అంతకన్న నీచశోకయందుండియు, స్వశక్తిచే నిట్టిమహోన్నతిని బొందగలిగినదన్నచో, తనసవకాశములు గలిగినచో, దేశాభిమానము తమరక్తనాళములయందు ప్రవహించుచున్నచో జపానుదేశము నాదర్శముగ గొని, ప్రతిభారతీయుడును తనదేశాభివృద్ధికై ప్రాణములైన ధారవోయుటకు వెనుకంజవేయడు.

నేటి జపానురాజ్యము విస్తీర్ణము సుమారు ౨,౬౦,౬౦౮ చదరపుమైళ్లు. నేటి జపానురాజ్యమున హోన్షు (Honshu), షికోకు (Shikoku), క్యూషు (Kyushu), హోక్కైడో (Hokkaido), కురైల్ (Kuriles), లూచూ (Luchu), షాగలియన్ (Shagalien), కొరియా (Korea), ఫార్మోసా (Formosa) ఇంకను ననేకచిన్న ద్వీపములు కూడియున్నవి. ఈరాజ్యపు జనసంఖ్య గతవ సంవత్సరపు జనాభాశాఖాలక్షకారము సుమారు, ౫,౬౦,౦౫,౫౧౦. దేశమంతయు పర్వతపంక్తులతోడను, నన్నిపర్వతములతోడను నిండియున్నది. చిన్నచిన్నద్వీపము లగుటవలన, నదులు చాలచిన్నవియు, వడిగా ప్రవహించునవియు నగుటచే నౌకాయానమున కుపయుక్తము కాదు. కాని వ్యవసాయమునకును, విద్యుచ్ఛక్తి నుత్పత్తి యొనర్చుటకును నవసరమగునీటిని వర్షాధిక్యముచే నీనదులు నిరాటంకముగ సరఫరా చేయుచున్నవి. చిన్నసరస్సులును, చెరువులును దేశమంతయుతోడ్పడుచున్నవి. పర్వతమయమగుటచే, విశాలమగు సమప్రదేశములు లేకున్నను, కొండలోయలు, ఇతరములగు చిన్నమైదానములు మిక్కిలి సారవంతములైనవి. అందు పెద్దనదు లగు టోన్ (Tone), అరకావా (Arakawa) నదులచే తడుపబడి టోకియో (Tokio), యోకహామా (Yokohama) మొదలగు ముఖ్యపట్టణములకు నిలయమై, కోటిజీవులకు పైగా ఆశ్రయస్థాన మగు క్వాంటో మైదానము ముఖ్యమైనది. జపానురాజ్యము మొత్తముమీద అధికముగా ద్వీపములయొక్కయు, ద్వీపకల్పములయొక్కయు సముదాయమగుటచే విస్తారమైన సముద్రతీరమును, అత్యధికమగు హార్బరులును, నౌకాశ్రయములును కలవు. జపాను శీతోష్ణపరిస్థితుల ముఖ్యస్వరూపము సకాలవర్షము (Monsoons). వేసవియందును, వర్షాకాలమందును వర్షములు మిక్కుటముగ నుండును. శీతకాలమందు శీఘ్రమగుగాలియత్యధికముగ వీచుచుండును; తరుచుగా తుపాను గాలివాన ఇబ్బందుల గలుగజేయుచుండును. వృక్షజాతులు, జంతువులు, పక్షులు మిక్కిలి విరివిగా మండుటయే కాక ప్రపంచమం దితరప్రాంతముల నెచ్చటను లేని కొత్తరకములగు జాతులు జీవకములు గలవు. దేశమంతయు బర్వతమయమై యుండుటచే ధైర్యసాహససమన్వితులగు హిమాలయప్రాంత శూరులవంశీజులకి నిలయమాయెను.

జపాన్ దేశము చిరకాలముండియు సోగా (Soga) వంశీయుల పరిపాలనలోనుండి, కాలక్రమమున నధికారమంతయు, ౮-వ శతాబ్దమున షోగన్లను జమీందారులహస్తముల చిక్కి రాజకీయము మూడుమూలకు త్రోసివేయబడినది. జపాన్ రాచరికమంతయు నప్పటినుండియు గూడా వ సంవత్సరమువరకును షోగన్లు శాసనములందేయుండెను. ఈషోగన్లు ప్రభుత్వము కేవల విలాసప్రియులలోడను, క్రౌసుబోతులతోను, జూదగులతోను నిండి

యుండుటచే, దేశము నానాటికి దౌర్భాగ్యస్థితికి రాదొడగినది. సాంఘికముగ దేశము మిక్కిలిహీనగతికి వచ్చినది. ప్రజలలో తారతమ్యము లధికములై, పరిపాలకజాతివారు, జమీందారులు తమ కన్న తక్కువవారియెడ చాలనీచముగ ప్రవర్తించుచుండిరి. పాశ్చాత్యమతబోధకులు, వర్తకులు, నితరదేశములకువలెనే జపానుకుగూడ రాదొడగిరి. విదేశీయులు సందుదొరకినదిగదాయని, తమ కర్తవ్యాధిక లాభకరమగు పద్ధతులపై, శక్తిహీనమైయున్న షోగనేటుప్రభుత్వముతో సంధిమార్గముల నేర్పరచుకొని, జపానులో, జపానీయులకన్న నధికమగు సదుపాయముల సంపాదించిరి. అందువలన జపానుప్రజలలో షోగనేటుప్రభుత్వముపై నసహ్యతయు, విదేశీయులపై నీర్ష్యయు నానాటికి వృద్ధికాబొచ్చినవి. దేశమం దెల్లెడ నసంతుష్టి, కలహములు, తిరుగుబాట్లు, కల్లోలములు అధికముగాబొచ్చెను.

సాంఘికముగా జపాను అనేకశతాబ్దము లితరదేశములతో సంపర్కము లేకమాత్రము లేక మూల నొదిగియుండుటచే నభివృద్ధికి మార్గము లేదాయెను. భూస్వామిఅధికారపద్ధతి (Fuedalism) ప్రబలి, దేశమంతయు దాదాపు 300 చిన్నస్వతంత్ర సంస్థానములక్రింద విభజింపబడి తత్సంబంధమైన బాధ లధికముగా నుండెను. ఆర్థికముగా దేశము చాల దరిద్రస్థితియం దుండెను. ఆస్తిప్రాణములకు భద్రత లేకుండెను. బలవంతులు, జమీందారులు శక్తిహీనుల నడగద్రొక్కి వారిప్రాణము, ధనము నపహరించుచుండిరి. దేశప్రజలలో సాంఘిక విభేదము లధికమై సమానత్వము, స్వాతంత్ర్యము నశించిపోయెను. రైతులు భరింపశక్యముకాని ప్రభుత్వపుపన్నులచేతను, సర్వాధికార సమన్వితులగు భూస్వాముల లంచములతోడను పీల్చి పిప్పిగా జేయబడిరి. తుదకు కొన్నిచోట్ల ఎవనికి వాడు తనకునచ్చిన వృత్తి నవలంబించుటకుగాని, తన యిచ్చవచ్చినచొప్పున నడచుటకుగాని, స్వాతంత్ర్యము లేకుండెను. జమీందారులు మొదలగు ఉన్నతవంశీయులు (Upper classes) వీధులలో వెడలునప్పుడు త్రోవలోనున్న ప్రతిసామాన్యజాతీయుడును (Commoner) ముఖము నేల కంటునట్లు నమస్కరింపవలెను; లేకున్న శిక్ష. భూస్వాములును, అధికారులును జరిపెడి యత్యాచారములపై ప్రజలు ప్రభుత్వమునకు విన్నపము చేసుకొను నధికారము కూడ లేకుండెను. సామాన్య జాతివారు ఆస్తి కొనుటగాని, అమ్ముటగాని పైజాతివారి యనుమతిలేక చేయరాదు. పన్నులనుగాని, మరియనేక పేరులతో రాబట్టెడి లంచములగాని సకాలమున నీయనిచో వీపున కంచీతో దెబ్బలు కొట్టుట (Whipping) సర్వసాధారణమగు శిక్ష. ఈబాధల సహింపజాలక పల్లెలు, గ్రామములు, భూములు, ఆస్తులు విడిచి, పాటకపుజనము పట్టణములకు బరుగెడసాగిరి. పట్టణములందు జనసమృద్ధి యధికమగుటచే నిరుద్యోగసమస్య నానాటికి వృద్ధికాబొచ్చెను. అందుచే నెక్కడచూచినను విప్లవవాతావరణము ప్రబలము కాబొచ్చెను. వర్తకవ్యాపారసంఘములన్నియు "జా" లని పిలువబడు వాణిజ్యసంఘముల (Guilds) లెక్కకుమీరిన కట్టుబాట్లకు లోనైయుండెను. "జా" సంఘసభ్యుకు కానివాడెవడును వర్తకము చేయరాదు; కాని "జా" సంఘసభ్యులసంఖ్య అత్యల్పముగను, భూస్వాములహస్తగతమయ్యు నుండెను.

దేశమన్నివిధముల నిట్టిదుఃస్థితులపాలై, యంతటను అసంతుష్టి ప్రబలియుండుటచే, జపానులో నూతనజాతీయభావోద్రేక మువచ్చెను. దేశమందలి చిక్కులనెల్ల బోగట్టి, శక్తియుతమగు కేంద్రప్రభుత్వమును బునరుద్ధరించి, విదేశీయులబారినుండి జపానును కాపాడవలెననుదీక్ష ప్రతిజానిహృదయమంతను బయలుదేరెను. తత్ఫలితముగ, ప్రథమమున, షోగనేటుప్రభుత్వము నధికారమునుండితప్పించి, రాజ్యభారమును, దేశాభివృద్ధిని జపానురాజవంశీయులపసి మ్రోడికైనొ ప్రభువుహస్తములం దుంచి, కేంద్రప్రభుత్వమును బలపరుపబూనుకొనిరి. దీనికే Meigi Restoration అనియు, The Bloodless Revolution of 1868 అనియు ప్రసిద్ధిమాజీప్రభువు రాజ్యభారము వహించుటతోడనే జపానుచరిత్రలో నూతనశకమారంభమాయెను. జపానుభాగ్యోన్నతికి పునాదులు వేయబడెను.

సింహాసనమధిష్ఠించుసరికి 17 సంవత్సరముల బాలుడైనను, తన జీవితమంతను దీర్ఘజపానుదేశోద్ధరణకై ధారబోయుటకు బ్రతిజ్ఞబట్టి, పట్టాభిషేకసమయమున, మికాడో ఈక్రింది వివరించినవిధముగా తనప్రజలకు 1868 మార్చి 14వ సంవత్సరమున హెచ్చరిక చేసెను:

1. దేశమందు బహిరంగసభలు జరుపుట కట్టి యాసంకము నుండరాదు.

2. రాజ్యపాలనమంతయు జపానుజాతి, జపానుదేశము అభివృద్ధిపొందుమార్గములందే, వాని అభ్యుదయమునకై మాత్రమే జరుపబడును. పాలకులును, పాలితులును ఆ ఆశయమునకే పాటుపడవలెను.

3. దేశమందలి రాజోద్యోగీయులందరు అన్నివిధముల లపస్వతంత్రపరిక్రమలను పెంపొందించుటకును, ఎవనికి శక్తికి తగినటుల వాని ప్రత్యేకపరిక్రమను వృద్ధిచేయుటకును, తమ అధికారమును వినియోగపరుపవలెను.

4. దేశమందలి సైతిక, సాంఘికదోషములను, ఇతర అన్యాయములను తొలగింపవలెను.

5. ప్రపంచమందలి అన్నిభాగములనుండియు నుపయోగకరమగు విజ్ఞానమును సంపాదించి, దేశమున జ్ఞానాభివృద్ధికి వలయు యత్నములన్నియు జేయవలెను.

ఈశపథమునకే జపానులో "గొజొనొగొసీబమ్" అని పేరు. ఇతరదేశములలో రాజుల ప్రతిజ్ఞలవలె నిది కేవలము ముఖస్తుత్యర్థము

అవసరమునుబట్టియు జేయబడినవి కావు. రాజ్యభారము వహించిన తుణమునుండియే మిడిసిపార్శ్వనాథుడు తన విధిని నెరవేర్చుటకు మొదలిడెను. అనతికాలములో దేశములోని భూస్వాముల దురంతములు, సాంఘికశారతమ్యములు నాశనము చేయబడెను. ప్రజలందరు సమానహక్కు గలవారైరి. భూస్వాముల పూర్వపు అధికారములు, ఆధిక్యములు అంతరించినవి. ప్రత్యేకాస్తికి (Private Property), అంబలి హక్కులకు రక్షణ యేర్పడినది. వృత్తస్థిరబంధనమునకు గల యడ్డంకులన్నియు దొలగింపబడినవి. వర్తకవ్యాపారసంఘములకు "జా"లను, వాటి కట్టుబాట్లను రూపుమాపి స్వేచ్ఛావ్యాపార, స్వతంత్రపరిశ్రమపద్ధతులు పెంపొందింపబడినవి. తాను సింహాసన మధిష్ఠించి ఆరునెలలు కాకపూర్వమే, భిన్నభిన్నముగా చీలియున్న వివిధ స్వతంత్ర సంస్థానముల గూడదీసి, వాని నన్నిటిని దనవశమొనర్చుకొని, కేంద్రప్రభుత్వపుటధికారమును జపానులో నంతటను బలపరచెను.

౧౮౭౦-వ సంవత్సరమున నాధునికపద్ధతులపై నడుపబడు మొదటివర్తకసంఘము (Commercial Company) టుషోకైషా (Tsusho Kaisha) అనుపేర స్థాపింపబడెను. దానివెంటనే 'బ్యాంకింగ్ కార్పొరేషను' కూడ నెలకొల్పబడెను. ౧౮౭౦ మొదలు ౧౮౭౩ వరకు ప్రభుత్వమువారే స్వయముగ పరిశ్రమలను నెలకొల్పుచు, వ్యాపారమును సాగించుచుండిరి. దేశమంతటి ముఖ్యకార్మాగారములన్నియు ప్రభుత్వమువారికే చెందియుండి, వారిచే నడుపబడుచుండెను. రైలుమార్గములు, బొగ్గుమొదలగు ఇతరగనులు, నౌకానిర్మాణము, వస్త్రపరిశ్రమ, పట్టుపరిశ్రమ, గాజుపింగాణీవస్తువుల తయారుచేయుయంత్రములు ప్రభుత్వమువారు స్వయముగ స్థాపించి పట్టువలతో నడిపింపసాగిరి. ౧౮౭౩-వ సంవత్సరప్రాంతమున దేశమందలి పరిశ్రమలన్నియు చాలవరకు స్వతంత్రముగ వృద్ధికి రాదొడగెను. స్థాపించుటకు వలయు కష్టనష్టముల కన్నిటికిని ప్రభుత్వమువారు బాధ్యతవహించి, స్వతంత్రముగ నవి పెంపొందగలస్థితికి రాగనే, వాటిని వ్యక్తియాజమాన్యమునకు (Private enterprise) అప్పగించిరి. ౧౮౭౩-వ సంవత్సరమున నాణెముల చలామణి, ఇతర దేశముల నాణెములతో మారకపువిధులు నిర్ణయించు చట్టములు (Currency, Exchange and Bank acts) కావింపబడెను. ౧౮౯౪-వ సంవత్సరమున 'చైనాజపాను' యుద్ధముతో ప్రభుత్వమువారు స్వయముగ పరిశ్రమల స్థాపించుట, వానిని నడపించుట పూర్ణముగా మానివైచి అంతయు వ్యక్తులకును, కంపెనీలకును వదిలివేయబడెను. ౧౮౮౮-వ సంవత్సరమున మొత్తమువాడ షుమారు ౨,౬౦,౦౦,౦౦౦ యెన్నుల విలువగల జపానువర్తకము ౧౮౭౩ నాటికి ౧౮౯౫,౮౯,౦౦౦ యెన్నులవరకు వృద్ధిచెందెను. (యెన్ను అనగా షుమారు పండ్రెండణాలన్నర ప్రస్తుతపు విలువగల జపాను నాణెము) కాని అంతటితో తమపని ముగిసినట్లు తలచి ప్రభుత్వము తుండక, జపానుప్రభుత్వమువారు పారిశ్రామికాభివృద్ధికి వలయుమార్గములన్నిటిని నన్వేషించుచు, వానికివలయు సహాయమును, సదుపాయములను సమకూర్చుచు నితరదేశములలోవలె పరిశ్రమలు వర్తకము ఆస్తిపాశ్చాత్యుల హస్తగతము కానీయక కాపాడి సర్వసాధారణులను జపానీయుల లాభముకొరకే యేర్పడినట్లు పాటుపడిరి. విదేశములతో పూర్వనాటుప్రభుత్వమువారు చేసుకొన్న నష్టదాయకము లగు సంధిమరతుల నన్నిటిని తిరిగి మార్పుగావించి, సమాన హక్కులు, సమానసోదాపద్ధతులమీద మీదీప్రభువు ౧౮౯౮-వ సంవత్సరమున ఇంగ్లాండుతో ప్రథమమున సంధిగావించుకొనెను. వెంటనే యితర దేశములుకూడ ఇంగ్లాండుపద్ధతినే యనుసరించినవి.

జపాను అంతఃకలహముల నడగించి రాజ్యమును బలపరుప మొదలిడగనే యితరదేశములతో విరోధములు, యుద్ధములు సంధించెను. ఇతరదేశములు తమపై దండెత్తి రాకుండుటకై, తమ ప్రక్కనేయున్న 'కొరియా'తో ౧౮౭౬-వ సం. మున జపాను సంధిగావించుకొని, కొరియాలో సంస్కరణాభివృద్ధికి జపాను ప్రయత్నింపసాగెను. కాని చైనాకు, తదితరదేశములకు కొరియా అభివృద్ధిచెందుట యిష్టము లేదు. కొరియా స్వతంత్రరాజ్యమైనను, చైనాకు సామంతరాజ్యమువలె గ్రుడ్డిగ చైనా ననుకరించుటయే తన విధిగ నెంచుచుండెను. పాశ్చాత్యులు చైనాకొరియాలలో తమ అధికారమును స్థాపించుకొనుట కెప్పుడు సమయము లభించునాయని యెదురుచూచుచుండిరి. జపాను, ఈరానున్న అపాయమును గ్రహించి, తాముకూడ పాశ్చాత్యవిధానముల నవలంబించి తమ దేశము నభివృద్ధియొనరించుకొనుటయేకాక, కొరియాలో నూతన వికాస ముదయింపజేసి, పెంపొందింప యత్నించుచుండిరి. కాని చైనాదేశము తనపూర్వాచారములను, ప్రాచీనపద్ధతులను విడచుట కేమాత్ర మిచ్ఛగింపక, వెనుకబడియుండుటయేకాక, కొరియాలో కూడ పెట్టిసంస్కరణము జరుగుటయు సహింపలేకుండెను. జపాను కొరియాలో సంస్కరణాభివృద్ధికై యత్నించుచుండ, చైనా అట్టిసంస్కరణమున కడ్డుతగులుట చైనాజపానుల సంఘర్షణకు కారణమై, తుదకు యుద్ధముగా పరిణమించెను.

౧౮౯౪-౯౫ సం. మున జపానుకును చైనాకును యుద్ధము జరిగి, అందు జపానుకు అద్భుతవిజయము లభించెను. తత్ఫలితముగ చైనావారు "షిమనోసీకి" వద్ద సంధి గావించుకొనిరి. ఆసంధి మరతులప్రకారము జపానుకు చైనావారు,

౧. ౩౦,౦౦,౦౦,౦౦౦ టేల్సు నష్టపరిహారములక్రింద యివ్వవలెను. (టేల్ అనగా షుమారు పదమూడణాలన్నర విలువగల చైనానాణెము).

౨. దక్షిణ చైనా సముద్రతీర భూమిపైన నున్న ఫార్మోసా (Formosa), పాస్కొడొరిస్ (Pascoderes) ద్వీపముల వదలివేయవలెను.

3. లయటూంగ్ (Liaotung) ద్వీపకల్పమును విడువవలెను.

౪. కొరియాదేశము సర్వస్వతంత్రముగ నుండవలెను.

౫. చైనాదేశములో ముఖ్యమును నాలుగురేవుపట్టణములలో జపాను వ్యాపారమునకు స్వేచ్ఛ యొసంగవలెను. యూంగ్ ట్ జీనదియందు స్వేచ్ఛగ జపానువారు నౌకాయానము లొనర్పవచ్చును.

ఈసంధిమతులప్రకారము జపానునసురొక్కూలమను అధిక లాభమే కాక నూతనరాజ్యవిస్తీర్ణమును, అధిక హక్కులను సంక్ర మించినవి. కాని రష్యా, జర్మనీ, ఫ్రాంసు మొదలగుదేశములు జపా నుకు గతినలాభమునకు ఓర్వలేక ప్రాచ్యదేశాంతిరక్షణ మనుపేర జపానును బెదరించి లయటూంగ్ ద్వీపకల్పమును మరల చైనాకు వదలి వేయునటుల బలవంతపరిచిరి. అందుకు బదులుగ చైనానుండి జపా నుకు తిరిగి 3,౦౦,౦౦,౦౦౦ పరిహారము చెల్లింపబడెను.

అంతవరకు చైనాయన్న భయపడు విదేశీయం లెల్లరు చైనా యొక్క దుర్బలత్వమును గ్రహించినంతనే ఒకరొకరుగ చైనాతో స్నేహము చేసుకొని ఏదోయొకమిషమీద కొన్ని ప్రాంతముల తమస్వాధీనానుభవములలోనికి దెచ్చుకొనిరి. ఆ విధముగ జర్మనీ కియాచౌ (Kiachow) లోను, రష్యామంచూరియాలలోను హక్కుల సంపాదించుకొనిరి. ఫ్రెంచివారుకూడ కొన్నిప్రాంతము లను కవులుకు సంపాదించుటయేకాక కొన్ని రైలుమార్గముల నిర్మిం చుటకును, నడపుటకును అధికారమును బడసిరి. ఇతరదేశములతో బాటు బ్రిటనుకూడ వీహైవీ (Weihaiwei) ప్రాంతమును కవులుకు పొందెను. ఈయపాయమును గ్రహించి జపాను, ఫార్మోసా కాదు రుగానున్న ఫుకీను (Fukein) పరగణాను ఇతరులకేకికిని అన్యాక్రాం తము చేయకుండునట్లుగ చైనాతో మరల సంధిగావించుకొనెను.

ఇంతలో చైనా అధికారముబలము తగ్గగానే రష్యా క్రమ ముగ కొరియాదేశములో నధికారమును సంపాదింప మొదలిడెను. తనస్వాధికారములో నున్న మంచూరియానుండి కొరియానుకూడ క్రమముగ నాక్రమింపవచ్చుననియు, జపాను అడ్డుపెట్టిన ఓడింప వచ్చుననియు రష్యా వ్యూహముల బన్నుచుండెను. కొరియాయందలి అన్యోన్యాధికారములవిషయమై జపానుకును రష్యాకును నానాటికి విరోధములు వృద్ధికాబోచ్చెను. జపాను సంధిమతులను సూచింపగా రష్యా అతిహేళనముగా వానిని నిరసించి, నీచమను మతుల మరల సూచింపసాగెను. ఈ అన్యోన్యవైషమ్యమే ౧౯౦౪ లో రష్యాజపానుయుద్ధమునకు కారణమాయెను. ఈకాలమునకు పాశ్చాత్య రాజ్యములలోనెల్ల రష్యా చాల గొప్పదియు, యూరపుదేశమున సగమునకుపైగాను, ఆసియాఖండమున సగమునకు అధికమను విస్తీ ర్ణము నేలుచు రాజ్యవిస్తీర్ణకాంక్షాపిశాచులగు నిరంకుశప్రభువుల పాల నలో నుండి రష్యాయన్న నెల్లరకు భీతియు గలిగించుచుండెను. దానికితోడు జపానుకు పడమటనుండి, ఉత్తరమునను సరిహద్దు నంటి రష్యారాజ్య ముండుటచే ఏనిమిషమున నాత్తుగా తమపై బడు దురో యనుభీతియు జపానువారిని పీడింపసాగెను. జపాను తన్ను రక్షించుకొనుటకు, ప్రాచ్యశాంతి రక్షణకును మరల నొకపోరు రష్యాపై కత్తిదూయక తప్పదాయెను. ఏకొలదిమందియో అశక్తులు, స్త్రీలు, బాలురు తప్ప జపానుజాతియంతయు విజయమో, లేక మర ణమో రెంటిలో నేదియో యొకటి తప్పదని నిశ్చయించుకొని యుద్ధ మునకు బయలుదేరిరి. జపానుజాతి జీవించియుండుటయూ, నశించి పోవుటయూ యనునది యీయుద్ధపర్యవసానముమీదనే ఆధారపడునని గట్టినమ్మకము జపానుఅంతటను ప్రబలమాయెను. క్రమముగ రష్యా సైన్యములను తమకన్న మిక్కిలిబలమైనవియు, సాధన సంపత్తులతో కూడుకొనినవియునైనను హృదయమందు రగుల్కొనిన దేశభక్తియను దివ్యతేజోబలమున జపానీయులు తమ విరోధుల నొక దుర్గమునుండి మరియొకదుర్గమునకు పారద్రోల మొదలిడిరి. ఎంతపట్టుదలతోపోరాడి ఆరుసెలలవరకును విరోధికి లొంగకుండినను తుదకు రవ్వనులు పోర్టు ఆర్థరును (Port Arthur)ను కూడ వీడవలసి వచ్చెను. ముకుడేన్ (Mukuden) యుద్ధములో రష్యావారు సంపూర్ణముగా నోడింప బడిరి. మరియొకవంక, సఖలిన్మమను ప్రయాణప్రభూసమున కోర్చి జపానుతీరమును జేరుకొనిన రవ్వనునౌకాదళమును ౧౯౦౫ లో జపానునౌకాదళాధిపతియగు అడ్మిరల్ టోగోచే జపానుసముద్ర పరిసరప్రాంతముల మండకుండ జెరకొట్టబడెను. ఆంతటితో రష్యా యిక యుద్ధమును సాగించుట నిరుపయోగమని నిశ్చయించుకొని ౫-వ సెప్టెంబరు ౧౯౦౫-వ వాడు పోర్ట్సమత్ (Portsmouth) వద్ద జపానుతో నీక్రిందిమతులతో సంధి కుదుర్చుకొనిరి:

౧. కొరియాదేశములో జపానుఅధికారమును, అందుపై జపాను సార్వభౌమత్వమును అంగీకరించుట.

౨. లైటూంగ్ ద్వీపకల్పమును కవులుహక్కులన్నిటితోను జపానుకు వదలివేయుట.

3. దక్షిణమంచూరియా రైలుమార్గమును చానికి సంబంధించిన గనుల హక్కులతో సహితముగ జపానుకు స్వాధీనము జేయుట.

౪. సాగలియన్ (Shagelian) పరగణాలోని దక్షిణార్ధమును జపా నుకు విడచుట.

ఈ రెండుయుద్ధములఫలితముగ జపానుయొక్క ఆధిక్యము స్థిరపడి, అంతవరకును "పచ్చకోతు"లని (Yellow Monkeys) వెక్కిరింపబడిన ఆజాతితోనే పాశ్చాత్యులెల్లరు సఖ్యము నొడ గూర్చుకొన మొదలిడిరి. ప్రపంచమందలి గొప్పరాజ్యములలో జపా నొకటిగ పరిగణింపబడ మొదలిడినది. ౧౯౧౪ - వ సంవత్స రమున తిరిగి బ్రిటిషువారు తా మిదివరలో జపానుతో చేసుకొనిన సంధిమతుల వృద్ధిచేసి, ఒకరికొకరు సహాయము చేసుకొనుటకును, ఒకరిహక్కుల మరియొక రంగీకరించి వాటిని కాపాడుటకును,

తూర్పు ఆసియా, హిందూదేశములందు శాంతిని ఇరువురును రక్షించుటకును మొదలగు సమానబాధ్యతగల మరతులతో సంధి కావించుకొనిరి. ఈయుద్ధముల ఫలితముగ నిట్లు జపానుహోదా విదేశముల యందెల్ల ప్రకటితమగుటయేకాక, జపానుఆర్థికాభివృద్ధికి మిగుల నుపయోగించెను. చైనాయుద్ధమూలమున జపానుకు లభించిన ౩౭ కోట్ల ధనమును పారిశ్రామికాభివృద్ధికి వినియోగింపబడెను. దానికి తోడు విదేశములతో సంధిమరతులన్నియు లాభకరముగ శేర్పాటు చేసుకొనబడినందున వర్తక మభివృద్ధి బొందసాగెను. ఎటుచూచినను జపానున కభివృద్ధియే కన్పించెను. ప్రపంచమంతు సామాన్యముగ యుద్ధము నష్టకరమైనను, జపానుకుమాత్రము ఈరెండుయుద్ధములు లాభదాయకములు, అభివృద్ధికి మూలకారణములు నాయెను.

ఇదివరలోఎలె జపాను ఆత్మరక్షణకై భయపడవలసినయగత్య మంతరించెను. అందుకుమారు విదేశములే జపానుసఖ్యమున కెదురు చూడ మొదలిడినవి. అంతేకాక జపాను నొకకంటితో కనిపెట్టి చూచుచుండవలసిన యవసరముకూడ కలిగెను. ఫ్రాంసు, రష్యా, అమెరికాదేశములుకూడ, బ్రిటనవలెనే అన్యోన్యసహాయపద్ధతుల పైనను, చైనాయందు వర్తకాధికార మంతరకు సమానముగా నుండవలెనను మొదలుపద్ధతులపైనను జపానుతో సంధిగావించుకొనిరి. ఇట్లుండగా ౧౯౧౦ లో జపాను తనరక్షణక్రిందనున్న కొరియా రాజ్యము నాక్రమించుకొని దానిని తనసామ్రాజ్యమందు కలుపుకొనెను. ౧౯౦౫ మొదలు ౧౯౧౩ వరకు జపానుపారిశ్రామికాభివృద్ధి చరిత్రలో స్వర్ణయుగమని యెంచకతప్పదు. అంతటి మహోత్కృష్టదశకు కారకుడగు మికాడోప్రభువు జూలై ౩౧ - వ తేది, ౧౯౧౨ నాడు కాలగతి నొందెను.

త్వరలోనే ప్రపంచపరిస్థితులలో కల్లోలము లేర్పడెను. ౧౯౧౪ లో ఐరోపామహాసంగ్రామము మొదలుపెట్టబడెను. ఈ సంగ్రామములో జపాను జర్మనీకి విరోధముగ మిత్రమండలితో హస్తమును మిగిలినవారివలె ప్రధానరణరంగమధ్యమున దుముకవలసిన యగత్యము సంభవింపలేదు. అందుమూలమున యుద్ధమున తమ యావచ్ఛక్తులను వినియోగపరచుచున్న ఐరోపాదేశీయులకు బలయుసరఫరాలను, యుద్ధసామగ్రిని నౌకలనుగూడ జపాను ఎగుమతి జేయసాగెను. ఇతరులపోటీ లేనందునను, సరఫరాకు మితిలేని అమ్మక మేర్పడుటవలనను జపాను కపారమగు ధనము రాదొడగెను. దేశమందలి పరిశ్రమలు, పరిశ్రమాలయములు నానాటికి పెరుగబొచ్చెను. జపాను ఆధిక్యము, ప్రాముఖ్యము ప్రపంచపరిస్థితులలో నధికమాయెను. ప్రాచ్యప్రాంతమంతటను సముద్రములపై జపాను సర్వాధికారి యాయెను. మహాసంగ్రామసంధిసభలలో జపానుప్రాతినిధ్యము చాల బలముగా నుండెను. ఆసంధిమరతులమూలమున జపాను గతయుద్ధమున తాను జర్మనుఆధికారమునుండి బయించి స్వాధీనముచేసుకొనిన షాంటుంగ్ పరగణాలో సర్వసాక్ష్యాలను, భూమధ్యరేఖ కుత్తరమున నున్న జర్మను దక్షిణసంద్రపురాజ్యమును, మార్షల్, కరోలైను, యాప్ ద్వీపములతోసహా రక్షణభాక్కు (Mandate) జపానుకు నానాజాతిసమితినిర్ణయమువలన నొసగబడెను.

౧౯౨౧ - వ సం. మున జపానుయువరాజు ప్రపంచయాత్ర పైన విదేశములకుబోయి, అచ్చట నేర్చుకొనవలసినవిషయములన్నెల్ల తెలిసికొనుటయేకాక, యితరరాజన్యులనెల్ల సందర్శించి వారి పరస్పరమైత్రి నభివృద్ధిచేసెను. ఈవిధముగ నాతడు బ్రిటను, ఫ్రాంసు, బెల్జియం, హాలెండు, ఇటలీ మొదలుదేశములందు సంచరించి, దేశాభివృద్ధికి వలయు విషయములన్నెల్ల గ్రహించి, తనదేశమునకు తిరిగివచ్చెను. ఆసంవత్సరమే సార్వభౌముని అస్వస్థతవలన యువరాజు రీజెంటుగా నియమింపబడుటచే, తాను పాశ్చాత్యదేశములందు నేర్చిన పాలనావిధానములెల్ల నమలులో నుంచి, బాధ్యతాయుక్తప్రజాప్రతినిధిసంఘములసలహాలతో రాజ్యము పాలించుచున్నాడు. ఈవిధముగ విజ్ఞానార్జనమే ముఖ్యాశయముగ నెంచి, ౧౯౩౫ లో జపానుసార్వభౌముని రెండవపుత్రుడున్నత విద్యాభ్యాసమునకై ఐరోపాఖండమున కేగెను. జపానుప్రభువులు, ప్రజలు దేశాభివృద్ధికై తమ యావచ్ఛక్తులను, విజ్ఞానమును ధారవోసి, జపాను నత్యల్పకాలములో నేటిమహోన్నతస్థితికి తేగలిగిరి. జపాను వర్తకవ్యాపారపరిశ్రమల యభివృద్ధి యీక్రింద పొందుపరుపబడిన వివరణమువలన తేటపడగలదు.

సంవత్సరము	ఎగుమతుల విలువ (యెన్నులలో)	దిగుమతుల విలువ	మొత్తము
౧౯౬౯	౧౫౫,౫౩,౦౦౦	౧౫౦,౬౯౩,౦౦౦	౩౦౬,౬౯౬,౦౦౦
౧౯౦౩	౨౦౯,౫౫౦,౦౦౦	౩౧౯,౩౧౩,౦౦౦	౬౦,౬౬౯,౫౩౦,౦౦౦
౧౯౧౫	౩౦,౫౩,౦౩,౦౦౦	౫౩,౭౯౫,౦౦౦	౧౫౭, ౩,౫౩,౦౦౦
౧౯౧౯	౧౯౬,౭౧ ౦౦,౦౦౦	౧౯౬,౯౧౯,౭౯౯,౦౦౦	౩౯౩,౦౩,౯౯౯,౦౦౦
౧౯౩౯	౧౯౦,౩౨,౩౩,౦౦౦	౨౯౫,౩౩,౯౦,౦౦౦	౯౯,౭౬,౦౬,౩౩,౦౦౦

జపానువారి మూలధనము (Capital)తో స్థాపింపబడి జపాను భారిహక్కుగా వడుపబడుచున్న అన్నివిధములగు వర్తకసంఘముల (All Companies) యొక్క మూలధన మెట్లు నానాటి కభివృద్ధి యగుచు వచ్చెనో యీ క్రింది పట్టికవలన తెలియగలదు:

సంవత్సరము.	మొత్తము మూలధనము (యెన్నులు)
౧౯౦౩	౨౩,౧౯,౬౬,౦౦౦
౧౯౦౭	౪౪,౭౬,౦౬,౦౦౦
౧౯౧౪	౬౭,౫౦,౦౦,౦౦౦
౧౯౧౩	౧౯౪,౩౦,౦౦,౦౦౦

౧౯౦౪ మొదలు ౧౯౧౩ సంవత్సరములమధ్య సంవత్సరమునకు ౧౦,౦౦,౨౧,౦౦౦ మొదలు ౧౫,౦౦,౦౦,౦౦౦ వరకు నూతనమూలధనమును పరిశ్రమలయందు వినియోగించి జపానువారు తమపరిశ్రమల నితరప్రఖ్యాతపాశ్చాత్యదేశములవానితో తుల్యస్థితికి తేగలిగిరి.

ఈక్రింపివివరింపబడిన జపానుజాతీయభాగ్యమును సూచించు పట్టికము పరిశీలించిన జపాను ఎంతశీఘ్రకాలములో నత్యధికాభి వృద్ధిని జూపగలిగినదో స్పష్టమగును.

జపాను జాతీయైశ్వర్యము (Japan's National Wealth)

ఆస్తి వివరము	౧౯౧౩ సంll లో విలువ (యెన్నులు)	౧౯౧౯ సంll లో విలువ
భూములు (Lands)	౧,౩౭,౯౫,౦౦౦	౩,౩౦,౯౬,౦౦౦
గనులు (Mines)	౧౪,౬౩,౦౦౦	౬౪,౧౩,౦౦౦
సరస్సులు,నదులు,నౌకాశ్రయములు వగైరా(Seas,Lakes,Rivers,Harbours)	౩౭,౬౭,౦౦౦	౪౫,౯౭,౦౦౦
కలప (Trees)	౧౭,౬౦,౦౦౦	౪౫,౩౪,౦౦౦
భవనములు (Buildings)	౩౬,౩౨,౦౦౦	౯౫,౬౦,౦౦౦
గృహోపకరణములు (Furniture and Household effects)	౧౫,౬౬,౦౦౦	౪౪,౩౪,౦౦౦
పారిశ్రామికయంత్రములు (Machinery for manufacture)	౩,౯౯,౦౦౦	౧౧,౦౩,౦౦౦
మచ్చికజంతువులు (Domestic animals)	౧,౫౪,౦౦౦	౫,౦౩,౦౦౦
రైలుమార్గములు, ట్రామలు (Railways and Tramways)	౩౪,౯౯,౦౦౦	౧౧,౧౧,౦౦౦
ఇతరశకటములు (Vehicles)	౪౭,౦౦౦	౧,౮౩,౦౦౦
నౌకలు (Ships)	౪,౭౧,౦౦౦	౧౧,౮౩,౦౦౦
జలయంత్రములు (Waterworks)	౭౭,౦౦౦	౩,౪౯,౦౦౦
వంతెనలు (Bridges)	౯౫,౦౦౧	౩,౩౪,౦౦౦
పంటలు (Agricultural Products)	౯,౯౪,౦౦౦	౩౬,౩౪,౦౦౦
అటవిపదార్థములు (Forest Products)	౪౧,౦౦౦	౮౮,౦౦౦
పారిశ్రామికవస్తువులు (Manufactures)	౭,౪౮,౦౦౦	౩౬,౩౦,౦౦౦
గనులనుండి వచ్చిన వస్తువులు (Mineral Products)	౮౫,౦౦౦	౩,౮౭,౦౦౦
జలవస్తువులు (Marine)	౩౦,౦౦౦	౪౩,౦౦౦
దిగుమతిసరుకులు (Imports)	౧,౯౩,౦౦౦	౪,౪౫,౦౦౦
నిండి బంగారములు, నాణెములు (Gold and Silver bullion and coin)	౭,౪౭,౦౦౦	౩౩,౬౦,౦౦౦
ప్రభుత్వశాఖల ఆస్తి (Property of Govt. departments)	౧౧,౧౬,౦౦౦	౧౫,౪౮,౦౦౦
చక్రవర్తి స్వంత ఆస్తి (Property of Imperial House)	౩,౪౬,౦౦౦	౭,౩౭,౦౦౦
ఇతరములు (Others)	౩౦,౮౩,౦౦౦	౭౭,౯౩,౦౦౦
ఇతరదేశములనుండి తమకురావలసిన బాకీలు (Balance in favour of claims)	౧౮౬,౦౦౦	౩,౫౬,౦౦౦
మొత్తము	౩,౩౦,౪౩,౦౦౦	౯౬,౦౭,౭౭,౦౦౦

జపాను-జాతీయాభివృద్ధి

ఐరోపామహాసంగ్రామకాలమున మితిమీరి యభివృద్ధిచెందిన పరిశ్రమలు, వర్తకము, నూతనకంపెనీలు మొదలైనవన్నిటికి, ప్రపంచశాంతియేర్పడి పూర్వపుపరిస్థితు లేర్పడగనే, ఇతరదేశములలోవలెనే ౧౯౨౧-వ సం. మున విపరీతము కలిగినది. యుద్ధసమయమున దేశమందు మితిమీరి వృద్ధిఅయిన నాణెములు, బ్యాంకునోట్లు ధరలను అధికముగా పెంచినవి. యుద్ధానంతరము మామూలుపరిస్థితు లేర్పడినందున అన్నిదేశములు తిరిగి పరిశ్రమలు, వర్తకము విరివిగా మొదలిడినందున, ఒక్కమారుగా ధరలు తగ్గిపోయెను. అందుచే ననేక కంపెనీలు, బ్యాంకులు నాశనము పొందినవి. వర్తకము మందగించినది ఎక్కడమాచినను నట్టమే. అంతటితో పెద్దపెద్ద కంపెనీల మూలధనము (Capital) తగ్గింపబడి మొత్తముమీద సెప్టెంబరు ౧౯౨౩ నాటికి ౯౦ కోట్లు తగ్గింపబడినది. ఈచిక్కులలోనుండి విడబడి మరల శక్తిసంపాదించుకొనయత్నించుచున్నసమయములో ౧౯౨౩-వ సెప్టెంబరులో జపానులో మహోపద్రవకరమగు భూకంపము, దానితోబాటు అగ్నిపర్వతప్రమాదము కలిగి మితిలేనినష్టము కలిగించినది. జపాను ముఖ్యపట్టణములగు టోకియో, యోకహామాలు నిర్మూలము లయినవి. సుమారు ఒకలక్ష జీవులు మరణించిరి. ఏనిష్ఠము చేసైనను, ఈసమయమున జపానుకు మొత్తముమీద ౪౪౦,౬౩, ౧౬,౦౦౦ నష్టము సంభవించినట్లు అంచనావేయబడెను. ఈవిధమగు జపానుకు తీరనినష్టమును గల్గించుటయేకాక, యభివృద్ధియందు గొప్పయంతరాయమును గలిగించినది. జపాను తిరిగి పునర్నిర్మాణము జేసుకొనవలసిన యగత్య మేర్పడినది. మరియొకదేశ మేదైనను ఇంతటితీవ్రమగునష్టమును బొందినచో నమగంటియుండవలసినదే కాని, జపానీయుల ఆత్మనిశ్వాసము, పట్టుదల, ధైర్యస్థైర్యముల వలన, నిర్మూలమైన తమముఖ్యపట్టణములను మరల పూర్వముకన్న నధికమగువైభవముతో పునరుద్ధరించుటయేకాక, ఆర్థికప్రపంచమున దమయున్నతపదవిని నిలుపుకొనగలుగుచున్నారు.

ప్రస్తుతము జపానులో ప్రతిసంవత్సరమును ౧౦ లక్షల చొప్పున జనసంఖ్య అధికమగుచున్నది. జపానురాజ్యమున కీనాటికివృద్ధి యగు జనసంఖ్యను భరింప శక్యము కాకయున్నది. దానికితోడు అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా మొదలగు దేశములన్నియు జపానీయులపోటికి తాళలేక, జపానీయులను తమదేశమునకు వలసరానీయక ఆటంకపుచట్టముల సేర్పరచిరి. ఒకవంక నింతవరకును నల్లమందుమత్తున నిదురింపుచున్న చైనా మేల్కాంచి తనస్వాతంత్ర్యమును గాపాడుకొన నిశ్చితమై జపాను కెదురుతిరిగి యుద్ధము గూడ జేయుచున్నది. రష్యా మొదలగురాజ్యములు జపానును పడమర వైపు భూభాగమున రాజ్యవైశాల్యము బొందుట కడ్డుతగులును. ఇక పసిఫిక్ మహాసముద్రమున గలదీవులలో అమెరికావారు తమ యధికారమును స్థాపించుకొనిరి. ఆట్టిస్థితిలో జపానుకు ఊపిరి తిరుగనిస్థితి సంభవింపకతప్పదు. ఈసమస్యను జపాను ఎటులపరిష్కరించునో తెలియదు.

జపాను నేడు కేవలము పరిశ్రమలపైనను, వర్తకముపైనను ఆధారపడియున్నది. జపానులో వ్యవసాయప్రదేశము చాలతక్కువ. ఇదిగాక దేశము చిన్నదైనను జనసంఖ్య చాలా హెచ్చుచున్నది. అందుచే జపానులో పాశ్చాత్యదేశములలోవలెనే తమపరిశ్రమల కవసరమైన ముడివస్తువుల (Raw material)నిమిత్తము, తమ ఆహార పదార్థములనిమిత్తముకూడ నితరదేశములపై నాధారపడవలసివచ్చినది. జపాను తానుతయారుచేయు వస్తువులలో చాలా కొలదిభాగము మాత్రమే తనదేశమున ఖర్చుపెట్టుకొనగలదు. మిగిలినభాగమంతయు విదేశములం దమ్మవలెను. నేడు ప్రపంచమందు వ్యాపారవిషయకమగు పోటీ అధికమైనది. ప్రతిదేశమును, తనసరకులనిమ్మలపలు వీలగు విశాలమైన విక్రయప్రదేశములను (Foreign Markets) సంపాదించుకొనుటకనేకవిధముల ప్రయత్నించుచున్నది. అన్నిదేశములకంటెను పరిశ్రమాభివృద్ధి ముందుగ మొదలిడి, తమవస్తువు లత్యుత్తమములని పేరుప్రఖ్యాతులు సంపాదించిన బ్రిటిష్ నౌకవంక, ఆధునికపద్ధతులపై, చక్కని కట్టుబాట్లతో వస్తుగుణమును చెడనీయక ధరల తగ్గింపుచువచ్చిన అమెరికా మరియొకవంక, చిరకాలమునుండియు నొక్కొక్కవస్తువును తయారుచేయుటలో బ్రసిద్ధిచెందిన ఫ్రాన్సు, ఇటలీ మొదలగు యూరపియను దేశములు వేరొకప్రక్క, జపాను వ్యాపారాభివృద్ధి కంతరాయములుగ నున్నవి. వీటికితోడు, ఇక నెన్నటికిని తలయెత్తజాలదని తలంపబడిన జర్మనీదేశము, యుద్ధానంతరము మరల నతితీవ్రముగా పరిశ్రమల నభివృద్ధిపరచి తనపూర్వపు మార్కెట్టుల వశపరచుకొని, యుద్ధాపూర్వముకంటె నధికమగు వ్యాపారము చేయమొదలిడినది. వీని అన్నిటికంటెను ఆశ్చర్యకరముగ శతాబ్దములతరబడి పారిశ్రామికవాసనలేక కేవలవ్యవసాయమున కలవాటుపడిన రష్యాదేశము చూచుచుండగనే గారడీమార్పువలె, ప్రజాస్వామ్యపరిపాలనమున చిత్రమగుమార్పును జెంది పారిశ్రామికాభివృద్ధికి సర్వశక్తుల వినియోగించుచున్నది. ప్రతిదేశమునను పరిశ్రమలభివృద్ధి నొందించి యేదేశమునకు వలయువస్తువులు వారే తయారుచేసుకొనవలెననుభావము విస్తరించినది. జపానుకు ఇంతవరకున్న చౌక యగుకూలీవ్యయమువలన కలుగు లాభముకూడ నంతరించుచున్నది. జపానులోకూడ పూర్వముకన్న నేడు కూలీవ్యయము చాల అధికమైనది. అందువలన వస్తువులు తయారుచేయుట కగువ్యయము అధికమై, ధరలు పెరుగుటచే, నితరదేశములకన్న తక్కువధరలకు తనవస్తువుల విక్రయించుసదుపాయము తగ్గినది. అందుమూలమున జపానుకు ముందు క్లిష్టపరిస్థితు లేర్పడవచ్చును. జపాను భావిభాగ్యోన్నతి యీరెండు సమస్యలను పరిష్కరించుటపై నాధారపడియున్నది.

జపాను ఇంత యత్యల్పకాలములో నంతటి మహోత్కృష్ట దశకు వచ్చుటకుకారణము లనేకము లున్నవి. అందు మొదటిది దేశీయాభిమానము, జాత్యభిమానము. జపానులో ప్రతియింటను తల్లి పసిపిల్లల కుస్తులతోబాటు జాతీయభావమును శరీరమున బట్టింతురు.

ఉద్యోగులలోనిబాలుని బోధించుచు దేశాభిమానమును దెలుపుపాటలనే పాడుదురు. పాఠశాలలలో పుస్తకములందు దేశాభిమానము వృద్ధి బొందించు పాఠములు బోధింపబడును. జపానులో ప్రతివ్యక్తికిని జాతీయత, దేశాభిమానము ప్రతినాళమునందును రక్తముతోబాటు నిరంతరము ప్రవహించుచుండును. జపానీయులు తమదేశక్షేమము మొదటిదిగను, వ్యక్తి తరువాతదిగను గణింతురు. దేశరక్షణ ఆవశ్యకమైనప్పుడు తమయావదాస్తిని నిర్ల క్ష్యముగ ధారపోయుటయేకాక, ఆత్యుత్సాహముతో జీవితమునుసహ దేశక్షేమమునకై విసుతురు, ఈవిషయమున వారి స్వార్థత్యాగము నిరుపమానము, "జననీ జన్మ భూమిశ్చ స్వర్గాదపి గరీయసీ" యన్నమాట వారికే చెల్లును. ఇట్టి స్వార్థరహితమగు నిష్కళంకదేశాభిమానమే జపానుఅభ్యుదయమునకు కారణము.

ప్రజలయందలి దేశాభిమానమునకు రోడు ప్రభువులు, పాలక వర్గమువారుసహ నట్టి మహోన్నతాశయమునకే పాటుపడి, దేశ సౌభాగ్యమే తమసౌభాగ్యముగ నమ్మి, విధినిరాశములు లేక సర్వ శక్తుల ధారవోసి, దేశోన్నత్యమునకు పునాదులు వైచి, భావి భాగ్యోదయమునకు బాసటయై నిలచిరి. ప్రపంచచరిత్రయందు మరెచ్చటను ఇట్టిరాజాదరణము కన్పింపదు. దేశమున పరిశ్రమలు లేనికాలమున ప్రభుత్వధనము వెచ్చించి, పరిశ్రమాలయముల నిర్మించిరి. విదేశములనుండి గొప్పగొప్పపండితులను, శాస్త్రజ్ఞులను రావించి దేశమందు విజ్ఞాన మభివృద్ధిపరచిరి. విద్యార్థివేతనము లిచ్చి విద్యార్థుల విదేశములకంపి వృత్తివిద్యలను (Technical Education) విరివిగా వృద్ధిపరచిరి. ఇంతటితో తృప్తినొందక కంపెనీలు కాని, వ్యక్తులు కాని పరిశ్రమల స్థాపించినపుడు వాటికి వలయు సర్వసదుపాయము లొడగూర్చుటయే కాక, మూలధనమును సహకారులవారు ఆత్యల్పమగు వడ్డీలకు ఋణమిచ్చుచుండిరి నౌకానిర్మాణ మభివృద్ధిచేయుటకు ప్రథమమున ప్రభుత్వమువారే స్వయముగ నిర్మాణాశ్రయముల (Dock Yards) నిర్మించిరి. తరువాత నీపరిశ్రమ నభివృద్ధి నొందించుటకై Navigation Bounty Laws, Overseas ship Subsidy Act, Ship-building Encouragement Act మొదలగు చట్టముల గావించి దూరము ప్రయాణముచేసిన, జపానువారిచే, జపానుదేశములో, జపానుధనముతో నిర్మింపబడి, జపానునావికులచే నడుపబడు ప్రతినౌకకు సెంతదూరము పయనమొనరించిన నంత పారితోషికమిచ్చుట మొదలగువిధముల పరిశ్రమ కుత్సాహము గలిగింపజొచ్చిరి. ఇదేవిధముగ, చౌకగ నమ్మకమై వస్తువును తుచ్ఛపు రకముగా తయారుచేసినవారు దండింపబడుదురని మరియొకశాసనము గావించి, లోకములో జపానువస్తువులను సెందుకును కొరగాని వను నిదివరలోని యపవాదమును తొలగించివేసిరి. వేయేలకి నేడు జపాను ఇంతటిగొప్పపదవిని బొందగలిగినచో నదియంతయు రాజాదరణము, ప్రజాభిమానమునేతనేకాని మరియొకకారణములేదు.

వీనికితోడు జపానుదేశములో పరిశ్రమలలో కూలీపని యంతయు సామాన్యముగ స్త్రీజనము చేయుచుండుటచే, పాశ్చాత్య దేశములన్నిటికంటె చాలచౌకగ కూలీలు దొరుకుదురు. అందుచే ఉత్పత్తిచేయుట కనుకూల్చు చాలతక్కువగును. దానినిబట్టి యితర దేశములకన్న మిక్కిలిచౌకధరలకు వస్తువులను జపానువారు విక్రయింపగలుగుచున్నారు.

జపానీయులందరును చాలపాటు పడిడివారును, పట్టుదల గలవారును. తమసోదరజాతీయుడు సైనావారికి గల మాండ్యము వీరికి లేదు. వీని అన్నిటికన్న మిన్నయగునది, యేయితరజాతియందైనను సరే నేర్వవలసినసంగతులున్నచో, నిశ్శంకతో, నీచాత్మశ్లాఘమైన దురభిమానము లేక స్వీకరించెదరు. పాశ్చాత్యప్రపంచముతో సంబంధము కలుగగానే తమపూర్వపుటలవాట్లను, కట్టుబాట్లను ధైర్యముగా వదలివైచి, వారి యాధునికపద్ధతుల నింకమనముతో నంగీకరించి యావిధానములపైననే జపాను నభివృద్ధికి దెచ్చిరి. ఇతరుల పద్ధతుల నవలంబించుటయందును, వానిని తమ కనుగుణముగ నుపయోగించుకొనుటయందును జపానీయులకు గల యనువదింపుశక్తి (Adaptability) మరి యే యితరజాతికిని లేదు. మనహిందుదేశములోవలెనే జపానులోను పూర్వ మనేక విభేదము లుండినను, ఉన్నతజాతులవారు తమయధికారములను దేశక్షేమమునిమిత్తము బుద్ధిపూర్వకముగా వదులుకొనుటచే దేశమున సైక్యమత్యము సులభముగా వ్యాపించి జాతీయాభివృద్ధికి వారిత్యాగము సహాయకమయ్యెను. జపాను పాశ్చాత్యవిధానముల నంగీకరించినను, పాశ్చాత్యనాగరికతను స్వీకరించినను వాటిసారమునే గ్రహించి యుపయోగించుకొనుచున్నదికాని, గుడ్డిగా వాటి ననుకరించి పాశ్చాత్యులలో లీనము కాక, జపాను తనవ్యక్తిత్వము నంతటను గాపాడుకొనుచున్నది.

ఇదేవిధముగ నేదేశమైనను, ఎంతటి యధోగతియందున్నను, తమస్వశక్తిచే, పట్టుదలతోగూడిన జాత్యభిమానముచే నత్యల్పకాలములో నున్నతస్థితికి రాగలదని జపానుచరిత్ర ప్రపంచమునకంతకు నాదర్శమై చాటిచెప్పుచున్నది. ప్రాన్యదేశీయులు సహజముగ నలస బుద్ధులనియు, వేదాంతులనియు, మూఢవిశ్వాసములుగలవారనియు (Philosophic and Superstitious) నిరుపయోగములును, అభివృద్ధి కాటంకకరములునగు ప్రాచీనాచారముల నంటిపెట్టుకొనియుండువారనియు, సైహికప్రపంచమున నార్థికాభివృద్ధికి తగరనియు జాలెడి పాశ్చాత్యులకును, మనవారికిని, జపానుఅభివృద్ధి తగురీతిని ప్రత్యుత్తర మీయగలదు. నేటికైనను మూఢవిశ్వాసములను, అంతఃకలహములను విడచి, తమకుం దగ్గియున్న శక్తిసామర్థ్యముల గ్రహించి, జపాను నాదర్శముగ గొని, భారతీయులు తమదేశాభివృద్ధికిని, జాతీయాభివృద్ధికిని యత్నింతురుగాక.

[జపాను అభివృద్ధిని సూచించు ముఖ్యవిషయములు మాత్రమే యిందు తెలుపబడి, సాధ్యమైనంతవరకు విపరములు తగ్గింపబడినవి.

యూనిక్ అస్యూరన్సు కంపెనీ, లిమిటెడ్

వారితో భీమాచేసికొనుడు

స్థాపితము: 1912—హెడ్ ఆఫీసు:—కలకత్తా

దేశబంధు సి. ఆర్. దాసుగారిచే

స్థాపింపబడినది.

దానిపాలిసి లగ్నిక వ్యయము లేకుండ (1) శాశ్వత అశక్తులకు లాభములను, (2) నిర్ధారిత మరణ లాభములను సమకూర్చును.

గణించిన పాలసీలు నవీన స్కీములో మరల నుద్ధరింపబడు చున్నవి. ఇంటి పాతబాకీ ప్రీమియములు చెల్లింప నక్కరలేదు కాన పాలసీదార్లు ఏష్వీధమైన నష్టము నొందరు.

హక్కుదారుల గూర్చి చిక్కేమియు లేనియెడల చావును తెలియ చేసినచో సగము సొమ్ము ముందరగా ఇంపబడును.

ఈ కంపెనీ మిక్కిలి ఉత్తమమైనట్టియు, నవీనమైనట్టియు, భీమావిషయములు నేర్పాటుచేసియున్నది.
కడపటి అయిదుసంవత్సరముల లెక్కల కట్టుటలో రు 1000 లకు రు 50 లు
బోనసును ప్రకటించియున్నది. ఈదఫా వాల్యుయేషనుకు
యింక నెక్కువబోనసు నివ్వ వీలున్నట్టి సూచనలుగలవు.
ఈ కంపెనీ ప్రీమియములు చాల తక్కువ.
యునీక్ వారి ఏజెన్సీని తీసికొనిన మీకు లాభింపగలదు.

వివరములకు యీదిగువ విలాసమునకు వ్రాయుడు:—

బ్రాంచి ఆఫీసులు:— మదరాసు, లేక బెజవాడ.

చీఫ్ ఏజెంట్లు:—మెస్సర్సు శ్రీనివాస అండు కో.,

నైజాంరాష్ట్రము, వరంగల్.

మోటారుస్పిరిట్

ఏవియేషనుస్పిరిట్

మోటారునూనె

మోటారు గ్రీసులు

కిరోసిను

ఫ్యూయల్‌నూనె

యిండస్ట్రియల్‌లూబ్రికెంట్సు

మైనపువత్తులు, లక్క-

మెక్‌స్పాల్టు

స్పెర్‌మాక్సు

కోలాస్

షెల్‌టాక్సు

మలేరియల్

బర్మా షెల్ ఆయిల్ స్టోరేజ్ అండ్
డిస్ట్రిబ్యూటింగు కంపెనీ ఆఫ్
యిండియా లిమిటెడ్.,

(ఇంగ్లాండులో స్థాపింపబడినది)

ఏజంట్సు :—

మద్రాసు-వీదకమండలం-సికింద్రాబాదు-తిరుచునాపల్లి-విశాఖపట్టణము



(35) 1. మహోత్సవుడు సభార్యతో ఆశీర్వచనముకండి బయలుదేరుట. 2. సెల్లారులో వి. ఆర్. కాలేజి ఆవరణమున విహారంగనధ.



1. మహాప్రస్థానం వెంకటగిరిలో. 2. సింహపురములో.

జీవసఖి

జీవసఖి

సర్వసుఖవ్యాధులను సవామేహ కిరిమేహాదులచే గలుగు దాసరిపాము వంటిపాడలు యింద్రియదేసి నష్టవీర్యము బోనఁగుచి రక్తకండ వీర్యపుష్టి గజబలిమి శింహపరాక్రమము నొసంగును. 6 బొన్నుగల సీసా 2-0-0.

ఆనందామృత తలనూనె

మిక్కిలి మేహశాంతమును వనమూలికలచే తయారుకాబడినది. యిందు సైటాయిల్ మొదలగు నెంట్రుకలకు హానికరమగు పదార్థములు యేమియు చేరలేదు. అట్లు చేరినట్లు రుజు చేసినచో రూ. 100 లు యిప్పబడును 2½ బొన్ను సీసా 1-కి రూ. 1-0-0.

గుడూచి ఇది స్త్రీలపాలిటి వరప్రసాదము.

చాలాకాలమునుంచి వేధించు ముట్టుకుట్టు మోనిశూల కుసుమవ్యాధులు ఆకాలబహిష్టు ఐనచో మైలసరిలేకపోవుట లేక మితిమించి అగుట వంధ్యత్వము మృతసంతానము యొడలెరగని బడలిక గర్భస్రావాదుల కిది వరప్రసాదము. 6 బొన్నుగల సీసా 1-కి రూ. 2-0-0

విమలాంజనం డిపో.,

నెం. 40, వరదాముత్తియప్ప వీధి, జి. టి. మద్రాసు.



ఫ్రాంసుదేశములోని శ్రీమంతులకు నగలను చేసియిచ్చు పనివారే వీనినిగూడ తయారుచేసిరి. యెక్సెల్సియర్ నగలయందు మంచి పనితనముయొక్క నిపుణత, అందము గలవు. గుండీమొదలు కంఠహారము వరకు దొరకును.

యెక్సెల్సియర్ ట్రేడింగు కంపెనీ,

సీతారాం బిల్డింగు,

హారన్‌బీరోడు, బొంబయి. 1.

ప్రకృతిచికిత్స

వీనిష్టమైన స్వల్పమందులుగాని, కస్త్రకాటుగాని, ఇంజక్షన్‌ల పోటులుగాని లేక యెల్లవ్యాధులు సూర్యకాంతితోను, జలముతోను, మృత్తుకతోను, అపక్వాహారముతోను వ్యాయామము, మర్దనావగైరా చికిత్సలతోను పరిహరింపబడును. బలయుతవారు ప్రకృతిచికిత్సకు లగు బొల్లాప్రగడ సుందరగోపాలరావుగారికి రాజమహేంద్రవరమని వ్రాసి వివరములను తెలిసికొనవచ్చును. జవాబునిమిత్తము తగిన టపాబిళ్లలు పంపవలెను. అవి లేని వృత్తరములకు జవాబులు వ్రాయబడవు. "అపక్వాహారాద్వైద్యసిద్ధాంతము" వీరికి వ్రాసి తెప్పించుకొనవచ్చును.

దీనికి వెల పోస్టేజిగాక రూ. 2-0-0.

బి. రమణయ్య, రాజమండ్రి, 25-1-20.

S. GANESAN PUBLICATIONS

50% Reduction allowed on the Prices.

	Rs.	As.
Young India	4	0
Supplement	1	8
Indian Home Rule ... (By M. K. Gandhi)	0	8
To the Students ...	1	0
Terence Macswiney ... (By C. F. Andrews)	0	8
The Making of a Re-public (By Kevin R. O'Shiel)	1	8
The Sayings of Kabir ...	0	8
The Sayings of Thulasidas (By Lala Kanno Mal M.A.)	0	8
The Failure of European Civilization ... (By S. E. Stokes)	1	0
Principles of Freedom ... (By Terence Macswiney)	2	0
The Story of My Life ... (By Bhai Paramanand)	1	8
The Future of Indian Fiscal Policy ... ... (By D. V. Divekar)	0	12
The Aims of Labour: An Ideal Commonwealth (By the Rt. Hon. Arthur Henderson)	1	0

	Rs.	As.
India in England ... (By Miss Helena Normanton)	2	0
Indian Currency and Exchange ... ... (By K. C Mahindra B A.)	3	8
History of England (in Tamil) ... (By N. Vasudeva Iyer, M.A. L.T.)	1	0
The National Being: Thoughts on an Irish Policy (By A. E. George Russel)	1	0
The Dawn of a New Age And other Essays ...	1	0
The Duties of Man With Biographical Introduction ... (By W. W. Pearson)	1	0
Need in Nationalism ... (By Aurobinda Ghose)	0	8
Landmarks in Lokamanya's Life ... ... (By N. C. Kelkar)	1	3
The Gospel of Swadeshi (By Prof. Kalelkar)	0	4

	Rs.	As.
The Philosophy of Art... (By D Raghurama Aeharya)	0	12
Ideals of Non-Co-operation And other Essays ...	1	0
The Man and His Work "Josiah C. Wedgewood" (By Lajpat Rai)	2	0
The Truth of Life ... (By Rabindra Kumar Ghose)	0	8
Ahimsa and World Peace	1	8
The Spiritual basis of Democracy ... (By Wilfred Wellock)	3	0
Letters from Abroad ... (By Rabindranath Tagore)	2	0
Faith and the Future ...	0	12
From the Council o God (By Joseph Mazzini)	0	12
The Revolt of the East ...	1	0
Food, Mind & Health ...	0	8
Menace from the West ...	0	4
The Foreign Policy in India	0	4
Agitate ... ... (By Bernard Houghton)	0	4
Rambles in Vedanta ... (By B. R. Rajam Ayyar)	2	0

	Rs.	As.
Hindu Culture ... ... (By K. S. Ramaswamy Sastry, B A., B.L.)	2	0
The Indian Teachers in China ... ... (By Phamindranath Bose)	2	8
Nehal the Musician & other Tales ... (By Snehalata Sen)	2	0
Some Financial Problems of India	2	0
The West ... ... (By K. Kunhigannan M.A.Ph.D.)	2	0
Labour in Madras ... (By B. P. Wadia)	2	8
Satyagraha in Champaran (By Babu Rajendra Prasad)	2	8
Swaraj Constitution ... (By S. Sreenivasa Iyengar, B.A., B.L.	1	0
The Aphorisms of Narada (By Lala Kanno Mal, M.A.)	0	8
Women in Hindu Law... (By K. T. Bhashyam Iyengar, B.A., B.L.)	0	8

N. B.—A commission of two annas & four annas Per Rupee is allowed on purchase of not less Than Rs. 10/- & Rs. 20/- respectively (after allowing 50% reduction) at a time, the purchase shall be one book only of every kind in the list of the Catalogue.

For Book Sellers, Libraries etc., special discount will be given on application.

Packing Charges will be free, and Postage or Railway Freight is to be borne by the purchasers.

25% of the amount of the order is to be sent in advance stating clearly the full address. If the books are to be sent by Railway, the name of the nearest Railway Station in bold Types is to be mentioned. **Ask for our Detailed Catalogue**

ANDHRA PATRIKA OFFICE, No. 7, Thambu Chetty Street, MADRAS.



(మహోత్సవ చిత్రములు)

1. శ్రీకాకుళంలో ప్రముఖ వ్యాపారస్థులు నరసింహమూర్తి ఖద్దరుసంచిపట్టు. 2. పెద్దిభొట్లమూర్తి అడిగిన మూర్తిమీద గాయకులతో మహోత్సవ సంభాషణ. 3. వేదపురుషుడి జనసమూహము. 4. విజయపురంలో వర్ణాశ్రమధర్మాల మేడలైన మహోత్సవము.



1. పాలబొల్లంవద్ద జనకాక్రోసమునకు మూలరాయిపేయుట. 2. కాపలి సభలో.

ఆర్థికపరిణామము, చరిత్ర, రాజ్యాంగవిధానము మొదలగు ఇతర వివరము లెరుంగగోరువా రీక్రిందచెప్పినపుస్తకముల జూడగోరెదను:

reference to the Social and Moral life of the nation. by Anesaki Masahara.

౧. The Economic aspects of the History of the Civilisation of Japan—3 Volumes. by Y. Tokokoshi.

౩. The Economic development of Japan. by Yuhara.

౨. History of Japanese religion with special

౪. Japan Year Books.]

జీ వ త త్త్వ ము

ఉమర్ అలీషాకవి

* రాగము: బిలహరి - తాళము: అటి

జీవునికథనము, జెప్పెదవినుము,
ఈవిశ్వమును జేరగ, వచ్చినత్రోవ. జీ.

ఆవిరాట్టునుండి, ఆనాడు తెగిపోయి-
ఆవిర్భవించి మర్త్యాకారమందగ
చావుపుట్టుకలనెడు వైద్యధీ
భావములఁ బడి జడునికైవడి
కేవలాజ్ఞానాంధకారమె
తావలంబగు తనువుతానను. జీ.

ఈపంచభూతాల, నిమిడిన విషయాల
ప్రాపుజేరి ప్రపంచములోపల
ఆపదలనుభవింపగను జన్మించి స
ద్రూపముచెడియేదో, రూపము గైకొని.
కాపురము జేయుచును సతిసుత
రూపతాపత్రయములను బడి
ఆపరబ్రహ్మస్వరూప మ
హాపదార్థము మఱచి తిరిగెడు జీ.

శారీరకపు సౌఖ్య, కారణమగుతీరు
కోరి పుత్రదా, రీషణావస్థల
మీఱగలేక సంసారఘోరపా
వార మీదు దారి, నేరక గాఢాంధ
కారమగు ప్రారబ్ధకర్మా
గారమున జడుడగుచు తొంబది
యాఱుచక్రము లున్నతనువను
నీరథంబును నడుపుచున్న. జీ.

రేలని పగలని, కాలచక్రములోని
కీలుచెలియలే, కార్తి పాలైకల
కాలము విషయ సౌఖ్యాళి నోలలాడి
యీలోకమే నిజమం,చాలోచించి యెపుడో.
కూలియో తిరుగలిని బోలెడు
కాలనిధూతిని బూడిదైతుది
ధూళిధూసరములను గలిసి వి
శాల విశ్వము విడిచి పోయె. జీ.

* రామని-చరితము - తోమలివినకె—అనువరుస.

మాయయు ఆప్రతి, చ్ఛాయయు గలనుప
దేయమైనయీ, కాయమే యవి
ద్యాయతమగు దే, హావరణ విక్షేప
మైయొప్ప కూటస్థ,మైయున్న పరమాత్మ
కీయుపాధియు నింద్రియంబులు
నీరజస్సత్త్వాదిగుణముల
నేయవస్థల నంట కదిజల
తోయజంబుల తీరు దనరును, జీ.

అణుపూపముగమాఱి, జననిగర్భముజేరి
జనన మొంది బా,లేందు బింబాకృతి
దినదినము పెరిగి జీ, వననాట్యరంగమున
జని కాలుమోపిన,ర్తనము చేయుచు స్వీయ
ఘనమహాచరితంబు పాడుచు
వినుచు నీమూనాళ్ల సంతను
గనుచు నిది తనదనుచు తుది కల
గను విధంబున విడచినడచే. జీ.

ఈకర్మవాంఛల, చీకాకు పడిచాల
శోకమోహభ, మైకమా నూహల
ఆకాశమునకు భూ,లోకంబునకు క్రాళ్ల
తో కట్టికూగగ, ప్రాక్రిప్రాకియెపుడో
ఈకళేబర మిచట విడచియు
నాకమున కేకాకియై యా
భీకరములగు పథములను బడి
పోకమునుపే తెలిసికొనుటకు. జీ.

ఆపాంచభూతత్వముల, మూఁటినయోంకార
కారమైన యా,కారమె జీవుడు
ఆరూఢి సుషుమ్న, దారినివ్వరిముల్లు
తీరుమెఱయుచు హరిని, జేరు ధారణయందు,
ఆరహస్యము తెలిసి ఉమ
శాలిపాకవివలెను సాధకుఁ
డాటతేరి వివాద మణఁచియు
నూరకొను నానందమందుచు. జీ.

ఇదెసమాధి,యియ్యదె యోగ,మిదియెశాంతి
శాంతిపాఠకుడా యిట్లు స్వాంతశరధి
పొంగి పొరలుతరంగాల మునిగితేలి
వ్రాసితిని గీతి యీరీతి, పాడిపాడి.



స్వసంరక్షణ సూత్రము

వల్లూరి సూర్యనారాయణ రావు

ఈ ప్రపంచమునందుండు చరాచరసృష్టిలో ఒకజీవి మరియొకజీవిని తినుచున్నగాని తాను బ్రతుకనేరదు. ఇది ప్రకృతిలో స్వభావజన్యమైనది. జీవత్వము వృక్షాదులయందుకూడ కలదని జగదీశచంద్రబోసు మొదలగు భౌతికశాస్త్రజ్ఞులందరు ఒప్పుకొన్నవిషయమే. అట్టి జీవులను తిని కీటకాదులు, సరీసృపములు, పక్షులు, మృగములు, మనుష్యులు మొదలగు జీవరాసులన్నియు బ్రతుకుచుండుటయేకాక వీనిలో కొన్ని ఒండొరులను చంపుకొని తినుచు జీవించుట మనము కన్నులార ననుదినము చూచుచునే యున్నాము. ఈ నిరంతర మగు పోరాటములో బుద్ధిబలము, శరీరబలము కలవి యెక్కువకాలము జీవించుచు, వానిసంఖ్యను వృద్ధిపరచుకొనుచుండును. మానవునకు తక్కిన జీవరాసులకంటె, ప్రకృతిపరిణామమునుబట్టి బుద్ధిసంపద యెక్కువ డగుచుండుటవలన, తా ననేకపరికరములను, సాధనములను, ఆయుధములను, యంత్రములను మొదలగువానిని కనిపెట్టి తక్కిన జంతువుల నన్నిటిని తనస్వాధీనము చేసికొని వానిమీద జీవించుచున్నాడు. ప్రకృతిరహస్యములను ఇంకను పరిశోధించి కనుగొనుచున్నాడు. ఈకారణముచేతనే తన పూర్వులను, అతిసమీపబంధువులను నగు ఓరాంగు, చింపాంజీ, గిబ్బన్, గోరిల్లా మొదలగు మర్కటజాతులను కూడ పరిమార్చి, తాను కోటానుకోట్లకొలదిగ వృద్ధియై ప్రపంచమంతయు నిండిపోవుచున్నాడు. అనేకవిధములైన ఉద్భిజ్జములను తాను జీవించుటకు పెంచుచున్నాడు. తన నాగరికత వృద్ధియైనకొలది తనసోదరు లగు అనాగరికజాతులను, నానావిధములైన వన్యమృగములను పేరులేకుండ అనేకలక్షలశతాబ్దములనుండి క్రమక్రమముగా కృశించి నశించిపోయినవి. ఇప్పుడును పోవుచున్నవి. ఇట్టి స్వార్థపరత్వము ప్రకృతిలో నంతటను మనకు గోచరించుచున్నది. ఆత్మరక్షణసూత్రము ఎల్లెడలను వర్తించుచున్నది.

కాని, మానవులు పూర్వకాలములో ఒకరినొకరు చంపుకొని తినుచుండినను, ఇటీవల వారి బుద్ధివికాసము వృద్ధియైనకొలది, మానవజీవిని పోషించి నిలుపుచుండుట సంఘాభివృద్ధికి ముఖ్యమని యెంచి, నరమాంసభక్షణమును మానుకొనుటయేకాక ఆత్మహత్య కూడ పాపకార్యమని శాసించిరి. అన్యజంతువుల మాంసభక్షణమునుమాత్రము మానలేదు. కాని, దయాదాక్షిణ్యములు పెంపొందించుకొని వానికి అనవసరమగుబాధ కలుగజేయకుండ వానిని భుజించుచున్నాడు. అట్లు వీరు చేయనిచో అజీవరాసులు వృద్ధియై మానవులకు తినుటకు గడ్డికూడ దొరకకుండ చేసియుండును.

"అహింసా పరమోధర్మః" అనునీతిసూత్రముఅన్ని మతములలోకూడ ప్రతిపాదింపబడియున్నది. హింసయనగా కేవలము జీవముతీయుటయే కాదు. ఇతర ప్రాణులయొక్క మనస్సునకైనను, శరీరమునకైనను ఉపద్రవము కలుగజేయుట, అట్లుచేయతలంచుట సైతము హింసక్రిందవచ్చును. కాని, స్వసంరక్షణసూత్రమునకు ఈఅహింసాసూత్రము సామాన్యముగా లోబడక తప్పదు. "జీవితం మరణా చ్ఛ్రేయో జీవన్ ధర్మ మవాప్నుయాత్", "జీవ న్భద్రాణి పశ్యతి" బ్రతికియుండిన ధర్మమొనర్పదగును. ధర్మసాధనముకైనను ముందుగా

బ్రతుకుతెరవు చూచుకొనవలెను. కావునసే ధర్మదృష్టి ననుసరించి చూచినను మరణముకంటె జీవితము శ్రేయస్కరము. మానవులలో ఎక్కడనో కొందరు ఉత్కృష్టమేధాసంపత్తికలిగి వాదప్రతివాదనలను దూరదృష్టితో విమర్శించి, స్థూలసూక్ష్మధర్మములను పరిశీలించి, తమ దేశముకొరకుగాని, తోడిప్రజలయోగక్షేమమునకైకాని తమప్రాణముల నిచ్చెదరుగాక. ఇది యంతయు ప్రకృతి స్వభావమునకు విరుద్ధమేయని చెప్పవలసియుండును.

మనుష్యులలో వ్యాఘ్రత్వ మెన్నటికిని పోనేరదు. వీరు వ్యాఘ్రములకంటెను నైతికవిషయములలో, అధములనియే యెంచవలెను. వ్యాఘ్రము తనయొక్కయు, తనపిల్లలయొక్కయు తక్షణపు ఆకలిని తీర్చుకొనుటకుమాత్రమే యితరజంతువులను హింసించును. మానవుడు తనసోదరులను కొల్లగొట్టియు, హింసించియు, ద్రోహము చేసియు తనకు, తనపిల్లలకేకాక, తనకు కలుగబోవు భవిష్యత్సంతానపరంపరకు వంశపారంపర్యముగ నుండునట్లు ఆస్తిని సేకరించుటకు సదా ప్రయత్నించుచునేయుండును. తా ననుభవించుటకు భోగవస్తువుల కంతము లేదు. ఆశకు మేరలేదు. జీవరాసులలో మానవుడే యెక్కువ హింసను కలుగజేయుజంతువు. తనకుటుంబమును,తనజాతిని వృద్ధిపరుచుకొనుటకు ప్రపంచములోనుండు నానావిధ నృత్తులతాగుల్మములను, తక్కినజీవరాసులను తానువశపరచుకొని, ప్రపంచమునంతయు నేలుచున్నాడు. తనకు,తన జాతికి హానిచేయు జంతువులను చంపివేయుచు తాను తినదగినప్రాణులను మచ్చికజేసికొని వానిని పెంచుకొని తినుచు, తనపొట్టపోసికొనుచున్నాడు.

మానవకోటిలో వ్యక్తులమధ్యనే యిట్లు హింస ప్రబలియున్నపుడు, జాతులనుగురించి వేరుగ చెప్పనక్కరలేదు. ఈ ప్రపంచములోని వివిధ మానవసంఘములు ఎల్లపుడు ఒండొంటితో పోరాటములుసల్పుచు, బలహీనమైనవానిని పెద్దవిగ్రింగివేయుచు వీలుగానిచోట్ల సంధిచేసికొనుచు సామదానభేద దండోపాయముల నుపయోగించి జీవించగలుగుచున్నట్లునానాదేశచరిత్రలు స్పష్టపరచుచున్నవి. ప్రతికుటుంబములో ధనవంతులు, ప్రయోజకులు, దరిద్రులు - ఎట్లు వంశపారంపర్యముగ మార్పులు జరుగుచున్నవో ఆవిధముగానే మానవసంఘములకుకూడ వృద్ధిక్షయములు కలుగుచునేయుండును. నేటికిని అట్లే జరుగుచుండుట మనము చూచుచునేయున్నాము. మానవసౌభ్రాత్రమనుమాట కొందరి నాలుకలమీద ఆడుచుండునేగాని ఆచరణలో ఏజాతిలోను లేదని యీ యిరువదవశతాబ్దములో కూడ స్పష్టమగుచున్నది.

కాబట్టి గాంధిమహాత్ముని అహింసా సూత్రమునకు దేశకాలపరిస్థితులనుబట్టిఅనేకములు మినహాయింపునకు అవకాశము లున్నవి. ఈయన నరమాంసభక్షకుల సంఘములో నుండుట తటస్థించునెడల, ఈ సూత్రములకు ఆసంఘమువారిని ఒప్పించలేము సరికదా యీయన యే జీవించుట కడుదుర్లభము. భగవన్గీతయే దీనికి దృష్టాంతము. దాని యుపక్రమోపసంహారములే యిందుకు తార్కాణము. సామ దాన భేద దండోపాయములు సర్వదా ఆయా కాలపరిస్థితులను బట్టి, సంఘములోని అధికసంఖ్యాకుల యభిప్రాయమును బట్టి ఉపయోగపరచబడుచుండును. అట్లు చేయనివో ఆ సంఘము జీవించనేరదు. బలమైనజాతికి బానిసయైతుదకు దానిలో కలసిపోవును గాని, దాని ప్రత్యేకతను నిలుపుకొనజాలదు. ఈ అంతర్జాతీయ మగుపోరాటము ఎన్నటికిని సమసించదనుటకు నానాజాతిసభయు, ఆయుధవిసర్జనసభయు, ఆర్థికవిషయకసభయు విచ్చిన్న మగుచుండుటయే ఒక గొప్ప దృష్టాంతము. దొంగలు దొంగలు కలసి ఊళ్లు పంచుకొనునట్లు బలవంతులైన కొన్నిజాతులు బలహీనజాతులను పీడించుటకే యిట్టి సభలు యేర్పాటైనపుడు, వారిలోవారికి పాట్లు తెగక యెవరిస్వార్థమును వారు రక్షించుకొన ప్రయత్నించుచున్నారు. ఇది ప్రకృతియొక్క స్వభావలక్షణమే కనుక మన మాశ్చర్యపడవలసినపని లేదు. ఈ విధానములో

తప్పొప్పులు పాటింప నక్కరలేదు. చర్చల కతీత మైనది. స్వసంరక్షణకొరకు అట్లు ప్రతిసంఘము చూచు కొననియెడల అది అస్వాభావిక మనే యనవలెను. త్యాగము మానవునికి స్వాభావికము కాదుగనుకనే, అది వారిలో అరుదుగ కనుపడుచుండును. దానిని ఉత్కృష్టధర్మముగా ప్రజ లెంచుకొనుట తటస్థించుచుండును. ఇట్లి మానవస్వభావమును మార్చుకొననియెడల, మనము పశుతుల్యులమని వేదాంతులు చెప్పచుందురు. అట్లుగాక మరియేమి?

ఈనూతనసైతికాభివృద్ధి అనేకవేలసంవత్సరముల క్రిందటనే మొదలుపెట్టబడి వ్యక్తులలో ప్రబలి సంఘము కట్టుబాట్లకు, సంఘస్థిరత్వముకొరకు సాంఘిక, మత, రాజకీయశిక్షలవలన పెంపొందచేయబడినవి. కాని, యీసైతికమార్గము, కడుపుకాలుచున్నపుడు ప్రజ లంగీకరించుట అసంభవము. మతసాంఘికరాజకీయనిబంధనలన్నియు స్వసంరక్షణసూత్రము నుల్లంఘించితీరు ననియే పాలకులు పాలితులుకూడ యెరిగియుండి, పట్టు విడుపులతో రాజ్యపరిపాలన కావించుచున్నారు. వారిలో బలహీనజాతులు, స్వసంరక్షణకు వివిధోపాయములను ఆచరణలో పెట్టుచుందురు. ఆంగ్లేయపార్లమెంటులో, నిజమును మరుగుపరచకుండ కుండబ్రద్దలు గొట్టినట్లు చెప్పవాడు చర్చిల్‌దొర ఒక్కడే. తక్కిన వారు తమ నిజాభిప్రాయములను మరుగుపరచి, రాజనీతి తంత్రజ్ఞులుగా ప్రవర్తించి తమదేశజుల స్వార్థమును జాగ్రతగ కాపాడుకొనుచు, మనకు కొద్దిమెతుకులు పార వేయజూచుచుందురు. 'మొండివాడు రాజుకంటె బలవంతు' డనుసామెతనుబట్టి మనలో కొందరు సహాయనిరాకరణవిధానము నవలంబించెదరు. వీరిలో ఎవరికిని అహింసాసూత్రమునందు నమ్మకము లేదు. స్వసంరక్షణ కొరకే యీసామదానభేదదండోపాయములు వ చేతను, సంఘముల చేతను అవలంబింపబడుచున్నవి.



సింహాచలదేవాలయములో నొక స్తంభము —పి. వి. రామారావు

శబర శంకర విలాసము

విద్వాన్, వెంపరాల సూర్యనారాయణ శాస్త్రి

[ప్రదేశము:—హిమవత్పర్వతమందలి వనము.

పార్థివలింగమును బూజించుచుఁ దపస్వివేషధారియగు నర్జునుఁడు ప్రవేశించును.]

అర్జు:—(ధ్యాననిమీలితాక్షుఁడై ఫాలమున నంజలిపట్టి)

బాలశశాంకశేఖర, యపారకృపాకర, ముక్తివల్లికా
వాల, మునీంద్రమానసనివాస, జగత్పతి, సర్వమంగళా
కీలితవామగాత్ర, నిజకింకరకింకర, దేవదేవ, నా
పాలిటి కల్పకంబ, పరిపాలనసేయవె నన్ను శంకరా!

కారణనాగకల్పితనికారమునన్ సహధర్మచారిణీ
గౌరవభంగముఁ గనులఁ గాంచి, త్యజింపఁగలేక ప్రాణముల్
భీరువులట్లు తుందు చటువిఁ బడియుండెదు మాకు నీపదాం
భోరుహముల్ గదా శరణముల్ జగదీశ్వర, శంకరా, హరా!

తల్లి యనాథయట్లడలు కాయలయింప వసించి; బిడ్డలో
తల్లిని బాసి, రన్నలును దమ్ములు ద్రౌపది కామ్యకంబునం
దుల్లల పాకుచుండి, రిట నొక్కఁడనేఁ దపమాచరింతు నీ
పల్లవితాంఘ్రిపద్మముల స్వాంతమునన్ ఘటియించి శంకరా!

బాల్యంబాది విరోధమూని మముఁ జంపఁ బూని, చాకున్నదౌ
శీలం బొప్ప, దురోదరంబున మహీసీమానముల్ గొంచు హృ
చ్ఛల్యంబౌ నల ధార్తరాష్ట్రుని సపుత్రక్షేత్రమిత్రానుజా
వశ్యాప్తంబుగఁ ద్రుంప నెక్కరణి నాస్వాంతంబు శాంతం బగున్?

పాశాశర్యమహోపదేశమున జంభద్వేషి నేవించి, త
చ్ఛస్త్రాస్త్రంబులఁ బొంది, పాశుపతమంత్రశ్రేష్ఠ మార్జించి యా
చారం బొప్ప జపింతు నెన్నఁటికి నోచంద్రార్ధమౌళీశ్వర, యీ
దారిఁ బత్తువో? వచ్చి పత్తువలతఁ జేతఃకాంక్షితం బిత్తువో!

(కన్నులుదెఱచి నలువంకలఁ గాంచి)

తారై పాఱెడు కొండయేఱులఁ, దమంతఁ బుట్టి పుష్పచ్ఛదా
హారోదారములైన భూరుహలతాకుంజమ్ములఁ, సుస్వర
శ్రీరాజద్విహగాదికమునన్, జెలై స్వభావోక్తులం
గారోచారణంబుగా వెలయు నీకాంతార మూహింపఁగా,

అఖిలావయవతాప మాఅంగ సోఁకెడు శీతలపవమానపోతములును
గనులకుఁ జల్లనై కనుపట్టు కోమల శ్యామలచ్ఛదమహీభూమిజములు
శ్రవణపర్వంబుగా రవళించు పరభృత శారికాదివ్జాతిగణము
రసనారసాయనక్రమమైన శైలాగ్ర విశ్రుత్ప్రతినిర్ఝరవిమలజలము

నాసికాపుట సంతర్పణంబు సలుపు
సకలసుమగంధములును సైసర్గికముగఁ
గలుగుచుండంగ మమ లేల కానవిచి
కృత్రిమసుఖంబు గార్హస్థ్య మిచ్చగించ్రు.

ఎంతసుఖంబులేనిదె మునీంద్రులు దారసుతాదిసైభవం
బంతయు రోసి యాకలము లాకటికిఁ దినుచుఁ మహీరుహ
ప్రాంతము లాశ్రయించి చలిబాధకు సైఁపకు మేనొసంగి యా
త్మాంతరుపాధులై వనములంచఁ దపింపఁగ వెట్టివారొకో!

ఫలపరిజఘంబు లొక్కొక
నెలపోజనముగను మూఁడునెల లరిగిన పి
నెల వాయుమాత్రభక్షణ,
మలవఱిచిన నదియు శివునయఁ సుభమిచ్చున్.

(నుటియొకవంక దృష్టిసారించి చూచి)

ప్రళయకాలపయోదపటలంబు నటు మీటు కర్కశనీలీమకలికితమవు
మగ్యమానాబ్ధిభ్రమన్మందరధ్వనిఁ గొనగోటఁ జిమ్మ ఘుర్ఘురరవంబు
సంచరద్వనమృగకించిద్ధ్వనిశ్రుతివిగళితానలకణవీక్షణంబు
భూజాతమూలసమున్మూలనపటీవ్రదంష్ట్రావిభూషితోద్దండపాత్ర

మమర నల్లదె యొక వరాహంబు సర్వ
చేతనభయావహంబు నిస్సీమవేగ
ధూర్వహంబయి కనుపట్టు దూరమందు
(సంభ్రమముతో) నవునిటులె వచ్చుచుండె నేలా యుపేక్ష?

కోదండకాండతూణీ
రాదుల ధరియింతు నింక నాఁగిన వన మీ
భూదారమపాలై చెడుఁ
గాదన కిటఁ బూనవలసె ఓ క్రతిము నిపుడే,

(ధనుష్పాణియై నిలిచి)

చాపవిముక్త శాతశరసామ్యమునన్ రయమొప్ప భూణి యీ
చాపున కేసుదెంచె నిఁక దప్పక గాండివముక్తబాణధా
రాపతితం బొనర్చెదఁ;—విరాగిని నాకు నధర్మ—మైననే
నేపగిదిన్ వృథామృతి సహింతుఁ బ్రతిక్రియ నేర్చియుండియున్.

ఇదె విడిచితిఁ గోలమునై
బ్రబలరం బీదెబ్బతోడఁ బడి మృతిగను—న
ల్లదె వేఱొకబాణము నా
ప్రదరముతోఁబాఁకె యవలిప్రక్కను దాఁకెన్.

ఇది యెటనుండి వచ్చెనో కా—(బాణమువచ్చినవంకఁ దేటిపాఱఁజూచి)

యెవ్వఁడొ యొక్కఁకిరాతుఁ డట్ల య
ల్లదె కనుపట్టు—నా,కిరకిరాసనములన్ కయిఁబూని వచ్చుచుం
డెఁదరిన యూర్పులూర్చుచు గణిల్లుగణిల్లని కంకభృంఖలల్
రొదయొనరింపఁ గుక్క లవె రూక్షనిరీక్షణ మొప్ప వచ్చెడున్.

కూకలిడుచు మైకోకల
కాపులు ధరియించి కాకులటు గుంపయి, కా
లాకృతుల కిరవేన ల
వే కాపంబిని హసించి యేతెంచు వడిన్.

కాంతు లొకింత డీలుపడ ఘర్మజలంబులు ఫాలపట్టికా
క్రాంతములై కపోలములఁ గ్రమ్మఁగఁ బయ్యెద నొత్తుచున్, లలా
టంతపభానురోచి కకటా! కమదమ్ములు వాడుదేర, నా
చెంతనె యుస్సురుస్సురని చెంచిత వచ్చుచునుండె నల్లదే.

వేటుపు నీళిబరుఁడు రా
నోటు సబలుఁ డగుచు; వీని కోటువడి నిరా
ఘాటజవంబున నీకిరి
నా చెంకికిఁ బాఱుదేర, నారస మేఁకుమ్.

ఆయమ్మును, నాయమ్మును,
గాయమ్మునఁ బొంచి యసునికాయముఁ గొనఁగాఁ
గాయ మిమ్మలపైఁ బడి కిరి
మాయమ్మైపోయె నేమిమాయయొ యవురా!

నిట్టూర్పులు దండడిగొనఁ
గట్టలయిక మాటరాక, గరమెత్తి, ననుఁ
గిట్టుగతి యిలుకఁ జూపుల
నట్టిపడఁ గిరాతుఁ డేసెనో వివఁబుఱుపన్.

(యథోక్తరీతి కిరాతుఁడు ప్రవేశించును)

కిరాతుఁడు:—

అవురా యెంతగఁ బోతరించితి మృగవ్యవ్యాయ మూహింప, క
స్మిత్ప్రవసాటుఁ తలమ్మ్యజంతుహననవ్యాపారము బూని తీ
యనివేళం బొ సార్చికొంటివి వరాహం బేమిగానీ! దుర
ధ్వనివారిఁ నినుఁ దొల్లఁ గూల్చ నిదె చాపం బెక్కుడింపఁ జూమీ.

శిరమునఁ గొంజడల్, మెయి నశేషమునన్ బసుమంబు, వల్కలాం
బరములుఁ దాల్చి మానిమహిమన్ గనుపట్టుచు, విల్లు దాల్చి, ని
మ్మరుఁగుపు వ్యాఘ్రచీవితము నైకొని,యందును నీతితప్పి నా
శరమున కడ్డువచ్చెదవె? చంపకయుందునె యిట్టి నీచునిన్?

మూఁడుదినాలనుండి జలముఁ గొన కన్నము నిద్రలేక యీ
క్రోడము వెంబడిఁ గిరులుఁ గోవులుఁ గానలుఁ జొచ్చిచొచ్చి యీ
నాఁ డగపడ్డ సంతసిలి నాదొరసానికి దీని మాంసముఁ
గూడివనేయ నేయ, నెడఁబొచ్చితివే క్రమమెల్ల వమ్ముగన్.

భంగము లేకుపాయనము పట్టితినేని ననుఁ స్వయంగ్రహా
లింగనలాలితుఁ జలిపి లేమ మనంబు నొసంగనుండ నో
వెంగలి, యడ్డువచ్చితిని, వేయిపునర్జననంబు లెత్తినఁ
సంగతమౌనె యిట్టితరుణం,బెటు సైచెద నిట్టి ని న్నిఁకన్.

అర్జు:—(సక్రోధముగా)

దుర్మదవృత్తిఁ జిత్తమునఁ దోఁచిననైఖరిఁ బ్రేలుచుంటి మ
తాఁకర్మక మింతకుఁ సయిచెఁగాని యిఁక సహియింపనోప, దీ
దుర్మఖతాప్తి యూని, తొలుదొల్త భవత్స్తితగండపాలికా
నిర్మితపత్రభంగకిమనీయతఁ గాచికొనంగ నెంచుమా!

మాకును లక్ష్యలక్షణసమన్వితమే మృగయానయంబు, నేఁ
డీకడ మాని నాచుఁ దపియించుట కీత్రుకృతావమానముఁ
బోకడవెట్ట నించి సుమి; పుట్టుక రాచకొలంబునందు; నీ
కూకలళి చలింతునొకొ కొమ్మ కిరాసము పల్కు లేటికిన్.

ఎవఁడనటంచుఁ జిత్తమున నెంచితివో చతురర్ణవీపరీ
తవసుమతీంద్రమౌళిమణిధాగఘగీపరిచుంబితాంఘ్రియుఁ
వివిధమహాధ్వరవ్రతపవిత్రితమూర్తియు నైన పాండుభూ
ధవసుతుఁడఁ యుధిష్ఠిరుని తమ్ముఁడ ద్రోణుని ముఖ్యశిష్యుఁడన్.

ఖాండవ మగ్ని కొసఁగి యా
ఖండలముఖ్యామరేంద్రగణము నోడించి యా
గాండీవముఁ గొనిన మహో
ద్దండుఁడఁ బార్థుండ నన్నుఁ దాఁకెద వటరా.

కానీరా భుజకండువుఁ దోలఁచి చక్కఁజేసెదఁ ధర్మజుం
డానాఁ డున్నతి రాజసూయమును జేయఁబూన నానావనీ
జానిత్రాతము నించి విత్తములు మెచ్చఁ దెచ్చు కొర్యాగ్నియా
లోనఁ డించెనటంచు సెంచకుర లోలో రాజచుండెఁజుమా.

కిరాతుఁడ నీవు నీతియును జాతియు మాలిన మూర్ఖ వంతొకా
దబలపు దేహమే నొసఁగునట్టి మనోజయశాకరుండ వె
ట్లు బవరమందు నిల్తువో? వనితో నినుఁ జంప ఫలంబు సున్న; నీ
కిరి సుమంగలీత్వ మెడసల్పుటమాత్రము తక్కు నిస్సిరో!

ఎఱుక యసుమంత లేఖిని
'నెఱు'కన వ్యతిరేకలక్షణోక్తనామం
బిరవొందు నమంగళవా
చరమునకును మంగళాఖ్య సమధారిటుల్.

శబరుఁడు:—(మండిపడుచు)

న్యాయమతప్పి నాకు గుటిలైన వరాహముఁ గూలనేసియుఁ
బోయవు మూర్ఖ వం చనెదు; మూర్ఖుఁ డెవండో తలంచి చూడు, మీ
చాయవసింప నీకవఁ డొసంగె ననుజ్ఞ? మదాజ్ఞ లేకయే
ధూయెడ నంపెకాక, తగపీఁగు పెకా కిటు ప్రేలఁబొచ్చితే!

పాండుసుతుండవో లేక యాఖండలాత్మ
జుండవో యెవ్వఁడైన నొక్కండెనాకు
గాండివమొ చెండొ నాకేల? భండనమున
సర్వ మెఱుఁగంగ ననుఁగాడె కుఁమూలోన.

ఎఱుఁగక చేసినాఁడ తుమియింపుము న"న్నని వేఁడ కీక్రియన్
బిరుసుదనంబు మానవు; విభీషికలన్ వినినంత భీతిమై
డొఱ్ఱిపడునే నినుఁ గఱుకుదూపులకోపుల రూపుమాప; కై
ల్లెఱుకులరాజ సైతి నిటులే నినుఁబోటుల కోహటిల్లుచోన్.

ర మ్మొక్కించుక పురుషకారముగలాఁడ
వేని ధను వందికొను మది యిపుడ తెలియుఁ
గాతరుఁడవేని యొకనమస్కార ముంచి
చనుము 'శరణ'న్నఁ జంపమి శబరనీతి.

(అని యిరువురును విండ్లెక్కిడి యుద్ధము సేయుచుండుదురు)

శబరి:—

దిగ్దంతికర్ణ బాధిర్యసంధాయక జ్యాసంక్రియాప్రచండారవంబు
పుంఖానుపుంఖవిముక్త బాణగరుచ్ఛటాచ్ఛాదితాశావియత్తలంబు
తజ్జనభర్జన దర్పవాచాట్టహాసాహోపురుషికాసమంచితంబు
ననన్యోన్యసంప్రయుక్తాంబక దళనక్రియాసఫలక్ష్యవిజ్ఞానయుతము

సైన యీవీరపురుషఘోరాహవంబు
నకట! దూరస్థలిని నిల్చి యరయు నాకు
నదరె గుండెలు, ప్రాణముల్ చెదిరె, భయము
ముదిరె, జెమటలు గదిరె, సమ్మోహ మెదిరె.

తటునిటుపడు ఖండితాశుగంబులుదాకినిదురించుపులిపిండు చెదరిపాఱఁ
దప్పించుకొను నంపశాఁకునఁగుంభికుంభములు భేదిల్లి ముత్యములురాల
బాదాభిఘట్టనఁబడువృక్షములక్రిందసకటుంబుగమృగీచయ మడంగఁ
జైక్యకు తూపుల సోఁకొందిపక్షులు విలవిలఁ దన్నుకొం చిలను గూల

వెనుకముందటఁ గ్రిందమీఁదను గనంగ
సర్వతోముఖముగ వనీస్థలము విలయ
భావపరిపాకమునఁ బొందె నీవిపత్తు
తజ్జఁజేయు సమగ్ర లీధాత్రి గలరె.

(భేదము సూచించుచు)

అయ్యయ్యో! పార్థుఁడేసిన యంబకంబు
ఫాలమునఁ గాఁడి ప్రాలేయభాను ఘ్రింగి
ప్రేలు రాహువుచందాన ప్రేల నాథుఁ
డొఱఁగుచున్నాఁడు మూర్ఛిల్లి ధరణిమీఁద.

అహహా! యంతటిలోన తేఱుకొని చండాస్త్రంబులక్ శాత్రవుక్
నిహతుంజేసి తదంబకంబులను దూణీరంబులక్ శాంబకీ
పిహితం బొనటు నేయ; డిల్లపడి కంపింపంగ దేహంబు, దు
స్సహశోపంబున వింటఁగొట్టె బతిమస్తం బర్జునుఁ డయ్యయ్యో.

(సంతోషముతో)

చెడువడక నాయకుఁ డ
ద్గాండీవము గంగపాలుగా మాయమొనే
ర్పించు; డీలుపడియు నరుఁ డదె
ఖండాగొని మోదె నకట! కాంతుని తలపై.

అబ్బురం! బల్ల కత్తి మాయంబొనర్చి
నామనోహరుఁ డదె చిఱునగవుతోడఁ
బలుకుచున్నాఁడు విస్మయభయదురంత
కోపఘూర్ణితహృదయుఁడౌ కుంతిసుతుని.

శబరుఁడు:—

దండమునెట్టి యిడ్డయిన 'దాసుఁడ'నం చన వీడువాఁడఁ గో
దండము మండలాగ్రము వృథాయగుటఁ గనియుంటి, వింకనుఁ
భండనవాంఛ డెందమునఁ బాయవదేని భుజాభుజిఁ గమి
త్కాండముఁ బూర్ణముఁ జలిపెదఁ గ్రహించియింతువుగాక తద్రుచిన్.

అర్జు:—(తనలో)

నిర్జరనాథాదులకుఁ
దుర్జయమయి చెలుఁగు నాధను స్సీశబరుం
డూర్జస్వియయి హరించెనె
యర్జునుఁ డీక బ్రదుకనేల యవనికి బరువై.

(ప్రకాశముగా)

మాయలమారివై రణసమర్థత చాలక చాపఖడ్గముల్
మాయమొనర్చు నిన్ను నసమానమదీయభుజద్వయీఘర
ట్టాయతయంత్రమార్గితనిజాంగునిఁ జేయక వందనంబులక్
జేయుమనంచు నెందియొ వచించితె? రమ్మికఁ జూతు వారుచిన్.

శబరి:—

ఉరములు పొంగ, బాహువుల నొక్కరవంబుగ నప్పళించుచుఁ
జెరిఁగి గభీరయానములఁ బృథ్వి చలింపఁగఁ, దానకంబులక్
వరలుచు, నొండొరుఁ గదిసి, పాయుచుఁ, బట్టుచు, దోర్బలంబులన్
బొరిఁబొరి నొంచుకొంచు, నద పోరుచునుండిరి మల్లపద్ధతిన్.



విశాఖపట్టణము పూర్తిసవాబులో ఉపన్యాసము. 2. ఆంధ్రదేశసంచారము చుట్టించి హైదరాబాదుకి మైసూరునకు
3. కాశీలో మూర్ఛావిషే ఉపన్యాసము. 4. మైసూరు ప్రయాణోద్యమము.
5. కర్ణాటకోదారణిల్లా సాహిత్యపరిషత్సంస్థ కార్యకర్తలతో సభకు పరిచయము.